
Vol - VI
రెండవ భాగము
6
రెండవ భాగము
చతుర్వేదాంతర్గత
ఉపనిషత్ ఉద్యానవనము
6వ సంపుటి (2 భాగములు)
సామవేదాంతర్గత : 1 ఉపనిషత్తు
అధర్వణ వేదాంతర్గత : 9 ఉపనిషత్తులు
మంగళ శ్లోక - తాత్పర్య - వివరణ సమేతముగా
తాత్పర్య - వ్యాఖ్యానములు : యేలేశ్వరపు హనుమ రామకృష్ణ

చతుర్వేదాంతర్గత

# ఉపనిషత్ ఉద్యానవనము

(మంగళ శ్లోక - తాత్పర్య - అధ్యయన సమేతంగా)

సంపుటి-6 సామవేదాంతర్గత (1) అథర్వణవేదాంతర్గత (9)

- 10 ఉపనిషత్తులు -

## VOL. VI (రెండు భాగములు)

⌘


అధ్యయన విద్యార్థి

**యేలేశ్వరపు హనుమ రామకృష్ణ** B.Com., C.A.I.I.B.,

(Retd, Chief Manager - Andhra Bank)

D.No. 2/8, "Sri Vasista Rama Nilayam", Siva Temple Street,

**KUCHIPUDI - 521 136** Krishna Dist. A.P. India

Website : www.yhramakrishna.com

E.mail : yhrkworks@gmail.com

**Cell : +91 79956 97330**


⌘

⌘


ప్రకాశకులు

**శ్రీమతి యేలేశ్వరపు కనకదుర్గ**

D.No. 2/8, Siva Temple Street,

**KUCHIPUDI - 521 136** Krishna Dist. A.P. India

చతుర్వేదాంతర్గత

# ఉపనిషత్ ఉద్యానవనము

**సంపుటి - 6 (రెండు భాగములు)**
**(మంగళ శ్లోక - తాత్పర్య - అధ్యయన సమేతంగా)**
**సామవేదాంతర్గత (1), అథర్వణవేదాంతర్గత (9)**
**- "10" ఉపనిషత్తులు -**

అధ్యయన విద్యార్థి
**- యేలేశ్వరపు హనుమ రామకృష్ణ**

ప్రథమ ముద్రణ : **20-10-2021**

ప్రతులు : 500

వెల : రూ. 500/-

పబ్లిషర్
**శ్రీమతి యేలేశ్వరపు కనకదుర్గ**
D.No. 2/8, Siva Temple Street,
Kuchipudi - 521 136 Krishna Dist. A.P. India

ప్రతులకు
**Cell : +91 79956 97330** (యేలేశ్వరపు ప్రశాంత్)

Cover Page Designed By
**M/s. Aravinda Graphics,** Eluru, Cell : 98486 44882

***DTP & Printed By*** and ***also For copies***


**BRUNDAVANAM SAI KUMAR**
Hasitha Graphics & Printers
Rose Gardens, Eluru-534 001 W.G. Dist
Cell : 97042 75472, 94942 75472

# ఉపనిషత్ ఉద్యానవనము

# స్వపరిచయం

మమాత్మానంద స్వరూపులగు పాఠకమహాశయులకు నమస్కరిస్తూ...

*ఓం। సర్వే అత్ర సుఖినస్సంతు । సర్వేసంతు నిరామయాః।*
*సర్వే భద్రాణి పశ్యంతు। మా కశ్చిత్ దుఃఖభాగ్ భవేత్॥*



**వై.హెచ్. రామకృష్ణ**

| | | |
|---|---|---|
| మాతృ-పితృ దేవతలు | : | యేలేశ్వరపు ఆదిలక్ష్మి కామేశ్వరమ్మగారు, లక్ష్మీ నారాయణ గారు |
| ధర్మపత్ని | : | శ్రీమతి కనకదుర్గ |
| జన్మస్థానం | : | భావదేవరపల్లి (వయా నాగాయలంక), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ |
| పుట్టిన తేదీ | : | 20-7-1951 |
| స్వగ్రామం | : | కూచిపూడి, కృష్ణా జిల్లా |
| చిరునామా | : | "శ్రీ వసిష్ఠ రామ నిలయము", డోర్ నెం. 2/8, శ్రీరామలింగేశ్వరస్వామి గుడి వీధి<br>కూచిపూడి - 521136, మొవ్వ మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా |
| లోక విద్య | : | బి.కామ్. (హిందూ కాలేజి, మచిలీపట్నం 1968-71), సి.ఎ.ఐ.ఐ.బి. |
| ఇష్టదైవం | : | శివయ్య |
| వృత్తి | : | రిటైర్డ్ చీఫ్ మేనేజర్, ఆంధ్రాబ్యాంక్ (After Serving Andhra Bank for more than 38 years) |
| ప్రవృత్తి | : | తాత్త్విక చింతన, సద్గోష్టులు, ధార్మికోపన్యాసాలు వినటం, శివార్చన, సాహిత్యాభిమానం |
| ఆశయం | : | సర్వమతములు మానవుని జీవితమును సుసంపన్నం చేయటానికి, ప్రశాంతత - ఆనందములతో నింపటానికే ఉన్నాయి. సర్వ మార్గముల అంతర్లీనమే మానవతా వాదము. అట్టి మానవతపు విలువలు పరిరక్షింపబడటానికి నేను సైతం నా వంతు కృషి నిర్వర్తించి, తద్వారా **'మానవుడనై ఉండుట' అను మహోత్కృష్టమైన అవకాశమును సద్వినియోగ పరచుకోవటం.** |
| సద్గురువు | : | శ్రీశ్రీశ్రీ మళయాళస్వాముల వారు (యేర్పేడు), శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామివారు (శ్రీకాళహస్తి), శ్రీ యేలేశ్వరపు రామకృష్ణయ్య గారు (కూచిపూడి ), తదితర మహానుభావులు ఎందరో। |
| ఇతర రచనలు | : | ⌘ శ్రీ వసిష్ఠరామ సంవాదము (యోగవాసిష్ఠము) వచన కావ్యము (32000 శ్లోకముల వచనానువాద అధ్యయనము) (4 Volumes - Sri Rama Krishna Math, Domalaguda, Hyderabad - 500027 వారి వద్ద లభ్యము)<br>⌘ భగవద్గీత - వచన వ్యాఖ్యానము - అధ్యయన పుష్పము<br>⌘ శ్రీ నారద ప్రణీత భక్తి సూత్రములు-తాత్పర్యము<br>⌘ గొల్ల కలాపము - అధ్యయన పుష్పము<br>⌘ శ్రీకృష్ణ - ఉద్దవ సంవాదము (ఉద్దవ గీత) - అధ్యయన పుష్పము<br>⌘ ఉపనిషత్ ఉద్యానవనము (108 ఉపనిషత్తులకు మంగళ శ్లోక-తాత్పర్య-అధ్యయన పుష్ప సమేతంగా) (6 Volumes) |

**అథర్వణ వేదాంతర్గత**

⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘

# శాంతి మంత్రము

⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘⌘

| | |
|---|---|
| ఓం | ఓంకార స్వరూపమైన పరమాత్మా! |
| భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః | ఆత్మజ్ఞానార్థమై శుభమైన విషయములే మేము చెవులతో వినునట్లు దేవతలు అనుగ్రహించెదరు గాక! |
| భద్రం పశ్యేమ అక్షభిః యజత్రాః | లోకయజ్ఞార్థులమై మేము శుభమునే కన్నులతో చూచెదము గాక! |
| స్థిరైః అంగైః తుష్టువాగం సః తనూభిః | స్థిరమైన అంగములతోనున్న దేహములతో యజ్ఞదేవతలను స్తుతించెదము గాక! |
| వ్యశేమ దేవహితం యత్ ఆయుః | మాకు నిర్ణీతమైన ఆయువును లోకయజ్ఞదేవతల హితముక్కై వినియోగించెదము గాక! |
| స్వస్తి నః ఇంద్రః వృద్ధశ్రవాః | సనాతనకీర్తిమంతుడైన ఇంద్ర భగవానుడు మాకు స్వస్తి చేకూర్చు గాక! |
| స్వస్తి నః పూషా విశ్వవేదాః | సమస్తము తెలుసుకొను సూర్య భగవానుడు మాకు శుభము చేకూర్చు గాక! |
| స్వస్తి నః తార్క్ష్యః అరిష్టనేమిః | కాలధర్మచక్రస్వరూపుడైన గరుడ భగవానుడు మమ్ము రక్షించు గాక! |
| స్వస్తి నః బృహస్పతిః దదాతు | బుద్ధికి అధిష్ఠానమైన బృహస్పతి భగవానుడు మాకు బుద్ధి యోగము ప్రసాదించు గాక! |
| ఓం శాంతిః శాంతిః శాంతిః | ఆధిభౌతిక, ఆధిదైవిక, ఆధ్యాత్మిక తాపములు శమించి ప్రశాంతత పొందెదము గాక! |

# ⌘—— విషయ సూచిక ——⌘

## <u>సంపుటి - 1</u>

ఋగ్వేదాంతర్గత


| | | | |
|---|---|---|---|
| 1. | అక్షమాలికోపనిషత్ | ..... | 1-15 |
| 2. | ఆత్మబోధోపనిషత్ | ..... | 16-31 |
| 3. | ఐతరేయోపనిషత్ | ..... | 32-50 |
| 4. | కౌషీతకీ బ్రాహ్మణోపనిషత్ | ..... | 51-110 |
| 5. | త్రిపురోపనిషత్ | ..... | 111-119 |
| 6. | నాదబిందూపనిషత్ | ..... | 120-140 |
| 7. | నిర్వాణోపనిషత్ | ..... | 141-152 |
| 8. | బహ్వృచోపనిషత్ | ..... | 153-161 |
| 9. | ముద్గలోపనిషత్ (పురుషసూక్త మంగళశ్లోకార్థ సమేతంగా) | ..... | 162-184 |
| 10. | సౌభాగ్య లక్ష్మ్యుపనిషత్ (శ్రీసూక్త మంగళశ్లోకార్థ సమేతంగా) | ..... | 185-216 |


శుక్లయజుర్వేదాంతర్గత


| | | | |
|---|---|---|---|
| 1. | అద్వయతారకోపనిషత్ | ..... | 217-243 |
| 2. | అధ్యాత్మోపనిషత్ | ..... | 244-259 |
| 3. | ఈశావాస్యోపనిషత్ | ..... | 260-268 |
| 4. | జాబాలోపనిషత్ | ..... | 269-282 |
| 5. | తారసారోపనిషత్ | ..... | 283-295 |
| 6. | తురీయాతీతోపనిషత్ | ..... | 296-304 |
| 7. | త్రిశిఖిబ్రాహ్మణోపనిషత్ | ..... | 305-355 |
| 8. | నిరాలంబోపనిషత్ | ..... | 356-379 |
| 9. | పరమహంసోపనిషత్ | ..... | 380-391 |
| 10. | పైంగలోపనిషత్ | ..... | 392-436 |
| 11. | భిక్షుకోపనిషత్ | ..... | 437-443 |
| 12. | మండలబ్రాహ్మణోపనిషత్ | ..... | 444-479 |
| 13. | మంత్రికోపనిషత్ | ..... | 480-489 |
| 14. | ముక్తికోపనిషత్ | ..... | 490-537 |
| 15. | సుబాలోపనిషత్ | ..... | 538-583 |
| 16. | యాజ్ఞవల్క్యోపనిషత్ | ..... | 584-598 |
| 17. | శాట్యాయన్యుపనిషత్ | ..... | 599-614 |
| 18. | హంసోపనిషత్ | ..... | 615-634 |

# ⌘—— విషయ సూచిక ——⌘

## సంపుటి - 2

కృష్ణయజుర్వేదాంతర్గత-అనుష్ఠాన పాఠము


| | | | |
|---|---|---|---|
| I | నారాయణీయ యాజ్ఞిక ఖిలోపనిషత్ | ........ | 1-57 |


కృష్ణయజుర్వేదాంతర్గత-ఉపనిషత్తులు (22)


| | | | |
|---|---|---|---|
| 1. | అమృతనాదోపనిషత్ | ........ | 58-71 |
| 2. | అమృత బిందూపనిషత్ | ........ | 72-81 |
| 3. | అవధూతోపనిషత్ | ........ | 82-96 |
| 4. | అక్ష్యుపనిషత్ | ........ | 97-113 |
| 5. | ఏకాక్షరోపనిషత్ | ........ | 114-122 |
| 6. | కలిసంతారణోపనిషత్ | ........ | 123-127 |
| 7. | కఠోపనిషత్ (కఠవల్లీ ఉపనిషత్) | ........ | 128-170 |
| 8. | కఠ రుద్రోపనిషత్ | ........ | 171-191 |
| 9. | కాలాగ్ని రుద్రోపనిషత్ | ........ | 192-199 |
| 10. | కైవల్యోపనిషత్ | ........ | 200-217 |
| 11. | గర్భోపనిషత్ | ........ | 218-251 |
| 12. | తేజో బిందూపనిషత్ | ........ | 252-384 |
| 13. | తైత్తరీయోపనిషత్ | ........ | 385-447 |
| 14. | దక్షిణామూర్త్యుపనిషత్ | ........ | 448-462 |
| 15. | ధ్యాన బిందూపనిషత్ | ........ | 463-498 |
| 16. | నారాయణోపనిషత్ | ........ | 499-509 |
| 17. | పంచ బ్రహ్మోపనిషత్ | ........ | 510-522 |
| 18. | ప్రాణాగ్నిహోత్రోపనిషత్ | ........ | 523-539 |
| 19. | బ్రహ్మోపనిషత్ | ........ | 540-551 |
| 20. | బ్రహ్మ విద్యోపనిషత్ | ........ | 552-586 |
| 21. | యోగకుండల్యుపనిషత్ | ........ | 587-625 |
| 22. | యోగతత్త్వోపనిషత్ | ........ | 626-666 |

# ⌘—— విషయ సూచిక ——⌘

## సంపుటి - 3

### కృష్ణయజుర్వేదాంతర్గత-ఉపనిషత్తులు (10)


| | | | |
|---|---|---|---|
| 23. | యోగ శిఖోపనిషత్ | ........ | 1- 104 |
| 24. | వరాహోపనిషత్ | ........ | 105- 195 |
| 25. | శారీరకోపనిషత్ | ........ | 196- 208 |
| 26. | శుకరహస్యోపనిషత్ | ........ | 209- 232 |
| 27. | శ్వేతాశ్వతరోపనిషత్ | ........ | 233- 293 |
| 28. | సరస్వతీ రహస్యోపనిషత్ | ........ | 294- 320 |
| 29. | సర్వసారోపనిషత్ | ........ | 321- 343 |
| 30. | స్కందోపనిషత్ | ........ | 344- 353 |
| 31. | రుద్ర హృదయోపనిషత్ | ........ | 354- 371 |
| 32. | క్షురికోపనిషత్ | ........ | 372- 384 |


### సామవేదాంతర్గత-ఉపనిషత్తులు (8)


| | | | |
|---|---|---|---|
| 1. | అవ్యక్తోపనిషత్ | ........ | 385- 403 |
| 2. | ఆరుణికోపనిషత్ | ........ | 404- 416 |
| 3. | కేనోపనిషత్ | ........ | 417- 436 |
| 4. | కుండికోపనిషత్ | ........ | 437- 452 |
| 5. | జాబాల్యుపనిషత్ (జాబాల పిప్పలాద సంవాదము) | ........ | 453- 463 |
| 6. | దర్శనోపనిషత్ | ........ | 464- 515 |
| 7. | మహోపనిషత్ | ........ | 516- 669 |
| 8. | వాసుదేవోపనిషత్ | ........ | 670- 681 |

# ⌘ విషయ సూచిక ⌘

## సంపుటి - 4

### సామవేదాంతర్గత-ఉపనిషత్తులు (7)


| | | | |
|---|---|---|---|
| 9 | మైత్రాయణ్యుపనిషత్ | ........ | 1- 62 |
| 10 | మైత్రేయోపనిషత్ | ........ | 63- 114 |
| 11 | యోగచూడామణ్యుపనిషత్ | ........ | 115- 150 |
| 12 | రుద్రాక్ష జాబాలోపనిషత్ | ........ | 151- 163 |
| 13 | వజ్రసూచికోపనిషత్ | ........ | 164- 180 |
| 14 | సన్న్యాసోపనిషత్ | ........ | 181- 223 |
| 15 | సావిత్ర్యుపనిషత్ | ........ | 224- 232 |


### అథర్వణవేదాంతర్గత-ఉపనిషత్తులు (14)


| | | | |
|---|---|---|---|
| 1. | అథర్వశిఖోపనిషత్ | ........ | 233- 246 |
| 2. | అథర్వశిరోపనిషత్ | ........ | 247- 274 |
| 3. | అన్నపూర్ణోపనిషత్ | ........ | 275- 384 |
| 4. | ఆత్మోపనిషత్ | ........ | 385- 399 |
| 5. | కృష్ణోపనిషత్ | ........ | 400- 411 |
| 6. | గోపాలపూర్వ, ఉత్తర తాపిన్యుపనిషత్ | ........ | 412- 471 |
| 7. | గణపత్యుపనిషత్ | ........ | 472- 483 |
| 8. | గారుడోపనిషత్ | ........ | 484- 499 |
| 9. | దత్తాత్రేయోపనిషత్ | ........ | 500- 518 |
| 10. | దేవ్యుపనిషత్ | ........ | 519- 535 |
| 11. | పరబ్రహ్మోపనిషత్ | ........ | 536- 561 |
| 12. | ప్రశ్నోపనిషత్ | ........ | 562- 607 |
| 13. | మాండూక్యోపనిషత్ | ........ | 608- 631 |
| 14. | ముండకోపనిషత్ | ........ | 632- 670 |

# ⌘ విషయ సూచిక ⌘

## సంపుటి - 5

### అథర్వణవేదాంతర్గత-ఉపనిషత్తులు (8)


| | | |
|---|---|---|
| 15. పరమహంస పరివ్రాజకోపనిషత్ | ........ | 1- 30 |
| 16. పాశుపత బ్రహ్మోపనిషత్ | ........ | 31- 58 |
| 17. భావనోపనిషత్ | ........ | 59- 74 |
| 18. మహావాక్యోపనిషత్ | ........ | 75- 83 |
| 19. శరభోపనిషత్ | ........ | 84- 100 |
| 20. సీతోపనిషత్ | ........ | 101- 122 |
| 21. సూర్యోపనిషత్ | ........ | 123- 136 |
| 22. హయగ్రీవోపనిషత్ | ........ | 137- 152 |


### శుక్లయజుర్వేదాంతర్గత-ఉపనిషత్తు (1)

### బృహదారణ్యకోపనిషత్


| | | |
|---|---|---|
| తృతీయ అధ్యాయము | ........ | 153 - 230 |
| చతుర్థ అధ్యాయము | ........ | 231 - 308 |
| పంచమ అధ్యాయము | ........ | 309 - 409 |
| షష్ఠమ అధ్యాయము | ........ | 410 - 520 |
| సప్తమ అధ్యాయము | ........ | 521 - 576 |
| అష్టమ అధ్యాయము | ........ | 577 - 640 |

# విషయ సూచిక

## సంపుటి - 6 (మొదటి భాగము)


సామవేదాంతర్గత

| | | | |
|---|---|---|---|
| 16. | ఛాందోగ్యోపనిషత్ | ..... | 1-358 |

అథర్వణవేదాంతర్గత

| | | | |
|---|---|---|---|
| 23. | త్రిపుర తాపిని ఉపనిషత్ | ..... | 359-420 |
| 24. | నారద పరివ్రాజక ఉపనిషత్ | ..... | 421-572 |


## సంపుటి - 6 (రెండవ భాగము)


| | | | |
|---|---|---|---|
| 25A. | నృసింహ పూర్వ తాపిని ఉపనిషత్ | ..... | 573-612 |
| 25B. | నృసింహ ఉత్తర తాపిని ఉపనిషత్ | ..... | 613-662 |
| 26. | భస్మ జాబాల ఉపనిషత్ | ..... | 663-686 |
| 27. | బృహత్ జాబాల ఉపనిషత్ | ..... | 687-726 |
| 28. | త్రిపాద్విభూతి మహానారాయణ ఉపనిషత్ | ..... | 727-824 |
| 29. | రామ రహస్య ఉపనిషత్ | ..... | 825-871 |
| 30A. | రామ పూర్వ తాపిని ఉపనిషత్ | ..... | 872-891 |
| 30B. | రామ ఉత్తర తాపిని ఉపనిషత్ | ..... | 892-909 |
| 31. | శాండిల్య ఉపనిషత్ | ..... | 910-961 |





అథర్వణ వేదాంతర్గత

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

# 25A నృసింహ పూర్వ తాపినీ ఉపనిషత్

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

## శ్లోక తాత్పర్య పుష్పమ్

**విషయ సూచిక :**

ఒకటవ ఖండము - నృసింహ సామ మంత్రము యొక్క నాలుగు పాదములు

- 1.1 జగత్‌కు కారణ కార్యములు ఆత్మయే
- 1.2 నారసింహ అనుష్టుప్ మంత్ర సామము
- 1.3 నారసింహ సామమునకు నాలుగు పాదములు
- 1.4 నారసింహ సామమునకు మూడు అంగములు
- 1.5 ఉపదేశమునకు అర్హత
- 1.6 నారసింహ సామము యొక్క నాలుగు పాదముల విశిష్ఠత
- 1.7 నారసింహ మంత్రములో నాలుగు పాదములలో ఉన్న మొదటి పదము
- 1.8 నారసింహ మంత్రములో నాలుగు పాదములలో ఉన్న రెండవ పదము
- 1.9 నారసింహ సామ మహిమ
- 1.10 నారసింహ సామ వర్ణన
- 1.11 నారసింహ మంత్రములో నాలుగు పాదములలో ఉన్న మూడవ పదము
- 1.12 నారసింహ సామము సత్-చిత్-ఆనందమయ పరబ్రహ్మము
- 1.13 నారసింహ మంత్రములో నాలుగు పాదములలో ఉన్న నాలుగవ పదము
- 1.14 అనుష్టుప్ ఛందస్సు అనుసరించి నారసింహ మహామంత్రము
- 1.15 ఫలశృతి

రెండవ ఖండము - నృసింహ సామ మంత్రమునకు వివరణ

- 2.1 నారసింహ మంత్రరాజము తరింపచేయును
- 2.2 ప్రణవము యొక్క నాలుగు మాత్రలు
- 2.3 నారసింహ మంత్రమునకు ఓంకారముతో కలిపి ఐదు అంగములు
- 2.4 అంగ న్యాసము
- 2.5 అక్షర న్యాసము
- 2.6 ఉగ్రం అనగా
- 2.7 వీరం అనగా
- 2.8 మహావిష్ణుం అనగా
- 2.9 జ్వలంతం అనగా

- 2.10 సర్వతో ముఖం అనగా
- 2.11 నృసింహం అనగా
- 2.12 భీషణం అనగా
- 2.13 భద్రం అనగా
- 2.14 మృత్యుమృత్యుం అనగా
- 2.15 నమామి అనగా
- 2.16 అహం అనగా

మూడవ ఖండము - నృసింహ మంత్రమునకు శక్తి-బీజములు
- 3.1 నారసింహ మంత్రమునకు శక్తి బీజములు ఏవి?
- 3.2 నారసింహ మంత్రమునకు మాయయే శక్తి
- 3.3 నారసింహ మంత్రమునకు ఆకాశమే బీజము

నాలుగవ ఖండము - నృసింహ అనుష్టుభమునకు అంగ మంత్రములు
- 4.1 నారసింహ మంత్రమునకు అంగ మంత్రములు
- 4.2 జీవాత్మయే ఓంకార బ్రహ్మము
- 4.3 జీవాత్మయే చతుష్పాద బ్రహ్మము
- 4.4 సావిత్రీ అష్టాక్షర మంత్రము
- 4.5 మహాలక్ష్మీ యజుః గాయత్రీ మంత్రము
- 4.6 నృసింహ గాయత్రీ మంత్రము
- 4.7 నృసింహ దేవుని స్వాత్మయందు దర్శనము చేయించు మంత్రములు

ఐదవ ఖండము - నారసింహ సుదర్శన మహాచక్రము
- 5.1 నారసింహ సుదర్శన మహాచక్రము వివరణకై ప్రశ్న
- 5.2 షడక్షర సుదర్శన మహాచక్రం వర్ణన
- 5.3 అష్టాక్షర సుదర్శన మహాచక్రం వర్ణన
- 5.4 ద్వాదశ సుదర్శన మహాచక్రం వర్ణన
- 5.5 షోడశ సుదర్శన మహాచక్రం వర్ణన
- 5.6 ద్వాత్రింశత్ సుదర్శన మహాచక్రం వర్ణన
- 5.7 సుదర్శన మహాచక్రము వివరణ
- 5.8 సుదర్శన మహాచక్రమున దేవతల ప్రతిష్ఠ
- 5.9 సుదర్శన మహాచక్రము మహత్యము
- 5.10 ఫలశృతి

# ఒకటవ ఖండము -
# నృసింహ సామ మంత్రము యొక్క నాలుగు పాదములు

### 1.1 జగత్‌కు కారణ కార్యములు ఆత్మయే

| | |
|---|---|
| ఓం. ఆపోవా ఇదం అసత్ సలిలం ఏవ | ఓం (సత్ చిత్ ఆనంద స్వరూపమైన) పరమాత్మయే ఏకమై అఖండమై ఉండెను, ఈ అసత్ రూపమైన జగత్తు పరమాత్మ యందు నిశ్చలమైన నీరే అయి ఉండెను.<br><br>[అనగా, స్వతః సిద్ధత లేని జగత్తు నీరు వలె అఖండముగా, నామ రూప భేదరహితముగా, అవ్యక్తముగా స్వతః సిద్ధుడైన పరమాత్మయందే పరమాత్మయై ఉండెను.] |
| స ప్రజాపతిః ఏకః పుష్కరపర్ణే సమభవత్ | ఆ నీటిలో ప్రజాపతి ఒక్కడు తామరాకుయందు ప్రకటితమై ఉండెను.<br><br>[అనగా, ఏ విధముగా ఐతే నీటి పైన ఉన్న తామరాకు యొక్క కాండము నీటి లోతులలో ఉండునో, అట్లే మొట్టమొదటి ప్రజాపతి యొక్క మూలము పరమాత్మ యందే ఉన్నది. అనగా, పరమాత్మయే ప్రజాపతిగా అయి ఉండెను.] |
| తస్య అంతర్మనసి కామః సమవర్తత, ఇదగ్ం సృజేయం ఇతి | ఆ ప్రజాపతి యొక్క అంతరహృదయమునందు కామము ఉదయించెను, ఈ విధముగా (తనను తాను ప్రజా రూపముగా) సృజింపచేసుకొనెదను అని.<br><br>[అనగా, పరమాత్మయే ప్రజాపతి సంకల్పమై ప్రజలుగా తానే అయ్యెను. కామము కూడా పరమాత్మయే! భేదరహితత్వము నందు కల్పిత భేదత్వమే కామము.] |
| తస్మాత్ యత్ పురుషో మనసా అభిగచ్ఛతి, తత్ వాచా వదతి, తత్ కర్మణా కరోతి | కావున, ప్రజాపతిలో (హిరణ్యగర్భునిలో) కల్పిత విభాగమైన జీవుడు కూడా అప్రతిఘటమైన కామముచే ఏ విధంగా మనస్సులో ప్రేరేపితుడగునో, అదే వాక్కుతో చెప్పును, అదే కర్మతో చెయ్యును.<br><br>[అనగా, ప్రతి జీవుని యొక్క వాక్కుకు మఱియు కర్మకు పరమాత్మ ఆధార కామరూపేణ ప్రజాపతియే ప్రేరణ.] |

| | |
|---|---|
| తత్ ఏష అభి-అనూక్తా | ఇది ఈ విధంగా (ఋగ్వేద శృతులలో) చెప్పబడినది. |
| కామః తత్ అగ్రే సమవర్తత ఆధి, మనసో రేతః ప్రథమం యద్ ఆసీత్ | దానికి (జగత్‌కు) ముందు కామము మొట్టమొదటగా (ప్రజాపతి యందు) ఏర్పడును, అదే (జీవుని) మనస్సునందు సంకల్పరూపముగా ప్రథమముగా చిగురించును. |
| సతో బంధుం అసతి నిరవిందన్ హృది ప్రతీష్యా కవయో మనీషా ఇతి | మనస్సులో ఉదయించే కామమునకు ఆధారము ఏదని తమ హృదయములో పరిశోధించి, అసత్(జగత్)కు సత్తునకు గల సంబంధమును దర్శించినవారు విజ్ఞానులు అని, |
| ఉప ఏనం తత్ ఉపనమతి, యత్ కామో భవతి, య ఏవం వేద. | ఎవరైతే పరిశీలనగా కామమును అనుసరించి దాని మూలమునకు దగ్గరగా వెళ్లెదరో, ఆ కామమే తాము అగుదురు, వారే ఈ విధముగా దానిని (తత్) తెలుసుకున్నవారు.<br><br>[అనగా, భేద దృష్టికి కారణమైన కామమునకు మూలము అభేద తత్వమైన పరమాత్మయే తామని తెలుసుకొని స్తిమితం చెందుదురు.] |

**1.2 నారసింహ అనుష్టుప్ మంత్ర సామము**

| | |
|---|---|
| స తపో అతప్యత, స తపః తప్త్వా | అతడు (హిరణ్యగర్భుడు) తపస్సు తపించెను, అతడు తపస్సు చేసినవాడై |
| స ఏతం మంత్రరాజం నారసింహం అనుష్టుభం పశ్యత్ | అనుష్టుభ ఛందస్సులో ఉన్న నారసింహ మంత్రరాజమును దర్శించెను |
| తేన వై సర్వం ఇదం అసృజత్ | దాని చేతనే ఈ సర్వమును సృజించెను |
| తస్మాత్ సర్వం అనుష్టుభం ఇతి ఆచక్షతే | కావున, సర్వము అనుష్టుభం అని సూచింపబడెను |
| యత్ ఇదం కిం చ అనుష్టుభా ఏవ ఇమాని భూతాని జాయంతే | ఏ కొంచెమైననూ అనుష్టుభమే, అందు నుండే ఇక్కడి భూతములు (ప్రాణులు) జనించును |
| అనుష్టుభా జాతాని జీవంతి, అనుష్టుభం ప్రయంతి అభిసంవిశంతి | అనుష్టుభముచేతనే జనించినవి జీవించుచున్నవి, అనుష్టుభములో ప్రవేశించి ప్రలయం చెందుచున్నవి |
| తస్య ఏషా భవతి | దానికి సంకల్పము (ఋక్కులలో) ఉన్నది |
| అనుష్టుప్ ప్రథమా భవతి, అనుష్టుప్ ఉత్తమా భవతి | అనుష్టుపే ప్రథమమైనది, అనుష్టుపే ఉత్తమమైనది |
| వాగ్వా అనుష్టుప్, వాచ ఏవ ప్రయంతి వాచ ఉద్యంతి | వాక్కే అనుష్టుప్, అనుష్టుప్ వాక్కులోనే లయమగును, వాక్కులోనే ఉదయించును |

| | |
|---|---|
| పరమ ఆవా ఏషా ఛందసాం యత్ అనుష్టుప్ ఇతి | ఛందస్సులలో పరమ ఉత్కృష్టమైనది ఈ అనుష్టుప్ |

**1.3 నారసింహ సామమునకు నాలుగు పాదములు**

| | |
|---|---|
| | [సామము అనగా సమత్వము, ఏకత్వము] |
| స సాగరాం స పర్వతాం సప్త ద్వీపాం వసుంధరాం తత్ సామ్నః ప్రథమం పాదం జానీయాత్ | 1) సాగరములతో, పర్వతములతో, సప్త ద్వీపములతో కూడిన భూమిని ఆ సామము యొక్క ప్రథమ పాదముగా తెలుసుకొనవలెను |
| యక్ష గంధర్వ అప్సరోగణ సేవితం అంతరిక్షం తత్ సామ్నో ద్వితీయం పాదం జానీయాత్ | 2) యక్ష గంధర్వ అప్సర గణములచే సేవితమైన అంతరిక్షము ఆ సామము యొక్క ద్వితీయ పాదముగా తెలుసుకొనవలెను |
| వసు రుద్ర ఆదిత్యైః సర్వైః దేవైః సేవితం దివం తత్ సామ్నః తృతీయం పాదం జానీయాత్ | 3) వసువులు, రుద్రులు, ఆదిత్యులు, సర్వ దేవతలచేత సేవితమైన దైవలోకము (ద్యులోకము) ఆ సామము యొక్క తృతీయ పాదముగా తెలుసుకొనవలెను |
| బ్రహ్మ స్వరూపం నిరంజనం పరమం వ్యోమకం తత్ సామ్నః చతుర్థం పాదం జానీయాత్ | 4) బ్రహ్మ స్వరూపము, నిరంజనము అయిన పరమాకాశము ఆ సామము యొక్క నాలుగవ పాదముగా తెలుసుకొనవలెను<br><br>[అనగా విశ్వము, విశ్వ ధర్మములు అన్నీ నారసింహ సామమే!] |
| యో జానీతే సో అమృతత్వం చ గచ్ఛతి | ఎవరు ఈ విధముగా తెలుసుకొనెదరో వారు అమృతత్వము పొందెదరు |
| ఋక్ యజుః సామ అథర్వాణః చత్వారో వేదాః స అంగాః స శాఖాః చత్వారః పాదా భవంతి | దానికి అంగములతో శాఖలతో కూడిన ఋక్, యజుర్, సామ, అథర్వణమను నాలుగు వేదములు నాలుగు పాదములుగా అయి ఉన్నవి<br><br>[వేదములు, అనగా తెలియబడునదంతా, నారసింహమయమే!] |

**1.4 నారసింహ సామమునకు మూడు అంగములు**

| | |
|---|---|
| కిం ధ్యానం? కిం దైవతం? కాని అంగాని? కిం ఛందః? క ఋషిః? ఇతి | [ఆ నారసింహ మంత్రరాజ సామమునకు] ఏది ధ్యానము? ఏది దేవత? ఏవి అంగములు? ఏది ఛందస్సు? ఎవరు ఋషి? అనగా |
| స హ ఉవాచ ప్రజాపతిః - | ఆ ప్రజాపతి ఇట్లు చెప్పెను - |

| | |
|---|---|
| స యో హ వై సావిత్రస్య అష్టాక్షరం పదం శ్రియ అభిషిక్తం తత్ సామ్నో అంగం వేద శ్రియ హ ఏవ అభిషిచ్యతే | 1) ఎవరైతే సావిత్రి యొక్క అష్టాక్షరములు శ్రీ(శుభము)తో కూడిన అభిషిక్తమైన పదమును ఆ సామమునకు అంగముగా తెలుసుకొనెదరో శ్రియము(లక్ష్మి)చేత అభిషేకించబడును |
| సర్వ వేదాః ప్రణవ ఆదిక అస్తం ప్రణవం తత్ సామ్నో అంగం వేద స త్రీన్ లోకాన్ జయతి | 2) అన్ని వేదములు ప్రణవము ఆదిగా కలిగినవే! ఆ ప్రణవము సామమునకు అంగముగా ఎవరు తెలుసుకొనెదరో వారు మూడు లోకములు జయించుదురు |
| చతుర్వింశతి అక్షరే మహాలక్ష్మీః యజుః తత్ సామ్నో అంగం వేద స ఆయుః యశః కీర్తి జ్ఞాన ఐశ్వర్యవాన్ భవతి | 3) ఇరువది నాలుగు అక్షరాలయందు మహలక్ష్మి రూపమైన యజుస్సు ఆ సామము యొక్క అంగము అని ఎవరు తెలుసుకొనునో వారు ఆయువు, యశస్సు, కీర్తి, జ్ఞాన ఐశ్వర్యవంతులు అగుదురు |
| తస్మాత్ ఇదం స అంగం సామ జానీయాత్ యో జానీతే సో అమృతత్త్వం చ గచ్ఛతి | కావున, అంగములతో కూడిన ఈ సామమును తెలుసుకొనవలెను. ఎవరు తెలుసుకొనెదరో వారు అమృతత్వం పొందెదరు. |

### 1.5 ఉపదేశమునకు అర్హత

| | |
|---|---|
| సావిత్రీం, ప్రణవం, యజుః లక్ష్మీం స్త్రీ శూద్రాయ న ఇచ్ఛంతి | సావిత్రిని, ప్రణవమును, యజుస్సు అను లక్ష్మిని స్త్రీలు, శూద్రులు కొరకు కోరుకొనరాదు<br><br>[మంత్రము 1.13 యందు స్త్రీ పురుషులు ఎవరైనా సామ జ్ఞానమునకు అర్హులే అని ప్రత్యేకముగా చెప్పబడెను. కావున, ఇక్కడ స్త్రీలు అనగా చపలత్వం కలవారు అని, శూద్రులు అనగా ఆచార విహీనులు అని మాత్రమే లింగార్థం తీసుకోవలెను.] |
| ద్వాత్రింశత్ అక్షరం సామ జానీయాత్ యో జానీతే సో అమృతత్వం చ గచ్ఛతి | ముప్పది రెండు అక్షరముల సామమును తెలుసుకొనవలెను, దానిని ఎవరు తెలుసుకొనెదరో వారు అమృతత్వం పొందెదరు |
| సావిత్రీం, లక్ష్మీం యజుః, ప్రణవం యది జానీయాత్ స్త్రీ శూద్రః తు మృతో అధో గచ్ఛతి | సావిత్రిని, యజుర్ లక్ష్మిని, ప్రణవమును ఎవరైనా స్త్రీ లేదా శూద్రుడు తెలిసుకున్నచో మృతులై అధోగతి పాలగుదురు |
| తస్మాత్ సర్వదా న ఆచష్టే యది ఆచష్టే స ఆచార్యః తేన ఏవ స మృతో అధో గచ్ఛతి | కావున, ఎప్పుడూ వారికి చెప్పరాదు. చెప్పినచో, వారితో పాటు చెప్పిన ఆచార్యుడు మృతుడై అధోగతి పాలగును |

### 1.6 నారసింహ సామము యొక్క నాలుగు పాదముల విశిష్ఠత

| స హ ఉవాచ ప్రజాపతిః - | ఆ ప్రజాపతి చెప్పెను - |
|---|---|
| అగ్నిః వై దేవా ఇదం సర్వం విశ్వా భూతాని ప్రాణా వా ఇంద్రియాణి పశవో అన్నం అమృతం సమ్రాట్ స్వరాట్ విరాట్ తత్ సామ్నః ప్రథమం పాదం జానీయాత్ | 1) అగ్నియును, దేవతలు, ఈ విశ్వములోని సర్వ భూతములు, ప్రాణములు, ఇంద్రియములు, పశువులు, అన్నం, అమృతం, సమ్రాట్, స్వరాట్, విరాట్ - ఇవన్నీ ఆ సామము యొక్క ప్రథమ పాదముగా తెలుసుకొనవలెను |
| ఋక్ యజుః సామ అథర్వ రూపః సూర్యో అంతర ఆదిత్యే హిరణ్మయః పురుషః తత్ సామ్నో ద్వితీయం పాదం జానీయాత్ | 2) ఋక్, యజు, సామ, అథర్వ వేదముల రూపుడు, సూర్యుడు, ఆదిత్యుని అంతరమైన హిరణ్మయుడైన పురుషుడు - ఆ సామము యొక్క ద్వితీయ పాదముగా తెలుసుకొనవలెను |
| య ఓషధీనాం ప్రభుః భవతి తారాధిపతిః సోమః తత్ సామ్నః తృతీయం పాదం జానీయాత్ | 3) ఎవడు ఓషధులకు ప్రభువు, తారలకు అధిపతి అయిన సోముడే (చంద్రుడు), అతడు సామమునకు తృతీయ పాదముగా తెలుసుకొనవలెను |
| స బ్రహ్మ స శివః స హరిః స ఇంద్రః సో అక్షరః పరమః స్వరాట్ తత్ సామ్నః చతుర్థం పాదం జానీయాత్ | 4) అతడే బ్రహ్మ, అతడే శివుడు, అతడే హరి, అతడే ఇంద్రుడు, అతడే అక్షరుడు, పరమైనవాడు, స్వరాట్టు ఆ సామము యొక్క నాలుగవ పాదముగా తెలుసుకొనవలెను |
| యో జానీతే సో అమృతత్వం చ గచ్ఛతి | ఎవరు ఈ విధముగా తెలుసుకొనెదరో వారు అమృతత్వం పొందెదరు |

### 1.7 నారసింహ మంత్రములో నాలుగు పాదములలో ఉన్న మొదటి పదము

| | |
|---|---|
| ఉగ్రం ప్రథమస్య ఆద్యం | ఉగ్రం మొదటి పాదము యొక్క మొదలు |
| జ్వలం ద్వితీయస్య ఆద్యం | జ్వలం రెండవ పాదము యొక్క మొదలు |
| నృసింహం తృతీయస్య ఆద్యం | నృసింహం మూడవ పాదము యొక్క మొదలు |
| మృత్యుం చతుర్థస్య ఆద్యం | మృత్యుం నాలుగవ పాదము యొక్క మొదలు |
| సామ జానీయాత్ యో జానీతే సో అమృతత్వం చ గచ్ఛతి | ఈ విధముగా సామమును ఎవరు తెలుసుకొనెదరో వారు అమృతత్వం పొందెదరు |
| తస్మాత్ ఇదం సామ యత్రకుత్రచిత్ ఆచష్టే, యది దాతుం ఉపేక్షతే పుత్రాయ శుశ్రూషవే దాస్యతి అన్యస్మై శిష్యాయ వా చ ఇతి | కావున, ఈ సామమును ఎవరికి పడితే వారికి చెప్పకూడదు. ఎవరికైనా ఇవ్వదలచినచో (చెప్పదలచినచో) వినుటకు కుతూహలం కలిగిన శుశ్రూష చేయుచున్న పుత్రునికైనా, శ్రద్ధ కలిగిన శిష్యునికైనా ఇయ్యవచ్చును. |

### 1.8 నారసింహ మంత్రములో నాలుగు పాదములలో ఉన్న రెండవ పదము

| | |
|---|---|
| స హ ఉవాచ ప్రజాపతిః | ఈ విధముగా ఆ ప్రజాపతి చెప్పెను |
| క్షీరద అర్ణవ శాయినం నృకేసరి విగ్రహం, యోగి ధ్యేయం పరం పదం సామ జానీయాత్ | పాల (జ్ఞాన) సముద్రములో శయనించిన నారసింహ విగ్రహుడును, యోగికి ధ్యేయము, పరమ పదము అయిన ఆ సామమును తెలుసుకొనవలెను |
| యో జానీతే సో అమృతత్వం చ గచ్ఛతి | ఎవరు తెలుసుకొనెదరో వారు అమృతత్వము పొందెదరు |
| వీరం ప్రథమస్య ఆద్య అర్ధ అంత్యం | మొదటి పాదము ప్రథమార్ధంలో (“ఉగ్రం” తరువాత) “వీరం” చేరును |
| తం స ద్వితీయస్య ఆద్య అర్ధ అంత్యం | రెండవ పాదము ప్రథమార్ధంలో (“జ్వలం”తో కూడి) “తం స” చేరును |
| హంభీ తృతీయస్య ఆద్య అర్ధ అంత్యం | మూడవ పాదము ప్రథమార్ధంలో (“నృసింహం” తో కూడి) “హంభీ” చేరును |
| మృత్యుం చతుర్థస్య ఆద్య అర్ధ అంత్యం | నాలుగవ పాదము ప్రథమార్ధంలో (“మృత్యుం” తరువాత మరలా) “మృత్యుం” చేరును |
| సామ తు జానీయాత్ | ఇట్లు సామమును తెలుసుకొనవలెను |
| యో జానీతే సో అమృతత్వం చ గచ్ఛతి | ఎవరు తెలుసుకొనెదరో వారు అమృతత్వం పొందెదరు |

### 1.9 నారసింహ సామ మహిమ

| | |
|---|---|
| తస్మాత్ ఇదం సామ యేనకేనచిత్ ఆచార్య ముఖేన యో జానీతే | కావున, (నారసింహ మంత్ర రూప) సామమును ఏదో విధముగా ఆచార్యుని (సేవించుట) ద్వారా ఎవడు తెలుసుకొనునో |
| స తేన ఏవ శరీరేణ సంసారాత్ ముచ్యతే మోచయతి ముముక్షుః భవతి | అతడు ఈ శరీరముతోనే సంసారము నుండి విడివడును, ఇతర ముముక్షువులను కూడా తరింపచేయును |
| జపాత్ తేన ఏవ శరీరేణ దేవతా దర్శనం కరోతి | (ఈ మంత్రమును) జపించుటచేత ఈ శరీరముతోనే దేవతా దర్శనము చేయును |
| తస్మాత్ ఇదం ఏవ ముఖద్వారం కలౌ న అన్యేషాం భవతి | కావున, కలి యుగమున ఇదే (మోక్షమునకు) ముఖద్వారము, మరియొకటి లేదు! |
| తస్మాత్ ఇదం స అంగం సామ జానీయాత్ | కావున, ఈ సామమును అంగములతో సహా తెలుసుకొనవలెను |
| యో జానీతే సో అమృతత్వం చ గచ్ఛతి | ఎవరు తెలుసుకొనెదరో వారు అమృతత్వం పొందెదరు |

### 1.10 నారసింహ సామ వర్ణన

| | |
|---|---|
| ఋతగ్ం సత్యం పరం బ్రహ్మ పురుషం నరకేసరి విగ్రహం | ఋతమును (సందర్భ సత్యము అయినవాడు), సత్యమును (సహజ సత్యము అయినవాడు), పరబ్రహ్మ పురుషుడను, నృసింహ విగ్రహుడను |
| కృష్ణ పింగలం ఊర్ధ్వరేతం విరూపాక్షం శంకరం నీలలోహితం | కృష్ణపింగల (అతినీలము / నల్లటి) రూపుడను, ఊర్ధ్వరేతస్కుడు, విరూపాక్షుడు (వికారముగల / సరిగాలేని కన్నులు కలవాడు), శంకరుడు, నీలలోహితుడు (కంఠమందు నలుపును, కేశములందు ఎఋపును కలవాడు) |
| ఉమాపతిః పశుపతిః పినాకీ హి అమితద్యుతిః | ఉమాపతి, పశుపతి, పినాకీ, అమితమైన కాంతి కలవాడు |
| ఈశానః సర్వవిద్యానాం ఈశ్వరః సర్వ భూతానాం | సర్వ విద్యలకు ఈశానుడు (the Master), సర్వ భూతములకు ఈశ్వరుడు (the Ultimate Essence) |
| బ్రహ్మాధిపతిః బ్రహ్మణోధిపతిః (యో వై) యజుర్వేద వాచ్యః | బ్రహ్మాధిపతి, బ్రహ్మలకు అధిపతి, యజుర్వేద వాక్కు అయినవాడు |
| తం సామ జానీయాత్ యో జానీతే సో అమృతత్వం చ గచ్ఛతి | అటువంటి సామ స్వరూపుడను తెలుసుకొనవలెను, ఎవరు వానిని తెలుసుకొనెదరో వారు అమృతత్వం పొందెదరు |

### 1.11 నారసింహ మంత్రములో నాలుగు పాదములలో ఉన్న మూడవ పదము

| | |
|---|---|
| మహా ప్రథమం అంతర్ధానస్య ఆద్యం | మొదటి పాదములో అంతిమార్ధంలో ("ఉగ్రం వీరం" తరువాత) "మహా" చేరును |
| సర్వతో ద్వితీయ అంత అర్ధస్య ఆద్యం | రెండవ పాదములో అంతిమార్ధంలో ("జ్వలంతం" తరువాత) "సర్వతో" చేరును |
| షణం తృతీయ అంత అర్ధస్య ఆద్యం | మూడవ పాదములో అంతిమార్ధంలో ("నృసింహం భీ"తో కూడి) "షణం" చేరును |
| నమా చతుర్థ అంత అర్ధస్య ఆద్యం | నాలుగవ పాదములో అంతిమార్ధంలో ("మృత్యుం మృత్యుం" తరువాత) "నమా" చేరును |
| తం సామ జానీయాత్ యో జానీతే సో అమృతత్వం చ గచ్ఛతి | అని సామమును తెలుసుకొనవలెను, ఎవరు తెలుసుకొనెదరో వారు అమృతత్వం పొందెదరు |

### 1.12 నారసింహ సామము సత్-చిత్-ఆనందమయ పరబ్రహ్మము

| | |
|---|---|
| తస్మాత్ ఇదం సామ సత్ చిత్ ఆనందమయం పరం బ్రహ్మ | అందుచేత ఈ సామము సత్-చిత్-ఆనందమయ పరబ్రహ్మము! |
| తం ఏవం విద్వాన్ అమృత ఇహ భవతి | ఆ సామమును తెలుసుకున్న విద్వాంసుడు ఇక్కడే అమృతుడు అగును |
| తస్మాత్ ఇదం స అంగం సామ జానీయాత్ | కావున, అంగములతో సహా సామమును తెలుసుకొనవలెను |
| యో జానీతే సో అమృతత్వం చ గచ్ఛతి | ఎవరు తెలుసుకొనెదరో వారు అమృతత్వం పొందెదరు |
| విశ్వసృజ ఏతేన వై విశ్వం ఇదం అసృజంత | విశ్వసృజ కర్త (హిరణ్యగర్భుడు) దీని (ఈ సామజ్ఞానము) చేతనే ఈ విశ్వమును సృజించెను (have manifested Himself) |
| యత్ విశ్వం అసృజంత తస్మాత్ విశ్వసృజో విశ్వం ఏనాన్ అనుప్రజాయతే | విశ్వము సృజించబడిన క్రమములో ఆ సామముచేతనే విశ్వకర్తలు అనుసరించి విశ్వములు సృజించబడి, |
| బ్రహ్మణః సలోకతాం సార్ష్టితాం సాయుజ్యం యాంతి | బ్రహ్మ యొక్క సాలోక్యమును, సమాన ఐశ్వర్యమును, సాయుజ్యమును పొందెదరు |
| తస్మాత్ ఇదం స అంగం సామ జానీయాత్ | కావున, అంగములతో సహా ఈ సామమును తెలుసుకొనవలెను |
| యో జానీతే సో అమృతత్వం చ గచ్ఛతి | ఎవరు తెలుసుకొనెదరో వారు అమృతత్వం పొందెదరు |

### 1.13 నారసింహ మంత్రములో నాలుగు పాదములలో ఉన్న నాలుగవ పదము

| | |
|---|---|
| విష్ణుం ప్రథమ అంత్యం | మొదటి పాదములో (“ఉగ్రం వీరం మహా” తరువాత) చివరలో “విష్ణుం” చేరును |
| ముఖం ద్వితీయ అంత్యం | రెండవ పాదములో (“జ్వలంతం సర్వతో” తరువాత) చివరలో “ముఖం” చేరును |
| భద్రం తృతీయ అంత్యం | మూడవ పాదములో (“నృసింహం భీషణం” తరువాత) చివరలో “భద్రం” చేరును |
| మృహం చతుర్థ అంత్యం | నాలుగవ పాదములో (“మృత్యుమృత్యుం నమా” తో కూడి) చివరలో “మృహం” చేరును |
| యో అసౌ వేద యత్ ఇదం కిం చ ఆత్మని బ్రహ్మణ్య ఏవ అనుష్టుభం జానీయాత్ | ఆ క్రమములో దీనిని తెలుసుకొని ఏ కించిత్ ఐనా కూడా అనుష్టుభ బ్రహ్మమే అని తన ఆత్మయందు తెలుసుకొనవలెను |

| | |
|---|---|
| యో జానీతే సో అమృతత్వం చ గచ్ఛతి | ఎవరు తెలుసుకొనెదరో వారు అమృతత్వం పొందెదరు |
| స్త్రీ పుంస యోః వా య ఇహ ఏవ స్థాతుం అపేక్షతే తస్మై సర్వ ఐశ్వర్యం దదాతి | స్త్రీ పురుషులు ఎవరు ఇక్కడే (ఈ జ్ఞాన స్థితిలో) ఉండగోరుదురో వారికి సర్వ ఐశ్వర్యములు కలుగును [మంత్రము 1.5 యందు స్త్రీలకు చెప్పరాదు అనునది చపలచిత్తులను ఉద్దేశించి మాత్రమే!] |

**1.14 అనుష్టుప్ ఛందస్సు అనుసరించి నారసింహ మహామంత్రము**

| | |
|---|---|
| పాదము - 1 (ఎనిమిది అక్షరములు) | ఉగ్రం వీరం మహావిష్ణుం |
| పాదము - 2 (ఎనిమిది అక్షరములు) | జ్వలంతం సర్వతోముఖం |
| పాదము - 3 (ఎనిమిది అక్షరములు ) | నృసింహం భీషణం భద్రం |
| పాదము - 4 (ఎనిమిది అక్షరములు ) | మృత్యుమృత్యుం నమామ్యహం |

**1.15 ఫలశృతి**

| | |
|---|---|
| యత్ర కుత్ర అపి మ్రియతే దేహాంతే దేవః పరమం బ్రహ్మ తారకం వ్యాచష్టే | సాముము తెలుసుకున్నవాడు ఎక్కడ ఏ విధముగా దేహము త్యజించిననూ దైవము వానికి పరబ్రహ్మ తారకము ఉపదేశించును |
| యేన అసావ్ (అసౌ) అమృతీ భూత్వా సో అమృతత్వం చ గచ్ఛతి | ఆ సోమరసముచే అమృతుడై అట్టివాడు అమృతత్వం (పునరావృత్తి రాహిత్యము) పొందును (చిత్తము పరిపూర్ణముగా బ్రహ్మములో లీనమగును) |
| తస్మాత్ ఇదగం సామ మధ్యగం జపతి | కావున, ఈ సామ మధ్యమును (సారమును) జపించవలెను |
| తస్మాత్ ఇదం సామ అంగం ప్రజాపతిః | కావున, ఈ సామ అంగమే ప్రజాపతి! |
| తస్మాత్ ఇదం సామ మధ్యగం జపతి ప్రజాపతిః | కావున, ఈ సామ మధ్యమును (సారమును) జపించినచో ప్రజాపతియే అగును |
| య ఏవం వేద ఇతి మహోపనిషత్ | ఎవరు ఈ విధంగా తెలుసుకొనునో, అని చెప్పుచున్నది ఈ మహోపనిషత్ |
| య ఏతాం మహోపనిషదం వేద సకృత పురశ్చరణో మహావిష్ణుః భవతి మహావిష్ణుః భవతి | ఎవరు ఈ మహోపనిషత్తును తెలుసుకొని సక్రమముగా పురశ్చరణ (preparation) చేయునో, వారు మహావిష్ణువు అగును, మహావిష్ణువు అగును! |

# <u>రెండవ ఖండము</u> -
# నృసింహ సామ మంత్రమునకు వివరణ

### 2.1 నారసింహ మంత్రరాజము తరింపచేయును

| | |
|---|---|
| దేవా హ వై మృత్యోః పాప్మభ్యః సంసారాత్ చ బిభీయః | దేవతలు మృత్యువు వలన, పాపముల వలన మఱియు సంసారము వలన భయము పొందిరి |
| తే ప్రజాపతిం ఉపాధావన్ తేభ్య ఏతం మంత్రరాజం నారసింహం అనుష్టుభం ప్రాయచ్ఛత్ తేన వై | వారు ప్రజాపతి వద్దకు వెళ్లి, అభ్యర్థించగా వారికి అనుష్టుభ నారసింహ మంత్రరాజమును తరింపచేయుటకు చెప్పగా |
| తే మృత్యుం అజయన్ పాప్మానం చ ఆతరం సంసారం చ ఆతరం | వారు మృత్యువును జయించిరి, పాపము నుండి తరించిరి మరియు సంసారమును దాటిరి |
| తస్మాత్ యో మృత్యోః పాప్మభ్యః సంసారాత్ చ బిభీయాత్ | కావున, ఎవరు మృత్యువు వలన, పాపముల వలన మరియు సంసారము వలన భయము చెందునో |
| స ఏతం మంత్రరాజం (నారసింహ) అనుష్టుభం ప్రతిగృహ్ణీయాత్ | వారు ఈ అనుష్టుభ నారసింహ మంత్రరాజమును ప్రతిగ్రహించినచో |
| స మృత్యుం తరతి స పాప్మానం తరతి స సంసారం తరతి | వారు మృత్యువును దాటెదరు, వారు పాపములను నశింపచేసుకొనెదరు, వారు సంసారమును తరించెదరు |

### 2.2 ప్రణవము యొక్క నాలుగు మాత్రలు

| | |
|---|---|
| తస్య హ వై ప్రణవస్య - | ఇప్పుడు ప్రణవము గురించి వివరణ - |
| యా పూర్వా మాత్రా పృథివీ అకారః స ఋగ్భిః ఋగ్వేదో బ్రహ్మా వసవో గాయత్రీ గార్హపత్యః సా సామ్నః ప్రథమః పాదో భవతి | 1) ఆ ప్రణవమునకు మొదటి మాత్ర పృథివీ రూపమైన అకారము, అది ఋక్కులతో కూడుకున్న ఋగ్వేదము, బ్రహ్మా, (అష్ట) వసువులు, గాయత్రీ ఛందస్సు, గార్హపత్యాగ్ని ఆ సామము యొక్క ప్రథమ పాదము అగును |
| ద్వితీయ అంతరిక్షం స ఉకారః స యజుర్భిః యజుర్వేదో విష్ణు రుద్రాః త్రిష్టుప్ దక్షిణాగ్నిః సా సామ్నో ద్వితీయః పాదో భవతి | 2) ఆ ప్రణవమునకు రెండవ మాత్ర అంతరిక్ష రూపమైన ఉకారము, అది యజస్సులతో కూడుకున్న యజుర్వేదము, విష్ణువు, రుద్రులు, త్రిష్టుప్ ఛందస్సు, దక్షిణాగ్ని ఆ సామము యొక్క రెండవ పాదము అగును |
| తృతీయా ద్యౌః స మకారః స సామాభిః సామవేదో రుద్రాః ఆదిత్యాః జగతీ | 3) ఆ ప్రణవమునకు మూడవ మాత్ర ద్యులోక రూపమైన మకారము, అది సామములతో కూడుకున్న సామవేదము, |

| | |
|---|---|
| ఆహవనీయః సా సామ్నః తృతీయః పాదో భవతి | రుద్రులు, ఆదిత్యులు, జగతీ ఛందస్సు, ఆహవనీయాగ్ని ఆ సామము యొక్క మూడవ పాదము |
| యా అవసానే అస్య చతుర్థి అర్ధమాత్రా సా సోమలోక ఓంకారః స అథర్వణైః మంత్రైః అథర్వ వేదః సంవర్తకో అగ్నిః మరుతో విరాడ ఏకర్షిః భాస్వతీ స్మృతా తత్ సామ్నః చతుర్థః పాదో భవతి | 4) ఆ ప్రణవమునకు చివరలో ఉన్న నాలుగవది అర్ధమాత్ర, అది సోమలోక రూపమైన ఓంకారము, అది అథర్వణ మంత్రములతో కూడుకున్న అథర్వ వేదము, సంవర్తక అగ్ని, మరుత్తులు, విరాడ (విరాజ / త్రిష్టుప్) ఛందస్సు, ఏకర్షి (the Chief Sage), భాస్వతి స్మృతులు ఆ సామము యొక్క నాలుగవ పాదము అగును |

### 2.3 నారసింహ మంత్రమునకు ఓంకారముతో కలిపి ఐదు అంగములు

| | |
|---|---|
| అష్టాక్షరః ప్రథమః పాదో భవతి అష్టాక్షరాః త్రయః పాదా భవంతి | మొదటి పాదము ఎనిమిది అక్షరములు కలది, మిగిలిన మూడు పాదములు కూడా ఎనిమిది అక్షరములు కలవు |
| ఇతి ఏవం ద్వా త్రింశత్ అక్షరాణి సంపద్యంతే ద్వాత్రింశత్ అక్షరా వా అనుష్టుప్ భవతి | ఇవి అన్నీ ముప్పది రెండు అక్షరములు అగును, అవి అనుష్టుప్ ఛందస్సులో ముప్పది రెండు అక్షరముల ప్రకారము ఉండును |
| అనుష్టుభా సర్వం ఇదం సృష్టం తస్య హ ఏతస్య పంచ అంగాని భవంతి | అనుష్టుప్ చేతనే ఈ సర్వము సృష్టింపబడినది, దానికి ఐదు అంగములు కలవు |
| చత్వారః పాదాః చత్వారి అంగాని భవంతి | నాలుగు పాదములు నాలుగు అంగములుగా కలవు |
| సప్రణవం సర్వం పంచమం భవతి | ప్రణవముతో కూడి సర్వం ఐదు అంగములు అగును |

### 2.4 అంగ న్యాసము

| | |
|---|---|
| హృదయాయ నమః, శిరసే స్వాహా, శిఖాయై వౌషట్, కవచాయు హుం, అస్త్రాయ ఫట్ ఇతి | హృదయాయ నమః, శిరసే స్వాహా, శిఖాయై వౌషట్, కవచాయు హుం, అస్త్రాయ ఫట్ అని |
| ప్రథమం ప్రథమేన యుజ్యతే, ద్వితీయం ద్వితీయేన, తృతీయం తృతీయేన, చతుర్థం చతుర్థేన, పంచమం పంచమేన వ్యతిషజతి | మొదటి పాదము మొదటి అంగముతో కలుపవలెను, రెండవది రెండవ అంగముతో, మూడవది మూడవ అంగముతో, నాలుగవది నాలుగవ అంగముతో మఱియు ఐదవది ఐదవ అంగముతో జత కలపవలెను |
| వ్యతిషిక్తావా ఇమే లోకాన్ తస్మాత్ వ్యతిషిక్తాని అంగాని భవంతి | ఈ లోకములన్నీ ఆ విధముగా అంగములతో కలగలసియుండును |
| ఓం ఇతి ఏతత్ అక్షరం ఇదగ్ం సర్వం | ఓం అను ఈ అక్షరమే ఈ జగత్ సర్వమూ! |

| | |
|---|---|
| తస్మాత్ ప్రత్యక్షరం ఉభయత ఓంకారో భవతి | కావున, ప్రతీ అక్షరమునకు రెండు ప్రక్కలా ఓంకారమే ఉండును |

**2.5 అక్షర న్యాసము**

| | |
|---|---|
| అక్షరాణాం న్యాసం ఉపదిశంతి బ్రహ్మావాదినః | (మంత్రములో) అక్షరముల యొక్క న్యాసమును బ్రహ్మావాదులు ఉపదేశించుచున్నారు |
| తస్య వాహా ఉగ్రం ప్రథమం స్థానం జానీయాత్ | దాని యొక్క క్రమములో "ఉగ్రం" మొదటి స్థానముగా తెలియవలెను |
| యో జానీతే సో అమృతత్వం చ గచ్ఛతి | ఆ విధముగా తెలుసుకున్నవాడు అమృతత్వము పొందును |
| వీరం ద్వితీయ స్థానం, మహావిష్ణుం తృతీయ స్థానం, జ్వలంతం చతుర్థం స్థానం | "వీరం" రెండవ స్థానము, "మహావిష్ణుం" మూడవ స్థానము, "జ్వలంతం" నాలుగవ స్థానము |
| సర్వతో ముఖం పంచమం స్థానం, నృసింహం షష్ఠం స్థానం | "సర్వతో ముఖం" ఐదవ స్థానము, "నృసింహం" ఆరవ స్థానము |
| భీషణం సప్తమం స్థానం, భద్రం అష్టమం స్థానం | "భీషణం" ఏడవ స్థానం, "భద్రం" ఎనిమిదవ స్థానం |
| మృత్యుమృత్యుం నవమం స్థానం, నమామి దశమం స్థానం | "మృత్యుమృత్యుం" తొమ్మిదవ స్థానం, "నమామి" పదవ స్థానం |
| అహం ఏకాదశ స్థానం జానీయాత్ | "అహం" పదకొండవ స్థానముగా తెలుసుకొనవలెను |
| యో జానీతే సో అమృతత్వం చ గచ్ఛతి | ఆ విధముగా తెలుసుకున్నవాడు అమృతత్వము పొందును |
| ఏకాదశపదా వా అనుష్టుప్ భవతి అనుష్టుభా సర్వం ఇదం సృష్టం అనుష్టుభా | పదకొండు పదములు అనుష్టుప్ (ఛందస్సు) అగును, ఈ సర్వము అనుష్టుప్ చేతనే సృష్టింపబడినది |
| సర్వం ఇదం ఉపసంహృతం తస్మాత్ సర్వం ఆనుష్టుభం జానీయాత్ | దానిచే ఈ సర్వము ఉపసంహరింపబడినది. కావున, సర్వమును అనుష్టుభముగా తెలుసుకొనవలెను. |
| యో జానీతే సో అమృతత్వం చ గచ్ఛతి | ఆ విధముగా తెలుసుకున్నవాడు అమృతత్వము పొందును |

### 2.6 ఉగ్రం అనగా

| | |
|---|---|
| దేవా హ వై ప్రజాపతిం అబ్రువత్ అథ కస్మాత్ ఉచ్యతే ఉగ్రం ఇతి | దేవతలు ప్రజాపతిని ఇట్లు అడిగెను - దేనిచేత "ఉగ్రం" అని చెప్పబడెను? |
| స హ ఉవాచ ప్రజాపతిః - | ఆ ప్రజాపతి వారితో ఇట్లు చెప్పెను - |
| యస్మాత్ స్వమహిమ్నా సర్వాన్ లోకాన్ సర్వాన్ దేవాన్ సర్వాన్ ఆత్మనః సర్వాణి భూతాని ఉద్గృహ్ణాతి | ఎందుచేత అనగా, తన మహిమ చేత సర్వ లోకములను, సర్వ దేవతలను, సర్వ జీవాత్మలను, సర్వ (పంచ మహా) భూతములను పైకి గ్రహించి |
| అజస్రం సృజతి విస్సృజతి వాసయతి ఉద్గ్రాహ్యత ఉద్గృహ్యతే స్తు హి శ్రుతం | మరల మరలా సృజించుచూ, విసర్జించుచూ, స్థితి కలిగించుచూ (మరలా) పైకి లాగి (తనలోనే) పైకి గ్రహించుచూ ఋక్కులచే స్తుతించబడుచున్నవాడగుట చేత |
| గర్తసదం యువానం మృగం న భీమం ఉపహంతుం ఉగ్రం | (అంతరాంతర హృదయ) రథముపై కూర్చున్న నిత్య యువకుడు, ఉగ్రరూపుడై భీకరమైన మృగము వలె సంహారము చేయువాడు (లయకారుడు) |
| మృడా జరిత్రే సింహః తవా నో అన్యంతే అస్మత్ నివపంతు సేనాః | "నృసింహా! కరుణతో నా జీర్ణత్వమును (మృత్యువును) నీ సేనచే చెల్లాచెదురు చేయుము!" |
| తస్మాత్ ఉచ్యత ఉగ్రం ఇతి | కావున, "ఉగ్రం" అని చెప్పబడుచున్నాడు |

### 2.7 వీరం అనగా

| | |
|---|---|
| అథ కస్మాత్ ఉచ్యతే వీరం ఇతి | అప్పుడు "వీరం" అని దేనిచేత చెప్పబడుచున్నది? |
| యస్మాత్ స్వమహిమ్నా సర్వాన్ లోకాన్ సర్వాన్ దేవాన్ సర్వాన్ ఆత్మనః సర్వాణి భూతాని విరమతి విరామయతి | ఎందుచేత అనగా, తన మహిమ చేత సర్వ లోకములను, సర్వ దేవతలను, సర్వ జీవాత్మలను, సర్వ (పంచ మహా) భూతములను విరమించి స్థంభింపచేయును |
| అజస్రం సృజతి విస్సృజతి వాసయతి | మరల మరలా సృజించుచూ, విసర్జించుచూ, స్థితి కలిగించును |
| యతో వీరః కర్మణ్యః సుదక్షో యుక్తగ్రావా జాయతే దేవకామః | దేనిచే వీరుడు, కర్మ కుశలుడు, మంచి దక్షత కలిగినవాడు, రాయి నుండి (స్థంభము నుండి) ఉద్భవించినవాడు, దేవకాముడు |
| తస్మాత్ ఉచ్యతే వీరం ఇతి | అందు చేత "వీరం" అని చెప్పబడుచున్నాడు |

### 2.8 మహావిష్ణుం అనగా

| | |
|---|---|
| అథ కస్మాత్ ఉచ్యతే మహావిష్ణుం ఇతి | అప్పుడు "మహావిష్ణుం" అని దేనిచేత చెప్పబడుచున్నది? |
| యస్మాత్ స్వమహిమ్నా సర్వాన్ లోకాన్ సర్వాన్ దేవాన్ సర్వాన్ ఆత్మనః సర్వాణి భూతాని వ్యాప్నోతి వ్యాపయతి | ఎందుచేత అనగా, తన మహిమ చేత సర్వ లోకములను, సర్వ దేవతలను, సర్వ జీవాత్మలను, సర్వ (పంచ మహా) భూతములను వ్యాపించి వ్యాపింపచేయును |
| స్నేహో యథా పలలపిండం శాంతమూలం ఓతం ప్రోతం అనువ్యాప్తం వ్యతిషక్తో వ్యాప్యతే వ్యాపయతే | మూలమునందు శాంతము కలిగినవాడు, నువ్వుల నూనె ధార వలె ఓతప్రోతమై (సృష్టిలో సర్వము ఒకదానికొకటి ముడిపడి) అఖండమై వ్యాపించి వ్యాపింపచేయువాడు |
| యస్మాత్ న జాతః పరో అన్యో అస్తియ ఆవివేశ భువనాని విశ్వా ప్రజాపతిః ప్రజయా సంవిదానః త్రీని జ్యోతీగ్ంషి స చ తే సషోడశీం | ఎందుచేత అనగా, ఎవరికన్నా ఇతరమైనది పుట్టదో, ఎవరు లోకములన్నీ ప్రవేశించి విశ్వుడై ఉన్నాడో, ప్రజలతో కూడుకునియున్న ప్రజాపతియో, మూడు జ్యోతిస్సులను (సూర్య చంద్ర అగ్నులను) వ్యాపించినాడో, షోడశ కళా రూపుడై ఉన్నాడో |
| తస్మాత్ ఉచ్యతే మహావిష్ణుం ఇతి | అందు చేత అతడు మహావిష్ణుం అని చెప్పబడుచున్నాడు |

### 2.9 జ్వలంతం అనగా

| | |
|---|---|
| అథ కస్మాత్ ఉచ్యతే జ్వలంతం ఇతి | అప్పుడు "జ్వలంతం" అని దేనిచేత చెప్పబడుచున్నది? |
| యస్మాత్ స్వమహిమ్నా సర్వాన్ లోకాన్ సర్వాన్ దేవాన్ సర్వాన్ ఆత్మనః సర్వాణి భూతాని | తన మహిమ చేత సర్వ లోకములను, సర్వ దేవతలను, సర్వ జీవాత్మలను, సర్వ (పంచ మహా) భూతములను |
| స్వతేజసా జ్వలతి జ్వాలాయతి జ్వాల్యతే జ్వాలయతే | స్వకీయ తేజస్సు చేత జ్వలించునో, జ్వలింపచేయునో, జ్వలింపబడునో, జ్వలింపబడునట్లు చేయునో |
| సవితా ప్రసవితా దీప్తో దీపయన్ దీప్యమానః | సవిత్తు (సూర్య స్వరూపుడు), ప్రసవిత్తు (పితృదేవతా స్వరూపుడు), ప్రకాశించువాడు, ప్రకాశింపచేయువాడు, ఎల్లప్పుడు ప్రకాశించువాడు |
| జ్వలన్ జ్వలితా తపన్ వితపన్ సంతపన్ | జ్వలించువాడు, జ్వలింపచేయువాడు, తపించువాడు, విశేషముగా తపించువాడు, బాగుగా తపించువాడు |
| రోచనో రోచమానః శోభనః శోభమానః కల్యాణః | సంతోషించువాడు, సంతోషింపచేయువాడు, శోభనుడు, శోభమానుడు, కళ్యాణ స్వరూపుడు |
| తస్మాత్ ఉచ్యతే జ్వలంతం ఇతి | అందు చేత జ్వలంతం అని చెప్పబడుచున్నాడు |

### 2.10 సర్వతో ముఖం అనగా

| | |
|---|---|
| అథ కస్మాత్ ఉచ్యతే సర్వతో ముఖం ఇతి | అప్పుడు “సర్వతో ముఖం” అని దేనిచేత చెప్పబడుచున్నది? |
| యస్మాత్ స్వమహిమ్నా సర్వాన్ లోకాన్ సర్వాన్ దేవాన్ సర్వాన్ ఆత్మనః సర్వాణి భూతాని | తన మహిమ చేత సర్వ లోకములను, సర్వ దేవతలను, సర్వ జీవాత్మలను, సర్వ (పంచ మహా) భూతములను |
| స్వయం అనింద్రియో అపి సర్వతః పశ్యతి సర్వతః శృణోతి సర్వతో గచ్ఛతి | స్వయముగా తనకు ఇంద్రియాలు లేనివాడైనా సర్వత్రా చూచువాడు, సర్వత్రా వినువాడు, సర్వత్రా గమనము చేయువాడు |
| సర్వత ఆదత్తే సర్వగః సర్వగతః తిష్ఠతి | అన్నిటినీ స్వీకరించువాడు, సర్వమును పొందియున్నవాడు, సర్వగతుడు (సర్వవ్యాపకుడు) అయిఉన్నవాడు |
| ఏకః పురస్తాత్ య ఇదం బభూవ యతో బభూవ భువనస్య గోప్తా | ఏక స్వరూపుడు, ఈ సర్వమునకూ ముందే ఉన్నవాడు, భువనమునకు అంతర్లీనముగా రక్షకుడై ఉన్నవాడు |
| యం ఏతి భువనం సాంపరాయే నమామి తం అహం సర్వతోముఖం ఇతి | కష్టము (అవసరము) వచ్చినప్పుడు లోకస్థులు ఎవరిని తమ హృదయములో నమస్కరించుదురో వారికి నేను సర్వతోముఖుడను (అని ప్రకటించువాడు) |
| తస్మాత్ ఉచ్యతే సర్వతో ముఖం ఇతి | అందు చేత “సర్వతో ముఖం” అని చెప్పబడుచున్నాడు |

### 2.11 నృసింహం అనగా

| | |
|---|---|
| అథ కస్మాత్ ఉచ్యతే నృసింహం ఇతి | అప్పుడు “నృసింహం” అని దేనిచేత చెప్పబడుచున్నది? |
| యస్మాత్ సర్వేషాం భూతానాం నృ (నరః) వీర్యతమః శ్రేష్ఠతమః చ సింహో వీర్యతమః శ్రేష్ఠతమః చ | ఎందుచేత అన్ని భూతములలో మనిషి వీర్యోత్తముడో, ఉత్తమ శ్రేష్ఠుడో మఱియు సింహము కూడా వీర్యతమమైనదో, శ్రేష్ఠతమమైనదో |
| తస్మాత్ నృసింహ ఆసీత్ పరమేశ్వరో | దాని (శ్రేష్ఠాతిశ్రేష్ఠత్వము) చేత నృసింహరూపుడై (చెప్పబడి) ఉన్నాడు పరమేశ్వరుడు |
| జగత్ హితం వా ఏతత్ రూపం యత్ అక్షరం భవతి | జగత్తుకు హితకరమైన ఆ నృసింహ రూపమేదో అది అక్షరము (నాశనము / మార్పు లేనిది) |
| ప్రతతి విష్ణుః స్తవతే వీర్యాయ మృగోన భీమః కుచరో గరిష్ఠః | వ్యాపించుటచేత విష్ణువు, వీర్యమునకై స్తుతించబడువాడు, మృగము (సింహము) వలె భీకరముగా చరించు గరిష్ఠుడు |
| యస్య ఉరుషు త్రిషు విక్రమణేషు అధిక్షియంతి భువనాని విశ్వా | తన యొక్క విశాలత్వము చేత మూడు (పాదములచే) లోకముల ఆక్రమణయందు విశ్వము చిన్నదయిపోవుటచే (అనగా, |

| | |
|---|---|
| | విశ్వవ్యాప్తుడై విశ్వమునకంటే వేరై విశ్వాత్మకుడు అగుటచే) |
| తస్మాత్ ఉచ్యతే నృసింహం ఇతి | అందుచేత నృసింహం అని చెప్పబడును |

**2.12 భీషణం అనగా**

| | |
|---|---|
| అథ కస్మాత్ ఉచ్యతే భీషణం ఇతి | అప్పుడు "భీషణం" అని దేనిచేత చెప్పబడుచున్నది? |
| యస్మాత్ భీషణం యస్య రూపం దృష్ట్వా | ఎందుచేత అనగా, ఎవని యొక్క భీషణమైన రూపము చూచి |
| సర్వే లోకాన్ సర్వే దేవాన్ సర్వాణి భూతాని భీత్యా పలాయంతే | సర్వ లోకవాసులు, సర్వ దేవతలు, అన్ని భూతములు భయపడి పలాయనము చెందుదురో |
| స్వయం యతః కుతః చ న బిభేతి | స్వయముగా ఎవరి వలన కూడా భయము చెందడో |
| భీషా అస్మాత్ వాతః పవతే భీషా ఉదేతి సూర్యః | ఎవని భయము చేత (1) వాయువు వీచుచున్నాడో, ఎవని భయము చేత (2) సూర్యుడు ఉదయించుచున్నాడో |
| భీషా అస్మాత్ అగ్నిః ఇంద్రః చ మృత్యుః ధావతి పంచమ ఇతి | ఎవని భయము చేత (3) అగ్ని, (4) ఇంద్రుడు మఱియు ఐదవదగు (5) మృత్యువు (విధి నిర్వహణలో) త్వరపడుదురో |
| తస్మాత్ ఉచ్యతే భీషణం ఇతి | అందుచేత భీషణం అని చెప్పబడును |

**2.13 భద్రం అనగా**

| | |
|---|---|
| అథ కస్మాత్ ఉచ్యతే భద్రం ఇతి | అప్పుడు "భద్రం" అని దేనిచేత చెప్పబడుచున్నది? |
| యస్మాత్ స్వయం భద్రో భూత్వా సర్వదా భద్రం దదాతి | ఎందుచేత అనగా, స్వయముగా భద్రుడై సర్వదా భద్రము ఇచ్చువాడు |
| రోచనో రోచమానః శోభనః శోభమానః కల్యాణః | ప్రకాశుడై, ప్రకాశమానుడై, శోభనుడై, శోభమానుడై, కళ్యాణ స్వరూపుడు అయిఉన్నాడు |
| భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః | దేవతలారా! భద్రమైన విషయములే మేము చెవులతో వినెదము గాక! |
| భద్రం పశ్యేమ అక్షభిః యజత్రాః | యజ్ఞశీలురమై భద్రమైన విషయములే కన్నులతో చూచెదము గాక! |
| స్థిరైః అంగైః తుష్టువాగ్ం సః తనూభిః | స్థిరమైన అంగములతో కూడిన శరరీములతో లోకయజ్ఞ కార్యముల ద్వారా స్తుతించి మిమ్ములను (దేవతలను) సంతృప్తి పరచెదము గాక! |
| వ్యశేమ దేవహితం యత్ ఆయుః | దైవహితము కొఱకు మాత్రమే మా ఆయువును గడిపెదము గాక! |

| | |
|---|---|
| తస్మాత్ ఉచ్యతే భద్రం ఇతి | అందుచేతనే భద్రం అని చెప్పబడును |

<u>NOTE -</u>
యజ్ఞము అనగా, విశ్వము (the Entire System). ఈ యజ్ఞ కార్యక్రమములలో మనుగడకు అవసరమయ్యే ధర్మములను (Universal Properties and Functions) దేవతలు అని చెప్పబడెను. ఉదా- అగ్ని, వాయువు, భూమి మొదలగువారు.

[ *భగవద్గీత* (3–11) ] పరస్పర సహకారిణులై దేవతలు జీవుల కొఱకు పనిచేసెదరు, జీవులు / మనుష్యులు దేవతల హితమునకై కర్మలను చేయవలెను. ఇదే యజ్ఞ నియమము!

ప్రకృతి ప్రేరణచే జీవులన్నీ తమ జీవిత కాలము గడుపును. వాటిలో బుద్ధి ప్రత్యేకత కలిగిన మనుష్యులు జ్ఞాన సిద్ధి లక్ష్యముగా యజ్ఞ భావముతో జీవితములు గడుపటయే వేద శాస్త్రములు సూచించును.

**2.14 మృత్యుమృత్యుం అనగా**

| | |
|---|---|
| అథ కస్మాత్ ఉచ్యతే మృత్యుమృత్యుం ఇతి | అప్పుడు “మృత్యుమృత్యుం” అని దేని చేత చెప్పబడుచున్నది? |
| యస్మాత్ స్వమహిమ్నా స్వభక్తానాం స్మృత ఏవ మృత్యుం అపమృత్యం చ మారయతి | ఎందుచేత అనగా, స్వకీయ మహిమచేత తన భక్తులకు తనను స్మరించినంతమాత్రమునే వారికి మృత్యువును, అపమృత్యువును కూడా తొలగించువాడు |
| య ఆత్మదా బలదా యస్య విశ్వ ఉపాసతే ప్రశిషం యస్య దేవాః | ఎవడు తన ఆత్మను ఇచ్చువాడు, బలమును ఇచ్చువాడు, ఎవడు విశ్వాత్ముడో, విశ్వములోని వారిచే ఉపాసించబడునో, దేవతలు (Universal Properties and Functions) ఎవని యొక్క సంతతో |
| యస్య ఛాయా అమృతం | ఎవని యొక్క ఛాయ అమృతమో |
| యో మృత్యుమృత్యుః కస్మై దేవాయ హవిషా విధేమ | ఎవడు మృత్యువుకే మృత్యువో (మృత్యువుకు అతీతుడో, సాక్షియో) ఆ దేవుని కొఱకు కాక మరెవరికి యజ్ఞ హవిస్సులు సమర్పించెదము? |
| తస్మాత్ ఉచ్యతే మృత్యుమృత్యుం ఇతి | అందువలనే “మృత్యుమృత్యుం” అని చెప్పబడెను |

### 2.15 నమామి అనగా

| | |
|---|---|
| అథ కస్మాత్ ఉచ్యతే నమామి ఇతి | అప్పుడు “నమామి” అని దేనిచేత చెప్పబడుచున్నది? |
| యస్మాత్ ఆద్యం సర్వే దేవానాం అంతి ముముక్షవో బ్రహ్మవాదినః చ | ఎందుచేత అనగా, సర్వులకు ముందే ఉన్న ఆద్యుడిగా ఎవనిని సర్వ దేవతలు, ముముక్షువులు మఱియు బ్రహ్మవాదులు తలచుదురో |
| ప్రసూనం బ్రహ్మణస్పతిః మంత్రం వదతి ఉక్థ్యం | ఎవనిని ప్రజాపతికి పతియై ఉత్పత్తిస్థానముగా, మంత్ర దేవతగా చెప్పుదురో |
| యస్మిన్ ఇంద్రో వరుణో మిత్రో అర్యమా దేవా ఓకాంసి చక్రిరే | ఎవని యందు ఇంద్రుడు, వరుణుడు, మిత్రుడు (సూర్యుడు), అర్యముడు (ఆదిత్యులలో ఒకడు), దేవతలు నివాసము ఉండి రక్షణ పొందుచున్నారో |
| తస్మాత్ ఉచ్యతే నమామి ఇతి | దానిచేత “నమామి” అని చెప్పబడుచున్నాడు |

### 2.16 అహం అనగా

| | |
|---|---|
| అథ కస్మాత్ ఉచ్యతే అహం ఇతి | అప్పుడు “అహం ” అని దేనిచేత చెప్పబడుచున్నది? |
| అహం అస్మి ప్రథమజా ఋతస్య | ఋతమునకు (అనుభవములో సందర్భ సత్యముగా తోచుచున్నదానికి) ముందే అహం (నేను) జన్మించి ఉన్నాను |
| పూర్వం దేవేభ్యో అమృతస్య నాభిః | దేవతలకు కూడా పూర్వమైన, అమృతమునకు నాభి (మూలము) అయి ఉన్న |
| యో మా దదాతి స ఇ దేవం ఆవాహః అహం అన్నమన్నమదంతమద్మి (అన్నం అన్నం అదంతం అద్మి) | అటువంటి దేవుని ఆహ్వానించి ఎవరైతే అహం అనే అన్నమును అన్నముగా అంతరంగమునందే సమర్పించునో |
| అహం విశ్వం భువనమభ్యభవాం (భువనం అభి అభవాం) సువర్ణజ్యోతీః య ఏవం వేద | (ఆ దేవుడే నేను అయి) నేనే విశ్వమును, భువనమునకు స్థితి లయములు చేయు సువర్ణజ్యోతి (శుద్ధ చిత్) స్వరూపుడను అని ఈ విధముగా తెలుసుకున్నవాడు అగును |
| ఇతి మహోపనిషత్ | ఇది ఈ మహోపనిషత్ |

# మూడవ ఖండము - నృసింహ మంత్రమునకు శక్తి-బీజములు

### 3.1 నారసింహ మంత్రమునకు శక్తి బీజములు ఏవి?

| | |
|---|---|
| దేవా హ వై ప్రజాపతిం అబ్రువన్ - | దేవతలు ప్రజాపతిని అడిగిరి - |
| అనుష్టుభస్య మంత్రరాజస్య నారసింహస్య శక్తిం బీజం నో బ్రూహి భగవన్ ఇతి | భగవాన్! నారసింహుని అనుష్టుభ మంత్రరాజము యొక్క శక్తి, బీజము గురించి మాకు వివరించుము |

### 3.2 నారసింహ మంత్రమునకు మాయయే శక్తి

| | |
|---|---|
| స హ ఉవాచ ప్రజాపతిః - | అప్పుడు ఆ ప్రజాపతి చెప్పెను - |
| మాయా వా ఏషా నారసింహీ సర్వం ఇదం సృజతి | నారసింహుని మాయ చేతనే ఈ సర్వమూ సృజింపబడినది |
| సర్వం ఇదం రక్షతి సర్వం ఇదం సంహరతి | మాయ చేతనే ఈ సర్వము రక్షింపబడుచున్నది మఱియు ఈ సర్వము సంహరింపబడుచున్నది |
| తస్మాత్ మాయాం ఏతాం శక్తిం విద్య అద్య | అందుచేత ఆ మాయనే శక్తి అని ఇప్పుడు తెలుసుకొనవలెను |
| ఏతాం మాయాం శక్తిం వేద | ఎవరు మాయను శక్తిగా తెలుసుకొనెదరో |
| స పాప్మానం తరతి, స మృత్యుం తరతి, స సంసారం తరతి | వారు పాపమునుండి తరించుదురు, వారు మృత్యువును దాటుదురు, వారు సంసారమును జయించుదురు |
| సో అమృతత్వం చ గచ్ఛతి, మహతీం శ్రియం అశ్నుతే | వారు అమృతత్వం పొందెదరు, మహత్తరమైన శ్రియమును (సంపదను) పొందెదరు |

### 3.3 నారసింహ మంత్రమునకు ఆకాశమే బీజము

| | |
|---|---|
| మీమాంస తే బ్రహ్మవాదినః హ్రస్వా దీర్ఘా ప్లుతా చ ఇతి | బీజము గురించి బ్రహ్మవాదులు మీమాంస పడుదురు - అది హ్రస్వమా, దీర్ఘమా, ప్లుతమా? అని<br><br>[హ్రస్వము = ఒక మాత్ర, దీర్ఘం = రెండు మాత్రలు, ప్లుతం = మూడు మాత్రలు ] |

| | |
|---|---|
| యది హ్రస్వా భవతి, సర్వం పాప్మానం దహతి, అమృతత్త్వం చ గచ్ఛతి | అది హ్రస్వం అయినచో (హ్రస్వ బీజముగా ఉచ్చరించినచో) సర్వ పాపములు దహించును, అమృతత్వం పొందుదురు |
| యది దీర్ఘా భవతి మహతీం శ్రియం అవాప్నోతి అమృతత్వం చ గచ్ఛతి | అది దీర్ఘము అయినచో మహత్తరమైన సంపద పొందెదరు, అమృతత్వం పొందెదరు |
| యది ప్లుతా భవతి జ్ఞానవాన్ భవతి అమృతత్వం చ గచ్ఛతి | అది ప్లుతమైనచో జ్ఞానవంతులు అగుదురు, అమృతత్వం పొందెదరు |
| తత్ ఏతత్ ఋషిణా ఉక్తం నిదర్శనం | ఈ విధముగా ఋషులచే నిదర్శనము చెప్పబడినది |
| స ఈం పాహి య ఋజీషిత రుద్రః | ఆ బీజ సోమరస స్వరూప రుద్రుడు మమ్ము రక్షించు గాక! |
| శ్రియం లక్ష్మీం ఔపలాం అంబికాం గాం | మా శ్రియమును, లక్ష్మిని, అంబికను (పంటలను), గోవులను రక్షించు గాక! |
| షష్ఠీం చ యాం ఇంద్రసేన ఇతి అదాహుః | ఇంద్రసేన అని చెప్పబడు ఆ దైవము షష్టిని (సంతానమును) రక్షించు గాక!<br><br>[Note: కానుపు తరువాత తల్లి బిడ్డలు ఆరు రోజులు సున్నితముగా ఉండును, ఆ ఆరు రోజులు పరిరక్షించును గాక!] |
| తాం విద్యాం బ్రహ్మయోనిం సరూపాం ఇహ ఆయుషే శరణం అహం ప్రపద్యే | బ్రహ్మవిద్య ద్వారా బ్రహ్మముతో సారూప్యము పొందుటకు (అధ్యయన అభ్యాసములకు) కావలసిన ఆయుష్షు కొఱకు నేను శరణాగతి వేడుకొనుచున్నాను! |
| సర్వేషాం వా ఏతత్ భూతానాం ఆకాశః పరాయణం | ఈ సర్వ భూతములకు ఆకాశమే పరాయణము (మూల తత్త్వము) |
| సర్వాణి హ వా ఇమాని భూతాని ఆకాశాత్ ఏవ జాయంతే | అన్ని భూతములు కూడా ఆకాశము వలనే ప్రకటించబడుచున్నవి |
| ఆకాశాత్ ఏవ జాతాని జీవంతి | సర్వ భూతములు ఆకాశము వలనే జనించుచున్నవి, జీవించుచున్నవి |
| ఆకాశం ప్రయంతి అభిసంవిశంతి | ఆకాశమునందే ప్రలయము చెందుచున్నవి |
| తస్మాత్ ఆకాశం బీజం విద్యా తత్ ఏవ జ్యాయః | కావున, ఆకాశమే బీజము అని తెలుసుకొనవలెను |
| తత్ ఏతత్ ఋషిణా ఉక్తం నిదర్శనం | ఇదే ఋషులచే నిదర్శనము చెప్పబడినది |
| హంసః శుచిః అద్వసుః | ఆ నారసింహ పరబ్రహ్మము పరమహంస, శుద్ధుడు, అద్వయుడు అయి ఉన్నాడు |

| | |
|---|---|
| అంతరిక్ష సత్ హ ఉతా వేదిషద్ అతిథిః దురోణ సత్ | సర్వము ఓతప్రోతముగా అంతరిక్షమే (ఆకాశమే) నివాసముగా ప్రకటితమై ఉన్న అతిథి (కాలాతీతుడు) |
| నృషద్వర సత్ ఋత సత్ వ్యోమ సత్ అబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్ | పురుషోత్తముడు, ఋతము, సత్యము, (చిత్) ఆకాశ స్వరూపుడు, నీటియందు గోవులందు ధర్మమునందు పర్వతములందు అంతటా ప్రకటితమై ఉన్న మహనీయుడు |
| య ఏవం వేద ఇతి మహోపనిషత్ | ఈ విధముగా తెలుసుకొనవలెను అని చెప్పుచున్నది ఈ మహోపనిషత్ |

# నాలుగవ ఖండము - నృసింహ అనుష్టుభమునకు అంగ మంత్రములు

### 4.1 నారసింహ మంత్రమునకు అంగ మంత్రములు

| | |
|---|---|
| దేవా హ వై ప్రజాపతిం అబ్రువత్ | దేవతలు ప్రజాపతిని అడిగెను - |
| అనుష్టుభస్య మంత్రరాజస్య నారసింహస్య అంగ మంత్రాత్ నో బ్రూహి భగవన్ ఇతి | భగవాన్! నారసింహ అనుష్టుభ మంత్రరాజమునకు అంగ మంత్రములు మాకు వివరించండి |
| స హ ఉవాచ పజాపతిః | ఆ ప్రజాపతి వారికి ఇట్లు చెప్పెను - |
| ప్రణవం సావిత్రీం యజుః లక్ష్మీం నృసింహ గాయత్రీం ఇతి అంగాని జానీయాత్ | ప్రణవము, సావిత్రీ, యజుస్సు అనే లక్ష్మి, నృసింహ గాయత్రీ మంత్రములు నృసింహ మంత్రరాజమునకు అంగములుగా తెలుసుకొనవలెను |
| యో జానీతే సో అమృతత్వం చ గచ్ఛతి | ఎవరు తెలుసుకొనెదరో వారు అమృతత్వం పొందెదరు |

### 4.2 జీవాత్మయే ఓంకార బ్రహ్మము

| | |
|---|---|
| ఓం ఇతి ఏతత్ అక్షరం ఇదగ్ంం సర్వం | ఓం అను ఈ అక్షరమే ఇక్కడ ఉన్న సర్వము |
| తస్య ఉపవ్యాఖ్యానం భూతం భవత్ భవిష్యత్ ఇతి | దాని యొక్క ఉపవ్యాఖ్యానమే భూత కాలము, వర్తమానము మఱియు భవిష్యత్తు |
| సర్వం ఓంకార ఏవ | సర్వము ఓంకారమే! |
| యత్ చ అన్యత్ త్రికాల అతీతం తత్ అపి ఓంకార ఏవ | ఏదైతే మూడు కాలములకు అతీతమో అది అంతా కూడా ఓంకారమే! |

| | |
|---|---|
| సర్వం హి ఏతత్ బ్రహ్మ | ఈ సర్వమూ బ్రహ్మమే! |
| అయం ఆత్మా బ్రహ్మ | ఈ ఆత్మ (నేను అను భావముతో ఉన్న జీవుడు) బ్రహ్మమే! |

**4.3 జీవాత్మయే చతుష్పాద బ్రహ్మము**

| | |
|---|---|
| సో అయం ఆత్మా చతుష్పాత్ జాగరిత స్థానో బహిః ప్రజ్ఞః | నాలుగు (జాగ్రత్-స్వప్న-సుషుప్తి-తురీయ) పాదములు కలిగిన ఆ ఈ ఆత్మ యొక్క జాగరిత స్థానమే బాహ్య ప్రజ్ఞ |
| సప్త అంగ ఏకోనవింశతి ముఖః స్థూల భుక్ వైశ్వానరః ప్రథమః పాదః | అది ఏడు (7) అంగములతో, పంతొమ్మిది (19) ముఖములతో [నోరులతో] ప్రకటితమైన స్థూల భోక్తయైన "వైశ్వానరుడు" - ఇది ఆత్మ యొక్క మొదటి పాదము<br><br>[సప్త (7) అంగాః = 1) ద్యులోకము - శిరస్సు 2) సూర్యుడు - నేత్రములు 3) వాయువు - ప్రాణము 4) ఆకాశము - దేహ మధ్య భాగము 5) జలము - మూత్ర స్థానము 6) భూమి - పాదములు 7) అగ్ని - నోరు]<br><br>[ఏకోనవింశతి (19) ముఖాః = ఐదు జ్ఞానేంద్రియములు 1) చెవులు - వినికిడి 2) కన్నులు - చూపు 3) చర్మము - స్పర్శ 4) ముక్కు - వాసన 5) నోరు - రసము; ఐదు కర్మేంద్రియములు 6) వాక్కు 7) చేతులు 8) పాదములు 9) పాయువు - మల విసర్జనం 10) ఉపస్థ - మూత్ర విసర్జనం; పంచ ప్రాణములు - 11) ప్రాణ 12) అపాన 13) వ్యాన 14) ఉదాన 15) సమాన; అంతరంగ చతుష్టయము 16) మనస్సు 17) బుద్ధి 18) చిత్తము 19) అహంకారము] |
| స్వప్నస్థానో అంతఃప్రజ్ఞః సప్తాంగ ఏకోనవింశతిముఖః ప్రవివిక్త భుక్ తైజసో ద్వితీయః పాదః | స్వప్న స్థానము, అంతర ప్రజ్ఞ, ఏడు (7) అంగములతో పంతొమ్మిది (19) ముఖములతో [నోరులతో] ప్రకటితమైన ప్రవివిక్త (ఏకాంత) భోక్తయైన "తైజసుడు" - ఇది ఆత్మ యొక్క రెండవ పాదము |
| యత్ర సుప్తో న కంచన కామం కామయతే, న కంచన స్వప్నం పశ్యతి | ఎక్కడ సుప్తి (నిద్ర) స్థితిలో ఏ కోరిక కలిగి ఉండడో, ఏ కొంచెము స్వప్నము కూడా చూడడో |
| తత్ సుషుప్తం సుషుప్తస్థాన ఏకీభూతః ప్రజ్ఞాన ఘన ఏవ ఆనందమయో హి | ఆ సుషుప్తియందు సుషుప్త స్థాన ఏకీభూతుడు, ప్రజ్ఞాన ఘనుడే ఆనందమయుడు, |
| ఆనంద భుక్ చేతోముఖః ప్రాజ్ఞః తృతీయ పాదః | ఆనంద భోక్తయైన చేతోముఖుడైన "ప్రాజ్ఞుడు" - ఇది ఆత్మ యొక్క మూడవ పాదము |

| | |
|---|---|
| ఏష స్వర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషో అంతర్యామి ఏష యోనిః | [తురీయము నాలుగవ పాదము.] ఇతడే (ఈ ఆత్మయే) సర్వేశ్వరుడు, ఇతడే సర్వజ్ఞుడు, ఇతడే అంతర్యామి, ఇతడే యోని |
| సర్వస్య ప్రభవ అపి అయౌ హి భూతానాం | ఇతడే సర్వ భూతములకు ప్రభవ (జన్మ కారణ) స్థానము మరియు లయ స్థానము |
| నా అంతః ప్రజ్ఞం, న బహిః ప్రజ్ఞం, న ఉభయతః ప్రజ్ఞం, న ప్రజ్ఞం, న అప్రజ్ఞం, న ప్రజ్ఞాన ఘనం | ఇతడు అంతర ప్రజ్ఞ కాడు, బాహ్య ప్రజ్ఞ కాడు, ఉభయ ప్రజ్ఞలు కాడు, ప్రజ్ఞ కాడు, అప్రజ్ఞ కాడు, ప్రజ్ఞాన ఘనుడు కాడు |
| అదృష్టం, అవ్యవహార్యం, అగ్రాహ్యం, అలక్షణం, అచింత్యం, అవ్యపదేశ్యం, ఏకాత్మ్య ప్రత్యయసారం | అదృష్టుడు (దృష్టము కాడు), అవ్యవహార్యుడు, అగ్రాహ్యుడు, అలక్షణుడు, అచింత్యుడు, అనిర్వచనీయుడు, ఏకాత్మ ప్రత్యయ (హేతువు) సారమైనవాడు |
| ప్రపంచ ఉపశమం, శాంతం, శివం, అద్వైతం, చతుర్థం మన్యంతే స ఆత్మా స విజ్ఞేయః | ప్రపంచము ఉపశమించు స్థానము, శాంతుడు, శివుడు, అద్వైతుడు, చతుర్థము (తురీయము) లేదా నాలుగవ పాదము అని తలచదరు - అతడే ఆత్మ, అతడే విజ్ఞేయుడు (తెలియబడదగినవాడు, తెలియబడునదంతా తానే అయినవాడు) |

### 4.4 సావిత్రీ అష్టాక్షర మంత్రము

| | |
|---|---|
| అథ సావిత్రీ, గాయత్ర్యా యజుషా ప్రోక్తా తయా సర్వం ఇదం వ్యాప్తం | ఇప్పుడు సావిత్రీ గురించి! గాయత్రీ మంత్రము చేత, యజుస్సు చేత చెప్పబడినట్లుగా దాని(ఆత్మ) చేతనే ఈ సర్వము వ్యాప్తమై ఉన్నది |
| ఘృణిః ఇతి ద్వే అక్షరే, సూరియ ఇతి త్రీణి, ఆదిత్య ఇతి త్రీణి | "ఘృణిః (సూర్యరశ్మి)" అని రెండు అక్షరములు, "సూరియ" అని మూడు అక్షరములు, "ఆదిత్య" అని మూడు అక్షరములు (2+3+3 = 8) |
| ఏతత్ వై సావిత్రస్య అష్టాక్షరం పదగ్ం శ్రియా అభిషిక్తం | ఇదే సావిత్రి యొక్క అష్టాక్షర మంత్రము, శ్రీకారము చేత అభిషిక్తమైనది |
| య ఏవం వేద, శ్రియా స హ ఏవ అభిషిచ్యతే | ఎవరు ఈ విధముగా తెలిసుకొనునో వారు శ్రియము (సంపద) చేత అభిషిక్తుడగును |
| తత్ ఏతత్ ఋచ అభియుక్తం | ఈ విధముగా ఋచము (ఋుక్కు) నిర్ధారించెను |
| ఋచో అక్షరే పరమే వ్యోమన్ యస్మిన్ దేవా అధివిశ్వే నిషేదుః | పరమ ఆకాశ (చిదాకాశ) స్థానమైన వేదాక్షరమునందు ఆ విశ్వే దేవతలందరు అధిష్ఠించియున్నారు |

| | |
|---|---|
| యః తత్ న వేద కిం ఋచా కరిష్యతి | ఎవడు దానిని తెలుసుకొనలేడో వాడికి ఋక్కులు వలన ఏమి ఉపయోగము? [ఉపయోగము లేదు అని భావము] |
| య ఇత్ తత్ విదుః త ఇమే సమాసత ఇతి న హ వా ఏతస్యర్చా న యజుషా న సామ్నార్థో అస్తి యః సావిత్రీం వేద ఇతి | ఎవరు దానిని బాగుగా తెలిసుకొనెదరో వారికి ఋక్కుతో కాని, యజుస్సుతో కాని, సామముతో కాని ఇక పనిలేదు (ఎందుచేత అనగా, వారు ఋక్కులు యొక్క, యజుస్సు యొక్క, సామము యొక్క అర్థం తెలుసుకున్నవారే అగుదురు), ఎవరు ఆ సావిత్రిని ఈ విధముగా తెలుసుకొనునో! |

### 4.5 మహాలక్ష్మీ యజుః గాయత్రీ మంత్రము

| | |
|---|---|
| ఓం భూర్లక్ష్మీర్భువర్లక్ష్మీస్స్వర్లక్ష్మీః కాలకర్ణీ తన్నో లక్ష్మీ ప్రచోదయాత్ | ఓం భూః లక్ష్మీః, భువః లక్ష్మీః, స్వః లక్ష్మీః, కాలకర్ణీ తన్నో (తత్ నో) లక్ష్మీ ప్రచోదయాత్ |
| ఇతి ఏషా వై మహాలక్ష్మీ యజుః గాయత్రీ చతుర్వింశతి అక్షరా భవతి | ఇది మహాలక్ష్మీ యజుర్ గాయత్రీ మంత్రము, ఇది ఇరువది నాలుగు (24) బీజ అక్షరములు కలది |
| గాయత్రీ వా ఇదగ్ం సర్వం యత్ ఇదం కిం చ | ఏ కించిత్ సహా ఈ సర్వమూ గాయత్రీయే అయి ఉన్నది |
| తస్మాద్య ఏతాం మహాలక్ష్మీం యాజుషీం వేద మహతీం శ్రియం అశ్నుతే | కావున, ఎవరు ఈ మహాలక్ష్మీ యజుస్సును తెలుసుకొనెదరో వారు మహత్తరమైన సంపద పొందుదురు |

### 4.6 నృసింహ గాయత్రీ మంత్రము

| | |
|---|---|
| ఓం నృసింహాయ విద్మహే వజ్రనఖాయ ధీమహి తన్నస్సిగ్ంహః ప్రచోదయాత్ | ఓం నృసింహాయ విద్మహే వజ్రనఖాయ ధీమహి తన్నో సింహః ప్రచోదయాత్ |
| ఇతి ఏషా వై నృసింహ గాయత్రీ | ఇదే నృసింహ గాయత్రీ మంత్రము |
| దేవానాం వేదానాం నిదానం భవతి | దేవతలకు, వేదములకు ఇదే మూలము |
| య ఏవం వేద నిదానవాన్ భవతి | దీనిని ఈ విధముగా తెలియువాడు నిదానుడు (స్థితప్రజ్ఞుడు) కాగలడు |

### 4.7 నృసింహ దేవుని స్వాత్మయందు దర్శనము చేయించు మంత్రములు

| | |
|---|---|
| దేవా హ వై ప్రజాపతిం అబ్రువత్ అథ | అప్పుడు దేవతలు ప్రజాపతిని అడిగెను - |
| కైః మంత్రైః స్తుతో దేవః ప్రీతో భవతి స్వాత్మానం దర్శయతి | ఏ మంత్రములచే స్తుతించబడగా నృసింహ దేవుడు ప్రీతి చెంది స్వాత్మయందు దర్శనమిచ్చునో |

| | |
|---|---|
| తాన్ నో బ్రూహి భగవన్ ఇతి | వాటిని మాకు చెప్పుము, భగవాన్! |
| స హ ఉవాచ ప్రజాపతిః | వారికి ప్రజాపతి ఇట్లు చెప్పెను - |
| 1. ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ యః చ బ్రహ్మ భూః భువః సువః తస్మై వై నమో నమః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యః చ బ్రహ్మ" భూః భువః సువః తస్మై వై నమో నమః<br>[ఓం. ఎవడు నృసింహ దేవ భగవంతుడో, ఎవడు బ్రహ్మయై, భూ-భువ-సువ లోకములకు ఆత్మయో - వానికి నమస్కారము] |
| (యథా ప్రథమ మంత్రో ఉక్తా వా ఆది అంతౌ తథా ద్రష్టవ్యౌ) | ఈ మొదటి మంత్రములో వలె మొదలు చివరలు జతచేసుకొనవలెను.<br>అనగా - "ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ <క్రింద చెప్పిన లక్షణము> భూః భువః సువః తస్మై వై నమో నమః" |
| 2. యః చ విష్ణుః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యః చ విష్ణుః " భూః భువః సువః తస్మై వై నమో నమః |
| 3. యః చ మహేశ్వరః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యః చ మహేశ్వరః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| 4. యః చ పురుషః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యః చ పురుషః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| 5. యః చ ఈశ్వరః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యః చ ఈశ్వరః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| 6. యా సరస్వతీ | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యా సరస్వతీ" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| 7. యా శ్రీః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యా శ్రీః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| 8. యా గౌరీ | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యా గౌరీ" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| 9. యా ప్రకృతిః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యా ప్రకృతిః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| 10. యా విద్యా | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యా విద్యా " భూః భువః సువః తస్మై వై నమో నమః |

| | |
|---|---|
| **11.** యః చ ఓంకారః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యః చ ఓంకారః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| **12.** యాః చ తస్రోర్ధమాత్రాః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యాః చ తస్రోర్ధమాత్రాః " భూః భువః సువః తస్మై వై నమో నమః |
| **13.** యే వేదాః సా అంగాః స శాఖాః స ఇతిహాసాః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యే వేదాః సా అంగాః స శాఖాః స ఇతిహాసాః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| **14.** యే చ పంచాగ్నయః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యే చ పంచాగ్నయః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| **15.** యాః సప్త మహావ్యాహృతయః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యాః సప్త మహావ్యాహృతయః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| **16.** యే చ అష్టౌ లోకపాలాః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యే చ అష్టౌ లోకపాలాః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| **17.** యే చ అష్టౌ వసవః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యే చ అష్టౌ వసవః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| **18.** యే చ ఏకాదశ రుద్రాః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యే చ ఏకాదశ రుద్రాః " భూః భువః సువః తస్మై వై నమో నమః |
| **19.** యే చ ద్వాదశ ఆదిత్యాః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యే చ ద్వాదశ ఆదిత్యాః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| **20.** యే చ అష్టౌ గ్రహాః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యే చ అష్టౌ గ్రహాః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| **21.** యాని పంచ మహాభూతాని | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యాని పంచ మహాభూతాని " భూః భువః సువః తస్మై వై నమో నమః |
| **22.** యః చ కాలః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యః చ కాలః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| **23.** యః చ మనుః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యః చ మనుః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| **24.** యః చ మృత్యుః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యః చ మృత్యుః" భూః భువః సువః తస్మై వై నమో నమః |

| | |
|---|---|
| 25. యః చ యమః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యః చ యమః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| 26. యః చ అంతకః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యః చ అంతకః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| 27. యః చ ప్రాణః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యః చ ప్రాణః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| 28. యః చ సూర్యః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యః చ సూర్యః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| 29. యః చ సోమః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యః చ సోమః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| 30. యః చ విరాట్ పురుషః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యః చ విరాట్ పురుషః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| 31. యః చ జీవః | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యః చ జీవః" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| 32. యః చ సర్వం | ఓం యో హ వై నృసింహో దేవో భగవాన్ "యః చ సర్వం" భూః భువః సువః తస్మై వై నమో నమః |
| ఇతి ద్వాత్రింశత్ | ఇవి ముప్పది రెండు (32) మంత్రములు |
| ఇతి తాన్ ప్రజాపతిః అబ్రవీత్ | అని వారికి (దేవతలకు) ప్రజాపతి చెప్పెను |
| ఏతైః మంత్రైః నిత్యం దేవం స్తువధ్వం | ఈ మంత్రములచే భావయుక్తముగా నిత్యము దైవమును స్తుతించినచో |
| తతో దేవః ప్రీతో భవతిః, స్వాత్మానం దర్శయతి | ఆ దైవము ప్రీతి చెందును, స్వాత్మయందు దర్శనమీయును |
| తద్య ఏతైః మంత్రైః నిత్యం దేవం స్తౌతి, స దేవం పశ్యతి, | ఎవరు ఈ మంత్రములచే నృసింహ దేవుని నిత్యము స్తుతించునో వారు ఆ దేవుని చూడగలరు, |
| సో అమృతత్వం చ గచ్ఛతి య ఏవం వేద, ఇతి మహోపనిషత్ | ఎవరు ఈ విధముగా తెలిసుకొనునో వారు అమృతత్వం పొందుదురు, ఇది మహోపనిషత్ |

# ఐదవ ఖండము - నారసింహ సుదర్శన మహాచక్రము

### 5.1 నారసింహ సుదర్శన మహాచక్రము వివరణకై ప్రశ్న

| | |
|---|---|
| దేవా హ వై ప్రజాపతిం అబ్రువత్ | దేవతలు ప్రజాపతిని అడిగిరి - |
| అనుష్టుభస్య మంత్రరాజస్య నారసింహస్య మహాచక్రం నామ చక్రం నో బ్రూహి భగవన్ ఇతి | నారసింహ అనుష్టుభ మంత్రము యొక్క "మహాచక్రం" అని నామము గల చక్రమును గురించి మాకు చెప్పుము, భగవాన్! |
| సార్వకామికం మోక్షద్వారం యత్ యోగిన ఉపదిశంతి స హ ఉవాచ ప్రజాపతిః | దేనినైతే సర్వ కామములు తీర్చునదిగా, మోక్షద్వారముగా యోగులు ఉపదేశించుదురో దానిని ప్రజాపతి వారికి చెప్పెను |

### 5.2 షడక్షర సుదర్శన మహాచక్రం వర్ణన

| | |
|---|---|
| షట్ అరం వా ఏతత్ సుదర్శనం మహాచక్రం తస్మాత్ షడక్షరం భవతి | ఆ సుదర్శన చక్రమున ఆరు (6) అరములు (సువ్వలు = Spokes of a wheel), కావున అది ఆరు (6) అక్షరములు కలది |
| షట్ పత్రం చక్రం భవతి, షడ్వా ఋతవ ఋతుభిః సంమితం భవతి | చక్రము ఆరు పత్రములు (ఆకులు) కలది, ఋతువులు ఆరు కావున ఆ పత్రములు సమ్మితమై (సమానమై) ఉన్నవి |
| మధ్యే నాభిః భవతి నాభ్యాం వా ఏతే అరాః ప్రతిష్ఠితా | చక్రము మధ్యన నాభి ఉండును, నాభియందు అరములు ప్రతిష్ఠితమై ఉండును |
| మాయయా ఏతత్ సర్వం వేష్టితం భవతి | మాయచే ఈ సర్వము చుట్టబడియున్నది [ఈశ్వర మాయా ప్రభావము చేత కాలచక్రము ప్రవర్తిస్తున్నది] |
| నా ఆత్మానం మాయా స్పృశతి తస్మాత్ మాయయా బహిః వేష్టితం భవతి | మాయ ఆత్మను స్పృశించదు. కావున, మాయ చక్రము బయట వేష్టితమై ఉండును. |

### 5.3 అష్టాక్షర సుదర్శన మహాచక్రం వర్ణన

| | |
|---|---|
| అథ అష్ట అరం అష్ట పత్రం చక్రం భవతి | ఇక మహా చక్రము ఎనిమిది (8) అరములు (సువ్వలు), ఎనిమిది (8) పత్రములు (ఆకులు) కలిగినది |
| అష్ట అక్షరా వై గాయత్రీ గాయత్ర్యా సమ్మితం భవతి | ఎనిమిది (8) అక్షరములు కలది గాయత్రీ ఛందస్సు, ఆ గాయత్రీతో సమ్మితమై (సమానమై) ఉన్నది |
| బహిః మాయయా వేష్టితం భవతి | బాహ్యమున మాయచేత పరివేష్టితమై ఉన్నది |

| | |
|---|---|
| క్షేత్రం క్షేత్రం వై మాయ ఏషా సంపద్యతే | క్షేత్రమే మాయా క్షేత్రము అయి ఉన్నది కదా!<br><br>[క్షేత్రజ్ఞుడు ఆత్మ, క్షేత్రము అనాత్మ!] |

### 5.4 ద్వాదశ సుదర్శన మహాచక్రం వర్ణన

| | |
|---|---|
| అథ ద్వాదశ అరం ద్వాదశ పత్రం చక్రం భవతి | పిమ్మట మహా చక్రము పన్నెండు (12) అరములు (సువ్వలు), పన్నెండు (12) పత్రములు (ఆకులు) కలిగినది |
| ద్వాదశాక్షరా వై జగతీ జగత్యా సమ్మితం భవతి | పన్నెండు (12) అక్షరములు కలది జగతీ ఛందస్సు, ఆ జగతీతో సమ్మితమై (సమానమై) ఉన్నది |
| మాయయా బహిర్వేష్టితం భవతి | మాయ అ చక్రము బాహ్యమున పరివేష్టితమై ఉన్నది |

### 5.5 షోడశ సుదర్శన మహాచక్రం వర్ణన

| | |
|---|---|
| అథ షోడశ అరం షోడశ పత్రం చక్రం భవతి | పిమ్మట మహా చక్రము పదహారు (16) అరములు (సువ్వలు), పదహారు (16) పత్రములు (ఆకులు) కలిగినది |
| షోడశ కలో వై పురుషః పురుష ఏ వేదగ్ం సర్వం పురుషేణ సంమితం భవతి | ఆత్మయే షోడశ (16) కళా పురుషుడు, ఏ పురుషుడు వేదముచే సూచింపబడుచున్నాడో ఆ పురుషునితో సమ్మితమై (సమానమై) ఈ చక్రము ఉన్నది |
| మాయయా బహిః వేష్టితం భవతి | మాయచేత ఆ చక్రము బాహ్యమున పరివేష్టితమై ఉన్నది |

### 5.6 ద్వాత్రింశత్ సుదర్శన మహాచక్రం వర్ణన

| | |
|---|---|
| అథ ద్వాత్రింశత్ అరం ద్వాత్రింశత్ పత్రం చక్రం భవతి | పిమ్మట మహా చక్రము ముప్పది రెండు (32) అరములు (సువ్వలు), ముప్పది రెండు (32) పత్రములు (ఆకులు) కలిగినది |
| ద్వాత్రింశత్ అక్షరా వా అనుష్టుప్ భవతి అనుష్టుభా సర్వం ఇదం భవతి | ముప్పది రెండు (32) అక్షరములు కలది అనుష్టుప్ ఛందస్సు, అనుష్టుభమే ఈ సర్వము అయిఉన్నది |
| బహిః మాయయా వేష్టితం భవతి | చక్రము బయట మాయచేత పరివేష్టితమై ఉండును |

### 5.7 సుదర్శన మహాచక్రము వివరణ

| | |
|---|---|
| అరైః వా ఏతత్ సుబద్ధం భవతి | అరములచే (చక్రమునకు ఉన్న సువ్వలచే) ఈ చక్రము బాగుగా సుబద్ధమై ఉండును |
| వేదా వా ఏతే అరాః పత్రైః వా ఏతత్ | వేదములే చక్రమునకు ఉన్న అరములు, అవి పత్రములచే |

| సర్వతః పరాక్రమతి | అమరిక చేయబడినది |
|---|---|
| ఛందాంసి వై పత్రాణి ఏతత్ సుదర్శనం మహాచక్రం | ఛందస్సులే పత్రములు, ఇది సుదర్శన మహాచక్రము! |
| తస్య మధ్యే నాభ్యాం తారకం యత్ అక్షరం నారసింహం ఏక అక్షరం తత్ భవతి | దాని మధ్యమున నాభియందు తారకము, ఏది నారసింహ ఏకాక్షర మంత్రమో అది తారకము |
| షట్ సుపత్రేషు షడక్షరం సుదర్శనం భవతి | ఆరు (6) సుపత్రములందు షడక్షర (6) సుదర్శన మంత్రం యొక్క అక్షరములు ఉండును |
| అష్ట సుపత్రేషు అష్టాక్షరం నారయణం భవతి | ఎనిమిది (8) సుపత్రములందు అష్టాక్షర (8) నారాయణ మంత్రం యొక్క అక్షరములు ఉండును |
| ద్వాదశ సుపత్రేషు ద్వాదశ అక్షరం వాసుదేవం భవతి | పన్నెండు (12) సుపత్రములందు ద్వాదశాక్షర (12) వాసుదేవ మంత్రం యొక్క అక్షరములు ఉండును |
| షోడశ సుపత్రేషు మాతృకాద్యాః స బిందుకాః షోడశః స్వరా భవంతి | పదహారు (16) సుపత్రములందు బిందువులతో సహా మాతృకాది అక్షరములు షోడశ (16) స్వరాలు ఉండును |
| ద్వాత్రింశత్ సుపత్రేషు ద్వాత్రింశత్ అక్షరం మంత్రరాజం నారసింహం అనుష్టుభం భవతి | ముప్పది రెండు (32) సుపత్రములందు అనుష్టుభ నారసింహ మంత్రరాజము యొక్క ద్వాత్రింశత్ (32) మంత్రాక్షరములు ఉండును |

**5.8 సుదర్శన మహాచక్రమున దేవతల ప్రతిష్ఠ**

| | |
|---|---|
| తద్వా ఏతత్ సుదర్శనం నామ మహాచక్రం సార్వకామికం మోక్షద్వారం | అదియే ఈ సుదర్శన నామ మహాచక్రం, ఇది సర్వ సత్కామములు ఇచ్చునది, మోక్షద్వారము |
| ఋఙ్మయం యజుర్మయం సామమయం బ్రహ్మమయం అమృతమయం భవతి | ఋక్‌మయము, యజుర్మయము, సామమయము, బ్రహ్మమయము, అమృతమయము అయి ఉన్నది |
| తస్య పురస్తాత్ వసవ ఆసతే రుద్రా దక్షిణత ఆదిత్యాః పశ్చాత్ విశ్వేదేవా ఉత్తరతో | దాని తూర్పున వసువులు ఉందురు, దక్షిణమున రుద్రులు, పశ్చిమమున ఆదిత్యులు, ఉత్తరమున విశ్వేదేవతలు ఉందురు |
| బ్రహ్మ విష్ణు మహేశ్వరా నాభ్యాం సూర్యాచంద్రం అసౌ పార్శ్వయోః | నాభి (మధ్య) యందు బ్రహ్మ విష్ణు మహేశ్వరులు, ప్రక్కల యందు సూర్యచంద్రులు ఉందురు |
| తత్ ఏతత్ ఋచాభి ఉక్తం, ఋచో అక్షరే పరమే వ్యోమన్ యస్మిన్ దేవా అధి విశ్వే నిషేదుః | ఈ విధముగా ఋక్కులుచే చెప్పబడెను ఋక్కు సూచించు అక్షరమైన పరమైన ఆకాశము (చిదాకాశము) యందు విశ్వములోని అధి దేవతలు అందరూ అధిష్ఠించి ఉందురు |

### 5.9 సుదర్శన మహాచక్రము మహత్యము

| | |
|---|---|
| యః తత్ న వేద కిం ఋచా కరిష్యతి | దీనిని ఎవడు తెలుసుకొనడో వాడు ఋక్కుతో ఏమి చేయును? (వాడిని ఋక్కు ఏమి ఉద్ధరించును?) |
| య ఇత్ తత్ విదుః త ఇమే సమానత ఇతి | ఎవడు దీనిని తెలుసుకొనునో అతడు దీనికి (ఋక్కులకు / చక్రమునకు) సమానత పొందును |
| తత్ ఏతత్ సుదర్శనం మహాచక్రం బాలో వా యువా వా వేద స మహాన్ భవతి | ఆ ఈ సుదర్శన మహాచక్రమును బాలుడు కాని, యువకుడు కాని ఎవడు తెలుసుకొనునో అతడు మహాన్ అగును |
| స గురుః సర్వేషాం మంత్రాణాం ఉపదేష్టా భవతి | అతడు సర్వులకు గురువు అయి మంత్రములను ఉపదేశించు అర్హత పొందును |
| అనుష్టుభా హోమం కుర్యాత్ అనుష్టుభ అర్చనం కుర్యాత్ తత్ ఏతత్ రక్షోఘ్నం | అనుష్టుభా హోమము చేసినచో, అనుష్టుభా అర్చన చేసినచో అది రాక్షసులను చంపును (అంతఃశత్రువులు జయింపబడును) |
| మృత్యుతారకం గురుణా లబ్ధం కంఠే బాహౌ శిఖాయాం వా బధ్నీత | గురువుచే లభించిన మృత్యుతారకం కంఠమునందు లేక బాహువునందు లేక శిఖయందు కట్టి ధరించవలెను |
| సప్తద్వీపవతీ భూమిః దక్షిణార్థం న అవకల్పతే | అటువంటి గురువుకు దక్షిణ కొఱకు సప్తద్వీపములు ఇచ్చినను తక్కువే అగును |
| తస్మాత్ శ్రద్ధయా యాం కాం చిద్ గాం దద్యాత్ సా దక్షిణా భవతి | కావున, శ్రద్ధతో ఏదో ఒక (మంచి) గోవును సమర్పించినచో అదే (సరియైన) దక్షిణ అగును |

### 5.10 ఫలశృతి

| | |
|---|---|
| దేవా హ వై ప్రజాపతిం అబ్రువత్ అనుష్టుభస్య మంత్రరాజస్య నారసింహస్య ఫలం నో బ్రూహి భగవన్ ఇతి | దేవతలు ప్రజాపతిని ఇట్లు అడిగెను - హే భగవాన్! నారసింహుని యొక్క అనుష్టుభ మంత్రమునకు ఫలము మాకు చెప్పుము |
| స హ ఉవాచ ప్రజాపతిః | వారికి ప్రజాపతి ఇట్లు చెప్పెను - |
| య ఏతం మంత్రరాజం నారసింహం అనుష్టుభం నిత్యం అధీతే | ఎవడు ఈ అనుష్టుభమైన నారసింహ మంత్రరాజ భావమును నిత్యము అధ్యయనము చేయునో |
| సో అగ్నిపూతో భవతి, స వాయుపూతో భవతి, స ఆదిత్యపూతో భవతి | అతడు అగ్నిపూతుడు అగును (అగ్నిచే పవిత్రమైనవాడు అగును), అతడు వాయుపూతుడు అగును, అతడు ఆదిత్యపూతుడు అగును |

| | |
|---|---|
| స సోమపూతో భవతి, స సత్యపూతో భవతి, స బ్రహ్మపూతో భవతి | అతడు సోమపూతుడు అగును, అతడు సత్యపూతుడు అగును, అతడు బ్రహ్మపూతుడు అగును |
| స విష్ణుపూతో భవతి, స రుద్రపూతో భవతి, స దేవపూతో భవతి | అతడు విష్ణుపూతుడు అగును, అతడు రుద్రపూతుడు అగును, అతడు దేవపూతుడు అగును |
| స సర్వపూతో భవతి, స సర్వపూతో భవతి | అతడు సర్వపూతుడు అగును, అతడు సర్వపూతుడు అగును |

| | |
|---|---|
| య ఏతం మంత్రరాజం నారసింహం అనుష్టుభం నిత్యం అధీతే | ఎవడు ఈ అనుష్టుభమైన నారసింహ మంత్రరాజ భావమును నిత్యము అధ్యయనము చేయునో |
| స మృత్యుం తరతి, స పాప్మానం తరతి, స బ్రహ్మహత్యాం తరతి | అతడు మృత్యువు తరించును, అతడు పాపములు తరించును, అతడు బ్రహ్మహత్యా పాపము నుండి తరించును |
| స భ్రూణహత్యాం తరతి, స వీరహత్యాం తరతి, స సర్వహత్యాం తరతి | అతడు బ్రూణ (ప్రాణి) హత్యా పాపము నుండి తరించును, అతడు వీర హత్యా పాపము నుండి తరించును, అతడు సర్వ హత్యా పాపము నుండి తరించును |
| స సంసారం తరతి, స సర్వం తరతి, స సర్వం తరతి | అతడు సంసారమును తరించును, అతడు సర్వమును తరించును, అతడు సర్వమును తరించును |

| | |
|---|---|
| య ఏతం మంత్రరాజం నారసింహం అనుష్టుభం నిత్యం అధీతే | ఎవడు ఈ అనుష్టుభమైన నారసింహ మంత్రరాజ భావమును నిత్యము అధ్యయనము చేయునో |
| సో అగ్నిం స్తంభయతి, స వాయుం స్తంభయతి, స ఆదిత్యం స్తంభయతి | అతడు అగ్నిని స్తంభింపచేయును, అతడు వాయువును స్తంభింపచేయును, అతడు ఆదిత్యుని స్తంభింపచేయును |
| స సోమం స్తంభయతి, స ఉదకం స్తంభయతి, స సర్వాన్ దేవాన్ స్తంభయతి | అతడు చంద్రుని స్తంభింపచేయును, అతడు నీటిని స్తంభింపచేయును, అతడు సర్వ దేవతలను స్తంభింపచేయును |
| స సర్వాన్ గ్రహాన్ స్తంభయతి, స విషం స్తంభయతి, స విషం స్తంభయతి | అతడు సర్వ గ్రహములను స్తంభింపచేయును, అతడు విషమును స్తంభింపచేయును, అతడు విషమును స్తంభింపచేయును |

| | |
|---|---|
| య ఏతం మంత్రరాజం నారసింహం అనుష్టుభం నిత్యం అధీతే | ఎవడు ఈ అనుష్టుభమైన నారసింహ మంత్రరాజ భావమును నిత్యము అధ్యయనము చేయునో |
| స దేవాన్ ఆకర్షయతి, స యక్షాన్ ఆకర్షతి, స నాగాన్ ఆకర్షయతి | అతడు దేవతలను ఆకర్షించును, అతడు యక్షులను ఆకర్షించును, అతడు నాగులను ఆకర్షించును |

| | |
|---|---|
| స గ్రహాన్ ఆకర్షయతి, స మనుష్యాన్ ఆకర్షయతి, స సర్వాన్ ఆకర్షయతి | అతడు గ్రహాలను ఆకర్షించును, అతడు మనుష్యులను ఆకర్షించును, అతడు సర్వమును ఆకర్షించును |
| య ఏతం మంత్రరాజం నారసింహం అనుష్టుభం నిత్యం అధీతే | ఎవడు ఈ అనుష్టుభమైన నారసింహ మంత్రరాజ భావమును నిత్యము అధ్యయనము చేయునో |
| స భూర్లోకం జయతి, స భువర్లోకం జయతి, స స్వర్లోకం జయతి | అతడు భూలోకమును జయించును, అతడు భువర్లోకమును జయించును, అతడు స్వర్లోకమును జయించును |
| స మహర్లోకం జయతి, స జనో లోకం జయతి, స తపో లోకం జయతి | అతడు మహర్లోకమును జయించును, అతడు జన లోకమును జయించును, అతడు తపో లోకమును జయించును |
| స సత్య లోకం జయతి, స సర్వాన్ లోకాన్ జయతి, స సర్వాన్ లోకాన్ జయతి | అతడు సత్య లోకమును జయించును, అతడు సర్వ లోకములను జయించును, అతడు సర్వ లోకములను జయించును! |
| య ఏతం మంత్రరాజం అనుష్టుభం నిత్యం అధీతే | ఎవడు ఈ అనుష్టుభమైన నారసింహ మంత్రరాజ భావమును నిత్యము అధ్యయనము చేయునో |
| సో అగ్నిష్టోమేన యజతే, స ఉక్థేన యజతే, స షోడశినా యజతే | అతడు యజ్ఞష్టోమ యాగము చేసినవాడగును, అతడు ఉక్థ యాగము చేసినవాడగును, అతడు షోడశి యాగము చేసినవాడగును |
| స వాజపేయేన యజతే, సో అతిరాత్రేణ యజతే, సో ఆప్తోర్యామేణ యజతే | అతడు వాజపేయ యాగము చేసినవాడగును, అతడు అతిరాత్ర (రాత్రి అంతా) యాగము చేసినవాడగును, అతడు ఆప్తోర్యామ యాగము చేసినవాడగును |
| సో అశ్వమేధేన యజతే, స సర్వైః క్రతుభిః యజతే, స సర్వైః క్రతుభిః యజతే | అతడు అశ్వమేధ యాగము చేసినవాడగును, అతడు అన్ని క్రతువులు చేసినవాడగును, అతడు అన్ని క్రతువులు చేసినవాడగును! |
| య ఏతం మంత్రరాజం అనుష్టుభం నిత్యం అధీతే | ఎవడు ఈ అనుష్టుభమైన నారసింహ మంత్రరాజ భావమును నిత్యము అధ్యయనము చేయునో |
| స ఋచో అధీతే, స యజూంషి అధీతే, స సామాని అధీతే | అతడు ఋక్కును అధ్యయనము చేసినవాడగును, అతడు యజస్సును అధ్యయనము చేసినవాడగును, అతడు సామమును అధ్యయనము చేసినవాడగును |
| సో అథర్వణం అధీతే, సో అంగిరసం అధీతే, స శాఖా అధీతే | అతడు అథర్వణమును అధ్యయనము చేసినవాడగును, అతడు ఆంగీరసమును అధ్యయనము చేసినవాడగును, వాటి శాఖలు చదివినవాడగును |

| | |
|---|---|
| స పురాణాని అధీతే, స కల్పాన్ అధీతే, స గాథా అధీతే, స నారాశంసీః అధీతే | అతడు పురాణములు అధ్యయనము చేసినవాడగును, అతడు కల్పములు అధ్యయనము చేసినవాడగును, అతడు గాథలు అధ్యయనము చేసినవాడగును, అతడు నారాశంసులు అధ్యయనము చేసినవాడగును |
| స ప్రణవం అధీతే, యః ప్రణవం అధీతే స సర్వం అధీతే, స సర్వం అధీతే | అతడు ప్రణవము అధ్యయనము చేసినవాడగును, ఎవడు ప్రణవమును అధ్యయనము చేయునో అతడు సర్వము అధ్యయనము చేసినవాడగును, సర్వము అధ్యయనము చేసినవాడు! |

| | |
|---|---|
| అనుపనీత శతం ఏకం ఏకేన ఉపనీతేన తత్ సమం | ఉపనయనము కానివారు వందమందితో ఉపనీతుడు ఒక్కడు సమానము |
| ఉపనీత శతం ఏకం ఏకేన గృహస్థేన తత్ సమం | ఉపనీతులు వందమందితో గృహస్థుడు ఒక్కడు సమానము |
| గృహస్థ శతం ఏకం ఏకేన వానప్రస్థేన తత్ సమం | గృహస్థులు వందమందితో వానప్రస్థుడు ఒక్కడు సమానము |
| వానప్రస్థ శతం ఏకం ఏకేన యతినా తత్ సమం | వానప్రస్థుడు వందమందితో యతి ఒక్కడు సమానము |
| యతీనాం తు శతం పూర్ణం ఏకం ఏకేన రుద్రజాపకేన తత్ సమం | యతులు పూర్తిగా వందమందితో రుద్రము జపము చేయు ఒకేఒక్కనితో సమానము |
| రుద్రజాపక శతం ఏకం ఏకేన అథర్వశిరః శిఖా అధ్యాపకేన తత్ సమం | రుద్రజాపకులు వందమందితో అథర్వ వేద శిరస్సును (వేదాంతమును) శిఖా అధ్యయనము చేసి బోధించు అధ్యాపకునితో సమానము |
| తాపనీయ ఉపనిషద్ అధ్యాపక శతం ఏకం ఏకేన మంత్రరాజ అధ్యాపకేన తత్ సమం | తాపనీయ ఉపనిషద్ అధ్యాపకులు వందమందితో ఒక మంత్రరాజ అధ్యాపకునితో సమము |

| | |
|---|---|
| తద్వా ఏతత్ పరమం ధామ మంత్రరాజ అధ్యాపకస్య | అటువంటి మంత్రరాజ అధ్యాపకునకు కలుగు పరమ ధామము ఏట్టిదనగా |
| యత్ర న సూర్యః తపతి, యత్ర న వాయుః వాతి, యత్ర న చంద్రమా భాతి | ఎక్కడ సూర్యుడు తపించడో, ఎక్కడ వాయువు వీయడో, ఎక్కడ చంద్రుడు ప్రకాశించడో |
| యత్ర న నక్షత్రాణి భాంతి, యత్ర న అగ్నిః దహతి, యత్ర న మృత్యుః ప్రవిశతి, యత్ర న దుఃఖం | ఎక్కడ నక్షత్రాలు ప్రకాశించవో, ఎక్కడ అగ్ని దహించదో, ఎక్కడ మృత్యువు ప్రవేశించదో, ఎక్కడ దుఃఖము లేదో |

| | |
|---|---|
| సదానందం, పరమానందం, శాంతం, శాశ్వతం | ఆ పదము సదానందము, పరమానందము, శాంతము, శాశ్వతము |
| సదాశివం, బ్రహ్మాది వందితం, యోగి ధ్యేయం, పరమం పదం | సదాశివము, బ్రహ్మాదులచే వందితము, యోగి యొక్క ధ్యేయము, పరమ పదము |
| యత్ర గత్వా న నివర్తంతే యోగినః | ఎక్కడకు చేరినచో యోగికి పునరావృత్తి ఉండదో |
| తత్ ఏతత్ ఋచాభి ఉక్తం | అదే ఋక్కులచే చెప్పబడినది |
| తత్ విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సూరయః | ఆ విష్ణువు పరమ పదమును ఎల్లప్పుడు విద్వాంసులు చూచుచుండురు |
| దివి ఇవ చక్షుః ఆతతం | ఆకాశము వలె అంతటా కన్నులు (చూపు) వ్యాపించియున్నది |
| తత్ విప్రా సో విపన్యవో జాగృవాంసః సమింధతే | విప్రులు (సత్యము తెలుసుకున్నవారు) మహదాశ్చర్యముతో జాగరితులై ఆ ప్రకాశమును దర్శించుచున్నారు |
| విష్ణోః యత్ పరమం పదం | విష్ణువు యొక్క పరమపదము ఏదో |
| తత్ ఏతత్ నిష్కామస్య భవతి, తత్ ఏతత్ నిష్కామస్య భవతి | అది కేవలము నిష్కాముడే పొందును, అది కేవలము నిష్కాముడే పొందును |
| య ఏవం వేద, ఇతి ఉపనిషత్ | ఎవడు ఈ విధముగా తెలుసుకొనునో అని చెప్పుచున్నది ఈ ఉపనిషత్ |

అథర్వణ వేదాంతర్గత

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

# 25A నృసింహ పూర్వ తాపిని ఉపనిషత్

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

## సారాంశ పుష్పమ్

- జగత్తుకు కారణ కార్యములు ఏకత్వ, అద్వైత బ్రహ్మమే అని వర్ణించబడెను. మొట్టమొదట బ్రహ్మము నుండి మిథ్యాజ్ఞానము / స్వకీయ మాయచే ప్రజాపతి (హిరణ్యగర్భుడు) ప్రకటింపబడెను. ఆతని యందు సృష్టి చేయవలనను కామము ఉదయించెను.

- హిరణ్యగర్భుడు తపస్సు తపించెను, అతడు తపస్సు చేసినవాడై అనుష్టుభ ఛందస్సులో ఉన్న నారసింహ మంత్రరాజమును దర్శించెను. దాని చేతనే ఈ సర్వమును సృజించెను.

- వాక్కే అనుష్టుప్, అనుష్టుప్ వాక్కులోనే లయమగును, వాక్కులోనే ఉదయించును. ఛందస్సులలో పరమ ఉత్కృష్టమైనది ఈ అనుష్టుప్.

- ముప్పది రెండు అక్షరముల సామమును తెలుసుకొనవలెను. దానిని ఎవరు తెలుసుకొనెదరో వారు అమృతత్వం పొందెదరు.

- నృసింహ సామము యొక్క నాలుగు పాదముల విశిష్ఠత
    1. అగ్నియును, దేవతలు, ఈ సర్వము, విశ్వ భూతములు, ప్రాణములు, ఇంద్రియములు, పశువులు, అన్నం, అమృతం, సమ్రాట్, స్వరాట్, విరాట్ - ఇవన్నీ ఆ సామము యొక్క ప్రథమ పాదముగా తెలుసుకొనవలెను
    2. ఋక్, యజ, సామ, అథర్వ వేదముల రూపుడు, సూర్యుడు, ఆదిత్యుని అంతరమైన హిరణ్మయుడైన పురుషుడు - ఆ సామము యొక్క ద్వితీయ పాదముగా తెలుసుకొనవలెను
    3. ఎవడు ఓషధులకు ప్రభువు, తారలకు అధిపతి అయిన సోముడో - వాడు సామమునకు తృతీయ పాదముగా తెలుసుకొనవలెను
    4. అతడే బ్రహ్మ, అతడే శివుడు, అతడే హరి, అతడే ఇంద్రుడు, అతడే అక్షరుడు, పరమైన స్వరాట్టు - ఆ సామము యొక్క నాలుగవ పాదముగా తెలుసుకొనవలెను

- అనుష్టుప్ ఛందస్సు అనుసరించి నారసింహ మహామంత్రము :-

| | |
|---|---|
| పాదము - 1 (ఎనిమిది అక్షరములు) | ఉగ్రం వీరం మహావిష్ణుం |
| పాదము - 2 (ఎనిమిది అక్షరములు) | జ్వలంతం సర్వతోముఖం |
| పాదము - 3 (ఎనిమిది అక్షరములు ) | నృసింహం భీషణం భద్రం |
| పాదము - 4 (ఎనిమిది అక్షరములు ) | మృత్యుమృత్యుం నమామ్యహం |

- విశ్వసృజ కర్త (హిరణ్యగర్భుడు) దీని (సామజ్ఞానము) చేతనే ఈ విశ్వమును సృజించెను. విశ్వము సృజించబడిన (manifested) క్రమములో ఆ సామముచేతనే విశ్వకర్తలను అనుసరించి విశ్వములు జనించినవి.

- ఎవరు మృత్యువు వలన, పాపముల వలన మరియు సంసారము వలన భయము చెందునో వారు ఈ అనుష్టుభ నారసింహ మంత్రరాజ సామమును ప్రతిగ్రహించినచో వారు మృత్యువును దాటెదరు, వారు పాపములను నశింపచేసుకొనెదరు, వారు సంసారమును తరించెదరు.

- ప్రణవము గురించి వివరణ - ప్రణవములోని మాత్రలకు అనుసంధానిస్తూ నృసింహ సామము (సామ్య జ్ఞానము) యొక్క నాలుగు పాదములు
    1. ప్రణవమునకు మొదటి మాత్ర **పృథివి** రూపమైన 'అ'కారము, అది ఋక్కులతో కూడుకున్న ఋగ్వేదము, బ్రహ్మ, వసవులు, గాయత్రీ ఛందస్సు, గార్హపత్యాగ్ని ఆ సామము యొక్క ప్రథమ పాదము అగును.
    2. ప్రణవమునకు రెండవ మాత్ర **అంతరిక్ష** రూపమైన 'ఉ'కారము, అది యజుస్సులతో కూడుకున్న యజుర్వేదము, విష్ణువు, రుద్రులు, త్రిష్టుప్ ఛందస్సు, దక్షిణాగ్ని ఆ సామము యొక్క రెండవ పాదము అగును.
    3. ప్రణవమునకు మూడవ మాత్ర **ద్యులోక** రూపమైన 'మ'కారము, అది సామములతో కూడుకున్న సామవేదము, రుద్రులు, ఆదిత్యులు, జగతీ ఛందస్సు, ఆహవనీయాగ్ని ఆ సామము యొక్క మూడవ పాదము.
    4. ప్రణవమునకు చివరలో ఉన్న నాలుగవది అర్ధమాత్ర **సోమలోక** రూపమైన ఓంకారము, అది అథర్వణ మంత్రములతో కూడుకున్న అథర్వ వేదము, సంవర్తక అగ్ని, మరుత్తులు, విరాడ (విరాజ / త్రిష్టుప్) ఛందస్సు, ఏకర్షి (the Chief Sage), భాస్వతి స్మృతులు ఆ సామము యొక్క నాలుగవ పాదము అగును.

- నారసింహ మంత్రమునకు అంగ న్యాసము, అక్షర న్యాసము వివరించబడెను.

- ఓంకారముతో సహా నారసింహ మంత్రములోని నాలుగు పాదములు కలిపి ఐదు అంగములు అగును. ఈ లోకములన్నీ ఆ అంగములతో కలగలసియుండును.

- ఉగ్రం, వీరం, మహావిష్ణుం, జ్వలంతం, సర్వతో ముఖం, నృసింహం, భీషణం, భద్రం, మృత్యుమృత్యుం, నమామి, అహం - ఆయా నామములు నృసింహ బ్రహ్మమునకు ఎందుకు చెప్పబడెనో వర్ణించబడెను.

- నారసింహ మంత్రమునకు శక్తి బీజములు ఏవి? మాయయే శక్తి, ఆకాశమే బీజము.
    - నారసింహ మంత్రమునకు మాయయే శక్తి. నారసింహుని మాయ చేతనే ఈ సర్వమూ సృజింపబడినది. మాయ చేతనే ఈ సర్వము రక్షింపబడుచున్నది మఱియు ఈ సర్వము సంహరింపబడుచున్నది. ఎవరు మాయను శక్తిగా తెలుసుకొనెదరో వారు పాపమునుండి తరించుదురు, వారు మృత్యువును దాటుదురు, వారు సంసారమును జయించుదురు.
    - నారసింహ మంత్రమునకు ఆకాశమే బీజము. ఈ సర్వ భూతములకు ఆకాశమే పరాయణము (మూల తత్త్వము). అన్ని భూతములు కూడా ఆకాశము వలనే ప్రకటించబడుచున్నవి. సర్వ భూతములు ఆకాశము వలనే జనించుచున్నవి, జీవించుచున్నవి, ఆకాశమునందే ప్రలయము చెందుచున్నవి. కావున, ఆకాశమే బీజము అని తెలుసుకొనవలెను. ఇదే ఋషులచే నిదర్శనము చెప్పబడినది.

- "బ్రహ్మవిద్య ద్వారా బ్రహ్మముతో సారూప్యము పొందుటకు (అధ్యయన అభ్యాసములకు) కావలసిన ఆయుష్షు కొఱకు నేను శరణాగతి వేడుకొనుచున్నాను!" అనునది నారసింహ ప్రార్థన.

- ఓం అను ఈ అక్షరమే ఇక్కడ ఉన్న సర్వము. దాని యొక్క ఉపవ్యాఖ్యానమే భూత కాలము, వర్తమానము మఱియు భవిష్యత్తు. ఏదైతే మూడు కాలములకు అతీతమో అది అంతా కూడా ఓంకారమే!

- ఈ ఆత్మ ("ఇక్కడ నేను" అను భావముతో ఉన్న జీవుడు) బ్రహ్మమే! జీవాత్మయే (జాగ్రత్-స్వప్న-సుషుప్తి-తురీయ) చతుష్పాద బ్రహ్మము.
    1. ఆ ఈ ఆత్మ యొక్క జాగరిత స్థానమే బాహ్య ప్రజ్ఞ. అది ఏడు (7) అంగములతో, పంతొమ్మిది (19) ముఖములతో [నోరులతో] ప్రకటితమైన స్థూల భోక్తయైన "వైశ్వానరుడు" - ఇది ఆత్మ యొక్క మొదటి పాదము.
    2. స్వప్న స్థానము, అంతర ప్రజ్ఞ, ఏడు (7) అంగములతో పంతొమ్మిది (19) ముఖములతో [నోరులతో] ప్రకటితమైన ప్రవివిక్త (ఏకాంత) భోక్తయైన "తైజసుడు" - ఇది ఆత్మ యొక్క రెండవ పాదము.
    3. ఎక్కడ సుప్తి (నిద్ర) స్థితిలో ఏ కోరిక కలిగి ఉండడో, ఏ కొంచెము స్వప్నము కూడా చూడడో ఆ సుషుప్తియందు సుషుప్త స్థాన ఏకీభూతుడు, ప్రజ్ఞాన ఘనుడు, ఆనందమయుడు, ఆనంద భోక్తయైన చేతోముఖుడైన "ప్రాజ్ఞుడు" - ఇది ఆత్మ యొక్క మూడవ పాదము.
    4. ఈ మూడు పాదములు తానే అయి, వాటికి సాక్షి అయిన తురీయము నాలుగవ పాదము. ఇతడే (ఈ ఆత్మయే) సర్వేశ్వరుడు, ఇతడే సర్వజ్ఞుడు, ఇతడే అంతర్యామి, ఇతడే యోని ఇతడే సర్వ భూతములకు ప్రభవ (జన్మ కారణ) స్థానము మరియు లయ స్థానము.

- ఆ నారసింహ మంత్రరాజ సామమునకు అంగములు - సావిత్రీ అష్టాక్షర మంత్రము, ప్రణవము, ఇరువది నాలుగు అక్షరాలయందు మహాలక్ష్మీ యజుః గాయత్రీ మంత్రము, నృసింహ గాయత్రీ మంత్రము - ఇవి వర్ణించబడినవి.

- నృసింహ దేవుని స్వాత్మయందు దర్శనము చేయించు మంత్రములు వర్ణించబడినవి.

- నారసింహ సుదర్శన మహాచక్రము వర్ణింపబడెను.

- ఎవడు ఈ అనుష్టుభమైన నారసింహ మంత్రరాజ భావమును నిత్యము అధ్యయనము చేయునో
    - అతడు అగ్నిపూతుడు, వాయుపూతుడు, ఆదిత్యపూతుడు, సోమపూతుడు, సత్యపూతుడు, బ్రహ్మపూతుడు, విష్ణుపూతుడు, రుద్రపూతుడు, దేవపూతుడు, సర్వపూతుడు అగును. అతడు మృత్యువు తరించును, సంసారమును తరించును.
    - అతడు అగ్నిని, వాయువును, ఆదిత్యుని, చంద్రుని, నీటిని, సర్వ దేవతలను, సర్వ గ్రహములను స్తంభింపచేయును. అతడు విషమును స్తంభింపచేయును. అతడు దేవతలను, యక్షులను, నాగులను, గ్రహాలను, మనుష్యులను, సర్వమును ఆకర్షించును.
    - అతడు యజ్ఞష్టోమ యాగము, ఉక్థ యాగము, షోడశి యాగము, వాజపేయ యాగము, అతిరాత్ర (రాత్రి అంతా) యాగము, ఆప్తోర్యామ యాగము, అశ్వమేధ యాగము, అన్ని క్రతువులు చేసినవాడగును. అతడు ఋక్కును, యజుస్సును, సామమును, అథర్వణమును, ఆంగీరసమును, అధ్యయనము చేసినవాడగును. వాటి శాఖలు చదివినవాడగును.
    - అతడు ప్రణవము అధ్యయనము చేసినవాడగును, ఎవడు ప్రణవమును అధ్యయనము చేయునో అతడు సర్వము అధ్యయనము చేసినవాడు! ఎక్కడకు చేరినచో యోగికి పునరావృత్తి ఉండదో ఆ విష్ణువు పరమ పదమును పొందును. అది కేవలము నిష్కాముడే పొందును.

---

**నృసింహ పూర్వ తాపినీ ఉపనిషత్ సమాప్తము**

అధర్వణ వేదాంతర్గత

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

# 25B నృసింహ ఉత్తర తాపినీ ఉపనిషత్

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

## శ్లోక తాత్పర్య పుష్పమ్

**విషయ సూచిక :**


ఉపనిషత్ పరిచయ శ్లోకము

ఒకటవ ఖండము - చతుష్పాద బ్రహ్మము యొక్క నాలుగు పాదములు
- 1.1 ఆత్మ = ఓం = బ్రహ్మము
- 1.2 చతుష్పాద బ్రహ్మము యొక్క మొదటి మూడు పాదములు
- 1.3 చతుష్పాద బ్రహ్మము యొక్క నాలుగవ పాదము
- 1.4 అనిర్వచనీయ ఆత్మకు ఇది ఆదేశము

రెండవ ఖండము - ఓంకార ఉపాసన ద్వారా ఆత్మతో అనుసంధానము
- 2.1 అభిన్న ఆత్మ యొక్క జాగ్రత్, స్వప్న, సుషుప్త, తురీయ చతురావస్థల భిన్నత్వము
- 2.2 ఆత్మ కేవల సాక్షిత్వము
- 2.3 ఓంకారములో అకార మాత్రతో ఏకీకృతము
- 2.4 ఓంకారములో ఉకార మాత్రతో ఏకీకృతము
- 2.5 ఓంకారములో మకార మాత్రతో ఏకీకృతము
- 2.6 ఓంకారములో అమాత్రతో తురీయ ఏకీకృతము
- 2.7 తురీయ ఆత్మయే జాగ్రత్-స్వప్న-సుషుప్తులకు ఓత-అనుజ్ఞాత-అనుజ్ఞ-అవికల్పము
- 2.8 ఓత, అనుజ్ఞాత, అనుజ్ఞ, అవికల్ప అను ఓంకార రూపములు
- 2.9 తురీయ ఓంకార ఉపాసనచే ఆత్మ ఫలశృతి

మూడవ ఖండము - ఓంకార మాత్ర-అమాత్రలు
- 3.1 తురీయ చింతన
- 3.2 చతురాత్మ ప్రథమ పాదము - అకారము
- 3.3 చతురాత్మ ద్వితీయ పాదము - ఉకారము
- 3.4 చతురాత్మ తృతీయ పాదము - మకారము
- 3.5 చతురాత్మ చతుర్థ పాదము - అర్ధమాత్ర
- 3.6 తురీయ ఉపాసన
- 3.7 ఆత్మ ఫలశృతి
- 3.8 ఆత్మకు సాంగ లింగ పూజ
- 3.9 శరీరత్రయ ఉపసంహార ఆత్మ ధ్యానము

నాలుగవ ఖండము - నారసింహ యోగము
- 4.1 ఆత్మ పరబ్రహ్మ ఓంకారము
- 4.2 నారసింహ యోగ సాధన
- 4.3 నృసింహుడే సర్వాత్ముడు
- 4.4 నారసింహ యోగ ఆరూఢమునకు రెండు శ్లోకములు

ఐదవ ఖండము - నృసింహుడే ఆప్తతమార్థము, వ్యాప్తతమము, ఉత్కృష్టుడు, మహావిభూతి
- 5.1 నృసింహుడే ఆప్తతమార్థము
- 5.2 నృసింహుడే వ్యాప్తతమము
- 5.3 నృసింహుడే ఉత్కృష్టుడు
- 5.4 నృసింహుడే మహావిభూతి
- 5.5 ఆత్మయే పరబ్రహ్మమైన నృసింహ దేవుడు

ఆరవ ఖండము - నారసింహుని అనుష్టుభముచే ఆత్మజ్యోతిని అన్వేషించుట
- 6.1 పాపాసురుని నుండి దేవతల విముక్తి
- 6.2 నృసింహ సోమము యొక్క మహిమ
- 6.3 దేవతలు తురీయ ఆత్మ జ్యోతిని చేరుట
- 6.4 ఆత్మ ఫలశృతి

ఏడవ ఖండము - అకార, ఉకార, మకార ఉపాసన
- 7.1 దేవతల ప్రశ్న
- 7.2 అకార ఉపాసన
- 7.3 ఉకార ఉపాసన
- 7.4 మకార ఉపాసన
- 7.5 అకారముతో ఆత్మను వెతక ప్రారంభించవలెను
- 7.6 ఉపాసకుడు మకారుడు అగుట
- 7.7 అకార-ఉకార-మకారముల చేత బ్రహ్మమును అన్వేషించుట
- 7.8 నారసింహ అనుష్టుభము లక్షణముల వలన బ్రహ్మ సతతమే!
- 7.9 మకారము చేత మనోసాక్షిత్వ ఉపాసన
- 7.10 ఉపాసకుడు స్వరాట్టు సృష్టి-స్థితి-లయ కారకుడు అగును
- 7.11 ఉపాసకుడు మకారార్థమును సాధించుట

ఎనిమిదవ ఖండము - ఓంకారమే సత్-చిత్-అభయ ఆత్మానుభవమునకు అనుజ్ఞ
- 8.1 ఆత్మ ఏకము, అద్వితీయము, ఓతప్రోతము, అవికల్పము
- 8.2 వాక్కుయే ఓంకారము, వాక్కుయే ఈ సర్వము
- 8.3 చిన్మయమే ఓంకారము, చిన్మయమే ఈ సర్వము
- 8.4 ఆత్మయే సర్వమునకు స్వాత్మను ఇచ్చునది
- 8.5 సర్వము చిత్‌యే, ఓంకారమే అనుజ్ఞ
- 8.6 సర్వము సత్‌యే, వాక్కుయే అనుజ్ఞ
- 8.7 ఆత్మయే ఓంకారము, ఓంకారమే ఈ సర్వము
- 8.8 అభయమే బ్రహ్మము, బ్రహ్మమే అభయము

తొమ్మిదవ ఖండము - అహం ఏవ బ్రహ్మ!
- 9.1 అద్వైత ఆత్మయే సిద్ధించియున్నది

- 9.2 స్వప్రకాశ చైతన్య ఆత్మకు జడమైన జగత్తు లింగము
- 9.3 ఆత్మయందు మాయా స్వరూపము
- 9.4 ఈశ్వర, హిరణ్యగర్భ, జీవ స్వరూపములు
- 9.5 ఆత్మ స్వరూపము
- 9.6 ఏది నిత్యం?
- 9.7 అలక్షణ ఆత్మ యొక్క లక్షణములు
- 9.8 ఆత్మ విదిత-అవిదితములకు పరమైనది
- 9.9 బ్రహ్మ = ఆత్మ = ఓంకారము = సత్యం
- 9.10 ఆత్మ లక్షణములు
- 9.11 అవలోకమున ఆత్మ దర్శనము


# ఉపనిషత్ పరిచయ శ్లోకము

| | |
|---|---|
| నృసింహ ఉత్తర తాపిన్యాం తుర్య తుర్యాత్మకం మహః | నృసింహ ఉత్తర తాపినీ ఉపనిషత్ యందు మహత్తరమైన తురీయ తురీయమైన ఆత్మ (చెప్పబడినది) |
| పరమ అద్వైత సామ్రాజ్యం ప్రత్యక్షం ఉపలభ్యతే | (ఇది శ్రద్ధగా పఠించినచో) పరమ అద్వైత సామ్రాజ్యం ప్రత్యక్షముగా ఉపలభ్యమగును |

# ఒకటవ ఖండము - చతుష్పాద బ్రహ్మము యొక్క నాలుగు పాదములు

### 1.1 ఆత్మ = ఓం = బ్రహ్మము

| | |
|---|---|
| ఓం దేవ ఆహ వై ప్రజాపతిం అబ్రువత్ | దేవతలు ప్రజాపతిని ఇట్లు అడిగిరి |
| అణోరణీయాంసం ఇమం ఆత్మానం ఓంకారం నో వ్యాచక్ష్వ ఇతి | అణువుకన్నా అణువైన ఈ ఆత్మను, ఓంకారమును గురించి మాకు వివరింపుము అని |
| తథా ఇతి | అట్లే అని, ప్రజాపతి ఇట్లు చెప్పసాగెను - |
| ఓం ఇతి ఓం ఏతత్ అక్షరం ఇదం సర్వం | ఓం! అని, ఈ ఓం అక్షరమే ఈ సర్వము |
| తస్య ఉపవ్యాఖ్యానం భూతం భవత్ భవిష్యత్ ఇతి, సర్వం ఓంకార ఏవ | దాని యొక్క ఉపవ్యాఖ్యానమే (expressions itself are) భూత, వర్తమాన, భవిష్యత్ కాలములు. సర్వము ఓంకారమే! |
| యత్ చ అన్యత్ త్రికాల అతీతం తత్ అపి ఓంకార ఏవ | మరియు త్రికాలాతీతమై ఉన్నదేదో అది కూడా ఓంకారమే |

| సర్వం హి ఏతత్ బ్రహ్మ | ఈ సర్వము బ్రహ్మమే |
|---|---|
| యం ఆత్మా బ్రహ్మ తం ఏతం ఆత్మానం ఓం ఇతి బ్రహ్మణ ఏకీకృత్య | ఏ ఆత్మయే బ్రహ్మమో ఆ ఈ ఆత్మను ఓం అని బ్రహ్మముతో ఐక్యము చేసి |
| బ్రహ్మ చ ఆత్మానం ఓం ఇతి ఏకీకృత్య | **బ్రహ్మము, ఆత్మ, ఓం - వీటిని ఏకీకృతం చేయవలెను**<br><br>**(అనగా బ్రహ్మము, ఆత్మ, ఓం ఒక్కటే అని అర్థంచేసుకొని ఓంకార ఉపాసన ద్వారా బ్రహ్మమును ఆత్మ రూపముగా అనుభవము తెచ్చుకొనవలెను అని ఈ ఉపనిషత్ నిరూపిస్తుంది. )** |
| తత్ ఏకం అజరం అమృతం అభయం | అదే ఏకము, అజరం (జీర్ణము కానిది), అమృతం (మార్పు లేనిది), అభయం |
| ఓం ఇతి అనుభూయ తస్మిన్ ఇదం సర్వం త్రిశరీరం ఆరోప్య తన్మయం హి | ఓం అని అనుభూతము చేసుకొని దాని యందు ఆరోపించబడిన ఈ త్రిశరీర సర్వము తత్ మయమే<br><br>*[ త్రిశరీరము = శరీర త్రయము = కారణ శరీరము, సూక్ష్మ శరీరము, స్థూల శరీరము*<br><br>*ఏకరస బ్రహ్మమునందు అవిద్యచే (By virtue of attribution) కారణ శరీరము (Causal Body), దాని నుండి సూక్ష్మ దేహము (Subtle Body or Tendencies / Thought Body), దాని నుండి స్థూల దేహము (Physical Body) ప్రకటితమైనవి (have manifested).*<br><br>*పూర్ణబ్రహ్మమునందు కేవలము ఆరోపించబడిన (merely attributed) అవిద్యకు, శరీరత్రయములకు నిమిత్త, ఉపాదాన కారణములు ఏకరస అఖండ బ్రహ్మమే! ]* |
| తత్ ఏవ ఇతి సంహరేత్ ఓం ఇతి తం వా ఏతం త్రిశరీరం ఆత్మానం | అదియే (ఓం = బ్రహ్మము = ఆత్మ) అని, (త్రిశరీరమును) ఉపసంహరించి, దానిని ఓం అని, లేదా ఆ త్రిశరీరమును ఆత్మ (అని గ్రహించి) |
| త్రిశరీరం పరం బ్రహ్మ అనుసందధ్యాత్ | త్రిశరీరమును (స్థూల, సూక్ష్మ, కారణ శరీరములను) పరబ్రహ్మతో అనుసంధానము చేయవలెను |

### 1.2 చతుష్పాద బ్రహ్మము యొక్క మొదటి మూడు పాదములు

| | |
|---|---|
| స్థూలత్వాత్ స్థూల భుక్త్వాత్ చ సూక్ష్మత్వాత్ సూక్ష్మ భుక్త్వాత్ చ ఐక్యాత్ ఆనంద భోగాత్ చ సో అయం ఆత్మా చతుష్పాత్ | (1) స్థూలత్వము వలన స్థూల భుక్త్వము (స్థూల విషయ భోగము) వలన, (2) సూక్ష్మత్వము వలన సూక్ష్మ భుక్త్వము వలన, (3) (స్థూల సూక్ష్మ) ఐక్యము వలన, (4) ఆనంద భోగము వలన - ఆ ఈ ఆత్మ చతుష్పాదములు కలిగినది |
| జాగరిత స్థానః స్థూల ప్రజ్ఞః సప్తాంగ ఏకోనవింశతి ముఖః స్థూలభుక్ చతురాత్మా విశ్వో వైశ్వానరః ప్రథమః పాదః | జాగరిత స్థానుడు, స్థూల ప్రాజ్ఞుడు, ఏడు (7) అంగములు పంతొమ్మిది (19) ముఖములు (నోరులు) కలవాడు, స్థూల విషయ భోక్త, చతురాత్మ విశ్వరూప "వైశ్వానరుడు" - **ఇది ఆత్మ / ఓం / బ్రహ్మము యొక్క మొదటి పాదము**<br><br>[<u>సప్త (7) అంగాః</u> = 1) ద్యులోకము - శిరస్సు 2) సూర్యుడు - నేత్రములు 3) వాయువు - ప్రాణము 4) ఆకాశము - దేహ మధ్య భాగము 5) జలము - మూత్ర స్థానము 6) భూమి - పాదములు 7) అగ్ని - నోరు]<br><br>[<u>ఏకోనవింశతి (19) ముఖాః</u> = ఐదు జ్ఞానేంద్రియములు 1) చెవులు - వినికిడి 2) కన్నులు - చూపు 3) చర్మము - స్పర్శ 4) ముక్కు - వాసన 5) నోరు - రసము; ఐదు కర్మేంద్రియములు 6) వాక్కు 7) చేతులు 8) పాదములు 9) పాయువు - మల విసర్జనం 10) ఉపస్థ - మూత్ర విసర్జనం; పంచ ప్రాణములు - 11) ప్రాణ 12) అపాన 13) వ్యాన 14) ఉదాన 15) సమాన; అంతరంగ చతుష్టయము 16) మనస్సు 17) బుద్ధి 18) చిత్తము 19) అహంకారము] |
| స్వప్న స్థానః సూక్ష్మ ప్రజ్ఞః సప్తాంగ ఏకోనవింశతి ముఖః సూక్ష్మ భుక్ చతురాత్మా తైజసో హిరణ్యగర్భో ద్వితీయః పాదః | స్వప్న స్థానుడు, సూక్ష్మ ప్రాజ్ఞుడు, ఏడు (7) అంగములు పంతొమ్మిది (19) ముఖములు (నోరులు) కలవాడు, సూక్ష్మ విషయ భోక్త, చతురాత్మ హిరణ్యగర్భ "తైజసుడు" - **ఇది ఆత్మ / ఓం / బ్రహ్మము యొక్క రెండవ పాదము** |
| యత్ర సుప్తో న కంచన కామం కామయతే న కంచన స్వప్నం పశ్యతి తత్ సుషుప్తం సుషుప్త స్థాన ఏకీభూతః ప్రజ్ఞానఘన ఏవ ఆనందమయో హి ఆనంద భుక్ చేతోముఖః చతురాత్మా ప్రాజ్ఞ ఈశ్వరః తృతీయ పాదః | ఎక్కడ సుప్తిలో (నిద్రలో) ఏ కొంచెము కామము కోరుకొనడో, ఏ కొంచెము కూడా స్వప్నము చూడడో, ఆ సుషుప్తమున ఉన్న సుషుప్త స్థాన ఏకీభూతుడు, ఆ ప్రజ్ఞానఘనుడే, ఆనందమయుడే, ఆనంద భోక్త చేతోముఖుడు, చతురాత్మ ప్రాజ్ఞ "ఈశ్వరుడు" - **ఇది ఆత్మ / ఓం / బ్రహ్మము యొక్క మూడవ పాదము** |

| | |
|---|---|
| ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషో అంతర్యామి ఏష యోనిః సర్వస్య ప్రభవాప్యయౌ హి భూతానాం త్రయం అపి ఏతత్ సుషుప్తం స్వప్నం మాయామాత్రం | ఈతడే సర్వేశ్వరుడు, ఈతడే సర్వజ్ఞుడు, ఈతడే అంతర్యామి, ఈతడే సర్వమునకు యోని, భూతములకు ప్రభవము (జన్మ మూలకారణము) - స్థితి - లయము, (ప్రతీ జీవునిలో అనుభవమగుచున్న) ఈ జాగ్రత్ - స్వప్న - సుషుప్తులు ఈ ఆత్మ యొక్క మాయామాత్రములే. |
| చిత్ ఏకరసో హి అయం ఆత్మా | చిత్ ఏకరసుడు ఈ ఆత్మయే (The Self is the Enjoyer of His Oneness). |

### 1.3 చతుష్పాద బ్రహ్మము యొక్క నాలుగవ పాదము

| | |
|---|---|
| అథ తురీయః | పిమ్మట నాలుగవ పాదము (చెప్పబడుచున్నది) |
| చతురాత్మా తురీయా వసితత్వాత్ ఏకస్య ఓతానుజ్ఞాత్రనుజ్ఞావికల్పైః | చతురాత్మ తురీయా వసితత్వము వలన ఏకమునకు 1) ఓత 2) అనుజ్ఞాత 3) అనుజ్ఞ 4) అవికల్పము చేత |
| త్రయం అపి అత్రా అపి సుషుప్తం స్వప్నం మాయామాత్రం | మూడు కూడా, అనగా ఇక్కడి జాగ్రత్ సహా సుషుప్తి స్వప్న అనుభవములు, కేవలము మాయామాత్రమే! |
| చిత్ ఏకరసో హి అయం ఆత్మా | చిత్ ఏకరసమే ఈ ఆత్మ |

### 1.4 అనిర్వచనీయ ఆత్మకు ఇది ఆదేశము

| | |
|---|---|
| అథ అయం ఆదేశో | ఇప్పుడు ఈ ఆత్మకు ఇది ఆదేశము - |
| న స్థూల ప్రజ్ఞం న సూక్ష్మ ప్రజ్ఞం న ఉభయతః ప్రజ్ఞం న ప్రజ్ఞం న అప్రజ్ఞం న ప్రజ్ఞానఘనం | ఈ ఆత్మ స్థూల ప్రజ్ఞ కాదు, సూక్ష్మ ప్రజ్ఞ కాదు, రెండు కలిసిన ప్రజ్ఞ కూడా కాదు. అది ప్రజ్ఞ కాదు, అప్రజ్ఞ కాదు, ప్రజ్ఞానఘనము కాదు. |
| అదృష్టం అవ్యవహార్యం అగ్రాహ్యం అలక్ష్యం అచింత్యం అవ్యవదేశ్యం ఏకాత్మ్యం ప్రత్యయసారం ప్రపంచ ఉపశమం శాంతం శివం అద్వైతం చతుర్థం మన్యంతే | అది అదృష్టము (దృష్టము కానిది), అవ్యవహారము, అగ్రాహ్యము, అలక్ష్యము, అచింత్యము, అవ్యవదేశము (అఖండము), ఏకాత్మ, ప్రత్యయ సారము (సత్యము), ప్రపంచము ఉపశమించు స్థానము, శాంతము, శివము, అద్వైతము (తనకు వేరుగా రెండవది లేనిది), చతుర్థముగా (జాగ్రత్-స్వప్న-సుషుప్త స్థితులకు ఆధారమైన నాలుగవ స్థితిగా) తలచదరు |
| స ఆత్మా స విజ్ఞేయ ఈశ్వర గ్రాసః తురీయతురీయః | ఆ ఆత్మయే విజ్ఞేయము (అది ఒక్కటే బాగుగా తెలుసుకొనవలసినది [లేదా] తెలియబడునదంతా అదే అయి ఉన్నది), ఈశ్వర గ్రాసము (ముద్ద), తురీయతురీయము (తురీయమునకు కూడా అప్రమేయ సాక్షి)! |

# రెండవ ఖండము - ఓంకార ఉపాసన ద్వారా ఆత్మతో అనుసంధానము

## 2.1 అభిన్న ఆత్మ యొక్క జాగ్రత్, స్వప్న, సుషుప్త, తురీయ చతురావస్థల భిన్నత్వము

| | |
|---|---|
| తం వా ఏతం ఆత్మానం జాగ్రతి అస్వప్నం అసుషుప్తం | ఆ ఈ ఆత్మ జాగ్రత్తులో (మెలుకువలో - ప్రస్తుత అనుభవములో) అస్వప్నము, అసుషుప్తము (స్వప్న-సుషుప్తులు లేనిది) |
| స్వప్నే అజాగ్రతం అసుషుప్తం | స్వప్నములో అజాగ్రతం అసుషుప్తము (జాగ్రత్-సుషుప్తలు లేనిది) |
| సుషుప్తే అజాగ్రతం అస్వప్నం | సుషుప్తిలో అజాగ్రతం అస్వప్నము (జాగ్రత్-స్వప్నములు లేనిది) |
| తురీయే అజాగ్రతం అస్వప్నం అసుషుప్తం అవ్యభిచారిణం నిత్యానందం సత్ ఏకరసం హి ఏవ | తురీయమునందు అజాగ్రతము, అస్వప్నము, అసుషుప్తము, అవ్యభిచారిణము (నియమములకు అతీతమైనది), నిత్యానందము, సత్ ఏకరసమే అయినది |

## 2.2 ఆత్మ కేవల సాక్షిత్వము

| | |
|---|---|
| చక్షుషో ద్రష్టా శ్రోత్రస్య ద్రష్టా వాచో ద్రష్టా మనసో ద్రష్టా బుద్ధేః ద్రష్టా ప్రాణస్య ద్రష్టా తమసో ద్రష్టా సర్వస్య ద్రష్టా | ఆత్మ చక్షువులకు (చూపుకు) ద్రష్ట (చూచువాడు), శ్రోత్రములకు (వినికిడికి) ద్రష్ట, మనస్సుకు ద్రష్ట, బుద్ధికి ద్రష్ట, ప్రాణమునకు ద్రష్ట, తమస్సుకు ద్రష్ట, సర్వమునకు ద్రష్ట |
| తతః సర్వస్మాత్ అన్యో విలక్షణః | ప్రధానముగా ఆత్మ సర్వమునకు అన్యముగా ఉండి విలక్షణమైనది |
| చక్షుషః సాక్షీ శ్రోత్రస్య సాక్షీ వాచః సాక్షీ మనసః సాక్షీ బుద్ధేః సాక్షీ ప్రాణస్య సాక్షీ తమసః సాక్షీ సర్వస్య సాక్షీ | ఆత్మ చక్షువులకు (చూపుకు) సాక్షి (the Witness Beyond), శ్రోత్రమునకు (వినికిడికి) సాక్షి, వాచకమునకు సాక్షి, మనస్సుకు సాక్షి, బుద్ధికి సాక్షి, ప్రాణమునకు సాక్షి, తమస్సుకు సాక్షి, సర్వమునకు సాక్షి |
| తతో అవిక్రయో మహాచైతన్యో | ఆత్మ వికారములు (స్పర్థలు, మార్పులు లేని) మహాచైతన్యము (శుద్ధ ఎఱుక / తెలివి) |
| అస్మాత్ సర్వస్మాత్ ప్రియతమ ఆనందఘనం హి ఏవం | ఆత్మయే సర్వముకన్నా ప్రియతమమైనది, అదే ఆనందఘనము |
| అస్మాత్ సర్వస్మాత్ పురతః సువిభాతం ఏకరసం ఏవ అజరం అమృతం అభయం బ్రహ్మా ఏవ అపి అజయ | ఆత్మయే అన్నిటికన్నా పూర్వమైనది, బాగుగా (స్వ)ప్రకాశమైనది (అన్నిటినీ ప్రకాశింపచేయునది), అదే ఏకరసము (అనుభవమునకు ఆధారము, మహాద్రష్ట), అజరము, అమృతము, అభయము, అజేయము, బ్రహ్మామే అయిన |

| | |
|---|---|
| ఏనం చతుష్పాదం మాత్రాభిః ఓంకారేణ చ ఏకీకుర్యాత్ | ఈ ఆత్మ యొక్క నాలుగు పాదములను ఓంకార మాత్రలతో ఏకీకృతము చేయవలెను |

### 2.3 ఓంకారములో అకార మాత్రతో ఏకీకృతము

| | |
|---|---|
| జాగరిత స్థానః చతురాత్మా విశ్వో వైశ్వానరః చతూరూపో అకార ఏవ | జాగరిత స్థానుడు, చతురాత్మా విశ్వుడు, వైశ్వానరుడు, చతూరూపుడు అకారుడే |
| చతూరూపో హి అయం అకారః స్థూల సూక్ష్మ బీజ సాక్షిభిః అకార రూపైః ఆప్తే ఆది మత్వాత్ వా | ఈ అకారుడు (ఓంకారములో అకారము) చతూరూపుడు, ఎట్లు అనగా స్థూల-సూక్ష్మ-బీజ-సాక్షి అను నాలుగు అకార రూపులతో కలిసి ఆదియై ఉండుట చేత, లేదా |
| స్థూలత్వాత్ సూక్ష్మత్వాత్ బీజత్వాత్ సాక్షిత్వాత్ చ ఆప్నోతి హ వా | స్థూలత్వం చేత, సూక్ష్మత్వం చేత, బీజత్వం చేత, సాక్షిత్వం చేత (సర్వము) పొందినవాడు<br><br>[అనగా, ఈ లక్షణముల చేత జాగ్రత్ అవస్థలో ఉన్న అనుభవ పురుషుడు ఉపాధికి అతీతంగా పూర్ణుడే అయి ఉన్నాడు] |
| ఇదం సర్వం ఆదిః చ భవతి య ఏవం వేద | అని ఎవడు ఈ విధముగా తెలుసుకొనునో ఈ సర్వమునకు ఆదియై ఉండువాడు అగును |

### 2.4 ఓంకారములో ఉకార మాత్రతో ఏకీకృతము

| | |
|---|---|
| స్వప్న స్థానః చతురాత్మా తైజసో హిరణ్యగర్భః చతూరూప ఉకార ఏవ | స్వప్న స్థానుడు, చతురాత్మా తైజసుడు, హిరణ్యగర్భుడు, చతూరూపుడు ఉకారుడే |
| చతూరూపో హి అయం ఉకారః స్థూల సూక్ష్మ బీజ సాక్షిభిః ఉకారరూపైః ఉత్కర్షాత్ ఉభయత్వాత్ వా | ఈ ఉకారుడు (ఓంకారములో ఉకారము) చతూరూపుడు, ఎట్లు అనగా స్థూల-సూక్ష్మ-బీజ-సాక్షి అను నాలుగు ఉకార రూపులతో ఉత్కర్షం (మహత్తరమై సర్వము తనలో ఆకర్షించుట) చేత, లేదా |
| స్థూలత్వాత్ సూక్ష్మత్వాత్ బీజత్వాత్ సాక్షిత్వాత్ చ ఉత్కర్షతి హ వై | స్థూలత్వం చేత, సూక్ష్మత్వం చేత, బీజత్వం చేత, సాక్షిత్వం చేత ఉత్కర్షమై (గొప్పదై) ఉన్నవాడు<br><br>[అనగా, ఈ లక్షణముల చేత స్వప్న అవస్థలో ఉన్న అనుభవ పురుషుడు ఉపాధికి అతీతంగా పూర్ణుడే అయి ఉన్నాడు] |
| జ్ఞాన సంతతిం సమానః చ భవతి య ఏవం వేద | అని ఎవడు ఈ విధముగా తెలుసుకొనునో అఖండ జ్ఞానమునకు సమానమైనవాడు అగును |

### 2.5 ఓంకారములో మకార మాత్రతో ఏకీకృతము

| | |
|---|---|
| సుషుప్త స్థానః చతురాత్మా ప్రాజ్ఞ ఈశ్వరః చతూరూపో మకార ఏవ | సుషుప్త స్థానుడు, చతురాత్మా ప్రాజ్ఞుడు, ఈశ్వరుడు, చతూరూపుడు మకారుడే |
| చతూరూపో హి అయం మకారః స్థూల సూక్ష్మ బీజ సాక్షిభిః మకార రూపైః మితేః అపీతేః వా | ఈ మకారుడు (ఓంకారములో మకారము) చతూరూపుడు, ఎట్లు అనగా స్థూల-సూక్ష్మ-బీజ-సాక్షి అను మకార రూపములచే కొలవబడి (తనలో) ప్రవేశించినవాడు అగుట చేత, లేదా |
| స్థూలత్వాత్ సూక్ష్మత్వాత్ బీజత్వాత్ సాక్షిత్వాత్ చ మినోతి (మినుతే) హ వా | స్థూలత్వం చేత, సూక్ష్మత్వం చేత, బీజత్వం చేత, సాక్షిత్వం చేత కొలవబడినవాడు (measured)<br><br>[అనగా, ఈ లక్షణముల చేత సుషుప్త అవస్థలో ఉన్న అనుభవ పురుషుడు పూర్ణుడే అయి ఉన్నాడు] |
| ఇదం సర్వం అపీతిః చ భవతి య ఏవం వేద | అని ఎవడు ఈ విధముగా తెలుసుకొనునో ఈ సర్వము ప్రవేశించినవాడు అగును |

### 2.6 ఓంకారములో అమాత్రతో తురీయ ఏకీకృతము

| | |
|---|---|
| మాత్రా-అమాత్రాః ప్రతిమాత్రాః కుర్యాత్ | "మాత్ర (అ, ఉ, మ్) అమాత్ర (మాత్రా రహిత తురీయము)"లలో ప్రతీ మాత్రను స్వరమునకు తగినట్లుగా (వేదవిహితముగా) ఉచ్చరిస్తూ ఉపాసించవలెను (భావనలో ఆత్మతో ఏకీకృతము చేయవలెను) |

### 2.7 తురీయ ఆత్మయే జాగ్రత్-స్వప్న-సుషుప్తులకు ఓత-అనుజ్ఞాత-అనుజ్ఞ-అవికల్పము

| | |
|---|---|
| అథ తురీయ ఈశ్వర గ్రాసః | ఇప్పుడు తురీయ ఈశ్వర గ్రాసుడు (ముద్ద) గురించి - |
| స స్వరాట్ స్వయం ఈశ్వరః స్వప్రకాశః | ఆ తురీయమే స్వరాట్టు, స్వయం ఈశ్వరుడు, స్వప్రకాశుడు |
| చతురాత్మ ఓతానుజ్ఞాత్రనుజ్ఞావికల్పైః | చతురాత్మ తురీయము 1) ఓత 2) అనుజ్ఞాత 3) అనుజ్ఞ 4) అవికల్ప చతూరూపమై అయి ఉన్నది |
| ఓతో హి అయం ఆత్మా హి అథ ఏవ ఇదగ్ం | (1) **<u>ఓత :-</u>** తురీయ ఆత్మయే ఓతమై ఇదంతా అయి ఉన్నది<br><br>[Note: చతురాత్మ తురీయములో జాగ్రత్-స్వప్న-సుషుప్త స్థితులు ఒకదానితో మరొకటి ఓతమై (వలలో వలె గుచ్చబడి) ఉన్నవి] |
| సర్వం అంతకాలే కాలాగ్నిః సూర్యో అస్త్రైః అనుజ్ఞాతో హి | (2) **<u>అనుజ్ఞాత :-</u>** సర్వం అంతకాలమునందు కాలాగ్ని సూర్యుని అస్త్రములతో అనుజ్ఞాతుడు (Authority) అగునట్టి |

| | |
|---|---|
| అయం ఆత్మా హి అస్య సర్వస్య స్వాత్మానం దదాతి ఇదగ్ం సర్వం స్వాత్మానం ఏవ కరోతి | ఈ తురీయ ఆత్మయే ఈ సర్వమునకు స్వాత్మను ఇచ్చును, ఈ సర్వమును స్వాత్మానమే చేయును<br><br>[ఎక్కడెక్కడ "నేను" అను స్ఫృహ వ్యక్తమగుచున్నదో ఆ దృష్టిలో అంతా ఏకాత్మ తురీయ బ్రహ్మమే!] |
| యథా తమః సవితా అనుజ్ఞ ఏకరసో హి అయం ఆత్మా చిత్ రూప ఏవ | (3) **<u>అనుజ్ఞ :-</u>** ఏ విధముగా తమస్సును రహితము చేసి సవిత (సూర్య కాంతి) ప్రజలకు ప్రేరణ అగునో, అట్లే ఏకరసుడు చిత్ రూపమే అయిన ఈ తురీయ ఆత్మయే (జాగ్రత్-స్వప్న-సుషుప్తులకు) అనుజ్ఞ ఇచ్చుచున్నది |
| యథా దాహ్యం దగ్ధ్వా అగ్నిః అవికల్పో హి అయం ఆత్మా వాక్ మనో అగోచరత్వాత్ చిద్రూపః | (4) **<u>అవికల్ప :-</u>** ఏ విధముగా దహింపదగిన దానిని దహించి అగ్ని అవికల్పమగునో, అట్లే వాక్కు మనస్సులకు అగోచరమగుట చేత ఈ చిత్ రూప అయిన తురీయ ఆత్మయే అవికల్పుడు అగుచున్నాడు |

### 2.8 ఓత, అనుజ్ఞాత, అనుజ్ఞ, అవికల్ప అను ఓంకార రూపములు

| | |
|---|---|
| చతూరూప ఓంకార ఏవ చతూరూపో హి అయం ఓంకార | ఓంకారమే చతూరూపము, చతూరూపమే ఓంకారము |
| ఓతానుజ్ఞాత్రనుజ్ఞావికల్పైః ఓంకారరూపైః | ఈ ఓంకార 1) ఓత [Interwoven] 2) అనుజ్ఞాత [Authorized] 3) అనుజ్ఞ [Permitted, Allowed] 4) అవికల్ప [Absence of Alternative] అనునవి ఓంకార రూపములు (విశేషణములు)<br><br>[ఆత్మకు ఏ లక్షణములు చెప్పలేము. ఓంకారము ఆత్మకు సంజ్ఞ. అకార-ఉకార-మకారములను అర్థభావములతో ఓంకార ఉచ్చారణ, ఉపాసన ద్వారా ఆత్మ సాక్షాత్కారము సాధించవచ్చును అని మున్ముందు విశదీకరించబడును.] |
| ఆత్మ ఏవ నామరూపాత్మకం హి ఇదగ్ం సర్వం | (కేవలం ఆపాదిత) నామరూపాత్మకమే అగు ఈ సర్వము ఆత్మయే |
| తురీయత్వాత్ చిద్రూపత్వాత్ చ ఓతత్వాత్ అనుజ్ఞాతృత్వాత్ అనుజ్ఞాత్ అవికల్ప రూపత్వాత్ చ అవికల్పరూపం హి ఇదగ్ం సర్వం, న ఏవ తత్ర కాచన భిదా అస్తి | తురీయత్వము చేత, చిద్రూపత్వము చేత మఱియు ఓతత్వము చేత, అనుజ్ఞాతృత్వము చేత, అనుజ్ఞ చేత, అవికల్ప రూపము చేత మఱియు అవికల్పరూపమే ఈ సర్వము, అక్కడ కొంచెము కూడా (తత్త్వము దృష్ట్యా) ఏ భేదము లేదు |

## 2.9 తురీయ ఓంకార ఉపాసనచే ఆత్మ ఫలశృతి

| | |
|---|---|
| అథ తస్య అయం ఆదేశో | ఇప్పుడు దాని (తురీయ ఓంకారము) యొక్క ఆదేశము - |
| అమాత్రః చతుర్థో అవ్యవహార్యః ప్రపంచ ఉపశమః శివో అద్వైత ఓంకార ఆత్మ ఏవ | మాత్రా రహితము, చతుర్థము, అవ్యవహార్యము, ప్రపంచ ఉపశమ స్థానము, శివము, అద్వైతము, ఈ ఓంకార ఆత్మయే! |
| సంవిశతి ఆత్మనా ఆత్మానం | ఆత్మచే ఆత్మను లయించును (మనస్సు తురీయాత్మనందు లయించును)<br><br>[ఓంకార ఉపాసనచే స్థూల ఆకాశము చిత్తాకాశములో, చిత్తాకాశము చిదాకాశములో లయించును. ఇవన్నీ ఆత్మయే!] |
| య ఏవం వేద, ఏష వీరో నారసింహేన వా అనుష్టుభా మంత్రరాజేన | ఎవడు ఈ విధముగా తెలుసుకొనునో - ఆ వీరుడు నారసింహ లేదా అనుష్టుభ మంత్రరాజము చేత |
| తురీయం విద్యాత్ ఏష హి ఆత్మానం ప్రకాశయతి | తురీయము తెలుసుకొని ఆ ఆత్మను ప్రకాశింపచేసుకొనును (స్వాత్మానుభూతిపరుడు అగును) |
| సర్వ సంహార సమర్థః పరిభవ అసహః ప్రభుః వ్యాప్తః | సర్వ సంహార సమర్థుడు, పరాభవము సహింపనివాడు, ప్రభువు, వ్యాపించినవాడు అగును |
| సత్ ఉజ్జ్వలో అవిద్యా తత్ కార్యహీనః | సత్ ఉజ్జ్వలుడు, అవిద్య మఱియు దాని కార్యము లేనివాడు అగును |
| స్వాత్మ బంధహరః | స్వాత్మ అనుభవముచే బంధము హరింపచేసుకున్నవాడు అగును |
| సర్వదా ద్వైతరహిత ఆనందరూపః సర్వాధిష్ఠానః | సర్వదా ద్వైత భావ రహిత ఆనందరూపుడు, సర్వాధిష్ఠానుడు అగును |
| సన్మాత్రో, నిరస్తా అవిద్యా తమో మోహో | సన్మాత్రుడు (కేవల సత్ స్వరూపము అనుభవించువాడు), అవిద్య - తమస్సు- మోహము పోగొట్టుకున్నవాడు అగును |
| అహం ఏవ ఇతి తస్మాత్ ఏవం ఏవే మమాత్మానం పరం బ్రహ్మ అనుసందధ్యాత్ ఏష వీరో నృసింహ ఏవ ఇతి | అది నేనే అని, కావున ఈ విధముగా ఈ చతురాత్మయే నా యొక్క ఆత్మ అని పరబ్రహ్మతో అనుసంధానము చేసుకొను ఆ వీరుడు నృసింహుడే! |

# మూడవ ఖండము - ఓంకార మాత్ర-అమాత్రలు

### 3.1 తురీయ చింతన

| | |
|---|---|
| తస్య హ వై ప్రణవస్య యా పూర్వా మాత్రా సా ప్రథమః పాదో భవతి | ఆ ప్రణవమునకు ఏది మొదటి మాత్రయో (అ) అదే దానికి (చతుష్పాద ఆత్మకు) మొదటి పాదము |
| ద్వితీయా ద్వితీయస్య తృతీయా తృతీయస్య | రెండవ మాత్ర (ఉ) రెండవ పాదము, మూడవ మాత్ర (మ్) మూడవ పాదము |
| చతుర్థి ఓతానుజ్ఞాత్రనుజ్ఞావికల్పరూపా తయా తురీయం చతురాత్మానం అన్విష్య | ఆ ప్రణవమునకు నాలుగవది అమాత్రా (మాత్రా రహిత) 1) ఓత 2) అనుజ్ఞాత 3) అనుజ్ఞ 4) అవికల్ప రూపమైన చతురాత్మ తురీయమును దానితో (అమాత్రతో ) అన్వేషించి<br><br>[మాత్ర = measured; అమాత్ర = unmeasured] |
| చతుర్థపాదేన చ తయా తురీయేణ అనుచింతయన్ గ్రసేత్ | మరియు నాలుగవ పాదమైన ఆ తురీయము చేత బాగుగా చింతించి (ఆత్మను, బ్రహ్మమును) గ్రహించవలెను |

### 3.2 చతురాత్మ ప్రథమ పాదము - అకారము

| | |
|---|---|
| తస్య హ వా ఏతస్య ప్రణవస్య యా పూర్వా మాత్రా పృథివి అకారః | ఆ ఈ ప్రణవమునకు ఏది మొదటి మాత్రయో అది పృథివీ “అ”కారము |
| స ఋగ్భిః ఋగ్వేదో బ్రహ్మా వసవో గాయత్రీ గార్హపత్యః సా ప్రథమ పాదో భవతి | అది ఋక్కులతో కూడిన ఋగ్వేదము, బ్రహ్మా, వసువులు, గాయత్రీ ఛందస్సు, గార్హపత్యాగ్ని ఆ మొదటి పాదము అగును |
| భవతి చ సర్వేషు పాదేషు చతురాత్మా స్థూల సూక్ష్మ బీజ సాక్షిభిః | అన్ని పాదములందు స్థూల, సూక్ష్మ, బీజ, సాక్షి లక్షణములు చతురాత్మకు కలవు |

### 3.3 చతురాత్మ ద్వితీయ పాదము - ఉకారము

| | |
|---|---|
| ద్వితీయా అంతరిక్షం స ఉకారః | రెండవ పాదము అంతరిక్ష “ఉ”కారము |
| స యజుర్భిః యజుర్వేదో విష్ణురుద్రాః త్రిష్టుప్ దక్షిణాగ్నిః సా ద్వితీయః పాదో భవతి | అది యజుస్సులతో కూడిన యజుర్వేదము, విష్ణు రుద్రులు, త్రిష్టుప్ ఛందస్సు, దక్షిణాగ్ని ఆ రెండవ పాదము అగును |

| | |
|---|---|
| భవతి చ సర్వేషు పాదేషు చతురాత్మా స్థూల సూక్ష్మ బీజ సాక్షిభిః | అన్ని పాదములందు స్థూల, సూక్ష్మ, బీజ, సాక్షి లక్షణములు చతురాత్మకు కలవు |

### 3.4 చతురాత్మ తృతీయ పాదము - మకారము

| | |
|---|---|
| తృతీయా ద్యౌః స మకారః | మూడవ పాదము ద్యౌలోక "మ"కారము |
| స సామభిః సా సామవేదో రుద్ర ఆదిత్య జగతీ ఆహవనీయః సా తృతీయ పాదో భవతి | అది సామములతో కూడిన సామ వేదము, ఏకాదశ రుద్రులు, ద్వాదశ ఆదిత్యులు, జగతీ ఛందస్సు, ఆహవనీయాగ్ని ఆ మూడవ పాదము అగును |
| భవతి చ సర్వేషు పాదేషు చతురాత్మా స్థూల సూక్ష్మ బీజ సాక్షిభిః | అన్ని పాదములందు స్థూల, సూక్ష్మ, బీజ, సాక్షి లక్షణములు చతురాత్మకు కలవు |

### 3.5 చతురాత్మ చతుర్థ పాదము - అర్ధమాత్ర

| | |
|---|---|
| ఆవసానే అస్య చతుర్థి అర్ధమాత్రా (అమాత్ర) సా సోమలోక ఓంకారః | చివరన ఉన్న నాలుగవ పాదమునకు అర్ధమాత్ర, అది సామలోక ఓంకారము |
| సా అథర్వణైః మంత్రైః అథర్వవేదః సంవర్తకో అగ్నిః మరుతో విరాట్ | ఆ పాదము అథర్వణ మంత్రములతో కూడిన అథర్వ వేదము, సంవర్తకాగ్ని (ప్రలయాగ్ని), మరుత్తు (వాయువు), విరాట్టు |
| ఏకర్షిః భాస్వతీ స్మృతా సా చతుర్థః పాదో భవతి | అది ఏకర్షి, స్మృతులచే భాసించునది, అది నాలుగవ పాదము అగును |
| భవతి చ సర్వేషు పాదేషు చతురాత్మా స్థూల సూక్ష్మ బీజ సాక్షిభిః | అన్ని పాదములందు స్థూల, సూక్ష్మ, బీజ, సాక్షి లక్షణములు చతురాత్మకు కలవు |

### 3.6 తురీయ ఉపాసన

| | |
|---|---|
| మాత్ర అమాత్రాః ప్రతిమాత్రాః కృత్వ | మాత్రలను (పృథివి, అంతరిక్ష, ద్యులోక, సామలోకములను), అమాత్రను (మాత్రా రహిత తురీయమును ఉద్దేశించి) ప్రతీ మాత్రను స్వరమునకు తగినట్లుగా (వేదవిహితముగా) ఉపాసించవలెను (ఉచ్చరిస్తూ భావనలో ఆత్మతో ఏకీకృతము చేయవలెను)<br><br>["ఓం" అనునది దీర్ఘ ఘంటా నినాదము వలె ఉచ్చరించాలి. ఓంకారము ఉచ్చారణ పూర్తి కాగా ఆ నిశ్శబ్దములో మనస్సు తురీయములో లీనమగును!] |

| | |
|---|---|
| ఓతానుజ్ఞాత్రనుజ్ఞావికల్ప రూపం చింతయన్ గ్రసేత్ | (నాలుగవది, అమాత్రా / మాత్రా రహిత రూపమైన తురీయాత్మను) 1) ఓత 2) అనుజ్ఞాత 3) అనుజ్ఞ 4) అవికల్ప రూపమును బాగుగా చింతించి గ్రహించవలెను<br><br>[ప్రజ్ఞకు తెలియబడునదంతా అకార-ఉకార-మకారములలో ఇమిడి ఉన్నదని తెలుసుకొని, ఓంకార ఉపాసనతో అమాత్ర (unmeasured) తురీయములో లీనమగు అభ్యాసము చేయవలెను.] |

**3.7 ఆత్మ ఫలశృతి**

| | |
|---|---|
| జ్ఞో అమృతో హుతసంవిత్కః శుద్ధః సంవిష్టో నిర్విఘ్న ఇమ | అది (తురీయమును దర్శించి) తెలిసుకున్న జ్ఞాని అమృతుడు, హుతమును పొందినవాడు, శుద్ధుడు, సంవిష్టుడు (సిద్ధుడు), నిర్విఘ్నుడు అగునని తెలుసుకొనవలెను |
| ఇమం అనునియమే అనుభూయే హ ఇదం సర్వం దృష్ట్వా | ఈ తురీయమును నియమముగా స్వానుభూతము చేసుకొని ఈ సర్వమును చూచినవాడు |
| స ప్రపంచహీనో అథ సకలః సాధారో అమృతమయః చతురాత్మా | అతడు ప్రపంచహీనుడు, సకలుడు, సాధారుడు (అతడే సర్వమునకు ఆధారుడు, అతనికి వేరే ఆధారము అవసరము లేనివాడు), అమృతమయుడు, చతురాత్మ |

**3.8 ఆత్మకు సాంగ లింగ పూజ**

| | |
|---|---|
| అథ మహీపీఠే సపరివారం | ఇక మహీపీఠము (అనగా లింగము, అనగా చిహ్నము) యందు పరివార సహితముగా |
| తం ఏతం చతుః సప్త ఆత్మానం | అతడే ఈ సప్తాత్మ, చతురాత్మ స్వరూపుడు |
| చతుః ఆత్మానం మూలాగ్నావగ్నిరూపం ప్రణవం సందధ్యాత్ | నాలుగు తత్త్వముల ఆత్మ స్వరూపుడు, మూలాగ్ని యందు అగ్ని రూపమైన ప్రణవమును సంధానము చేసినవాడు |
| సప్త ఆత్మానం చతురాత్మానం అకారం బ్రహ్మాణం నాభౌ | సప్తాత్మ, చతురాత్మ, అకారమైన బ్రహ్మను నాభి యందు (అకార రూపముగా)<br><br>[Note :- **సప్తాత్మ** అనగా ఏడు చక్రములకు అధిష్ఠానమైన ఆత్మ అని ఒక అర్థము చెప్పుదురు - 1) మూలాధారము, 2) స్వాధిష్ఠానము, 3) మణిపూరకము, 4) అనాహతము, 5) విశుద్ధి, 6) ఆజ్ఞా, 7) సహస్రారము] |

| | |
|---|---|
| | [Note :- **చతురాత్మ** అనగా జాగ్రత్-స్వప్న-సుషుప్త-తురీయములకు అధిష్ఠానమైన ఆత్మ] |
| సప్త ఆత్మానం చతురాత్మానం అకారం విష్ణుం హృదయే | సప్తాత్మ, చతురాత్మ, అకారమైన విష్ణువును హృదయము యందు (ఉకార రూపముగా) |
| సప్త ఆత్మానం చతురాత్మానం అకారం రుద్రం భ్రూమధ్యే | సప్తాత్మ, చతురాత్మ, అకారమైన రుద్రుని భ్రూమధ్యము యందు (మకార రూపముగా) |
| సప్త ఆత్మానం చతురాత్మానం చతుః సప్త ఆత్మానం ఓంకారం సర్వేశ్వరం ద్వాదశాంతే | సప్తాత్మ, చతురాత్మ, చతుః / సప్త ఆత్మయు అయిన ఓంకారమైన సర్వేశ్వరుని ద్వాదశ అంతమున<br><br>[Note :- ద్వాదశాంతం అనగా బ్రహ్మ రంధ్రం, సహస్రార కమలం] |
| సప్త ఆత్మానం చతురాత్మానం చతుః సప్త ఆత్మానం ఆనంద అమృత రూపం షోడశాంతే | సప్తాత్మ, చతురాత్మ, చతుః / సప్త ఆత్మయు అయిన ఆనంద అమృత రూపుని షోడశ అంతమున |
| అథ ఆనంద అమృతే స ఏతాం చతుర్థా సంపూజ్య | పిమ్మట ఆనంద అమృతమున వీరి అందరినీ నాలుగు పాదముల రూపముగా (చతుష్పాదాత్మగా) నాలుగు ఉపహారములతో బాగుగా పూజించవలెను |

### 3.9 శరీరత్రయ ఉపసంహార ఆత్మ ధ్యానము

| | |
|---|---|
| తథా బ్రహ్మాణం ఏవ విష్ణుం ఏవ రుద్రం ఏవ విభక్తాంస్త్రీన్ ఏవ అవిభక్తాంస్త్రీన్ ఏవ లింగరూపాన ఏవ చ | అదే విధముగా బ్రహ్మను, విష్ణువును, రుద్రుని, విభక్తులను, అవిభక్తులను మఱియు లింగరూపులను కూడా |
| సంపూజ్య ఉపహార్త్రైః చతుర్థ అథ లింగాన్ సంహృత్య | నాలుగు ఉపహారములతో (కానుకలతో, సేవలతో) బాగుగా పూజించి, పిమ్మట లింగమును (పూజ కొఱకు మాత్రమే ఏర్పరచుకున్న చిహ్నమును) ఉపసంహరించి |
| తేజసా శరీర త్రయం సంవ్యాప్య | తేజస్సుచే (భావనలో) శరీరత్రయమును (స్థూల-సూక్ష్మ-కారణ శరీరములను) బాగుగా వ్యాపింపచేసి |
| తత్ అధిష్ఠానం ఆత్మానం సంజ్వాల్య | ఆత్మను తత్ (శరీరత్రయమునకు) అధిష్ఠానముగా బాగుగా జ్వలింప చేసి |
| తత్ తేజ ఆత్మ చైతన్య రూపం బలం అవష్టభ్య గుణైః ఐక్యం సంపాద్య | ఆ తేజో ఆత్మ చైతన్య రూపముగా బలమును నిగ్రహించి గుణములతో ఐక్యము సంపాదించి (త్రిగుణాతీత దృష్టితో) |

| | |
|---|---|
| మహాస్థూలం మహాసూక్ష్మే మహాసూక్ష్మం మహాకారణే చ సంహృత్య | మహాస్థూల దేహము మహాసూక్ష్మ దేహమునందు, మహాసూక్ష్మ దేహము మహాకారణ దేహమునందు లయింప చేసి |
| మాత్రాభిః ఓతానుజ్ఞాత్రనుజ్ఞావికల్ప రూపం చింతయన్ గ్రసేత్ | (అ, ఉ, మ్) మాత్రలచే 1) ఓత 2) అనుజ్ఞాత 3) అనుజ్ఞ 4) అవికల్ప (మాత్రా రహిత) రూపమును బాగుగా చింతించి (తురీయాత్మను) గ్రహించవలెను |

# నాలుగవ ఖండము - నారసింహ యోగము

### 4.1 ఆత్మ పరబ్రహ్మ ఓంకారము

| | |
|---|---|
| తం వా ఏతం ఆత్మానం పరమం బ్రహ్మ ఓంకారం | ఆ ఈ (తురీయ) ఆత్మ పరబ్రహ్మ ఓంకారము! |
| తురీయోంకార అగ్ర విద్యోతం అనుష్టుభా నత్వా ప్రసాద్య | తురీయోంకార అగ్రముగా (తురీయమునకు కూడా ముందే, అనగా సాక్షియై) ప్రకాశించు వానిని (నారసింహుని) అనుష్టుభముతో నమస్కరించి, ప్రీతి పొంది |
| ఓం ఇతి సంహృత్య అహం ఇతి అనుసందధ్యాత్ | "ఓం" అని ఉపసంహరించి, అహం (నేనే) అని అనుసంధానము చేసి |
| తథా ఏతం ఏవ ఆత్మానం పరమం బ్రహ్మ ఓంకారం | ఈ ఆత్మయే (నేనే) పరబ్రహ్మ ఓంకారము (అని సిద్ధి పొందవలెను) |

### 4.2 నారసింహ యోగ సాధన

| | |
|---|---|
| తురీయ ఓంకార అగ్ర విద్యోతం ఏకాదశ ఆత్మానం నారసింహం నత్వ ఓం ఇతి సంహరన్ అనుసందధ్యాత్ | తురీయ ఓంకార అగ్రమున (తురీయ తురీయముగా) ప్రకాశించు ఏకాదశ ("అహం") ఆత్మ స్వరూపుడైన నారసింహుని నమస్కరించి ఓం అని ఉపసంహరించి అహమాత్మను ఓంకార నారసింహునితో అనుసంధానము చేయవలెను<br><br>[Note: నృసింహ పూర్వ తాపిని ఉపనిషత్తు యందు "నృసింహం భీషణం భద్రం ... మృత్యుమృత్యుం నమామి అహం" మంత్రములో "అహం" ఏకాదశ స్థానముగా వివరించబడినది] |

| | |
|---|---|
| తథా ఏతం తథా ఆత్మానం పరమం బ్రహ్మ ఓంకారం తురీయ ఓంకార అగ్ర విద్యోతం | ఆ ఆత్మయే (నేనే) పరబ్రహ్మ ఓంకార, తురీయ ఓంకార అగ్రమున వెలిగొందునది |
| ప్రణవేన సంచిత్య అనుష్టుభా నత్వా | ప్రణవముచే బాగుగా చింతించి అనుష్టుభ మంత్రముతో నమస్కరించి |
| సచ్చిదానంద పూరాత్మసు నవాత్మకం | సచ్చిందానంద పూర్ణ ఆత్మల (అనంత కోటి జీవుల) యందు నవాత్మకుడై (ఎల్లప్పుడు క్రొత్తవాడి వలెనే) ప్రకటితమగు |
| సచ్చిదానంద పూర్ణ ఆత్మానం పరంబ్రహ్మ సంభావ్య | సచ్చిదానంద పూర్ణ ఆత్మనే పరబ్రహ్మగా భావించి |
| అహం ఇతి ఆత్మానం ఆదాయ మనసా బ్రహ్మణ ఏకీకుర్యాత్ | అహం (నేనే పరబ్రహ్మ) అని ఆత్మను (అంతరేంద్రియమును) తీసుకెళ్లి మనస్సులో భావనచే (పరబ్రహ్మతో) ఏకము చేయవలెను (అహం బ్రహ్మఽస్మి) |
| యత్ అనుష్టుభ ఏవ వా ఏష నమసా వా ఏష ఉపవసన్ ఏష హి | ఏది అనుష్టుభమో దానికి అనుసంధానము చేస్తూ దాని దగ్గరగా ఉండవలెను |

**4.3 నృసింహుడే సర్వాత్ముడు**

| | |
|---|---|
| సర్వత్ర సర్వదా సర్వాత్మా నృసింహ అసౌ పరమేశ్వరో అసౌ హి | సర్వత్రా సర్వదా సర్వాత్ముడు - ఈ నృసింహుడే, ఈ పరమేశ్వరుడే! |
| సర్వత్ర సర్వాత్మాన్ అంతః సర్వం అత్తి నృసింహ ఏవ | సర్వత్రా సర్వాత్మలను (సర్వ జీవులను) సర్వమును అంతరమునందే సంహరించువాడు (తనలోనే లయింపజేసుకొనువాడు) నృసింహుడే! |
| ఏకల ఏష, తురీయ ఏష ఏవ, ఉగ్ర ఏష ఏవ, వీర ఏష ఏవ | ఈతడే ఏకుడు, ఈతడే తురీయుడు, ఈతడే ఉగ్రుడు, ఈతడే వీరుడు |
| మహాన్ ఏష ఏవ, విష్ణుః ఏష ఏవ, జ్వలన్ ఏష ఏవ | ఈతడే మహత్తు, ఈతడే విష్ణువు, ఈతడే జ్వలనుడు |
| సర్వతోముఖ ఏష ఏవ, నృసింహ ఏష ఏవ, భీషణ ఏష ఏవ | ఈతడే సర్వతోముఖుడు, ఈతడే నృసింహుడు, ఈతడే భీషణుడు |
| భద్ర ఏష ఏవ, మృత్యుమృత్యుః ఏష ఏవ, నమామి ఏష ఏవ, అహం ఏవం | ఈతడే భద్రుడు, ఈతడే మృత్యుమృత్యుడు (మృత్యువుకే మృత్యువు), ఈతనికే నేను నమస్కరిస్తున్నాను అని |
| యోగ ఆరూఢో బ్రహ్మణ్యే వా అనుష్టుభం సందధ్యాత్ ఓంకార ఇతి | యోగ ఆరూఢుడు బ్రహ్మమును, లేదా ఓంకారమగు అనుష్టుభమును, అనుసంధానము చేయవలెను |

### 4.4 నారసింహ యోగ ఆరూఢమునకు రెండు శ్లోకములు

| తత్ ఏతౌ శ్లోకౌ భవతః | దాని కొఱకు రెండు శ్లోకములు కలవు - |
|---|---|
| 1) సంస్తభ్య సింహం స్వసుతాన్ గుణార్థ అంతః సంయోజ్య శృంగైః ఋషభస్య హత్వా | 1) సింహమును స్తంభింపచేసి తన సుతులైన గుణార్థములను అంతరములో బాగుగా కలిపివేసి, ఋషభము యొక్క కొమ్ములతో సంహరించి<br><br>[వాయువును స్తంభింపచేసి చిత్తము అను సింహమును, తన సుతుల వంటి గుణార్థములను హృదయాంతరములో బాగుగా కలిపివేసి, యోగము అను ఋషభము యొక్క కొమ్ములతో ఆ విషయార్థములను సంహరించి, త్రిగుణాతీతత్వ దృష్టి సాధించి] |
| వశ్యాం స్ఫురంతీం అసతీం నిపీడ్య సంభక్ష్య సింహేన స ఏష వీరః | స్ఫురించు అసతిని పీడించి సింహమును వశీకరించుకొని బాగుగా భక్షించినవాడు, అతడే వీరుడు<br><br>[పునరావృత్తులుగా స్ఫురించు కులత వంటి చిత్తవృత్తులను అష్టాంగ యోగాభ్యాసముచే పీడించి, చిత్తము అను సింహమును వశీకరించుకొని చిత్తమును తన ఆత్మలో లయింపచేసుకున్నవాడు అతడే వీరుడు, అనగా నారసింహుడే, అగును] |
| 2) శృంగ ప్రోతాన్ పాదాన్ స్పృష్ట్వా హత్వా తాం అగ్రసత్ స్వయం | 2) కొమ్ములతో గుచ్చి, పాదములతో స్పృశించి, సంహరించి, స్వయముగా దానిని మ్రింగి<br><br>[చిత్తము అను సింహమును యోగము అనే వృషభము యొక్క కొమ్ములతో గుచ్చి, పాదములతో స్పృశించి, సంహరించి, స్వయముగా దానిని మ్రింగి అనగా చిత్తమును ఆత్మలో లయము కావించి] |
| నత్వా చ బహుధా దృష్ట్వా నృసింహః స్వయం ఉద్బభౌ ఇతి | నమస్కరించి మఱియు అనేక విధముల చూడగా నృసింహుడు స్వయముగా పైకి ప్రకాశించెను |

# ఐదవ ఖండము - నృసింహుడే ఆప్తతమార్ధము, వ్యాప్తతమము, ఉత్కృష్టుడు, మహావిభూతి

### 5.1 నృసింహుడే ఆప్తతమార్ధము

| | |
|---|---|
| అథ ఏష ఉ ఏవ అకార ఆప్తతమార్థ | ఇప్పుడు ఈ ఉకార-అకారమే ఆప్తతమార్ధము (పొందవలసిన వాటిలో అత్యంత గొప్ప ఫలము) |
| ఆత్మని ఏవ నృసింహ దేవే వర్తత | అదే (ఆ ఫలమే) ఆత్మయందే వర్తించు నృసింహ దేవుడు! |
| ఏష హి ఏవ ఆప్తతమ ఏష హి సాక్షి ఏష ఈశ్వరః | ఆ నారసింహుడే ఆప్తతముడు, ఆతడే సాక్షి, ఆతడే ఈశ్వరుడు |
| తత్ సర్వగతో స హి ఇదగ్ం సర్వం ఏష హి వ్యాప్తతమ ఇదగ్ం సర్వం | ఆతడే సర్వగతుడు, ఈ సర్వమూ ఆతడే, ఈ సర్వమూ వ్యాపించియున్నవాడు ఆతడే |
| యత్ అయం ఆత్మా మాయామాత్ర | ఇదంతా (జగద్దృశ్యమంతా) ఆత్మ యొక్క మాయామాత్రము (మాయావిలాసము) |

### 5.2 నృసింహుడే వ్యాప్తతమము

| | |
|---|---|
| ఏష ఏవ ఉగ్ర ఏష హి వ్యాప్తతమ | ఈతడే ఉగ్రుడు, ఆతడే వ్యాప్తతముడు (సర్వములో అంతరాంతరమున వ్యాపించియున్నవాడు) |
| ఏష ఏవ వీర ఏష హి వ్యాప్తతమః | ఈతడే వీరుడు, ఆతడే వ్యాప్తతముడు |
| ఏష ఏవ మహాన్ ఏష హి వ్యాప్తతమ | ఈతడే మహాన్, ఆతడే వ్యాప్తతముడు |
| ఏష ఏవ విష్ణుః ఏష హి వ్యాప్తతమ | ఈతడే విష్ణువు, ఆతడే వ్యాప్తతముడు |
| ఏష ఏవ జ్వలనః ఏష హి వ్యాప్తతమ | ఈతడే జ్వలనుడు, ఆతడే వ్యాప్తతముడు |
| ఏష ఏవ సర్వతోముఖ ఏష హి వ్యాప్తతమ | ఈతడే సర్వతోముఖుడు, ఆతడే వ్యాప్తతముడు |
| ఏష ఏవ నృసింహ ఏష హి వ్యాప్తతమ | ఈతడే నృసింహుడు, ఆతడే వ్యాప్తతముడు |
| ఏష ఏవ భీషణ ఏష హి వ్యాప్తతమ | ఈతడే భీషణుడు, ఆతడే వ్యాప్తతముడు |
| ఏష ఏవ భద్ర ఏష హి వ్యాప్తతమ | ఈతడే భద్రుడు, ఆతడే వ్యాప్తతముడు |

| | |
|---|---|
| ఏష ఏవ మృత్యుమృత్యుః ఏష హి వ్యాప్తతమ | ఈతడే మృత్యుమృత్యువు, ఆతడే వ్యాప్తతముడు |
| ఏష ఏవ నమామి ఏష హి వ్యాప్తతమ | ఈతడే నమామి (నా చేత నమస్కరించదగినవాడు), ఆతడే వ్యాప్తతముడు |
| ఏష ఏవ అహం ఏష హి వ్యాప్తతమ | ఈతడే అహం, ఆతడే వ్యాప్తతముడు |
| ఆత్మ ఏవ నృసింహో దేవో బ్రహ్మ భవతి | ఆత్మయే ఈ నృసింహ దేవ బ్రహ్మము! |
| య ఏవం వేద సో అకామో నిష్కామ ఆప్తకామ ఆత్మకామో | ఎవడు ఈ విధముగా తెలుసుకొనునో అతడే అకాముడు, నిష్కాముడు, ఆప్తకాముడు, ఆత్మకాముడు |
| న తస్య ప్రాణా ఉత్క్రామంత్యత్ర ఏవ సమవలీయంతే బ్రహ్మ ఏవ సన్ బ్రహ్మ అపి ఏతి | ఆతని ప్రాణములు ఉత్క్రమణము (పైకి పోవుట) జరుగక (సంసార భవ చక్రము నుండి విడివడి) బ్రహ్మములోనే బాగుగా లీనమై ఆతడు బ్రాహ్మీసమానుడు అగును |

### 5.3 నృసింహుడే ఉత్కృష్టుడు

| | |
|---|---|
| అథ ఏష ఏవ ఓంకార ఉత్కృష్టతమార్థ ఆత్మని ఏవ నృసింహే దేవే బ్రహ్మణి వర్తతే | ఇక ఈ ఓంకారమునకు అత్యంత ఉత్కృష్ట అర్థము, ఆత్మయందే వర్తించు నారసింహ దేవ బ్రహ్మము గురించి - |
| తస్మాత్ ఏష సత్యస్వరూపో న హి అన్యత్ అస్తి | కావున ఈతడు సత్యస్వరూపుడే కాని అన్యము కాదు! |
| అప్రమేయం అనాత్మ ప్రకాశం ఏష హి | ఈ నారసింహుడే అప్రమేయుడు, (స్వతఃసిద్ధి లేని) అనాత్మను ప్రకాశింపచేయువాడు<br><br>[ఉదాహరణ: ఏ విధముగా అనగా దృశ్యములోని వస్తువులన్నీ భూతాకాశమునందే ఉనికి కలిగి ఉన్నా, ఆకాశము అప్రమేయమై ఉండునట్లు] |
| స్వప్రకాశో అసంగో అన్యత్ న వీక్షత ఆత్మాతో న అన్యథా ప్రాప్తిః ఆత్మ మాత్రం హి ఏతత్ ఉత్కృష్టం | స్వప్రకాశుడు, అసంగుడు, (తాను దేనికీ వేరు కాదు కనుక) అన్యముగా చూడబడలేనివాడు, (ఇప్పటికే లభ్యమై ఉన్న) ఆత్మ మాత్రుడే కావున అన్యథా (ఎప్పుడో ఒకప్పుడు) పొందబడేవాడు కాడు, ఈతడే ఉత్కృష్టుడు (the Ultimate) |
| ఏష ఏవ ఉగ్ర ఏష హి ఉత్కృష్ట | ఈతడే ఉగ్రుడు, ఆతడే ఉత్కృష్టుడు |
| ఏష ఏవ వీర ఏష హి ఉత్కృష్ట | ఈతడే వీరుడు, ఆతడే ఉత్కృష్టుడు |
| ఏష ఏవ మహాన్ ఏష హి ఏవ ఉత్కృష్ట | ఈతడే మహాన్, ఆతడే ఉత్కృష్టుడు |

| | |
|---|---|
| ఏష ఏవ విష్ణుః ఏష హి ఏవ ఉత్కృష్ట | ఈతడే విష్ణువు, ఆతడే ఉత్కృష్టుడు |
| ఏష ఏవ జ్వలనః ఏష ఏవ హి ఉత్కృష్ట | ఈతడే జ్వలనుడు, ఆతడే ఉత్కృష్టుడు |
| ఏష ఏవ సర్వతోముఖ ఏష హి ఏవ ఉత్కృష్ట | ఈతడే సర్వతోముఖుడు, ఆతడే ఉత్కృష్టుడు |
| ఏష ఏవ నృసింహ ఏష హి ఏవ ఉత్కృష్ట | ఈతడే నృసింహుడు, ఆతడే ఉత్కృష్టుడు |
| ఏష ఏవ భీషణ ఏష హి ఏవ ఉత్కృష్ట | ఈతడే భీషణుడు, ఆతడే ఉత్కృష్టుడు |
| ఏష ఏవ భద్ర ఏష హి ఏవ ఉత్కృష్ట | ఈతడే భద్రుడు, ఆతడే ఉత్కృష్టుడు |
| ఏష హి ఏవ మృత్యుమృత్యుః ఏష హి ఏవ ఉత్కృష్ట | ఈతడే మృత్యుమృత్యువు, ఆతడే ఉత్కృష్టుడు |
| ఏష ఏవ నమామి ఏష హి ఏవ ఉత్కృష్ట | ఈతడే నమామి (నా చేత నమస్కరించదగినవాడు), ఆతడే ఉత్కృష్టుడు |
| ఏష ఏవ అహం ఏష హి ఏవ ఉత్కృష్టః | ఈతడే అహం, ఆతడే ఉత్కృష్టుడు |
| తస్మాత్ ఆత్మానం ఏవ ఏనం జానీయాత్ | కావున ఈతడిని ఆత్మగానే (స్వాత్మ, స్వయం ఆత్మగానే) తెలుసుకోవలెను |
| ఆత్మ ఏవ నృసింహో దేవో బ్రహ్మ భవతి | ఆత్మయే నృసింహ దేవ బ్రహ్మ అయి ఉన్నాడు |
| య ఏవం వేద సో అకామో నిష్కామ ఆప్తకామ ఆత్మకామో | ఎవడు ఈ విధముగా తెలుసుకొనునో అతడే అకాముడు, నిష్కాముడు, ఆప్తకాముడు, ఆత్మకాముడు |
| న తస్య ప్రాణా ఉత్క్రామంత్యత్ర ఏవ సమవలీయంతే బ్రహ్మ ఏవ సన్ బ్రహ్మ అపి ఏతి | ఆతని ప్రాణములు ఉత్క్రమణము (పైకి పోవుట) జరుగక (సంసార భవ చక్రము నుండి విడివడి) బ్రహ్మములోనే బాగుగా లీనమై ఆతడు బ్రాహ్మీసమానుడు అగును |

**5.4 నృసింహుడే మహావిభూతి**

| | |
|---|---|
| అథ ఏష ఏవ మకారో మహావిభూతి అర్థ ఆత్మని ఏవ నృసింహే దేవే బ్రహ్మణి వర్తతే | పిమ్మట (ఓంకారములో) ఈ మకారమే మహావిభూతి అర్థము (ఫలము), ఆత్మయందే వర్తించు నారసింహ దేవ బ్రహ్మము |
| తస్మాత్ అయం అనల్పో అభిన్నరూపః స్వప్రకాశో | కావున ఈతడు అనల్పుడు, అభిన్నరూపుడు, స్వప్రకాశుడు |
| బ్రహ్మ ఏవ ఆప్తతమ ఉత్కృష్టతమ | నారసింహ బ్రహ్మమే ఆప్తతముడు (పొందవలసిన అత్యుత్తమమైనవాడు), ఉత్కృష్టతముడు (ఉత్తమోత్తముడు) |

| | |
|---|---|
| ఏతత్ ఏవ బ్రహ్మ అసి సర్వజ్ఞం మహామాయం మహావిభూతి | ఈతడే బ్రహ్మము, సర్వజ్ఞము, మహామాయ, మహావిభూతి! |
| ఏతత్ ఏవ ఉగ్రం ఏతద్ధి (ఏతద్ హి) మహావిభూతి | ఈతడే ఉగ్రం ఇదే మహావిభూతి |
| ఏతత్ ఏవ వీరం ఏతద్ధి మహావిభూతి | ఈతడే వీరం ఇదే మహావిభూతి |
| ఏతత్ ఏవ మహత్ ఏతద్ధి మహావిభూతి | ఈతడే మహత్ ఇదే మహావిభూతి |
| ఏతత్ ఏవ విష్ణు ఏతద్ధి మహావిభూతి | ఈతడే విష్ణు ఇదే మహావిభూతి |
| ఏతత్ ఏవ జ్వలత్ ఏతద్ధి మహావిభూతి | ఈతడే జ్వలత్ ఇదే మహావిభూతి |
| ఏతత్ ఏవ సర్వతోముఖం ఏతద్ధి మహావిభూతి | ఈతడే సర్వతోముఖం ఇదే మహావిభూతి |
| ఏతత్ ఏవ నృసింహం ఏతద్ధి మహావిభూతి | ఈతడే నృసింహం ఇదే మహావిభూతి |
| ఏతత్ ఏవ భీషణం ఏతద్ధి మహావిభూతి | ఈతడే భీషణం ఇదే మహావిభూతి |
| ఏతత్ ఏవ భద్రం ఏతద్ధి మహావిభూతి | ఈతడే భద్రం ఇదే మహావిభూతి |
| ఏతత్ ఏవ మృత్యుమృత్యుం ఏతద్ధి మహావిభూతి | ఈతడే మృత్యుమృత్యుం ఇదే మహావిభూతి |
| ఏతత్ ఏవ నమామి ఏతద్ధి మహావిభూతి | ఈతడే నమామి (నా చేత నమస్కరించదగినవాడు) ఇదే మహావిభూతి |
| ఏతత్ ఏవ అహం ఏతద్ధి మహావిభూతి | ఈతడే అహం ఇదే మహావిభూతి |

### 5.5 ఆత్మయే పరబ్రహ్మయైన నృసింహ దేవుడు

| | |
|---|---|
| తస్మాత్ అకార-ఉకారాభ్యాం ఇమం ఆత్మానం అప్తతమం ఉత్కృష్టతమం | కావున అకార-ఉకారములతో ఈ ఆత్మను, ఆప్తతమమును, ఉత్కృష్టతమమును |
| చిన్మాత్రం సర్వద్రష్టారం సర్వసాక్షిణం సర్వగ్రాసం సర్వప్రేమాస్పదం | చిన్మాత్రను, సర్వద్రష్టారమును (ప్రతీ దృష్టిలో ఉన్న ద్రష్ట తానే అయిన మహాద్రష్టను), సర్వసాక్షిని, సర్వగ్రాసమును, సర్వప్రేమాస్పదమును |
| సచ్చిదానందమాత్రం ఏకరసం పురతో | సచ్చిదానందమాత్రుడును, ఏకరసమును, పురాతనుడను |
| అస్మాత్ సర్వస్మాత్ సువిభాతం అన్విష్య ఆప్తతమం ఉత్కృష్టతమం | దాని నుండే సువిభాతమగును ఈ సర్వమును అన్వేషించదగినదియును, ఆప్తతమమును (పొందదగినవాటిలో |

| | |
|---|---|
| మహామాయం మహావిభూతిం | ఉత్తమోత్తమైనది), ఉత్కృష్టతమమును, మహామాయను, మహావిభూతిని |
| సచ్చిదానందమాత్రం ఏకరసం పరం ఏవ బ్రహ్మ మకారేణ జానీయాత్ | సచ్చిదానందమును, ఏకరసమును, పరబ్రహ్మమును మకారముచేత తెలుసుకొనవలెను |
| ఆత్మ ఏవ నృసింహో దేవః పరం ఏవ బ్రహ్మ భవతి | ఆత్మయే పరబ్రహ్మమైన నృసింహ దేవుడు! |
| య ఏవం వేద సో అకామో నిష్కామ ఆప్తకామ ఆత్మకామో | ఎవడు ఈ విధముగా తెలుసుకొనునో అతడే అకాముడు, నిష్కాముడు, ఆప్తకాముడు, ఆత్మకాముడు |
| న తస్య ప్రాణా ఉత్క్రామంత్యత్ర ఏవ సమవలీయంతే బ్రహ్మ ఏవ సన్ బ్రహ్మ అపి ఏతి | ఆతని ప్రాణములు ఉత్క్రమణము (పైకి పోవుట) జరుగక (సంసార భవ చక్రము నుండి విడివడి) బ్రహ్మములోనే బాగుగా లీనమై ఆతడు బ్రాహ్మీసమానుడు అగును |
| ఇతి ఆహ ఏవ ప్రజాపతిః ఉవాచ | ఈ విధముగా ప్రజాపతి చెప్పెను |

# <u>ఆరవ ఖండము</u> - నారసింహుని అనుష్టుభముచే ఆత్మజ్యోతిని అన్వేషించుట

### 6.1 పాపాసురుని నుండి దేవతల విముక్తి

| | |
|---|---|
| తే దేవా ఇమం ఆత్మానం జ్ఞాతుం ఇచ్ఛంత | ఆ దేవతలు ఈ ఆత్మను తెలుసుకొనుటకు ఇచ్ఛ కలిగిరి |
| తాన్ ఆసురః పాప్మా పరిజగ్రాహ | వారిని అసురుడైన పాపము పరిగ్రహించెను |
| త ఐక్షంత హంతి ఏనం ఆసురం పాప్మానం గ్రసామ ఇతి | అసురుడైన ఆ పాపమును వారు పట్టుకొని చంపుదుమని చూచిరి |
| ఏతం ఏవ ఓంకార అగ్ర విద్యోతం తురీయతురీయం ఆత్మానం | వారు ఆ ఓంకారాగ్రమున వెలుగొందు తురీయతురీయుడైన ఆత్మను సమీపించి (తెలుసుకొను ప్రయత్నముతో) |
| ఉగ్రం అనుగ్రం వీరం అవీరం మహాంతం అమహాంతం విష్ణుం అవిష్ణుం | ఉగ్రమును, అనుగ్రమును, వీరమును, అవీరమును, మహత్తును, అమహత్తును, విష్ణువును, అవిష్ణువును, |
| జ్వలంతం అజ్వలంతం సర్వతోముఖం అసర్వతోముఖం నృసింహం అనృసింహం | జ్వలంతమును, అజ్వలంతమును, సర్వతోముఖమును, అసర్వతోముఖమును, నృసింహమును, అనృసింహమును |

| | |
|---|---|
| భీషణం అభీషణం భద్రం అభద్రం మృత్యుమృత్యుం అమృత్యుమృత్యుం | భీషణమును, అభీషణమును, భద్రమును, అభద్రమును, మృత్యుమృత్యువును, అమృత్యుమృత్యువును, |
| నమామి అనమామి అహం అనహం | నమామిని, అనమామిని, అహమును, అనహమును |
| నృసింహ అనుష్టుభ ఏవ బుబుధిరే | నృసింహ అనుష్టుభము చేతనే తెలుసుకొనిరి |

### 6.2 నృసింహ సోమము యొక్క మహిమ

| | |
|---|---|
| తేభ్యో హ సావ ఆసురః పాప్మా సచ్చిదానంద ఘన జ్యోతిః అభవత్ | ఆ దేవతల ప్రయత్నముతో సోమముచే (అమృతముచే) పాపాసురుడు (కూడా) సచ్చిదానంద ఘన జ్యోతి అయ్యెను<br><br>[Note: సోమము / అమృతము అనగా వివేకముతో చేయు ద్వంద్వ విచారణచే పొందు ఆత్మ అనాత్మ జ్ఞానము] |
| తస్మాత్ అపక్వ కషాయ ఇమం ఏవ ఓంకార అగ్ర విద్యోతం తురీయతురీయం | కావున అపక్వ కషాయమైన ఈ ఓంకారాగ్రమున ప్రకాశించు తురీయతురీయుడైన |
| ఆత్మానం నృసింహ అనుష్టుభ ఏవ జానీయాత్ | ఆత్మను నృసింహ అనుష్టుభముచేతనే తెలుసుకొనవలెను |
| తస్య ఆసురః పాప్మా సచ్చిదానంద ఘన జ్యోతిః భవతి | అట్టివానికి పాపాసురుడు (కూడా) సచ్చిదానంద ఘన జ్యోతి అగును |

### 6.3 దేవతలు తురీయ ఆత్మ జ్యోతిని చేరుట

| | |
|---|---|
| తే దేవా జ్యోతిః ఉత్తితీర్షవో ద్వితీయాత్ భయం ఏవ పశ్యంత | ఆ దేవతలు (సచ్చిదానంద ఘన) జ్యోతిని చేరుటకునై ద్వితీయము (ద్వంద్వ దృష్టి) వలన భయము చూచినవారై |
| ఇమం ఏవం ఓంకార అగ్ర విద్యోతం తురీయం ఆత్మానం | ఆ ఈ ఓంకారాగ్రమున ప్రకాశించు తురీయ ఆత్మను |
| అనుష్టుభా అన్విష్య ప్రణవేన ఏవ తస్మిన్ అవస్థితాః | అనుష్టుభముచే అన్వేషించి ప్రణవము చేతనే దాని (జ్యోతి) యందు అవస్థితులై ఉండిరి |
| తేభ్యః తత్ జ్యోతిః అస్య సర్వస్య పురతః | ఆ జ్యోతి వారికంటె, ఈ సర్వమునకు ముందే పురాతనమైనది |
| సువిభాతం అవిభాతం అద్వైతం అచింత్యం అలింగం సర్వ ప్రకాశం ఆనందఘనం శూన్యం అభవత్ | (ఆ సచ్చిదానంద జ్యోతి) సువిభాతము, అవిభాతము, అద్వైతము, అచింత్యము, అలింగము, సర్వ ప్రకాశము, ఆనందఘనము, శూన్యము అయినది |

| | |
|---|---|
| ఏవం విత్ స్వప్రకాశం పరం ఏవ బ్రహ్మ భవతి | ఈ విధముగా తెలుసుకున్నవాడు స్వప్రకాశమైన పరబ్రహ్మయే అగును (స్వస్వరూప విజ్ఞానము కలుగును) |
| తే దేవాః పుత్ర ఈషణాయాః చ విత్త ఈషణాయాః చ లోక ఈషణాయాః చ స సాధనేభ్యో వ్యుత్థాయ | ఆ దేవతలు (సాధనలో సిద్ధి కలిగినవారు) సంతానమునకు సంబంధించిన కామముల నుండి, విత్తమునకు సంబంధించిన కామముల నుండి, లోకమునకు సంబంధించిన (పేరు ప్రఖ్యాతలు మొదలగు) కామముల నుండి (చిత్తములో) సాధనములతో సహా వదిలివేసి |
| నిరాకారా నిష్పరిగ్రహ అశిఖా అయజ్ఞోపవీతా | నిరాకారులై (గృహ వర్జితులై), (సంసారము పట్ల) సంగ వర్జితులై, శిఖను వదిలి, యజ్ఞోపవీతమును (కర్మానుష్ఠానమును) త్యజించి |
| అంధా బధిరా ముగ్ధాః క్లీబా మూకా ఉన్మత్తా ఇవ పరివర్తమానాః | అంధుల వలె, బధిరుల వలె, ముగ్ధులై, పేడితనము కలిగినవారి వలె, మూగవారి వలె, ఉన్మత్తులు (పిచ్చివారి) వలె తిరుగుదురు |
| శాంతా దాంతా ఉపరతాః తితిక్షవః సమాహితా | శాంతులై, దాంతులై (ఇంద్రియములను నియమించినవారై), ఉపరతులై (ఇంద్రియ వ్యవహారములు ఉపసంహరించినవారై), తితిక్ష (ఓర్పు) కలిగినవారై, సమాహితులై (సమాధి దృష్టి పొందినవారై) |
| ఆత్మరతయ ఆత్మక్రీడా ఆత్మమిథునా ఆత్మానందాః | ఆత్మరతులై, ఆత్మక్రీడులై, ఆత్మసంయోగముచే ఆత్మానందులగుదురు |
| ప్రణవం ఏవ పరంబ్రహ్మాత్మ ప్రకాశం శూన్యం జానంతః | ప్రణవమునే పరబ్రహ్మాత్మ ప్రకాశమైన శూన్యముగా (నిర్విషయముగా) తెలుసుకున్నవారగుదురు |
| తత్ర ఏవ పరిసమాప్తాః | అక్కడితో పరిసమాప్తిని పొందిరి |

**6.4 ఆత్మ ఫలశృతి**

| | |
|---|---|
| తస్మాత్ దేవానాం వ్రతం ఆచరన్ ఓంకారే పరబ్రహ్మణి పర్యవసితో భవేత్ | కావున దేవతల యొక్క వ్రతము ఆచరించువాడు ఓంకారరూపమైన పరబ్రహ్మమునందే పర్యవసితుడు (వ్యవస్థితుడు) అగును |
| స ఆత్మని ఏవ ఆత్మానం పరంబ్రహ్మ పశ్యతి | అతడు తన ఆత్మ యందే తన ఆత్మను పరబ్రహ్మగా దర్శించును |
| తత్ ఏష శ్లోకః | అందుకు ఈ (క్రింద) శ్లోకము ఉన్నది - |

| | |
|---|---|
| శృంగేషు అశృంగం సంయోజ్య సింహం శృంగేషు యోజయేత్ | శృంగముల యందు అశృంగమును బాగుగా కలిపి సింహమును శృంగముల యందు కలుపవలెను<br><br>[త్రిగుణములను గుణాతీతత్వ దృష్టిలో ఏకం చేసి చిత్తమును ఆత్మలో లయము చేయవలెను] |
| శృంగాభ్యాం శృంగం ఆబధ్య త్రయో దేవా ఉపాసత ఇతి | శృంగములతో శృంగమును బంధించి ముగ్గురు దేవతలు ఉపాసించుచున్నారు<br><br>[సంకల్పములను సంకల్పముతో బంధించి చిత్తవృత్తి నిరోధము అభ్యాసము చేసి జాగ్రత్-విశ్వుడు / అకారుడు, స్వప్న-తైజసుడు / ఉకారుడు, సుషుప్తి-ప్రాజ్ఞుడు / మకారుడు అను ముగ్గురు దేవతలు తురీయమును ఉపాసించుచున్నారు] |

# ఏడవ ఖండము - అకార, ఉకార, మకార ఉపాసన

### 7.1 దేవతల ప్రశ్న

| | |
|---|---|
| దేవా హ వై ప్రజాపతిం అబ్రువన్ | దేవతలు ప్రజాపతిని అడిగిరి - |
| భూయ ఏవ నో భగవాన్ విజ్ఞాపయతి ఇతి తథా ఇతి | భగవాన్! మాకు ఇంకను బోధించుము, అనగా ప్రజాపతి అట్లే అనెను |

### 7.2 అకార ఉపాసన

| | |
|---|---|
| అజత్వాత్ అమరత్వాత్ అజరత్వాత్ అమృతత్వాత్ అశోకత్వాత్ అమోహత్వాత్ అనశనాయత్వాత్ అపిపాసత్వాత్ అద్వైతత్వాత్ చ | అజత్వము (జన్మ లేకపోవటము) వలన, అమరత్వము వలన, అజరత్వము (జరా / ముసలితనము లేకపోవుట) వలన, అమృతత్వము వలన, అశోకత్వము వలన, అమోహత్వము వలన, అనశనాయత్వము (ఆకలి లేకపోవుట) వలన, అపిపాసత్వము (దాహము లేకపోవుట) వలన, అద్వైతత్వము వలన<br>[ఆత్మకు ఉన్న ఈ "అ"కార లక్షణములను ఉపాసిస్తూ] |
| అకారేణ ఇమం ఆత్మానం అన్విష్య | అకారము చేత ఈ ఆత్మను అన్వేషించి [తరువాత ఉకార ఉపాసన చేయవలెను] |

### 7.3 ఉకార ఉపాసన

| | |
|---|---|
| ఉత్కృష్టత్వాత్ ఉత్పాదకత్వాత్ దుష్ప్రవేష్టత్వాత్ | ఉత్కృష్టత్వము (శ్రేష్ఠత్వము) వలన, ఉత్పాదకత్వము (తయారుచేయగల సామర్థ్యము) వలన, దుష్ప్రవేష్టత్వము (ప్రవేశించుటకు అసాధ్యము) వలన |
| ఉత్థాపయితృత్వాత్ ఉద్ద్రష్టృత్వాత్ ఉత్కర్తృత్వాత్ ఉత్పథవారకత్వాత్ | ఉత్థాపయితృత్వము (ఉద్ధరించగల సామర్థ్యము) వలన, ఉద్ద్రష్టృత్వము (ఉత్తమ దృష్టి సామర్థ్యము) వలన, ఉత్కర్తృత్వము (నిజముగ చేయగల సామర్థ్యము) వలన, ఉత్పథవారకత్వము (దిగజారు త్రోవ నుండి మరల్చగల సామర్థ్యము) వలన |
| ఉద్గ్రాసత్వాత్ ఉద్భ్రాంతత్వాత్ ఉత్తీర్ణవికృతత్వాత్ చ | ఉద్గ్రాసత్వము (సంహరించి తినుట) వలన, ఉద్భ్రాంతత్వము (పైకి క్రిందకు గిర్రున త్రిప్పుట) వలన, ఉత్తీర్ణవికృతత్వము (మార్పుకు ఆవల ఉండుట) వలన<br><br>[ఆత్మకు ఉన్న ఈ "ఉ"కార లక్షణములను ఉపాసిస్తూ] |
| ఉకారేణ ఇమం ఆత్మానం పరమం బ్రహ్మ నృసింహం అన్విష్య | ఉకారము చేత ఈ నృసింహ పరబ్రహ్మ ఆత్మను అన్వేషించి |
| అకారేణ ఇమం ఆత్మానం ఉకారం పూర్వార్ధం ఆకృష్య సింహీకృత ఉత్తరార్ధేన తం సింహం ఆకృష్య | అకారము చేత ఈ ఆత్మను ఉకార పూర్వార్ధమును (ముందున్న సగమును) ఆకర్షించి సింహీకృతము చేసి (సింహముగా చేసి) ఉత్తరార్ధముతో ఆ సింహమును ఆకర్షించి (తరువాత మకార ఉపాసన చేయవలెను) |

### 7.4 మకార ఉపాసన

| | |
|---|---|
| మహత్త్వాన్ మహస్త్వాన్ మానత్వాన్ ముక్తత్వాన్ మహాదేవత్వాన్ | మహత్వము (glory) వలన, మహస్త్వము (mightiness) వలన, మానత్వము (measurement) వలన, ముక్తత్వము (freedom) వలన, మహాదేవత్వము (supremacy) వలన |
| మహేశ్వరత్వాన్ మహానత్వాన్ మహాచిత్త్వాన్ మహానందత్వాన్ మహాప్రభుత్వాత్ చ | మహేశ్వర్యత్వము (ominiscience and omnipotence) వలన, మహానత్వము (greatness) వలన, మహాచిత్త్వము (intelligence) వలన, మహానందత్వము (blissfulness) వలన, మహాప్రభుత్వము (controllability) వలన<br><br>[ఆత్మకు ఉన్న ఈ "మ"కార లక్షణములను ఉపాసిస్తూ] |

| | |
|---|---|
| మకార అర్థేన అనేన ఆత్మని ఏకీ కుర్యాత్ | మకార అర్థము చేత గుణరహిత ఆత్మతో ఏకీకృతము చేయవలెను (సింహమును భక్షించవలెను)<br><br>[NOTE - అకార-ఉకార-మకార ఉపాసనా క్రమమును స్థూల-సూక్ష్మ-కారణ శరీరత్రయమును ఆత్మతో ఏకీకృతము చేయు విధము, మఱియు జాగ్రత్-స్వప్న-సుషుప్త-తురీయ చతురావస్థలను ఆత్మతో ఏకీకృతము చేయు విధము అని అన్వయము చెప్పవచ్చును.] |

### 7.5 అకారముతో ఆత్మను వెతక ప్రారంభించవలెను

| | |
|---|---|
| అశరీరో నిరింద్రియో అప్రాణో అతమాః సచ్చిదానంద మాత్రః | ఆత్మ అశరీరుడు, నిరింద్రియుడు, అప్రాణుడు, అతమస్సుడు, సచ్చిదానంద మాత్రుడు |
| స స్వరాట్ భవతి య ఏవం వేద | అతడే (ఆత్మయే) స్వరాట్, అని ఎవడు ఇట్లు తెలుసుకొనునో |
| కస్త్వం (కః త్వం?) ఇతి అహం ఇతి హ ఉవాచ ఏవం ఏ వేదం సర్వం | “నీవు ఎవరు?” అనగా “నేను (ఆత్మ)” అనుచూ ఈ విధముగా సర్వమును తెలుసుకొనును |
| తస్మాత్ అహం ఇతి సర్వ అభిదా | కావున “నేను” (ఆత్మ జ్ఞానము) సర్వము ఇచ్చును |
| అనంతస్య ఆదిః అయం అకారః స ఏవ భవతి | అనంతమునకు ఆది ఈ అకారమే, అతడు (అకారమును ఆత్మగా తెలుసుకున్నవాడు) అకారమే అగును |
| సర్వం హి అయం ఆత్మా అయం హి సర్వాంతరో | సర్వము ఈ ఆత్మయే! అదే సర్వమునకు అంతరము! |
| న హి ఇదం సర్వం అహం ఇతి హ ఉవాచ ఏవ నిరాత్మకం ఆత్మ ఏవ ఇదం సర్వం | ఈ సర్వము నేను (ఆత్మ) కాదు అని చెప్పినచో ఈ సర్వము నిరాత్మక ఆత్మయే అగును<br><br>[NOTE - “నేతి” అనగా “న ఇతి” అను సిద్ధాంతముతో విచారించి “ఇది ఆత్మ కాదు!, ఇది ఆత్మ కాదు!” అని అనాత్మను వేరుచేయుచుండగా ఆత్మ (శుద్ధ నేను) అనుభవమునందు స్థితి కలిగియుండుట] |
| తస్మాత్ సర్వాత్మకేన అకారేణ సర్వాత్మకం ఆత్మానం అన్విచ్ఛేత్ | కావున సర్వాత్మకమైన అకారము చేత సర్వాత్మకమైన ఆత్మను వెతకవలెను |
| బ్రహ్మ ఏవ ఇదగ్ం సర్వం సచ్చిదానంద రూపగ్ం | ఈ సర్వము సచ్చిదానంద రూపమగు బ్రహ్మమే! |

### 7.6 ఉపాసకుడు మకారుడు అగుట

| | |
|---|---|
| సచ్చిదానంద రూపం ఇదం సర్వం సత్ హి ఇదం సర్వం | ఈ సర్వము (జగత్తు) సచ్చిదానంద రూపము, ఈ సర్వము సత్తుయే<br><br>[సత్ స్వరూపమైన ఆత్మలో ప్రకటితమైన జగత్ కూడా సత్తుయే అగును, అనగా జగత్తు ఆత్మయే] |
| సత్సదితి చిత్ హి ఇదం సర్వం కాశతే ప్రకాశతే చ ఇతి | 'సత్'లో సత్ అయిన ఈ సర్వము చిత్ (శుద్ధ ఎఱుక, తెలివి) చేత వెలిగొంది ప్రకాశించుచున్నది<br><br>[ఆత్మ సత్-చిత్! అందులో ప్రకటితమై ప్రకాశించబడు జగత్ కూడా సత్తు-చిత్తు, అనగా ఆత్మ కంటె వేరుగా జగత్తుకు ఉనికి, ప్రకాశము లేదు] |
| కిం సత్ ఇతి? ఇదం ఇదం న ఇతి అనుభూతిః ఇతి క ఏష ఏతి | ఏది సత్యం? అని - ఇది, ఇది కాదు అని, అనుభూతి కలిగించునది అది ఏది? అని వెతుకుతూ<br><br>[తెలియబడునదంతా ప్రజ్ఞ, ఆ ప్రజ్ఞను వెలుగించునది ఏదో ఉన్నది అని దానిని ప్రజ్ఞచే గుర్తించి] |
| యం ఇదం న ఇతి అవచనే న ఏవ అనుభవత్ ఉవాచ | <u>ఎవడు</u> ఇది కాదు అని మాట్లాడకనే "కాదు" అని అనుభవములో చెప్పునో |
| ఏవం ఏవ చిదానందావ అపి అవచనే న ఏవ అనుభవత్ ఉవాచ | ఇదే అని, కాదు అని కూడా మాట్లాడకనే చిదానందమున చెప్పునో |
| సర్వం అన్యత్ ఇతి స పరమానందస్య బ్రహ్మణో నామ బ్రహ్మ ఇతి | సర్వమునకు అన్యమైనది అయిన ఆ పరమానంద బ్రహ్మమునకు బ్రహ్మ అని పేరు! |
| తస్య అంత్య అయం మకారః | దానికి అంత్యము ఈ మకారము |
| స ఏవ భవతి | <u>అతడు</u> అదే (మకారుడే) అగును<br><br>[అనగా ఏకాంతముగా అంతరంగములో వివేకముతో సత్-అసత్ విచారణ చేయువాడు తాను మకారరూపమగు బ్రహ్మము అని అనుభవపూర్వకముగా తెలుసుకొనుచూ మకారుడే అగును] |

### 7.7 అకార-ఉకార-మకారముల చేత బ్రహ్మమును అన్వేషించుట

| | |
|---|---|
| తస్మాత్ మకారేణ పరమం బ్రహ్మ అన్విచ్ఛేత్ కిం ఇదం ఏవం ఇతి | కావున మకారము చేత పరబ్రహ్మమును అన్వేషించవలెను, ఇది ఏ విధముగా? అనగా |
| అకార ఇతి ఏవ ఆహ్ విచికిత్సన | అకారమే అని అనగా, సంశయించుచుండగా (ఔను! అని) |
| అకారేణ ఇమం ఆత్మానం అన్విష్య మకారేణ బ్రహ్మణ అనుసందధ్యాత్ ఉకారేణ అవిచికిత్సన | అకారము చేతనే ఆత్మను అన్వేషించి, మకారము చేత బ్రహ్మముతో అనుసుంధానము చేసి, ఉకారము చేత అసంశయుడు అయి |
| అశరీరో అనింద్రియో ప్రాణోతమోః సచ్చిదానందమాత్రః | (ఉపాసకుడు) అశరీరుడు, అనింద్రియుడు (ఇంద్రయములు దాటినవాడు), ప్రాణోత్తముడు (ప్రాణశక్తికి మూలాధారుడు), సచ్చిదానందమాత్రుడు అగును |
| స స్వరాట్ భవతి య ఏవం వేద | ఎవడు ఈ విధముగా తెలుసుకొనునో అతడే స్వరాట్టు అగును |

### 7.8 నారసింహ అనుష్టుభము లక్షణముల వలన బ్రహ్మ సతతమే!

| | |
|---|---|
| బ్రహ్మ వా ఇదం సర్వం | (మకారుడైన ఆ ఉపాసకుడే) బ్రహ్మ లేదా ఈ సర్వము |
| అత్తృత్వాత్ ఉగ్రత్వాత్ వీరత్వాత్ మహత్వాత్ విష్ణుత్వాత్ | భక్షణ వలన, ఉగ్రత్వము వలన, వీరత్వము వలన, మహత్వము వలన, విష్ణుత్వము వలన |
| జ్వలత్వాత్ సర్వతోముఖత్వాత్ నృసింహత్వాత్ భీషణత్వాత్ భద్రత్వాత్ | జ్వలత్వము వలన, సర్వతోముఖత్వము వలన, నృసింహత్వము వలన, భీషణత్వము వలన, భద్రత్వము వలన |
| మృత్యుమృత్యుత్వాత్ నమామిత్వాత్ అహంత్వాత్ ఇతి సతతం హి | మృత్యుమృత్యుత్వము వలన, నమామిత్వము వలన, అహంత్వము వలన (బ్రహ్మ) సతతమే (నిత్యమే)! |

### 7.9 మకారము చేత మనోసాక్షిత్వ ఉపాసన

| | |
|---|---|
| ఏతత్ బ్రహ్మ ఉగ్రత్వాత్ వీరత్వాత్ మహత్త్వాత్ | ఈ బ్రహ్మ ఉగ్రత్వము వలన, వీరత్వము వలన, మహత్వము వలన |
| విష్ణుత్వాత్ జ్వలత్వాత్ సర్వతో ముఖత్వాత్ | విష్ణుత్వము వలన, జ్వలత్వము వలన, సర్వతోముఖత్వము వలన, |
| నృసింహత్వాత్ భీషణత్వాత్ భద్రత్వాత్ | నృసింహత్వము వలన, భీషణత్వము వలన, భద్రత్వము వలన |
| మృత్యుమృత్యుత్వాత్ నమామిత్వాత్ అహంత్వాత్ ఇతి | మృత్యుమృత్యుత్వము వలన, నమామిత్వము వలన, అహంత్వము వలన (సతతమే) అని (గ్రహించవలెను) |

| | |
|---|---|
| తస్మాత్ అకారేణ పరమం బ్రహ్మ అన్విష్య | కావున అకారము చేత పరబ్రహ్మమును అన్వేషించి |
| మకారేణ మనాది అవితారం మనాది సాక్షిణం అన్విచ్ఛేత్ | మకారము చేత మనస్సు మొదలగు వాటిని రక్షించువానిని, మనస్సు మొదలగు వాటికి (మనోబుద్ధ్యహంకారచిత్తములకు) సాక్షిని అన్వేషించవలెను |

**7.10 ఉపాసకుడు స్వరాట్టు సృష్టి-స్థితి-లయ కారకుడు అగును**

| | |
|---|---|
| స యత్ ఏతత్ సర్వం అపేక్షతే | అతడు (తాను స్వరాట్టు అని గ్రహించిన ఉపాసకుడు) ఎప్పుడైతే ఈ సర్వమును అపేక్షించునో |
| తత్ ఏతత్ సర్వం అస్మిన్ ప్రవిశతి | అప్పుడు ఈ సర్వము అతనియందు ప్రవేశించును |
| స యదా ప్రతిబుధ్యతే తత్ ఏతత్ సర్వం అస్మాత్ ఏవ ఉత్తిష్ఠతి | మరల ఎప్పుడు ఇష్టపడునో అప్పుడు ఈ సర్వము అతనియందు మేల్కొనును |
| తత్ ఏతత్ సర్వం నిరూహ్య ప్రత్యూహ్య సంపీడ్య | అతడు ఈ సర్వమును ఊహించి (కల్పించి), అవరోధించి, సంపీడించి |
| సంజ్వాల్య సంభక్ష్య స్వాత్మానం ఏవ ఏషాం దదాతి ఇతి | సంజ్వలింపజేసి, సంభక్షించి తన ఆత్మనే ఇచ్చును (అనగా అతడే నిమిత్త కారణము, ఉపాదాన కారణము అగును) |
| అతి ఉగ్రో, అతి వీర్యో, అతి మహాన్, అతి విష్ణుః, అతి జ్వలన్ | అతి (utmost) ఉగ్రుడు, అతి వీర్యుడు, అతి మహాన్, అతి విష్ణువు, అతి జ్వలనుడు |
| అతి సర్వతోముఖో, అతి నృసింహో, అతి భీషణో, అతి భద్రో | అతి సర్వతోముఖుడు, అతి నృసింహుడు, అతి భీషణుడు, అతి భద్రుడు |
| అతి మృత్యుమృత్యుః, అతి నమామి, అతి అహం భూత్వా | అతి మృత్యుమృత్యువు, అతి నమామి, అతి అహము అయి |
| స్వే మహిమ్ని సదా సమానతే | తన యందు, తన మహిమ యందు సదా సమానమై (తానే తన కల్పనా జగత్తు అయి) ఉండును |

**7.11 ఉపాసకుడు మకారార్థమును సాధించుట**

| | |
|---|---|
| తస్మాత్ ఏవ మకారార్థేన పరేణ బ్రహ్మణ ఏకీ కుర్యాత్ | అందువలనే (ఉపాసకుడు) మకారార్థముచే (మకార ఉపాసనా లక్ష్యమైన) పరబ్రహ్మమునందు ఏకీకృతము చేయవలెను |
| ఉకారేణ అవిచికిత్సన అశరీరో నిరింద్రియో ప్రాణోతమాః | ఉకారము చేత నిస్సంశయుడై అశరీరుడు, నిరింద్రియుడు, ప్రాణతముడు (అప్రాణుడు, ప్రాణమునకు ఆవలివాడు), |
| సచ్చిదానందమాత్రః స స్వరాట్ భవతి | సత్-చిత్-ఆనంద మాత్రుడు అగును, అతడే స్వరాట్ అగును - |

| | |
|---|---|
| య ఏవం వేద | ఏ ఉపాసకుడు ఈ విధముగా తెలుసుకొనునో! |
| తత్ ఏష శ్లోకః - | అందుకు ఈ (క్రింద) శ్లోకము కలదు - |
| శృంగం శృంగార్థం ఆకృష్య శృంగేణ అనేన యోజయేత్ | శృంగమును, శృంగార్థమును ఆకర్షించి అశృంగమున కలుపవలెను<br><br>[ఇంద్రియములను, ఇంద్రియార్థములను ఆకర్షించి నిరింద్రియములో మనస్సున సంయోగము చేయవలెను] |
| శృంగం ఏనం పరే శృంగే తం అనేన అపి యోజయేత్ | ఈ శృంగమునే పర శృంగమునందు, అశృంగముతోను సంయోగింప చేయవలెను<br><br>[దానిని (మనస్సును) ప్రాణమునందు, ప్రాణమును తేజస్సులో సచ్చిదానందమునందు సంయోగము చేయవలెను] |

# <u>ఎనిమిదవ ఖండము</u> -
# ఓంకారమే సత్-చిత్-అభయ ఆత్మానుభవమునకు అనుజ్ఞ

### 8.1 ఆత్మ ఏకము, అద్వితీయము, ఓతప్రోతము, అవికల్పము

| | |
|---|---|
| అథ తురీయేణ ఓతః చ ప్రోతః చ హి అయం ఆత్మా నృసింహో | పిమ్మట, తురీయము చేత ఓతప్రోతమైన (జాగ్రత్-స్వప్న-సుషుప్తి అవస్థలతో గుచ్చబడినదియైన తురీయమునకు సాక్షియైన) ఈ ఆత్మ నృసింహుడే! |
| అస్మిన్ సర్వమయం సర్వాత్మా | ఈతడే సర్వమయుడు, సర్వాత్మా |
| అయం హి సర్వం న ఏవ అతో అద్వయో హి | ఈతడే సర్వము, ఈతనికన్నా అద్వయము లేదు<br><br>[Note: రెండు అద్వయములు ఉండుట హేతుబద్ధము కాదు!] |
| అయం ఆత్మ ఏక ఏవ అవికల్పో | ఈ ఆత్మ ఏకము, అవికల్పము<br><br>[ఆత్మలో అనేక దృష్టులు, సృష్టులు కల్పితమై లయమగుచూ ఉన్నా, అవన్నీ ఆత్మ కంటే వేరు కాకపోగా, ఈ ఆత్మలో వికారములే లేవు. There is never any distortion in Brahman. Apparent distortion is mere verbal attribution.] |

| | |
|---|---|
| న హి వస్తు సత్ అయం హి ఓత ఇవ సద్ఘనో అయం చిద్ఘన ఆనందఘన ఏవ | సత్ వస్తువు అగు ఈ ఆత్మ ఓతము (గుచ్చబడినది) వలె కాదు, అది సద్ఘనము - చిద్ఘనము - ఆనందఘనము!<br><br>[Unlike distinct ties of multiple threads, Atman is singleton and continuous like that of water.] |
| ఏకరసో అవ్యవహార్యః కేనచన అద్వితీయ ఓతః చ ప్రోతః చ ఏవ | ఆత్మ ఏకరసుడు, అవ్యవహార్యుడు, దేనికైననూ ద్వితీయుడు కాడు - ఓతప్రోతమే! (ఒకే దారముతో అడ్డముగా నిలువుగా అల్లుకున్న వలలో దారము వంటిది)<br><br>[Atman is the undual, inherent connection for everything like vertically and horizontally sewn “single” wire of a fishnet.] |

**8.2 వాక్కుయే ఓంకారము, వాక్కుయే ఈ సర్వము**

| | |
|---|---|
| ఓంకార ఏవం న ఏవం ఇతి పృష్ట ఓం ఇతి ఏవ ఆహ | ఓంకారము ఇదా, ఇది కాదా అని ప్రశ్నించుకోగా ఓం ఇదే (ఈ ఆత్మయే) అని చెప్పబడెను! |
| వాగ్వా ఓంకారో వాగ్ ఏవ ఇదం సర్వం న హి అశబ్దం ఇవ ఏహ (ఈహ) అస్తి | వాక్కుయే ఓంకారము, వాక్కుయే ఈ సర్వము అని ఎవరు తెలుసుకొనునో అశబ్దము వలె ఉండుట కోరుకొనడు (స్తబ్ధుడై ఉండక ఓంకార ఉచ్చారణతోనే ఆత్మను ఉపాసించును!) |

**8.3 చిన్మయమే ఓంకారము, చిన్మయమే ఈ సర్వము**

| | |
|---|---|
| చిన్మయో హి అయం ఓంకారః చిన్మయం ఇదం సర్వం | చిన్మయమే ఈ ఓంకారము, ఈ సర్వము చిన్మయము<br><br>[Note: నా అనుభవములో బాహ్యము, అంతరము, అభ్యంతరము కూడా కేవలము తెలివియే! ఆ శుద్ధ ఏఱుకయే నేను!] |
| తస్మాత్ పరమేశ్వర ఏవ ఏవం ఏవ తత్ భవతి | కావున ఆ పరమేశ్వరుడే ఈ విధముగా అది (ఓంకారము) అయి ఉన్నాడు |

## 8.4 ఆత్మయే సర్వమునకు స్వాత్మను ఇచ్చునది

| | |
|---|---|
| ఏతత్ అమృతం అభయం, ఏతత్ బ్రహ్మ అభయం వై బ్రహ్మ భవతి | ఇదంతా అమృతము, అభయము! ఆ బ్రహ్మమే అభయము, అభయమే బ్రహ్మము! |
| య ఏవం వేద ఇతి రహస్యం | ఎవరు ఈ విధముగా తెలుసుకొనునో, రహస్యమును తెలుసుకున్నవాడు అగును |
| అనుజ్ఞాతా హి అయం ఆత్మ ఏష హి అస్య సర్వస్య స్వాత్మానం అనుజానాతి | (ఓంకారముతో) అనుజ్ఞాత (Authority) అయిన ఆ ఈ ఆత్మయే సర్వమునకు స్వాత్మను ఇచ్చునది అని తెలుసుకొనవలెను<br><br>[ఎక్కడికక్కడ ప్రకటమై ఉన్న నేను అనే స్పృహ ఆత్మ యొక్క ప్రకటనే!] |
| న హి ఇదం సర్వం స్వత ఆత్మవిత్ | ఈ సర్వము స్వతహాగా ఆత్మను ఎఱిగినది కాదు |
| న హి అయం ఓతో న అనుజ్ఞాతా | ఇది (ఆత్మ) ఓతము (గుచ్చబడినది) కాదు, అనుజ్ఞ ఇచ్చునది కాదు |
| అసంగత్వాత్ అవికారత్వాత్ అసత్వాత్ అన్యస్య | (ఎందుచేత అనగా ఆత్మ యొక్క) అసంగత్వము వలన, అవికారత్వము వలన, అన్యమునకు అసత్వము (దేనికైనా అద్వితీయము) వలన |
| అనుజ్ఞాతా హి అయం ఓంకార ఓం ఇతి హి అనుజానాతి | (అందుచేత ఆత్మకు సంజ్ఞ అయిన) ఈ ఓంకారమే అనుజ్ఞాత [Authority], కావున "ఓం" ద్వారానే (ఆత్మను) తెలుసుకొనవలెను |

## 8.5 సర్వము చిత్‌యే, ఓంకారమే అనుజ్ఞ

| | |
|---|---|
| వాగ్వా ఓంకారో వాగ్ ఏవేదం సర్వం అనుజానాతి | వాక్కుయే ఓంకారుడు, వాక్కుయే ఈ సర్వము అని తెలుసుకొనవలెను |
| చిన్మయో హి అయం ఓంకారః, చిత్ హి ఇదం సర్వం నిరాత్మకం | చిన్మయమే (చిత్‌మయమే) ఈ ఓంకారుడు, ఈ సర్వము చిత్‌యే మఱియు నిరాత్మకము (అనగా చిత్‌కు వేరుగా మరొక ఆత్మ కలిగినది కాదు! సత్‌యే చిత్! చిత్‌యే సత్!) |
| ఆత్మసాత్ కరోతి తస్మాత్ పరమేశ్వర ఏవ ఏకం ఏవ తత్ భవతి | తనను తానే పొందునది కావున ఈ సర్వము కూడా ఏకమే అయిన పరమేశ్వరుడే అగును! |
| ఏతత్ అమృతం అభయం | ఇది అమృతము, అభయము |
| ఏతత్ బ్రహ్మ, అభయం వై బ్రహ్మ, అభయం హి వై బ్రహ్మ భవతి | ఇది బ్రహ్మ, అభయమే బ్రహ్మ, బ్రహ్మమే అభయము అగునది |

| | |
|---|---|
| య ఏవం వేద ఇతి రహస్యం అనుజ్ఞ | ఎవరు ఈ విధముగా తెలుసుకొనునో! ఇది (ఈ ఓంకారమే) రహస్యం తెలుసుకొనుటకు అనుజ్ఞ (Permission) |
| ఏకరసో హి అయం ఆత్మా ప్రజ్ఞాన ఘన ఏవ అయం | ఈ ఆత్మయే ఏకరసుడు (అనుభవైకము, ఏకానుభవము), ఇదే ప్రజ్ఞానఘనము |
| యస్మాత్ సర్వస్మాత్ పురతః సువిభాతో అతః చిద్ఘన ఏవ హి | సర్వము (జగత్తు) కన్నా పూర్వము బాగుగా ప్రకాశించుట చేత ఆత్మ చిద్ఘనమే! |

**8.6 సర్వము సత్‌యే, వాక్కుయే అనుజ్ఞ**

| | |
|---|---|
| అయం ఓతో న అనుజ్ఞాత ఏతత్ ఆత్మ్యం హి | [లక్షణ రహితమైన] ఈ ఆత్మ ఓతము కాదు, అనుజ్ఞాత కాదు |
| ఇదం సర్వం సత్ ఏవ | ఈ సర్వము సత్‌యే |
| అనుజ్ఞ ఏకరసో హి అయం ఓంకార | [పరమాత్మను సూచించు] ఈ ఓంకారమే ఏకరసమునకు (for the Experience of Oneness) అనుజ్ఞ (Permission) |
| ఓం ఇతి హి ఏవ అనుజానాతి | ఓం అనియే (ఉచ్చరిస్తూనే) దీనిని (ఆత్మను) తెలుసుకొనవలెను |
| వాగ్వా ఓంకారో వాక్ ఏవ హి అనుజానాతి | వాక్ ఓంకారుడు, వాక్కుయే అనుజ్ఞ (Permission) ఇచ్చునది<br><br>["ఓం" అని వాక్ ఉచ్చారణ ద్వారానే చిదాత్మను తెలుసుకొని, అనుభవము చేసుకొనవలెను] |
| చిన్మయో హి అయం ఓంకారః చిత్ ఏవ హి అనుజ్ఞాతా | ఈ ఓంకారుడు చిన్మయమే, చిత్‌యే అనుజ్ఞాత |

**8.7 ఆత్మయే ఓంకారము, ఓంకారమే ఈ సర్వము**

| | |
|---|---|
| తస్మాత్ పరమేశ్వర ఏవ ఏకం ఏవ తత్ భవతి ఇతి | కావున ఏకము అయిన పరమేశ్వరుడే అది (ఓంకారము) అయిఉన్నాడు |
| ఏతత్ అమృతం అభయం | ఇది అమృతము, అభయము |
| ఏతత్ బ్రహ్మ, అభయం వై బ్రహ్మ, అభయం హి వై బ్రహ్మ భవతి | ఇది బ్రహ్మము, ఈ బ్రహ్మము అభయము, అభయమే ఈ బ్రహ్మము అగును |
| య ఏవం వేద ఇతి రహస్యం | ఎవడు ఇట్లు తెలుసుకొనునో! ఇది రహస్యము! |
| అవికల్పో హి అయం ఆత్మా అద్వితీయత్వాత్ | అద్వితీయత్వము వలన ఈ ఆత్మ అవికల్పము |

| | |
|---|---|
| అవికల్పో హి అయం ఓంకారో అద్వితీయత్వాత్ ఏవ | అద్వితీయత్వము వలననే ఈ ఓంకారము అవికల్పము<br>[అనగా, ఆత్మయే ఓంకారము! ఓంకారమే ఆత్మ] |
| చిన్మయో హి అయం ఓంకారః చిన్మయం ఇదం సర్వం | ఈ ఓంకారము చిన్మయము, ఈ సర్వము చిన్మయమే<br>[అనగా ఓంకారమే ఈ సర్వము!] |

**8.8 అభయమే బ్రహ్మము, బ్రహ్మమే అభయము**

| | |
|---|---|
| తస్మాత్ పరమేశ్వర ఏవ ఏకం ఏవ తత్ భవతి | కావున ఏకము అయిన పరమేశ్వరుడే అది (ఓంకారము) అయిఉన్నాడు |
| అవికల్పో అపి | అవికల్పుడు (అద్వితీయుడు) కూడా అయి ఉన్నాడు |
| న అత్ర కాచన భిదా అస్తి | ఇక్కడ ఏ కొంచెము భేదము లేదు |
| న ఏవ తత్ర కాచన భిదా అస్తి | అక్కడ కూడా ఏ కొంచెము భేదము లేదు! |
| అత్ర హి భిదాం ఇవ మన్యమానః శతధా సహస్రధా భిన్నో మృత్యోః స మృత్యుం ఆప్నోతి | ఇక్కడ భేదము వలె ఉన్నదని భావించినవానికి వందల విధములుగా, వేల విధములుగా భేదములు మృత్యువునందు ఉండును, (భేద దృష్టి తొలగనివాడు) అతడు మృత్యువునే పొందును |
| తత్ ఏతత్ అద్వయం స్వప్రకాశం మహానందం ఆత్మ ఏవ | ఆ ఈ అద్వయము, స్వప్రకాశము, మహానందము ఆత్మయే! |
| ఏతత్ అమృతం అభయం | ఇది అమృతము, అభయము |
| ఏతత్ బ్రహ్మ అభయం వై బ్రహ్మ అభయం హి వై బ్రహ్మ భవతి | ఇది బ్రహ్మము, బ్రహ్మమే అభయము, అభయమే బ్రహ్మము! |
| య ఏవం వేద ఇతి రహస్యం | ఎవడు ఈ విధముగా తెలుసుకొనునో రహస్యమును (గుహ్యతమము) తెలుసుకున్నవాడు అగును. |

# తొమ్మిదవ ఖండము - అహం ఏవ బ్రహ్మ!

### 9.1 అద్వైత ఆత్మయే సిద్ధించియున్నది

| | |
|---|---|
| దేవ ఆహ వై ప్రజాపతిం అబ్రువత్ | దేవతలు ప్రజాపతిని అడిగిరి - |
| ఇమం ఏవ నో భగవన్! ఓంకారం ఆత్మానం ఉపదేశ ఇతి తథా ఇతి | భగవాన్! మాకు ఇప్పుడు ఈ ఓంకార ఆత్మను ఉపదేశించుము అనగా ప్రజాపతి అట్లే అనెను |
| ఉపద్రష్ట అనుమంత్ర ఏష ఆత్మా నృసింహః చిత్ రూప ఏవ | ఉపద్రష్ట (సాక్షి), అనుమంత్ర (అనుగ్రహించువాడు) అయిన ఈ ఆత్మా నృసింహుడు చిద్రూపుడే |
| అవికారో హి ఉపలబ్ధః సర్వస్య సర్వత్ర | ఈతడే అవికారుడు, సర్వులకు సర్వత్రా ఉపలబ్ధుడు (పొందబడువాడు, గ్రహించబడువాడు, అతిదగ్గిరవాడు) |
| న హి అస్తి ద్వైత సిద్ధిః ఆత్మ ఏవ సిద్ధో | ద్వైతమునకు సిద్ధి అనునది లేదు, ఆత్మయే సిద్ధించి ఉన్నది (అనగా ఆత్మకు రెండవది లేదు అనునదే నిర్ధారణ) |
| ద్వితీయో మాయయా హి అన్యత్ ఇవ | మాయ చేతనే ద్వితీయము అగుపించును, ఆత్మకు అన్యము వలె గోచరించును |
| స వా ఏష ఆత్మా పర ఏష ఏవ సర్వం | కానీ, ఈ సర్వము కూడా ఈ పరమాత్మయే |
| తదా ఆహి ప్రజ్ఞ ఏవ ఏషా అవిద్యా జగత్ సర్వం ఆత్మా | అప్పుడు (మాయ వలన) ప్రజ్ఞ చేతనే (అనుభవము) పొందబడు ఈ అవిద్యా జగత్ సర్వము ఆత్మయే! |

### 9.2 స్వప్రకాశ చైతన్య ఆత్మకు జడమైన జగత్తు లింగము

| | |
|---|---|
| పరమాత్మ ఏవ స్వప్రకాశో అపి అవిషయజ్ఞానత్వా | పరమాత్మ మాత్రమే స్వప్రకాశుడు, మఱియు ఆతడు విషయ జ్ఞానము వలె గ్రహింపబడువాడు కాదు |
| జ్ఞానం ఏవ హి అన్యత్ర అన్యం న విజానాతి అనుభూతేః | కేవల జ్ఞానమే అయినవాడు, మఱియు ఆతడు మరొకచోట మరొకడిగా తెలియబడువాడు కాదు<br><br>[అనగా ప్రతి ఒక్కదానికి ఈ ఆత్మ అనన్యము] |
| మాయా చ తమోరూప అనుభూతిః తత్ ఏతత్ జడం మోహాత్మకం అనంతం | మాయ మఱియు తమోరూప అనుభూతి అగునది ఏదో అది అంతా జడం, మోహాత్మకం, అనంతం<br><br>[Note: మాయ అనంతం!] |

| | |
|---|---|
| ఇదం రూపమస్య అస్య వ్యంజికా | ఈ (జగత్) రూపము దానికి (ఆత్మకు) వ్యంజికము (లింగముచే / చిహ్నముచే ఉన్నదిగా తెలుపునది)<br><br>[Note: ప్రజ్ఞ చేత ఆ ప్రజ్ఞను వెలిగించు ఆత్మను తెలుసుకొనలేము. కనుక పొగను బట్టి నిప్పు ఉన్నదని తెలుసుకున్నట్లు జడమైన జగత్తును బట్టి జగత్తుకు నిమిత్త ఉపాదాన కారణములు స్వప్రకాశ చైతన్య ఆత్మ అని, ఆత్మ ఉనికిని తెలుసుకుంటున్నాము.] |
| నిత్య నివృత్తో అవిమూఢైః ఆత్మ ఏవ ద్రష్ట అస్య సత్త్వం అసత్త్వం చ దర్శయతి | నిత్య నివృత్తులు, అవిమూఢులు చేత ఆత్మయే ద్రష్టయై దాని (మాయచే జగత్తు) యొక్క సత్త్వ-అసత్త్వములను దర్శింపచేయును |

**9.3 ఆత్మయందు మాయా స్వరూపము**

| | |
|---|---|
| సిద్ధత్వ-అసిద్ధత్వాభ్యాం స్వతంత్ర-అస్వతంత్రత్వేన స ఏషా | సిద్ధత్వ అసిద్ధత్వ ద్వంద్వముల చేత, స్వతంత్ర అస్వతంత్రత్వముల చేత ఆ ఈ మాయ<br><br>[Note: మాయకు స్వతఃసిద్ధత లేదు, ఆత్మ చైతన్య అభాసచేత సిద్ధత్వము పొందినది; మాయ స్వతంత్రమైనది కాదు, కానీ కర్తృత్వ-భోక్తృత్వ రాహిత్య ఆత్మ సమక్షములో మాయ స్వతంత్రమైనది వలె ప్రవర్తిస్తున్నది] |
| వటబీజ సామాన్యవత్ అనేక వటశక్తిః ఏక ఏవ తత్ యథా | సామాన్యమైన వటబీజము (మట్టి విత్తు) యందు అనంత వటశక్తి ఆ బీజముతో ఏకమే అయి ఉన్నట్లు |
| వటబీజ సామాన్యం ఏకం అనేకాంత స్వ అవ్యతిరిక్తాని వటాంత్సబీజాన్ ఉత్పాద్య తత్ర తత్ర పూర్ణం సత్ తిష్ఠతి ఏవం ఏవ | ఒక సామాన్య వటబీజము తనకు వ్యతిరేకము కాని (ఆ మట్టి విత్తు లాంటివే అయిన) అనేక సంఖ్యలలో బీజములతో సహా వటములను ఉత్పాదించి అక్కడ అక్కడే (ఆయా అనేకానేక సబీజ వటములలో) సంపూర్ణమై ఉండునట్లు |
| ఏషా మాయా స్వ అవ్యతిరిక్తాని పూర్ణాని క్షేత్రాణి దర్శయిత్వా జీవ ఈశ అవభాసేన కరోతి | ఈ మాయ తనకు వ్యతిరిక్తము కాని పూర్ణములైన క్షేత్రములను చూపించి జీవ ఈశ అవభాసం (మిథ్యా జ్ఞానము, అవిద్య) చేత (జగత్ కల్పనను) చేయును |
| మాయా చ అవిద్యా చ స్వయం ఏవ భవతి | మాయ మరియు అవిద్యలచే స్వయముగా (జగత్తు అనుభూతి) అగును |

| | |
|---|---|
| స ఏషా చిత్రా సుదృఢా బహు అంకురా | (అవిద్యా స్వరూపమైన) ఈ మాయ చిత్రము, సుదృఢము, బహుత్వ అంకురము కలది |
| స్వయం గుణభిన్న అంకురేషు అపి గుణభిన్నా | (మాయ) స్వయముగా గుణభిన్నమైనది, అంకురముయందు కూడా గుణభిన్నమైనది (గుణములచేత మాత్రమే భేదములు ప్రకటితము చేయుచున్నది) |
| సర్వత్ర బ్రహ్మ విష్ణు శివ రూపిణీ చైతన్య దీప్తా | ఈ మాయ సర్వత్రా బ్రహ్మ విష్ణు శివ రూపిణి అయి చైతన్యముచే ప్రకాశింపబడునది |
| తస్మాత్ ఆత్మన ఏవ త్రైవిధ్యం సర్వత్ర యోనిత్వం | కావున (మాయ / అవిద్య వలన) ఆత్మయందు త్రైవిధ్యము (త్రిగుణాత్మకము), సర్వత్రా యోనిత్వము ఆపాదించబడినది |

**9.4 ఈశ్వర, హిరణ్యగర్భ, జీవ స్వరూపములు**

| | |
|---|---|
| అభిమంతా జీవో నియంతి ఈశ్వరః | అభిమానము కలవాడు జీవుడు, నియంత ఈశ్వరుడు |
| సర్వ అహం మానీ హిరణ్యగర్భః | సర్వము నేను అను అభిమానము కలవాడు హిరణ్యగర్భుడు |
| త్రిరూప ఈశ్వరవత్ వ్యక్త చైతన్యః సర్వగో హి | (అ హిరణ్యగర్భుడు) త్రిరూపుడు (త్రిగుణాత్మరూపుడు), ఈశ్వరుని యందే ఈశ్వరుని వలె వ్యక్త చైతన్య స్వరూపుడు, సర్వగతుడు |
| ఏష ఈశ్వరః క్రియాజ్ఞానాత్మా సర్వం సర్వమయం | (అ హిరణ్యగర్భుడు) సర్వ క్రియా జ్ఞానాత్ముడు, సర్వమయుడు |
| సర్వే జీవాః సర్వమయాః సర్వావస్థాసు తథా అపి అల్పాః | సర్వ జీవులు కూడా సర్వ అవస్థలలో సర్వమయులు, అయినా కూడా (అజ్ఞానముచేత) అల్పులు |
| స వా ఏష భూతాని ఇంద్రియాణి విరాజం దేవతాః కోశాన్ చ సృష్ట్వా ప్రవిశ్య అమూఢో మూఢ ఇవ వ్యవహరన్నాః తే మాయయా ఏవ | అతడే (ఈశ్వరుడే హిరణ్యగర్భుడుగా) ఈ భూతములను, ఇంద్రియములను, విరాజిల్లు దేవతలను మఱియు (పంచ) కోశములను సృష్టించి, ప్రవేశించి అమూఢుడైనా తన మాయచేతనే మూఢుని వలె వ్యవహరించుచున్నాడు |
| తస్మాత్ అద్వయ ఏవ అయం ఆత్మా సన్మాత్రో నిత్యః శుద్ధో బుద్ధః సత్యో ముక్తో నిరంజనో విభుః అద్వయ ఆనందః పరః | కాబట్టి అద్వయము అయిన ఈ ఆత్మ సన్మాత్రుడు, నిత్యుడు, శుద్ధుడు, బుద్ధుడు (కేవల జ్ఞానము), సత్యుడు, ముక్తుడు, నిరంజనుడు, విభుడు, అద్వయ ఆనందుడు, పరమైనవాడు! |

### 9.5 ఆత్మ స్వరూపము

| | |
|---|---|
| ప్రత్యక్ ఏకరసః ప్రమాణైః ఏతైః అవగతః | ప్రత్యక్ (దృశ్యవిముఖము చేత, దృశ్య అతీతము చేత) ఏకరసుడు (ఏకత్వానుభవజ్ఞుడు), ఈ (వేద వేదాంత శాస్త్ర) ప్రమాణములచే అవగతుడు అగువాడు |
| సత్తామాత్రం హి ఇదం సర్వం సత్ ఏవ పురస్తాత్ సిద్ధం హి బ్రహ్మ | సత్తామాత్రమైన ఈ సర్వము సత్తుయే, సర్వమునకు ముందే సిద్ధించి (ఉండి) ఉన్నవాడు బ్రహ్మ |
| న హి అత్ర కిం చ న అనుభూయతే | ఇక్కడ ఏదీ (ఆ బ్రహ్మ) అనుభవించడు<br><br>[అనగా అనుభవముచే బ్రహ్మము స్పృశించబడదు; అనుభవమునకు అందనివాడు బ్రహ్మ] |
| **న అవిద్యా అనుభవ ఆత్మని** | **ఆత్మయందు అవిద్యా అనుభవము ఉండదు**<br><br>[ <u>మరి ఈ జగదనుభవము ఎవరికి?</u><br>- మాయచే ప్రజ్ఞకు అనుభవమగుచున్నది.<br>- ప్రజ్ఞా అభిమానము కలిగినవాడిని జీవుడు అంటున్నాము.<br>- సత్యమునకు, ఈ జీవుడు అనబడువాడు ఆత్మయే! జీవో బ్రహ్మేతి నా పరః!<br>- ఆత్మ ఆ ప్రజ్ఞకు సాక్షియై ప్రజ్ఞను ప్రకాశింపచేస్తున్నది.<br>- ఉత్పత్తి, స్థితి, లయములుతో కూడిన ఈ ప్రజ్ఞ మఱియు జగత్తులు నిత్యాత్మయందు మిథ్యారూప మాయా క్రీడా ప్రకటన మాత్రమే! ] |
| స్వప్రకాశే సర్వసాక్షిణి అవిక్రియే అద్వయే పశ్యతే హ అపి సన్మాత్రం అసత్ అన్యత్ సత్యం హి | స్వప్రకాశుడును, సర్వసాక్షియును, అవిక్రియుడును (వికారము / మార్పు లేనిదియు), అద్వయుడును, చూచువాడు, ఇంకా కూడా సన్మాత్రము, అసత్ అన్యము, సత్యము |
| ఇత్థం పురస్తాత్ అయోని స్వాత్మస్థం ఆనందం చిద్ఘనం సిద్ధం హి అసిద్ధం | ఈ అంతటికీ ముందే ఉన్నవాడు, అయోని (తనకు మొదలు లేనివాడు), స్వాత్మ యందే స్థితి కలవాడు, ఆనందుడును, చిద్ఘనుడును, సిద్ధుడు అసిద్ధుడును కూడా! |
| తత్ విష్ణుః ఈశానో బ్రహ్మ అన్యత్ అపి సర్వం | ఆతడే విష్ణువు, ఈశుడు, బ్రహ్మయు, మిగిలిన సర్వము కూడా! |
| సర్వగతం సర్వమత ఏవ శుద్ధో అబాధ్యస్వరూపో | సర్వగతుడు, సర్వమతము తానైనవాడు, శుద్ధుడు, అబాధ్య (బాధింపబడని) స్వరూపుడు, |

### 9.6 ఏది నిత్యం?

| | |
|---|---|
| బుద్ధిః సుఖ స్వరూప ఆత్మానః హి ఏతం నిరాత్మకం అపి | **[పూర్వపక్షము]** బుద్ధి కలవాడు, సుఖ స్వరూప ఆత్మలు (బహు రూపములు) కలవాడు, ఈతడు నిరాత్మకుడు కూడా |
| న ఆత్మా పురతో హి సిద్ధో న హి ఇదం సర్వం | ఆత్మ పూర్వము (ముందుగా) సిద్ధుడు కాదు, ఈ సర్వము కానివాడు |
| కదాచిత్ ఆత్మా హి స్వమహిమస్థో నిరపేక్ష ఏక ఏవ సాక్షీ స్వప్రకాశః | ఎప్పుడో ఒకప్పుడు ఆత్మ స్వమహిమస్థుడు, నిరపేక్షుడు (అపేక్ష లేనివాడు), ఏకుడు, సాక్షి, స్వప్రకాశుడు అయినాడు |
| కిం తత్ నిత్యం | **[ప్రతిపక్షము]** ఏది నిత్యము? (అనగా మరి వాని కంటే ముందు ఉన్నది ఏది?) |
| ఆత్మా అత్ర హి ఏవ న విచికిత్స్యం ఏతత్ ఇదం సర్వం సాధయతి | **[సిద్ధాంతము]** ఆత్మయే! ఇందు సందేహము లేదు. అదే ఈ సర్వమును సాధించునది.<br><br>[ ఇక్కడ పూర్వపక్షము ఆత్మ అనిత్యముగా ప్రతిపాదించగా, అప్పుడు ప్రతిపక్షము ఖండించుచూ మరి ఇక ఏది నిత్యము అగునని ఎత్తిచూపగా,<br>సిద్ధాంతము పూర్వపక్షమును కాదని ఆత్మయే నిత్యమని ధృవీకరిస్తున్నది. ] |

### 9.7 అలక్షణ ఆత్మ యొక్క లక్షణములు

| | |
|---|---|
| ద్రష్టా ద్రష్టుః సాక్షి అవిక్రియః సిద్ధో నిరవద్యో బాహ్య అభ్యంతర వీక్షణాత్ సువిస్ఫుటః | ద్రష్టయందు ద్రష్ట (చూచుచున్నవానిలో చూచువాడు), సాక్షి, మార్పు చెందనివాడు, సిద్ధుడు, నిరవద్యుడు (Unblamable), బాహ్య అభ్యంతరములను కూడా స్పష్టముగా చూచువాడు |
| తమసః పరస్తాత్ బ్రూత ఏష దృష్టో అదృష్టో అవ్యవహార్యో అపి అల్పో నా అల్పః | తమస్సుకు ఆవల ఉన్నవాడు, ఈతడు దృష్టుడు అదృష్టుడు అవ్యవహార్యుడు కూడా, అల్పుడు అనల్పుడు కూడా! |
| సాక్షి అవిశేషో అనన్యో అసుఖదుఃఖో అద్వయః పరమాత్మా | సాక్షి, అవిశేషుడు (అభేదుడు), అనన్యుడు, సుఖదుఃఖ అతీతుడు, అద్వయుడు, పరమాత్మ |
| సర్వజ్ఞో అనంతో అభిన్నో అద్వయః సర్వదా సంవిత్తిః మాయయా న అసంవిత్తిః స్వప్రకాశే యూయం ఏవ దృష్టాః | సర్వజ్ఞుడు, అనంతుడు, అభిన్నుడు, అద్వయుడు, సర్వదా సంవిత్తుడు (విజ్ఞానుడు), మాయ చేత అసంవిత్తుడు (అవిద్యచే మోహితుడు కాడు), (ఆత్మ) స్వప్రకాశమునందే మీరు (దేవతలు) ప్రకటితమైనారు! - అని ప్రజాపతి చెప్పెను |

**9.8 ఆత్మ విదిత-అవిదితములకు పరమైనది**

| | |
|---|---|
| కిం అద్వయేన ద్వితీయం ఏవ న యూయం ఏవం బ్రూహి ఏవ భగవన్ ఇతి దేవా ఊచుః | దేవతలు ఇట్లు ప్రార్థించిరి - భగవాన్! అద్వయమేనా? మాకు ద్వితీయమే లేదా? మీరే ఇది వివరించండి |
| యూయం ఏవ దృశ్యతే చేత్ న ఆత్మజ్ఞ అసంగో హి అయం ఆత్మా అతో | మీరు అసంగము అయిన ఈ ఆత్మను చూచుటకు, తెలుసుకొనుటకు కాదు అని |
| యూయం ఏవ స్వప్రకాశా ఇదం హి సత్సంవిన్మయత్వాత్ | మరల మీరే సత్‌చిత్‌మయత్వము వలన ఈ ఆత్మ స్వప్రకాశమే అని |
| యూయం ఏవ న ఇతి హ ఊచుః వా అంత అసంగా వయం ఇతి హ ఊచుః | మీరే (మాకు ఆత్మను చూచుటకు) కాదు అని చెప్పినారు, మరలా అంతమున మేము (ఆత్మకు) అసంగము (అభేదము) అని కూడా మాకు చెప్పినారు |
| కథం పశ్యంతి ఇతి హ ఉవాచ న వయం విద్మ ఇతి హ ఊచుః | ఏ విధముగా మీరు చూచుచున్నారు? మేము తెలుసుకొనలేకపోవుచున్నాము - అని దేవతలు అడిగిరి |
| తతో యూయం ఏవ స్వప్రకాశా ఇతి హ ఉవాచ న చ | అప్పుడు ప్రజాపతి - మీరు (ఆత్మస్వరూపులుగా) స్వప్రకాశులే, మఱియు (ఆత్మ తెలియబడేది) కాదు - అని ఇట్లు చెప్పెను |
| సత్సంవిన్మయా ఏతౌ హి పురస్తాత్ | సత్‌చిత్‌మయములై (ఆత్మగా మీకు) ఈ రెండూ పూర్వమునుండే ఉన్నవి |
| సువిభాతం అవ్యవహార్యం ఏవ అద్వయం | (ఆత్మ స్వరూపులుగా మీరు) సువిభాతము (సుప్రకాశము), అవ్యవహార్యము, అద్వయమే |
| జ్ఞాతో న ఏష విజ్ఞాతో విదిత అవిదితాత్ పర ఇతి హ ఊచుః | ఈ ఆత్మ తెలియబడునదా లేక తెలియబడనిదా అన్నచో విదిత అవిదితములకు పరమైనది అని (ప్రజాపతి) చెప్పెను |

**9.9 బ్రహ్మ = ఆత్మ = ఓంకారము = సత్యం**

| | |
|---|---|
| స హ ఉవాచ | ప్రజాపతి (ఇంకా) ఇట్లు చెప్పెను - |
| తద్వా ఏతత్ బ్రహ్మ అద్వయం | ఆ ఈ బ్రహ్మ అద్వయము |
| బ్రహ్మత్వాత్ నిత్యం శుద్ధం ముక్తం సత్యం సూక్ష్మం పరిపూర్ణం అద్వయం సదానంద చిన్మాత్రం | బ్రహ్మత్వము వలన నిత్యము, శుద్ధము, ముక్తము, సత్యము, సూక్ష్మము, పరిపూర్ణము, అద్వయము, సదానంద చిన్మాత్రము |
| ఆత్మ ఏవ అవ్యవహార్యం కేనచిత్ | ఆత్మ దేనిచేతనైననూ వ్యవహార్యము కాదు |

| | |
|---|---|
| యద్ ఏవ తత్ ఆత్మానం ఓం ఇతి అపశ్యంతః తత్ ఏతత్ సత్యం | ఏదైతే ఆత్మయో అదే ఓం, అది చూడబడలేనిది, అదే సత్యము |
| ఆత్మా బ్రహ్మ ఏవ బ్రహ్మ ఆత్మా ఏవ, అత్ర హి ఏవ న విచికిత్స్యం ఇతి ఓం ఇతి సత్యం | బ్రహ్మయే ఆత్మ, ఆత్మయే బ్రహ్మము. ఈ విషయమున సందేహము లేదు, ఓం ఇతి! ఇది సత్యం! |
| తత్ ఏతత్ పండితా ఏవ పశ్యంతి | దానినే పండితులు (నిష్కాములు, స్థితప్రజ్ఞులు, పరమ యోగులు) దర్శించిరి! |

**9.10 ఆత్మ లక్షణములు**

| | |
|---|---|
| ఏతత్ హి అశబ్దం అస్పర్శం అరూపం అరసం అగంధం | అది (ఆత్మ) అశబ్దము, అస్పర్శము, అరూపము, అరసము, అగంధము |
| అవ్యక్తం అనాదతవ్యం అగంతవ్యం అవిసర్జయితవ్యం అనానందయితవ్యం | అవ్యక్తము, అనాదతవ్యం (నిగూఢమైన బలము), అగంతవ్యము (చేరబడనది, గమనం లేనిది), అవిసర్జయితవ్యము (విసర్జించబడలేనిది), అనానందయితవ్యము, |
| అమంతవ్యం అబోద్ధవ్యం అనహంకర్తయిత్వం అచేతయితవ్యం | అమంతవ్యము (తెలియబడలేనిది), అబోద్ధవ్యము (గ్రహించబడలేనిది), అనహంకర్తయిత్వము (కర్తృత్వరహితమైనది), అచేతయితవ్యము (చేతనము లేనిది), |
| అప్రాణయితవ్యం అనపానయితవ్యం అవ్యానయితవ్యం అనుదానయితవ్యం అసమానయితవ్యం | అప్రాణయితవ్యము (ప్రాణము లేనిది), అనపానయితవ్యము (అపానము లేనిది), అవ్యానయితవ్యం (వ్యానము లేనిది), అనుదానయితవ్యము (ఉదానము లేనిది), అసమానయితవ్యము (సమానము లేనిది), |
| అనింద్రియం అవిషయం అకరణం అలక్షణం అసంగ అగుణం | అనింద్రియము, అవిషయము, అకరణము, అలక్షణము, అసంగము అగుణము, |
| అవిక్రియం అవ్యవపదేశ్యం అసత్త్వం అరజస్కం అతమస్కం | అవిక్రియము, (అద్వయము)అవ్యవపదేశ్యము (సంజ్ఞ, స్థానము లేనిది), అసత్త్వము (సత్త్వ గుణాతీతము), అరజస్కము (రజో గుణాతీతము), అతమస్కము (తమో గుణాతీతము), |
| అమాయం అభయం అపి ఔపనిషదం ఏవ సువిభాతం | అమాయం (మాయాతీతము), అభయం, ఉపనిషత్తుల చేతనే సుప్రకాశము కూడా! |

### 9.11 అవలోకమున ఆత్మ దర్శనము

| | |
|---|---|
| సకృత్ విభాతం! | ఒక్కసారిగా (at once) సుప్రకాశించినది! |
| పురతో అస్మాత్ సర్వస్మాత్ సువిభాతం అద్వయం పశ్యత | [ప్రజాపతి దేవతలతో -] పూర్వము దీనినుండే ఈ సర్వము ప్రకాశించినది. అద్వయమును దర్శించుము! |
| హంసః సోఽహం ఇతి | "(అ)హం సః సోఽహం" (నేను అది, అదే నేను) |
| స హ ఉవాచ కిం ఏష దృష్టో అదృష్టో వా ఇతి | ప్రజాపతి దేవతలతో ఇంకను ఇట్లు అనెను - "అది కనిపించినదా? కనిపించలేదా?" |
| దృష్టో విదితా అవిదితాత్ పర ఇతి హ ఊచుః | [దేవతలు - ] "విదిత అవిదితముల కన్నా పరముగా కనిపించెను" అనెను |
| క్వ ఏషా కథం ఇతి హ ఊచుః | [ప్రజాపతి - ] "అది (ఆ మాయ) ఎది? ఎటువంటిది?" అనెను |
| కిం తేన న కించన ఇతి హ ఊచుః | [దేవతలు - ] "దానితో ఏమి? అది (ఆ మాయ) కొంచెము కూడా లేదు!" అనెను |
| యూయం ఏవ ఆశ్చర్య రూపా ఇతి హ ఉవాచ | [ప్రజాపతి - ] "మీరే ఆశ్చర్య రూపులు" అని అనెను<br><br>(ఆత్మ తేజో దర్శనముచే మీరే అద్వయము అగుటచే మీకు మాయ సహజముగా తొలగిపోయెను) |
| న చ ఇతి ఆహుః | [దేవతలు - ] "కాదు / లేదు" అని ఆహుతి (అంజలి) నివేదించెను |
| ఓం ఇతి అనుజానీధ్వం బ్రూత ఏనం ఇతి | [మరలా ప్రజాపతి - ] "ఓం" అనుచూ "ఈతని (ఇప్పుడు అనుభవమైనదాని) గురించి చెప్పుము" అనెను |
| జ్ఞాతో అజ్ఞాతః చ ఇతి హ ఊచుః | [అప్పుడు దేవతలు -] "తెలియబడుచున్నాడు మరియు తెలియబడుటలేదు" అని చెప్పెను |
| న చ ఏనం ఇతి హ ఊచుః ఇతి బ్రూత ఏవ ఏనం | [ప్రజాపతి - ] "అది కాదు" అని, "దీని గురించి చెప్పుము" అని చెప్పసాగెను |
| ఆత్మ సిద్ధం ఇతి హ ఉవాచ పశ్యామ ఏవ | "ఆత్మ సిద్ధించెను!" అని, "చూచుచున్నాను!" అనెను |
| భగవో న చ వయం పశ్యామో | [అప్పుడు దేవతలు -] భగవాన్! మేము చూడలేకపోవుచున్నాము |
| న ఏవ వయం వక్తుం శక్నుమో నమస్తే అస్తు భగవన్ ప్రసీద ఇతి హ ఊచుః | [దేవతలు - ] "మాకు చెప్పుటకు శక్యము కాదు, నమస్తే ఓ భగవాన్! ప్రసన్నమగుము" అని దేవతలు (ఏడ్చి) చెప్పబోయెను |
| న భేతవ్యం పృచ్ఛత్ ఇతి హ ఉవాచ | [ప్రజాపతి - ] "భయపడకుండా అడగండి" అని అనెను |

| | |
|---|---|
| క ఏషా అనుజ్ఞ ఇతి | [దేవతలు - ] "ఏది అనుజ్ఞ?" |
| ఏష ఏవ ఆత్మ ఇతి హ ఉవాచ | [ప్రజాపతి - ] "ఈతడే ఆత్మ" అని చెప్పెను (ఇదే అనుజ్ఞ - The Final Conclusion)<br><br>[దేవతలు వారిది ఆత్మానుభవమా? కాదా? అనే సందేహములో ఉండగా జగద్గురువు, సద్గురువు అయిన ప్రజాపతి దేవతా శిష్యులకు అది ఆత్మానుభవమే అని నిర్ధారించుచున్నాడు!] |
| తే హ ఊచుః నమః తుభ్యం వయం త ఇతి హ | [దేవతలు - ] "మీకు మా నమస్కారము" అని ప్రార్థించిరి |
| ప్రజాపతిః దేవాన్ అనుశశాసాను శశాస ఇతి, తత్ ఏష శ్లోకః | ప్రజాపతి దేవతలకు అనుశాసనమును శాసించెను. అందుకు ఈ శ్లోకము - |
| ఓతం ఓతేన జానీయాత్ అనుజ్ఞాతారం ఆంతరం | [ఓంకారమే ఓత-అనుజ్ఞ-అనుజ్ఞాత-అవికల్పము] ఓతము చేత ఓతమును తెలుసుకొనవలెను, ఆంతరమున అనుజ్ఞాత యొక్క |
| అనుజ్ఞాం అద్వయం లబ్ధ్వా ఉపద్రష్టారం ఆవ్రజేత్ ఇతి | అనుజ్ఞచే అద్వయమును పొంది, ఉపద్రష్టారమును (ద్రష్టకు ద్రష్ట అయిన ఆత్మను) చేరవలెను |
| ఇతి ఉపనిషత్ | ఇలా చెప్పబడినది నృసింహ (ఉత్తర) తాపినీ ఉపనిషత్తు. |

అథర్వణ వేదాంతర్గత

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

# 25B నృసింహ ఉత్తర తాపినీ ఉపనిషత్

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

## సారాంశ పుష్పమ్

- దేవతలు ప్రజాపతిని ఇట్లు అడిగిరి - "అణువుకన్నా అణువైన ఈ ఆత్మను, ఓంకారమును గురించి మాకు వివిరింపుము". అట్లే అని, ప్రజాపతి "ఓం!" అని, ఇట్లు చెప్పసాగెను.

- ఈ ఓం అక్షరమే ఈ సర్వము. దాని యొక్క ఉపవ్యాఖ్యానమే (expressions itself are) భూత, వర్తమాన, భవిష్యత్ కాలములు. మరియు, త్రికాలాతీతమై ఉన్నదేదో అది కూడా ఓంకారమే!

- **ఈ సర్వము బ్రహ్మమే. ఏ ఆత్మయే బ్రహ్మమో ఆ ఈ ఆత్మను ఓం అని బ్రహ్మముతో ఐక్యము చేసి బ్రహ్మము, ఆత్మ, ఓం - వీటిని ఏకీకృతం చేయవలెను (అనగా బ్రహ్మము, ఆత్మ, ఓం ఒక్కటే అని అర్థంచేసుకొని, ఓంకార ఉపాసన ద్వారా బ్రహ్మమును ఆత్మ రూపముగా అనుభవము తెచ్చుకొనవలెను అని ఈ ఉపనిషత్ నిరూపిస్తుంది).**

- అదే ఏకము, అజరం (జీర్ణము కానిది), అమృతం (మార్పు లేనిది), అభయం.

- ఓం అని అనుభూతము చేసుకొని దాని యందు ఆరోపించబడిన ఈ త్రిశరీర సర్వము తత్ మయమే! త్రిశరీరమును (స్థూల, సూక్ష్మ, కారణ శరీరములను) పరబ్రహ్మతో అనుసంధానము చేయవలెను.

- (1) స్థూలత్వము వలన స్థూల భుక్త్వము (స్థూల విషయ భోగము) వలన, (2) సూక్ష్మత్వము వలన సూక్ష్మ భుక్త్వము వలన, (3) (స్థూల సూక్ష్మ) ఐక్యము వలన, (4) ఆనంద భోగము వలన - ఆ ఈ ఆత్మ చతుష్పాదములు కలిగినది. ఈ ఆత్మ యొక్క నాలుగు పాదములను ఓంకార మాత్రలతో ఏకీకృతము చేయవలెను.

- జాగరిత స్థానుడు, స్థూల ప్రాజ్ఞుడు, విశ్వరూప "వైశ్వానరుడు" - ఇది ఆత్మ / ఓం / బ్రహ్మము యొక్క మొదటి పాదము. ఓంకారములో అకార మాత్రతో ఏకీకృతము చేయవలెను. స్థూలత్వం చేత, సూక్ష్మత్వం చేత, బీజత్వం చేత, సాక్షిత్వం చేత (సర్వము) పొందినవాడు.

- స్వప్న స్థానుడు, సూక్ష్మ ప్రాజ్ఞుడు, హిరణ్యగర్భ "తైజసుడు" - ఇది ఆత్మ / ఓం / బ్రహ్మము యొక్క రెండవ పాదము. ఓంకారములో ఉకార మాత్రతో ఏకీకృతము చేయవలెను. స్థూలత్వం చేత, సూక్ష్మత్వం చేత, బీజత్వం చేత, సాక్షిత్వం చేత ఉత్కర్షమై (గొప్పదై) ఉన్నవాడు.

- సుషుప్త స్థాన ఏకీభూతుడు, ప్రజ్ఞానఘనుడు, ఆనంద భోక్త చేతోముఖుడు, చతురాత్మ ప్రాజ్ఞ "ఈశ్వరుడు" - ఇది ఆత్మ / ఓం / బ్రహ్మము యొక్క మూడవ పాదము. ఓంకారములో మకార మాత్రతో ఏకీకృతము చేయవలెను. స్థూలత్వం చేత, సూక్ష్మత్వం చేత, బీజత్వం చేత, సాక్షిత్వం చేత కొలవబడినవాడు (measured).

- (ప్రతీ జీవునిలో అనుభవమగుచున్న) ఈ జాగ్రత్ - స్వప్న - సుషుప్తులు ఈ ఆత్మ యొక్క మాయామాత్రములే.

- తురీయము - ఇది చతుష్పాద బ్రహ్మము యొక్క నాలుగవ పాదము. చతురాత్మ తురీయా వసితత్వము వలన ఏకమునకు 1) ఓత 2) అనుజ్ఞాత 3) అనుజ్ఞ 4) అవికల్పము చేత మూడు కూడా, అనగా ఇక్కడి జాగ్రత్ సహా సుషుప్తి స్వప్న అనుభవములు, కేవలము మాయామాత్రమే! ఓంకారములో అమాత్రతో తురీయ ఏకీకృతము చేయవలెను.

- చిత్ ఏకరసుడు ఈ ఆత్మయే (The Self is the Enjoyer of His Oneness).

- చతుష్పాద ఆత్మకు ఇది ఆదేశము - ఈ ఆత్మ స్థూల ప్రజ్ఞ కాదు, సూక్ష్మ ప్రజ్ఞ కాదు, రెండు కలిసిన ప్రజ్ఞ కూడా కాదు. అది ప్రజ్ఞ కాదు, అప్రజ్ఞ కాదు, ప్రజ్ఞానఘనము కాదు. అది అదృష్టము (దృష్టము కానిది), అవ్యవహారము, అగ్రాహ్యము, అలక్ష్యము, అచింత్యము, అవ్యవదేశము (అఖండము), ఏకాత్మ, ప్రత్యయ సారము (సత్యము), ప్రపంచము ఉపశమించు స్థానము, శాంతము, శివము, అద్వైతము (తనకు వేరుగా రెండవది లేనిది), చతుర్థముగా (జాగ్రత్-స్వప్న-సుషుప్త స్థితులకు ఆధారమైన నాలుగవ స్థితిగా) తలచదరు. ఆ ఆత్మయే విజ్ఞేయము (అది ఒక్కటే బాగుగా తెలుసుకొనవలసినది [లేదా] తెలియబడునదంతా అదే అయి ఉన్నది), ఈశ్వర గ్రాసము (ముద్ద), తురీయతురీయము (తురీయమునకు కూడా అప్రమేయ సాక్షి)!

- ఆత్మ చక్షువులకు (చూపుకు) ద్రష్ట (చూచువాడు), శ్రోత్రములకు (వినికిడికి) ద్రష్ట, మనస్సుకు ద్రష్ట, బుద్ధికి ద్రష్ట, ప్రాణమునకు ద్రష్ట, తమస్సుకు ద్రష్ట, సర్వమునకు ద్రష్ట. ప్రధానముగా ఆత్మ సర్వమునకు అన్యముగా ఉండి విలక్షణమైనది. సర్వమునకు సాక్షి.

- ఈ ఆత్మ యొక్క నాలుగు పాదములను ఓంకార మాత్రలతో ఏకీకృతము చేయవలెను.

- ఈ ఓంకార 1) ఓత [Interwoven] 2) అనుజ్ఞాత [Authorized] 3) అనుజ్ఞ [Permitted, Allowed] 4) అవికల్ప [Absence of Alternative] అనునవి ఓంకార రూపములు [ఆత్మకు ఏ లక్షణములు చెప్పలేము. ఓంకారము ఆత్మకు సంజ్ఞ. అకార-ఉకార-మకారములను అర్థభావములతో ఓంకార ఉచ్చారణ, ఉపాసన ద్వారా ఆత్మ సాక్షాత్కారము సాధించవచ్చును. ఓంకారము ఆత్మయే అని ఈ ఉపనిషత్తులో మున్ముందు విశదీకరించబడును.]

- (కేవలం ఆపాదిత) నామరూపాత్మకమే అగు ఈ సర్వము ఆత్మయే.

- ఓంకారములోని అకార-ఉకార-మకార మాత్రలను ఉపాసించి, ఆ ప్రణవమునకు నాలుగవది అమాత్రా (మాత్రా రహిత) 1) ఓత 2) అనుజ్ఞాత 3) అనుజ్ఞ 4) అవికల్ప రూపమైన చతురాత్మ తురీయమును దానితో (అమాత్రతో ) అన్వేషించి, తురీయమైన జాగ్రత్-స్వప్న-సుషుప్తులను ఉపసంహారించి, ఆత్మచే ఆత్మను లయించవలెను. [ఓంకార ఉపాసనచే స్థూల ఆకాశము చిత్తాకాశములో, చిత్తాకాశము చిదాకాశములో లయించును. ఇవన్నీ ఆత్మయే!]

- ఈ ప్రణవమునకు ఏది మొదటి మాత్రయో అది పృథివీ "అ"కారము, రెండవ పాదము అంతరిక్ష "ఉ"కారము, మూడవ పాదము ద్యౌలోక "మ"కారము, చివరన ఉన్న నాలుగవ పాదమునకు అర్ధమాత్ర - అది సామలోక ఓంకారము. అన్ని పాదములందు స్థూల, సూక్ష్మ, బీజ, సాక్షి లక్షణములు చతురాత్మకు కలవు.

- ఈ తురీయమును నియమముగా స్వానుభూతము చేసుకొని ఈ సర్వమును చూచినవాడు అతడు ప్రపంచహీనుడు, సకలుడు, సాధారుడు (అతడే సర్వమునకు ఆధారుడు, అతనికి వేరే ఆధారము అవసరము లేనివాడు), అమృతమయుడు, చతురాత్మ.

- ఆత్మకు సాంగ లింగ పూజ - బ్రహ్మను నాభి యందు, విష్ణువును హృదయము యందు, రుద్రుని భ్రూమధ్యము యందు, ద్వాదశ అంతమున (అనగా బ్రహ్మ రంధ్రం, సహస్రార కమలం యందు) ఓంకారమైన సర్వేశ్వరుని - ఆనంద అమృతమున వీరి అందరినీ నాలుగు పాదముల రూపముగా (చతుష్పాదాత్మగా) నాలుగు ఉపహారములతో (కానుకలతో, సేవలతో) బాగుగా పూజించవలెను.

- శరీరత్రయ ఉపసంహార ఆత్మ ధ్యానము - తేజస్సుచే (భావనలో) శరీరత్రయమును (స్థూల-సూక్ష్మ-కారణ శరీరములను) బాగుగా వ్యాపింపచేసి, త్రిగుణాతీత దృష్టితో మహాస్థూల దేహము మహాసూక్ష్మ దేహమునందు, మహాసూక్ష్మ దేహము మహాకారణ దేహమునందు లయింప చేసి (అ, ఉ, మ్) మాత్రలచే 1) ఓత 2) అనుజ్ఞాత 3) అనుజ్ఞ 4) అవికల్ప (మాత్రా రహిత) రూపమును బాగుగా చింతించి (తురీయాత్మను) గ్రహించవలెను.

- తురీయోంకార అగ్రముగా (తురీయమునకు కూడా ముందే, అనగా సాక్షియై) ప్రకాశించు వానిని (నారసింహుని) అనుష్టుభముతో నమస్కరించి, ప్రీతి పొంది “ఓం” అని ఉపసంహరించి, అహం (నేనే) అని అనుసంధానము చేసి ఈ ఆత్మయే (నేనే) పరబ్రహ్మ ఓంకారము (అని సిద్ధి పొందవలెను).

- సచ్చిందానంద పూర్ణ ఆత్మల (అనంత కోటి జీవుల) యందు నవాత్మకుడై (ఎల్లప్పుడు క్రొత్తవాడి వలెనే) ప్రకటితమగు సచ్చిదానంద పూర్ణ ఆత్మనే పరబ్రహ్మగా భావించి అహం (నేనే పరబ్రహ్మ) అని ఆత్మను (అంతరేంద్రియమును) తీసుకెళ్లి మనస్సులో భావనచే (పరబ్రహ్మతో) ఏకము చేయవలెను (అహం బ్రహ్మఽస్మి).

- నృసింహుడే ఆప్తతమార్థము (పొందవలసిన వాటిలో అత్యంత గొప్ప ఫలము), వ్యాప్తతమము (సర్వములో అంతరాంతరమున వ్యాపించియున్నవాడు), ఉత్కృష్టుడు (ఉత్తమోత్తముడు), మహావిభూతి.

- ఈ నారసింహుడే అప్రమేయుడు, (స్వతఃసిద్ధి లేని) అనాత్మను ప్రకాశింపచేయువాడు.

- స్వప్రకాశుడు, అసంగుడు, (తాను దేనికీ వేరు కాదు కనుక) అన్యముగా చూడబడలేనివాడు, (ఇప్పటికే లభ్యమై ఉన్న) ఆత్మ మాత్రుడే కావున అన్యథా (ఎప్పుడో ఒకప్పుడు) పొందబడేవాడు కాడు, ఈతడే ఉత్కృష్టుడు (the Ultimate).

- నారసింహుని అనుష్టుభముచే ఆత్మజ్యోతిని అన్వేషించి దేవతలు సంతానమునకు సంబంధించిన కామముల నుండి, విత్తమునకు సంబంధించిన కామముల నుండి, లోకమునకు సంబంధించిన (పేరు ప్రఖ్యాతలు మొదలగు) కామముల నుండి (చిత్తములో) సాధనములతో సహా వదిలివేసి సాధనలో సిద్ధి కలిగినారు.

- నారసింహ యోగ సాధన - అకారము చేత ఈ ఆత్మను అన్వేషించి తరువాత ఉకార ఉపాసన చేయవలెను. అకారము చేత ఈ ఆత్మను ఉకార పూర్వార్ధమును (ముందున్న సగమును) ఆకర్షించి సింహీకృతము చేసి (సింహముగా చేసి) ఉత్తరార్ధముతో ఆ సింహమును ఆకర్షించి (తరువాత మకార ఉపాసన చేయవలెను). మకారము చేత మనస్సు మొదలగు వాటిని రక్షించువానిని, మనస్సు మొదలగు వాటికి (మనోబుద్ధ్యహంకారచిత్తములకు) సాక్షిని అన్వేషించవలెను. మకార అర్థము చేత గుణరహిత ఆత్మతో ఏకీకృతము చేయవలెను (సింహమును భక్షించవలెను). ఉపాసకుడు మకారుడే (తురీయుడే) అగును [అనగా, శరీరత్రయము ఉపసంహరించి తనను తాను తురీయముతో గుర్తింపు (identify) చేసుకొనును].

- ఈ ఆత్మ (బ్రహ్మము, పరమాత్మ) ఏకము, అవికల్పము [ఆత్మలో అనేక దృష్టులు, సృష్టులు కల్పితమై లయమగుచూ ఉన్నా, అవన్నీ ఆత్మ కంటే వేరు కాకపోగా, ఈ ఆత్మలో వికారములే లేవు. [There is never any distortion in Brahman. Apparent distortion is mere verbal attribution.]

- సత్ వస్తువు అగు ఈ ఆత్మ ఓతము (గుచ్చబడినది) వలె కాదు, అది సద్ఘనము - చిద్ఘనము - ఆనందఘనము! [Unlike distinct ties of multiple threads, Atman is singleton and continuous like that of water.]

- ఆత్మ ఏకరసుడు, అవ్యవహార్యుడు, దేనికైననూ ద్వితీయుడు కాడు - ఓతప్రోతమే! (ఒకే దారముతో అడ్డముగా నిలువుగా అల్లుకున్న వలలో దారము వంటిది)! [Atman is the undual, inherent connection for everything like vertically and horizontally sewn "single" wire of a fishnet.]

- వాక్కుయే ఓంకారము, వాక్కుయే ఈ సర్వము అని ఎవరు తెలుసుకొనునో అశబ్దము వలె ఉండుట కోరుకొనడు (స్తబ్ధుడై ఉండక ఓంకార ఉచ్చారణతోనే ఆత్మను ఉపాసించును!).

- చిన్మయమే ఈ ఓంకారము, ఈ సర్వము చిన్మయము. సత్‌యే చిత్! చిత్‌యే సత్!

- ఆత్మయే సర్వమునకు స్వాత్మను ఇచ్చునది .

- [లక్షణ రహితమైన] ఈ ఆత్మ ఓతము కాదు, అనుజ్ఞాత కాదు. ఓంకారమే అనుజ్ఞ. ఓంకారమే అనుజ్ఞాత. [పరమాత్మను సూచించు] ఈ ఓంకారమే ఏకరసమునకు (for the Experience of Oneness) అనుజ్ఞ (Permission). ఓం అని ఉచ్చరిస్తూనే ఆత్మను తెలుసుకొనవలెను .

- ఆత్మయే ఓంకారము, ఓంకారమే ఈ సర్వము. ఏకము అయిన పరమేశ్వరుడే అది (ఓంకారము) అయిఉన్నాడు. అవికల్పుడు (అద్వితీయుడు) కూడా అయి ఉన్నాడు. ఇక్కడ ఏ కొంచెము భేదము లేదు. అక్కడ కూడా ఏ కొంచెము భేదము లేదు!

- అభయమే బ్రహ్మము, బ్రహ్మమే అభయము.

- పరమాత్మ మాత్రమే స్వప్రకాశుడు, మఱియు ఆతడు విషయ జ్ఞానము వలె గ్రహింపబడువాడు కాదు. కేవల జ్ఞానమే అయినవాడు, మఱియు ఆతడు మరొకచోట మరొకడిగా తెలియబడువాడు కాదు. మాయ మఱియు తమోరూప అనుభూతి అగునది ఏదో అది అంతా జడం, మోహాత్మకం, అనంతం [Note: మాయ అనంతం!]. ఈ (జగత్) రూపము దానికి (ఆత్మకు) వ్యంజికము (లింగముచే / చిహ్నముచే ఉన్నదిగా తెలుపునది). మాయ తనకు వ్యతిరిక్తము కాని పూర్ణములైన క్షేత్రములను చూపించి జీవ ఈశ అవభాసం చేత (మిథ్యా జ్ఞానము, అవిద్య చేత) జగత్ కల్పనను చేయును. ఈ మాయ సర్వత్రా బ్రహ్మ విష్ణు శివ రూపిణి అయి చైతన్యముచే ప్రకాశింపబడునది.

- అభిమానము కలవాడు జీవుడు, నియంత ఈశ్వరుడు. సర్వము నేను అను అభిమానము కలవాడు హిరణ్యగర్భుడు. సర్వ జీవులు కూడా సర్వ అవస్థలలో సర్వమయులు, అయినా కూడా (అజ్ఞానముచేత) అల్పులు. అతడే (ఈశ్వరుడే హిరణ్యగర్భుడుగా) ఈ భూతములను, ఇంద్రియములను, విరాజిల్లు దేవతలను మఱియు (పంచ) కోశములను సృష్టించి, ప్రవేశించి అమూఢుడైనా తన మాయచేతనే మూఢుని వలె వ్యవహరించుచున్నాడు.

- **ఆత్మయందు అవిద్యా అనుభవము ఉండదు**
  [ <u>మరి ఈ జగదనుభవము ఎవరికి?</u>
  - మాయచే ప్రజ్ఞకు అనుభవమగుచున్నది.
  - ప్రజ్ఞా అభిమానము కలిగినవాడిని జీవుడు అంటున్నాము.
  - సత్యమునకు, ఈ జీవుడు అనబడువాడు ఆత్మయే! జీవో బ్రహ్మేతి నా పరః!
  - ఆత్మ ఆ ప్రజ్ఞకు సాక్షియై ప్రజ్ఞను ప్రకాశింపచేస్తున్నది.
  - ఉత్పత్తి, స్థితి, లయములుతో కూడిన ఈ ప్రజ్ఞ మఱియు జగత్తులు నిత్యాత్మయందు మిథ్యారూప మాయా క్రీడా ప్రకటన మాత్రమే! ]

- అలక్షణ ఆత్మ యొక్క లక్షణములు
  - ద్రష్టయందు ద్రష్ట (చూచుచున్నవానిలో చూచువాడు), సాక్షి, మార్పు చెందనివాడు, సిద్ధుడు, నిరవద్యుడు (Unblamable), బాహ్య అభ్యంతరములను కూడా స్పష్టముగా చూచువాడు
  - తమస్సుకు ఆవల ఉన్నవాడు, ఈతడు దృష్టుడు అదృష్టుడు అవ్యవహార్యుడు కూడా, అల్పుడు అనల్పుడు కూడా!
  - సాక్షి, అవిశేషుడు (అభేదుడు), అనన్యుడు, సుఖదుఃఖ అతీతుడు, అద్వయుడు, పరమాత్మ
  - సర్వజ్ఞుడు, అనంతుడు, అభిన్నుడు, అద్వయుడు, సర్వదా సంవిత్తుడు (విజ్ఞానుడు), మాయ చేత అసంవిత్తుడు (అవిద్యచే మోహితుడు కాడు), (ఆత్మ) స్వప్రకాశమునందే మీరు (దేవతలు) ప్రకటితమైనారు!
  - అది (ఆత్మ) అశబ్దము, అస్పర్శము, అరూపము, అరసము, అగంధము
  - అవ్యక్తము, అనాదతవ్యం (నిగూఢమైన బలము), అగంతవ్యము (చేరబడనది, గమనం లేనిది), అవిసర్జయితవ్యము (విసర్జించబడలేనిది), అనానందయితవ్యము
  - అమంతవ్యము (తెలియబడలేనిది), అబోద్ధవ్యము (గ్రహించబడలేనిది), అనహంకర్తయిత్వము (కర్తృత్వరహితమైనది), అచేతయితవ్యము (చేతనము లేనిది)
  - అప్రాణయితవ్యము (ప్రాణము లేనిది), అనపానయితవ్యము (అపానము లేనిది), అవ్యానయితవ్యం (వ్యానము లేనిది), అనుదానయితవ్యము (ఉదానము లేనిది), అసమానయితవ్యము (సమానము లేనిది)
  - అనింద్రియము, అవిషయము, అకరణము, అలక్షణము, అసంగము అగుణము
  - అవిక్రియము, (అద్వయము)అవ్యవపదేశ్యము (సంజ్ఞ, స్థానము లేనిది), అసత్త్వము (సత్త్వ గుణాతీతము), అరజస్కము (రజో గుణాతీతము), అతమస్కము (తమో గుణాతీతము)
  - అమాయం (మాయాతీతము), అభయం, ఉపనిషత్తుల చేతనే సుప్రకాశము కూడా!

- ఆత్మ విదిత-అవిదితములకు పరమైనది.

- ప్రజాపతి దేవతలకు అనుశాసనమును శాసించెను.
  - [ఓంకారమే ఓత-అనుజ్ఞ-అనుజ్ఞాత-అవికల్పము] ఓతము చేత ఓతమును తెలుసుకొనవలెను, ఆంతరమున అనుజ్ఞాత యొక్క అనుజ్ఞచే అద్వయమును పొంది, ఉపద్రష్టారమును (ద్రష్టకు ద్రష్ట అయిన ఆత్మను) చేరవలెను.

---

**నృసింహ ఉత్తర తాపినీ ఉపనిషత్ సమాప్తము**

అథర్వణ వేదాంతర్గత

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

# 26 భస్మ జాబాల ఉపనిషత్

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

## శ్లోక తాత్పర్య పుష్పమ్

**విషయ సూచిక :**


ఉపనిషత్ పరిచయ శ్లోకము

ప్రథమ అధ్యాయము - భస్మ తత్త్వము

- 1.1 ఈశ్వర స్తుతి
- 1.2 భస్మవిధి గూర్చి భుసుండుని పరిప్రశ్న
- 1.3 భస్మ వర్ణన
- 1.4 భస్మ ధారణ
- 1.5 భస్మధారణ నిత్య ధర్మము
- 1.6 భస్మధారణ నిత్య ధర్మము తప్పినచో ప్రాయశ్చిత్తము
- 1.7 భస్మధారణ ఫలస్తుతి

ద్వితీయ అధ్యాయము - జీవులకు భస్మేశ్వరుని ఉపదేశము

- 2.1 మనుష్యుని ప్రధాన కర్తవ్య విషయమై భుసుండుని పరిప్రశ్న
- 2.2 శివలింగ పూజా సాధనములు
- 2.3 రుద్ర మంత్రములు
- 2.4 ఈశ్వరుడు తన మూల తత్త్వమును వర్ణించుట
- 2.5 విశ్వేశ్వరుని ఉపదేశము
- 2.6 కాశీ వర్ణన
- 2.7 ప్రాయశ్చిత్తము
- 2.8 శివలింగ పూజా విధానము, ఫలశృతి
- 2.9 శివలింగ ఉపాసన, ఫలశృతి
- 2.10 కాశీలో ప్రాణములు విడుచువాడు పొందు ఉత్తమ స్థితి
- 2.11 బ్రహ్మవిద్య అధ్యయన అభ్యాసములు, ఫలశృతి
- 2.12 ఈశ్వర విముఖులు పొందు దుర్గతులు

# ఉపనిషత్ పరిచయ శ్లోకము

| | |
|---|---|
| యత్ సామ్యజ్ఞాన కాలాగ్ని స్వ అతిరిక్త అస్తితా భ్రమం | స్వస్వరూపముకంటే వేరుగా ఏదో (జగత్) ఉనికి ఉన్నది అనే భ్రమను కాలాగ్నిలో |
| కరోతి భస్మనిశ్శేషం తత్ బ్రహ్మ ఏవ అస్మి కేవలం | నిశ్శేషముగా భస్మము చేసి, భేద దృష్టి తొలగించి, అంతటా సమదృష్టిని కలుగచేయు ఏ జ్ఞానము కలదో, ఆ శుద్ధైక జ్ఞానరూపమైన కేవల బ్రహ్మమే నేను. |
| | [సామ్య జ్ఞానము అనగా బ్రాహ్మీదృష్టి, సమ భావన! ఈ భస్మ జాబాల ఉపనిషత్ అధ్యయనం చేయువాని దృష్టిలో త్రిపుటీ <ఈశ్వర, జీవ, జగత్> ఏకత్వము నిశ్చయము అగుచున్నది.<br><br>పూజా సమయమందు సామ్యజ్ఞానము సూచించే భస్మము (విభూతి) ధరిస్తూ ఈ సర్వసమత్వ భావము మననము చేయవలెను.] |

# <u>ప్రథమ అధ్యాయము</u> - భస్మ తత్త్వము

### 1.1 ఈశ్వర స్తుతి

| | |
|---|---|
| ఓం. అథ జాబాలో భుసుండః కైలాస శిఖర ఆవాసం, ఓంకార స్వరూపిణం, మహాదేవం, ఉమార్ధకృత శేఖరగ్ం, సోమ-సూర్య-అగ్ని నయనం | జబాల ఋషి వంశస్థుడైన భుసుండ మహర్షి (జాబాలుడు) కైలాసశిఖర ఆవాసుడు, ఓంకారస్వరూపుడు, ఉమా సహితుడై, అర్ధచంద్రా ధరుడై, త్రినేత్రుడైన (సోమ, సూర్య, అగ్నులను నేత్రములుగా కలిగిన) మహాదేవుని |
| అనంత ఇందు రవి ప్రభం, వ్యాఘ్రచర్మ అంబరధరం, మృగహస్తం, భస్మ ధూళిత విగ్రహం | అనంతమైన చంద్ర సూర్య కాంతితో ప్రకాశిస్తున్నవాడు, పులిచర్మము ధరించినవాడు, మృగహస్తుడు, భస్మ ధూళిత విగ్రహుడు, |
| తిర్యక్ త్రిపుండ్రరేఖా విరాజమాన ఫాలప్రదేశగ్ం | నుదుటి యందు అడ్డముగా మూడు రేఖలతో ప్రకాశించువాడు (జాగృత్, స్వప్న, సుషుప్తి అవస్థాత్రయమును లీలగా వెలిగింపచేయువాడు), |
| స్మిత సంపూర్ణ పంచవిధ పంచాననం | చిరునవ్వుతో సంపూర్ణముగా ఐదు (సృష్టి, స్థితి, తిరోభావ, అనుగ్రహ, లయ) విధములైన ఐదు (సద్యోజాత, వామదేవ, |

| | |
|---|---|
| | తత్పురుష, ఈశాన, అఘోర) ముఖములు కలిగినవాడు, |
| వీరాసన ఆరూఢం, అప్రమేయం, అనాద్యంతం, నిష్కళం, నిర్గుణం, శాంతం, నిరంజనం, అనామయం, హుం ఫట్ కుర్వాణం | వీరాసనము భంగిమలో కూర్చున్నవాడు, అప్రమేయుడు, ఆది - అంతము లేనివాడు, ఏ కళంకము అంటనివాడు, ఏ గుణములకు బద్ధుడు కానివాడు, ప్రశాంతుడు, నిరంజనుడు, ఏ కలత చెందనివాడు, హుం ఫట్ చేయువాడు (అనగా అజ్ఞానముచే కలుగు భయము, దుఃఖములను తొలగించువాడు), |
| శివ నామాని అనిశం ఉచ్చరంతం | శుభసూచకముగా శివనామములు నిరంతరం ఉచ్చరిస్తూ ఉండువాడు, |
| హిరణ్యబాహుం, హిరణ్యరూపం, హిరణ్యవర్ణం, హిరణ్యనిధిం, | హిరణ్యబాహుడు, హిరణ్యరూపుడు, హిరణ్యవర్ణుడు, తానే భక్తులకు హిరణ్యనిధి వంటివాడు, |
| అద్వైతం, చతుర్థం, బ్రహ్మ-విష్ణు-రుద్ర అతీతం, ఏకం, అశాస్యం | అద్వైత తత్వస్వరూపుడు, జాగృత్-స్వప్న-సుషుప్తి మూడు స్థితులకు సాక్షియైన నాలుగవదైన తురీయస్వరూపుడు, బ్రహ్మ-విష్ణు-రుద్రులకు (సృష్టి-స్థితి-లయములకు) అతీతుడు, కేవల ఏకస్వరూపుడు, శాసింపబడనివాడు |

### 1.2 భస్మవిధి గూర్చి భుసుండుని పరిప్రశ్న

| | |
|---|---|
| భగవంతం శివం ప్రణమ్య ముహుర్ముహుః అభ్యర్చ్య శ్రీఫలదళైః | భగవంతుడుయైన శివుని ప్రణమిల్లి మరల మరల మారేడు పండ్లతోను, ఆకులతోను,<br><br>[మారేడు రెమ్మకు మూడు ఆకులు ఉంటాయి. అది త్రిపుటిని సూచిస్తున్నదని వాటి ఏకత్వమే శివుడు అని భావన చేస్తూ, వాటితో ఆరాధించవలెను.<br><br>త్రిపుటి = <ఈశ్వర, జీవ, జగత్>, <జ్ఞాతా, జ్ఞానం, జ్ఞేయం>, <ద్రష్ట, దర్శనం, దృశ్యము>, <సృష్టి, స్థితి, లయము>, <జాగ్రత్, స్వప్న, సుషుప్తి> మొదలుగునవి.] |
| తేన భస్మనా చ నత ఉత్తమ అంగః కృతాంజలిపుటః పప్రచ్ఛ అథ హి | మఱియు భస్మముతోను పూజించి, సాష్టాంగ నమస్కారము చేసి, దోసిలి ఒగ్గి, వినయముతో భుసుండుడు ఇట్లు పరిప్రశ్నించెను - |
| భగవన్! వేదసారం ఉద్ధృత్య త్రిపుండ్రవిధిం | భగవంతుడా! వేదసారమును ఉద్ధరించునట్టి త్రిపుండ్రవిధి (సామ్యజ్ఞానము సూచించుచూ నుదుటిపై మూడురేఖలు పెట్టుకునే భస్మము తయారుచేసుకునే విధి విధానము), |

| | |
|---|---|
| యస్మాత్ అన్య న అపేక్ష ఏవ మోక్ష ఉపలబ్ధిః | దేనిచేత ఇతరమైన అపేక్ష లేని కేవల మోక్షము (కైవల్యము) పొందబడునో, అట్టి విధిని (పూజా నియమమును) చెప్పుము. |
| కిం భస్మనో ద్రవ్యం? కాని స్థానాని? మనవో అపి అత్ర కే వా? కతి వా? | భస్మకు ద్రవ్యం ఏమి? స్థానములు ఏవి? ఆయా స్థానములందు మంత్రములు ఏవి? అవి ఎన్ని? |
| తస్య ధారణే కే వా అత్ర అధికారిణో? నియమః తేషాం కః వా? | ఆ భస్మను ధరించు వారికి ఉండవలసిన అధికారము (అర్హత) ఏమిటి? వారు పాటించవలసిన నియమములు ఏమి? |
| మాం అంతేవాసినం అనుశాసయా మోక్షం ఇతి. | శిష్యుడనైన నాకు మోక్షమార్గము ఉపదేశించుము. |

Reference NOTE:
ఈ ఉపనిషత్తులో ఉటంకించబడిన అగ్నిహోమమునకు సంబంధించిన మంత్రములు వేదవాఙ్మయములో "విరాజ హోమ మంత్రములు" మఱియు "వ్యాహృతి హోమ మంత్రములు" అన్న పేర్లతో ఉన్నవి.

**1.3 భస్మ వర్ణన**

| | |
|---|---|
| అథ సహ ఉవాచ భగవాన్ పరమేశ్వరః పరమ కారుణికః :- | అప్పుడు పరమ కరుణా స్వరూపుడు, భగవంతుడు అయిన పరమేశ్వరుడు ఇలా చెప్పెను :- |
| ప్రమథాన్ సురాన్ అపి సః అను ఈక్ష్య పూతం | (భేద దృష్టిని తొలగించే సామ్యజ్ఞాన భస్మను సంపాదించదలచినవాడు) ప్రమథ గణాలను మఱియు దేవతలను అంతరంగములో తలచుకొని, శుద్ధుడై, |
| ప్రాతః ఉదయాత్ గోమయం బ్రహ్మపర్ణే నిధాయ | తెల్లవారు ఝామునే గోమయమును (పవిత్రమైన ఆవు పేడను) బ్రహ్మపర్ణమునందు ( పలాశ / మోదుగ చెట్టు ఆకులో ) ఉంచి, |
| 'త్రయం బకం' ఇతి మంత్రేణ శోషయేత్ యేన కేన అపి తేజసా | 'త్రయం బకం' అనే మంత్రమును ఉచ్చరిస్తూ ఏదో ఒక వహ్నిలో ఎండింపచేసి, |
| తత్ స్వగృహ యుక్తమార్గేణ ప్రతిష్ఠాప్య వహ్నిం | తన స్వగృహములో అనుకూలమైన విధంగా ఆ అగ్నిని ప్రతిష్ఠ చేసి, |
| తత్ర తత్ గోమయ ద్రవ్యం నిధాయ | అక్కడ ఆ గోమయ ద్రవ్యము ఉంచి, |
| 'సోమాయ స్వాహా' ఇతి మంత్రేణ | 'సోమాయ స్వాహా' అనే మంత్రముతో |
| తతః తిలవ్రీహిభిః సః ఆజ్యైః జుహుయా అయం తేన అష్టోత్తర సహస్రం | నువ్వులతోను, నెయ్యితోను కలిపి తర్పణము చేస్తూ ఈ మంత్రముతో 1008 సార్లు |
| స అర్థం ఏతత్ వా తత్ర ఆజ్యస్య పర్ణ మయీ జుహూః భవతి | లేదా అందులో సగం (504) సార్లు కానీ ఆకులో నెయ్యితో ముంచి హోమములో తర్పణము చెయ్యవలెను. |

| | |
|---|---|
| తేన న పాపం శృణోతి | ఆ విధంగా చెయ్యగా అతడు పాపము వినడు. |
| తత్ హోమమంత్రః 'త్రయం బకం' ఇతి ఏవ | దానికి 'త్రయం బకం' అనేదే హోమమంత్రము.<br><br>[త్రయంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం<br>ఉర్వారుకం ఇవ బంధనాత్ మృత్యోః ముక్షీయ, మా అమృతాత్] |
| అంతే స్విష్టకృత్ పూర్ణాహుతిః | చివరలో స్విష్టకృతి మంత్రములతో పూర్ణ ఆహుతి సమర్పించవలెను. |
| తేన ఏవ అష్ట దిక్షు బలి ప్రదానం | దానితో (అగ్ని) చుట్టూనే ఎనిమిది దిక్కుల యందు దేవతలకు (అన్నముతో) బలి ప్రదానము చేయవలెను.<br><br>[ఇది జ్ఞాన యజ్ఞము. ఇక్కడ జీవహింస చెయ్యరాదు]. |
| తత్ భస్మ గాయత్ర్యా సంప్రోక్ష్య | (అగ్నిలోని) ఆ భస్మను గాయత్రీ మంత్రము ఉచ్చరిస్తూ నీటిని చల్లుతూ సంప్రోక్షణ చేసి |
| తత్ ధః ఇమే రాజతే తామ్రే మృణ్మయే పాత్రే నిధాయ | ఆ భస్మను బంగారు లేదా వెండి లేదా తామ్ర లేదా మట్టి పాత్రలో ఉంచి, |
| రుద్రమంత్రైః పునః అభ్యుక్ష్య | రుద్ర మంత్రములతో మరల నీటితో చల్లుతూ సంప్రోక్షణ చేసి |
| శుద్ధ దేశే సంస్థాపయేత్ | పరిశుద్ధమైన ప్రదేశమునందు ఆ భస్మను ఉంచవలెను. |
| తతో భోజయేత్ బ్రాహ్మణాన్, తతః స్వయం పూతో భవతి | తరువాత బ్రాహ్మణులకు భోజనము పెట్టగా, తాను స్వయముగా పవిత్రుడు అగును. |
| 'మానస్తోక' ఇతి, 'సద్యోజాతం' ఇత్యాది పంచబ్రహ్మమంత్రైః భస్మసంగృహ్య | మానస్తోక అని మఱియు పంచబ్రహ్మమంత్రములు (సద్యోజాతం ప్రపద్యామి, వామదేవాయ నమో, అఘోరేభ్యో అథ ఘోరేభ్యో, తత్పురుషాయ విద్మహే, ఈశాన సర్వవిద్యానాం) జపిస్తూ భస్మను చేతితో తీసుకొని, |
| 'అగ్నిః ఇతి భస్మ', 'వాయుః ఇతి భస్మ', 'జలం ఇతి భస్మ', | అగ్నియే ఈ భస్మము, వాయువు కూడా ఈ భస్మమే , జలము ఈ భస్మమే, |
| 'స్థలం ఇతి భస్మ', 'వ్యోమ ఇతి భస్మ', 'దేవా భస్మ', 'ఋషయో భస్మ', | భూమి ఈ భస్మమే, ఆకాశము కూడా ఈ భస్మమే, దేవ గణము అంతా ఈ భస్మమే, ఋషి గణము అంతా ఈ భస్మమే, |
| 'సర్వగం హ వా ఏతత్ ఇదం భస్మ', | సర్వమూ ఈ భస్మమే అయి ఉన్నది, |
| పూతం పావనం నమామి | అటువంటి పవిత్రము, పావనము అయిన ఈ భస్మమునకు నమస్కారము. |

**1.4 భస్మ ధారణ**

| | |
|---|---|
| సద్యః సమస్త అఘ నాసకం ఇతి శిరసాభి నమ్య | వెంటనే సమస్త పాపములు నాశనము చేయునని భావించి భస్మను శిరసా నమస్కరించి, |
| పూతే వామహస్తే 'వామదేవాయ' ఇతి నిధాయ | వామదేవాయ అంటూ పవిత్రమైన ఎడమ చేతియందు భస్మ ఉంచుకుని |
| 'త్రయం బకం' ఇతి సంప్రోక్ష్య | త్రయంబకం అనే మంత్రము ఉచ్చరిస్తూ నీరు చల్లుతూ భస్మను సంప్రోక్షణ చేసి, |
| 'శుద్ధగ్ం శుద్ధేన' ఇతి సమ్మృజ్య, సంశోధ్య | శుద్ధగ్ం శుద్ధేన అనే మంత్రముతో భస్మముపై రాసి (శుభ్రము చేసినట్లుగా భావించి) పవిత్రము చేసి |
| తేన ఏవ ఆపాదశీర్షం ఉద్ధూళనం ఆచరేత్, తత్ర బ్రహ్మమంత్రాః పంచ | అదే విధంగా పాదముల నుండి శిరస్సు వరకు భస్మను అద్దుకోవాలి, అక్కడ పంచబ్రహ్మ మంత్రములు (సద్యోజాతం ప్రపద్యామి, వామదేవాయ నమో, అఘోరేభ్యో అథ ఘోరేభ్యో, తత్పురుషాయ విద్మహే, ఈశాన సర్వవిద్యానాం) ఉచ్చరిస్తూ చెయ్యవలెను. |
| తతః శేషస్య భస్మనోవినియోగః తర్జనీ మధ్యమ అనామికాభిః | మిగిలిన భస్మను అరచేతిలో మధ్య మూడు వ్రేళ్ళతో (తర్జనీ = చూపుడు వ్రేలు, మధ్యమ = మధ్య వ్రేలు, అనామిక = ఉంగరం వ్రేలు) అద్దుకొని త్రిపుండ్ర రేఖలు శరీరం మీద పెట్టుకొనుటకు వినియోగించాలి, |
| 'అగ్నేః భస్మా అసి' ఇతి భస్మ సంగృహ్య | భస్మా! నీవే అగ్ని అని అంటూ భస్మము గ్రహించి, |
| 'మూర్ధానం' ఇతి మూర్ధన్య అగ్రేన్యసేత్ | మూర్ధానం అంటూ మొదట శిరస్సు మీద భస్మము పెట్టుకోవాలి, |
| 'త్రయం బకం' ఇతి లలాటే | త్రయంబకం అంటూ నుదిటి మీద భస్మముతో త్రిపుండ్రరేఖలు అద్దుకోవాలి, |
| 'నీలగ్రీవాయ' ఇతి కంఠే | నీలగ్రీవాయ అంటూ కంఠముపై, |
| కంఠస్య దక్షిణే పార్శ్వే 'త్రయ ఆయుషం' ఇతి | త్రయ ఆయుషం (బాల్య, యవ్వన, జరా ఆయువులు నీవే) అంటూ కంఠము క్రింద భాగమున, |
| 'వామ' ఇతి కపోలయోః | వామ అంటూ దవడల యందు, |
| 'కాలాయ' ఇతి నేత్రయోః | కాలాయ అని నేత్రములపై, |
| 'త్రిలోచనాయ' ఇతి శ్రోత్రయోః | త్రిలోచనాయ అంటూ చెవుల వద్ద, |
| 'శృణవామ' ఇతి వక్త్రే | శృణవామ అని ముఖము అంతటా, |
| 'ప్రబ్రవామ' ఇతి హృదయే | ప్రబ్రవామ అంటూ హృదయమందు, |

| | |
|---|---|
| 'ఆత్మన' ఇతి నాభౌ | ఆత్మన అని నాభియందు, |
| 'నాభిః' ఇతి మంత్రేణ దక్షిణ భుజమూలే | నాభిః అనే మంత్రముతో కుడి భుజమూలమున (భుజము క్రింద మఱియు మోచేతి పైన) |
| 'భవాయ' ఇతి తత్ మధ్యే | భవాయ అని కుడి చేతి మధ్యమున, |
| 'రుద్రాయ' ఇతి తత్ మణిబంధే | రుద్రాయ అని కుడి చేతి మణికట్టుపై, |
| 'శర్వాయ' ఇతి తత్ కరపృష్ఠే | శర్వాయ అని కుడి కరపృష్ఠములందు (అరచేతి వెనకవైపు), |
| 'పశుపతయే' ఇతి వామబాహుమూలే | పశుపతయే అని ఎడమ భుజమూలమున (భుజము క్రింద మఱియు మోచేతి పైన), |
| 'ఉగ్రాయ' ఇతి తత్ మధ్యే | ఉగ్రాయ అని ఎడమ చేతి మధ్యలో, |
| 'అగ్రేవధాయ' ఇతి తత్ మణిబంధే | అగ్రేవధాయ అని ఎడమ మణికట్టుపై, |
| 'దూరేవధాయ' ఇతి తత్ కరపృష్ఠే | దూరేవధాయ అని ఎడమ కరపృష్ఠమందు (అరచేతి వెనకవైపు), |
| 'నమో హంత్ర' ఇతి అగ్ం సే | నమో హంత్ర అని భుజ శిరస్సులపై, |
| 'శంకరాయ' ఇతి యథా క్రమం భస్మ ధృత్వా | శంకరాయ అంటూ యథాక్రమముగా భస్మము ధరించి, |
| 'సోమాయ' ఇతి శివం నత్వా | సోమాయ అని శివునికి నమస్కరించి, |
| తతః ప్రక్షాళ్య తత్ భస్మ ఆపః 'పునంతు' ఇతి పిబేత్, న అథో త్యాజ్యం | తరువాత నీటితో ప్రక్షాళన చేసుకొని, పునంతు అని నీటిని త్రాగవలెను, క్రిందకు నీటిని వదలరాదు. |
| ఏతన్ మధ్యాహ్న సాయాః ఏషు త్రికాలేషు విధివత్ భస్మ ధారణం అప్రమాదేన కార్యం | ఈ విధంగా ఉదయ, మధ్యాహ్న మఱియు సాయం కాలములందు యథావిధిగా భస్మధారణం ఏమరపాటు లేకుండా చేయవలెను. |
| ప్రమాదాత్ పతితో భవతి. | నిర్లక్ష్యము చేసినచో పతనము చెందును. |

**1.5 భస్మధారణ నిత్య ధర్మము**

| | |
|---|---|
| బ్రాహ్మణానం అయం ఏవ ధర్మో అయం ఏవ ధర్మః | బ్రాహ్మణులకు ఇదియే ధర్మము, ఇదియే ధర్మము. |
| ఏవం భస్మధారణం అకృత్వా న అశ్నీయాత్ న ఆపో అన్నం అన్యత్ వా | ఈ విధంగా భస్మధారణ చేయకుండా బ్రాహ్మణులు అన్నము కాని ఏదీ కాని తినరాదు, మఱియు నీరు కూడా త్రాగరాదు. |
| ప్రమాదాత్ త్యక్త్వా భస్మధారణం న గాయత్రీం జపే | పొరపాటున భస్మధారణ చేయకుండా గాయత్రీ మంత్రము జపించరాదు, |

| | |
|---|---|
| న జహుయాత్ అగ్నౌ, న తర్పయేత్ దేవాన్ ఋషీన్ పిత్రాదీన్ | భస్మము ధరించకుండా అగ్నిహోత్రములో హోమము చేయరాదు, దేవతలకు, ఋషులకు, మఱియు పితృదేవతలకు తర్పణము చేయరాదు |
| అయం ఏవ ధర్మః సనాతన, సర్వ పాప నాశకః, మోక్ష హేతుః | ఇదే సనాతన ధర్మము, సర్వ పాప నాశకము, మోక్షకారణము. |
| నిత్యో అయం ధర్మో బ్రాహ్మణానాం బ్రహ్మచారి గృహి వానప్రస్థ యతీనాం | బ్రాహ్మణులకు, బ్రహ్మచారులకు, గృహస్థులకు, వానప్రస్థులకు, యతులకు ఇదే నిత్య ధర్మము |

### 1.6 భస్మధారణ నిత్య ధర్మము తప్పినచో ప్రాయశ్చిత్తము

| | |
|---|---|
| ఏతత్ అకరణే ప్రత్యవే ఇతి | ఈ భస్మధారణ ధర్మము తప్పినచో దోషము కలుగును, |
| బ్రాహ్మణః అకృత్వా ప్రమాద ఎన ఏతద్ అష్టోత్తర శతం జలమధ్యే స్థిత్వా గాయత్రీం జప్త్వా పోషనేన ఏకేన శుద్ధో భవతి | బ్రాహ్మణుడు పొరపాటున ఈ భస్మధారణ ధర్మము తప్పిన ప్రాయశ్చిత్తముగా నీటి మధ్యలో నిలచి 108 సార్లు గాయత్రీ మంత్రము జపించి ఒక రోజు ఉపవాసము చేయగా శుద్ధుడగును, |
| యతిః భస్మ ధారణం త్యక్త్వా ఏకదా ఉపోష్య ద్వాదశ సహస్ర ప్రణవం జప్త్వా శుద్ధో భవతి | యతి భస్మధారణ ధర్మము తప్పిన ఒక రోజు ఉపవాసము చేసి 1000 సార్లు ఓంకారము జపించినచో శుద్ధుడగును, |
| అన్యథా ఇంద్రో యతీన్ సాలావృకేభ్యః పాతయతి | అట్లు చేయనిచో ఇంద్రుడు యతులను తోడేళ్ళకు పారవేయును (అనగా బుద్ధి ఇంద్రియ విషయములలో దృఢముగా చిక్కుకొనును). |
| భస్మనో యది అభావః తదా నర్యభస్మ దాహనజన్య మన్యతి వా వశ్యమంత్ర పూతం ధార్యం | ఒకవేళ ఈ విధముగా చేసుకున్న భస్మము లేకున్నచో వేరే ఇతర హోమములోని కాల్చబడిన బూడిద తెచ్చుకొని వశ్యమంత్రముచే పవిత్రము చేసుకొని ధరించవలెను. |
| ఏతత్ ప్రాతః ప్రయుంజానో రాత్రి కృతాత్ పాపాత్ పూతో భవతి | ఈ విధంగా భస్మధారణ ప్రాతఃకాలమున చేసినచో అంతకు ముందు రాత్రి చేసిన పాపము నుండి పవిత్రుడగును, |
| స్వర్ణ స్తేయాత్ ప్రముచ్యతే | బంగారము దొంగిలించిన పాపము నుండి విముక్తుడగును, |
| మాధ్యం దినే మాధ్యందినం కృత్వ ఉపస్థానాంతం ధ్యాయమాన ఆదిత్య అభిముఖో అధీయానః | మధ్యాహ్న సమయమునందు మాధ్యాహ్నిక అగ్నిహోత్ర కర్మ నిర్వర్తించి సూర్యునికి అభిముఖుడై ఈ కృతిని ధ్యానించినచో |

| | |
|---|---|
| సురాపానాత్ పూతో భవతి, స్వర్ణ స్తేయాత్ పూతో భవతి, బ్రాహ్మణ వధాత్ పూతో భవతి | సురాపానము చేసిన పాపము నుండి పవిత్రుడగును, బంగారము తస్కరించిన పాపము నుండి పవిత్రుడగును, బ్రాహ్మణహత్యా పాతకమునుండి విముక్తుడగును. |
| గో వధాత్ పూతో భవతి, అశ్వ వధాత్ పూతో భవతి | గోవును చంపిన (లేదా హింసించిన) పాపము నుండి విముక్తుడగును, గుఱ్ఱమును చంపిన (లేదా హింసించిన) పాపము నుండి విముక్తుడగును, |
| గురు వధాత్ పూతో భవతి, మాతృ వధాత్ పూతో భవతి, పితృ వధాత్ పూతో భవతి | గురువును చంపిన (లేదా అవమానించిన) పాపము నుండి విముక్తుడగును, తల్లిని చంపిన (లేదా అవమానించిన) పాపము నుండి విముక్తుడగును, తండ్రిని చంపిన (లేదా అవమానించిన) పాపము నుండి విముక్తుడగును |

**1.7 భస్మధారణ ఫలస్తుతి**

| | |
|---|---|
| త్రికాలం ఏతత్ ప్రయుంజానః సర్వ వేద పారాయణ ఫలం అవాప్నోతి | త్రికాలములందు సామ్యజ్ఞాన భావ సహితంగా భస్మధారణ చేసుకున్నవాడు అన్ని వేదములు పారాయణ చేసిన ఫలము పొందును (ఏలననగా వేదముల యొక్క లక్ష్యము అభేద అద్వైత దృష్టి కలుగచేయటయే కదా!). |
| సర్వ తీర్థ ఫలం అశ్నుతే అనపబ్రువః సర్వం ఆయుః ఇతి విందతే | సర్వతీర్థ ఫలము పొందును, పాపరహితుడై దైవహితమైన దీర్ఘాయువును పొందును, |
| ప్రజాపత్యగ్ం రాయస్పోషం గౌపత్యం ఏవ ఆవర్తయేత్ | ప్రజాపతి స్థితిని, గొప్ప సమృద్ధిని, గోసంపదను పొందును. |
| ఉపనిషదం ఇతి ఆహ! భగవాన్ సదాశివః సాంబః సదాశివః సాంబః | ఇట్లు ఉపనిషత్తుగా భగవంతుడైన సాంబ సదాశివునిచే నిర్దేశింపబడినది. |

# ద్వితీయ అధ్యాయము - జీవులకు భస్మేశ్వరుని ఉపదేశము

### 2.1 మనుష్యుని ప్రధాన కర్తవ్య విషయమై భుసుండుని పరిప్రశ్న

| | |
|---|---|
| అథ భుసుండో జాబాలో మహాదేవగ్ం సాంబం ప్రణమ్య పునః పప్రచ్ఛ - | పిమ్మట జాబాల ఋషి వంశస్థుడైన భుసుండ మహర్షి సాంబ మహాదేవుని నమస్కరించి మరల పరిప్రశ్నించెను - |
| కిం నిత్యం బ్రాహ్మణానాం కర్తవ్యం? | బ్రాహ్మణులకు ఏది నిత్య కర్తవ్యము? |
| యత్ అకరణే ప్రత్యవే ఇతి బ్రాహ్మణః? | దేనిని చేయకున్నచో బ్రాహ్మణునకు దోషము కలుగును? |
| కః పూజనీయః? కో వా ధ్యేయః? | ఎవడు పూజనీయుడు? ఎవడు ధ్యానింపదగినవాడు? |
| కః స్మర్తవ్యః? కథం ధ్యేయః? క్వ స్థాతవ్యం? | ఎవడు గుర్తుంచుకోదగినవాడు? ఏ విధంగా ధ్యానము చేయవలెను? ఎట్లు స్థాపించుకొనవలెను? |
| ఏతత్ బ్రూహి - ఇతి. | ఇదంతా చెప్పుము. |

### 2.2 శివలింగ పూజా సాధనములు

| | |
|---|---|
| సమాస ఏన తగ్ం హ ఉవాచ - | సంగ్రహముగా అతనికి (జాబాలునికి పరమశివుడు) చెప్పెను - |
| ప్రాక్ ఉదయాత్ నిర్వర్త్య శౌచాదికం తతః స్నాయాత్ | ప్రాతఃకాలముననే శౌచాదికము నిర్వర్తించుకొని, తరువాత స్నానముచేసి, |
| మార్జనం రుద్రసూక్తైః, తతః చ హతం వాసః పరిధత్తే | రుద్రసూక్తములు పఠించి మనస్సు నిర్మలము చేసుకొనవలెను, తరువాత కొత్త వస్త్రము ధరించి, |
| పాప్మన్ ఉపహత్యా ఉద్యంతం ఆదిత్యం అభిధ్యాయన్ | పాపములను ప్రక్షాళనము చేయు “ఉద్యంతం ఆదిత్యం అభిధ్యాయన్” అను మంత్రముతో సూర్యుని ధ్యానించి<br><br>[ఉద్యంతం అస్తమయ్యంతం ఆదిత్యన్ అభిధ్యాయన్<br>కుర్వన్ బ్రాహ్మనో సకలం భద్రమస్నుతే<br>అసౌ ఆదిత్యో బ్రహ్మేతి బ్రహ్మైవసన్<br>య ఏవం వేద అసౌ ఆదిత్యో బ్రహ్మః ] |
| ఉద్ధూళితం అఙ్గం కృత్వా యథాస్థానం భస్మనా | భస్మ ధూళిని శరీరాంగములయందు యథాస్థానములలో రాసుకొని |

| | |
|---|---|
| త్రిపుండ్రం శ్వేతేన ఏవ రుద్రాక్షాన్ శ్వేతాన్ బిభృయాన్ ఏవ | తెల్లటి భస్మతో త్రిపుండ్ర నామములు నుదుటయందు పెట్టుకొని, తెల్లటి రుద్రాక్షలు ధరించవలెను. |
| తత్ర సమ్మర్శన్ తథా అన్యే | ఆ స్థానముల విషయమై అన్యాలోచన అవసరంలేదు. |
| మూర్ధ్ని చత్వారింశత్, శిఖాయాం ఏకం త్రయం వా, | తలమీద 40 రుద్రాక్షలు, శిఖలో 1 లేదా 3 రుద్రాక్షలు, |
| శ్రోత్రయోః ద్వాదశ, కంఠే ద్వాత్రింశత్, బాహ్వోః షోడశ షోడశ, | చెవులకు 12 రుద్రాక్షలు, కంఠమునందు 32 రుద్రాక్షలు, రెండు బాహువులకు 16 - 16 చొప్పున , |
| ద్వాదశ ద్వాదశ మణిబంధయోః, షట్ షట్ అంగుష్ఠయోః | రెండు చేతుల మణికట్టులయందు 12 - 12 చొప్పున, రెండు చేతుల బొటన వ్రేలుయందు 6 - 6 రుద్రాక్షలు చొప్పున ధరించి, |
| తతః సంధ్యాం స కుశో అహరహః ఉపాసీత | సంధ్యాకాలమునందు దర్భలతో ప్రతిదినము ఉపాసించవలెను. |
| అగ్నిః జ్యోతిః ఇత్యాదిభిః అగ్నౌ జుహుయాః | "అగ్నిః జ్యోతిః" మొదలైన మంత్రములతో అగ్నియందు హోమము చేసి, |
| శివలింగం త్రిసంధ్యం అభ్యర్చ్య కుశేషు ఆసీనో | శివలింగమును మూడు సంధ్యలలో అర్చించి, దర్భలమీద కూర్చుని, |
| ధ్యాత్వా సాంబం మాం ఏవ, | సాంబుడనైన నన్నే ధ్యానించి, |
| వృషభ ఆరూఢం హిరణ్యబాహుం హిరణ్యవర్ణం హిరణ్యరూపం | ఎద్దు (నంది, అనగా యోగము) పైన కూర్చుండువానిని, హిరణ్యబాహుని, హిరణ్యవర్ణుని, హిరణ్యరూపుని, |
| పశుపాశవిమోచకం పురుషం కృష్ణపింగళం ఊర్ధ్వరేతం | పశుపాశము (జీవత్వ బుద్ధి సంకుచిత్వము) నుండి విమోచకుని, పరమపురుషుని, కృష్ణపింగళుని (జీవులకు మూలాధారమునుండి శక్తిని ప్రసాదించువాని), ఊర్ధ్వరేతుని, |
| విరూపాక్షం విశ్వరూపం సహస్రాక్షగ్ం సహస్రశీర్షగ్ం | విరూపాక్షుని, విశ్వరూపుని, వేలాది కన్నులు కలవాని (అన్ని దృష్టులకు ఆధారమైన దృక్ స్వరూపుని), వేలాది శిరస్సులు కలవాని (అన్ని బుద్ధులకు జనితుని), |
| సహస్రచరణం విశ్వతోబాహుం విశ్వాత్మానం ఏకం అద్వైతం | అనంతమైన పాదములు కలవాని, విశ్వమంతా అనంతమైన చేతులు కలవాని, విశ్వమే తానైనవాని, ఏకుడుని (ఒకేఒక్కడుని), అద్వైతుని (తనకు వేరుగా రెండవది అంటూ లేనివాడిని), |
| నిష్కళం నిష్క్రియగ్ం శాంతగ్ం శివం అక్షరం అవ్యయగ్ం | నిష్కళుడిని, నిష్క్రియుడిని, శాంతుడిని, శివుని, అక్షరుడిని, అవ్యయుడిని, |

| | |
|---|---|
| హరిహర హిరణ్యగర్భ స్రష్టారం అప్రమేయం అనాద్యంతగ్ం | సృష్టి - స్థితి - లయము తానే అయినవాడిని, అప్రమేయుడిని, ఆది అంతము లేనివాడు అయిన ఈశ్వరుని |
| రుద్రసూక్తైః అభిషిచ్య సితేన భస్మనా | రుద్రసూక్తములతో, తెల్లని భస్మతో అభిషేకించి |
| శ్రీఫలదళైః చ త్రిశాఖైః ఆర్ద్రైః అనార్ద్రైః వా ఏవ తత్ర సంస్పర్శః | మఱియు మారేడు ఆకులతో మూడు శాఖలతో పచ్చివైనా ఎండువైనా సరే అవి కలసి ఉండునట్లు |
| తత్ పూజా సాధనం కల్పయేః చ నైవేద్యం | ఆ పూజా సాధనములను మఱియు నైవేద్యమును ఏర్పరచుకొనవలెను. |

**2.3 రుద్ర మంత్రములు**

| | |
|---|---|
| తతః చ ఏకాదశ గుణ రుద్రీ జపనీయ ఏక గుణో అనంతః | తరువాత ఏకాదశ గుణ సంకేత రుద్రులను (మహాదేవ, శివ, మహారుద్ర, శంకర, నీలలోహిత, ఈషణ రుద్ర, విజయ రుద్ర, భీమ రుద్ర, దేవదేవ, భావోద్భవ, ఆదిత్యాత్మక శ్రీరుద్ర) జపిస్తూ ఏక గుణుడు (అద్వైత స్వరూప) అనంతుడను (పరమేశ్వరుడను) భావింపవలెను. |
| షడక్షరో అష్టాక్షరో వా శైవో మంత్రో జపనీయః | షడక్షర (ఆరు అక్షరముల) శైవ మంత్రము లేదా అష్టాక్షర (ఎనిమిది అక్షరముల) శైవ మంత్రము జపించతగినది. |
| 'ఓం' ఇతి అగ్రే వ్యాహరేన్, 'నమ' ఇతి పశ్చాత్, తతః 'శివాయ' ఇతి అక్షరత్రయం | ఓం అని ముందుగా ఉచ్చరిస్తూ, తరువాత నమః అంటూ, తరువాత శివాయ అనే అక్షరత్రయము చెప్పవలెను. "ఓం నమః శివాయ" - ఇదే షడక్షర శైవ మంత్రము. |
| 'ఓం' ఇతి అగ్రే వ్యాహరేన్, 'నమ' ఇతి పశ్చాత్, తతో 'మహాదేవాయ' ఇతి పంచాక్షరాణి | ఓం అని ముందుగా ఉచ్చరిస్తూ, తరువాత నమో అని, తరువాత మహాదేవాయ అనే పంచాక్షరములు చెప్పవలెను. "ఓం నమో మహాదేవాయ" - ఇదే అష్టాక్షర శైవ మంత్రము. |
| న అతః తారకః పరమో మంత్రః | ఇంతకన్నా తరింపచేయు మంత్రము లేదు, |
| తారకః అయం పంచాక్షరః | ఈ పంచాక్షర మంత్రము (సంసారము నుండి) తరింపచేయునది. |
| కః అయం శైవో మనుః శైవః తారకః అయం ఉపదిశ్యతే మనుః | మనుష్యులకు శైవ మూలమంత్రమేది అన్నచో ఈ తారక మంత్రమే ఉపదేశించబడును. |
| అవిముక్తే శైవేభ్యో జీవేభ్యః శైవోః అయం ఏవ మంత్రః తారయతి | అవిముక్త క్షేత్రము (కాశీ) నందు శైవ పరులైన జీవులను ఈ శైవ తారక మంత్రమే ముక్తి కలిగించును. |
| స ఏవ బ్రహ్మ ఉపదేశో. | అదే బ్రహ్మోపదేశము. |

## 2.4 ఈశ్వరుడు తన మూల తత్త్వమును వర్ణించుట

| | |
|---|---|
| బ్రహ్మాసోమః అహం, పవనః సోమః అహం, పవతే సోమః అహం | బ్రహ్మా సోముడను (బ్రహ్మాపదార్థము) నేనే, పవన సోముడను (వాయు తత్త్వము) నేనే, పవిత్ర సోముడను (పవిత్రపఱచు రసస్వరూపము) నేనే, |
| జనితా మతీనాగ్ం సోమః అహం | బుద్ధులను ప్రేరేపించు సోముడను (మూలశక్తిని) నేనే, |
| జనితా పృథివ్యాః సోమః అహం, జనితా అగ్నేః సోమః అహం | పృథివియొక్క తత్త్వమునకు (properties) మూలము నేనే, అగ్నియొక్క తత్త్వమునకు (essence) మూలము నేనే, |
| జనితా సూర్యస్య సోమః అహం, జనితా ఇంద్రస్య సోమః అహం | సూర్యునకు శక్తికారకుడను నేనే, ఇంద్రునకు ప్రేరణకారకుడను నేనే, |
| జనితా ఉత విష్ణోః సోమః అహం ఏవ | విష్ణువుయొక్క వ్యాపక స్థితి తత్త్వమునకు మూలము నేనే, |
| జనితా స యః చంద్రమసో దేవానాం భూర్భువఃస్వః ఆదీనాగ్ం సర్వేషాం లోకానాం చ | చంద్రుని రసతత్త్వమునకు, దేవతలకు, భూః-భువః-సువః మొదలగు అన్ని లోకములకు మూల ఆధారము నేనే, మఱియు |
| విశ్వం భూతం భువనం చిత్రం బహుధా జాతం, జాయమానం చ యత్, సర్వస్య సోమోః అహం ఏవ జనితా | విశ్వమున, భూత (జీవరాసి) రూపమున, భువనమున చిత్రమైన అనేక విధాలుగా జనించినది, పుట్టుచున్నది ఏదైతే ఉన్నదో దానికంతటికీ సోముడు అనబడు నేనే మొదలు. |
| విశ్వాధికో రుద్రో మహర్షిః హిరణ్యగర్భాదీన్ అహం జాయ మానాన్ పశ్యామి | విశ్వాధికుడను (విశ్వమునకు అతీతుడను), రుద్రుడను, మహర్షిని, నేను నా యందు జనించు హిరణ్యగర్భాదులను (సాక్షిగా) చూచుచున్నాను, |
| యో రుద్రో అగ్నౌ, యో అప్సు, య ఓషధీషు | యే రుద్రుడు అగ్ని యందు, నీటి యందు, ఓషధులందు ఉన్నాడో, |
| యో రుద్రో విశ్వా భువనా వివేశ ఏవం ఏవ అహం ఏవ ఆత్మా అంతరాత్మా | యే రుద్రుడు విశ్వ భువనములను వ్యాపించి ఉన్నాడో అది నేనే, నేనే అంతటికీ ఆత్మను అంతరాత్మను, |
| బ్రహ్మాజ్యోతిః యస్మాత్ న మత్తో అన్యత్ పరో అహం ఏవ పరో విశ్వాధికో | నేనే బ్రహ్మాజ్యోతిస్సును, దేనికైతే ఇతరము అనేది లేదో అదే నేను, నేనే పరుడను, విశ్వాధికుడను, |
| మాం ఏవ విదిత్వా అమృతత్వం ఇతి తరతి శోకం | నన్ను తెలుసుకొనుటచేత మాత్రమే అమృతత్త్వము పొంది శోకము నుండి తరించెదరు, |
| మాం ఏవా విదిత్వా సాంసృతికీం రుజం ద్రావయామి | నన్ను తెలుసుకొనుటచేత మాత్రమే సంసారస్రవంతి త్రెంచి దాటవేయుదును. |

| | |
|---|---|
| తస్మాత్ అహగ్ం రుద్రీయః, సర్వేషాం పరమా గతిః సః అహం సర్వాకారః | కావున నేనే రుద్రుడను, సర్వులకు పరమ గతి ఎవ్వరో ఆ సర్వాకారుడను నేనే. |

**2.5 విశ్వేశ్వరుని ఉపదేశము**

| | |
|---|---|
| యతో వా ఇమాని భూతాని జాయంతే, యేన జాతాని జీవంతి | ఎవని యందు ఈ భూతములు (జీవులు) పుట్టుచున్నవో, ఎవని వలన పుట్టినవి జీవించుచున్నవో, |
| యత్ ప్రయంతి అభిసంవిశంతి, తం మాం ఏవ విదిత్వ ఉపాసీత | ఎవని యందు ప్రవేశించి లయము చెందుచున్నవో, ఆ నన్నే తెలుసుకొని ఉపాసించి |
| భూతేభిః దేవేభిః అభీష్టంతో అహం ఏవ | భూతములు, దేవతలు ఈప్సితార్థులగుదురో - అది నేనే! |
| భీషా అస్మాక వాతః పవతే, భీషోదేతి సూర్యః | నా వలన భయము చేతనే వాయువు వీచుచున్నది, నా భయము చేతనే సూర్యుడు, |
| భీషా అస్మాక అగ్నిః చ ఇంద్రః చ | నా భయము చేతనే అగ్ని మఱియు ఇంద్రుడు (తమ ధర్మములు నిర్వర్తిస్తున్నారు), |
| సోమః అత ఏవ యో అహగ్ం సర్వేషాం అధిష్ఠాతా | నేనే సోముడను, కావున సర్వులకు అధిష్ఠాన దేవతను నేనే, |
| సర్వేషాం చ భూతానాం పాలకః సః అహం | సర్వ భూతములకు పాలకుడను కూడా నేనే, |
| పృథివీ సః అహం, ఆపః సః అహం, తేజః సః అహం, వాయుః సః అహం, కాలః సః అహం | పృథివి నేనే, నీరు నేనే, తేజస్సు నేనే, వాయువు నేనే, కాలము నేనే, |
| దిశః సః అహం, ఆత్మా మయి సర్వం ప్రతిష్ఠితం | దిక్కులు నేనే, ఆత్మ నేనే, నా యందే సర్వము ప్రతిష్ఠితమై ఉన్నది. |
| బ్రహ్మ విత్ ఆప్నోతి పరం, | బ్రహ్మమును తెలుసుకున్నవాడు పరమును పొందును, |
| బ్రహ్మ శివో మే అస్తు సదాశివ ఓం! | ఓంకార రూపము (సూచకము) అయిన బ్రహ్మమే తానైన శివుడు నా యందు సదా శుభము చేకూర్చు గాక! |
| అచక్షుః విశ్వతః చక్షు, అకర్ణో విశ్వతః కర్ణ | కన్నులు లేనివాడిని, విశ్వమే కన్నులుగా ఉన్నవాడిని, చెవులు లేనివాడిని, విశ్వమే చెవులుగా కలిగినవాడిని, |
| అపాదో విశ్వతః పాద, అపాణిః విశ్వతః పాణిః | పాదములు లేనివాడిని, విశ్వమే పాదములుగా ఉన్నవాడిని, చేతులు లేనివాడిని, విశ్వమే చేతులుగా ఉన్నవాడిని |
| అహం అశిరా విశ్వతః శిరా | శిరస్సు లేనివాడిని, విశ్వమే శిరస్సుగా ఉన్నవాడిని, |

| | |
|---|---|
| విద్యా మంత్రే ఏక సంశ్రయో, విద్యా రూపో, విద్యా మయో, విశ్వేశ్వరో అహం, అజరో అహం | విద్యా మంత్రములకు (వేదముకు) నేనే ఆశ్రయమును, జ్ఞానరూపుడను, జ్ఞానస్వరూపుడను, విశ్వేశ్వరుడిని నేను, ముసలితనము (మార్పు) చెందనివాడిని, |
| మాం ఏవం విదిత్వా సగ్ంస్మృతి పాశాత్ ప్రముచ్యతే | నన్ను తెలుసుకొనుట మాత్రము చేతనే సంసార పాశములనుండి బాగుగా విముక్తుడగును, |
| తస్మాత్ అహం పశుపాశవిమోచకః | కాబట్టి నేను పశుపాశము (జీవ బుద్ధి సంకుచితత్వము) నుండి విమోచకుడను, |
| పశవః చ మానవాంతం మధ్యవర్తినః చ యుక్త ఆత్మానో యతంతే మాం ఏవ ప్రాప్తుం | పశువుల నుండి మానవుల వఱకు మధ్య ఉన్న జీవరాసులు నియతాత్ములై ప్రయత్నించి నన్నే పొందుదురు, |
| ప్రాప్యంతే మాం న పునః ఆవర్తంతే, న పునః ఆవర్తంతే! | నన్ను పొందిన తరువాత తిరిగి పునరావృత్తి పొందరు, తిరిగి పునరావృత్తి పొందరు! |
| త్రిశూల గాం కాశీం అధి శ్రిత్య త్యక్త ఆసవో అపి మయి ఏవ సంవిశంతి | త్రిశూల సంజ్ఞయగు కాశీలో ఉండి ప్రాణములు వదిలిపెట్టినవారు కూడా నా యందే ప్రవేశింతురు. |
| ప్రజ్వలత్ వహ్నిగ్ం హవిః యథా న యజమానం ఆసాదయతి | యజ్ఞములో ప్రజ్వలించు అగ్నిని పొందిన హవిస్సు మరలా యజ్ఞకర్తను ఎలా పొందదో |
| తథా సంత్యక్త్వా కుణపం న తత్తాదృశం పురాప్రాప్నువంతి | అలా మృతకళేబరము విడిచిన ప్రాణము నాలో లయము చెంది మరల తిరిగి జన్మించదు. |
| ఏష ఏవ ఆదేశ, ఏష ఉపదేశ, ఏష ఏవ పరమో ధర్మః, సత్యాత్ | ఇదే ఆదేశము, ఇదే ఉపదేశము, ఇదే పరమ ధర్మము, ఇది సత్యము, |
| తత్ర కదాచిత్ న ప్రమదితవ్యం తత్రోః ధూళన త్రిపుండ్రాభ్యాం తథా రుద్రాక్షధారణాః తథా మత్ అర్చనాత్ చ | దీనిని ఉపేక్షించరాదు. భస్మ ఉద్ధూలన (చిమ్మటము), త్రిపుండ్రధారణ (మూడు నామములు శరీరాంగములయందు పెట్టుకోవటం), రుద్రాక్షధారణ మఱియు నా అర్చన విస్మరించరాదు, |
| ప్రమాదేన అపి న అంతర్దేవసదనే పురీషం కురయాత్ | పొరపాటున కూడా దేవాలయ అంతరంగ ప్రాంగణమునందు పురీషము విసర్జించరాదు, |
| వ్రతాన్ న ప్రమదితవ్యం, తద్ధి (తత్ హి) తపః, తద్ధి తపః | వ్రతము మరువరాదు, అదే తపస్సు, అదే తపస్సు. |

**2.6 కాశీ వర్ణన**

| | |
|---|---|
| కాశ్యామ ఏవ ముక్తి కామానం న తత్ త్యాజ్యం, న తత్ త్యాజ్యం | ముక్తి పొందగోరువారు కాశీ యందే ఉండి తపస్సు వదలరాదు, తపస్సు వదలరాదు. |
| మోచకో అహం అవిముక్తే నివసతాం, న అవిముక్తాత్ పరం స్థానం, న అవిముక్తాత్ పరం స్థానం, న అవిముక్తాత్ పరం స్థానం | మోక్షార్థులకు నేను కాశీ యందే ఉన్నాను, కాశీ మించి గొప్ప స్థానము లేదు! కాశీ మించి గొప్ప స్థానము లేదు! కాశీ మించి గొప్ప స్థానము లేదు! |
| కాశ్యాం స్థానాని చత్వారి, తేషాం అభ్యర్హితం అంతర్గృహంతః, అపి అవిముక్తం అభ్యర్హితం | కాశీయందు స్థానములు నాలుగు, వాటిలో పూజ్యమైనది అంతర్గృహము, అందులో అవిముక్త స్థానము బహుపూజ్యమైనది. |
| తత్ర స్థానాని పంచ, తత్ మధ్యే శివాగారం అభ్యర్హితం | ఆ అవిముక్తమునందు ఐదు స్థానములు, వాని మధ్యలో శివాలయము ముఖ్యమైనది, |
| తత్ర ప్రాచ్యాం ఐశ్వర్యస్థానం, దక్షిణాయాం విచాలనస్థానం, పశ్చిమాయాం వైరాగ్యస్థానం, ఉత్తరాయాం జ్ఞానస్థానం | అక్కడ తూర్పున ఐశ్వర్యస్థానము, దక్షిణాన విచాలన (లయ) స్థానము, పశ్చిమాన వైరాగ్య స్థానము, ఉత్తరాన జ్ఞానస్థానము, |
| తస్మిన్ యద్ అంతర్ నిర్లిప్తం అవ్యయం అనాది అనంతం అశేష వేద వేదాంత వేద్యం | ఆ శివాలయమునందు ఎవడు అంతరనిర్లిప్తుడు, అవ్యయుడు, అనాది, అనంతుడు, అశేష వేదాంతవేద్యుడు, |
| అనిర్దేశ్యం అనిరుక్తం అప్రచ్యావం అశాస్యం అద్వైతం సర్వాధారం అనాధారం | అనిర్దేశ్యుడు (దేనిచేతనూ సూచింపబడలేనివాడు), అనిరుక్తుడు (వర్ణనాతీతుడు) , అప్రచ్యావుడు (పతనములేనివాడు), అశాస్యుడు (శాసింపబడనివాడు), అద్వైతుడు (తనకు రెండవది లేనివాడు), సర్వాధారుడు (సర్వమునకు తానే ఆధారుడు), అనాధారుడు (అన్యాధారము అవసరం లేనివాడు), |
| అనిరీక్ష్యం, అహరహర్ బ్రహ్మ విష్ణు పురందరాది అమర వర సేవితం మాం ఏవ | అనిరీక్ష్యుడు (దర్శింపలేనివాడు), ప్రతిదినము బ్రహ్మ విష్ణు ఇంద్రాది దేవతలచే సేవించబడువాడు ఎవడో వాడు నేనే, |
| జ్యోతిఃస్వరూపం లింగం మాం ఏవ ఉపాసితవ్యం, తత్ ఏవ ఉపాసితవ్యం | జ్యోతిస్వరూపుడను, లింగస్వరూపుడను అయిన నేనే ఉపాసించదగినవాడను, ఆ లింగము మాత్రమే ఉపాసించతగినది. |
| న ఏవ భాసయంతి తత్ లింగం భానుః చంద్రః అగ్నిః వాయుః | ఆ లింగమును సూర్యుడు కాని, చంద్రుడు కాని, అగ్ని కాని, వాయువు కాని భాసింపచేయలేరు, |

| | |
|---|---|
| స్వప్రకాశం విశ్వేశ్వరాభిధం పాతాళం అధి తిష్ఠతి, తత్ ఏవ అహం | స్వప్రకాశుడు, విశ్వేశ్వర అభిధుడు, పాతాళమునందు (కూడా) అధిష్ఠానుడై ఉండువాడు, వాడే నేను. |
| తత్ర అర్చితో అహగ్ం సాక్షాత్ అర్చితః త్రిశాఖైః బిల్వదళైః దీపైః వాయో అభిసంపూజయేత్ | అక్కడ సాక్షాత్తు నన్నే అర్చించవలెను, మూడు శాఖలున్న మాఱేడు ఆకులతో దీపవాయువులతో నన్నే చక్కగా పూజించి,<br><br>[మాఱేడు ఆకు మూడు శాఖలతో త్రిపుటిని సూచిస్తున్నదని భావన] |
| మన్మనా, మయ్య హితాసు, మయ్య ఏవ అర్పిత అఖిల కర్మా | నాయందే మనస్సు ఉంచి, నన్నే ఏకాగ్రపరచుకొని, నా కొఱకు కర్మలను అర్పించి, |
| భస్మ దిగ్ధ అంగో, రుద్రాక్ష ఆభరణో | శరీరాంగములందు భస్మము ధరించి, రుద్రాక్ష ఆభరణాలు ధరించి, |
| మాం ఏవ సర్వభావేన ప్రసన్నో, మత్ ఏక పూజా నిరతః సంపూజయేత్ | సర్వభావములచే నా యందే ప్రసన్నుడై, నన్నే నిరంతరము అంతరంగములో పూజిస్తే, |
| తత్ అహం అశనామి, తం మోచయామి సంసృతి పాశాత్ | దానిని నేను ఆస్వాదిస్తాను, వానిని సంసార బంధములనుండి విముక్తుడిని చేస్తాను |
| అహరహర్ అభ్యర్చ్య విశ్వేశ్వరం లింగం తత్ర రుద్రసూక్తైః అభిషిచ్య | ప్రతిదినము పూజించి విశ్వేశ్వరుని లింగమును అక్కడ రుద్రసూక్తములతో అభిషేకించి, |
| తత్ ఏవ స్నపనం పయస్త్రిఃపీత్వా మహా పాతకేభ్యో ముచ్యతే | అక్కడే శయనించి, పలుమార్లు అభిషేకజలం త్రాగినచో మహా పాపముల నుండి విముక్తుడగును, న శోకం ఆప్నోతి, ముచ్యతే సంసార బంధనాత్. శోకము పొందడు, సంసార బంధముల నుండి విముక్తుడగును. |

**2.7 ప్రాయశ్చిత్తము**

| | |
|---|---|
| తత్ అనభ్యర్చ్య న అశ్నీయాత్ ఫలం అన్నం అన్యత్ వా, యత్ అశ్నీయాత్ రేతో భక్షీ భవేత్ | శివుని పూజించకుండా ఫలము కాని, అన్నము కాని, మఱి ఏదీ కాని తినకూడదు, ఎవడు (పూజించకుండా) తింటాడో రేతస్సు భక్షించినవాడగును, |
| న ఆపః పిబేత్, యది పిబేత్ పూయపో భవేత్ | (పూజించకుండా) నీరు త్రాగరాదు, త్రాగితే (పుండు నుండి కారు) పస తాగినవాడగును, |
| ప్రమాదేన ఏకదా త్వ అనభ్యర్చ్య మాం, భుక్త్వా భోజయిత్వా | పొరపాటున ఒకసారి నన్ను పూజించకుండా భుజించినా భుజింపచేసినా, |
| కేశాని వాపయిత్వా గవ్యానాం | తలకేశములు క్షవరము చేసుకొని, గోపంచకము త్రాగి, |

| | |
|---|---|
| పఞ్చసంగృహ్యా ఉపోష్య జలే రుద్రస్నానం జపే త్రివారం రుద్ర అనువాకం | ఉపవాసము చేసి, జలముతో రుద్రస్నానము చేసి మూడుసార్లు రుద్రానువాక మంత్రములు జపించి |
| ఆదిత్యం పశ్యన్ అభిధ్యాయన్ స్వకృత కర్మకృత్ రౌద్రైః ఏవ మంత్రైః కుర్యాన్ మార్జనం | సూర్యుని చూచుచూ ధ్యానించి నిత్య కర్మ చేసుకొని రుద్రం మొదలైన మంత్రములతో (మనస్సును) శుభ్రపరచుకొని, |
| తతో భోజయిత్వా బ్రాహ్మనాన్ పూతో భవతి, అన్యథా పరేతో యాతనాం అశ్నుతే | బ్రాహ్మణులచే భుజింపచేసిన పిమ్మట పవిత్రుడగును, లేకున్నచో మరణం తరువాత యాతనలు అనుభవించును. |
| పత్రైః ఫలైః వా అన్యైః వా అభిపూజ్య విశ్వేశ్వరం మాం తతో అశ్నీయాత్ | పత్రములతో ఫలములతో లేక ఇతరములతో విశ్వేశ్వరుడైన నన్ను పూజించి అప్పుడు భుజించవలెను. |
| కాపిలేన పయసాః అభిషిచ్య రుద్రసూక్తేన మాం ఏవ శివలింగరూపిణం బ్రహ్మహత్యాయాః పూతో భవతి | కపిల (గోధుమ వర్ణ) గోవు క్షీరముతో రుద్రసూక్తములతో శివలింగరూపుడైన నన్నే అభిషేకించినచో బ్రహ్మహత్యా పాతకము నుండి విముక్తుడగును. |
| కాపిలేన దధ్నాః అభిషిచ్య సురాపానాత్ పూతో భవతి | కపిలగోవు పెరుగుతో (శివలింగమును) అభిషేకించినచో సురాపానము నుండి విముక్తుడగును. |
| కాపిలేన ఆజ్యేన అభిషిచ్య స్వర్ణ స్తేయాత్ పూతో భవతి | కపిలగోవు నెయ్యితో (శివలింగమును) అభిషేకించినచో బంగారము దొంగిలించిన పాపము నుండి విముక్తుడగును. |
| మాధునా అభిషిచ్య గురుదార గమనాత్ పూతో భవతి | తేనె చేత (శివలింగమును) అభిషేకించినచో గురుపత్ని గమనము నుండి విముక్తుడగును. |
| సితయా శర్కరయా అభిషిచ్య సర్వజీవ వధాత్ పూతో భవతి | తెల్లని చక్కర చేత (శివలింగమును) అభిషేకించినచో సర్వజీవ వధ నుండి విముక్తుడగును. |
| క్షీరాది అభిరేతైః అభిషిచ్య సర్వాన్ అవాప్నోతి కామాన్ | పాలు మొదలైన పూజాసామాగ్రితో (శివలింగమును) పూజించిన (ధర్మ పరమైన) అన్ని కోరికలు తీరును. |
| ఇతి ఏకైకం మహాన్ ప్రస్థశతం మహాన్ ప్రస్థశతమానైః శతైః అభిపూజ్య ముక్తో భవతి సంసార బంధనాత్ | ఈ విధంగా ఒక్కో పూజావస్తువు వందల మహాప్రస్థముల సంఖ్యలలో లేదా వేల సంఖ్యలలో సమకూర్చుకుని (శివలింగమును) పూజించినచో సంసార బంధము నుండి విముక్తుడగును. |

### 2.8 శివలింగ పూజా విధానము, ఫలశృతి

| | |
|---|---|
| మాం ఏవ శివలింగరూపిణం ఆర్ద్రాయం పౌర్ణిమాస్యాం వా అమావాస్యాయాం వా మహావ్యతీపాతే గ్రహణే సంక్రాంతావ | శివలింగరూపుడైన నన్ను ఆర్ద్రానక్షత్రమున పౌర్ణిమనాడు కాని అమావాస్యనాడు కాని, పెద్ద ఉపద్రవములప్పుడు, గ్రహణముల సమయమున, సంక్రాంతి యందు కాని<br><br>[సూర్యుడు ప్రతి మాసికమునకు ఒక రాశిలో ప్రవేశించును, ఆ రోజును సంక్రాంతి అంటారు. ఆ విధంగా ఒక సంవత్సర కాలంలో 12 సంక్రాంతులు ఉంటాయి. ఉదాహరణకు మకర రాశిలో సూర్యుడు ప్రవేశించినప్పుడు అది మకర సంక్రాంతి అంటారు.] |
| అభిషిచ్య తిలైః స తండులైః, స యవైః సంపూజ్య బిల్వదళైః అభ్యర్చ్య | తిలల(నల్ల నువ్వులు)తో, తండులముల(బియ్యము)తో, యవల(అలసందలు/మినుములు)తో చక్కగా పూజించి, మారేడు పత్రములతో అర్చించి, |
| కాపిలే ఆజ్యాన్విత గంధసారధూపైః పరికల్ప్య | కపిల (గోధుమ వర్ణ) గోవుల నెయ్యితో గంధపుచెక్క ధూపముతో ఏర్పాటు చేసుకొని |
| దీపం నైవేద్యం సాజ్యం ఉపాహారం కల్పయిత్వాత్ ఆద్యాత్ పుష్పాంజలిం | దీపము నైవేద్యము వెన్నతో ఉపాహారము కల్పించి పుష్పములతో నమస్కారము చేయవలెను, |
| ఏవం ప్రయతో అభ్యర్చ్య మమ సాయుజ్యం ఇతి | ఈ విధంగా శాస్త్రవిహితుడై పూజించినచో నా సాయుజ్యము పొందును. |
| శతైః మహాప్రస్థైః అఖండలైః తండులైః అభిషిచ్య | వంద మహాప్రస్థముల సంఖ్యలో ఖండితముకాని తండులములతో (బియ్యపు గింజలు) పూజించినచో |
| చంద్రలోక కామాత్ చంద్రలోకం అవాప్నోతి | చంద్రలోకము కోరినచో చంద్రలోకము పొందెదరు, |
| తిలః ఏతావద్భిః అభిషిచ్య వాయులోక కామో వాయులోకం అవాప్నోతి | అదే సంఖ్యలలో తిలలతో (నల్ల నువ్వులుతో) అభిషేకించినచో వాయులోకము కోరినచో వాయులోకము పొందెదరు, |
| మాషః ఏతావద్భిః అభిషిచ్య వరుణలోక కామో వరుణలోకం అవాప్నోతి | అదే సంఖ్యలలో పెసలతో అభిషేకించినచో వరుణలోకము కోరినచో వరుణలోకము పొందెదరు |
| యవైః ఏతావద్భిః అభిషిచ్య సూర్యలోక కామః సూర్యలోకం అవాప్నోతి | అదే సంఖ్యలలో అలసందలు/మినుములు గింజలతో అభిషేకించినచో సూర్యలోకము కోరినచో సూర్యలోకము పొందెదరు |
| ఏతైః ఏతావద్భిః ద్విగుణైః అభిషిచ్య స్వర్గలోక కామః స్వర్గలోకం అవాప్నోతి | వీటికి రెండురెట్లు ఆయా గింజలతో పూజించినచో స్వర్గలోకం పొందగోరువారు స్వర్గలోకం పొందెదరు, |
| ఏతైః ఏతావద్భిః చతుర్గుణైః అభిషిచ్య | వీటికి నాలుగురెట్లు ఆయా గింజలతో పూజించినచో బ్రహ్మలోకం |

| | |
|---|---|
| బ్రహ్మలోక కామో బ్రహ్మలోకం అవాప్నోతి | పొందగోరువారు బ్రహ్మలోకం పొందెదరు, |
| ఏతైః ఏతావద్భిః శతర్గుణైః అభిషిచ్య చతుర్జాలం బ్రహ్మకోశం యత్ మృత్యుః న అవపశ్యతి తమతి ఇతి | వీటికి వందరెట్లు ఆయా గింజలతో పూజించినచో చతుర్జాలమైన (అన్న, ప్రాణ, మనో, విజ్ఞాన-ఆనంద కోశములకు మూలమైన) బ్రహ్మకోశమును, ఎక్కడ మృత్యువు చూడడో అది చేరును |
| యం మత్ లోక కామో మత్ లోకం అవాప్నోతి, న అన్యం మల్లోకాత్ పరం | ఎవడైతే నా లోకమును కోరుకొనునో అతడు నా లోకమును పొందును, నా లోకము కంటే పరమైన లోకము లేదు. |
| యం అవాప్య న శోచతి, న స పునరావర్తతే, న స పునరావర్తతే | అది పొందినచో ఇక విచారించడు, తిరిగి పునరావృత్తి పొందడు, పునరావృత్తి పొందడు. |

**2.9 శివలింగ ఉపాసన, ఫలశృతి**

| | |
|---|---|
| లింగరూపిణం మాం సంపూజ్య చింతయంతి యోగనః, సిద్ధాః సిద్ధిం గతా | లింగరూపుడనైన నన్ను బాగుగా పూజించి యోగులు (నన్నే ధ్యానలక్ష్యముగా) చింతించుచుందురు, సిద్ధులు సిద్ధిని పొందుదురు, |
| యజంతి యజ్వానో, | యాజ్ఞికులు (నన్నే యాగదేవతగా భావించి) యజ్ఞములు చేసెదరు, |
| మాం ఏవ స్తువంతి దేవా స అంగా స ఉపనిషత్ స ఇతిహాసా | దేవతలు, వేదవేదాంగములు, ఉపనిషత్తులు, ఇతిహాసములు నన్నే స్తుతించుచుందురు, |
| న మత్తో అన్యత్, అహం ఏవ సర్వం, మయి సర్వం ప్రతిష్ఠితం, | నాకంటే వేరుగా ఏదీ లేదు, నేనే సర్వము, నా యందే సర్వము ప్రతిష్ఠితమై ఉన్నది, |
| తతః కాశ్యాం ప్రయతైః ఏవా అహం అన్వహం పూజ్యః | అక్కడ కాశీ యందు పుణ్యవ్రతులకు నేనే పూజ్యుడను, |
| తత్ర గణా రౌద్రాననా నానాముఖా నానాశస్త్రధారిణో నానారూపధారా నానాచిహ్నితాస్తే | అక్కడ గణములు రౌద్రముఖులు, నానాముఖులు, నానాశస్త్రధారులు, నానారూపధారులు, నానాగుర్తులు ధరించినవారు, |
| సర్వే భస్మ దిగ్ధాంగా రుద్రాక్ష-ఆభరణాః కృతాంజలయో నిత్యం అభిధ్యాయంతి | వారందరూ భస్మమును శరీరమంతా ధరించి రుద్రాక్ష ఆభరణులై కృతాంజలులై నిత్యము నన్నే ధ్యానించుచున్నారు, |
| తత్ర పూర్వస్యాం దిశి బ్రహ్మ కృతాంజలిః అహర్నిశం మాం ఉపాస్తే | అక్కడ తూర్పు దిక్కున బ్రహ్మ కృతాంజలుడై ప్రతిదినము నన్నే ఉపాసించును |
| దక్షిణస్యాం దిశి విష్ణుః కృత్వైవ మూర్ధాంజలిం మాం ఉపాస్తే | దక్షిణ దిక్కున విష్ణువు శిరస్సు దోసిలి ఒగ్గి నన్నే ఉపాసించును, |

| | |
|---|---|
| ప్రతీచ్యాం ఇంద్రః సః నత అంగ ఉపాస్తే | పశ్చిమ దిక్కున ఇంద్రుడు సాష్టాంగముగా నమస్కరిస్తూ నన్నే ఉపాసించును, |
| ఉదీచ్యాం అగ్నికాయం ఉమ-అనురక్తా హేమ-అంగ-విభూషణా హేమవస్త్రా మాం ఉపాసతే | ఉత్తర దిక్కున అగ్నికాయులు, అంబ ఉపాసకులు, బంగారు విభూషణధారులు, బంగారు వస్త్రధారులు అందరూ నన్నే ఉపాసించును, |
| మాం ఏవ దేవాః చతుర్మూర్తిధరా | నేనే నాలుగు దిక్కుల దేవతా మూర్తి స్వరూపుడను. |
| దక్షిణాయాం దిశి ముక్తిస్థానం తత్ ముక్తి మంటప సంజ్ఞితం | దక్షిణ దిక్కున ముక్తిస్థానమును సూచించు ముక్తిమంటపమున |
| తత్ర అనేక గణాః పాలకాః సాయుధాః పాపఘాతకాః | అక్కడ అనేక గణములు, పాలకులు, సాయుధులు, పాపఘాతకులు, |
| తత్ర ఋషయః శాంభవాః పాశుపతా మహాశైవా | అక్కడ ఋషులు, శాంభవీ ఉపాసకులు, పశుపతి ఉపాసకులు, మహాశైవులు |
| వేదావతగ్ంసం శైవం పంచాక్షరం జపంతః తారకం సప్రణవం మోదమానాః తిష్ఠంతి, | వేదాత్మరూపమైన శైవ పంచాక్షర తారక మంత్రము ఓంకార సహితముగా జపిస్తూ సంతోషముగా ఉందురు, |
| తత్ర ఏకా రత్నవేదికా తత్ర అహం ఆసీనః | అక్కడ ఒక రత్నవేదిక ఉన్నది, దానిపై నేను ఆసీనుడనై ఉన్నాను |

**2.10 కాశీలో ప్రాణములు విడుచువాడు పొందు ఉత్తమ స్థితి**

| | |
|---|---|
| కాశ్యాగ్ం సః త్యక్త్వ కుణపాంశ్చైవానానీయ స్వస్యాంకే సన్నివేశ్య | కాశీ యందు శరీరము విడచి ప్రాణములు వదిలినవారిని నా తొడపై తీసుకొని |
| భసిత రుద్రాక్షభూషితా అనుపః స్పృశ్యం | భస్మ రుద్రాక్ష భూషితులను నీటితో స్పృశించి |
| అభూత ఏతేషాం జన్మ మర్త్యం చ ఏతి తారకగ్ం శైవం మనుం ఉపదిశామి | వీరికి మరల మర్త్య (మృత్యువుతో కూడిన) జన్మ కలుగకుండుగాక అని శైవ తారక మంత్రము ఉపదేశించెదను, |
| తతః తే ముక్తా మాం అనువిశంతి విజ్ఞానమయేన అంగేన, న పునరావర్తంతే | అప్పుడు వారు ముక్తులై విజ్ఞానమయ దేహముతో నాలో ప్రవేశించెదరు, ఇక మరల పునరావృత్తినొందరు (తిరిగి మృత్యు లోకములోకి రారు). |

## 2.11 బ్రహ్మవిద్య అధ్యయన అభ్యాసములు, ఫలశృతి

| | |
|---|---|
| హుత అశన ప్రతిష్ఠగ్ం హవిః ఇవ తత్ర ఏవ ముక్త్యర్థం ఉపదిశ్యతే | హోమాగ్నిలో హుతము చేసిన హవిస్సు వలె అక్కడనే (కాశీ అంతరగృహములో ఉన్న రత్న వేదిక యందే అసీనుడై ఉన్న శివునిచే) ముక్తికొఱకై మంత్రము ఉపదేశించబడును, |
| శైవో అయం మంత్రః పంచాక్షరః తత్ ముక్తిస్థానం, తత ఓంకారరూపం | శైవపరమైన ఈ మంత్రమే పంచాక్షరి, అదే ముక్తిస్థానము, అదే ఓంకారరూపము, |
| తతో మదర్పిత కర్మణాం మదావిష్టచేతసాం మద్రూపతా భవతి, నా అన్యేషాం | ఎవరు నా కొఱకే కర్మలు (మఱియు కర్మఫలాసక్తి) అర్పిస్తారో, నా యందే ఆవేశపూరితమైన మనస్సు కలవారో, వారు నా రూపమే పొందెదరు, మరే ఇతరులు కాదు. |
| ఇయం బ్రహ్మవిద్యే | ఇదే బ్రహ్మవిద్య. |
| అయం బ్రహ్మవిద్యా ముముక్షవః కాశ్యాం ఏవ ఆసీనా వీర్యవంతో విజ్ఞానమయం బ్రహ్మకోశం చతుర్జాలం బ్రహ్మకోశం | ఈ బ్రహ్మజ్ఞానము పొందు ముముక్షువులు కాశీ యందే ఉండినవారై ప్రయత్నశీలురై విజ్ఞానమయమైన బ్రహ్మకోశమును (అనగా) చతుర్జాలమైన (అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ) బ్రహ్మకోశమును |
| యం మృత్యుః న అవపశ్యతి, యం బ్రహ్మ న అవపశ్యతి | దేనిని మృత్యువు చూడదో, దేనిని బ్రహ్మ (హిరణ్యగర్భుడు) చూడలేడో, |
| యం ఇంద్ర అగ్ని న అవపశ్యేతాం, యం వరుణ ఆదయో న అవపశ్యంతి | దేనిని ఇంద్రుడు, అగ్ని చూడలేరో, దేనిని వరుణుడు మొదలగువారు చూడలేరో |
| తం ఏవ తత్ తేజః ప్లుష్ఠవిడ్ భావగ్ం హైమం ఉమాం సంశ్లిష్య | అటువంటి స్థితిని ఏ తేజోపుంజములు హైమావతియైన ఉమ (పార్వతి) యొక్క భావము (హృదయము) కౌగిలించుకొని ఉన్నదో, |
| వసంతం చంద్రకోటి సమప్రభం చంద్రకిరీటగ్ం | వసంతమయమై (ఆహ్లాదకరమై), కోట్లాది చంద్రుల సమానమైన ప్రభతో, చంద్రకిరీటధారియై, |
| సోమ-సూర్య-అగ్ని నయనం భూతిభూషిత విగ్రహం శివం మాం ఏవం అభిధ్యాయంతో ముక్తకిల్బిషా త్యక్తబంధా మయి ఏవ లీనాః భవంతి | చంద్ర సూర్య అగ్ని నేత్రములు కలవాడై (త్రినేత్రుడై), భస్మధార విగ్రహుడైన, శివుడైన నన్నే ఏకాగ్రముగా ధ్యానిస్తూ ఉన్నవారై, పాపము పోగొట్టుకున్నవారై , బంధవిముక్తులై, నా యందే లీనమగుదురు. |

## 2.12 ఈశ్వర విముఖులు పొందు దుర్గతులు

| | |
|---|---|
| యే చ అన్యే కాశ్యాం పురీషకారిణః ప్రతిగ్రహపరాః, త్యక్త భస్మ ధారణాః, త్యక్త రుద్రాక్ష ధారణాః, త్యక్త గ్రహయాగాః, త్యక్త విశ్వేశార్చనాః, త్యక్త పంచాక్షర జపాః | ఇతరులు (శాస్త్ర విహితంగా నివసించువారు), కాశీ యందు పురీషము విసర్జించువారు, వస్తువులను గ్రహించి కూడబెట్టువారు, భస్మధారణ వదిలేసినవారు, రుద్రాక్ష ధారణ వదిలేసినవారు, గ్రహ యాగములు వదిలేసినవారు, విశ్వేశ్వరుని అర్చన విడిచిపెట్టినవారు, పంచాక్షర జపము చేయనివారు, |
| త్యక్త భైరవార్చనా భైరవీం ఘోరాం యాతనాం నానావిధాం కాశ్యాం పరేతా భుక్త్వా తతః శుద్ధా మాం ప్రపద్యంతే చ అంతర్గృహే రేతో మూత్రం వా విసృజంతి తదా తే సించతే పితౄన్ | భైరవార్చన వదిలిపెట్టినవారు నానావిధములైన ఘోరమైన భైరవీ సంబంధిత యాతనలు కాశీ యందు మరణించిన తరువాత అనుభవించి తరువాత శుద్ధులై నన్ను పొందెదరు, మఱియు కాశీ అంతరగృహమున రేతస్సును, మూత్రమును విసర్జించువారు వాటితో పితృతర్పణ చేసినవారగుదురు, |
| తం ఏవ పాపకారిణం మృతం పశ్యన్ నీలలోహితో భైరవః తం పాతయతి అస్త్రమండలే జ్వలజ్జ్వలనకుండేషు అన్యేష్వపి | అటువంటి పాపాత్ముడు చనిపోవటం చూసి నీలలోహితుడైన భైరవుడు అస్త్రమండలమున జ్వలించే కుండలయందు ఇతరములయందు వానిని పారవేస్తాడు, |
| తతః చ అప్రమాదేన నివసేద ప్రమాదేన నివసేత్ కాశ్యాం లింగరూపిణ్యాం | కాబట్టి నిర్లక్ష్యము లేకుండా లింగరూపమైన కాశీ యందు నివసించవలెను. |

| | |
|---|---|
| ఇతి ఉపనిషత్. | ఇలా చెప్పబడినది భస్మ జాబాల ఉపనిషత్తు. |

అథర్వణ వేదాంతర్గత

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

# 26 భస్మ జాబాల ఉపనిషత్

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

## సారాంశ పుష్పమ్

- జబాల మహర్షి వంశస్థుడైన భుసుండ మహర్షి భస్మజ్ఞానము గురించి ఈశ్వరుని పరిప్రశ్నించి తెలుసుకొనుట. భుసుండుడు ఈశ్వరుని స్తుతించుట.

- భస్మము (బూడిద) జీవ-జగత్-ఈశ్వర అభేద దృష్టిని సూచించును. భస్మ విధి వివరించబడినది. అనగా, భౌతికమైన భస్మము తయారు చేసుకొని, శరీరమునందు ధరిస్తూ, దానిని తాత్వికముగా ఎలా భావన చెయ్యాలో చెప్పబడినది.

- బ్రహ్మమును ఉపాసించు మనుష్యుని ప్రధాన కర్తవ్య విషయమై భుసుండుని పరిప్రశ్న - ఏది నిత్య కర్తవ్యము? ఎవడు పూజనీయుడు? ఎవడు ధ్యానింపదగినవాడు? ఎవడు గుర్తుంచుకోదగినవాడు? ఏ విధంగా ధ్యానము చేయవలెను? ఎట్లు స్థాపించుకొనవలెను?

- ఈశ్వరుని లక్షణములు మననము చేయుచూ ప్రతిదినము భస్మధారణ చేయుట మనుష్యుని కర్తవ్యము. కేవలము బాహ్యముగా విభూది ధరించటమే కాక భస్మము సూచించు అభేద జ్ఞానమును హృదయములో ధారణ చేస్తూ సమదృష్టి అలవఱచుకొనుట ప్రధాన కర్తవ్యము. రుద్ర సూక్తములు అర్థభావములతో పఠనము చేస్తూ, ఏకాదశ రుద్ర రూపుడైన శివుని అభిషేకాదులతో ఆరాధించవలెను.

- ఈ రుద్ర మంత్రములు మనుష్యుని సంసార చక్రమునుండి, భవబంధములనుండి తరింపచేయును.
  1) "ఓం నమః శివాయ" - షడక్షర శైవ మంత్రము
  2) "ఓం నమో మహాదేవాయ" - అష్టాక్షర శైవ మంత్రము

- ఈశ్వరుడు తన మూల తత్త్వమును, సర్వాత్మకత్వమును వర్ణించుట. విశ్వేశ్వరుని ఉపదేశము చెప్పబడినది.

- భస్మ ఉద్ధూలన (చిమ్మటము), త్రిపుండ్రధారణ (మూడు నామములు శరీరాంగములయందు పెట్టుకోవటం), రుద్రాక్షధారణ మఱియు ఈశ్వర అర్చన విస్మరించరాదు. అదే తపస్సు.

- కాశీ క్షేత్ర వర్ణన చెప్పబడినది. కాశీలోని అంతరగృహమందున్న అవిముక్త శివాలయమందు తూర్పున ఐశ్వర్యస్థానము, దక్షిణాన విచాలన (లయ) స్థానము, పశ్చిమాన వైరాగ్య స్థానము, ఉత్తరాన జ్ఞానస్థానము కలవు. అక్కడ శివలింగము ప్రతిష్ఠితమై ఉన్నది. అది స్వప్రకాశము.

- విజ్ఞానమయ దేహముతో పునరావృత్తి లేకుండా ఈశ్వరుని చేరుకొను శివలింగ పూజా విధానము చెప్పబడినది.

- ఈశ్వరుని ఉపదేశము - ఎవరు నా కొఱకే కర్మలు (మఱియు కర్మఫలాసక్తి) అర్పిస్తారో, నా యందే ఆవేశపూరితమైన మనస్సు కలవారో, వారు నా రూపమే పొందెదరు, మరే ఇతరులు కాదు. ఇదే బ్రహ్మవిద్య.

---

**భస్మ జాబాల ఉపనిషత్ సమాప్తము**

అథర్వణ వేదాంతర్గత

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

# 27 బృహత్ జాబాల ఉపనిషత్

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

## శ్లోక తాత్పర్య పుష్పమ్

**విషయ సూచిక :**


ఉపనిషత్ పరిచయ శ్లోకము

ఒకటవ బ్రాహ్మణము - జగత్ కార్యకారణ భస్మ జ్ఞానము, భస్మ పంచ నామములు
- 1.1 జగత్‌కు కారణ కార్యములు ఆత్మయే
- 1.2 భస్మ జ్ఞానము కొరకు భుసుండుని ప్రశ్న
- 1.3 భస్మ పంచ నామములు

రెండవ బ్రాహ్మణము - విభూతి తత్త్వము
- 2.1 భస్మ జ్ఞానాగ్ని తత్వము
- 2.2 భస్మ జ్ఞానాగ్నితో భస్మస్నానము
- 2.3 భస్మస్నాన ఫలశృతి

మూడవ బ్రాహ్మణము - విభూతి సేకరణ
- 3.1 గోమయ సేకరణ
- 3.2 గోమూత్ర సేకరణ
- 3.3 అగ్నికార్యము
- 3.4 భస్మ సంప్రోక్షణ
- 3.5 భస్మ స్నానము
- 3.6 భస్మ కల్పము

నాలుగవ బ్రాహ్మణము - భస్మస్నాన విధి, త్రిపుండ్ర విధి
- 4.1 భస్మస్నాన విధి
- 4.2 భస్మస్నాన నిషిద్ధము, ప్రాయశ్చిత్తము
- 4.3 త్రిపుండ్ర విధి
- 4.4 భస్మస్నాన - త్రిపుండ్ర విధులకు స్థానములు, అధిదేవతలు
- 4.5 భస్మస్నాన - త్రిపుండ్ర విధులకు ఫలస్తుతి

ఐదవ బ్రాహ్మణము - భస్మాగ్నులు, త్రిపుండ్ర ధారణ
- 5.1 భస్మాగ్నులు
- 5.2 త్రిపుండ్ర ధారణ - సమ్యక్ దృష్టి అలవరచుకోవటం
- 5.3 భస్మధిక్కార దోషము

- 5.4 భస్మధారణ ఫలస్తుతి

ఆరవ బ్రాహ్మణము - భస్మ ధారణ మహత్తు
- 6.1 కరుణుడు - శుచిస్మిత గాథ
- 6.2 కరుణుడికి శాపము
- 6.3 కరుణుడి శాప విమోచనము
- 6.4 దేవతల కామ వికార దోషము
- 6.5 దేవతల శాప విమోచనము
- 6.6 హరి హరుల సంవాదము
- 6.7 అక్షర పద యోగము, బృహత్ జాబాల తత్త్వ మహిమ

ఏడవ బ్రాహ్మణము - భస్మ జ్యోతిస్సు
- 7.1 త్రిపుండ్ర విధి
- 7.2 భస్మధారణ ఫలం
- 7.3 భస్మస్నాన ఫలం
- 7.4 త్రిపుండ్ర మహాత్మ్యము - ప్రజాపతిచే స్తుతి
- 7.5 త్రిపుండ్ర మహాత్మ్యము - విష్ణువుచే స్తుతి
- 7.6 త్రిపుండ్ర మహాత్మ్యము - కాలాగ్ని రుద్రునిచే స్తుతి
- 7.7 రుద్రాక్ష ధారణ విధి మఱియు ఫలం

ఎనిమిదవ బ్రాహ్మణము - ఈ ఉపనిషత్ అధ్యయనమునకు ఫలస్తుతి
- 8.1 ఫలస్తుతి


# ఉపనిషత్ పరిచయ శ్లోకము

| | |
|---|---|
| యద్ జ్ఞానాగ్నిః స్వ అతిరిక్త అస్తితా<br>భ్రమం భస్మకరోతి తత్ | ఏ జ్ఞానాగ్ని అయితే స్వస్వరూపము కంటే వేరుగా ఏదో (జగత్)<br>ఉనికి ఉన్నది అనే భ్రమను భస్మము చేయునో అది |
| బృహత్ జాబాల నిగమశిరో వేద్యం<br>అహం మహః | బృహత్ జాబాల ఉపనిషత్తుచే తెలియబడుచున్నదో ఆ<br>మహత్తర జ్ఞానము నేనే. |

# ఒకటవ బ్రాహ్మణము - జగత్ కార్యకారణ భస్మ జ్ఞానము, భస్మ పంచ నామములు

### 1.1 జగత్‌కు కారణ కార్యములు ఆత్మయే

| | |
|---|---|
| ఓం. ఆపోవా ఇదం అసత్ సలిలం ఏవ | ఓం (సత్ చిత్ ఆనంద స్వరూపమైన) పరమాత్మయే ఏకమై అఖండమై ఉండెను, ఈ అసత్ రూపమైన జగత్ పరమాత్మ యందు నిశ్చలమైన నీరే అయి ఉండెను.<br><br>[అనగా స్వతః సిద్ధత లేని జగత్తు నీరు వలె నామ రూప భేదరహితముగా అవ్యక్తముగా స్వతః సిద్ధుడైన పరమాత్మయందే పరమాత్మయై ఉండెను.] |
| స ప్రజాపతిః ఏకః పుష్కరపర్ణే సమభవత్ | ఆ నీటిలో ప్రజాపతి ఒక్కడు తామరాకుయందు ప్రకటితమై ఉండెను.<br><br>[అనగా ఏ విధముగా ఐతే నీటి పైన ఉన్న తామరాకు యొక్క కాండము నీటి లోతులలో ఉండునో అట్లే మొట్టమొదటి ప్రజాపతి మూలము పరమాత్మ యందే ఉన్నది. అనగా పరమాత్మయే ప్రజాపతిగా అయి ఉండెను.] |
| తస్య అంతర్మనసి కామః సమవర్తత, ఇదగ్ం సృజేయం ఇతి | ఆ ప్రజాపతి యొక్క అంతరహృదయమునందు కామము ఉదయించెను, ఈ విధముగా (తనను తాను ప్రజా రూపముగా) సృజింపచేసుకొనెదను అని.<br><br>[అనగా పరమాత్మయే ప్రజాపతి సంకల్పమై ప్రజలుగా తానే అయ్యెను. భేదరహితత్వము నందు కల్పిత భేదత్వమే కామము.] |
| తస్మాత్ యత్ పురుషో మనసా అభిగచ్ఛతి, తత్ వాచా వదతి, తత్ కర్మణా కరోతి | కావున ప్రజాపతిలో (హిరణ్యగర్భునిలో) కల్పిత విభాగమైన జీవుడు కూడా అప్రతిఘటమైన కామముచే ఏ విధంగా మనస్సులో ప్రేరేపితుడగునో, అదే వాక్కుతో చెప్పును, అదే కర్మతో చెయ్యును.<br><br>[అనగా ప్రతి జీవుని యొక్క వాక్కుకు మఱియు కర్మకు పరమాత్మ ఆధార కామరూపేణ ప్రజాపతియే ప్రేరణ.] |

| | |
|---|---|
| | (*భగవద్గీత[3–15]* - కర్మ బ్రహ్మోద్భవం విద్ధి! బ్రహ్మాక్షర సముద్భవం!) |
| తత్ ఏష అభి-అనూక్తా | ఇది ఈ విధంగా (ఋగ్వేద శృతులలో) చెప్పబడినది |
| కామః తత్ అగ్రే సమవర్తత అధి, మనసో రేతః ప్రథమం యద్ ఆసీత్ | దానికి (జగత్ కు) ముందు కామము మొట్టమొదటగా (ప్రజాపతి యందు) ఏర్పడును, అదే (జీవుని) మనస్సునందు సంకల్పరూపముగా ప్రథమముగా చిగురించును |
| సతో బంధుం అసతి నిరవిందన్ హృది ప్రతీష్యా కవయో మనీషా ఇతి | మనస్సులో ఉదయించే కామమునకు ఆధారము ఏదని తమ హృదయములో పరిశోధించి అసత్(జగత్)కు సత్తునకు సంబంధమును దర్శించినవారు విజ్ఞానులు అని |
| ఉప ఏనం తత్ ఉపనమతి, యత్ కామో భవతి, య ఏవం వేద | ఎవరైతే పరిశీలనగా కామమును అనుసరించి దాని మూలమునకు దగ్గరగా వెళ్లెదరో, ఆ కామమే తాము అగుదురు, వారే దానిని తెలుసుకున్నవారు.<br><br>[అనగా భేద దృష్టికి కారణమైన కామమునకు మూలము అభేద తత్త్వమైన పరమాత్మయే తామని తెలుసుకొని స్తిమితం చెందుదురు.] |

**1.2 భస్మ జ్ఞానము కొరకు భుసుండుని ప్రశ్న**

| | |
|---|---|
| స తపో అతప్యత, స తపః తప్త్వా, స ఏతం భుసుండం కాలాగ్నిరుద్రం అగమత్ ఆగత్య | (జాబాలడు, అనగా జబాల మహర్షి వంశస్థుడు - భుసుండ నామధేయుడు) అతడు తపస్సును (జగత్ కారణమును) తపించెను (అన్వేషించెను). అతడు తపస్సు చేసిన తరువాత, ఆ (తపోఫలితంగా) భుసుండుడు కాలాగ్ని రుద్రుని వద్దకు చేరి, |
| భో విభూతేః మహాత్మ్యం బ్రూహి ఇతి, తథా ఇతి ప్రతి అవోచత్ | ఓ మహానుభావా! (అభేద జ్ఞానమును సూచించు) విభూతి యొక్క మహత్యము చెప్పుము అనగా అట్లే అని బదులు చెప్పెను |
| భో భుసండ, వక్ష్యమాణం కిమితి? | [కాలాగ్ని రుద్రుడు -] ఓ భుసుండా, దేనిని గురించి వివరించవలెను? |
| విభూతి రుద్రాక్షయోః మహాత్మ్యం బభాణ ఇతి | [భుసుండుడు -] విభూతి మఱియు రుద్రాక్షల మహత్యము చెప్పుము అనెను |
| ఆద అవ ఏవ పైప్పలాదేన సహ ఉక్తం ఇతి తత్ ఫలశ్రుతిః, తస్య ఊర్ధ్వం కిం వదామి? ఇతి | [కాలాగ్ని రుద్రుడు -] ఇది ఇంతకుముందే పైప్పలాదునిచే (పిప్పలాద ఋషి వంశస్థుడు లేక శిష్యునిచే) ఫలశృతితో సహా చెప్పబడినది, దానికి మించి ఏమి చెప్పుదును? |

| | |
|---|---|
| బృహత్ జాబాల అభిధాం ముక్తిశ్రుతిం మమ ఉపదేశం కురుష్వ ఇతి | [భుసుండుడు -] బృహత్ జాబాలం అనబడు ముక్తిని కలుగచేయు శృతిని దయ ఉంచి నాకు ఉపదేశము చేయుము, అనెను. |
| ఓం తథా ఇతి | [కాలాగ్ని రుద్రుడు -] ఓం, అట్లు అగు గాక, అనెను. |

**1.3 భస్మ పంచ నామములు**

| | |
|---|---|
| సద్యోజాతాత్ పృథివీ, తస్యాః స్యాత్ నివృత్తిః, తస్యాః కపిలవర్ణా నందా, తత్ గోమయేన విభూతిః జాతా | (ఈశ్వరుని పంచముఖములలో ఒకటైన) సద్యోజాతము (ఇచ్ఛాశక్తి) వలన పృథివి, దాని నుండి నివృత్తి, దాని నుండి నంద అను గోధుమరంగు ఆవు, దాని గోమయము నుండి విభూతి పుట్టినది. |
| వామదేవాత్ ఉదకం, తస్మాత్ ప్రతిష్ఠా, తస్యాః కృష్ణవర్ణా భద్రా, తత్ గోమయేన భసితం జాతం | (ఈశ్వరుని పంచముఖములలో ఒకటైన) వామదేవుని నుండి జలము, దాని నుండి ప్రతిష్ఠ (స్థితి లక్షణము), దాని నుండి భద్ర అను నలుపు (బాగా నీలపు) రంగు ఆవు, దాని గోమయము నుండి భసితం పుట్టినది. |
| అఘోరాత్ వహ్నిః, తస్మాత్ విద్యా, తస్యా రక్తవర్ణా సురభిః, తత్ గోమయేన భస్మ జాతం | (ఈశ్వరుని పంచముఖములలో ఒకటైన) అఘోరము నుండి అగ్ని, దాని నుండి విద్య, దాని నుండి సురభి అను ఎఱుపు రంగు ఆవు, దాని గోమయము నుండి భస్మ పుట్టినది. |
| తత్ పురుషాత్ వాయుః, తస్మాత్ శాంతిః, తస్యాః శ్వేతవర్ణా సుశిలా, తస్యా గోమయేన క్షారం జాతం | (ఈశ్వరుని పంచముఖములలో ఒకటైన) తత్పురుష నుండి వాయువు, దాని నుండి శాంతి, దాని నుండి సుశిల అను తెలుపు రంగు ఆవు, దాని గోమయము నుండి క్షారము పుట్టినది. |
| ఈశానాత్ ఆకాశం, తస్మాత్ శాంతి అతీతా, తస్యాః చిత్రవర్ణా సుమనా, తత్ గోమయేన రక్షా జాతా | (ఈశ్వరుని పంచముఖములలో ఒకటైన) ఈశాన నుండి ఆకాశము, దాని నుండి శాంతి అతీతము, దాని నుండి సుమన అను చిత్రమైన రంగులుగల ఆవు, దాని గోమయము నుండి రక్ష పుట్టినది. |
| విభూతిః భసితం భస్మ క్షారం రక్ష ఇతి భస్మనో భవంతి పంచనామాని | విభూతి, భసితం, భస్మ, క్షారం, రక్ష అని భస్మమునకు ఐదు నామములు కలవు. |
| పంచభిః నామభిః భృశం - | ఆ ఐదు నామములకు ఉన్న విశేషార్థములు ఏమనగా - |
| ఐశ్వర్య కారణాత్ భూతిః | ఐశ్వర్యము కలుగచేయు కారణము చేత భూతి (విభూతి) అని, |
| భస్మ సర్వ అఘ భక్షణాత్ | సర్వ పాపములను నశింపచేయునది కావున భస్మ అని, |
| భాసనాత్ భసితం | భాసించునది (జ్ఞానము ప్రసాదించునది) కనుక భసితం అని, |
| క్షారణాత్ ఆపదాం క్షారం | ఆపదలను తొలగించునది కావున క్షారము అని, |

| | |
|---|---|
| భూత ప్రేత పిశాచ బ్రహ్మరాక్షస అపస్మార భవ భీతిభ్యః అభిరక్షణాత్ రక్ష ఇతి | భూత ప్రేత పిశాచ బ్రహ్మరాక్షస అపస్మార (వ్యాధి) మఱియు జనన మరణ సంసార దుఃఖకారణమైన భవ రోగము నుండి రక్షించునది కనుక రక్ష అని (భస్మమునకు ఈ ఐదు నామములు వచ్చినవి). |

# <u>రెండవ బ్రాహ్మణము</u> - విభూతి తత్త్వము

[<u>Note:</u> *భస్మ అనగా ఏకత్వము. భస్మ జ్ఞానము, అనగా సమ్యక్ దృష్టి సాధించుకొనుటకు తెలుసుకోవలసినది, అదే ఇక్కడ చెప్పబడుచున్నది.*]

**2.1 భస్మ జ్ఞానాగ్ని తత్వము**

| | |
|---|---|
| అథ భుసుండః కాలాగ్ని రుద్రం అగ్నీ సోమాత్మకం భస్మస్నాన విధిం పప్రచ్ఛ | అటు పిమ్మట భుసుండుడు కాలాగ్ని రుద్రుని అగ్నీ సోమాత్మకమైన భస్మ స్నాన విధిని గురించి పరిప్రశ్నించెను. |
| అగ్నిః యథా ఏకో భువనం ప్రవిష్టో రూపం రూపం ప్రతిరూపో బభూవ, ఏకం భస్మ సర్వ భూత అంతరాత్మా రూపం రూపం ప్రతిరూపో బహిః చ | [కాలాగ్ని రుద్రుడు -] ఏ విధంగా ఒకే అగ్ని భువనములో ప్రవేశించి ఏయే వస్తువులను ఆశ్రయించునో ఆయా వస్తువల రూపములే పొందునట్లు, ఒకే భస్మ (జ్ఞానము) సర్వ భూతముల అంతరాత్మయై అయా భూతముల రూపమును బాహ్యమున కూడా పొందినది. |
| అగ్నీ సోమాత్మకం విశ్వం ఇతి అగ్నిః ఆచక్షతే | అగ్నీసోమాత్మకము (Heat & Cold Combinations), విశ్వమయము ఈ (భస్మ జ్ఞాన) అగ్ని అని చెప్పబడెను |
| రౌద్రీ ఘోరా యా తైజసీ తనూః | రుద్ర సంబంధమైనది, ఘోరమైనదియగు ఆ అగ్ని తేజోవంతమైన దేహము కలవాడు |
| సోమః శక్తి అమృతమయః, శక్తికరీ తనూః | (భస్మ జ్ఞాన) అగ్నియే సోముడు, శక్తి, అమృతమయుడు, శక్తిని ప్రసాదించు తనువు కలిగినవాడు |
| అమృతం యత్ ప్రతిష్ఠా, సా తేజో విద్యాకలా స్వయం | ఆ అగ్ని యొక్క ప్రతిష్ఠ అమృతము, స్వయముగా విద్యా కళామయ తేజోరూపము |
| స్థూలసూక్ష్మేషు భూతేషు స ఏవ రస తేజసీ | స్థూల సూక్ష్మ భూతముల యందు రసము, తేజము ఆ అగ్నియే! |
| ద్వివిధా తేజసో వృత్తిః సూర్యాత్మా చ అనలాత్మికా | ఆ తేజస్సు యొక్క వృత్తి రెండు విధములు - సూర్యాత్మ మఱియు అనలాత్మ. |

| | |
|---|---|
| తథా ఏవ రసః శక్తిః చ, సోమాత్మా చ అనలాత్మికా, వైద్యుదాదిమయం తేజో మధురాదిమయో రసః | అట్లే, ఆ భస్మ జ్ఞానాగ్నియే రసము మఱియు శక్తియు (తేజస్సు). సోమాత్మకము మఱియు అనలాత్మకము, విద్ద్యుల్లతామయము తేజస్సు, మధురమయము రసము |
| తేజోరసవిభేదైః తు వృత్తం ఏతత్ చర అచరం | తేజస్సు మఱియు రస విభేదముల (Combinations and Variations) జీవన చక్రమే ఈ చర-అచరమంతయూ అయిఉన్నది |
| అగ్నేః అమృత నిష్పత్తిః అమృతేన అగ్నిః ఏధతే | (భస్మ జ్ఞాన) అగ్నినుండి అమృతము పుట్టినది, అమృతము వలన అగ్ని ప్రాభవము వృద్ధిచెందుచున్నది |
| అత ఏవ హవిః క్లప్తం అగ్నీ సోమాత్మకం జగత్ | అందుచేతనే హవిస్సుతో నిండినదై ఉన్నది ఈ అగ్నిసోమాత్మకమైన జగత్తు! |
| ఊర్ధ్వ శక్తిమయః సోమ అధో శక్తిమయో అనలః | ఊర్ధ్వశక్తిమయుడు సోముడు, అధోశక్తిమయుడు అనలుడు |
| తాభ్యాం సంపుటితః తస్మాత్ శశ్వత్ విశ్వం ఇదం జగత్ | కావున ఈ జగత్తు వారిద్దరి (సోముడు, అనలుడు) కలయికయై విశ్వవ్యాప్తమై ఉన్నది |
| అగ్నేః ఊర్ధ్వం భవతీ ఏషా యావత్ సౌమ్యం పరా అమృతం | వ్యాపకమైన అగ్నికి ఊర్ధ్వముగా ఈ సౌమ్యమైన (సోమ సంబంధితమైన) పరా అమృతము ఉన్నది |
| యావత్ అగ్ని ఆత్మకం సౌమ్యం అమృతం విసృజతీ అధః | వ్యాపకమైన అగ్నికి ఆత్మకమైన సౌమ్యమైన అమృతము క్రిందకు విడువబడుచున్నది |
| అత ఏవ హి కాలాగ్నిః అధస్తాత్ శక్తిః ఊర్ధ్వగా | అందుచేతనే కాలాగ్ని (అనలాత్మకము) క్రిందకు, శక్తి (సోమాత్మకము) పైకి ఉన్నవి |
| యావత్ ఆదహనః చ ఊర్ధ్వం అధస్తాత్ పావనం భవేత్ | మొత్తము దహన శక్తి పైకి, పావన శక్తి క్రిందకు ఉన్నవి |
| ఆధారశక్త్యా అవధృతః కాలాగ్నిః అయం ఊర్ధ్వగః, తథా ఏవ నిమ్నగః సోమః శివఃశక్తి పదాస్పదః | ఇంద్రియశక్తికి ఆధారమైన క్రిందనున్న ఈ కాలాగ్ని (అనలుడు) ఊర్ధ్వముఖముగా ఉన్నాడు, అలాగే శివశక్తుల స్థానమునున్న పైనున్న సోముడు అధోముఖముగా ఉన్నాడు,<br><br>[అనగా అనలుడు (కాలాగ్ని) ఇంద్రియములకు మూల బల రూపముగా, వ్యక్తముగా బాహ్యముఖముగా ఉన్నాడు మఱియు శివశక్త్యాత్మకమైన సోముడు అవ్యక్తుడై అంతర్ముఖముగా ఉన్నాడు] |

| | |
|---|---|
| శివః చ ఊర్ధ్వమయః శక్తిః, ఊర్ధ్వశక్తిమయః శివః | శివుడే ఊర్ధ్వమయుడైన శక్తి, ఊర్ధ్వశక్తిమయుడే శివుడు, |
| తత్ ఇత్థం శివశక్తిభ్యాం న అవ్యాప్తం ఇహ కించన | ఈ విధముగా ఆ శివశక్తులచే వ్యాప్తముకానిది జగత్తు యందు ఏదీ లేదు. |
| అసకృత్ చ అగ్నినా దగ్ధం జగత్ తత్ భస్మసాత్ కృతం | అనేకసార్లు ఈ జగత్ అగ్నిచే దగ్ధము అయి ఆ భస్మముగా చేయబడినది.<br><br>[అనగా ఏ అవ్యక్త చిదాత్మయందు అనేకమార్లు అనేక జగత్తులు వ్యక్తమై లయమవుచున్నవో ఆ జ్ఞానాత్మయే భస్మ.] |
| అగ్నేః వీర్యం ఇదం ప్రాహుః తత్ వీర్యం భస్మ యత్ తతః | (జ్ఞాన) అగ్ని యొక్క వీర్యమే ఇది అని ప్రాజ్ఞులు చెప్పుదురు, ఆ వీర్యమే భస్మగా అయినది |

### 2.2 భస్మ జ్ఞానాగ్నితో భస్మస్నానము

| | |
|---|---|
| యః చ ఇత్థం భస్మ సద్భావం జ్ఞాత్వా అభిస్నాతి భస్మనా అగ్నిః ఇతి ఆదిభిః మంత్రైః దగ్ధపాపః సః ఉచ్యతే | ఎవరైతే ఈ విధంగా భస్మ యొక్క తత్వము తెలుసుకొని “అగ్నిః ఇతి” మొదలైన మంత్రములతో భస్మచే స్నానము చేయుదురో వారు పాపము దగ్ధము చేసుకున్నవారగుదురు అని చెప్పబడెను |
| అగ్నేః వీర్యం చ తత్ భస్మ సోమేన అప్లావితం పునః | అగ్ని యొక్క వీర్యమైన ఈ భస్మము మరలా సోమునిచే తడుపబడినది (ఆత్మానుభవముచే శాంతింపబడినది). |

### 2.3 భస్మస్నాన ఫలశృతి

| | |
|---|---|
| అయోగయుక్త్యా ప్రకృతేః అధికారాయ కల్పతే | యోగయుక్తిలేనిచో ప్రకృతి అధికారములో కట్టుబడెదరు, |
| యోగయుక్త్యాతు తత్ భస్మ ప్లావ్యమానం సమంతతః | యోగయుక్తిచే ఆ భస్మతో శరీరమంతటా చక్కగా తడుపబడగా |
| శాక్తేన అమృతవర్షేణ హి అధికారాత్ నివర్తతే | భస్మ శక్తి యొక్క అమృతవర్షముతో (ప్రకృతి) అధికారమునుండి విడిపడుదురు |
| అతో మృత్యుంజయాయ ఇత్థం అమృతప్లావనం సతాం | దీనితో మృత్యువును జయించుటకు ఈ విధముగా (భస్మ) అమృతముతో తడుపుట సత్పురుషులచే చెప్పబడినది |
| శివశక్తి అమృతస్పర్శే లబ్ధ ఏవ కుతో మృతిః? | శివశక్తి కలయికలో అమృతస్పర్శ పొందినవారికి మృత్యువు ఎట్లు కలుగును? |

| | |
|---|---|
| యో వేద గహనం గుహ్యం పావనం చ తత ఉదితం | ఎవరైతే అత్యంత సూక్ష్మము, రహస్యము, పవిత్రము అయిన ఈ విషయము తెలుసుకుందురో |
| అగ్నీ సోమ పుటం కృత్వా న స భూయో అభిజాయతే | వారు అగ్నీ సోమ పుటము చేసి మరలా పునరావృత్తి పొందరు, |
| శివాగ్నినా తనుం దగ్ధ్వా శక్తి సోమ అమృతేన యః ప్లావయేత్ యోగమార్గేణ | శివాగ్నిచే తనువును దగ్ధం చేసి శక్తి సోమ అమృతముతో యోగమార్గముచే ఎవరు తడుపబడుదురో,<br><br>అనగా జ్ఞానదృష్టితో ఈ శరీరమును (జీవుడును) శివశక్తిమయముగా అర్థము చేసుకొనెదరో, |
| సః అమృతత్వాయ కల్పతే, సః అమృతత్వాయ కల్పతే | వారు అమృతత్వము పొందెదరు, వారు అమృతత్వము పొందెదరు. |

# మూడవ బ్రాహ్మణము - విభూతి సేకరణ

### 3.1 గోమయ సేకరణ

| | |
|---|---|
| అథ భుసుండః కాలాగ్ని రుద్రం విభూతియోగం అనుబ్రూహి ఇతి హ ఉవాచ | అటు పిమ్మట భుసుండుడు కాలాగ్ని రుద్రుని విభూతియోగము (విభూతిని ఏ విధంగా సేకరించవలెను) గురించి దయతో చెప్పుము అని అడుగగా, ఆ రుద్రుడు చెప్పసాగెను, |
| వికట అంగాం ఉన్మత్తాం మహాఖిలాం మలినాం అశివ ఆది చిహ్న అన్వితాం | అవయవములు వికటించినవి, మతి చెలించినవి, బహు చెడ్డవి, మలినమైనవి, అపశకునములు సూచించే చిహ్నములు కలవి, |
| న పునఃధేనుం కృశాంగాం వత్సహీనాం అశాంతాం అదుగ్ధదోహినీం | పాలు ఇవ్వటం ఆపేసినవి, బలహీనమైన అవయవములు కలవి, దూడ సంతానము లేనివి, శాంతము లేకున్నవి, పాలు పితకబడలేనివి, |
| నిరింద్రియాం జగ్ధతృణాం కేశ చేల అస్థి భక్షిణీం | అవయవలోపము కలిగినవి, గడ్డి నమలలేక వదిలివేసినవి, వెంట్రుకలు బట్టలు ఎముకలు తినునవి, |
| సంధినీం నవ ప్రసూతాం రోగార్తాం - గాం విహాయ | అకాలముగా పాలు పితకబడినవి, క్రొత్తగా ఈనినవి, రోగములతో బాధపడుచున్నవి - ఇటువంటి ఆవులను అన్నీ వదిలిపెట్టి, |
| ప్రశస్త గోమయం ఆహరేత్ గోమయం ఖస్థం గ్రాహ్యం | ప్రశస్తమైన ఆవు యొక్క గోమయము పేడ వేయుచుండగా గ్రహించవలెను, |

| | |
|---|---|
| శుభేస్థానే వా పతితం అపరిత్యజ్యాత ఊర్ధ్వం మర్దయేత్ | లేదా మంచి ప్రదేశములందు పడిన గోమయము తీసుకొని క్రిందపెట్టకుండా పైన మర్దించవలెను, |
| గవ్యేన గోమయ గ్రహణం కపిలా వా ధవళా వా అలాభే తత్ అన్యా గౌః స్యాద్ దోషవర్జితా | గోవు యొక్క గోమయము గ్రహించునప్పుడు అది కపిల (గోధుమ రంగు) ఆవు కాని తెల్ల ఆవు కాని, అవి దొరకనిచో మరేదైనా దోషములులేని ఆవు కాని చూసుకొనవలెను, |
| కపిలా గోః భస్మోక్తం లబ్ధ గోభస్మనాచేత్ అన్య గోక్షారం యత్ర క్వ అపి స్థితం చ యత్ తత్ న హి ధార్యం | కపిలగోవు యొక్క గోమయము లభించినచో శ్రేష్ఠము, అట్లని ఎక్కడో ఎప్పుడో విడిచిన పేడను తెచ్చుకొని ధరింపరాదు, |
| సంస్కారసహితం ధార్యం, తత్ర ఏతే శ్లోకా భవంతి | సంస్కారము చేసిన గోమయమునే ధరించవలెను, అందుకు శ్లోకములు ఉన్నవి. |
| విద్యా శక్తిః సమస్తానాం శక్తిః ఇతి అభిధీయతే | విద్యా శక్తి అందరికీ (నిజమైన) శక్తి అని ప్రకటించబడెను, |
| గుణత్రయ ఆశ్రయా విద్యా సా విద్యా చ తత్ ఆశ్రయా | త్రిగుణములు (సత్త్వ, రజో, తమో గుణములు) విద్యను ఆశ్రయించినవి, ఆ విద్య త్రిగుణములను ఆశ్రయించినది, |
| గుణ త్రయం ఇదం ధేనుః విద్యాభూత్ గోమయం శుభం మూత్రం చ | త్రిగుణములు ఈ గో (భస్మ) విద్యా స్వరూపము, కావున గోమయము మఱియు గోమూత్రము శుభప్రదము, |
| ఉపనిషత్ ప్రోక్తం కుర్యాత్ భస్మ తతః పరం | ఈ విధముగా ఉపనిషత్తుచే చెప్పబడెను (అని అర్థం చేసుకొని), అటు పిమ్మట భస్మ తయారు చేసుకొనవలెను |
| వత్సః తు స్మృతయః చ అస్య తత్ సంభూతంతు గోమయం | దీని (ఉపనిషత్తుతో సామ్యరూపమైన గోవు) యొక్క దూడలే స్మృతులు, దాని నుండి ప్రభవించినదే గోమయము. |

### 3.2 గోమూత్ర సేకరణ

| | |
|---|---|
| ఆగావ ఇతి మంత్రేణ ధేనుం తత్ర అభిమంత్రయేత్ | ఆగావ అనే మంత్రముతో ధేనువును అభిమంత్రించవలెను |
| గావో భగో గావ ఇతి ప్రాశయేత్ తర్పణం జలం | గావో భగో గావ అనే మంత్రముతో తినిపిస్తూ జలము తర్పణము చేయవలెను |
| ఉపోష్య చ చతుర్దశ్యాం శుక్లే కృష్ణే అథవా వ్రతీ | శుక్ల లేదా కృష్ణ పక్ష చతుర్దశినాడు ఉపవాసము చేసి వ్రతము చేయవలెను |
| పరేద్యుః ప్రాతః ఉత్థాయ శుచిః భూత్వా సమాహితః | తరువాత రోజు ప్రాతఃకాలముననే లేచి శుచి చేసుకొని ప్రసన్నమనస్సుతో |

| | |
|---|---|
| కృతస్నానో ధౌతవస్త్రః పయోర్థం చ సృజేత్ చ గాం | స్నానము చేసి శుభ్రమైన వస్త్రము ధరించి పాలు కొఱకు ఆవును సిద్ధంచేసుకొని |
| ఉత్థాప్య గాం ప్రయత్నేన గాయత్ర్యా మూత్రం ఆహరేత్ | ప్రయత్నముతో గోవును పైకి లేపి గాయత్రీ మంత్రము చెప్పుకుంటూ గోమూత్రమును (ఏదైన పాత్రలో) గ్రహించవలెను |

Reference NOTE: ఈ ఉపనిషత్తులో ఉటంకించబడిన అగ్నిహోమమునకు సంబంధించిన మంత్రములు వేదవాఙ్మయములో "విరాజ హోమ మంత్రములు" మఱియు "వ్యాహృతి హోమ మంత్రములు" అన్న పేర్లతో ఉన్నవి.

### 3.3 అగ్నికార్యము

| | |
|---|---|
| సౌవర్ణే రాజతే తామ్రే ధారయేన మృణ్మయే ఘటే పౌష్కరే అథ పలాశేవా పాత్రే గోశృంగ ఏవవా | బంగారు, వెండి, రాగి లేదా మట్టి పాత్రలో గాని లేదా తామరాకు, పలాశ ఆకు లేదా ఆవు యొక్క కొమ్ములో గాని గోమూత్రమును గ్రహించవలెను |
| ఆదదీతహి గోమూత్రం గంధద్వార ఇతి గోమయం | గంధద్వార అను మంత్రముతో గోమయమును తీసుకొనవలెను |
| అభూమిపాతం గృహ్ణీయాత్ పాత్రే పూర్వ ఉదితే గృహీ | భూమి మీద పడకుండా ఇంతకు ముందు చెప్పినట్లు పాత్రలో గ్రహించవలెను |
| గోమయం శోధయేత్ విద్వాస్ శ్రీర్మే భజతు మంత్రతః | శ్రీర్మే భజతు అను మంత్రముతో గోమయమును శోధించవలెను |
| అలక్ష్మీర్మ ఇతి మంత్రేణ గోమయం ధాన్యవర్జితం | అలక్ష్మీర్మ అను మంత్రముతో గోమయములో ధాన్యము లేకుండా చేయవలెను |
| సంత్వాసించామి మంత్రేణ గోమూత్రం గోమయే క్షిపేత్ | సంత్వాసించామి అను మంత్రముతో గోమూత్రమును గోమయముపై చల్లవలెను |
| పంచానాం ఇతి మంత్రేణ పిండానాం చ చతుర్దశ | పంచానాం అనే మంత్రముతో గోమయమును పద్నాలుగు (14) పిండములుగా చేసుకొనవలెను |
| కుర్యాత్ సంశోధ్య కిరణైః సౌరకైః ఆహరేత్ తతః నిదాధ్యాత్ | వాటిని తగిన మంత్రములతో శోధించి సూర్య కిరణములతో ఎండింపచేయవలెను |
| అథ పూర్వోక్త పాత్రే గోమయ పిండకాన్, స్వగృహ్యా ఉక్త విధానేన ప్రతిష్ఠాప్య అగ్నిం ఈజయేత్ | తరువాత ఇంతకుముందు చెప్పినట్లు ఒక పాత్రలో ఎండిన గోమయ పిండములను ఉంచి, స్వగృహమునందు యుక్తమైన స్థలములో అగ్నిని ప్రతిష్ఠించి ప్రజ్వలింపచేయవలెను |
| పిండాం చ నిక్షిపేత్ తత్ర ఆద్యంతం ప్రణవేనతు | పిండములను ఆ అగ్నిలో వేసి అవి పుటము అయ్యే వరకు ఓంకార మంత్రము జపించవలెను |

| | |
|---|---|
| షడక్షరస్య సూక్తస్య వ్యావృత్తస్య తథా అక్షరైః | (ఓం నమః శివాయ అనే) షడక్షర మంత్రముతో అగ్నిహోత్రమును (ఆజ్యముతో) ప్రజ్వలింపచేయవలెను |
| స్వాహా అంతే జహుయాత్ తత్ర వర్ణ దేవాయ పిండకాన్ | స్వాహా మంత్రములతో ఆయా వర్ణ (అక్షర) దేవతల కొఱకు అగ్నిలో హోమము చేయవలెను |
| ఆఘారా వా ఆజ్య భాగౌ చ ప్రక్షిపేత్ వ్యాహృతీః సుధీః తతో నిధనపతయే త్రయో వింశః జహోతి చ | ఆఘారములు లేదా ఆజ్య భాగములు పెట్టి సద్బుద్ధితో మహా వ్యాహృత్తులతో (ఓం భూః, భువః, సువః, మహః, జనః, తపః, ఓగ్ం సత్యం), తరువాత నిధనపతయే స్వాహా అనే ఇరవది మూడు (23) మంత్రములతో అగ్నికి హోమము చేయవలెను |
| హోతవ్యా పంచబ్రహ్మాణి నమోహిరణ్య బాహవే ఇతి సార్వహుతీః హుత్వా చతుర్థ్యంతైః చ మంత్రకైః ఋతుగ్ం సత్యం కద్రుద్రాయ యస్యవై కంకతి ఇతి చ | పంచ బ్రహ్మలకు నమో హిరణ్యబాహవే, ఋతుగ్ం సత్యం, కద్రుద్రాయ యస్యవై, కంకతి అనే నాలుగు అంత్య మంత్రములతో సర్వాహుతులు ఇవ్వవలెను |
| ఏతైః చ జహుయాత్ విద్వాన్ అనాజ్ఞాతత్రయం తథా | ఈ విధంగా అనాజ్ఞాతత్రయమైన (జ్ఞాత త్రయములకు, అనగా తెలియబడునవియైన జాగృత్ స్వప్న సుషుప్తి స్థితులకు, ఆవల తెలియబడలేనిదియైన తురీయమును నిర్దేశించు) మంత్రములతో హోమము చేసి |
| వ్యాహృతీః అథ హుత్వా చ తతః స్విష్టకృతం హునేత్ | వ్యాహృతీ మంత్రములతో హుతమునిచ్చి తరువాత స్విష్టకృత మంత్రములు చెప్పి |
| ఇధ్మ శేషంతు నిర్వర్త్య పూర్ణపాత్ర ఉదకం తథా పూర్ణాం అసి ఇతి యుజుషా జలేన అన్యేన బృంహయేత్ | మిగిలిన హవిస్సులతో హోమశేషము నిర్వర్తించి పూర్ణపాత్రోదకమును పూర్ణాం అసి అనే మంత్రముతో యజ్ఞము చేసిన మరొక జలములో కలుపవలెను |
| బ్రాహ్మణేషు అమృతం ఇతి తత్ జలం శిరసి క్షిపేత్ | బ్రాహ్మణేషు అమృతం అనే మంత్రముతో ఆ జలమును శిరస్సుపై చల్లుకొనవలెను |
| ప్రాచ్యాం ఇతి దిశం లింగైః దిక్షు తోయం వినిక్షిపేత్ | తూర్పు దిక్కున నీటితో ప్రోక్షణ చేసి |
| బ్రాహ్మణే దక్షిణాం దత్వా శాంత్యై పులకం ఆహరేత్ | బ్రాహ్మణులకు దక్షిణ ఇచ్చి శాంతికై పులకమును (గడ్డి) తీసుకొని, |
| ఆహరిష్యామి దేవానాం సర్వేషాం కర్మగుప్తయే | అందరి దేవతల కర్మ రక్షణ మఱియు సంతృప్తికై |

| | |
|---|---|
| జాతవేదసం ఏనం త్వాం పులకైః ఛాదయామి అహం మంత్రేణానేన | "జాతవేదసం ఏనం త్వాం పులకైః ఛాదయామి అహం" తత్ మంత్రసహితముగా |
| తం వహ్నిం పులకైః ఛాదయేత్ తతః | జాతవేదసుడవైన (సర్వజ్ఞుడవైన) అగ్నిదేవా! నీకు పులకముతో కప్పుచున్నాను అని అగ్నిలో వేయవలెను. |
| త్రిదినం జ్వలనస్థిత్యై ఛాదనం పులకైః స్మృతం | మూడు రోజులు హోమాగ్ని జ్వలనస్థితిలో ఉండుటకు పులకము (గడ్డి, ఊక మొదలగునవి) అగ్నిగుండములో కప్పవలెను |
| బ్రాహ్మణాన్ భోజయేత్ భక్త్యా స్వయం భుంజీత వాగ్యతః | భక్తితో బ్రాహ్మణులకు భోజనము పెట్టి స్వయముగా భుజించి (మానసికముగా) మౌనము పాటించవలెను |
| భస్మాధిక్యం అభీప్సుః తు అధికం గోమయం హరేత్ | అధికముగా భస్మము కావలెనన్నచో ఎక్కువగా గోమయమును సేకరించవలెను |
| దినత్రయేణ యది వా ఏకస్మిన్ దివసే అథవా | మూడవ రోజున కాని లేదా ఒక్క రోజ తరువాత కాని లేదా |
| తృతీయ ఏవా చతుర్థ ఏవా ప్రాతః స్నాత్వా సితాంబరః | మూడు రోజులు అయ్యాక నాలుగవ రోజున కాని ప్రొద్దున్నే లేచి స్నానము చేసి తెల్లని వస్త్రములు ధరించి |
| శుక్ల యజ్ఞోపవీతీ చ శుక్లమాల్యాను లేపనః | తెల్లని యజ్ఞోపవీతమును ధరించి, తెల్లని పూలమాలను వేసుకొని, మంచి గంధమును ధరించి |
| శుక్లదంతో భస్మదిగ్ధో మంత్రేణ అనేన మంత్రవిత్ | దంతములు తెల్లగా చేసుకొని, శరీరముపై భస్మము పూసుకొని, తత్ సంబంధిత మంత్రములు చెప్పుటకు సిద్ధపడవలెను |

**3.4 భస్మ సంప్రోక్షణ**

| | |
|---|---|
| ఓం తత్ బ్రహ్మ ఇతి చ ఉచ్చార్య పౌలకం భస్మ సంత్యజేత్ | ఓం తత్ బ్రహ్మ అని ఉచ్చరించి పులక భస్మను తీసుకొని విడిచిపెట్టవలెను |
| తత్ర చ ఆవాహన ముఖ అనుపచారాంసః తు షోడశ కుర్యాత్ వ్యాహృతిభిః తు ఏవం తత అగ్నిం ఉపసంహరేత్ | అక్కడ పదహారు ఆవాహన ఉపచార మంత్రములు చెప్పుచూ ముఖ అనుపచారము చేస్తూ వ్యాహృతీ మంత్రములు (ఓం భూః, భువః మొదలగునవి) చెప్పి అగ్నిని ఉపసంహారం చేయవలెను |
| అగ్నేః భస్మ ఇతి మంత్రేణ గృహ్ణీయాత్ భస్మ చ ఉత్తరం | అగ్నేః భస్మ అనే మంత్రముతో భస్మను గ్రహించవలెను |
| అగ్నిః ఇత్యాది మంత్రేణ ప్రమృజ్య చ తతః పరం | అగ్నిః మొదలైన మంత్రములతో ఆ భస్మను తడుపవలెను |

| | |
|---|---|
| సంయోజ్య గంధ సలిలైః కపిలా మూత్రకేణ వా | మంచి గంధములో నీరు కాని కపిల గోమూత్రము కాని కలిపి బాగుగా భస్మను తడుపవలెను |
| చంద్ర కుంకుమ కాశ్మీరం ఉశీరం చందనం తథా అగరుత్రితయం చ ఏవ చూర్ణయిత్వా తు సూక్ష్మతః | కర్పూరము, కుంకుమ, (సువాసన కొఱకు) కాశ్మీరవ్రేళ్ళు, చందనము, అగరులు కలిపి సూక్ష్మముగా చూర్ణము చేసి |
| క్షిపేత్ భస్మని తత్ చూర్ణం ఓం ఇతి బ్రహ్మమంత్రతః ప్రణవేన ఆహరేత్ విద్వాన్ బృహతో వటకాన్ అథ | భస్మ మీద చల్లుతూ ఓం అను బ్రహ్మమంత్రమైన ప్రణవముతో భస్మను తీసుకొని ఉండలు చేసుకొనవలెను |
| అణోరణీయాన్ ఇతి హి మంత్రేణ చ విచక్షణః ఇత్థం భస్మ సుసంపాద్య శుష్కం ఆదాయ మంత్రవిత్ | అణోరణీయాన్ అనే మంత్రముతో భస్మను సంపాదించి ఎండించుకొనవలెను, ఆ పైన మంత్రములు చెప్పుటకు సిద్ధపడవలెను. |

**3.5 భస్మ స్నానము**

| | |
|---|---|
| ప్రణవేన విమృజ్య అథ సప్తప్రణవ మంత్రితం | ప్రణవముతో చేతిలో తీసుకొని సప్తప్రణవముతో (ఓం భూః, ఓం భువః, ఓగ్ం సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓగ్ం సత్యం) మంత్రించి, |
| ఈశాన ఇతి శిరోదేశం ముఖం తత్ పురుషేణతు | (పంచబ్రహ్మమంత్రములైన) ఈశాన మంత్రముతో శిరస్సుపైన, తత్పురుషేణ మంత్రముతో ముఖముపైన |
| ఊరుదేశం అఘోరేణ గుహ్యం వామేన మంత్రయేత్ | అఘోరేణ మంత్రముతో తొడలపైన, వామేన మంత్రముతో గుహ్యప్రదేశములందు |
| సద్యోజాతేనవై పాదాంత సర్వాంగం ప్రణవేనతు | సద్యోజాత మంత్రముతో అన్ని అంగములలో పాదముల చివర వరకు ప్రణవ మంత్రము చెప్పుకుంటూ భస్మ రాసుకొనవలెను |
| తత ఉద్ధూళ్య సర్వాంగం ఆపాదతలమస్తకం | తరువాత తల నుండి పాదముల వరకు అన్ని శరీర భాగములపై భస్మను చల్లుకొనవలెను |
| ఆచమ్య, వసనం ధౌతం తతః చ ఏతత్ ప్రధారయేత్ | ఆచమనము చేసి ఉతికిన బట్టలను కట్టుకొనవలెను |
| పునరాచమ్య కర్మస్వం కర్తుమర్హసి సత్తమ | పునరాచమనము చేసినచో నిత్య కర్మ చేయుటకు అర్హుడగును |

### 3.6 భస్మ కల్పము

| | |
|---|---|
| అథ చతుర్విధం భస్మ కల్పం | ఈ భస్మము నాలుగు విధములుగా కల్పించబడినది, |
| ప్రథమం అనుకల్పం, ద్వితీయం ఉపకల్పం, ఉపోపకల్పం తృతీయం, అకల్పం చతుర్థం | మొదటిది అనుకల్పం, రెండవది ఉపకల్పం, మూడవది ఉపోపకల్పం, నాలుగవది అకల్పం. |
| అగ్నిహోత్రసముద్భూతం విరజ అనలజం అనుకల్పం | అగ్నిహోత్రమునందు సముద్భవించిన విరజాగ్ని నుండి పుట్టినది **అనుకల్పం** |
| వనే శుష్కం శకృత్ సంగృహ్య కల్పోక్త విధినా కల్పితం ఉపకల్పం స్యాత్ | వనమునందు ఎండిన గోమయమును సంగ్రహించి కల్పోక్త విధితో కల్పించబడినది **ఉపకల్పం** |
| అరణ్యే శుష్క గోమయం చూర్ణీకృత్య అనుసంగృహ్య గోమూత్రైః పిండీకృత్య యథాకల్పం సంస్కృతం ఉపకల్పం | అరణ్యమునందు ఎండిన గోమయమును పొడిచేసుకొని గోమూత్రముతో కలిపి ఉండలుగా చేసుకొని కల్పోక్త విధితో సంస్కరించబడినది **ఉపోపకల్పం** |
| శివాలయస్థం అకల్పం శతకల్పం చ | శివాలయమునందు ఉన్నది **అకల్పము** మఱియు శతకల్పము |
| ఇత్థం చతుర్విధం భస్మ పాపం నికృంతయేత్ మోక్షం దదాతి | ఇట్లు నాలుగు విధములైన భస్మము పాపము పోగొట్టి మోక్షమును ఇచ్చునది |
| ఇతి భగవాన్ కాలాగ్ని రుద్రః | అని భగవంతుడైన కాలాగ్ని రుద్రుడు చెప్పెను. |

# నాలుగవ బ్రాహ్మణము - భస్మస్నాన విధి, త్రిపుండ్ర విధి

### 4.1 భస్మస్నాన విధి

| | |
|---|---|
| అథ భుసుండః కాలాగ్నిరుద్రం భస్మస్నానవిధిం బ్రూహి ఇతి హ ఉవాచ | పిమ్మట భుసుండుడు కాలాగ్ని రుద్రుని భస్మస్నాన విధిని గురించి చెప్పుము అనగా (కాలాగ్ని రుద్రుడు) ఇలా చెప్పెను, |
| అథ ప్రణవేన విమృజ్య అథ సప్త ప్రణవేన అభిమంత్రితం ఆగమేన తు తేన ఏవ దిగ్బంధం కారయేత్ | అప్పుడు ప్రణవ మంత్రము (ఓం) ఉచ్చరిస్తూ రెండు అరచేతులు తడిలేకుండా చేసుకొని, తరువాత సప్త ప్రణవ మంత్రముతో (ఓం భూః, ఓం భువః, ఓగ్ం సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓగ్ం సత్యం) అభిమంత్రించి దానితోనే దిగ్బంధనం చేసి, |
| పునరపి తేన అస్త్రమంత్రేణ అంగాని మూర్ధ ఆది ఉద్ధూళయేత్ | మరల అస్త్రమంత్రముతో తల మొదలగు అంగములపై భస్మ చల్లుకొనవలెను, |
| మలస్నానం ఇదం ఈశాన ఆద్యైః పంచభిః మంత్రైః తనుం క్రమాత్ ఉద్ధూళయేత్ | మలస్నానం ఆచరిస్తూ ఈశాన మొదలైన పంచబ్రహ్మ మంత్రములతో (సద్యోజాతం ప్రపద్యామి, వామదేవాయ నమో, అఘోరేభ్యో అథ ఘోరేభ్యో, తత్పురుషాయ విద్మహే, ఈశాన సర్వవిద్యానాం) తనువున క్రమముగా భస్మతో పూసుకొనవలెను, |
| ఈశాన ఇతి శిరోదేశం, ముఖం తత్పురుషేణతు, ఊరుదేశం అఘోరేణ, | ఈశాన సర్వవిద్యానాం అనే మంత్రముతో శిరస్సుపైన, తత్పురుషాయ విద్మహే అనే మంత్రముతో ముఖముపైన, అఘోరేభ్యో అథ ఘోరేభ్యో అనే మంత్రముతో తొడలపైన, |
| గుహ్యకం వామదేవతః, సద్యోజాతేన వై పాదౌ, సర్వాంగం ప్రణవేన తు | వామదేవాయ నమో అనే మంత్రముతో గుహ్య ప్రదేశములలో, సద్యోజాతం ప్రపద్యామి అనే మంత్రముతో పాదములపైన, ఓంకార మంత్రముతో ఇతర సర్వాంగములపైన, |
| ఆపాదతలమస్తకం సర్వాంగం తత ఉద్ధూళ్య, ఆచమ్య, వసనం ధౌతం శ్వేతం వా ప్రధారయేత్ | పాదముల నుండి తల మస్తకము వరకు భస్మను రాసుకొని, ఆచమనం చేసి, శుచియైన తెల్లని వస్త్రమును కట్టుకొనవలెను. |
| విధిస్నానం ఇదం, తత్ర శ్లోకా భవంతి | ఇది భస్మస్నాన విధి. అందుకు శ్లోకములు ఉన్నవి. |
| భస్మ ముష్టిం సముదాయ సంహితాం మంత్రమంత్రితాం | (చతుర్వేద) సంహిత మంత్రములచే మంత్రించిన భస్మ సముదాయమును పిడికిలితో తీసుకొని, |
| మస్తకాత్ పాద పర్యంతం మలస్నానం పురా ఉదితం | తల మస్తకము నుండి పాదముల వరకు మల స్నానం ఇంతకు ముందు చెప్పిన విధముగా చేయవలెను |

| | |
|---|---|
| తత్ మంత్రేణ ఏవ కర్తవ్యం విధిస్నానం సమ ఆచరేత్ | (మల స్నానం) తర్వాత మంత్రపూర్వకముగా విధి స్నానం చేయవలెను, |
| ఈశానే పంచధా భస్మ వికిరేత్ మూర్ధ్ని యత్నతః | ఈశాన సర్వవిద్యానాం అనే మంత్రముతో ఐదు సార్లు భస్మతో శిరస్సుపైన చల్లుకొనవలెను, |
| ముఖే చతుర్ధవక్త్రేణ అఘోరేణ అష్టధా హృది | అఘోరేభ్యో అథ ఘోరేభ్యో అనే మంత్రముతో నాలుగు సార్లు ముఖముపైన, ఎనిమిది సార్లు హృదయము మీద చల్లుకొనవలెను |
| వామేన గుహ్యదేశే తు త్రిదశస్థానభేదతః | వామదేవాయ నమో అనే మంత్రముతో గుహ్య ప్రదేశములలో ముప్పయి సార్లు చల్లుకొనవలెను, |
| అష్టౌ అంతేన సాధ్యేన పాదౌ ఉద్ధూళ్య యత్నతః | ఎనిమిది సార్లు వంగి పాదములపైన భస్మను చల్లుకొనవలెను, |
| సర్వాంగ ఉద్ధూళనం కార్యం రాజన్యస్య యథా విధి | సర్వాంగములందు భస్మను క్షత్రియుడైనవాడు యథా విధిగా రాసుకొనవలెను |
| ముఖం వినా చ తత్ సర్వం ఉద్ధూళ్య క్రమయోగతః సంధ్యాద్వయే నిశీధే చ తథా పూర్వ అవసానయోః | ముఖము తప్ప మిగిలిన సర్వాంగములందు క్రమబద్ధముగా ఉదయ మఱియు సాయంకాల సంధ్యలందు, రాత్రులందు మొదట చివరన భస్మ ఉద్ధూళనము చేయవలెను |

### 4.2 భస్మస్నాన నిషిద్ధము, ప్రాయశ్చిత్తము

| | |
|---|---|
| సుప్త్వా భుక్త్వా పయః పీత్వా కృత్వా చ అవశ్యకాదికం | నిద్రించిన, భుజించిన, నీరుత్రాగిన, కాలకృత్యములు తీర్చుకొనిన, మఱియు |
| స్త్రియం నపుంసకం గృధ్రం బిడాలం బక మూషికం స్పృష్ట్వా | స్త్రీని, నపుంసకుని, గ్రద్ధను, పిల్లిని, కొంగను, ఎలుకను స్పృశించినప్పుడు |
| తథా విధ అనన్యాత్ భస్మ స్నానం సమాచరేత్ | అలాగే విధిని అతిక్రమించిన సమయములందు భస్మ స్నానము ఆచరించవలెను |
| దేవ అగ్ని గురు వృద్ధానాం సమీపే అంత్యజ దర్శనే అశుద్ధ భూతలే మార్గే కుర్యాన్ న ఉద్ధూళనం వ్రతీ | దేవతలు, అగ్ని, గురు, వృద్ధుల వద్దనున్నప్పుడు, హీనకులంవారిని దర్శించినప్పుడు, అశుచి ప్రదేశములందున మార్గములందున వ్రతనిష్ఠులు భస్మస్నానము చేయరాదు |
| శంఖ తోయేన మూలేన భస్మనా మిశ్రణం భవేత్ | శంఖములో నీటిని పోయగా మూలమునుండి వచ్చు నీటితో భస్మను తడిచేసుకొనవలెను |

| | |
|---|---|
| యోజితం చందనేన ఏవ వారిణా భస్మసంయుతం | పొడిచేసిన చందనముతో భస్మను కలుపుకొనవలెను |
| చందనేన సమాలింపేత్ జ్ఞానదం చూర్ణం ఏవ తత్ | చందనముతో చక్కగా కలిసిన భస్మము జ్ఞానమును ఇచ్చునదగును |
| మధ్యాహ్నాత్ ప్రాక్ జలైః యుక్తం తత్ అనువర్జయేత్ | మధ్యాహ్నమునకు పూర్వముందున్న జలము వాడరాదు |

**4.3 త్రిపుండ్ర విధి**

| | |
|---|---|
| అథ భుసుండో భగవంతం కాలాగ్నిరుద్రం త్రిపుండ్రవిధిం పప్రచ్ఛ, తత్ర ఏతే శ్లోకా భవంతి | పిమ్మట భుసుండుడు భగవంతుడైన కాలాగ్ని రుద్రుని త్రిపుండ్రవిధిని (మూడు రేఖలతో భస్మను శరీరంపై అద్దుకొని విధానం) గూర్చి పరిప్రశ్నించెను, అక్కడ కొన్ని శ్లోకములు ఉన్నవి. |
| త్రిపుండ్రం కారయేత్ పశ్చాత్ బ్రహ్మ విష్ణు శివాత్మకం | త్రిపుండ్రములోని రేఖలు బ్రహ్మ విష్ణు మహేశ్వరులతో సమము, |
| మధ్య అంగుళిభిః ఆదాయ త్రిస్సృభిః మూల మంత్రతః | భస్మను మూల మంత్రముతో (పంచాక్షరితో) మంత్రించి మధ్య మూడు వ్రేళ్ళతో (తర్జనీ / చూపుడు వ్రేలు, మధ్యమ వ్రేలు, అనామిక / ఉంగరం వ్రేలు) సరిగా త్రిపుండ్రము పెట్టుకొనవలెను |
| అనామ మధ్యం అంగుష్ఠైః అథవా అస్యాత్ త్రిపుండ్రకం | లేదా మధ్యమ వ్రేలు, తర్జనీ / చూపుడు వ్రేలు, బొటన వ్రేలుతో కలిపి త్రిపుండ్రము పెట్టుకొనవలెను |
| ఉద్ధూళయేత్ ముఖం విప్రః, క్షత్రియః తత్ శిరో ఉదితం | విప్రుడు ముఖమున చల్లుకొనవలెను, క్షత్రియుడు భస్మను శిరస్సునందు చల్లుకొనవలెను |
| ద్వాత్రింశత్ స్థానకే చ అర్థం షోడశ స్థానకే అపి వా | ముప్పది రెండు స్థానములందు కాని లేదా సగం అనగా పదహారు స్థానములందు కాని లేదా |
| అష్టస్థానే తథా చ ఏవ పంచస్థానే అపి యోజయేత్ | ఎనిమిది స్థానములందు కాని లేదా ఐదు స్థానములందు కాని భస్మను అద్దుకొనవలెను |
| ఉత్తమాంగే లలాటే చ కర్ణయోః నేత్రయోః తథా, నాసా వక్త్రే గళే చ ఏవం అంసద్వయం అతః పరం | ఉత్తమ అంగములందు, నుదుటి యందు, చెవుల యందు, కన్నుల యందు, ముక్కు యందు, నోటి యందు, కంఠము నందు, రెండు భుజములందు |
| కూర్పరే మణిబంధే చ హృదయే పార్శ్వయ ఊర్ధ్వయోః నాభౌ గుహ్యాద్వయే చ ఏవం ఊర్వోః స్ఫిక్ బింబ జానునీ | మోచేతులందు, మణికట్టులందు, వక్షస్థలమందు, ప్రక్కలందు, పైన, నాభి యందు, గుహ్యాద్వయములందు, తొడలందు, పిరుదులందు, పిక్కలందు భస్మను పెట్టుకొనవలెను |

| | |
|---|---|
| జంఘా ద్వయే చ పాదౌ చ ద్వాత్రింశత్ స్థానం ఉత్తమం | రెండు పిక్కలందు మఱియు పాదములందు (ఇంతకు ముందు చెప్పిన వాటితో) సహా ముప్పదిరెండు ఉత్తమస్థానములు |
| అష్టమూర్త్య అష్టవిద్యేశాన్ దిక్పాలాన్ వసుభిః సహ | అష్టమూర్తులను, అష్టవిద్యేశులను, అష్టదిక్పాలకులను, అష్టవసువులను సహా (32 మంది), |
| ధరో ధృవః చ సోమః చ కృపః చ ఏవ అనిలః అనలః ప్రత్యూషః చ ప్రభాసః చ, వసవః అష్టౌ ఈరితాః | ధర, ధృవ, సోమ, కృప, అనిల, అనల, ప్రత్యూష, ప్రభాస - అను వారు అష్ట వసువులు |
| ఏతేషాం నామ మంత్రేణ త్రిపుండ్రం ధారయేత్ బుధః | వీరందరి పేర్లతో మంత్రించి త్రిపుండ్రమును బుద్ధిమంతులు ధరించెదరు, |
| విదధ్యాత్ షోడశస్థానే త్రిపుండ్రంతు సమాహితః | (లేదా వీరిని స్మరించి) శరీరమునందు పదహారు స్థానములందు మాత్రమే కూడా పెట్టుకొనవచ్చును |
| శీర్షకే చ లలాటే చ కర్ణే కంఠే అంసకద్వయే కూర్పరే | శిరస్సు, లలాటము, రెండు చెవులు, కంఠము, రెండు భుజములు, రెండు మోచేతులు, |
| మణిబంధే చ హృదయే నాభి పార్శ్వయోః పృష్ఠే చ | రెండు మణికట్టులు, హృదయము, నాభి, దాని రెండు ప్రక్కలందు, వీపు మీద - |
| ఏకం ప్రతిస్థానం జపేత్ తత్ర అధిదేవతాః | ఈ పదహారు (16) స్థానములందు ప్రతీ స్థానమునకు ఆయా అధిష్ఠాన దేవతలను జపించవలెను |
| శివం శక్తిం చ సాదాఖ్యాం (చ) ఈశం విద్య ఆఖ్యాం ఏవ చ వామాది నవశక్తీః చ | శివశక్తి సాదాఖ్యములు (శివసాదాఖ్య, అమృతసాదాఖ్య, మూర్తసాదాఖ్య, కర్తృసాదాఖ్య, కర్మసాదాఖ్య - 5 శక్తులు), ఈశ-విద్య ఆఖ్యములు (2 శక్తులు), మరియు వామ మొదలగు నవ (9) శక్తులు -<br><br>[సాదాఖ్య అనగా అవ్యక్తము మూర్తీభవించు తత్త్వము. శైవ ఆగమ శాస్త్రములలో అవ్యక్తమైన శివశక్తి సృష్టిగా మూర్తీభవించుట వర్ణించబడినది.]<br><br>[నవశక్తి / నవదుర్గ = 1. శైలపుత్రీ (మూలాధార చక్ర) 2. బ్రహ్మచారిణీ (స్వాధిష్ఠాన చక్ర) 3. చంద్రఘంట (మణిపుర చక్ర) 4. కూష్మాండా (అనాహత చక్ర) 5. స్కందమాతా (విశుద్ధ చక్ర) 6. కాత్యాయినీ (ఆజ్ఞా చక్ర) 7. కాలరాత్రీ / వామపాద సంహారిణీ (భాను చక్ర) 8. మహాగౌరీ (సోమ చక్ర) 9. సిద్ధిదాత్రీ (నిర్వాణ చక్ర)] |

| | |
|---|---|
| ఏతే షోడశ దైవతాః | ఈ పదహారు (16) అధిదేవతలు (వీరిని ఒకొక్కరిగా తలచుకొని ఒకొక్క శరీరాంగములయందు భస్మతో త్రిపుండ్రము రాసుకొనవలెను). |

**4.4 భస్మస్నాన - త్రిపుండ్ర విధులకు స్థానములు, అధిదేవతలు**

| | |
|---|---|
| నాసత్యః దస్రకః చ ఏవ అశ్వినౌ ద్వౌ సమ్ ఈరితౌ | నాసత్యుడు, దస్రకుడు అనే ఇద్దరు జంట అశ్వనీ దేవతలు |
| అథవా మూర్ధ్ని అలీకే చ, కర్ణయో శ్వసనే తథా, బాహుద్వయే చ, హృదయే, నాభ్యాం, ఊర్వ్యోర్యుగే తథా, జానుద్వయే చ, పదయోః, పృష్ఠ భాగే చ షోడశ | శిరస్సు, లలాటము, రెండు చెవులు, ముక్కు, రెండు చేతులు, హృదయము, నాభి, రెండు తొడలు, రెండు మోకాళ్ళు, రెండు పాదములు, వీపు - ఇవి పదహారు (16) స్థానములు. |
| శివః చ ఇంద్రః చ రుద్ర అర్క విఘ్నేశో విష్ణుః ఏవ చ శ్రీః చ ఏవ హృదయేశః చ తథా నాభౌ ప్రజాపతిః నాగః చ నాగకన్యా చ ఉభే చ ఋషికన్యకే పాదయోః చ సముద్రాః చ తీర్థాః పృష్టే అపి చ స్థితాః ఏవం వా షోడశస్థానం | శివుడు, చంద్రుడు, రుద్రుడు, సూర్యుడు, విఘ్నేశ్వరుడు, విష్ణువు, లక్ష్మీ, హృదయేశుడు, నాభి యందు ప్రజాపతి, నాగుడు, నాగకన్య, ఇద్దరు ఋషికన్యలు, రెండు పాదములందు సముద్రములు, వీపు యందు తీర్థములు వీరు పదహారు (16) స్థానముల అధిదేవతలు. |
| అష్టస్థానం అథ ఉచ్యతే - గురుస్థానం, లలాటం చ కర్ణద్వయం అనంతరం అంసయుగ్మం చ హృదయం నాభిః ఇతి అష్టమం భవేత్ | ఇప్పుడు అష్టస్థానముల గురించి చెప్పెదను - గురుస్థానం (శిరస్సు), లలాటము, రెండు చెవులు, అటు పిమ్మట రెండు భుజములు, హృదయము, నాభి - ఇవి ఎనిమిది (8) స్థానములు. |
| బ్రహ్మ చ ఋషయః సప్త దేవతాః చ ప్రకీర్తితాః | బ్రహ్మ మఱియు సప్తఋషులు (ఈ ఎనిమిది మంది ఎనిమిది స్థానములకు) అధిష్ఠాన దేవతలుగా కీర్తింపబడుచున్నారు, |
| అథవా మస్తకం బాహూ హృదయం నాభిః ఏవ చ పంచస్థానాని అమూని ఆహుః భస్మ తత్త్వ విదోజనాః | లేదా శిరస్సు, రెండు చేతులు, హృదయం, నాభి - ఇవి పంచస్థానములు (5) అని భస్మ తత్వవేత్తలచే చెప్పబడెను. |
| యథా సంభవతః కుర్యాత్ దేశకాలాది అపేక్షయా | దేశకాలములను బట్టి యథా సంభవముగా భస్మ స్నానము చేయవలెను |
| ఉద్ధూళనే అపి అశక్తః చేత్ త్రిపుండ్రాదీని కారయేత్ | భస్మ ఉద్ధూళనము (స్నానము) చేయు శక్తి లేనిచో త్రిపుండ్ర విధియైనా చేసుకొనవలెను |

| | |
|---|---|
| లలాటే హృదయే నాభౌ గళే చ మణిబంధయోః బాహుమధ్యే బాహుమూలే పృష్ఠే చ ఏవ చ శీర్షకే | నుదుటి యందు, హృదయమందు, నాభియందు, కంఠమునందు, మణికట్టులందు, బాహుమధ్యములందు భస్మ పెట్టుకొనవలెను |
| లలాటే బ్రాహ్మణే నమః, హృదయే హవ్యవాహనాయ నమః, నాభౌ స్కందాయ నమః | నుదుటి యందు బ్రాహ్మణే నమః అని, హృదయము నందు హవ్యవాహనాయ నమః అని, నాభి యందు స్కందాయ నమః అని, |
| గళే విష్ణవే నమః, మధ్యే ప్రభంజనాయ నమః, మణిబంధే వసుభ్యో నమః | కంఠమునందు విష్ణవే నమః అని, (బాహు) మధ్యమునందు ప్రభంజనాయ నమః అని, మణికట్టునందు వసుభ్యో నమః అని, |
| పృష్ఠే హరయే నమః, కుకుది శంభవే నమః, శిరసి పరమాత్మనే నమః | వీపు మీద హరయే నమః అని, భుజముల పైన (మెడ వెనక) శంభవే నమః అని, శిరస్సున పరమాత్మనే నమః, |
| ఇత్యాది స్థానేషు త్రిపుండ్రం ధారయేత్ | ఇవి మొదలగు స్థానములందు భస్మతో త్రిపుండ్రము (మూడు రేఖలు) ధరించవలెను. |
| త్రినేత్రం త్రిగుణాధారం త్రయాణాం జనకం ప్రభుం స్మరన్ | త్రినేత్రుడు, త్రిగుణములకు ఆధారుడు, (త్రయ అణాం) మూడు లోకములకు తండ్రిని, ప్రభువుని స్మరించుచూ, |
| నమః శివాయ ఇతి లలాటే తత్ త్రిపుండ్రకం | నమః శివాయ అని నుదుటిపైన త్రిపుండ్రకము రాసుకొనవలెను |
| కూర్పర అధః పితృభ్యాం తు ఈశానాభ్యాం తథా ఉపరి | పితృభ్యాం నమః అని మోచేతుల దగ్గర, ఈశానాభ్యాం నమః అని ఆ పైన, |
| ఈశాభ్యాం నమ ఇతి ఉక్త్వా పార్శ్వయోః చ త్రిపుండ్రకం | ఈశాభ్యాం నమః అని చెప్పి ప్రక్కలందు త్రిపుండ్రకము పెట్టుకొనవలెను, |
| స్వచ్ఛాభ్యాం నమ ఇతి ఉక్త్వా ధారయేత్ తత్ ప్రకోష్ఠయోః | స్వచ్ఛాభ్యాం నమః అని చెప్పి అరచెయ్యి మఱియు మోచెయ్యి మధ్యభాగములపై ధరించవలెను, |
| భీమాయ ఇతి తథా పృష్ఠే శివాయ ఇతి చ పార్శ్వయోః | భీమాయ నమః అని వీపు మీద, శివాయ నమః అని ప్రక్కలందు, |
| నీలకంఠాయ శిరసి క్షిపేత్ సర్వాత్మనే నమః | నీలకంఠాయ నమః అని తలపై, సర్వాత్మనే నమః అని అంతటా భస్మ చల్లుకొనవలెను. |

### 4.5 భస్మస్నాన - త్రిపుండ్ర విధులకు ఫలస్తుతి

| | |
|---|---|
| పాపం నాశయేత్ కృత్స్నం అపి జన్మాంతర ఆర్జితం | భస్మ స్నానము (భస్మము సూచించే ఏకత్వ జ్ఞానము) జన్మ జన్మలుగా సంపాదించిన పాపమును కూడా నశింపచేయును, |
| కంఠ ఉపరి కృతం పాపం నష్టంస్యాత్ తత్ర ధారణాత్ | కంఠము పైభాగముతో చేసిన పాపములు కంఠమునందు భస్మ ధరించినందు వలన పోవును, |
| కర్ణేతు ధారణాత్ కర్ణ రోగాది కృతపాతకం | చెవుల యందు భస్మ ధరించినచో చెవికి సంబంధించిన రోగములు మఱియు పాపములు నశింపచేయును, |
| బాహ్వోః బాహు కృతం పాపం, వక్షస్సు మనసాకృతం | చేతుల యందు భస్మ ధరించినచో చేతులతో చేసిన పాపములు, హృదయ స్థానమునందు భస్మ ధరించినచో మనస్సుతో చేసిన పాపములు ప్రక్షాళనం చేయును, |
| నాభ్యాం శిశ్నకృతం పాపం, పృష్ఠే గుదకృతం తథా | నాభి యందు భస్మ ధరించుటచే పురుషాంగముతో చేసిన పాపము,<br>వీపు యందు ధరించుటచే పాయముతో చేసిన పాపము పోవును, |
| పార్శ్వయోః ధారణాత్ పాపం పర స్త్రియ ఆలింగనాదికం | శరీర ప్రక్కలలో భస్మ ధరించినచో (మనస్సులోనైనా సరే) పర స్త్రీని కౌగిలించుకున్న పాపమును నాశనం చేయును |
| తత్ భస్మ ధారణం కుర్యాత్ సర్వత్ర ఏవ | ఆ భస్మధారణే శరీరమంతా చేసుకొనవలెను |
| త్రిపుండ్రకం బ్రహ్మ విష్ణు మహేశానాం త్రయ అగ్నీనాం చ ధారణం | త్రిపుండ్రక ధారణము బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపము, త్రయ అగ్ని స్వరూపము (అనగా దక్షిణాగ్ని, గార్హపత్యము, ఆహవనీయము అనబడు యజ్ఞ సంబంధిత త్రేతాగ్నులు) |
| గుణలోక త్రయాణాం చ ధారణం తేనవై కృతం | త్రిపుండ్రక ధారణము త్రిగుణాత్మకము (సత్త్వ, రజో, తమో గుణములకు ఆధారము),<br>కావున భస్మ ధారణ ఎల్లప్పుడూ చేయవలెను (అనగా అభేద జ్ఞానము మననము చేస్తూ ఉండవలెను) |

# ఐదవ బ్రాహ్మణము - భస్మాగ్నులు, త్రిపుండ్ర ధారణ

### 5.1 భస్మాగ్నులు

| | |
|---|---|
| మానస్తోకేన మంత్రేణ మంత్రితం భస్మధారయేత్ | మానస్తోక అను (క్రింది) మంత్రముతో మంత్రింపబడిన భస్మను ధరింపవలెను<br><br>[మానస్తోక తనయే మాన ఆయుషీమానో గోషుమానో ఆశ్వేషురీరిషః<br>వీరాన్మానో రుద్ర భూమితోః అవధీః హవిష్మంతో నమసా విధేమతే ] |
| ఊర్ధ్వపుండ్రం భవేత్ సామ, మధ్య పుండ్రం త్రియ ఆయుషం | (త్రిపుండ్రములలోని) పైన రేఖ సామమునకు (ఏకత్వమునకు) చిహ్నము, మధ్య రేఖ మూడు ఆయువులకు (బాల్య యవ్వన వార్ధక్యములకు) చిహ్నము |
| త్రియ ఆయుషాణి కురుతే లలాటే చ భుజద్వయే, నాభౌ శిరసి హృత్ పార్శ్వే బ్రాహ్మణాః క్షత్రియాః తథా | మూడు ఆయువుల (అనగా దీర్ఘాయువు) కొఱకు నుదుటియందు మఱియు రెండు భుజములందు, నాభియందు, శిరస్సుయందు, హృదయమునందు మఱియు ప్రక్కలందు బ్రాహ్మణులు, క్షత్రియులు భస్మ పెట్టుకొనెదరు |
| త్రైవర్ణికానాం సర్వేషాం అగ్నిహోత్ర సముద్భవం | మూడు వర్ణముల (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య) వారందరికీ అగ్నిహోత్రమునుండి పవిత్రముగా ఉద్భవించిన భస్మ త్రిపుండ్ర విధికి ఉపయోగించెదరు |
| ఇదం ముఖ్యం గృహస్థానాం విరజ అనలజం భవేత్ | ఇందులో గృహస్థులకు విరజాగ్ని నుండి తీసిన భస్మము ముఖ్యము అగును, |
| విరజ అనలజం చ ఏవ ధార్యం ప్రోక్తం మహర్షిభిః | విరజాగ్ని నుండి తీసిన భస్మయే మహర్షులకు కూడా ధరింపదగినది అని చెప్పబడును, |
| ఔపాసన సముత్పన్నం గృహస్థానాం విశేషతః, | ఔపాసనాగ్ని నుండి తీసిన భస్మ గృహస్థులకు విశేషము, |
| సమిద్ అగ్ని సముత్పన్నం ధార్యం వై బ్రహ్మచారిణా | సమిదాగ్ని నుండి పవిత్రముగా తీసిన భస్మ బ్రహ్మచారులకు ధరింపతగినది, |

| | |
|---|---|
| శూద్రాణాం శ్రోత్రియాగార పచన అగ్ని సముద్భవం | శూద్రులకు వేదాధ్యయనము చేయువారి ఇంటిలో (వంట చేయుటకు ఉపయోగించిన) పచనాగ్ని నుండి తెచ్చుకున్న భస్మ ధరింపతగినది, |
| అన్యేషాం అపి సర్వేషాం ధార్యం చ ఏవ అనలోద్భవం | ఇతరులందరికీ కూడా (పవిత్రమైన ఏదైనా) అగ్ని నుండి తీసిన భస్మ ధరింపతగినది, |
| యతీనాం జ్ఞానదం ప్రోక్తం, వనస్థానాం విరక్తిదం | (ఈ భస్మ) యతులకు జ్ఞానము ఇచ్చునని చెప్పబడును, వానప్రస్థులకు విరక్తి ఇచ్చును, |
| అతివర్ణాశ్రమానాం తు శ్మశానాగ్ని సముద్భవం | ఏ వర్ణాశ్రమమునకు చెందనివారికి శ్మశానాగ్ని నుండి పవిత్రముగా ఉద్భవించిన భస్మ ధరింపతగినది, |
| సర్వేషాం దేవాలయస్థం భస్మ | అందరికీ కూడా దేవాలయము నుండి తీసుకున్న భస్మ ధరింపతగును, |
| శివాగ్నిజం శివయోగినాం శివాలయస్థం తత్ లింగ లిప్తం వా మంత్రసంస్కార దగ్ధం వా | శివయోగులకు శివాగ్ని నుండి ఉద్భవించిన భస్మ అనగా శివాలయమునుండి అక్కడి శివలింగమునుండి లేదా మంత్రసంస్కారముచే దగ్ధము కాబడిన భస్మ ధరింపతగును, |
| తత్ర ఏతే శ్లోకా భవంతి | ఈ విషయమున శ్లోకములు కలవు. |

### 5.2 త్రిపుండ్ర ధారణ - సమ్యక్ దృష్టి అలవరచుకోవటం

| | |
|---|---|
| తేన అధీతం శ్రుతం తేన తేన సర్వం అధిష్ఠితం యేన విప్రేణ శిరసి త్రిపుండ్రం భస్మనా ధృతం | ఏ విప్రుడు తలపై భస్మతో త్రిపుండ్రము ధరించునో (సమ్యక్ దృష్టి అలవరచుకొనునో) వాని చేతనే వేదం చదువబడినట్లు, వాని చేతనే సర్వము అనుష్ఠింపబడినట్లు, |
| త్యక్త వర్ణాశ్రమ ఆచారో లుప్త సర్వ క్రియో అపి యః సకృత్ తిర్యక్ త్రిపుండ్రాంక ధారణాత్ సః అపి పూజ్యతే | ఎవని చేత తలపై భస్మతో త్రిపుండ్రము ధరింపబడునో వాడు వర్ణాశ్రమములు వదిలేసినా వానికి సర్వ క్రియా లోపము కలిగినా అతడే పూజ్యుడగును, |
| యే భస్మధారణం త్యక్త్వా కర్మ కుర్వంతి మానవాః తేషాం నాస్తి వినిఃమోక్షః సంసారాత్ జన్మకోటిభిః | ఎవరైతే భస్మ (సామ్యజ్ఞాన) ధారణ చేయక కర్మలు మాత్రమే చేయుదురో వారికి కోటి జన్మలైనా సంసారము నుండి మోక్షము లభించదు. |

### 5.3 భస్మధిక్కార దోషము

| | |
|---|---|
| మహాపాతకయుక్తానాం పూర్వజన్మార్జిత ఆగసాం త్రిపుండ్ర ఉద్ధూళన ద్వేషో జాయతే సుదృఢం బుధాః | మహాపాతకములు కలిగినవారు, పూర్వజన్మలో పాపములు చేసినవారికి త్రిపుండ్ర విధి పట్ల ద్వేషము కలుగునని దృఢముగా బుద్ధిమంతులు తెలుసుకొనెదరు |

| | |
|---|---|
| యేషాం కోపో భవేత్ బ్రహ్మన్ లలాటే భస్మదర్శనాత్ తేషాం ఉత్పత్తి సాంకర్యం అనుమేయం విపశ్చితా | ఎవరికి బ్రాహ్మణుని నుదుటి మీద ఉన్న భస్మధారణము చూసి కోపము కలుగునో వారికి జన్మ సాంకర్యము చెందినట్లుగా విజ్ఞులు తెలుసుకొనెదరు |
| యేషాం నాస్తి మునే శ్రద్ధా శ్రౌతే భస్మని సర్వదా గర్భాధానాది సంస్కారః తేషాం నాస్తి ఇతి నిశ్చయః | ఎవరికి భస్మ యందు మౌనము, శుచి, శ్రద్ధ కలుగవో వారికి సర్వదా గర్భాధానాది సంస్కార యోగము లేదు అన్నది నిశ్చయము |
| యే భస్మధారిణం దృష్ట్వా నరాః కుర్వంతి తాడనం తేషాం చండాలతో జన్మ బ్రహ్మన్ ను ఊహ్యం విపశ్చితా | ఎవరు భస్మను ధరించిన వారిని చూసి కొట్టెదరో వారికి చండాలుని వలన జన్మ కలిగినదని బ్రాహ్మణులు లెక్కించెదరు |

| | |
|---|---|
| యేషాం క్రోధో భవేత్ భస్మధారణే తత్ ప్రమాణకే తే మహాపాతకైః ఉక్తా ఇతి శాస్త్రస్య నిశ్చయః | ఎవరు భస్మధారణ పట్ల కోపము ప్రదర్శించెదరో శాస్త్ర ప్రమాణముచే వారు మహాపాతకులని శాస్త్రము యొక్క నిర్ణయము |
| త్రిపుండ్రం యే వినిందంతి నిందంతి శివం ఏవ తే | త్రిపుండ్రమును నిందించినవారు శివుని నిందించినట్లే |
| ధారయంతి చ యే భక్త్యా ధారయంతి శివం చ తే | త్రిపుండ్రమును భక్తితో ధరించినవారు శివుని ధరించినట్లే |
| ధిక్ భస్మ రహితం ఫాలం, ధిక్ గ్రామం అశివాలయం | భస్మ లేని నుదురు ధిక్కరించతగినది, శివాలయము లేని గ్రామము ధిక్కరించతగినది |
| ధిక్ అనీశా అర్చనం జన్మ, ధిక్ విద్యాం అశివాశ్రయాం | ఈశ్వరుని అర్చన చేయని జన్మ ధిక్కరించతగినది, ఈశ్వర తత్త్వము చెప్పని చదువు ధిక్కరించతగినది<br><br>[అనగా ఏ శాస్త్రమైనా అంతర్లీనముగా ఈశ్వరునకు అనుసంధానము చేసినప్పుడే ఆ శాస్త్రమునకు సంపూర్ణత చేకూరుతుంది.] |

**5.4 భస్మధారణ ఫలస్తుతి**

| | |
|---|---|
| రుద్రాగ్నేః యత్ పరం వీర్యం తత్ భస్మ పరికీర్తితం | రుద్రాగ్నిని సూచించు భస్మయే (అద్వైత జ్ఞానమే) పరమును సాధించిపెట్టునది, |
| తస్మాత్ సర్వేషు కాలేషు వీర్యవాన్ భస్మసంయుతః | కాబట్టి సర్వకాలములందు భస్మము ధరించినవాడే వీర్యవంతుడు, |

| | |
|---|---|
| భస్మనిష్ఠస్య దహ్యంతే దోషా భస్మాగ్ని సంగమాత్ | భస్మ ధారణ యందు నిష్ఠ కలిగినవాడు భస్మ జ్ఞానాగ్ని సంగముచేత దోషములు దహింపచేసుకొనును, |
| భస్మస్నాన విశుద్ధాత్మా భస్మనిష్ఠ ఇతి స్మృతః | భస్మస్నానము చేత దేహము, చిత్తము శుద్ధము చేసుకున్నవాడు భస్మనిష్ఠుడు అని స్మృతులచే చెప్పబడెను, |
| భస్మ సందిగ్ధ సర్వాంగో భస్మ దీప్త త్రిపుండ్రకః | శరీరాంగములందు భస్మ పూసుకున్నవాడు, త్రిపుండ్రము ధరించినవాడు భస్మముచే (శివుని వలె) ప్రకాశింపబడును, |
| భస్మ శాయీ చ పురుషో భస్మనిష్ఠ ఇతి స్మృతః | భస్మపై శయనించు పురుషుడు భస్మనిష్ఠుడు అని స్మృతులచే చెప్పబడెను. |

# ఆరవ బ్రాహ్మణము - భస్మ ధారణ మహత్తు

### 6.1 కరుణుడు - శుచిస్మిత గాథ

| | |
|---|---|
| అథ భుసుండః కాలాగ్ని రుద్రం నామపంచకస్య మాహాత్మ్యం బ్రూహి ఇతి హ ఉవాచ | అప్పుడు భుసుండుడు కాలాగ్ని రుద్రుని నామపంచకము (విభూతి, భసితం, భస్మ, క్షారం, రక్ష అను పంచ నామములు కలిగిన భస్మము) యొక్క మహత్యము చెప్పుము అని అడిగెను |
| అథ వసిష్ఠవంశజస్య శతభార్యాసమేతస్య ధనంజయస్య బ్రాహ్మణస్య | [అప్పుడు కాలాగ్ని రుద్రుడు -] వసిష్ఠ వంశములో వందమంది భార్యలు కలిగిన ధనంజయుడు అనే బ్రాహ్మణుడి యొక్క |
| జ్యేష్ఠభార్యా పుత్రః కరుణ ఇతి నామ తస్య శుచిస్మితా భార్యా | పెద్ద భార్యకు పుత్రుడైన కరుణుడు అను నామము కలవాడు ఉండెను, అతని యొక్క భార్య శుచిస్మిత. |

### 6.2 కరుణుడికి శాపము

| | |
|---|---|
| అసా కరుణో భ్రాతృవైరం అసహమానో భవానీ తటస్థం నృసింహం ఆగమత్ | ఈ కరుణుడు సోదరులతో వైరము సహింపలేక భవాని తటాకమునందున్న నృసింహుని వద్దకు వెళ్లెను, |
| తత్ర దేవసమీపే అన్యేన ఉపాయనార్థం సమర్పితం జంబీరఫలం గృహీత్వా ఆజిఘ్రత్ | అక్కడ దేవసమీపమునందు ఇతరులచే కానుకగా సమర్పించబడిన నిమ్మజాతి పండును తీసుకొని వాసన చూసెను, |
| తదా తత్రస్థా అశపన్ పాప మక్షికో భవ వర్షాణాం శతం ఇతి | అందుచే వెంటనే అక్కడివారిచే వంద సంవత్సరాలు దుష్ట ఈగగా అగుమని శపించబడెను. |

### 6.3 కరుణుడి శాప విమోచనము

| | |
|---|---|
| సః అపి శాపం ఆదాయ మక్షికః సన్ స్వచేష్టితం తస్యై నివేద్య | అతడు అట్లు శాపము పొంది ఈగగా మారుటకు కారణము తాను చేసినది చెప్పి |
| మాం రక్ష ఇతి స్వభార్యాం అవదత్ తదా మక్షికః అభవత్ | నన్ను రక్షించు అని తన భార్యను అడిగి ఈగగా మారిపోయెను. |
| తం ఏవం జ్ఞాత్వా జ్ఞాతయ సః తైలమధ్యే హి ఆమారయత్ | అది తెలిసి జ్ఞాతులు ఆ ఈగను నూనెలో పారవేసి చంపిరి, |
| సా మృతం పతిం ఆదాయ అరుంధతీం అగమత్ | చనిపోయిన తన భర్తను తీసుకొని అరుంధతి వద్దకు వెళ్ళగా, |
| భో శుచిస్మితే శోకేన అలం అరుంధతిః అహ అముం జీవయామి అద్య విభూతిం ఆదాయ ఇతి | ఓ శుచిస్మితా! దుఃఖించవద్దు, అరుంధతినైన నేను నీ భర్తను ఈ విభూతి తీసుకొని బ్రతికించెదను, |
| ఏష అగ్నిహోత్రజం భస్మ, మృత్యుంజయేన మంత్రేణ మృతజంతౌ తదా క్షిపత్ | ఇది అగ్నిహోత్రమునుండి జనించిన భస్మ అని దానిని మృత్యుంజయ మంత్రముతో మంత్రించి ఆ ఈగపై చల్లెను, |
| మందవాయుః తదా జజ్ఞే వ్యజనేన శుచిస్మితే | చల్లగాలి అప్పుడు శుచిస్మితపై వీచినది, |
| ఉద అతిష్ఠత్ తదా జంతుః భస్మనో అస్య ప్రభావతః | భస్మము ప్రభావముచేత ఆ జంతువు (ఈగ) బ్రతికి లేచినది, |
| తతో వర్షశతే పూర్ణే జ్ఞాతిః ఏకో హి అమారయత్ | ఆ పిమ్మట వంద సంవత్సరాలు నిండగా, తరువాత ఒక జ్ఞాతి ఈగను చంపగా శాపము నుండి విడివడెను, |
| భస్మ ఏవ జీవయామ స కాశ్యాం పంచ తథా అభవన్ | అదే విధంగా కాశీలో భస్మయే ఐదుగురును బ్రతికించినది, |
| దేవాన్ అపి తథా భూతాన్ మాం అపి ఏతాదృశం పురా | దేవతలను కూడా, భూతములను, నన్ను కూడా పూర్వము ఈ భస్మ ఉద్ధరించినది, |
| తస్మాత్ తు భస్మనా జంతుం జీవయామి తదా అనఘే | కావున భస్మముచే ఈగను జీవింపచేయుదును, ఓ పాపరహితా! |
| ఇతి ఏవ ముక్త్వా భగవాన్ దధీచః సమజాయత | అని చెప్పి భగవంతుడైన దధీచి జీవింపచేయగా |

| | |
|---|---|
| స్వరూపం చ తతో గత్వా స్వం ఆశ్రమపదం యయౌ ఇతి | మరలా (మనుష్య) స్వరూపం పొంది (కరుణుడు) తన ఆశ్రమమునకు చేరుకొనెను |
| ఇదానీం అస్య భస్మనః సర్వ అఘ భక్షణ సామర్థ్యం విధత్త ఇతి ఆహ | (కాలాగ్ని రుద్రుడు భుసుండునితో) ఇటువంటి ఈ భస్మనకు సర్వ పాపములను నశింపచేయు సామర్థ్యము ఉన్నది, అని చెప్పెను. |

### 6.4 దేవతల కామ వికార దోషము

| | |
|---|---|
| శ్రీ గౌతమ వివాహ కాలే తాం అహల్యాం దృష్ట్వా సర్వే దేవాః కామాతురా అభవన్ | శ్రీ గౌతమ మహర్షి వివాహ కాలమున అహల్యను చూసి సర్వ దేవతలు కామమోహితులైనారు |
| తదా నష్టజ్ఞానా దుర్వాససం గత్వా పప్రచ్ఛుః | అందుచేత జ్ఞానము నశించినవారై దుర్వాస మహర్షిని చేరి వినయముతో ప్రార్థించెను |
| తత్ దోషం శమయిష్యామి ఇతి ఉవాచ తత్ శతరుద్రేణ మంత్రితం మంత్రేణ | ఆ దోషమును శమింపచేస్తాను అని దుర్వాసుడు చెప్పెను, అతడు శతరుద్రీయముతో మంత్రించబడిన |
| భస్మ వై పురా మయా అపి దత్తం బ్రహ్మహత్యాది శాంతం | భస్మ ఇచ్చి ఇది పూర్వము బ్రహ్మహత్యాది పాపములు పోగొట్టినది |
| ఇతి ఏవ ముక్త్వా దుర్వాసా దత్తవాన్ భస్మ చ ఉత్తమం | అని చెప్పి దుర్వాసుడు ఉత్తమమైన భస్మను వారికి ఇచ్చెను. |

### 6.5 దేవతల శాప విమోచనము

| | |
|---|---|
| జాతా మత్ వచనాత్ సర్వే యూయం తే అధిక తేజసః శతరుద్రేణ మంత్రేణ భస్మోద్ధూళిత విగ్రహాః | [దుర్వాస మహర్షి - ] నా వచనము ప్రకారము మీరందరూ శతరుద్రీయముతో మంత్రించబడిన భస్మను శరీరములందు ధరించినవారై అధిక తేజస్సులైనారు |
| నిర్ధూత రజసః సర్వే తత్ క్షణాత్ చ వయం మునే ఆశ్చర్యం ఏత జ్ఞానీమో భస్మ సామర్థ్యం ఈదృశం | [అప్పుడు ఆ దేవతలందరూ -] ఓ మునీ, భస్మను ధరించిన క్షణమునే మా రజోగుణము తొలగించుకున్నాము. ఈ భస్మము యొక్క సామర్థ్యం చూసి ఆశ్చర్యచకితులం అయినాము. |

### 6.6 హరి హరుల సంవాదము

| | |
|---|---|
| అస్య భస్మనః శక్తిం అన్యాం శృణు | ఈ భస్మ యొక్క శక్తి గూర్చి మరొక ఉదాహరణ విను, |
| ఏతద్ ఏవ హరి శంకరయోః జ్ఞానప్రదం, బ్రహ్మహత్యాది పాపనాశకం, మహావిభూతిదం ఇతి | ఇదే హరిహరులకు జ్ఞానప్రదము, బ్రహ్మహత్యాది పాపములు నశింపచేయగలిగినది, గొప్ప ఐశ్వర్యములు ఇచ్చునది, |

| | |
|---|---|
| శివ వక్షసి స్థితం నఖేన ఆదాయ ప్రణవేన అభిమంత్ర్య | శివ వక్షస్థలమందు భస్మను గోటితో గ్రహించి ఓంకారముచే అభిమంత్రించి |
| గాయత్ర్యా పంచాక్షరేణ అభిమంత్ర్య హరిః మస్తక గాత్రేషు సమర్పయేత్ | గాయత్రీ మఱియు పంచాక్షర మంత్రములచే అభిమంత్రించి నారాయణుడు శిరస్సు ఇతర అవయవములందు ధరించించెను, |
| తథా హృది ధ్యాయస్వ ఇతి హరిం ఉక్త్వా హరః | అప్పుడు హృదయమునందు ధ్యానింపమని హరికి చెప్పెను హరుడు, |
| స్వహృది ధ్యాత్వా దృష్ట అదృష్ట ఇతి శివం ఆహ | తన హృదయమునందు ధ్యానించగా “కనిపించి కనిపించలేదు” అని హరి హరునితో చెప్పెను, |
| తతో భస్మ భక్షయ ఇతి హరిం ఆహ హరః, తతః భక్షయిష్యే | అప్పుడు “భస్మ భక్షించు” అని హరిని హరుడు శాసించెను, అప్పుడు (హరి భస్మను) భక్షించెను, |
| శివం భస్మ స్నాత్వా అహం భస్మనా పురా పృష్ట | శివుని యొక్క భస్మతో ముందు వెనుక భస్మస్నానము చేసి హరి “అహం (శివోఽస్మి)” అని |
| ఈశ్వరం భక్తిగమ్యం భస్మా అభక్షయత్ అచ్యుతః | భక్తిచే పొందబడు ఈశ్వరుని అడిగి భస్మను తీసుకొని హరి భక్షించెను. |
| తత్ర ఆశ్చర్యం అతీవ ఆసీత్ ప్రతిబింబ సముద్యుతిః | అప్పుడు గొప్ప ఆశ్చర్యకరమైన శివుని ప్రతిబింబము ఉదయించినది. |
| వాసుదేవః శుద్ధ ముక్తాఫల వర్ణో అభవత్ క్షణాత్, తదా ప్రభృతి శుక్లా భో వాసుదేవః ప్రసన్నవాన్ | వాసుదేవుడు శుద్ధమైన ముత్యపు వర్ణములో క్షణములో మారిపోయెను, అప్పటి నుండి వాసుదేవుడు (శివునివలె) తెల్లగా మారి ప్రసన్నుడయ్యెను. |
| న శక్యం భస్మనో జ్ఞానే ప్రభావంతే, కుతో విభో, నమస్తే అస్తు, నమస్తే అస్తు, త్వాం అహం శరణం గతః, త్వత్ పాదయుగళే శంభో భక్తిః అస్తు సదా మమ | [హరి ఇలా ప్రార్థించెను - ] భస్మము యొక్క ప్రభావమే తెలియ శక్యము కాదు, ఇక ప్రభువు యొక్క ప్రభావము తెలియునా? నీకు నమస్కారము, నీకు నమస్కారము, నీవే నాకు శరణాగతుడవు. శంభో! నీ పాదయుగళముయందు భక్తి నాకు సదా ఉండు గాక. |
| భస్మ ధారణ సంపన్నో మమ భక్తో భవిష్యతి | [అప్పుడు శివుడు - ] భస్మధారణ చేసే సంపన్నుడు నాకు భక్తుడగును గాక. |

### 6.7 అక్షర పద యోగము, బృహత్ జాబాల తత్త్వ మహిమ

| | |
|---|---|
| అత ఏవ ఏషా భూతిః భూతికరీ ఇతి ఉక్తా | అందుచేతనే ఈ విభూతి మహోన్నతమైన సంపద (స్థితి) కలుగచేయునది అని చెప్పబడుతున్నది |
| అస్య పురస్తాద్ వసవ ఆసన్, రుద్రా దక్షిణత, ఆదిత్యాః పశ్చాత్, విశ్వేదేవా | ఆ అనుభవ స్థితి పొందినవాని యొక్క ముందున వసువులు ఉందురు, దక్షిణమున రుద్రులు, వెనుక ఆదిత్యులు, ఉత్తరమున |

| | |
|---|---|
| ఉత్తరతో, బ్రహ్మ విష్ణు మహేశ్వరా నాభ్యాం, సూర్యా చంద్రం అసౌ పార్శ్వయోః, తత్ ఏతత్ ఋచ అభ్యుక్తం | విశ్వేదేవతలు, నాభియందు బ్రహ్మ విష్ణు మహేశ్వరులు, ప్రక్కలందు సూర్యచంద్రులు ఉందురు, ఈ విధంగా ఋక్కులచే నిర్ణయాత్మకముగా చెప్పబడినది |
| ఋచో అక్షరే పరమే వ్యోమన్ యస్మిన్ దేవా అధివిశ్వే నిషేదుః | ఋక్కులచే (సూచించబడు) అక్షరమైన పరమైన ఆకాశము (చిదాకాశము) నందు విశ్వమునకు అధిష్ఠానమైన దేవతలందరు ఉన్నారు |
| యః తం న వేద కిం ఋచా కరిష్యతి, య ఇత్తత్ విదుః త ఇమే సమాసతే | ఎవరు దానిని తెలుసుకొనరో వారికి ఋక్కులతో ఏమి ప్రయోజనము ఉండును? ఎవరు దానిని తెలుసుకుందురో వారు (పైన చెప్పబడిన) ఆ స్థితిని చేరుకుందురు. |
| య ఏతత్ బృహత్ జాబాలం సార్వకామికం మోక్షద్వారం ఋఙ్మయం యజుర్మయం సామమయం బ్రహ్మమయం అమృతమయం భవతి | ఏదైతే బృహత్ జాబాల తత్త్వం (ఉన్నదో అది) అన్ని కోరికలు తీర్చునది (అనగా కామము దాటించివేయగలిగినది), మోక్షద్వారమై ఉన్నది, ఋక్ మంత్రమయము, యజుర్ మంత్రమయము, సామ మంత్రమయము, బ్రహ్మమయము, అమృతమయము అయిఉన్నది, |
| య ఏతత్ బృహత్ జాబాలం బాలోవా యువావా వేద - స మహాన్ భవతి, స గురుః, సర్వేషాం మంత్రాణాం ఉపదేష్టా భవతి, మృత్యుతారకం, గురుణా లబ్ధం కంఠే బాహౌ శిఖాయాం వా బధ్నీత | ఏదైతే బృహత్ జాబాల తత్త్వం (ఉన్నదో అది) తెలుసుకున్నవాడు బాలుడైనా యువకుడైనా అతడే మహనీయుడు అగును, అతడే గురువు, సర్వ మంత్రములను సారముతో సహా ఉపదేశించగలవాడు అగును, మృత్యువునుండి తరింపచేయునది, గురువుచే లభించిన (బ్రహ్మజ్ఞానము సూచించు ఆ భస్మము) కంఠమునందు బాహువులందు శిఖయందు ధరించవలెను. |
| సప్తద్వీపవతీ భూమిః దక్షిణార్థం న అవకల్పతే, తస్మాత్ శ్రద్ధయా యాం కాం చిత్ గాం దద్యాత్ సా దక్షిణా భవతి | సప్తద్వీపములతో కూడిన ఈ భూమండలమంతా గురుదక్షిణగా ఇచ్చినా సరిపడదు. కనుక, ఈ భస్మ జ్ఞానమును ప్రసాదించిన గురువుకు శ్రద్ధతో ఒక్క గోవును దక్షిణగా ఇచ్చిన చాలును. |

# ఏడవ బ్రాహ్మణము - భస్మ జ్యోతిస్సు

### 7.1 త్రిపుండ్ర విధి

| | |
|---|---|
| అథ జనకో వైదేహో యాజ్ఞవల్క్యం ఉపసమేత్య ఉవాచ | వైదేహుడైన జనకుడు యాజ్ఞవల్క్య మహర్షి దగ్గరకు వచ్చి ఇలా అడిగెను, |
| భగవన్! త్రిపుండ్రవిధిం నో బ్రూహి ఇతి, సహ ఉవాచ - | భగవాన్! త్రిపుండ విధిని (భస్మతో మూడు రేఖలు ధరించు విధి విధానమును) గురించి చెప్పండి. జనకునితో యాజ్ఞవల్క్యుడు ఇట్లు చెప్పెను - |
| సద్యోజాతాది పంచబ్రహ్మమంత్రైః పరిగృహ్య | సద్యోజాత మొదలగు పంచబ్రహ్మ మంత్రములు (సద్యోజాతం ప్రపద్యామి, వామదేవాయ నమో, అఘోరేభ్యో అథ ఘోరేభ్యో, తత్పురుషాయ విద్మహే, ఈశాన సర్వవిద్యానాం) జపిస్తూ భస్మను పరిగ్రహించి, |
| అగ్నిః ఇతి భస్మ ఇతి అభిమంత్ర్య | అగ్నిః ఇతి భస్మ (అగ్నియే ఈ భస్మము) అనే మంత్రముతో అభిమంత్రించి, |
| మానస్తోక ఇతి సముద్ధృత్య | మానస్తోక అనే మంత్రముతో చేతికి భస్మము తీసుకొని, |
| త్రియ ఆయుషం ఇతి జలేన సంసృజ్య | త్రియ ఆయుషం అనే మంత్రముతో నీటితో తడిపి, |
| త్రయంబకం ఇతి శిరో లలాట వక్ష స్కందేషు ధృత్వా పూతో మోక్షీ భవతి | త్రయంబకం అనే మంత్రముతో తలపై, నుదుటిపై, వక్షస్థలముపై, భుజములపై ధరించినచో పవిత్రుడై ప్రశాంత చిత్తుడగును, |
| శతరుద్రేణ యత్ ఫలం అవాప్నోతి తత్ ఫలం అశ్నుతే | శతరుద్ర జపముచే యే ఫలం వచ్చునో ఆ ఫలం వచ్చినవాడు అగును. |
| స ఏష భస్మ జ్యోతిః ఇతి వై యాజ్ఞవల్క్యః | ఇదియే భస్మ జ్యోతిస్సు (విజ్ఞానము), అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను. |

### 7.2 భస్మధారణ ఫలం

| | |
|---|---|
| జనకో హ వైదేహః స హ ఉవాచ యాజ్ఞవల్క్యం - | వైదేహుడైన జనకుడు యాజ్ఞవల్క్య మహర్షిని ఇలా అడిగెను, |
| భస్మ ధారణాత్ కిం ఫలం అశ్నుత ఇతి | భస్మ ధారణ చేత ఏటువంటి ఫలం పొందగలరు, అని. |
| స హ ఉవాచ - తత్ భస్మ ధారణాత్ ఏవ | యాజ్ఞవల్క్యుడు ఇట్లు చెప్పెను - ఆ భస్మధారణ మాత్రముచే |

| | |
|---|---|
| ముక్తిః భవతి | ముక్తి లభించును, |
| శివసాయుజ్యం అవాప్నోతి, న స పునరావర్తతే, న స పునరావర్తతే | శివసాయుజ్యము లభించును, మరలా పునరావృత్తి చెందరు, మరలా పునరావృత్తి చెందరు. |
| స ఏష భస్మ జ్యోతిః, ఇతి వై యాజ్ఞవల్క్యః | ఇదియే భస్మ జ్యోతిస్సు (విజ్ఞానము), అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను. |

| | |
|---|---|
| జనకో హ వైదేహః స హ ఉవాచ యాజ్ఞవల్క్యం - | వైదేహుడైన జనకుడు యాజ్ఞవల్క్య మహర్షిని ఇలా అడిగెను, |
| భస్మ ధారణాత్ కిం ఫలం అశ్నుతే న వా ఇతి | భస్మ ధారణ చేత ఏటువంటి ఫలం పొందగలరు? లేక ఫలం రాదా?, అని (మరల ధృవీకరించుకొనుటకు అడిగెను). |
| తత్ర పరమహంసా నామ సంవర్తక ఆరుణి శ్వేతకేతు దుర్వాస ఋభు నిదాఘ జడభరత దత్తాత్రేయః రైవతక భుసుండ | (అందుకు యాజ్ఞవల్క్యుడు - ) పరమహంసలుగా చెప్పబడు సంవర్తక ఆరుణి, శ్వేతకేతు, దుర్వాసుడు, ఋభువు, నిదాఘుడు, జడభరతుడు, దత్తాత్రేయుడు, రైవతకుడు, భుసుండుడు |
| ప్రభృతయో విభూతి ధారణాత్ ఏవ ముక్తాస్స్యుః | మొదలైనవారు భస్మధారణ (సామ్యజ్ఞానము పొందటము) చేతనే ముక్తులైరి, |
| సః ఏష భస్మ జ్యోతిః, ఇతి వై యాజ్ఞవల్క్యః | ఇదియే భస్మ జ్యోతిస్సు (విజ్ఞానము), అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను. |

### 7.3 భస్మస్నాన ఫలం

| | |
|---|---|
| జనకో హ వైదేహః స హ ఉవాచ యాజ్ఞవల్క్యం - | వైదేహుడైన జనకుడు యాజ్ఞవల్క్య మహర్షిని ఇలా అడిగెను, |
| భస్మస్నానేన కిం జాయత ఇతి | భస్మస్నానము చేత ఏమి ఫలం కలుగును?, అని. |
| యస్య కస్యచిత్ శరీరే యానంతో రోమకూపాః తావంతి లింగాని భూత్వా తిష్ఠంతి | భస్మస్నానము చేసిన వాని శరీరము మీద ఎన్ని రోమకూపములు (వెంట్రుకలు) ఉన్నవో అవన్నీ శివలింగములై ఉండును. |
| బ్రాహ్మణో వా క్షత్రియో వా వైశ్యో వా శూద్రో వా తత్ భస్మధారణాత్ ఏవ | బ్రాహ్మణుడైనా క్షత్రియుడైనా వైశ్యుడైనా శూద్రుడైనా ఆ భస్మధారణ చేతనే |
| తత్ శబ్దస్వరూపం యస్యాం తస్యాం హి ఏవ అవతిష్ఠతే | దేని యందు భస్మ శబ్ద స్వరూపము (భస్మచే సూచించబడు అభేద అద్వైత సామ్య జ్ఞానము) కలదో దాని యందే స్థితి కలిగి ఉండెదరు. |

### 7.4 త్రిపుండ్ర మహాత్మ్యము - ప్రజాపతిచే స్తుతి

| | |
|---|---|
| జనకో హ వైదేహిః పైప్పలాదేన స హ ప్రజాపతిలోకం జగామ తం గత్వా ఉవాచ | (మరొక సందర్భములో) వైదేహుడైన జనకుడు పైప్పలాదునితో (పిప్పల మహర్షి వంశస్థుడు లేక శిష్య పరంపరలోనివాడు) కూడి ప్రజాపతి లోకమునకు వెళ్లి ఈ విధంగా అడిగెను, |
| భో ప్రజాపతే త్రిపుండ్రస్య మాహాత్మ్యం బ్రూహి ఇతి | ఓ ప్రజాపతీ! త్రిపుండ్రము యొక్క మహత్యము చెప్పుము, అని. |
| తం ప్రజాపతిః అబ్రవీత్ అథ ఏవ ఈశ్వరస్య మహాత్మ్యం తథా ఏవ త్రిపుండ్రస్య, ఇతి | ఆ ప్రజాపతి ఇలా చెప్పెను - ఈశ్వరుని యొక్క మహత్తు ఎట్టిదో అట్టిదే త్రిపుండ్రము యొక్క మహత్తు కూడా, అని. |

### 7.5 త్రిపుండ్ర మహాత్మ్యము - విష్ణువుచే స్తుతి

| | |
|---|---|
| అథ పైప్పలాదో వైకుంఠం జగామ తం గత్వా ఉవాచ | అటు పిమ్మట పైప్పలాదుడు వైకుంఠము వెళ్లి ఈ విధంగా అడిగెను, |
| భో విష్ణో త్రిపుండ్రస్య మాహాత్మ్యం బ్రూహి ఇతి | ఓ విష్ణువా! త్రిపుండ్రము యొక్క మహత్యము చెప్పుము, అని. |
| అథ ఏవ ఈశ్వరస్య మహాత్మ్యం తథా ఏవ త్రిపుండ్రస్య ఇతి విష్ణుః ఆహ | [విష్ణువు - ] ఈశ్వరుని యొక్క మహత్తు ఎట్టిదో అట్టిదే త్రిపుండ్రము యొక్క మహత్తు కూడా అట్టిది, అని విష్ణువు చెప్పెను. |

### 7.6 త్రిపుండ్ర మహాత్మ్యము - కాలాగ్ని రుద్రునిచే స్తుతి

| | |
|---|---|
| అథ పైప్పలాదః కాలాగ్ని రుద్రం పరిసమేత్య ఉవాచ అధీహి | అప్పుడు పైప్పలాదుడు కాలాగ్ని రుద్రుని చేరి ఈ విధంగా అడిగెను, |
| భగవన్! త్రిపుండ్రస్య విధిం ఇతి, త్రిపుండ్రస్య విధిం మయా వక్తుం | భగవాన్! త్రిపుండ్ర విధి ఇది అని, త్రిపుండ్రము యొక్క విధిని నాకు చెప్పుము. |
| న శక్యం ఇతి సత్యం ఇతి హ ఉవాచ | [అప్పుడు కాలాగ్ని రుద్రుడు -] త్రిపుండ్రము యొక్క విధిని చెప్పుటకు నాకు సాధ్యము కాదు, ఇది సత్యము, అని చెప్పెను (అనగా అది అంతటి మహత్తరము) |
| అథ భస్మః ఛిన్నః సంసారాత్ ముచ్యతే | ఈ భస్మము సంసారము ఛేదించి ముక్తిని ఇచ్చును, |
| భస్మ శయ్యా శయానః తత్ శబ్దగోచరః | భస్మ శయ్య మీద పడుకున్నవాడు భస్మ శబ్దముచే సూచించబడు అభేద అద్వైత సామ్యజ్ఞానము గోచరించినవాడగును, |

| | |
|---|---|
| శివసాయుజ్యం అవాప్నోతి, న పునరావర్తతే, న పునరావర్తతే | శివసాయుజ్యమును పొందును, పునరావృత్తి పొందదడు, పునరావృత్తి పొందదడు. |
| రుద్ర అధ్యాయీ సన్ అమృతత్వం చ గచ్ఛతి, స ఏష భస్మజ్యోతిః | రుద్రము అధ్యయనము చేయుచూ చిత్తనివృత్తి పొందును మఱియు అమృతత్వము పొందును. ఇదియే భస్మ జ్యోతిస్సు (విజ్ఞానము). |
| విభూతి ధారణాత్ బ్రహ్మైకత్వం చ గచ్ఛతి | విభూతి ధారణచే (అనగా భస్మము సూచించే అద్వైత జ్ఞానము ధారణ చేసుకొనగా) బ్రహ్మైక్య అనుభవము పొందును, |
| విభూతి ధారణాత్ ఏవ సర్వేషు తీర్థేషు స్నాతో భవతి | విభూతి ధారణ మాత్రముచే సర్వ తీర్థములందు స్నానము చేసినవాడగును, |
| విభూతి ధారణాత్ వారాణస్యాం స్నానేన యత్ఫలం అవాప్నోతి తత్ఫలం అశ్నుతే, స ఏష భస్మ జ్యోతిః | విభూతి ధారణచే వారణాసిలో (కాశీ గంగలో) స్నానము చేసిన ఏ ఫలము పొందునో ఆ ఫలము లభించును, ఇదియే భస్మ జ్యోతిస్సు (విజ్ఞానము). |
| యస్య కస్యచిత్ శరీరే త్రిపుండ్రస్య లక్ష్మవర్తతే | ఎవని శరీరము యందు విభూతి త్రిపుండ్రము యొక్క చిహ్నము ఉండునో |
| ప్రథమా ప్రజాపతిః ద్వితీయా విష్ణుః తృతీయా సదాశివ ఇతి, స ఏష భస్మ జ్యోతిః ఇతి | మొదటి రేఖ ప్రజాపతి, రెండవ రేఖ విష్ణువు, మూడవ రేఖ సదాశివుడు (అనగా త్రిపుండ్రము ధరించినవాడు సృష్టి-స్థితి-లయ రూపమైన త్రిమూర్తి స్వరూపుడు) అని అర్థము, ఇదియే భస్మ జ్యోతిస్సు (విజ్ఞానము). |

### 7.7 రుద్రాక్ష ధారణ విధి మఱియు ఫలం

| | |
|---|---|
| అథ కాలాగ్ని రుద్రం భగవంతం సనత్కుమారః పప్రచ్ఛ అధీ హి | అటు పిమ్మట భగవంతుడైన కాలాగ్ని రుద్రుని సనత్కుమారుడు ఈ విధంగా పరిప్రశ్నించెను, |
| భగవన్! రుద్రాక్ష ధారణ విధిం | భగవాన్! రుద్రాక్ష ధారణ విధిని చెప్పుము, |
| స హ ఉవాచ - రుద్రస్య నయనాత్ ఉత్పన్నా రుద్రాక్షా ఇతి లోకే ఖ్యాయంతే | కాలాగ్ని రుద్రుడు ఇట్లు చెప్పెను - రుద్రుని యొక్క నేత్రమునుండి ఉత్పన్నమైనవి రుద్రాక్షలు అని లోకములో ఖ్యాతి ఉన్నది, |
| సదాశివః సంహారకాలే సంహారం కృత్వా సంహార అక్షం ముకుళీ కరోతి | సదాశివుడు సంహారకాలమునందు సంహారము చేసి ఆ సంహారము చేసిన కన్నును మూసికొనెను, |
| తత్ నయనాత్ జాతా రుద్రాక్షా ఇతి హ ఉవాచ | ఆ కన్ను నుండి జనించినవి రుద్రాక్షలు అని చెప్పబడెను, |
| తస్మాత్ రుద్రాక్షత్వం ఇతి | అందుకే వాటికి రుద్రాక్షలు అని పేరు వచ్చినది, |

| | |
|---|---|
| తత్ రుద్రాక్షే వాక్ విషయే కృతే దశ గో ప్రదానేన యత్ ఫలం అవాప్నుఇతి తత్ ఫలం అశ్నుతే | ఈ రుద్రాక్షల గురించి మాట్లాడుకోవటము మాత్రముచే పది గోవులు దానము చేసిన ఫలము లభించును. |
| స ఏష భస్మజ్యోతీ రుద్రాక్ష ఇతి | ఈ రుద్రాక్షయే భస్మజ్యోతి అనబడును, |
| తత్ రుద్రాక్షం కరేణ స్పృష్ట్వా ధారణమాత్రేణ ద్విసహస్ర గోప్రదాన ఫలం భవతి | అటువంటి రుద్రాక్షను చేతితో స్పృశించి ధరించినంత మాత్రముచే రెండు వేల గోవులను దానము చేసిన ఫలము లభించును, |
| తత్ రుద్రాక్షే కర్ణయోః ధార్యమాణే ఏకాదశ సహస్ర గో ప్రదాన ఫలం భవతి | ఆ రుద్రాక్షను చెవులయందు ధరించినచో పదకొండు వేల గోవులను దానము చేసిన ఫలము లభించును, |
| ఏకాదశ రుద్రత్వం చ గచ్ఛతి | ఏకాదశ రుద్రత్వము (మహాదేవ, శివ, మహారుద్ర, శంకర, నీలలోహిత, ఈషణ రుద్ర, విజయ రుద్ర, భీమ రుద్ర, దేవదేవ, భావోద్భవ, ఆదిత్యాత్మక శ్రీరుద్ర), అనగా పదకొండు గుణములు సూచించు రుద్రుల యొక్క తత్వజ్ఞానము పొందెదరు, |
| తత్ రుద్రాక్షే శిరసి ధార్యమాణే కోటి గో ప్రదాన ఫలం భవతి | ఆ రుద్రాక్షలను శిరస్సు యందు ధరించినచో కోటి గోవులను దానము చేసిన ఫలం పొందుదురు, |
| ఏతేషాం స్థానానాం కర్ణయోః ఫలం వక్తుం న శక్యం ఇతి హ ఉవాచ | ఏ ఏ స్థానములలో రుద్రాక్షలను ధరించినందు వలన కలుగు ఫలములు వినుటకు చెప్పుటకు సాధ్యము కాదు (అనగా అంత గొప్ప పుణ్య ఫలములు దక్కును అని), |

| | |
|---|---|
| మూర్ధ్ని చత్వారింశత్, శిఖాయాం ఏకం త్రయం వా, శ్రోత్రయోః ద్వాదశ | శిరస్సునందు నలుబది, శిఖయందు ఒకటి కాని మూడు కాని, చెవులయందు పన్నెండు చొప్పున, |
| కంఠే ద్వాత్రింశత్, బాహ్వోః షోడశ షోడశ | కంఠమునందు ముప్పదిరెండు, బాహువులయందు పదహారు పదహారు చొప్పున, |
| ద్వాదశ ద్వాదశ మణిబంధయోః, షట్ షట్ అంగుష్ఠయోః | పన్నెండు పన్నెండు చొప్పున మణికట్టులయందు, ఆరు ఆరు చొప్పున బొటన వ్రేళ్ళకు, |
| తతః సంధ్యాం సకుశో అహరహర ఉపాసీత అగ్నిః జ్యోతిః ఇత్యాదిభిః అగ్నౌ జుహుయాత్ | ఆ విధంగా రుద్రాక్షధారణ చేసి సంధ్యవేళలలో దర్భలతో ప్రతిదినము ఉపాసిస్తూ “అగ్నిః జ్యోతిః” మొదలగు మంత్రములతో అగ్నియందు హోమము చేయవలెను. |

# ఎనిమిదవ బ్రాహ్మణము - ఈ ఉపనిషత్ అధ్యయనమునకు ఫలస్తుతి

### 8.1 ఫలస్తుతి

| | |
|---|---|
| అథ బృహత్ జాబాలస్య ఫలం నో బ్రూహి భగవన్ ఇతి | ఆ పిమ్మట భుసుండుడు, భగవాన్! బృహత్ జాబాల ఉపనిషత్తు అధ్యయనం చేయుట వలన ఫలము ఏమి, అని అడిగెను. |
| స హ ఉవాచ - | కాలాగ్ని రుద్రుడు ఇలా చెప్పెను - |
| య ఏతత్ బృహత్ జాబాలం నిత్యం అధీతే | ఎవడు ఈ బృహత్ జాబాల ఉపనిషత్తు సారాంశము నిత్యము హృదయంలో మననము చేయునో |
| సః అగ్నిపూతో భవతి, స వాయుపూతో భవతి, స ఆదిత్యపూతో భవతి, స సోమపూతో భవతి, స బ్రహ్మాపూతో భవతి, స విష్ణుపూతో భవతి, స రుద్రపూతో భవతి, స సర్వపూతో భవతి | అతడు అగ్నిచే పవిత్రమైనవాడగును, వాయువుచే పవిత్రమైనవాడగును, సూర్యుడుచే పవిత్రమైనవాడగును, చంద్రునిచే పవిత్రమైనవాడగును, బ్రహ్మచే పవిత్రమైనవాడగును, విష్ణువుచే పవిత్రమైనవాడగును, రుద్రునిచే పవిత్రమైనవాడగును, సర్వ విధములుగా పవిత్రమైనవాడగును. |
| య ఏతత్ బృహత్ జాబాలం నిత్యం అధీయతే | ఎవడు బృహత్ జాబాల ఉపనిషత్ సారాంశము నిత్యము అధ్యయనం చేస్తూ అభ్యాసం చేస్తాడో, |
| సః అగ్నిం స్తంభయతి, స వాయుం స్తంభయతి, స ఆదిత్యం స్తంభయతి, స సోమం స్తంభయతి, స ఉదకం స్తంభయతి, స సర్వాన్ దేవాన్ స్తంభయతి, స సర్వాన్ గ్రహాన్ స్తంభయతి, స విషం స్తంభయతి, స విషం స్తంభయతి | అతడు అగ్నిని స్తంభింపచేయగలడు, వాయువును స్తంభింపచేయగలడు, అతడు సూర్యుడిని స్తంభింపచేయగలడు, చంద్రుడిని స్తంభింపచేయగలడు, నీటిని స్తంభింపచేయగలడు, అతడు సర్వ దేవతలను స్తంభింపచేయగలడు, సర్వ గ్రహాలను స్తంభింపచేయగలడు, అతడు విషమును స్తంభింపచేయగలడు, విషమును సైతం స్తంభింపచేయగలడు! |
| య ఏతత్ బృహత్ జాబాలం నిత్యం అధీతే | ఎవడు బృహత్ జాబాల ఉపనిషత్ సారాంశము నిత్యము అధ్యయనం చేస్తూ అభ్యాసం చేస్తాడో, |
| స మృత్యుం తరతి, స పాప్మానం తరతి, స బ్రహ్మహత్యాం తరతి, స భ్రూణహత్యాం తరతి, స వీరహత్యాం తరతి, స సర్వహత్యాం తరతి | అతడు మృత్యువును దాటగలడు, పాపములను దాటగలడు, అతడు బ్రహ్మహత్యా పాతకము నుండి తరించగలడు, శిశు పిండ హత్యా పాతకము నుండి తరించగలడు, అతడు మనిషి హత్యా పాతకము నుండి తరించగలడు, సర్వ హత్యా |

| | |
|---|---|
| | పాతకముల నుండి తరించగలడు, |
| స సంసారం తరతి, స సర్వం తరతి, స సర్వం తరతి | అతడు సంసారమును దాటగలడు, అతడు సర్వమును దాటగలడు, అతడు సర్వమును దాటగలడు. |
| య ఏతత్ బృహత్ జాబాలం నిత్యం అధీతే | ఎవడు బృహత్ జాబాల ఉపనిషత్ సారాంశము నిత్యము అధ్యయనం చేస్తూ అభ్యాసం చేస్తాడో, |
| స భూలోకం జయతి, స భువర్లోకం జయతి, స సువర్లోకం జయతి, స సత్యలోకం జయతి, స సర్వాన్ లోకాన్ జయతి, స సర్వాన్ లోకాన్ జయతి | అతడు భూలోకమును జయించును, భువర్లోకమును జయించును, సువర్లోకమును జయించును, అతడు సత్యలోకమును జయించును, అతడు సర్వలోకములను జయించును, అతడు సమస్తలోకములను జయించును. |
| య ఏతత్ బృహత్ జాబాలం నిత్యం అధీతే | ఎవడు బృహత్ జాబాల ఉపనిషత్ సారాంశము నిత్యము అధ్యయనం చేస్తూ అభ్యాసం చేస్తాడో, |
| స ఋచో అధీతే, స యజూంషి అధీతే, స సామాని అధీతే, సః అథర్వణం అధీతే, సః ఆంగిరసం అధీతే, స శాఖా అధీతే, స కల్పాన్ అధీతే, స నారాశగ్ంసీః అధీతే, స పురాణాన్ అధీతే | అతడు ఋగ్వేదమును అధ్యయనం చేసినవాడగును, అతడు యజుర్వేదమును అధ్యయనం చేసినవాడగును, అతడు సామవేదమును అధ్యయనం చేసినవాడగును, అతడు అథర్వణవేదమును అధ్యయనం చేసినవాడగును, అతడు వేదములలోని ఆంగీరస శాఖలు మఱియు కల్ప వేదాంగమును అధ్యయనము చేసినవాడగును, అతడు వేదములలోని అగ్ని, నర, శంస మంత్రములు అధ్యయనము చేసినవాడగును, అతడు పురాణములు అధ్యయనం చేసినవాడగును, |
| స బ్రహ్మ ప్రణవం అధీతే, స బ్రహ్మ ప్రణవం అధీతే | అతడు బ్రహ్మమును సూచించు ఓంకార ప్రణవ మంత్రమును భావార్థములతో ధారణ చేసినవాడగును. |
| అనుపనీత శతం ఏకం ఏకేన ఉపనీతేన తత్ సమం | ఉపనయనం కానివారు ఒక వంద మందితో ఉపనయనం చేసుకున్నవాడు ఒక్కడే సమము అగును, |
| ఉపనీత శతం ఏకం ఏకేన గృహస్థేన తత్ సమం | ఉపనయనం చేసుకున్న ఒక వంద మందితో గృహస్థుడైనవాడు ఒక్కడే సమము అగును, |
| గృహస్థ శతం ఏకం ఏకేన వానప్రస్థేన తత్ సమం | గృహస్థులు ఒక వంద మందితో ఒక్క వానప్రస్థుడు సమము అగును, |
| వానపస్థ శతం ఏకం ఏకేన యతినా తత్ సమం | వానప్రస్థులు ఒక వంద మందితో యతి ఒక్కడే సమము అగును, |
| యతీనాం తు శతం పూర్ణం ఏకం ఏకేన రుద్రజాపకేన తత్ సమం | యతులు పూర్తిగా ఒక వంద మందితో రుద్రజపము (భావార్థములతో) చేయువాడు ఒక్కడే సమము అగును, |

| | |
|---|---|
| రుద్రజాపక శతం ఏకం ఏకేన నృసింహతాపిన ఉపనిషత్ అథర్వణ శిరః శిఖా అధ్యాపకేన తత్ సమం | రుద్రజపము చేయువారు ఒక వంద మందితో నృసింహ తాపిన ఉపనిషత్తు కలిగిన అథర్వ శృతి శిఖరం అధ్యయనము (మఱియు బోధ) చేయువాడు ఒక్కడు సమము అగును, |
| అథర్వ శిరః శిఖా అధ్యాపక శతం ఏకం ఏకేన బృహత్ జాబాల ఉపనిషత్ అధ్యాపకేన తత్ సమం | అథర్వ శృతి శిఖరమును అధ్యయనము చేయువారు ఒక వంద మందితో బృహత్ జాబాల ఉపనిషత్తు అధ్యయనము (మఱియు బోధ) చేయువాడు ఒక్కడు సమము అగును, |
| తద్వా ఏతత్ పరంధామ బృహత్ జాబాల ఉపనిషత్ జపశీలస్య | అటువంటి బృహత్ జాబాల ఉపనిషత్ అధ్యాపకునికి అభ్యాసముతో పరంధామము లభించును, |
| యత్ర న సూర్యః తపతి, యత్ర న వాయుః వాతి, యత్ర న చంద్రం ఆభాతి, యత్ర న నక్షత్రాణి భాంతి, యత్ర న అగ్నిః దహతి, యత్ర న మృత్యుః ప్రవిశతి, యత్ర న దుఃఖాని ప్రవిశంతి | ఎక్కడ సూర్యుడు తాపము కలుగచేయడో, ఎక్కడ వాయువు వీచడో, ఎక్కడ చంద్రుడు ప్రకాశించడో, ఎక్కడ నక్షత్రములు ప్రజ్వలించవో, ఎక్కడ అగ్ని దహించదో, ఎక్కడ మృత్యువు ప్రవేశించదో, ఎక్కడ దుఃఖాలు ప్రవేశించవో, |
| సదానందం పరమానందం శాంతం శాశ్వతం సదాశివం బ్రహ్మాది వందితం, యోగి ధ్యేయం పరంపదం యత్ర గత్వా న నివర్తంతే యోగినః | (అటువంటి) సదానందము, పరమానందము, శాంతము, శాశ్వతము, సదాశివము, బ్రహ్మాదులచే నమస్కరించబడు, యోగికి ధ్యానలక్ష్యమైనది అయిన ఏ పరమపదము పొందిన తరువాత యోగులు ఇక తిరిగి పునరావృత్తి కలుగరో అట్టి స్థితిని (ఈ ఉపనిషత్తు అధ్యయనం చేయువాడు) పొందును. |
| తత్ ఏతత్ ఋచాభ్యుక్తం | ఇదే ఋక్కులచే చెప్పబడెను, |
| తద్విష్ణోః పరమపదగ్ం సదా పశ్యంతి సూరయః దివి ఇవ చక్షుః ఆతతం | ఆ విష్ణువుయొక్క పరమపదస్థానము విద్వాంసులు ఆకాశము వలె అంతటా కన్నులు విస్తరించుకొని ఎల్లప్పుడూ చూచుచుందురు, |
| తత్ విప్రాసో విపన్యవో జాగృవాంసః సమింధతే, విష్ణోః యత్ పరమం పదం | అది విప్రులచే నిష్కపటులచే అప్రమత్తులచే ప్రదీపింపబడునది, విష్ణువుయొక్క ఆ పరమపదము, |
| ఓగ్ం సత్యం, ఇతి ఉపనిషత్. | ఓగ్ం సత్యం. ఇట్లు ఈ (బృహత్ జాబాల) ఉపనిషత్ చెప్పబడినది. |

అథర్వణ వేదాంతర్గత

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

# 27 బృహత్ జాబాల ఉపనిషత్

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

## సారాంశ పుష్పమ్

- జాబాల మహర్షి వంశస్థుడైన భుసుండ మహర్షి పరిప్రశ్నించగా కాలాగ్ని రుద్రుడు ఈ ఉపనిషత్తును బోధించెను.
- జగత్ కారణ కార్యములు వర్ణించబడినవి.
- విభూతి మఱియు రుద్రాక్షల మహత్యము గురించి వివరించబడెను.
- ఈశ్వరుని పంచముఖముల నుండి వెలువడిన పంచభూతముల (పృథివి, జలము, అగ్ని, వాయు, ఆకాశము) తత్త్వములను నిర్దేశిస్తూ విభూతి, భసితం, భస్మ, క్షారం, రక్ష అని భస్మమునకు ఐదు నామములు కలవు.
- ఐశ్వర్యము కలుగచేయు కారణము చేత విభూతి అని, సర్వ పాపములను నశింపచేయునది కావున భస్మ అని, భాసించునది (జ్ఞానము ప్రసాదించునది) కనుక భసితం అని, భూత ప్రేత పిశాచ బ్రహ్మరాక్షస అపస్మార (వ్యాధి) మఱియు జనన మరణ సంసార దుఃఖకారణమైన భవ రోగము నుండి రక్షించునది కనుక రక్ష అని భస్మమునకు ఈ ఐదు నామములు వచ్చినవి.
- భస్మ (జ్ఞాన) అగ్ని వర్ణనము చేయబడినది.
- **ప్రతి జీవుని బాహ్య అంతరము కూడా కేవల జ్ఞానరూపమైన అగ్నియే అయిఉన్నది.**
- అగ్నీసోమాత్మకము, విశ్వమయము ఈ (భస్మ జ్ఞాన) అగ్ని అని చెప్పబడెను.
- స్థూల సూక్ష్మ భూతముల యందు రసము తేజము కూడా ఆ అగ్నియే.
- ఇంద్రియశక్తికి ఆధారమైన అనలుడు (కాలాగ్ని) వ్యక్తముగా బాహ్యముఖముగా ఉన్నాడు మఱియు శివశక్త్యాత్మకమైన సోముడు అవ్యక్తుడై అంతర్ముఖముగా ఉన్నాడు.
- అనేకసార్లు ఈ జగత్ అగ్నిచే దగ్ధము అయి ఆ భస్మముగా చేయబడినది. అనగా ఏ అవ్యక్త చిదాత్మయందు అనేకమార్లు అనేక జగత్తులు వ్యక్తమై లయమవుచున్నవో ఆ జ్ఞానాత్మయే భస్మచే సూచించబడుచున్నది.
- గోమయ సేకరణ, గోమూత్ర సేకరణ మఱియు అగ్నిని ప్రతిష్ఠించి వాటితో విభూతిని తయారు చేసుకొను విధానము చెప్పబడినది. ఆ విభూతితో శరీరమంతా రాసుకొనవలెను, అనగా భస్మస్నానము చేయవలెను.
- యోగయుక్తిలేనిచో ప్రకృతి అధికారములో కట్టుబడెదరు.
- ఎవరు భస్మస్నానము చేస్తూ జ్ఞానదృష్టితో ఈ శరీరమును (జీవుడును) శివశక్తిమయముగా అర్థము చేసుకొనెదరో వారు అమృతత్వము పొందెదరు.

- **భస్మస్నాన విధి** (భస్మతో శరీరము మీద చల్లుకొను విధానము) మఱియు **త్రిపుండ్ర విధి** (భస్మతో మూడు రేఖలు శరీర భాగములపై ధరించు విధానము) ఫలశృతితో సహా చెప్పబడెను.

- త్రిపుండ్రక ధారణము త్రిగుణాత్మకము (సత్త్వ, రజో, తమో గుణములకు ఆధారము), త్రయ అగ్ని స్వరూపము (అనగా దక్షిణాగ్ని, గార్హపత్యము, ఆహవనీయము అనబడు యజ్ఞ సంబంధిత త్రేతాగ్నులు), బ్రహ్మ - విష్ణు - మహేశ్వర స్వరూపము. మొదటి రేఖ ప్రజాపతి, రెండవ రేఖ విష్ణువు, మూడవ రేఖ సదాశివుడు (అనగా త్రిపుండ్రము ధరించినవాడు సృష్టి-స్థితి-లయ రూపమైన త్రిమూర్తి స్వరూపుడు) అని అర్థము, ఇదియే భస్మ జ్యోతిస్సు (విజ్ఞానము).

- కావున భస్మ ధారణ ఎల్లప్పుడూ చేయవలెను. అనగా అభేద జ్ఞానము మననము చేస్తూ ఉండవలెను.

- బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు, ఇతర వర్ణాశ్రమములవారికి, ఏ వర్ణాశ్రమమునకు చెందనివారికి - ఎవరు ఏ భస్మాగ్నులు (విరజాగ్ని, ఔపాసనాగ్ని, సమిదాగ్ని, పచనాగ్ని, శ్మశానాగ్ని, దేవాలయాగ్ని, శివాగ్ని మొదలగునవి) ఉపయోగించి భస్మ సేకరించుకొనవలెనో చెప్పబడెను.

- భస్మ మాహాత్మ్యము సోదాహరణముగా చెప్పబడినది.

- శాపగ్రస్తుడై ఈగగా మారిపోయి, ఆ పిమ్మట చనిపోయిన శుచిస్మిత యొక్క భర్తను వసిష్ఠుని భార్యయైన అరుంధతి భస్మ ప్రభావముతో బ్రతికించి శాపవిమోచనము కలిగించెను.

- అటులనే గౌతమ మహర్షి భార్యయైన అహల్యను మోహించిన పాపము వలన పీడింపబడుచున్న దేవతలను దుర్వాస మహర్షి భస్మచే వారి రజోగుణమును పోగొట్టి మఱల సత్వగుణ ప్రధానులుగా చేసెను.

- నిత్య భస్మ జ్ఞాన ధారణ అభ్యాసము చేయువానికి అద్వైత బ్రహ్మానుభవము సిద్ధించును.

- రుద్రాక్ష ధారణ విధి మఱియు ఫలం చెప్పబడెను.

- ఎవడు బృహత్ జాబాల ఉపనిషత్ సారాంశము నిత్యము అధ్యయనం చేస్తూ అభ్యాసం చేస్తాడో అతడు సర్వ లోకములను (భూ, భువ, సువ, మహ, జన, తప, సత్య లోకములను) జయించును, అతడు బ్రహ్మమును సూచించు ఓంకార ప్రణవ మంత్రమును భావార్థములతో ధారణ చేసినవాడగును, అతడు సంసారమును దాటగలడు, అతడు మృత్యువును దాటగలడు.

- యోగికి ధ్యానలక్ష్యమైనది అయిన ఏ పరమపదము పొందిన తరువాత యోగులు ఇక తిరిగి పునరావృత్తి కలుగరో అట్టి స్థితిని ఈ ఉపనిషత్తు అధ్యయనం చేయువాడు పొందును.

---

**బృహత్ జాబాల ఉపనిషత్ సమాప్తము**

అథర్వణ వేదాంతర్గత

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

# 28 త్రిపాద్విభూతి మహానారాయణ ఉపనిషత్

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

## శ్లోక తాత్పర్య పుష్పమ్

**విషయ సూచిక :**


- ఉపనిషత్ పరిచయ శ్లోకము
- ఒకటవ అధ్యాయము (పూర్వ కాండ)
  - బ్రహ్మమునందు నాలుగు పాదముల స్వరూప నిరూపణము
    - 1.1 పరమతత్త్వము గురించి బ్రహ్మదేవుని ప్రశ్న
    - 1.2 బ్రహ్మదేవుడు చేయు మహావిష్ణు స్తుతి
    - 1.3 ప్రసన్నుడైన మహావిష్ణువు చెప్పనారంభించుట
    - 1.4 పరమతత్త్వమైన పరబ్రహ్మము యొక్క వర్ణన
    - 1.5 పరబ్రహ్మము యొక్క నాలుగు పాదములు
    - 1.6 పరబ్రహ్మమునకు సంజ్ఞాపూర్వకమైన ఆదినారాయణుని వర్ణన
- రెండవ అధ్యాయము (పూర్వ కాండ)
  - బ్రహ్మమునందు సాకార నిరాకార స్వరూప నిరూపణం
    - 2.1 సాకార మహానారాయణునికి నిత్యత్వం ఎట్లు పొసగును? అను ప్రశ్న
    - 2.2 నారాయణుని యందు అనిత్యత్వము పరిహరించుట
    - 2.3 నారాయణుని సాకార విధములు
    - 2.4 నారాయణుని ఉపాధి సహిత సాకారము
    - 2.5 నారాయణుని ఉపాధి రహిత సాకారము
    - 2.6 ఉపాధి రహిత సాకార విధములలో భేదము ఏమీ లేదు
    - 2.7 నారాయణుని సాకార నిరాకర ఉభయాత్మకము
    - 2.8 నారాయణుని సాకార-నిరాకరములు స్వభావ సిద్ధములు
    - 2.9 ఆదినారాయణుని ఉన్మేష నిమేషములు
    - 2.10 అవిద్యా ఆవిర్భావ క్రమము
    - 2.11 విరాట్ స్వరూప ప్రపంచ ఆవిర్భావము
    - 2.12 అండ నారాయణుని నుండి సృష్టి వ్యాప్తి
- మూడవ అధ్యాయము (పూర్వ కాండ)
  - బ్రహ్మమునందు మూల అవిద్యా ప్రలయ స్వరూప నిరూపణం
    - 3.1 ప్రపంచ ఉత్పత్తి క్రమము గురించి ప్రశ్న

- 3.2 ప్రపంచము నిత్యమా? అనిత్యమా?
- 3.3 విద్యా ప్రపంచము
- 3.4 అవిద్యా ప్రపంచ ఆవిర్భావము
- 3.5 అవిద్యా ప్రపంచ ఉపసంహారము
- 3.6 అవిద్యా ప్రపంచము విరాట్ పురుషునిలో ప్రలయము
- 3.7 విరాట్ పురుషుడు అవిద్యాండ ఆదినారాయణునిలో లీనమగుట
- 3.8 ఆదినారాయణుడు స్వస్వరూప నిర్గుణ బ్రాహ్మీ స్థితిని పొందుట

నాలుగవ అధ్యాయము (పూర్వ కాండ)

- మహా మాయా అతీత, అఖండ, అద్వైత, పరమానంద లక్షణ, పరబ్రహ్మణ పరమతత్త్వ స్వరూప నిరూపణం
    - 4.1 మాయా ఉపాధి విలీనమైన అఖండ ఆనంద బ్రహ్మ స్వరూపము
    - 4.2 బ్రహ్మము యొక్క నాలుగు పాదముల భేద అభేదములు
    - 4.3 ఆది నారాయణుని యొక్క ఉన్మేష నిమేషములు
    - 4.4 మహామాయా విలాసము

ఐదవ అధ్యాయము (ఉత్తర కాండ)

- సంసార తరుణ ఉపాయ కథన ద్వారా పరమ మోక్ష మార్గ స్వరూప నిరూపణం
    - 5.1 అవిద్యా పునః పునః ప్రచోదితము
    - 5.2 మోక్ష ఉపాయము ఏది?
    - 5.3 వాసనా బలము
    - 5.4 బ్రహ్మ భావము ఎందుకు కలుగుటలేదు?
    - 5.5 బ్రహ్మ భావము ఎప్పుడు కలుగును?
    - 5.6 బ్రహ్మ భావము పొందు విధము
    - 5.7 బ్రహ్మ జ్ఞాని భౌతిక దేహమును ఇచ్ఛాపూర్వకముగా వదలుట
    - 5.8 బ్రహ్మ భావములో ఊర్ధ్వలోక పయనము
    - 5.9 బ్రహ్మ భావములో ఇంకా ఊర్ధ్వలోక పయనము
    - 5.10 బ్రహ్మ భావములో ఇంకా ఇంకా ఊర్ధ్వలోక పయనము

ఆరవ అధ్యాయము (ఉత్తర కాండ)

- పరమ మోక్ష మార్గ స్వరూప నిరూపణం
    - 6.1 బ్రహ్మాండ అనుభూతి
    - 6.2 బ్రహ్మాండ వర్ణన
    - 6.3 మహానారాయణునిలో బ్రహ్మాండములు
    - 6.4 బ్రహ్మాండ జాలమును దాటి మహావిరాట్ పదము పొందుట
    - 6.5 మహావిరాట్ స్వరూప వర్ణన
    - 6.6 వైష్ణవీ మహా యోగమాయ వర్ణన
    - 6.7 అవిద్యా పాద వైకుంఠ వర్ణన
    - 6.8 విష్వక్సేనుని వర్ణన
    - 6.9 నారాయణ సారూప్యమును పొందుట
    - 6.10 మోక్ష సామ్రాజ్య లక్ష్మిని సేవించుట
    - 6.11 శ్రీ తులసీ వైకుంఠ వర్ణన

- 6.12 బోధానంద వనము చేరుట
- 6.13 బ్రహ్మవిద్యా పాద వైకుంఠ వర్ణన
- 6.14 ఆదినారాయణునితో ఏకత్వము

ఏడవ అధ్యాయము (ఉత్తర కాండ)

- పరమ మోక్ష స్వరూప నిరూపణ ద్వారా త్రిపాద్విభూతి పరమ వైకుంఠ మహానారాయణ యంత్ర స్వరూప నిరూపణం
  - 7.1 బ్రహ్మానంద విభూతులు దర్శించుట
  - 7.2 సుదర్శన వైకుంఠపురం
  - 7.3 సుదర్శన మహాచక్రం
  - 7.4 సుదర్శన పురుషుడి దర్శనము
  - 7.5 అద్వైత స్థానమును పొందుట
  - 7.6 అద్వైత స్థాన వర్ణన
  - 7.7 త్రిపాద్విభూతి వైకుంఠ స్థానం వర్ణన
  - 7.8 పరమ వైకుంఠ నారాయణ యంత్రం
  - 7.9 యంత్ర నిర్మాణము
  - 7.10 యంత్ర మహిమ

ఎనిమిదవ అధ్యాయ (ఉత్తర కాండ)

- పరమ సాయుజ్య ముక్తి స్వరూప నిరూపణం
  - 8.1 అభేదములో వస్తు భేదము
  - 8.2 అవిద్యా పాదము మఱియు ఇతర పాద త్రయముల కర్తవ్యము
  - 8.3 బ్రహ్మ ఉపాసన
  - 8.4 బ్రహ్మ ఐక్యము
  - 8.5 సాలంబ, నిరాలంబ యోగములు
  - 8.6 భక్తి యోగ ప్రాశస్త్యము
  - 8.7 ఉపాసకుడు సాక్షాత్ నారాయణుడు అగుట
  - 8.8 మహావిష్ణువు అంతిమ బోధ
  - 8.9 ఫలశృతి

# ఉపనిషత్ పరిచయ శ్లోకము

| | |
|---|---|
| యత్ర అపహ్నవతాం యాతి స్వ అవిద్యా పద విభ్రమః | అవిద్యా స్థితులలో ఉన్న తన (అధ్యాయి) యొక్క మతి భ్రమణము ఎక్కడకు వెళ్ళి పూర్తిగా ఆగి లయించిపోవునో |
| త్రిపాద్ నారాయణ ఆఖ్యాం తత్ స్వ మాత్రం అవశిష్యతే | త్రిపాద్ నారాయణ నామముతో చెప్పబడిన ఈ ఉపనిషత్ అక్కడకు (నారాయణ పదమునకు) తన (అధ్యాయి) యొక్క మతిని చేర్చి లయింపచేయును. |

**NOTE:**

పౌరాణికముగా భాగవతములోని బలి చక్రవర్తి ఆఖ్యానమునందు, వామన అవతారములో ఒక అడుగుతో భూమండలమును, రెండో అడుగుతో మిగిలిన విశ్వమంతటినీ, మూడో అడుగుతో అహంకార పూరిత అంతరంగమును కొలచి సర్వమూ తనలోనే ఉన్నదని ప్రకటిస్తూ, సర్వమునకు తాను వేరై ఉన్న తత్త్వము త్రిపాద్విభూతి మహానారాయణుడు.

కానీ, ఈ ఉపనిషత్తులో పరమ తత్త్వము అర్థం చేసుకొనుటకు అపరిమిత, అఖండ పరబ్రహ్మమును కొలత బద్ధతలేని నాలుగు పాదములుగా (అంశలు, Facets) కల్పించబడినది. మొదటిది, క్రిందదియైన అవిద్యా పాదమందు కార్యకారణజాలము, అండ పిండ బ్రహ్మాండములన్నీ ప్రకటితమైనవి. ఇతరములైన విద్య, ఆనంద, తురీయ పాద త్రయము సర్వాతీత మోక్ష స్థానమునకు ప్రతీకము.

వస్తు జాలమంతా ఆకాశము (Space) యందే ఉన్నా, ఆకాశము వాటిచే స్పృశించబడదు. అట్లే త్రిపాద్విభూతి మహానారాయణుడు తానే దృశ్య కోటి అగుచూ దానికి అతీతముగా ఉన్నాడు. అదే ప్రతీ జీవుని, ప్రతీ వస్తువు యొక్క వాస్తవ పరమ తత్త్వ స్వరూపము అని ఈ ఉపనిషత్తుచే నిరూపించబడినది.

ఈశ్వరుడు విద్యా అవిద్యా స్వరూపుడు. బ్రహ్మజ్ఞానమే విద్యగా, మిగిలిన అన్ని విషయ జ్ఞానములు అవిద్యగా వేదాంతులచే వర్ణించబడును. కేవలము విషయ జ్ఞానములలో మతి భ్రమణము చేయుచున్నవానికి ఈ ఉపనిషత్ అధ్యయనము చేయుటచేత తన యొక్క మహానారాయణ పరమపదమునందు మతి లయించును.

## ఒకటవ అధ్యాయము (పూర్వ కాండ)

# బ్రహ్మమునందు నాలుగు పాదముల స్వరూప నిరూపణము

### 1.1 పరమతత్త్వము గురించి బ్రహ్మదేవుని ప్రశ్న

| | |
|---|---|
| ఓం అథ పరమ తత్త్వ రహస్యం జిజ్ఞాసుః పరమేష్ఠీ | ఓం. అప్పుడు పరమ తత్త్వ రహస్యమును జిజ్ఞాసతో తెలుసుకొనగోరి పరమేష్ఠి (బ్రహ్మదేవుడు) |
| దేవమానేన సహస్ర సంవత్సరం తపః చచార | దేవమాన కాలము ప్రకారము వేయి సంవత్సరములు తపించెను |
| సహస్ర వర్షే అతీతే అతి ఉగ్ర తీవ్ర తపసా ప్రసన్నం భగవంతం మహావిష్ణుం బ్రహ్మ పరిపృచ్ఛతి - | వేయి సంవత్సరములు నిండిన తరువాత అతి ఉగ్రమైన ఆ తపస్సకు ప్రసన్నుడైన భగవంతుడైన మహావిష్ణువుని బ్రహ్మదేవుడు పరిప్రశ్నించెను - |
| భగవన్ పరమ తత్త్వ రహస్యం మే బ్రూహి ఇతి. | భగవాన్! **పరమ తత్త్వ రహస్యమును నాకు వివరించుము -** అని.<br>[Fundamentally, what is the essence of everything at core?] |

### 1.2 బ్రహ్మదేవుడు చేయు మహావిష్ణు స్తుతి

| | |
|---|---|
| పరమ తత్త్వ రహస్యస్య వక్తా త్వం ఏవ, న అన్యః కశ్చిత్ అస్తి | పరమ తత్త్వ రహస్యమును చెప్పగలిగినది నీవు మాత్రమే, మరి ఎవ్వరూ లేరు. |
| తత్ కథం ఇతి తత్ ఏవ ఉచ్యతే | అది ఎట్లు అనగా అదే (ఇప్పుడు) చెప్పబడుచున్నది. |
| త్వం ఏవ సర్వజ్ఞః, త్వం ఏవ సర్వశక్తిః | నీవే సర్వజ్ఞుడవు, నీవే సర్వశక్తివి |
| త్వం ఏవ సర్వ ఆధారః, త్వం ఏవ సర్వ స్వరూపః | నీవే సర్వమునకు ఆధారుడవు, నీవే సర్వ స్వరూపుడవు |
| త్వం ఏవ సర్వ ఈశ్వరః, త్వం ఏవ సర్వ ప్రవర్తకః | నీవే సర్వమునకు ఈశ్వరుడవు, నీవే సర్వముగా ప్రవర్తించువాడవు |
| త్వం ఏవ సర్వ పాలకః, త్వం ఏవ సర్వ నివర్తకః | నీవే సర్వమును పాలించువాడవు, నీవే సర్వమును లయింపచేయువాడవు |

| | |
|---|---|
| త్వం ఏవ సత్ అసత్ ఆత్మకః, త్వం ఏవ సత్ అసత్ విలక్షణః | నీవే సత్ అసత్తులకు ఆత్మవు, నీవే సత్ అసత్ వివిధ విశేష లక్షణములు ప్రకటించుకొనుచున్నవాడవు |
| త్వం ఏవ అంతః బహిః వ్యాపకః, త్వం ఏవ అతి సూక్ష్మతరః | నీవే అంతరమున బాహ్యమున వ్యాపించినవాడవు, నీవే సూక్ష్మాతి సూక్ష్మము |
| త్వం ఏవ అతి మహతో మహీయాన్ | నీవే (నా బుద్ధికి తోచుచున్న) అత్యంత మహత్తరము కన్నా మహత్తరుడవు |
| త్వం ఏవ అసి మూల అవిద్యా విరహః, త్వం ఏవ సర్వ మూలా అవిద్యా నివర్తకః | నీవే మూల అవిద్యను వదిలింపచేయగలవాడవు, నీవే మూల అవిద్యను లయింపచేయగలవాడవు<br><br>[నేను పరిమితుడను అను దృఢభావమే మూల అవిద్య] |
| త్వం ఏవ విద్యా ఆధారకః, త్వం ఏవ విద్యా వేద్యః | నీవే విద్యకు ఆధారుడవు, నీవే విద్యను తెలిసినవాడవు |
| త్వం ఏవ విద్యా స్వరూపః, త్వం ఏవ విద్యా అతీతః | నీవే విద్యా స్వరూపుడవు, నీవే విద్యకు అతీతుడవు |
| త్వం ఏవ సర్వ కారణ హేతుః, త్వం ఏవ సర్వ కారణ సమిష్టిః | నీవే సర్వ కారణములకు మూలకారణము, నీవే సర్వ కారణ సమిష్టివి |
| త్వం ఏవ సర్వ కారణ వ్యష్టిః, త్వం ఏవ అఖండ ఆనందః | నీవే సర్వ కారణ వ్యష్టివి, నీవే అఖండ అనంద స్వరూపుడవు |
| త్వం ఏవ పరిపూర్ణ ఆనందః, త్వం ఏవ నిరతిశయ ఆనందః | నీవే పరిపూర్ణ ఆనంద స్వరూపుడవు, నీవే సాటి లేని ఆనంద స్వరూపుడవు |
| త్వం ఏవ తురీయ తురీయః, త్వం ఏవ తురీయ అతీతః | నీవే తురీయమునకు తురీయుడవు, నీవే తురీయమునకు అతీతుడవు |
| త్వం ఏవ అనంత ఉపనిషద్ విమృగ్యః | నీవే అనంత ఉపనిషత్తులచే అన్వేషించబడుచున్నవాడవు |
| త్వం ఏవ అఖిల శాస్త్రైః విమృగ్యః | నీవే అఖిల శాస్త్రములచే అన్వేషించబడుచున్నవాడవు |
| త్వం ఏవ బ్రహ్మ ఈశాన పురందర పురోగమైః | నీవే బ్రహ్మ, రుద్ర, పురందరుడు (ఇంద్రుడు) వీరికి మునుముందే ఉన్నవాడవు |
| అఖిల అమరైః అఖిల ఆగమైః విమృగ్యః | అఖిల అమరులచేత, అన్ని ఆగమ శాస్త్రములచే అన్వేషించబడుచున్నవాడవు |
| త్వం ఏవ సర్వ ముముక్షుభిః విమృగ్యః | నీవే సర్వ ముముక్షువులచే అన్వేషించబడుచున్నవాడవు |

| | |
|---|---|
| త్వం ఏవ అమృతమయైః విమృగ్యః | నీవే అమృతమయులచే (దేవతలచే) అన్వేషించబడుచున్నవాడవు |
| త్వం ఏవ అమృతమయః, త్వం ఏవ అమృతమయః, త్వం ఏవ అమృతమయః | నీవే అమృతమయుడవు, నీవే అమృతమయుడవు, నీవే అమృతమయుడవు |
| త్వం ఏవ సర్వం, త్వం ఏవ సర్వం, త్వం ఏవ సర్వం | నీవే సర్వము, నీవే సర్వము, నీవే సర్వము |
| త్వం ఏవ మోక్షః, త్వం ఏవ మోక్షదః, త్వం ఏవ అఖిల మోక్ష సాధనం | నీవే మోక్షమువు, నీవే మోక్ష ప్రసాదకుడవు, నీవే అఖిల మోక్ష సాధనము<br>[మోక్షము అనగా అజ్ఞాన గ్రంథులు (blocks of ignorance) నుండి బుద్ధి విడివడుట] |
| న కించిత్ అస్తి త్వత్ వ్యతిరిక్తం | నీకంటే వేరుగా ఏదీ లేదు |
| త్వత్ వ్యతిరిక్తం యత్ కించిత్ ప్రతీయతే తత్ సర్వం బాధితం ఇతి నిశ్చితం | నీకంటే వేరుగా ఏ కించిత్ ఉన్నదనిపించినా అది అంతయూ అసంబద్ధము. ఇది నిశ్చితము. |
| తస్మాత్ త్వం ఏవ వక్తా, త్వం ఏవ గురుః | అందుచేత నీవే (పరమ తత్త్వ రహస్యము చెప్పుటకు) వక్తవు, నీవే గురుడవు |
| త్వం ఏవ పితా, త్వం ఏవ సర్వ నియంతా, | నీవే తండ్రివి, నీవే సర్వ నియంతవు |
| త్వం ఏవ సర్వం, త్వం ఏవ సదా ధ్యేయ ఇతి సునిశ్చితః | నీవే సర్వము, నీవే సర్వదా తెలియబడువాడవు. ఇది సునిశ్చితము. |

**1.3 ప్రసన్నుడైన మహావిష్ణువు చెప్పనారంభించుట**

| | |
|---|---|
| పరమ తత్త్వజ్ఞః తం ఉవాచ మహావిష్ణుః అతి ప్రసన్నో భూత్వా | ఆ విధముగా బ్రహ్మదేవుడు స్తుతించగా పరమ తత్త్వజ్ఞుడైన మహావిష్ణువు అతి ప్రసన్నుడై |
| సాధు సాధు ఇతి సాధు ప్రశగ్ంసా పూర్వకం | "బాగు, బాగు!" అని సాధు ప్రశంసా పూర్వకముగా |
| సర్వం పరమ తత్త్వ రహస్యం తే కథయామి | పరమ తత్త్వ రహస్య సర్వమూ నీకు చెప్పెదను |
| సావధానేన శృణు, బ్రహ్మన్! | సావధానుడవై వినుము, బ్రహ్మదేవా! |
| దేవదర్శీ ఇతి ఆఖ్యా అథర్వ శాఖాయాం | దేవదర్శి అని చెప్పబడు అథర్వ (వేద) శాఖలోని పరమ తత్త్వ |

| | |
|---|---|
| పరమ తత్త్వ రహస్య ఆఖ్యా | రహస్యము అని చెప్పబడు |
| అథర్వణ మహానారాయణ ఉపనిషది గురు శిష్య సంవాదః పురాతనః ప్రసిద్ధతయా జాగర్తి | అథర్వణ మహానారాయణ ఉపనిషత్తులో గురు శిష్య సంవాదము పురాతనమై ప్రసిద్ధమై జాగృతమై ఉన్నది |
| పురా తత్ స్వరూప జ్ఞానేన మహాంతః సర్వే బ్రహ్మభావం గతాః | పూర్వము దాని స్వరూప జ్ఞానముచే మహాత్ములు అందరూ బ్రహ్మభావము పొందినారు |
| యస్య శ్రవణేన సర్వ బంధాః ప్రవినశ్యంతి | దేనిని శ్రవణము చేయుటచే సర్వ బంధములు సమూలముగా నశించునో |
| యస్య జ్ఞానేన సర్వ రహస్యం విదితం భవతి | దేని యొక్క జ్ఞానముచే సర్వ రహస్యము విదితమగునో |
| తత్ స్వరూపం కథం ఇతి | దాని స్వరూపము ఎట్టిదనదో చెప్పుచున్నాను |

### 1.4 పరమతత్త్వమైన పరబ్రహ్మము యొక్క వర్ణన

| | |
|---|---|
| శాంతో దాంతో అతివిరక్తః సుశుద్ధో గురుభక్తః తపోనిష్ఠః శిష్యో బ్రహ్మనిష్ఠం గురుం ఆసాద్య | శాంతుడు, నిగ్రహసంపన్నుడు, అతివిరక్తుడు, సుశుద్ధుడు, గురుభక్తి గలవాడు, తపోనిష్ఠుడు అయిన శిష్యుడు బ్రహ్మనిష్ఠుడైన గురువు వద్దకు చేరి |
| ప్రదక్షిణ పూర్వకం దండవత్ ప్రణమ్య ప్రాంజలిః భూత్వా వినయేన ఉపసంగమ్య | ఎదురుగా వచ్చి, సాష్టాంగ ప్రణామము చేసి, దోసిలితో అంజలి ఘటించి, వినయముగా దగ్గరకు చేరి |
| భగవన్! గురో! మే పరమతత్త్వ రహస్యం వివిచ్య వక్తవ్యం ఇతి | భగవాన్! గురుదేవా! నాకు పరమ తత్త్వ రహస్యము బాగుగా నిర్ణయించి చెప్పవలసినది అనెను. |
| అతి ఆదర పూర్వకం అతి హర్షేణ శిష్యం బహూకృత్య గురుః వదతి | అతి ఆదరపూర్వకముగా, అతి సంతోషముతో, శిష్యుని అనేక విధములుగా అభినందించి గురువు ఈ విధముగా చెప్పెను. |
| పరమతత్త్వ రహస్య ఉపనిషత్ క్రమః కథ్యతే | పరమ తత్త్వ రహస్య ఉపనిషత్ క్రమము ఎట్టిదనగా |
| సావధానేన శ్రూయతాం | సావధానముగా వినుము |
| కథం బ్రహ్మ? | బ్రహ్మము ఎట్టిది? అనగా |
| కాలత్రయా అబాధితం బ్రహ్మ, సర్వకాల అబాధితం బ్రహ్మ, | (భూత, భవిష్యత్, వర్తమానము అను) మూడు కాలములచే బాధించబడనిది బ్రహ్మము, సర్వ కాలముచే స్పృశించబడనిది బ్రహ్మము |

| | |
|---|---|
| సగుణ నిర్గుణ స్వరూపం బ్రహ్మ | సగుణ నిర్గుణ స్వరూపము బ్రహ్మము |
| ఆది మధ్య అంత శూన్యం బ్రహ్మ | ఆదిమధ్యాంత రహితము బ్రహ్మము |
| సర్వం ఖలు ఇదం బ్రహ్మ | సర్వమూ కూడా నిక్కముగా బ్రహ్మమే |
| మాయాతీతం గుణాతీతం బ్రహ్మ | మాయాతీతము, గుణాతీతము బ్రహ్మము |
| అనంతం అప్రమేయ అఖండ పరిపూర్ణం బ్రహ్మ | అనంతము, అప్రమేయము, అఖండము, పరిపూర్ణము బ్రహ్మము |
| అద్వితీయ పరమానంద శుద్ధ బుద్ధ ముక్త సత్య స్వరూప వ్యాపక అభిన్న అపరిచ్ఛిన్నం బ్రహ్మ | అద్వితీయము, పరమానందము, శుద్ధ బుద్ధము (Absolute Consciousness), ముక్తము, సత్య స్వరూపము, సర్వ వ్యాపకము, అభిన్నము, అపరిచ్ఛిన్నము బ్రహ్మము |
| సత్ చిత్ ఆనంద స్వప్రకాశం బ్రహ్మ | సత్ చిత్ ఆనంద స్వప్రకాశము బ్రహ్మము |
| మనో వాచాం అగోచరం బ్రహ్మ | మనస్సుకు వాక్కునకు గోచరము కానిది బ్రహ్మము |
| అఖిల ప్రమాణ అగోచరం బ్రహ్మ | అన్ని ప్రమాణాలకు అగోచరము బ్రహ్మము |
| అమిత వేదాంత వేద్యం బ్రహ్మ | అమిత వేదాంత వేద్యము బ్రహ్మము |
| దేశతః కాలతో వస్తుతః పరిచ్ఛేద రహితం బ్రహ్మ | దేశము (space) చేత, కాలము (time) చేత, వస్తువు (object) చేత పరిచ్ఛేద రహితము బ్రహ్మము |
| సర్వ పరిపూర్ణం బ్రహ్మ | సర్వము పరిపూర్ణముగా బ్రహ్మమే అయి ఉన్నది |
| తురీయం నిరాకారం ఏకం బ్రహ్మ | తురీయము (జాగృత్, స్వప్న, సుషుప్తి అను మూడు స్థితులకు సాక్షియైన నాలుగవది), నిరాకారము, ఏకము బ్రహ్మము |
| అద్వైతం అనిర్వాచ్యం బ్రహ్మ | అద్వైతము, నిర్వచింపలేనిది బ్రహ్మము |
| ప్రణవాత్మకం బ్రహ్మ | ప్రణవాత్మకము బ్రహ్మము |
| ప్రణవాత్మకత్వేన ఉక్తం బ్రహ్మ | ప్రణవాత్మకత్వముతో చెప్పబడునది బ్రహ్మము |
| ప్రణవాది అఖిల మంత్ర ఆత్మకం బ్రహ్మ | ప్రణవము మొదలైన అఖిల మంత్రాత్మకము బ్రహ్మము |

**1.5 పరబ్రహ్మము యొక్క నాలుగు పాదములు**

| | |
|---|---|
| పాద చతుష్టయ ఆత్మకం బ్రహ్మ | పాద చతుష్టయాత్మకము బ్రహ్మము |
| కిం తత్ పాద చతుష్టయం బ్రహ్మ భవతి? | **బ్రహ్మమునకు ఆ నాలుగు పాదములు** ఏవి అనగా |
| అవిద్యా పాదః సువిద్యా పాదః ఆనంద | **అవిద్యా పాదము , సువిద్యా పాదము , ఆనంద పాదము ,** |

| | |
|---|---|
| పాదః తురీయ పాదః ఇతి | **తురీయ పాదము** అనునవి<br><br>[NOTE: పాదము అనునది ఒక కల్పిత విభాగము (అంశ, Facet). అనిర్వచనీయము, అనిర్దేశ్యము అయిన బ్రహ్మము యొక్క పూర్ణత్వమును అర్థం చేసుకొనుటకు గురువు ముందుగా ఒక విధమైన విభజన కల్పించుచున్నాడు.] |
| తురీయ పాదః తురీయ తురీయం తురీయాతీతం చ | తురీయ పాదుడు a తురీయ తురీయము మఱియు తురీయాతీతము |
| కథం పాద చతుష్టయస్య భేదః? | నాలుగు పాదములకు భేదము ఏమి అనగా |
| అవిద్యా పాదః ప్రథమః పాదో, విద్యా పాదో ద్వితీయ, ఆనంద పాదః తృతీయ, తురీయ పాదః తురీయ ఇతి | అవిద్యా పాదము ప్రథమ పాదము, విద్యా పాదము రెండవది, ఆనంద పాదము మూడవది, తురీయ పాదము నాలుగవది |
| మూల అవిద్యా ప్రథమ పాదే న అన్యత్ర | మూల అవిద్య ప్రథమ పాదమందు ఉండును, మరే పాదమునందు ఉండదు |
| విద్య ఆనంద తురీయ అంశాః సర్వేషు పాదేషు వ్యాప్య తిష్ఠంతి | విద్య, ఆనంద, తురీయ అంశలు అన్ని పాదములందు వ్యాపించి ఉండును |
| ఏవం తర్హి విద్యాదీనాం భేదః కథం ఇతి? | కనుక విద్య మొదలగు పాదములకు భేదము ఎట్లు ఉన్నది అనగా |
| తత్ తత్ ప్రాధాన్యేన తత్ తత్ వ్యపదేశో వస్తుతస్ తు అభేద ఏవ | ఆయా ప్రాధాన్యములచే ఆయా పాదములు నిర్దేశింపబడినవి, నిజానికి ఏ భేదము లేదు |
| తత్ర అధస్తనం ఏకం పాదం అవిద్యా శబలం భవతి | అక్కడ క్రింద ఒక పాదము (అనగా అవిద్యా పాదము) అవిద్యచేత వేరుగా ఉన్నది |
| ఉపరితన పాదత్రయగ్ం శుద్ధ బోధానంద లక్షణం అమృతం భవతి | పైన మూడు పాదములు శుద్ధ బోధ ఆనంద లక్షణముల చేత అమృతము అయి ఉన్నది |
| తత్ చ అలౌకిక పరమానంద లక్షణ అఖండ అమిత తేజో రాశిః జ్వలతి | మఱియు అది (బ్రహ్మము) అలౌకిక పరమానంద లక్షణము, అఖండ అమిత తేజోరాశిమయముగా జ్వలించును |
| తత్ చ అనిర్వాచ్యం అనిర్దేశ్యం అఖండ ఆనంద ఏక రసాత్మకం భవతి | అది (బ్రహ్మము) నిర్వచింపలేనిది, నిర్దేశింపలేనిది, అఖండ ఆనంద ఏక రసాత్మకము అయినది |
| తత్ర మధ్యమ పాదం మధ్య ప్రదేశే అమిత తేజః ప్రవాహా ఆకారతయా నిత్య వైకుంఠం విభాతి | అందు మధ్యమ పాదము (ఆనంద పాదము) మధ్య ప్రదేశమున అమిత తేజో ప్రవాహా ఆకారమున నిత్య వైకుంఠమై ప్రకాశించును. |

### 1.6 పరబ్రహ్మమునకు సంజ్ఞాపూర్వకమైన ఆదినారాయణుని వర్ణన

| | |
|---|---|
| తత్ చ నిరతిశయ ఆనంద అఖండ బ్రహ్మానంద నిజమూర్తి ఆకారేణ జ్వలతి | మఱియు అది (బ్రహ్మము) నిరతిశయ (సాటి లేని) ఆనంద, అఖండ బ్రహ్మానంద నిజమూర్తి (తనకు తానే అయిన) ఆకారమున జ్వలించును |
| అపరిచ్ఛిన్న మండలాని యథా దృశ్యంతే | అపరిచ్ఛిన్న మండలములు ఏ విధంగా కనిపించునో |
| తద్వత్ అఖండ ఆనంద అమిత వైష్ణవ దివ్య తేజో రాశి అంతర్గత విలసత్ మహా విష్ణోః పరమం పదం విరాజతే | ఆ విధంగా అఖండ ఆనంద అమిత వైష్ణవ దివ్య తేజో రాశి (ప్రతీ జీవునికి) స్వ అంతర్గతమై విలాసముగా మహా విష్ణువు పరమ పదము విరాజిల్లును |
| దుగ్ధ ఉదధి మధ్య స్థిత అమృత కలశవత్ వైష్ణవం ధామ పరమగ్ం సందృశ్యతే | పాల సముద్రము మధ్య ఉన్న అమృత కలశము వలె వైష్ణవ పరమ ధామము కనిపించును |
| సుదర్శన దివ్య తేజో అంతర్గతః సుదర్శన పురుషో | సుదర్శన దివ్య తేజము అంతర్గతుడైన సుదర్శన పురుషుడు |
| యథా సూర్య మండల అంతర్గతః స సూర్యనారాయణః | ఏ విధముగా ఐతే సూర్య మండల అంతర్గతుడై ఆ సూర్యనారాయణుడు ఉన్నాడో |
| అమిత అపరిచ్ఛిన్న అద్వైత పరమానంద లక్షణ తేజో రాశి అంతర్గత ఆదినారాయణః తథా సందృశ్యతే | అమిత అపరిచ్ఛిన్న అద్వైత పరమానంద లక్షణ తేజో రాశి అంతర్గత ఆదినారాయణుడు ఆ విధముగా కనిపించును |
| స ఏవ తురీయం బ్రహ్మ | అతడే తురీయ బ్రహ్మము |
| స ఏవ తురీయాతీతః | అతడే తురీయ అతీతుడు |
| స ఏవ విష్ణుః | అతడే విష్ణువు |
| స ఏవ సమస్త బ్రహ్మ వాచక వాచ్యః | అతడే సమస్త బ్రహ్మ వాచక వాచ్యుడు (సమస్త బ్రహ్మ అను నామముతో చెప్పబడువాడు) |
| స ఏవ పరంజ్యోతిః | అతడే పరం జ్యోతి స్వరూపుడు |
| స ఏవ మాయ అతీతః | అతడే మాయా అతీతుడు |
| స ఏవ గుణ అతీతః | అతడే గుణ అతీతుడు |
| స ఏవ కాల అతీతః | అతడే కాల అతీతుడు |
| స ఏవ అఖిల కర్మ అతీతః | అతడే అఖిల కర్మ అతీతుడు |
| స ఏవ సత్య ఉపాధి రహితః | అతడే సత్యము, ఉపాధి రహితుడు |

| | |
|---|---|
| స ఏవ పరమేశ్వరః | అతడే పరమేశ్వరుడు<br><br>[Note: నేను పరిమితుడను, బద్ధుడను, జన్మ-జరా-మృత్యువులకు లోబడినవాడను అని అనుకొనుచున్న జీవుడు స్వతఃగా ఈ ఆదినారాయణుడే!] |
| స ఏవ చిరంతనః, పురుషః, ప్రణవాది అఖిల మంత్ర వాచక వాచ్య, ఆది అంత శూన్య, ఆది దేశ కాల వస్తు తురీయ సంజ్ఞా నిత్య పరిపూర్ణః పూర్ణః, సత్య సంకల్ప ఆత్మా రామః | అతడే సనాతనుడు, పురుషుడు, ప్రణవము మొదలైన సకల మంత్ర వాచకములతో సూచించుబడువాడు, మొదలు చివర లేనివాడు, దేశ కాల వస్తువులకు ముందే ఉండి తురీయముచే సూచించబడుచూ, నిత్యుడు, పరిపూర్ణుడు అయి ఉన్నాడు. అతడు పూర్ణుడు, సత్య సంకల్ప ఆత్మా రాముడు. |
| కాల త్రయా అబాధిత నిజస్వరూపః స్వయం జ్యోతిః, స్వయం ప్రకాశమయః | మూడు కాలములచే బాధించబడని నిజస్వరూపుడు అతడు స్వయం జ్యోతి, స్వయం ప్రకాశమయుడు |
| స్వ సమాన అధికరణ శూన్యః, స్వ సమాన అధిక శూన్యో | తనకు సమాన అధికరణము (governing supremacy) లేనివాడు, తనకు సమానము అధికము అయినవాడు లేనివాడు |
| న దివా రాత్రీ విభాగో, న సంవత్సరాది కాల విభాగః | దినము రాత్రి అని విభాగము లేనివాడు, సంవత్సరము మొదలగు కాల విభాగము లేనివాడు |
| స్వానందమయ అనంత అచింత్య విభవ ఆత్మా అంతరాత్మా పరమాత్మా జ్ఞానాత్మా తురీయాత్మ ఇత్యాది వాచక వాచ్య అద్వైత పరమానందో విభుః | స్వానందమయుడు, అనంతుడు, అచింత్యుడు, విభవ (Omnipresent) అయి **ఆత్మ, అంతరాత్మ, పరమాత్మ, జ్ఞానాత్మ, తురీయాత్మ** మొదలగు వాచక శబ్దములచే నిర్దేశింపబడు అద్వైత పరమానంద విభుడు |
| నిత్యో నిష్కళంకో నిర్వికల్పో నిరంజనో నిరాఖ్యాతః శుద్ధో దేవ ఏకో నారాయణో, న ద్వితీయో అస్తి కశ్చిత్ ఇతి | నిత్యుడు, నిష్కళంకుడు, నిర్వికల్పుడు, నిరంజనుడు, వర్ణనాతీతుడు, శుద్ధుడు, దేవుడు, ఏకో నారాయణుడు, తనకు రెండవది లేనివాడు |
| య ఏవం వేద స పురుషః తదీయ ఉపాసనయా తస్య సాయుజ్యం ఇతి, ఇతి అసంశయం, ఇతి ఉపనిషత్ | అటువంటివానిని ఎవరు తెలుసుకొనెదరో ఆ ప్రయత్నశీలుడు ఈ ఉపాసనచే ఆ మహా నారాయణుడి సాయుజ్యము పొందును అని చెప్పబడెను. ఇది నిస్సంశయము అని ఈ ఉపనిషత్తుచే ప్రకటించడుచున్నది. |
| ఇతి అథర్వణ మహా నారాయణ ఉపనిషది పాదచతుష్టయ స్వరూప నిరూపణం నామ ప్రథమ అధ్యాయః | ఈ విధముగా మహా నారాయణ ఉపనిషత్తులో బ్రహ్మము యొక్క నాలుగు పాదముల స్వరూప నిరూపణము నామముతో ప్రథమ అధ్యాయము చెప్పబడెను |

## రెండవ అధ్యాయము (పూర్వ కాండ)

# బ్రహ్మమునందు సాకార నిరాకార స్వరూప నిరూపణం

### 2.1 సాకార మహానారాయణునికి నిత్యత్వం ఎట్లు పొసగును? అను ప్రశ్న

| | |
|---|---|
| ఓం అథ ఇతి హ ఉవాచ ఛాత్రో గురుం భగవంతం - | ఓం. అప్పుడు శిష్యుడు భగవంతుడైన గురువుని ఈ విధముగా అడిగెను - |
| భగవన్! వైకుంఠస్య నారాయణస్య చ నిత్యత్వం ఉక్తం | భగవాన్! వైకుంఠమునకు, నారాయణునకు నిత్యత్వము చెప్పబడినది |
| స ఏవ తురీయం ఇతి ఉక్తం ఏవ | అతడే తురీయము అని చెప్పబడెను కదా! |
| వైకుంఠః సాకారో, నారాయణః సాకారః చ | వైకుంఠము సాకారము మఱియు నారాయణుడు సాకారుడు |
| తురీయం తు నిరాకారం | కాని, తురీయము నిరాకారము! |
| సాకారః స అవయవో, నిరవయవం నిరాకారం | సాకారము అనునది అవయవ సహితము, నిరాకారము అనునది అవయవ రహితము |
| తస్మాత్ సాకారం అనిత్యం, నిత్యం నిరాకారం ఇతి శృతేః | అట్లే సాకారము అనిత్యము, నిరాకారము నిత్యము అని శృతులచే చెప్పబడుచున్నది |
| యద్యత్ స అవయవం తత్ తత్ అనిత్యం ఇతి అనుమానాః చ ఇతి ప్రత్యక్షేణ దృష్టత్వాః చ | ఏదైతే అవయవ సహితమో అది అంతా అనిత్యము అనునది అనుమాన ప్రమాణము మఱియు అది ప్రత్యక్ష ప్రమాణముచే కనబడుచున్నది |
| అతః తయోః అనిత్యత్వం ఏవ వక్తుం ఉచితం భవతి | కావున, అందు అనిత్యత్వమే చెప్పుట యుక్తము కదా! |
| కథం ఉక్తం నిత్యత్వం ఇతి? | మరి ఎందుచేత నిత్యత్వము చెప్పబడినది? |
| తురీయం అక్షరం ఇతి శ్రుతేః తురీయస్య నిత్యత్వం ప్రసిద్ధం | తురీయము అక్షరము అని చెప్పు శృతులచే తురీయము యొక్క నిత్యత్వము ప్రసిద్ధము కదా! |

### 2.2 నారాయణుని యందు అనిత్యత్వము పరిహరించుట

| | |
|---|---|
| నిత్యత్వ అనిత్యత్వే పరస్పర విరుద్ధ ధర్మౌ | [గురువు ఇట్లు సమాధానపరచుచున్నాడు -] నిత్యత్వ అనిత్యత్వములు పరస్పర విరుద్ధ ధర్మములు |

| | |
|---|---|
| తయోః ఏకస్మిన్ బ్రహ్మణి అంత విరుద్ధం భవతి | అందున ఒకటి (అనిత్యత్వము) బ్రహ్మమునందు విరుద్ధము కలదు<br><br>[అనగా అనిత్యత్వము బ్రహ్మమునందు పొసగదు] |
| తస్మాత్ వైకుంఠస్య చ నారాయణస్య చ నిత్యత్వం ఏవ ఉచితం భవతి సత్యం ఏవ భవతి ఇతి దేశికః పరిహరతి | కావున వైకుంఠమునకు మఱియు నారాయణునకు కూడా నిత్యత్వమే ఉచితము అనునది సత్యమే అని గురువు (అనిత్యత్వమును) పరిహరించుచున్నాడు |

### 2.3 నారాయణుని సాకార విధములు

| | |
|---|---|
| సాకారః తు ద్వివిధః స ఉపాధికః నిరుపాధికః చ | అట్లే సాకారుడు మరలా రెండు విధములు -<br>1) ఉపాధి సహితుడు<br>2) ఉపాధి రహితుడు |

### 2.4 నారాయణుని ఉపాధి సహిత సాకారము

| | |
|---|---|
| తత్ర స ఉపాధికః సాకారః కథం ఇతి | అందు ఉపాధి సహితుడు సాకారుడు ఎట్లనగా |
| అవిద్యకం అఖిల కార్య కారణ జాలం అవిద్యా పాద ఏవ, న అన్యత్ర | అవిద్యా రూపమైన సకల కార్య కారణ జాలము అవిద్యా పాదమే, మరియొకటి కాదు<br><br>[కారణ కార్య జాలము (cause and effect system) నారాయణుని సాకార అవిద్యా ఉపాధి. అది బ్రహ్మము యొక్క ఒక్క అవిద్యా పాదమునందే కలదు, ఇతర మూడు పాదములందు లేదు] |
| తస్మాత్ సమస్త అవిద్య ఉపాధిః సాకారః స అవయవ ఏవ | కనుక సమస్త అవిద్యయు ఉపాధి సహిత సాకారుడు, అతడు అవయవ సహితుడే |
| స అవయవత్వాత్ అవశ్యం అనిత్యం భవతి ఏవ | అవయవ సహితము వలన అవశ్యం అనిత్యమే అగును |
| స ఉపాధిక సాకారో వర్ణితః | అట్లు ఉపాధి సహిత సాకారుడు వర్ణించబడెను |

### 2.5 నారాయణుని ఉపాధి రహిత సాకారము

| | |
|---|---|
| తర్హి నిరుపాధిక సాకారః కథం ఇతి | అప్పుడు నిరుపాధిక సాకారుడు ఎట్లు అనగా |
| నిరుపాధిక సాకారః త్రివిధః బ్రహ్మవిద్యా | ఉపాధి రహిత సాకారుడు మూడు విధములు - |

| | |
|---|---|
| సాకారః చ ఆనంద సాకార ఉభయాత్మక సాకారః చ ఇతి | 1) బ్రహ్మవిద్యా సాకారుడు<br>2) ఆనంద సాకారుడు<br>3) ఉభయాత్మక సాకారుడు |
| త్రివిధ సాకారః అపి పునః ద్వివిధో భవతి, నిత్య సాకారో ముక్త సాకారః చ ఇతి | ఈ మూడు సాకారములు కూడా మరలా రెండు విధములు అగును -<br>A) నిత్య సాకారము<br>B) ముక్త సాకారము |
| నిత్య సాకారస్త్వ ఆద్యంత శూన్యః శాశ్వతః | **నిత్య సాకార స్థితి** ఆది మఱియు అంతము లేనిది, శాశ్వతము |
| ఉపాసనయా యే ముక్తిం గతాః తేషాగ్ం సాకారో ముక్తి సాకారః | ఉపాసనచే ఎవరు ముక్తి చెందుదురో వారు సాకార **ముక్తి సాకారులు** |
| తస్య అఖండ జ్ఞానేన ఆవిర్భావో భవతి, సః అపి శాశ్వతః | అందు అఖండ జ్ఞానముచే ముక్తి ఆవిర్భావము అగును, అది కూడా శాశ్వతమే |
| ముక్త సాకారస్త్వ ఐచ్ఛిక ఇతి అన్యే వదంతి | ముక్త సాకారుడు ఐచ్ఛికుడని కొందరు అనెదరు |
| శాశ్వతత్వం కథం ఇతి అద్వైత అఖండ పరిపూర్ణ నిరతిశయ పరమానంద శుద్ధ బుద్ధ ముక్త సత్యాత్మక బ్రహ్మ చైతన్య సాకారత్వాత్ | మరి సాకరత్వము చేత శాశ్వతత్వము ఎట్లు అనగా, పొందబడిన జ్ఞానస్థితి అద్వైత, అఖండ, పరిపూర్ణ, నిరతిశయ, పరమానంద, శుద్ధ, బుద్ధ, ముక్త, సత్యాత్మక, బ్రహ్మ చైతన్యం కనుక |
| నిరుపాధిక సాకారస్య నిత్యత్వం సిద్ధం ఏవ | ఉపాధి రహిత సాకారమునకు నిత్యత్వము సిద్ధించినదే అగును |
| తస్మాత్ ఏవ నిరుపాధిక సాకారస్య నిరవయవత్వాత్ స్వాధికం అపి దూరతో నిరస్తం ఏవ | అందుచేతనే ఉపాధి రహిత సాకరమునకు అవయవ రహితము వలన స్వాధికం (తనకంటే మించినది, వేరైనది) కూడా లేనిదిగానే నిరూపించబడినది |

### 2.6 ఉపాధి రహిత సాకార విధములలో భేదము ఏమి లేదు

| | |
|---|---|
| నిరవయవం బ్రహ్మ చైతన్యం ఇతి సర్వ ఉపనిషత్సు సర్వ శాస్త్ర సిద్ధాంతేషు శ్రూయతే | చైతన్య బ్రహ్మము అవయవ రహితము అని సర్వ ఉపనిషత్తులలో సర్వ సిద్ధాంతములయందు వినబడుచున్నది |
| అథ చ విద్య అనంద తురీయాణాం అభేద ఏవ శ్రూయతే | అట్లే విద్య, ఆనంద మఱియు తురీయము పాదములు అభేదమే అని వినబడుచున్నది |
| సర్వత్ర విద్యాది సాకార భేదః కథం ఇతి? | సర్వత్రా విద్య మొదలగు పాదములందు సాకార భేదము ఎట్లు |

| | |
|---|---|
| | అనగా<br><br>[ఇంతకు ముందు చెప్పిన ఉపాధి రహిత సాకార విధములైన బ్రహ్మవిద్య సాకారము, ఆనంద సాకారము, ఉభయాత్మక సాకారముల యందు భేదము ఎట్లు అనగా] |
| సత్యం ఏవ ఉక్తం ఇతి దేశికః పరిహరతి | (ఉపనిషత్తులలో సిద్ధాంతీకరించబడినది) సత్యమే చెప్పబడినది అని గురువు (అనుమానమును) పరిహరించుచున్నాడు |
| విద్యా ప్రాధాన్యేన విద్యా సాకారః | విద్యా ప్రాధాన్యముచే (మహా నారాయణుడు) విద్యా సాకారుడు |
| ఆనంద ప్రాధాన్యేన ఆనంద సాకారః | ఆనంద ప్రాధాన్యముచే (మహా నారాయణుడు) ఆనంద సాకారుడు |
| ఉభయ ప్రాధాన్యేన ఉభయ ఆత్మక సాకారః చ ఇతి | ఉభయ ప్రాధాన్యములచే (మహా నారాయణుడు) ఉభయాత్మక సాకారుడు |
| ప్రాధాన్యేన అత్ర భేద ఏవ, స భేదో వస్తుతస్ అభేద ఏవ | ప్రాధాన్యముచే మాత్రమే ఇక్కడ భేదము, వస్తు తత్త్వము పరంగా ఏ భేదము లేదు అని చెప్పబడెను |

### 2.7 నారాయణుని సాకార నిరాకర ఉభయాత్మకము

| | |
|---|---|
| భగవన్! అఖండ అద్వైత పరమానంద లక్షణ పరంబ్రహ్మణః సాకారనిరాకారౌ విరుద్ధధర్మౌ | [శిష్యుడు -] భగవాన్! అఖండ, అద్వైత, పరమానంద లక్షణుడైన పరబ్రహ్మకు సాకారనిరాకారములు అనునవి విరుద్ధ ధర్మములు కదా! |
| విరుద్ధ ఉభయాత్మకత్వం కథం ఇతి | విరుద్ధ ఉభయాత్మకత్వము ఎట్లు పొసగును? |
| సత్యం ఏవ ఇతి గురుః పరిహరతి | [గురువు -] (శాస్త్రముచే నిర్ధారించబడినది) సత్యమే అని గురువు (అనుమానమును) పరిహరించెను [అది ఎట్లనగా -] |
| యథా సర్వగతస్య నిరాకారస్య మహావాయోః చ తత్ ఆత్మకస్య త్వచ్ పతిత్వేన ప్రసిద్ధస్య సాకారస్య మహావాయు దేవస్య చ అభేద ఏవ శ్రూయతే సర్వత్ర | ఏ విధముగా సర్వగతుడైన, నిరాకారుడైన మహావాయువు మఱియు ఆ మహావాయుదేవునకు ప్రాకృతికమైన, విడదీయలేని స్పర్శ కలిగించుట అను ప్రసిద్ధమైన సాకార గుణమునకు అభేదము వలె (పరబ్రహ్మకు సాకారనిరాకార విరుద్ధధర్మములు) సర్వత్రా అభేదమే వినబడుచున్నది |
| యథా పృథివ్య ఆదీనాం వ్యాపక శరీరాణాం చ దేవ విశేషాణాం తత్ విలక్షణ అత అభిన్న వ్యాపక అపరిచ్ఛిన్నాః నిజమూర్తి ఆకార దేవతాః శ్రూయంతే సర్వత్ర | ఏ విధంగా వ్యాపించియుండుటయే శరీరములుగా కలిగిన పృథివి మొదలగు విశేష లక్షణ దేవతలకు వారి వారి విశేష లక్షణములతో వ్యాపించియుండుట అను అపరచ్ఛిన్న లక్షణముకు అభిన్నముగా తమ యొక్క మూర్తులతో కూడి సాకార దేవతలుగా సర్వత్రా వినబడుచున్నారో |

| | |
|---|---|
| తద్వత్ పరబ్రహ్మణః సర్వాత్మికస్య సాకార నిరాకార భేదవిరోధో నాస్తి ఏవ | అదే విధముగా పరబ్రహ్మ సర్వాత్మకమునకు సాకార నిరాకార భేద విరోధము లేదు అని |
| వివిధ విచిత్ర అనంత శక్తేః పరబ్రహ్మణః స్వరూపజ్ఞానేన విరోధో న విద్యతే | వివిధ విచిత్ర అనంత శక్తులు కలిగిన పరబ్రహ్మ యందు స్వరూపజ్ఞానముచే విరోధము (భేదము) లేదు |
| తత్ అభావే సతి అనంత విరోధో విభాతి (భవతి) | దాని అభావమునందు (అనగా అజ్ఞానము చేతనే) అంత అనంత విరోధము కలుగును |

**2.8 నారాయణుని సాకార-నిరాకరములు స్వభావ సిద్ధములు**

| | |
|---|---|
| అథ చ రామకృష్ణాది అవతారేషు అపి అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మణః | పిమ్మట రాముడు, కృష్ణుడు మొదలైన అవతారములయందు కూడా అద్వైత, పరమానంద లక్షణ పరబ్రహ్మకు |
| పరమతత్త్వ పరమవిభవ అనుసంధానం స్వీయతి ఏవ శ్రూయతే సర్వత్ర | పరమతత్త్వ (Ultimate Essence), పరమవిభవ (Richness & Omniscience) అనుసంధానము స్వీయమే (పరబ్రహ్మ సంకల్పమే) అని సర్వత్రా వినబడుచున్నది |
| సర్వ పరిపూర్ణస్య అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మ వస్తునః కిం వక్తవ్యం | సర్వ పరిపూర్ణుడికి, అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మ తత్త్వమునకు వాస్తవముగా ఏమని (ఇది లక్షణము అని ఎలా) చెప్పగలము? |
| అన్యథా సర్వ పరిపూర్ణస్య పరబ్రహ్మణః పరమార్థతః సాకారం వినా కేవల నిరాకారత్వం యత్ అభిమతం | మరియొక విధముగా (చెప్పవలసినచో), సర్వ పరిపూర్ణుడైన పరబ్రహ్మ యొక్క పరమార్థమునకు సాకారము కాకుండా కేవల నిరాకారత్వం మాత్రమే అభిమతమైనచో |
| తర్హి కేవల నిరాకారస్య గగనస్య ఇవ పరబ్రహ్మణో అపి జడత్వం ఆపాద్యతే | అప్పుడు కేవల నిరాకారమైన భౌతికమైన ఆకాశమునకు వలె పరబ్రహ్మకు కూడా జడత్వము ఆపాదించబడును |
| తస్మాత్ పరబ్రహ్మణః పరమార్థతః సాకారనిరాకారౌ స్వభావసిద్ధౌ | కావున పరబ్రహ్మ పరమార్థతకు సాకారనిరాకారములు స్వభావసిద్ధములు |

**2.9 ఆదినారాయణుని ఉన్మేష నిమేషములు**

| | |
|---|---|
| తథావిధస్య అద్వైత పరమానంద లక్షణస్య ఆదినారాయణస్య ఉన్మేషనిమేషాభ్యాం | అదేవిధంగా అద్వైత పరమానంద లక్షణుడైన ఆదినారాయణుని యొక్క ఉన్మేష నిమేషములుచే (కనురెప్పలు తెఱుచుట మూయుటచే) |
| మూల అవిద్య ఉదయ స్థితి లయా జాయంతే | మూల అవిద్య యొక్క ఉదయ స్థితి లయములు కలుగుచున్నవి |

### 2.10 అవిద్యా ఆవిర్భావ క్రమము

| | |
|---|---|
| కదాచిత్ ఆత్మారామస్య అఖిల పరిపూర్ణస్య ఆదినారాయణస్య స్వేచ్ఛానుసారేత్ ఉన్మేషో జాయతే (భవతి) | అప్పుడప్పుడు ఆత్మారాముడైన అఖిల **పరిపూర్ణుడైన** ఆదినారాయణునకు **స్వేచ్ఛానుసారముగా** ఉన్మేషము (కనురెప్పలు తెఱచుట) కలుగును |
| తస్మాత్ పరబ్రహ్మణో అధస్తన పాదే సర్వ కారణే మూల కారణ అవ్యక్త ఆవిర్భావో భవతి | దాని నుండి పరబ్రహ్మ యొక్క క్రింది (అవిద్యా) పాదమునందు సర్వ కారణములందు మూల కారణమైన అవ్యక్త ఆవిర్భావము (మూల ప్రకృతి) కలుగును<br><br>[NOTE: ఇంతకు ముందు చెప్పిన విధముగా బ్రహ్మము యొక్క నాలుగు పాదములలో క్రిందిది అవిద్యా పాదము] |
| అవ్యక్తాన్ మూల ఆవిర్భావో మూల అవిద్య ఆవిర్భావః చ | మఱియు మూల ఆవిర్భావ అవ్యక్తము నుండి మూల అవిద్య ఆవిర్భావమగును |
| తస్మాత్ ఏవ సః శబ్ద వాచ్యం బ్రహ్మవిద్యా శబలం భవతి | దాని (మూల అవిద్య) నుండి సః (తత్ = అది) అను (పరబ్రహ్మ సూచిక) శబ్ద వాచిక చిత్రమైన వర్ణములు (గుణములు) గల బ్రహ్మవిద్యా శబలం ఆవిర్భవించును<br><br>[NOTE: శబల బ్రహ్మం = సత్త్వరజస్తమో గుణాలు ఉపాధిగా కలిగిన అవిద్య అనే మాయలో సత్ శబ్ద వాచ్యుడు తటస్థలక్షణాలు కలిగి ఉన్న ఈశ్వరుడే శబల బ్రహ్మం అనిపించుకొన్నాడు] |
| తతో మహత్, మహతో అహంకారః, అహంకారాత్ పంచ తన్మాత్రాణి | దాని ("సః" అను తటస్థ బ్రహ్మవిద్యా శబలం యొక్క త్రిగుణముల ) నుండి మహత్తు, మహత్తులో అహంకారము, అహంకారము నుండి పంచ తన్మాత్రలు (శబ్దము, స్పర్శ, రూపము, రసము, గంధము) |
| పంచ తన్మాత్రేభ్యః పంచమహాభూతాని | పంచ తన్మాత్రల నుండి పంచ మహాభూతములు |
| పంచ మహాభూతేభ్యో బ్రహ్మ ఏక పాదం వ్యాప్తం ఏకం అవిద్యా అండం జాయతే | పంచ మహాభూతముల నుండి బ్రహ్మము యొక్క ఒక పాదము (అనగా అవిద్యా పాదము) వ్యాప్తమై (having manifested and expanded) ఒక అవిద్యా అండము జనించును |

పరిపూర్ణుడైన ఆదినారాయణుడు → స్వేచ్ఛానుసారముగా ఉన్మేషము → అవ్యక్తము (మూల ప్రకృతి) → అవిద్య → సః అను బ్రహ్మవిద్యా శబలం (తటస్థము) మరియు త్రిగుణములు → మహత్తు → అహంకారము → పంచ తన్మాత్రలు → పంచ మహా భూతములు → అవిద్యా అండము → అవిద్యా అండ నారాయణుడు → విరాట్ →

అనంతకోటి బ్రహ్మాండములు → ఒక్కొక్క బ్రహ్మాండములో ఒక్కొక్క నారాయణుడు → ఒక్కొక్క నారాయణుడు నుండి స్థూల విరాట్ → ప్రపంచ ఆవిర్భావము మరియు విస్తారము

"I am That - నేనే పరిపూర్ణుడైన ఆదినారాయణుడు" అని ఈ ఉపనిషత్తులో మున్ముందు ధృవీకరించబడుచున్నది."

### 2.11 విరాట్ స్వరూప ప్రపంచ ఆవిర్భావము

| | |
|---|---|
| తత్ర తత్త్వతో గుణాతీత శుద్ధసత్త్వమయో లీలాగృహీత నిరతిశయ ఆనంద లక్షణో మాయ ఉపాధికో నారాయణ ఆసీత్ | అక్కడ (అవిద్యా అండము రూపమున) సత్యముగా గుణాతీతుడు, శుద్ధసత్త్వమయుడు, లీల అనే గృహము కలిగిన, నిరతిశయ (సాటి లేని) ఆనంద లక్షణుడు, మాయ అనే ఉపాధి కలిగిన నారాయణుడు ఉన్నాడు |
| స ఏవ నిత్య పరిపూర్ణః పాద విభూతి వైకుంఠ నారాయణః | అతడే నిత్య పరిపూర్ణుడు, (పరబ్రహ్మ యొక్క అవిద్యా) పాద విభూతి వైకుంఠ నారాయణుడు |
| స చ అనంతకోటి బ్రహ్మాండానం ఉదయ స్థితి లయాది అఖిల కార్య కారణ జాల పరమ కారణ భూతో మహా మాయా అతీతః తురీయః పరమేశ్వరో జయతి | మఱియు అతడు **అనంతకోటి బ్రహ్మాండములు ఉత్పత్తి స్థితి లయములు చేయువాడు, అఖిల కార్య కారణ జాలమునకు మూల కారణ భూతుడు** , మహా మాయకు అతీతుడు, తురీయుడు, పరమేశ్వరుడు, జయించువాడు |
| తస్మాత్ స్థూల విరాట్ స్వరూపో జాయతే | అతని (అవిద్యా అండ నారాయణుని) నుండి స్థూల విరాట్ స్వరూపుడు జనించును |
| స సర్వ కారణ మూల విరాట్ స్వరూపో భవతి | అతడు సర్వ కారణ మూల విరాట్ స్వరూపుడు అగును |
| సః అనంత శీర్షా పురుష అనంత అక్షి పాణి పాదో భవతి | అతడు అనంతమైన శిరములు కలిగిన (పరమ) పురుషుడు, అనంతమైన కన్నులు చేతులు పాదములు కలవాడు |
| అనంత శ్రవణః సర్వం ఆవృత్య తిష్ఠతి | అనంతమైన చెవులు కలిగి, సర్వమూ ఆవరించి ఉండును |
| సర్వ వ్యాపకో భవతి, సగుణ నిర్గుణ స్వరూపో భవతి | సర్వ వ్యాపకుడు అగును, సగుణ నిర్గుణ స్వరూపుడు అగును |
| జ్ఞాన బల ఐశ్వర్య శక్తి తేజః స్వరూపో భవతి | జ్ఞాన బల ఐశ్వర్య శక్తి తేజ స్వరూపుడు అగును |
| వివిధ విచిత్ర అనంత జగత్ ఆకారో భవతి | వివిధ విచిత్ర అనంత జగత్ ఆకార రూపుడు అగును |
| నిరతిశయ ఆనందమయ అనంత పరమ | సాటిలేని ఆనందమయుడు, అనంత పరమ విభూతి సమిష్టిచే |

| | |
|---|---|
| విభూతి సమష్ట్యా విభ్వ ఆకారో భవతి | సర్వ వ్యాప్తుడు అగును |
| నిరతిశయ నిరంకుశ సర్వజ్ఞ సర్వశక్తి సర్వ నియంతృత్వాది అనంత కళ్యాణ గుణ ఆకారో భవతి | సాటిలేనివాడు, నిరంకుశుడు, సర్వజ్ఞుడు, సర్వశక్తిమయుడు, సర్వమును నియమించువాడు, అనంత కళ్యాణ గుణ ఆకారుడు అగును |
| వాచాం అగోచర అనంత దివ్య తేజో రాశి ఆకారో భవతి | వాక్కునకు అగోచరమై అనంత దివ్య తేజోరాశి ఆకారుడు అగును<br>[అన్ని బుద్ధులను వెలిగింపచేస్తూ ఏ బుద్ధికి గోచరము కాకుండా ఉన్నాడు] |
| సమస్త అవిద్య అండ వ్యాపకో భవతి | సమస్త అవిద్య అండ వ్యాపకుడై ఉన్నాడు |
| స చ అనంత మహా మాయా విలాసానాం అధిష్ఠాన విశేష నిరతిశయ అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మ విలాస విగ్రహో భవతి | మఱియు అతడు అనంత మహా మాయా విలాసములకు అధిష్ఠానమై, విశేషమైన సాటిలేని అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మ విలాస విగ్రహుడు అగును |
| అస్య ఏక ఏక రోమకూపాంతరేషు అనంత కోటి బ్రహ్మాండాని స్థావరాణి చ జాయంతే | ఇతని ఒక్కొక్క రోమకూపము నుండి అనంత కోటి బ్రహ్మాండముల స్థావరాలు జనించును |

**2.12 అండ నారాయణుని నుండి సృష్టి వ్యాప్తి**

| | |
|---|---|
| తేషు అండేషు సర్వేషు ఏక ఏక నారాయణ అవతారో జాయతే | ఆయా అన్ని బ్రహ్మాండముల యందు ఒక్కొక్క అండమందు ఒక్కొక్క నారాయణుడు జనించును |
| నారాయణాత్ హిరణ్యగర్భో జాయతే | నారాయణుని నుండి హిరణ్యగర్భుడు జనించును |
| నారాయణాత్ అండ విరాట్ స్వరూపో జాయతే | నారాయణుని నుండి అండ విరాట్ స్వరూపుడు జనించును |
| నారాయణాత్ అఖిల లోక స్రష్టృ ప్రజాపతయో జాయంతే | నారాయణుని నుండి అఖిల లోక సృష్టి చేయగల ప్రజాపతులు జనించును |
| నారాయణాత్ ఏకాదశ రుద్రాః చ జాయంతే | మఱియు నారాయణుని నుండి ఏకాదశ రుద్రులు జనించును |
| నారాయణాత్ అఖిల లోకాః చ జాయంతే | మఱియు నారాయణుని నుండి అఖిల లోకాలు కూడా జనించును |
| నారాయణాత్ ఇంద్రో జాయతే | నారాయణుని నుండి ఇంద్రుడు జనించును |

| | |
|---|---|
| నారాయణాత్ సర్వే దేవాః చ జాయంతే | మఱియు నారాయణుని నుండి సర్వ దేవతలు జనించును |
| నారాయణాత్ ద్వాదశ ఆదిత్యాః సర్వే వసవః సర్వే ఋషయః సర్వాణి భూతాని సర్వాణి ఛందాంసి | నారాయణుని నుండి ద్వాదశ ఆదిత్యులు, సర్వ (అష్ట) వసువులు, సర్వ (సప్త) ఋషులు, అన్ని (పంచ) భూతములు, అన్ని ఛందస్సులు జనించును |
| నారాయణా దేవ సముత్పద్యంతే, నారాయణాత్ ప్రవర్తంతే, నారాయణే ప్రలీయంతే | (ఈ విధముగా సర్వమూ) నారాయణ దేవుని నుండే బాగుగా ఉత్పత్తి చెందును, నారాయణుని యందే ప్రవర్తించును, నారాయణుని యందే లీనము చెందును |
| అథ నిత్యో అక్షరః పరమః స్వరాట్ | ఈ నారాయణుడు నిత్యుడు, అక్షరుడు, పరమైనవాడు, స్వరాట్టు |
| బ్రహ్మ నారాయణః, శివః చ నారాయణః | బ్రహ్మ (హిరణ్యగర్భుడు) కూడా నారాయణుడు, శివుడు కూడా నారాయణుడు |
| శక్రః చ నారాయణః, దిశః చ నారాయణః, విదిశః చ నారాయణః | ఇంద్రుడు నారాయణుడు, (నాలుగు) దిశలు మఱియు (నాలుగు) విదిశలు నారాయణుడు<br><br>[దిశలు = North, South, East, West; విదిశలు = North-East, North-West, South-East, South-West] |
| కాలః చ నారాయణః, కర్మ అఖిలం చ నారాయణః | మఱియు కాలము కూడా నారాయణుడు, మఱియు అఖిల కర్మ కూడా నారాయణుడు |
| మూర్త అమూర్తే చ నారాయణః | మూర్తము (Form) మఱియు అమూర్తము (Formless) కూడా నారాయణుడు |
| కారణాత్మగ్ం సర్వం కార్యాత్మగ్ం సకలం నారాయణః | సర్వ కారణములకు మూలము, సకల కార్యములకు మూలము నారాయణుడు |
| తత్ ఉభయ విలక్షణో నారాయణః, పరంజ్యోతిః, స్వప్రకాశమయః, బ్రహ్మానందమయః | ఆయా ద్వంద్వ విలక్షణములు (ధర్మ-అధర్మాలు, సుఖ-దుఃఖాలు, వేడి-చలి మొదలగు ద్వంద్వములు) నారాయణుడు, పరంజ్యోతి స్వరూపుడు, స్వప్రకాశమయుడు, బ్రహ్మానందమయుడు |
| నిత్యో నిర్వికల్పో నిరంజనో నిరాఖ్యాతః శుద్ధో దేవ ఏకో నారాయణః | నిత్యుడు, నిర్వికల్పుడు, నిరంజనుడు, నిరాఖ్యాతుడు, శుద్ధుడు, దేవుడు, ఏకో నారాయణుడు |
| న ద్వితీయో అస్తి కశ్చిత్, న సమాన అధిక ఇతి అసంశయం పరమార్థతో య ఏవం వేద | తనకు రెండవది కొంచెమైనా లేనివాడు, తనకు సమానము అధికము లేనివాడు అని అసంశయముగా పరమార్థమును ఎవడు తెలుసుకుంటాడో |
| సకల బంధాం ఛిత్వా మృత్యుం తీర్త్వా స | సకల (psychological) బంధములను ఛేదించి, మృత్యువును |

| | |
|---|---|
| ముక్తో భవతి, స ముక్తో భవతి | దాటి అతడు ముక్తుడు అగును, అతడు ముక్తుడు అగును! |
| య ఏవం విదిత్వా సదా తం ఉపాస్తే పురుషః సః నారాయణో భవతి | ఎవడు ఈ విధముగా తెలుసుకొనుచూ, సదా ఆ నారాయణుని ఉపాసించే ప్రయత్నశీలుడు, అతడే (ఆమే) నారాయణుడు అగును అని చెప్పుచున్నది ఈ ఉపనిషత్. |
| స నారాయణో భవతి ఇతి ఉపనిషత్ | అతడే (ఆమే) నారాయణుడు, ఇది ఉపనిషత్తు. |
| ఇతి అథర్వణ మహానారాయణ ఉపనిషది పరబ్రహ్మణః సాకార నిరాకార స్వరూప నిరూపణం నామ ద్వితీయో అధ్యాయః | ఇది అథర్వణ మహానారాయణ ఉపనిషత్ యందు పరబ్రహ్మ యొక్క సాకర నిరాకార స్వరూప నిరూపణము అను నామము గల రెండవ అధ్యాయము. |

## మూడవ అధ్యాయము (పూర్వ కాండ)

# బ్రహ్మమునందు మూల అవిద్యా ప్రలయ స్వరూప నిరూపణం

### 3.1 ప్రపంచ ఉత్పత్తి క్రమము గురించి ప్రశ్న

| | |
|---|---|
| ఓం అథ ఛాత్రః తథా ఇతి హ ఉవాచ | ఓం. అప్పుడు శిష్యుడు ఈ విధముగా అడిగెను - |
| భగవన్ దేశిక పరమతత్త్వజ్ఞ సవిలాస మహామూల అవిద్య ఉదయ క్రమః కథితః | భగవాన్! గురుదేవా! పరమతత్త్వజ్ఞా! (బ్రహ్మము నందు) క్రీడామాత్రముగా అవిద్య ఉదయించు క్రమము వివరించినావు |
| తథా ప్రపంచ ఉత్పత్తి క్రమః కీదృశో భవతి, విశేషేణ కథనీయః | అట్లే ప్రపంచము యొక్క ఉత్పత్తి క్రమము ఏ విధంగా జరిగినది? విశేషించి వివరించుము |
| తస్య తత్త్వం వేదితుం ఇచ్ఛామి | దాని యొక్క తత్త్వమును తెలుసుకొనవలెనని కోరిక కలిగియున్నాను |

### 3.2 ప్రపంచము నిత్యమా? అనిత్యమా?

| | |
|---|---|
| తథా ఇతి ఉక్త్వా గురుః ఇతి ఉవాచ | అట్లే తెలిపెదను అని గురువు చెప్పెను - |
| తథా అనాది సర్వ ప్రపంచో దృశ్యతే, నిత్యో అనిత్యో ఇతి సంశయ్యతే | ఈ విధంగా అనాదిగా కనబడుచున్న సర్వ ప్రపంచము నిత్యమా? అనిత్యమా? అనే సంశయము కలుగుచున్నది |

| | |
|---|---|
| ప్రపంచో అపి ద్వివిధః విద్యా ప్రపంచః చ అవిద్యా ప్రపంచః చ ఇతి | ప్రపంచము కూడా రెండు విధములు - 1) విద్యా ప్రపంచము 2) అవిద్యా ప్రపంచము - అని. |

**3.3 విద్యా ప్రపంచము**

| | |
|---|---|
| విద్యా ప్రపంచస్య నిత్యత్వగ్ం సిద్ధం ఏవ, నిత్య ఆనంద చిత్ విలాసాత్మకత్వాత్ | విద్యా ప్రపంచమునకు నిత్యత్వము సిద్ధమే, (ఎట్లనగా) నిత్య ఆనంద చిత్ విలాసాత్మకత్వము చేత! |
| అథ చ శుద్ధ బుద్ధ ముక్త సత్య ఆనంద స్వరూపత్వాత్ చ | మఱియు శుద్ధ బుద్ధ ముక్త సత్య ఆనంద స్వరూపము చేత! |

**3.4 అవిద్యా ప్రపంచ ఆవిర్భావము**

| | |
|---|---|
| అవిద్యా ప్రపంచస్య నిత్యత్వం అనిత్యత్వం వా కథం ఇతి | అవిద్యా ప్రపంచమునకు నిత్యత్వమా అనిత్యత్వమా అనునది ఎట్లనగా |
| ప్రవాహతో నిత్యత్వం వదంతి కేచన | ప్రవాహము (continuity) చేత నిత్యత్వము లక్షణమని కొందరు చెప్పుదురు |
| ప్రళయాదికం శ్రూయమాణత్వాత్ అనిత్యత్వం వదంతి అన్యే | ఆది ప్రలయములు వినబడుటచేత అనిత్యత్యము లక్షణమని ఇంకొందరు చెప్పుదురు |
| ఉభయః న భవతి, పునః కథం ఇతి | ఈ రెండు లక్షణములు కుదరవు, మరి అది ఎట్లనగా - |
| సంకోచ వికాసాత్మక మహామాయా విలాసాత్మక ఏవ సర్వో అపి అవిద్యా విలాసత్వాత్ | అవిద్యా విలాసముచేత సర్వమూ కూడా సంకోచము (contraction) మఱియు వికాసము (expansion) కలిగిన మహామాయా విలాసాత్మకమే<br><br>[The Big Bang Theory of Modern Astro Physics draws observations from capturing the oldest light with available instruments, estimates the age, and claims that the Universe, we know today, started in a small (mysterious) singularity with a big bang (i.e. all of a sudden emergence as if from nowhere) and has been expanding continuously over 13.8 billions of years.<br><br>Around Bing Bang Theory, there are other active proposals in the Modern Astro Physics that the Universe must have been oscillating, i.e expanding |

| | |
|---|---|
| | and contracting continuously.<br><br>In Vedanta philosophy, like the Modern Astro Physics, there are various proposals about cosmic evolution and the nature of the Universe. However, unlike Astro Physics, the subject of Vedanta Philosophy stresses and focuses more on the questions related to the Intelligence supporting the Universe (Experience), the Experiencer and the Experiencing itself more than the details of cosmic evolution.<br><br>In the current context, the Universe is explained as playful projection within the Absolute Consciousness by virtue of the concept of Maya.] |
| తత్ కథం ఇతి, ఏకం ఏవ అద్వితీయం బ్రహ్మ, న ఇహ నానా అస్తి కించన | అది ఎట్లు అనగా - బ్రహ్మము ఏకమే, అది అద్వితీయము. ఇక్కడ ఏదీ కొంచెమైనను నానా రకములుగా లేదు |
| తస్మాత్ బ్రహ్మ వ్యతిరిక్తం సర్వం బాధితం ఏవ | కనుక బ్రహ్మమునకు వ్యతిరిక్తమైనది సర్వమూ బాధితమే<br><br>[అనగా ప్రపంచము బ్రహ్మమునకు వేరుగా ఉన్నది అని అనినచో బ్రహ్మము యొక్క ఏకత్వ అద్వితీయ లక్షణమునకు పొసగదు] |
| సత్యం ఏవ పరం బ్రహ్మ | సత్యమే (ఏది ఉన్నదో అదే) పర బ్రహ్మము |
| సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ | బ్రహ్మము సత్యం, జ్ఞానం, అనంతం |

**3.5 అవిద్యా ప్రపంచ ఉపసంహారము**

| | |
|---|---|
| తతః సః విలాస మూల అవిద్య ఉపసంహార క్రమః కథం ఇతి | ఆ బ్రహ్మమునందు (చిత్) విలాస (playful) మూల అవిద్య ఉపసంహార (the act of withdrawing) క్రమము ఎట్టిదనగా |
| అతి ఆదర పూర్వకం అతి హర్షేణ దేశిక ఉపదేశతి | అతి ఆదరపూర్వకముగా, అత్యంత హర్షముతో గురువు ఇట్లు బోధించుచున్నాడు |
| చతుః యుగ సహస్రాణి బ్రహ్మణో దినం భవతి | నాలుగు వేల యుగములు బ్రహ్మకు (హిరణ్యగర్భునకు) ఒక పగలు అగును |
| తావతా కాలేన పునః తస్య రాత్రిః భవతి | అదే కాల ప్రమాణము మరలా ఒక రాత్రి అగును |
| ద్వే అహోరాత్రే ఏకం దినం భవతి | ఒక రాత్రి ఒక పగలు కలిపి ఒక దినము అగును |

| | |
|---|---|
| తస్మిన్ ఏకస్మిన్ దినే ఆసత్య లోకానాం ఉదయ స్థితి లయా జాయంతే | అట్టి ఒక్క రోజులో సత్య లోకము వరకు అన్ని లోకములకు ఉదయ స్థితి లయములు జరుగును |
| పంచ దశ దినాని పక్షో భవతి పక్ష ద్వయం మాసో భవతి | పదిహేను రోజులు పక్షము అగును, రెండు పక్షములు ఒక మాసము అగును |
| మాస ద్వయం ఋతుః భవతి ఋతు త్రయం అయనం భవతి అయన ద్వయం వత్సరో భవతి | రెండు మాసములు ఋతువు అగును, మూడు ఋతువులు అయనము అగును, రెండు అయనములు ఒక సంవత్సరము అగును |
| వత్సర శతం బ్రహ్మమానేన బ్రహ్మణః పరం ఆయుః ప్రమాణం | బ్రహ్మమానము ప్రకారము వంద సంవత్సరములు బ్రహ్మకు పరమాయువు ప్రమాణము అగును |
| తావత్ కాలః తస్య స్థితిః ఉచ్యతే | ఆ కాలమెంతో అది బ్రహ్మ యొక్క స్థితి కాలము అనుదురు |
| స్థితి అంతే అండ విరాట్ పురుషః స్వాంశం య హిరణ్యగర్భం అభ్యేతి | స్థితి అంత్యమునందు అండ విరాట్ పురుషుని స్వ అంశమైన హిరణ్యగర్భుని యందు (ప్రపంచము) ప్రవేశించును |
| హిరణ్యగర్భస్య కారణం పరమాత్మానం అండ పరిపాలకం నారాయణం అభ్యేతి | హిరణ్యగర్భునకు కారణమైన పరమాత్ముని, అనగా అండ పరిపాలకుడైన నారాయణుని చేరుకొనును |
| పునః వత్సర శతం తస్య ప్రలయో భవతి | మరల వంద (బ్రహ్మమాన) సంవత్సరములు అతనికి ప్రలయము అగును |

### 3.6 అవిద్యా ప్రపంచము విరాట్ పురుషునిలో ప్రలయము

| | |
|---|---|
| తదా జీవాః సర్వే ప్రకృతౌ ప్రలీయంతే | అప్పుడు జీవులు అందరూ ప్రకృతిలో లీనమగుదురు |
| ప్రలయే సర్వశూన్యం భవతి | ప్రలయమందు సర్వ శూన్యము అగును |
| తస్య బ్రహ్మణః స్థితి ప్రలయ వా ఆదినారయణస్య అంశేన | ఆ బ్రహ్మ (హిరణ్యగర్భుడు) యొక్క స్థితి ప్రలయములు ఆదినారాయణుని యొక్క అంశచే |
| అవతీర్ణస్య అజాండ పరిపాలకస్య మహావిష్ణోః అహో రాత్ర సంజ్ఞకౌ | అవతరించిన అనంత అండముల యొక్క పరిపాలకుడైన మహావిష్ణువునకు దివారాత్రులు అనే సంజ్ఞలు<br><br>[NOTE: ఒక్కక్క అండమునకు మరలా ఒక్కొక్క నారాయణుడు ఉండును అని ఇంతకు ముందు చెప్పబడినది] |
| తే అహో రాత్రే ఏకం దినం భవతి | ఆ అహోరాత్రులు ఒక రోజు అగును |
| ఏవం దిన పక్ష మాస సంవత్సరాది భేదాః చ | అదే విధముగా రోజు, పక్షము, మాసము మఱియు సంవత్సర భేదములు కలుగును |

| | |
|---|---|
| తదీయ మానేన శతకోటి వత్సర కాలః తస్య స్థితిః ఉచ్యతే | దాని అనుబంధ కాలమానము ప్రకారము శతకోటి సంవత్సరాల కాలము విష్ణువు స్థితి ఉండునని చెప్పబడెను |
| స్థితి అంతే స్వాంశం మహావిరాట్ పురుషం అభ్యేతి | స్థితి అంత్యకాలమున తన యొక్క అంశమైన మహావిరాట్ పురుషునిలో (అవిద్యా ప్రపంచము) చేరుకొనును |
| తతః సావరణం బ్రహ్మాండం వినాశం ఇతి | అప్పుడు తనయందే దాగియున్న బ్రహ్మాండము వినాశము అగును |
| బ్రహ్మాండ ఆవరణం వినశ్యతి | ఇట్లు అంతర్గతమైన బ్రహ్మాండ వినాశము అగును |
| తద్ధి విష్ణోః స్వరూపం, తస్య తావత్ ప్రలయో భవతి | అదే విష్ణువు స్వరూపము, ఆ విష్ణువుకు ప్రలయము వరకు ఆయువు కలదు |
| ప్రలయే సర్వశూన్యం భవతి | ప్రలయమునందు సర్వ శూన్యము అగును |
| అండ పరిపాలక మహావిష్ణో స్థితి ప్రలయ వా ఆది విరాట్ పురుషస్య అహో రాత్ర సంజ్ఞకౌ | అండ పరిపాలక మహావిష్ణువు యొక్క స్థితి, లయము లేదా మొదలు విరాట్ పురుషుని యొక్క అహోరాత్రములకు సంజ్ఞలు |
| తే అహో రాత్రే ఏకం దినం భవతి, ఏవం దిన పక్ష మాస సంవత్సరాది భేదాః చ | అటువంటి ఒక పగలు ఒక రాత్రి కలిపి దినము అగును. అదే విధముగా దినము, పక్షము, మాసము, సంవత్సరము మొదలగు భేదములు కలుగును. |
| తత్ ఈయమానేన శతకోటి వత్సర కాలః తస్య స్థితిః ఉచ్యతే | అతని (మహా విష్ణువు) కాలమానముచేత శతకోటి సంవత్సరముల కాలము అతని స్థితి ఉండునని చెప్పబడెను |

### 3.7 విరాట్ పురుషుడు అవిద్యాండ ఆదినారాయణునిలో లీనమగుట

| | |
|---|---|
| స్థితి అంతే ఆది విరాట్ పురుషః స్వ అంశం మాయ ఉపాధిక నారాయణం అభ్యేతి | స్థితి అంత్యకాలమున ఆదివిరాట్ పురుషుడు తను మాయ ఉపాధిచే ఎవరి అంశయో ఆ నారాయణుని చేరును |
| తస్య విరాట్ పురుషస్య యావత్ స్థితి కాలః తావత్ ప్రలయో భవతి, ప్రలయే సర్వ శూన్యం భవతి | ఆ నారాయణుని అంశయైన విరాట్ పురుషునికి ఎంత స్థితి కాలముండునో అంతే ప్రలయ కాలము ఉండును, ప్రలయకాలమందు సర్వ శూన్యము అగును |
| విరాట్ స్థితిప్రలయౌ మూల అవిద్యా అండ పరిపాలకస్య ఆదినారాయణస్య అహో రాత్ర సంజ్ఞికౌ | విరాట్ పురుషుని స్థితి ప్రలయములు మూల అవిద్య అనే అండము పరిపాలకుడైన ఆదినారాయణునికి దివారాత్రులు అనే సంజ్ఞలు |
| తే అహో రాత్రే ఏకం దినం భవతి, ఏవం దిన పక్ష మాస సంవత్సరాది భేదాః చ, | ఆ అహోరాత్రులు ఒక రోజు అగును. అదే విధముగా రోజు, పక్షము, మాసము మఱియు సంవత్సర భేదములు కలుగును. దాని |

| | |
|---|---|
| తదీయ మానేన శతకోటి వత్సర కాలః తస్య స్థితిః ఉచ్యతే | అనుబంధ కాలమానము ప్రకారము శతకోటి సంవత్సరాల కాలము ఆదినారాయణునికి స్థితి ఉండునని చెప్పబడెను. |

### 3.8 ఆదినారాయణుడు స్వస్వరూప నిర్గుణ బ్రాహ్మీ స్థితిని పొందుట

| | |
|---|---|
| స్థితి అంతే త్రిపాద్విభూతి నారాయణసి ఇచ్ఛావశాత్ నిమేషో జాయతే | స్థితి అంత్యకాలమున త్రిపాద్విభూతి నారాయణునికి స్వేచ్ఛావశముచే నిమేషము (కనురెప్ప వాల్చడము) కలుగును |
| తస్మాత్ మూల అవిద్య అండస్య సావరణస్య విలయో భవతి | కనుక మూల అవిద్య అనే అండమునకు తన యొక్క మొదలులో (అనగా త్రిపాద్విభూతి నారాయణుని యందు) విలయము జరుగును |
| తతః సవిలాస మూల అవిద్యా సర్వ కార్య ఉపాధి సమన్వితా సత్ అసత్ విలక్షణా నిర్వాచ్య లక్షణ శూన్య ఆవిర్భావ తిరోభావ ఆత్మికా అనాది అఖిల కారణ కారణాంత మహా మాయా విశేషణ విశేషితా పరమ సూక్ష్మ మూల కారణం అవ్యక్తం విశతి, అవ్యక్తం విశేత్ బ్రహ్మణి | అప్పుడు తన విలాసమైన (క్రీడవంటి) మూల అవిద్య - సర్వ కార్య ఉపాధి సమన్వితమైన, సత్ మఱియు అసత్ విలక్షణమైనది, నిర్వచించలేనిది, ఏ లక్షణములు లేనిది, ఆవిర్భావ తిరోభావ ఆత్మికమైనది, అనాది, అఖిల కారణముల కారణమునకు ఆవల, మహా మాయా విశేషణ విశేషితమైన, పరమ సూక్ష్మ మూల కారణమైన **అవ్యక్తమును** చేరును, అవ్యక్తము బ్రహ్మమందు చేరును |
| నిరంధనో వైశ్వానరో యథా తస్మాత్ మాయ ఉపాధిక ఆదినారాయణః తథా స్వస్వరూపం భజతి, సర్వే జీవాః చ స్వస్వరూపం భజంతే | ఇంధన రహితమైన వైశ్వానరుడు వలె ఆ విధముగా మాయా ఉపాధికుడైన ఆదినారాయణుడు స్వస్వరూపమును పొందును, సర్వ జీవులు స్వస్వరూపమును పొందుదురు |
| యథా జపా కుసుమ సాన్నిధ్యాత్ రక్త స్ఫటిక ప్రతీతిః తత్ అభావే శుద్ధ స్ఫటిక ప్రతీతిః | స్ఫటికము జపా పుష్పము సన్నిధానములో ఎఱ్ఱగా కనిపించును, అది లేనప్పుడు శుద్ధ స్ఫటికముగా ఉండును |
| బ్రహ్మణో అపి మాయ ఉపాధి వశాత్ సగుణ పరిచ్ఛిన్నాది ప్రతీతిః | (నిర్గుణమైన) బ్రహ్మమునకు కూడా (స్వకీయ) మాయా ఉపాధి వశముచే గుణములు, భేదములు కలిగినట్లు ప్రతీతి కలుగును |
| ఉపాధి విలయాత్ నిర్గుణ నిరవయవాది ప్రతీతిః ఇతి ఉపనిషత్ | మాయా ఉపాధి విలీనమైనచో నిర్గుణ, అవయవ రహితముగా ప్రతీతి కలుగును (అనగా జ్ఞానములోనే లయమగును) అనునది ఉపనిషత్ వచనము |
| ఇతి అథర్వణ త్రిపాద్విభూతి మహా నారాయణ ఉపనిషది మూల అవిద్యా ప్రలయ స్వరూప నిరూపణం నామ తృతీయో అధ్యాయః | ఇది అథర్వణ త్రిపాద్విభూతి మహానారాయణ ఉపనిషత్తులో మూల అవిద్యా ప్రలయ స్వరూప నిరూపణము అను పేరు గల మూడవ అధ్యాయము |

# నాలుగవ అధ్యాయము (పూర్వ కాండ)

# మహా మాయా అతీత, అఖండ, అద్వైత, పరమానంద లక్షణ, పరబ్రహ్మణ పరమతత్త్వ స్వరూప నిరూపణం

### 4.1 మాయా ఉపాధి విలీనమైన అఖండ ఆనంద బ్రహ్మ స్వరూపము

| | |
|---|---|
| ఓం తతః తస్మాత్ నిర్విశేషం అతి నిర్మలం భవతి | ఓం. దాని (స్వకీయ మాయా ఉపాధి) కన్నా ఆవల విశేషము లేదు కావున అది (అవిద్యా పాదము) అతి నిర్మలము అగును |
| అవిద్యా పాదం అతి శుద్ధం భవతి | అవిద్యా పాదము అతి శుద్ధము అగును |
| శుద్ధ బోధ ఆనంద లక్షణ కైవల్యం భవతి | (మాయా ఉపాధి విలీనమైన అవిద్యా పాదము) శుద్ధ బోధ ఆనంద లక్షణ కైవల్యము అగును |
| బ్రహ్మణః పాదచతుష్టయం నిర్విశేషం భవతి | బ్రహ్మమునందు కల్పించిన నాలుగు పాదములు నిర్విశేషం అగును<br><br>[అనగా ఆ నాలుగు పాదములు కూడా సమము అగును] |
| అఖండ లక్షణ అనంత పరిపూర్ణ సత్ చిత్ ఆనంద స్వప్రకాశం భవతి | (కల్పిత నాలుగు పాదముల అభేదముచేత బ్రహ్మము) అఖండ లక్షణ, అనంత, పరిపూర్ణ, సత్ చిత్ ఆనంద స్వప్రకాశము అగును (అని సిద్ధాంతము) |
| అద్వితీయం అనీశ్వరం భవతి | అద్వితీయము, అనీశ్వరము (అనగా అంతకంటే అధికం లేనిది) అగును |
| అఖిల కార్య కారణ స్వరూపం | (బ్రహ్మమే) అఖిల కార్య కారణ స్వరూపము |
| అఖండ చిత్ ఘన ఆనంద స్వరూపం | అఖండ చిత్ ఘన ఆనంద స్వరూపము |
| అతి దివ్య మంగళ ఆకారం | అతి దివ్య మంగళ ఆకారము |
| నిరతిశయ ఆనంద తేజోరాశి విశేషం | నిరతిశయ (అత్యంత అధికమైన) ఆనంద తేజోరాశి విశేషము |
| సర్వ పరిపూర్ణ ఆనంద చిన్మయ స్తంభ ఆకారం | సర్వ పరిపూర్ణ ఆనంద చిన్మయ స్తంభ ఆకారము |
| శుద్ధ బోధ ఆనంద విశేష ఆకారం | శుద్ధ బోధ ఆనంద విశేష ఆకారము |
| అనంత చిత్ విలాస విభూతి సమష్టి ఆకారం | అనంత చిత్ విలాస విభూతి సమిష్టి ఆకారము |

| | |
|---|---|
| అద్భుత ఆనంద ఆశ్చర్య విభూతి విశేష ఆకారం | అద్భుత ఆనంద ఆశ్చర్య విభూతి విశేష ఆకారము |
| అనంత పరిపూర్ణ ఆనంద దివ్య సౌదామనీ నిచయ ఆకారం | అనంత పరిపూర్ణ ఆనంద దివ్య సౌదామనీ (మెరుపు) గుట్ట ఆకారము |
| ఏవం ఆకారం అద్వితీయ అఖండ ఆనంద బ్రహ్మ స్వరూపం నిరూపితం | ఇటివంటి ఆకారము గల అద్వితీయ, అఖండ, ఆనంద బ్రహ్మ స్వరూపము నిరూపితమైనది |

**4.2 బ్రహ్మము యొక్క నాలుగు పాదముల భేద అభేదములు**

| | |
|---|---|
| అథ ఛాత్రో వదతి | అప్పుడు శిష్యుడు అడిగెను - |
| భగవన్! పాద భేదాదికం కథం? కథం అద్వైత స్వరూపం ఇతి నిరూపితం? | భగవాన్! (బ్రహ్మమునందు నాలుగు) పాదములందు (కల్పించబడిన) భేదము ఏ విధముగా ఉన్నది? ఏ విధముగా అద్వైత స్వరూపముగా నిరూపించబడినది? |
| దేశికః పరిహరతి, విరోధో న విద్యతే | (బ్రహ్మమునందు కల్పించిన పాదముల వలన) విరోధము లేదు అని గురువు (భేదమును) పరిహరించుచున్నాడు |
| బ్రహ్మ అద్వైతం ఏవ సత్యం | బ్రహ్మము అద్వైతమే అనునది సత్యము |
| తథా ఏవ ఉక్తం చ బ్రహ్మ భేదో న కథితః | అట్లే చెప్పబడినది, మఱియు బ్రహ్మభేదము చెప్పబడలేదు |
| బ్రహ్మ వ్యతిరిక్తం న కించిత్ అస్తి | బ్రహ్మ వ్యతిరిక్తమైనది కొంచెమైననూ లేదు |
| పాద భేధాది కథనం తు బ్రహ్మ స్వరూప కథనం ఏవ తత్ ఏవ ఉచ్యతే | పాద భేదముల కథనమే బ్రహ్మ కథనము కూడా అనే చెప్పబడినది |
| పాదచతుష్టయాత్మకం బ్రహ్మ | నాలుగు పాదములు (కల్పిత విభాగములు) కలది బ్రహ్మము |
| తత్ర ఏకం అవిద్యా పాదం, పాద త్రయం అమృతం భవతి | అందు ఒకటి అవిద్యా పాదము, మూడు పాదములు అమృతం అగును |
| శాఖ అంతర ఉపనిషత్ స్వరూపం ఏవ నిరూపితం | (ఈ అథర్వణ) శాఖలోని ఉపనిషత్తు దాని స్వరూపమే నిరూపించుచున్నది |
| తమస్ అస్తు పరం జ్యోతిః పరమానంద లక్షణం | తమస్సుకు ఆవల జ్యోతి స్వరూపమై ఉన్నది, పరమానంద లక్షణము కలిగినది |
| పాద త్రయాత్మకం బ్రహ్మ కైవల్యం శాశ్వతం పరం ఇతి | బ్రహ్మము మూడు పాదములు (విలక్షణములు) కలది - కైవల్యము, శాశ్వతము, పరము - అనునవి |
| వేద అహం ఏతం పురుషం మహాంతం | [ఋషివాక్యం - ] ఆ మహత్తరమైన పురుషుని నేను తెలుసుకున్నాను |

| | |
|---|---|
| ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్ | ఆదిత్య వర్ణముతో తమస్సుకు పరమై ఉన్నాడు |
| తం ఏవం విద్వాన్ అమృత ఇహ భవతి | అతనిని తెలుకున్నవాడే విద్వాంసుడు, ఇక్కడ అమృతుడు (మృత్యువు దాటినవాడు) అగును |
| న అన్యః పంథా విద్యతే అయనాయ | మోక్షమార్గముకు వేఱొక దారి లేదు |
| సర్వేషాం జ్యోతిషాం జ్యోతిః, తమసః పరం ఉచ్యతే | అన్ని తేజస్సులకు తేజస్సు, తమస్సుకు పరము అని చెప్పబడెను |
| సర్వస్య ధాతారం అచింత్యరూపం | సర్వమును ధరించి నిర్వహించునది, అచింత్య రూపము |
| ఆదిత్యవర్ణం పరం జ్యోతిః తమస ఉపరి విభాతి | ఆదిత్యవర్ణముతో పరంజ్యోతి స్వరూపుడు తమస్సు పైన వెలుగొందుచున్నాడు |
| యత్ ఏకం అవ్యక్తం అనంతరూపం విశ్వం పురాణం తమసః పరస్తాత్ | ఏది ఏకము, అవ్యక్తము, అనంతరూపము, విశ్వము, పురాణము (the beginning most!) అయి తమస్సుకు పరమై ఉన్నదో |
| తత్ ఏవ ఋతం, తదు సత్యం ఆహుః | అదే ఋతము, అదే సత్యము అని చెప్పుచుందురు<br><br>[Note: సత్యము త్రికాల అబాధితం; ఋతం కూడా సత్యమే, కానీ అది కాలానుగుణం.] |
| తత్ ఏవ సత్యం, తత్ ఏవ బ్రహ్మ పరమం విశుద్ధం | అదే సత్యము, అదే పరమ విశుద్ధ బ్రహ్మము |
| కథ్యతే తమసః శబ్దేన అవిద్యా | తమస్సు శబ్దముచే అవిద్య చెప్పబడినది |
| పాదో అస్య విశ్వా భూతాని | (బ్రహ్మము యొక్క క్రింది) అవిద్యా పాదమే విశ్వ భూతములన్నీ! |
| త్రిపాదస్య అమృతం దివి | (బ్రహ్మము యొక్క పైన) మూడు పాదములు దివ్యాకాశమునందు అమృతమై ఉన్నవి |
| త్రిపాద్ ఊర్ధ్వ ఉదైత్ పురుషః | ఆ మూడు పాదముల పైన ఊర్ధ్వముగా పురుషుడు ఉండును |
| పాదోస్య ఇహా భవాత్ పునః | మరలా ఇహములో ఒక పాదము ఉండును |
| తతో విష్వఙ్ వ్యక్రమాత్ | దానితో విశ్వమంతయూ ఆక్రమించి ఉండును |
| స అశన అనశనే అభి | అతడు అశనము (రయము) మఱియు అనశనము (ప్రాణము) రూపమున ప్రకటితమై ఉండును |
| విద్య ఆనంద తురీయ ఆఖ్య పాదత్రయం అమృతం భవతి | విద్య, ఆనంద, తురీయ అని చెప్పబడు మూడు పాదములు అమృతమై ఉన్నవి |
| అవశిష్టం అవిద్యా ఆశ్రయం ఇతి | మిగిలినది అవిద్యను ఆశ్రయించి ఉన్నది |

### 4.3 ఆది నారాయణుని యొక్క ఉన్మేష నిమేషములు

| | |
|---|---|
| ఆత్మా రామస్య ఆది నారాయణస్య కీదృశా ఉన్మేషనిమేషౌ తయోః స్వరూపం కథం ఇతి గురుః వదతి | ఆత్మా రాముడైన ఆది నారాయణుని యొక్క ఉన్మేష నిమేషములు ఏ విధమైనవి? వాటి స్వరూపము ఎటువంటిది? అనునది గురువు వివరించుచున్నాడు |
| పరాక్ దృష్టిః ఉన్మేషః | పరాక్ (బాహ్య) దృష్టి ఉన్మేషము (కనురెప్ప తెరవటం వంటిది) |
| ప్రత్యక్ దృష్టిః నిమేషః | ప్రత్యక్ (అంతర) దృష్టి నిమేషము (కనురెప్ప మూయటం వంటిది) |
| ప్రత్యక్ దృష్ట్యా స్వస్వరూప చింతనం ఏవ నిమేషః | ప్రత్యక్ (అంతర) దృష్టిచే స్వస్వరూప చింతనమే నిమేషము |
| పరాక్ దృష్ట్యా స్వస్వరూప చింతనం ఏవ ఉన్మేషః | పరాక్ (బాహ్య) దృష్టిచే స్వస్వరూప చింతనమే ఉన్మేషము |
| యావత్ ఉన్మేషకాలః తావత్ నిమేషకాలో భవతి | ఎంతసేపు ఉన్మేష కాలము ఉండునో అంతసేపు నిమేష కాలము ఉండును |
| అవిద్యాయాః స్థితిః ఉన్మేష కాలే | అవిద్యా స్థితి ఉన్మేష కాలమందు ఉండును |
| నిమేష కాలే తస్యాః ప్రలయో భవతి | నిమేష కాలమందు దానికి ప్రలయము జరుగును |
| యథా ఉన్మేషో జాయతే తథా చిరంతన అతిసూక్ష్మ వాసనా బలాత్ పునః అవిద్యయా ఉదయో భవతి | ఏ విధముగా ఉన్మేషము (కనురెప్ప తెరవటం) జరుగునో అదే విధముగా సనాతనమైన, అతిసూక్ష్మ వాసనా బలము చేత మరలా అవిద్యా ఉదయము జరుగును |
| యథా పూర్వం అవిద్యా కార్యాణి జాయంతే | పూర్వము వలె అవిద్యా కార్యములు కూడా జనించును |
| కార్య కారణ ఉపాధి భేదాత్ జీవ ఈశ్వర భేదో అపి దృశ్యతే | కార్య, కారణ, ఉపాధి భేదములచేత జీవ ఈశ్వర భేదము కూడా కనిపించును |
| కార్య ఉపాధిః అయం జీవః, కారణ ఉపాధి ఈశ్వరః | కార్య ఉపాధి కలిగినవాడు ఈ జీవుడు, కారణ ఉపాధి కలిగినవాడు ఈశ్వరుడు<br><br>[కారణము (Cause) ఈశ్వరుడు, కార్యము (Effect) జీవుడు (మఱియు జగత్) - కనుక అన్ని కారణములకు మూల కారణము ఈశ్వరుడే! మనం పొందే మంచి చెడు అనుభవాలకు ఇతర జీవులు కారణము అనుకున్నచో బంధము కలుగును, అట్లు కాక ఈశ్వరుడే కారణము అనే భావ జాలము ముక్తికి సోపానమగును. |

NOTE: జీవుడు & ఈశ్వరుడు రెండూ నేనే. కాలము (Time), దేశము (Space), కర్మ (Causation) చేత నేను పరిమితుడను అని అనుకున్నప్పుడు నన్ను జీవుడు అంటారు; వాటి చేత నేను పరిమితుడను కాను అని convince అయినప్పుడు నన్ను ఈశ్వరుడు అంటారు.]

**4.4 మహామాయా విలాసము**

| | |
|---|---|
| ఈశ్వరస్య మహా మాయా తత్ ఆజ్ఞావశవర్తినీ తత్ సంకల్ప అనుసారిణీ | ఈశ్వరుని మహామాయ ఆయన అజ్ఞానుసారము వర్తించును, ఆయన సంకల్పమును అనుసరించును |
| వివిధ అనంత మహా మాయా శక్తి సంసేవితా | (ఈశ్వరుడు) వివిధ అనంత మహా మాయా శక్తి సంసేవితుడు |
| అనంత మహా మాయాజాల జనన మందిరా | అనంత మహా మాయా జాలమునకు పుట్టినిల్లు |
| మహావిష్ణోః క్రీడా శరీర రూపిణి బ్రహ్మాదీనాం అగోచరా | (ఆ మహామాయ) మహావిష్ణువుకు క్రీడా (లీలా) శరీర రూపిణి, బ్రహ్మాదులకు కూడా అగోచరము |
| ఏతాం మహామాయాం తరంతి ఏవ యే విష్ణుం ఏవ భజంతి, న అన్యే తరంతి కదాచన వివిధ ఉపాయైః అపి | ఎవరు విష్ణువునే భజించుదురో వారే ఆ మహామాయను తరింతురు, ఇతరులు ఏ విధమైన వివిధ ఉపాయముల చేత కూడా దాటలేరు |
| అవిద్యా కార్యాణి అంతఃకరణాని అతీత్య కాల అనసుతాని జాయంతే | అవిద్యా కార్యములు అంతఃకరణములకు అతీతముగా (by transcending) కాలమును అనుసరించి జనించును |
| బ్రహ్మ చైతన్యం తేషు ప్రతిబింబితం భవతి | బ్రహ్మ చైతన్యము వాటియందు (అవిద్యా కార్యములందు) ప్రతిబింబితం అగును |
| ప్రతిబింబా ఏవ జీవా ఇతి కథ్యంతే | ప్రతిబింబములే జీవులు అని చెప్పబడును |
| అంతఃకరణ ఉపాధికాః సర్వే జీవా ఇతి ఏవం వదంతి | అంతఃకరణ ఉపాధికులు అందరూ జీవులు అని ఈ విధంగా చెప్పుదురు |
| మహాభూత ఉత్థ సూక్ష్మ అంగ ఉపాధికాః సర్వే జీవా ఇతి ఏకే వదంతి | (పంచ) మహాభూత జనిత సూక్ష్మ అంగ ఉపాధికులు సర్వ జీవులు అని కొందరు చెప్పుదురు |
| బుద్ధి ప్రతిబింబిత చైతన్యం జీవ ఇతి అపరే మన్యంతే | బుద్ధి యందు ప్రతిబింబిత చైతన్యమే జీవుడు అని మరికొందరు అనుకొనెదరు |
| ఏత ఏషాం ఉపాధి నానాత్వం ఏవ భేదో న విద్యతే | ఈ విధముగా ఉపాధి చేత నానాత్వమే కాని, వేరు భేదము లేదు! |

| | |
|---|---|
| సర్వ పరిపూర్ణో నారాయణస్తు అనయా నిజయా క్రీడతి స్వేచ్ఛయా సదా | సర్వ పరిపూర్ణుడైన నారాయణుడే స్వకీయ హేలతో స్వేచ్ఛగా ఎల్లప్పుడూ క్రీడించును |
| తద్వత్ అవిద్యమాన ఫల్గు (ఫల్గుణ) విషయ సుఖ ఆశయాః సర్వే జీవాః ప్రధావంతి అసార సంసారచక్రే | ఆ విధముగా అవిద్యమాన నిస్సారమైన (worthless and insignificant) విషయ సుఖములే ఆశయముగా ఈ అసార సంసార చక్రములో సర్వ జీవులు తిరుగుచుందురు |
| ఏవం అనాది పరంపరా వర్తతే, అనాది సంసార విపరీత భ్రమాత్ | అనాదియైన సంసార భ్రమచేత ఈ విధముగా అనాదిగా పరంపరగా జీవులు వర్తించుచున్నారు |
| ఇతి అథర్వణ శాఖాయాం త్రిపాద్విభూతి మహానారాయణ ఉపనిషది మహామాయా అతీత అఖండ అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మణః పరమతత్త్వ స్వరూప నిరూపణం నామ చతుర్థ అధ్యాయః పూర్వకాండః సమాప్తః | ఇది అథర్వణ శాఖలలో త్రిపాద్విభూతి మహానారాయణ ఉపనిషత్తులో మహామాయా అతీత, అఖండ, అద్వైత, పరమానంద లక్షణ, పరబ్రహ్మణ పరమతత్త్వ స్వరూప నిరూపణం అను పేరుతో నాలుగో అధ్యాయము, మఱియు పూర్వకాండ, సమాప్తము |

## ఐదవ అధ్యాయము (ఉత్తర కాండ)

# సంసార తరుణ ఉపాయ కథన ద్వారా పరమ మోక్ష మార్గ స్వరూప నిరూపణం

### 5.1 అవిద్యా పునః పునః ప్రచోదితము

| | |
|---|---|
| హరిః ఓం. అథ శిష్యో వదతి గురుం భగవంతం నమః కృత్య | హరిః ఓం. పిమ్మట శిష్యుడు నమస్కరించి భగవంతుడైన గురువును అడిగెను - |
| భగవన్! సర్వాత్మనా నష్టాయా అవిద్యాః పునః ఉదయః కథం? | భగవాన్! (ఆత్మలో లీనమై) పూర్తిగా నశించిన అవిద్య మరలా ఎట్లు ఉదయించినది? |
| సత్యం ఏవ ఇతి గురుః ఇతి హ ఉవాచ | (అది) సత్యమే అని గురువు ఈ విధముగా చెప్పెను - |
| ప్రావృట్ కాలే ప్రారంభే యథా మండూక ఆదీనాం ప్రాదుర్భావః | వర్షా కాల ప్రారంభమునందు ఏ విధముగా కప్పలు మొదలైనవి ఉద్భవించునో |
| తద్వత్ సర్వాత్మనా నష్టాయా అవిద్యాయా ఉన్మేష కాలే పునః ఉదయో భవతి | ఆ విధముగా పూర్తిగా నశించిన అవిద్య (ఆదినారాయణుని) ఉన్మేష (కనురెప్పలు తెఱచుట) కాలములో మరలా ఉదయించుట జరుగును |

### 5.2 మోక్ష ఉపాయము ఏది?

| | |
|---|---|
| భగవన్! కథం జీవానాం అనాది సంసార భ్రమః? | భగవాన్! ఏ విధంగా జీవులకు అనాదియైన సంసార భ్రమ కలుగుచున్నది? |
| తత్ నివృత్తిః వా కథం ఇతి కో వా? | దాని నివృత్తి ఏ విధముగా కలుగును? |
| కథం మోక్షమార్గం స్వరూపం చ? | మోక్షమార్గ స్వరూపము ఎట్టిది? |
| మోక్ష సాధనం కథం ఇతి కో వా మోక్ష ఉపాయః? | మోక్ష సాధనము లేక మోక్ష ఉపాయము ఎట్టిది? |
| కీదృశం మోక్ష స్వరూపం కా వా సాయుజ్య ముక్తిః? | మోక్ష స్వరూపము ఏ విధముగా ఉండును లేక ఏది సాయుజ్య (పరబ్రహ్మములో లీనమగు) ముక్తి?<br><br>[చతుర్విధ ముక్తులు = స్వలోకతా, సమీపతా, స్వరూపతా, సాయుజ్యతా] |
| ఏతత్ సర్వం తత్త్వతః కథనీయం ఇతి | ఈ సర్వ తత్త్వము చెప్పదగినది - అని అడిగెను |
| అతి ఆదర పూర్వకం అతి హర్షేణ శిష్యం బహూకృత్య గురుః వదతి, శ్రూయతాం సావధానేన | అతి ఆదరపూర్వకముగా అతి హర్షముతో శిష్యుని (కుతూహలమును) మెచ్చుకొనుచూ గురువు ఇట్లు చెప్పెను - సావధానముగా వినుము! |

### 5.3 వాసనా బలము

| | |
|---|---|
| కుత్సిత అనంత జన్మాభి అస్త అత్యంత ఉత్కృష్ట వివిధ విచిత్ర అనంత దుష్కర్మ వాసనాజాల విశేషైః దేహాత్మ వివేకో న జాయతే | గతించిన అనంతమైన కుత్సిత జన్మల నుండి ఉత్కృష్టమైన వివిధ విచిత్ర అనంత దుష్కర్మ వాసనా జాల విశేషములు వలన దేహాత్మ వివేకము కలుగదు |
| తస్మాత్ ఏవ దృఢతర దేహాత్మ భ్రమో భవతి | అందుచేతనే దృఢతరమైన దేహాత్మ (దేహమే నేను) భ్రమ కలుగును |
| అహం అజ్ఞః, కించిద్ జ్ఞో అహం, అహం జీవో, అహం అత్యంత దుఃఖకారో, అహం అనాది సంసారి ఇతి భ్రమ వాసనా బలాత్ సంసార ఏవ ప్రవృత్తిః తత్ నివృత్తి ఉపాయః కదా అపి న విద్యతే | నేను అజ్ఞానిని, నేను స్వల్పజ్ఞుడను, నేను (పరిమిత) జీవుడును, నేను అత్యంత దుఃఖకారుడను, నేను అనాది సంసారిని అనే భ్రమ యొక్క వాసనా బలము చేత సంసారమునందే ప్రవృత్తి కలుగుచున్నది, దాని నివృత్తికి ఉపాయము తోచుటలేదు |
| మిథ్యా భూతాన్ స్వప్న తుల్యాత్ విషయ భోగాన్ అనుభూయ వివిధాన్ | మిథ్యా భూతములు, స్వప్న తుల్యములైన విషయ భోగములు అనుభవించి వివిధములు, అసంఖ్యాకములు, అతి |

| | |
|---|---|
| అసంఖ్యాన్ అతి దుర్లభాత్ మనోరథాన్ అనవరతం ఆశాస్యమానః అతృప్తః సదా పరిధావతి | దుర్లభములైన మనోరథములు, నిరంతరముగా ఆశలు కలిగినవాడై తృప్తి లేనివాడై పరుగులు తీయును |
| వివిధ విచిత్ర స్థూల సూక్ష్మ ఉత్కృష్ట నికృష్ట అనంత దేహాన్ పరిగృహ్య | వివిధములైన విచిత్రములైన స్థూల, సూక్ష్మ, ఉత్కృష్ట, నికృష్ట అనంత దేహములు పరిగ్రహించి |
| తత్ తత్ దేహ విహిత వివిధ విచిత్ర అనేక శుభ అశుభ ప్రారబ్ధ కర్మాణి అనుభూయ | ఆయా దేహ విహితములైన వివిధ విచిత్ర అనేక శుభ అశుభ ప్రారబ్ధ కర్మలను అనుభవించి |
| తత్ తత్ కర్మ ఫల వాసనా జాల వాసిత అంతఃకరణానాం | ఆయా కర్మఫల వాసనా జాలము గూడు కట్టుకున్న అంతఃకరణములందు |
| పునః పునః తత్ కర్మ ఫల విషయ ప్రవృత్తిః ఏవ జాయతే | మరల మరలా ఆ కర్మ ఫల విషయ ప్రవృత్తులే జనించును |
| సంసార నివృత్తి మార్గ ప్రవృత్తిః అపి న జాయతే | సంసార నివృత్తి మార్గ ప్రవృత్తి కూడా కలుగదు |
| తస్మాత్ అనిష్టం ఏవ ఇష్టం ఇవ విభాతి, ఇష్టం ఏవ అనిష్టం ఇవ భాతి | అందు వలన అయిష్టమే ఇష్టము వలె భాసించును, ఇష్టమే అయిష్టము వలె భాసించును |
| అనాది సంసార విపరీత భ్రమాత్ | అనాదియైన సంసార విపరీత భ్రమ వలన ఈ విధముగా జరుగును |
| తస్మాత్ సర్వేషాం జీవానాం ఇష్ట విషయే బుద్ధిః సుఖ బుద్ధిః దుఃఖ బుద్ధిః చ భవతి | అందువలన సర్వ జీవరాసులకు విషయములందు ఇష్ట బుద్ధి, సుఖ బుద్ధి మఱియు దుఃఖ బుద్ధి కలుగును |
| పరమార్థతః అబాధిత బ్రహ్మ సుఖ విషయ ప్రవృత్తిః ఏవ న జాయతే | సత్యము (పరమార్థము), (దేశ కాల వస్తువుల చేత) అబాధితమైన బ్రహ్మ సుఖ విషయ ప్రవృత్తి ఏమాత్రమూ కలుగదు |

**5.4 బ్రహ్మ భావము ఎందుకు కలుగుటలేదు?**

| | |
|---|---|
| తత్ స్వరూప జ్ఞాన అభావాత్ తత్ కథం ఇతి | తత్ (బ్రహ్మము) యొక్క స్వరూప జ్ఞాన అభావము వలన ఇక అది (బ్రహ్మసుఖము పొందవలెనను ప్రవృత్తి) ఎందుకు కలుగును? [కలుగదు కదా! అని భావము] |
| న విద్యతే కథం బంధః కథం మోక్ష ఇతి | బంధము ఎట్టిది? మోక్షము ఎట్టిది? అను ఆలోచన కలుగదు |

| | |
|---|---|
| విచార అభావాత్ చ | (ఎందువలన అనగా) విచార అభావము వలన (విచారణ చేయకపోవటం వలన) |
| తత్ కథం ఇతి అజ్ఞాన ప్రాబల్యాత్ | మరి అది ఎందువలన? అనగా అజ్ఞాన ప్రాబల్యము వలన |
| కస్మాత్ అజ్ఞాన ప్రాబల్యం ఇతి | ఎందుచేత అజ్ఞాన ప్రాబల్యము అనగా |
| భక్తి జ్ఞాన వైరాగ్య వాసనా అభావాత్ చ | భక్తి జ్ఞాన వైరాగ్యముల వాసనా అభావము వలన, మఱియు |
| తత్ అభావః కథం ఇతి | వాని అభావము ఎందుచేత అనగా |
| అతి అంతఃకరణ మాలిన్య విశేషాత్ | అత్యంత అంతఃకరణ మాలిన్య విశేషము చేత |
| అసత్ సంసార తరుణ ఉపాయః కథం ఇతి | మరి అసత్ సంసారము నుండి తరించు ఉపాయము ఎట్లు అనగా |
| దేశికః తం ఏవ కథయతి | గురువు అదే ఇక్కడ వివరించుచున్నాడు |

**5.5 బ్రహ్మ భావము ఎప్పుడు కలుగును?**

| | |
|---|---|
| సకల వేద శాస్త్ర సిద్ధాంత రహస్యం జన్మ అభ్యస్త | సకల వేద శాస్త్ర సిద్ధాంత రహస్య అభ్యాస జన్మ కలిగినవానికి |
| అత్యంత ఉత్కృష్ట సుకృత పరిపాకవశాత్ సద్భిః సంగో జాయతే | అత్యంత ఉత్కృష్ట సుకృత కర్మ పరిపాకము వలన సత్పురుషుల సాంగత్యము కలుగును |
| తస్మాత్ విధి నిషేధ వివేకో భవతి | దాని వలన విధి నిషేధముల (ఏది చేయవలసినది, ఏది చేయకూడనిది అను) వివేకము కలుగును |
| తతః సదాచార ప్రవృత్తిః జాయతే | దానితో సదాచార ప్రవృత్తి కలుగును |
| సదాచారాత్ అఖిల దురిత క్షయో భవతి | సదాచారము వలన అఖిల పాప క్షయము కలుగును |
| తస్మాత్ అంతఃకరణం అతి విమలం భవతి | దాని వలన అంతఃకరణము అతి విమలము అగును |
| తతః సద్గురు కటాక్షం అంతఃకరణం ఆకాంక్షతి | అందుచే సద్గురు కటాక్షమును అంతఃకరణము కోరుకొనును |
| తస్మాత్ సద్గురు కటాక్ష లేశ విశేషేణ సర్వ సిద్ధయః సిద్ధంతి, సర్వ బంధాః ప్రవినశ్యంతి | అందు వలన సద్గురు కటాక్ష లేశ విశేషము చేత సర్వ సిద్ధులు సిద్ధించును, సర్వ బంధములు బాగుగా నశించును |
| శ్రేయో విఘ్నాః సర్వే ప్రలయం యాంతి | శ్రేయస్సులు మఱియు విఘ్నములు సర్వము (వాటి పట్ల ఆసక్తి) ప్రలయము చెందును |

| | |
|---|---|
| సర్వాణి శ్రేయాంసి స్వయం ఏవ యాంతి | సర్వ శ్రేయస్సులు స్వయముగానే వచ్చి చేరును |
| యథా జాతి అంధస్య స్వరూప జ్ఞానం న విద్యతే | ఏ విధముగా పుట్టుకతో గ్రుడ్డివానికి తన (భౌతిక) రూప జ్ఞానము ఉండదో |
| తథా గురు ఉపదేశేన వినా కల్పకోటిశతైః అపి తత్త్వజ్ఞానం న జాయతే | అదే విధముగా గురువు ఉపదేశము లేకుండా శతకోటి కల్పములకు కూడా తత్త్వజ్ఞానము కలుగదు |
| తస్మాత్ సద్గురు కటాక్ష లేశ విశేషాణా అచిరాత్ ఏవ తత్త్వజ్ఞానం భవతి | కనుక సద్గురు కటాక్ష లేశ విశేషముచే అచిర కాలములోనే తత్త్వ జ్ఞానము కలుగును |

**5.6 బ్రహ్మ భావము పొందు విధము**

| | |
|---|---|
| యదా సద్గురు కటాక్షో భవతి తదా భగవత్ కథా శ్రవణధ్యానాదౌ శ్రద్ధా జాయతే | ఎప్పుడు సద్గురు కటాక్షము కలుగునో అప్పుడు భగవంతుని కథాశ్రవణ ధ్యానాదుల యందు శ్రద్ధ కలుగును |
| తస్మాత్ హృదయ స్థిత అనాది దుర్వాసనా గ్రంథి వినాశో భవతి | దానిచేత హృదయ స్థితమై అనాదిగా ఉన్న దుర్వాసనా గ్రంథి (psychological block) వినాశము అగును |
| తతో హృదయ స్థితాః కామాః సర్వే వినశ్యంతి | అప్పుడు హృదయ స్థితములైన సర్వ కామములు వినాశమగును |
| తస్మాత్ హృదయ పుండరీక కర్ణికాయాం పరమాత్మ ఆవిర్భావో భవతి | దానిచేత హృదయ పుండరీక కర్ణికము యందు పరమాత్మ ఆవిర్భావము అగును (అనగా పరమాత్మ దర్శన భావము ప్రకటితమగును) |
| తతో దృఢతరా వైష్ణవీ భక్తిః జాయతే | అప్పుడు దృఢతరమైన వైష్ణవీ భక్తి జనించును |
| తతో వైరాగ్యం ఉదేతి | అంతట వైరాగ్యము కలుగును |
| వైరాగ్యాత్ బుద్ధి విజ్ఞాన ఆవిర్భావో భవతి | వైరాగ్యము వలన బుద్ధి విజ్ఞాన ఆవిర్భావమగును |
| అభ్యాసాత్ తత్ జ్ఞానం క్రమేణ పరిపక్వం భవతి | అభ్యాసము వలన ఆ జ్ఞానము క్రమేణా పరిపక్వమగును |
| పక్వ విజ్ఞానాత్ జీవన్ముక్తో భవతి | పక్వమైన విజ్ఞానము వలన జీవన్ముక్తి కలుగును |
| తతః శుభ అశుభ కర్మాణి సర్వాణి స వాసనాని నశ్యంతి | అప్పుడు శుభ అశుభ కర్మలు అన్నీ వాసనలతో సహా నశించును |
| తతో దృఢతర శుద్ధ సాత్త్విక వాసనయా భక్తి అతిశయో భవతి | అంతట దృఢతరమైన శుద్ధ సాత్విక వాసనచే భక్తి అతిశయము కలుగును |
| భక్తి అతిశయేన నారాయణః సర్వమయః | భక్తి అతిశయముచేత సర్వమయుడైన నారాయణుడు సర్వ |

| | |
|---|---|
| సర్వావస్థాసు ప్రవిభాతి | అవస్థల యందు చక్కగా భాసించును |
| సర్వాణి జగంతి నారాయణమయాని ప్రవిభాంతి, నారాయణ వ్యతిరిక్తం న కించిత్ అస్తి | సర్వ జగములు నారాయణమయములుగా భాసించును, నారాయణునికి వ్యతిరిక్తము కొంచెమైనా లేదు |
| ఇతి ఏతత్ బుధ్వా విహరతి ఉపాసకః సర్వత్ర | ఈ విషయమును గ్రహించి ఉపాసకుడు సర్వత్రా (బ్రహ్మానందమున) విహరించును |

**5.7 బ్రహ్మ జ్ఞాని భౌతిక దేహమును ఇచ్ఛాపూర్వకముగా వదలుట**

| | |
|---|---|
| నిరంతర సమాధి పరంపరాభిః జగదీశ్వర ఆకారాః సర్వత్ర సర్వ అవస్థాసు ప్రవిభాంతి | నిరంతర సమాధి పరంపరలచే (బ్రహ్మానుభవములచే) జగదీశ్వర ఆకారములు సర్వత్రా సర్వ అవస్థలయందు భాసించును [భాసించునదంతా ఈశ్వరుడేనని నిశ్చయం కలుగును] |
| అస్య మహాపురుషస్య క్వచిత్ క్వచిత్ ఈశ్వర సాక్షాత్కారో భవతి | ఈ మహాపురుషునకు అప్పుడప్పుడు ఈశ్వర సాక్షాత్కారము అగును |
| అస్య దేహత్యాగ ఇచ్ఛా యదా భవతి తదా వైకుంఠ పార్షదాః సర్వే సమాయాంతి | ఇతనికి ఎప్పుడు దేహత్యాగ ఇచ్ఛ కలుగునో అప్పుడు వైకుంఠ వాసులు అందరూ వచ్చెదరు |
| తతో భగవద్ ధ్యాన పూర్వకం హృదయ కమలే వ్యవస్థితం ఆత్మానం స్వమంతరాత్మానం సంచింత్య | అంతట భగవంతుని ధ్యాన పూర్వకముగా హృదయ కమలము యందు వ్యవస్థితమైన ఆత్మను తన అంతరాత్మను బాగుగా చింతించుచూ |
| సమ్యక్ ఉపచారైః అభ్యర్చ్య హంసమంత్రం ఉచ్చరన్ సర్వాణి ద్వారాణి సంయమ్య | సరైన ఉపచారములతో పూజించి హంస మంత్రమును ఉచ్చరించుచూ సర్వ (ఇంద్రియ) ద్వారములు సంయమనము చేసి<br><br>[హంస మంత్రము - సోఽహం తిరగవేసినచో అహం సః (I am That), అదే హంస మంత్రము] |
| సమ్యక్ మనో నిరుధ్య చ ఊర్ధ్వగేన వాయునా సహ ప్రణవేన ప్రణవ అనుసంధానపూర్వకం శనైః శనైః ఆబ్రహ్మరంధ్రాత్ వినిర్గత్య | బాగుగా మనస్సును నిరోధించి మఱియు దేహములో పైకి చరించు వాయువుతో సహా ఓంకారముతో ప్రణవార్థమును అనుసంధానము చేయుచూ నెమ్మది నెమ్మదిగా బ్రహ్మ రంధ్రము నుండి (ప్రాణశక్తి) బయటకు వెడలి |
| సోఽహం ఇతి మంత్రేణ ద్వాదశ అంత స్థిత పరమాత్మానం ఏకీకృత్య పంచ ఉపచారైః అభ్యర్చ్య | సోఽహం (సః అహం = అదియే నేను) అను మంత్రముతో పన్నెండు చక్రముల చివర స్థితమై ఉన్న పరమాత్మతో ఏకము చేసి పంచ ఉపచారములతో ఆరాధించి |

| | |
|---|---|
| పునః సోహం ఇతి మంత్రేణ షోడశ అంత స్థిత జ్ఞానాత్మానం ఏకీకృత్య | మరల సోzహం అనే మంత్రముతో పదహారు పదముల చివర స్థితమైన జ్ఞానాత్మతో ఏకము చేసి |
| సమ్యక్ ఉపచారైః అభ్యర్చ్య ప్రాకృత పూర్వ దేహం పరిత్యజ్య | బాగుగా (భావనలో) ఉపచారములచే పూజించి ప్రాకృతమైన పూర్వ దేహమును త్యజించి |

### 5.8 బ్రహ్మ భావములో ఊర్ధ్వలోక పయనము

| | |
|---|---|
| పురఃకల్పిత మంత్రమయ శుద్ధబ్రహ్మ తేజోమయ నిరతిశయ ఆనందమయ మహావిష్ణు సారూప్య విగ్రహం పరిగృహ్య | ఇంతకు ముందు కల్పించబడినట్లు మంత్రమయ, శుద్ధబ్రహ్మ తేజోమయ, నిరతిశయ, ఆనందమయ మహావిష్ణు సారూప్య విగ్రహం (జ్ఞానమయ లింగ శరీరమును) పరిగ్రహించి |
| సూర్యమండల అంతర్గత అనంత దివ్య చరణ అరవింద అంగుష్ఠ నిర్గత నిరతిశయ ఆనందమయ అమర నదీ ప్రవాహం ఆకృష్య | సూర్యమండల అంతర్గతముగా అనంత దివ్య చరణ అరవింద అంగుష్ఠమున ప్రకటితమైన నిరతిశయ ఆనందమయ అమర (ఆత్మ తేజో కాంతి) నదీ ప్రవాహమును ఆకర్షించి |
| భావనయా అత్ర స్నాత్వా వస్త్ర ఆభరణాది ఉపచారైః ఆత్మపూజాం విధాయ | భావనచే అక్కడ స్నానము చేసి వస్త్రము, ఆభరణములు మొదలగు ఉపచారములతో ఆత్మపూజను చేయవలెను |
| సాక్షాత్ నారాయణో భూత్వా | **తాను సాక్షాత్తు నారాయణుడే అయి** |
| తతో గురు నమస్కార పూర్వకం ప్రణవ గరుడం ధ్యాత్వా | తరువాత గురు నమస్కార పూర్వకముగా ప్రణవ గరుడుని ధ్యానించి |
| ధ్యానేన ఆవిర్భూత మహాప్రణవ గరుడం పంచ ఉపచారైః ఆరాధ్య | ధ్యానములో అవిర్భూతమైన మహాప్రణవ గరుడుని పంచ ఉపచారములచే ఆరాధించి |
| గురు అనుజ్ఞయా ప్రదక్షిణ నమస్కార పూర్వకం ప్రణవ గరుడం ఆరుహ్య | గురువు అనుజ్ఞచే ప్రదక్షిణ నమస్కార పూర్వకముగా ప్రణవ గరుడుని అధిరోహించి |
| మహావిష్ణోః సమస్త అసాధారణ చిహ్నచిహ్నితో | మహావిష్ణువు యొక్క సమస్త అసాధారణ చిహ్నములతో (గుర్తులతో) తానే ప్రకటితుడై |
| మహావిష్ణోః సమస్త అసాధారణ దివ్యభూషణైః భూషిత సుదర్శన పురుషం పురస్కృత్య | మహావిష్ణువు యొక్క సమస్త అసాధారణ దివ్య భూషణములతో అలంకరించబడిన సుదర్శన పురుషుని ముందు ఉంచి |
| విష్వక్సేన పరిపాలితో వైకుంఠ పార్షదైః పరివేష్టితో నభోమార్గం ఆవిశ్య | విష్వక్సేన పరిపాలితుడై వైకుంఠ సమూహముతో పరివేష్టితుడై ఆకాశ మార్గమున ప్రవేశించి |
| పార్శ్వద్వయ స్థిత అనేక పుణ్యలోకాన్ అతిక్రమ్య | రెండు ప్రక్కల ఉన్న అనేక పుణ్య లోకములు అతిక్రమించి |

| | |
|---|---|
| తత్రత్యైః పుణ్యపురుషైః అభిపూజితః సత్యలోకం ఆవిశ్య బ్రహ్మాణం అభ్యర్చ్య బ్రహ్మణా చ సత్యలోక వాసిభిః సర్వైః అభిపూజితః | అక్కడ ఉన్న పుణ్యపురుషులను పూజించి వారిచే పూజించబడి, సత్య లోకము ప్రవేశించి బ్రహ్మను పూజించి బ్రహ్మచే మఱియు సత్యలోక వాసులు అందరిచే పూజించబడి |

## 5.9 బ్రహ్మ భావములో ఇంకా ఊర్ధ్వలోక పయనము

| | |
|---|---|
| శైవం ఈశాన కైవల్యం ఆసాద్య ధ్యాత్వా శివం అభ్యర్చ్య శివగణైః సర్వే శివేన చ అభి పూజితో | శైవుని ఈశాన కైవల్యము పొంది, శివుని ధ్యానించి, శివగణములు సర్వులచే మఱియు శివునిచే పూజించబడి |
| మహర్షి మండలాన్ అతిక్రమ్య సూర్య సోమ మండలే భిత్వా | మహర్షి మండలములను అతిక్రమించి, సూర్య చంద్ర మండలములను భేదించి |
| కీలక నారాయణం ధ్యాత్వా ధృవమండలస్య దర్శనం కృత్వా భగవంతం ధృవం అభిపూజ్య | (ధ్యాన) కీలక నారాయణుని ధ్యానించి, ధృవ మండలము యొక్క దర్శనము చేసి, భగవంతుడైన ధృవుని పూజించి |
| తతః శింశుమార చక్రం విభిద్య శింశుమార ప్రజాపతిం అభ్యర్చ్య | పిమ్మట శింశుమార చక్రమును భేదించి, శింశుమార ప్రజాపతిని పూజించి |
| చక్రమధ్యగతం సర్వాధారం సనాతనం మహావిష్ణుం ఆరాధ్య తేన పూజితః | చక్రమధ్యగతుని సర్వాధారుని సనాతుని మహావిష్ణువుని ఆరాధించి ఆ నారాయణునిచే పూజించబడి |
| తత ఉపరి ఉపరి గత్వా పరమానందం ప్రాప్య ప్రకాశతే | దానికన్నా పైపైకి వెళ్లి పరమానందము పొంది ప్రకాశించును |
| తతో వైకుంఠ వాసినః సర్వే సమాయాంతి | అప్పుడు వైకుంఠవాసులు అందరూ (ఆ అనుభూతిలో) వచ్చెదరు |
| తాన్ సర్వాం తు సంపూజ్యతైః సర్వైః అభిపూజితః చ ఉపరి ఉపరి గత్వా | వారి అందరినీ పూజించి వారి అందరిచే పూజించబడి మఱియు పైకి పైకి వెళ్లి |
| విరజా నదీం ప్రాప్య తత్ర స్నాత్వా భగవత్ ధ్యాన పూర్వకం పునః నిమజ్జ్య | విరజా నదిని పొంది అక్కడ స్నానము ఆచరించి భగవత్ ధ్యానపూర్వకముగా మరలా మునిగి |
| తత్ర అపంచీకృత భూత ఉత్థ సూక్ష్మాంగం భోగసాధనం సూక్ష్మ శరీరం ఉత్సృజ్య | అక్కడ అపంచీకృత భూతముచే నిర్మితమైన సూక్ష్మ అంగము, భోగ సాధనము అయిన సూక్ష్మ శరీరమును వదిలివేసి |
| కేవల మంత్రమయ దివ్య తేజోమయ నిరతిశయ ఆనందమయ మహావిష్ణు సారూప్య విగ్రహం పరిగృహ్య | కేవల మంత్రమయ దివ్య తేజోమయ నిరతిశయ ఆనందమయ మహావిష్ణు స్వరూపము వంటి విగ్రహము (ఆకారము) పరిగ్రహించి (పొంది) |

| | |
|---|---|
| తత ఉన్మజ్జ్య ఆత్మ పూజాం విధాయ ప్రదక్షిణ నమస్కార పూర్వకం బ్రహ్మమయ వైకుంఠం ఆవిశ్య | అందు ఈదులాడి, ఆత్మపూజను చేసి, ప్రదక్షిణ నమస్కార పూర్వకముగా బ్రహ్మమయ వైకుంఠము ప్రవేశించి |

## 5.10 బ్రహ్మ భావములో ఇంకా ఇంకా ఊర్ధ్వలోక పయనము

| | |
|---|---|
| తత్రః తాన్ విశేషేణ సంపూజ్య తత్ మధ్యే చ | అక్కడ వారిని విశేషముగా పూజించి వారి మధ్యన |
| బ్రహ్మానందమయ అనంత ప్రాకార ప్రాసాద తోరణ విమాన ఉపవన వలీభిః | బ్రహ్మానందమయమైన అనంత ప్రాకార తోరణములు కలిగిన విమానములు మఱియు ఉపవనముల వరుసలలో |
| జ్వలః శిఖరైః ఉపలక్షితో నిరుపమ నిత్య నిరవద్య నిరతిశయ నిరవధిక బ్రహ్మానంద అచలో విరాజతే | ప్రకాశించు శిఖరముతో గుర్తింపదగిన నిరుపమాన, నిరతిశయ, నిరవధిక బ్రహ్మానంద అచలము విరాజిల్లుచున్నది |
| తత్ ఉపరి జ్వలతి నిరతిశయ ఆనంద దివ్య తేజోరాశిః | ఆ కొండ మీద జ్వలించుచున్న నిరతిశయ ఆనంద దివ్య తేజో రాశి ఉన్నది |
| తత్ అభ్యంతర సంస్థానే శుద్ధ బోధ ఆనంద లక్షణం విభాతి | దాని మధ్యమున సంస్థాపితమై శుద్ధ బోధ ఆనంద లక్షణము ప్రకాశించును |
| తత్ అంతరాలే చిన్మయ వేదికా, ఆనంద వేదికా, ఆనంద విభూషితా | దాని మధ్యలో చిన్మయ (Mere Consciousness / Awareness / Intelligence) వేదిక ఆనంద వేదిక ఆనంద విభూషితమై ఉన్నది |
| తత్ అభ్యంతరే అమిత తేజోరాశిః తత్ ఉపరి జ్వలతి పరమ మంగల ఆసనం విరాజతే | దాని మధ్యలో అమిత తేజోరాశి ఆ వేదిక మీద ప్రకాశించు పరమ మంగళ ఆసనం విరాజిల్లును |
| తత్ పద్మ కర్ణికాయాం శుద్ధ శేష భోగ ఆసనం విరాజతే | దాని పద్మ రేకులపై శుద్ధ శేష భోగ ఆసనం (శేషించియున్న మహాద్రష్ట / దృక్ స్వరూపము) ప్రకాశించును |
| తస్య ఉపరి సమాసీనం ఆనంద పరిపాలకం ఆదినారాయణం ధ్యాత్వా | ఆ అసనము పైన చక్కగా ఆసీనుడైన ఆనంద పరిపాలకుడైన ఆదినారాయణుని ధ్యానించి |
| తం ఈశ్వరం వివిధ ఉపచారైః ఆరాధ్య ప్రదక్షిణ నమస్కారాత్ విధాయ | ఆ ఈశ్వరుని వివిధ ఉపచారములతో ఆరాధించి, ప్రదక్షిణ నమస్కారాలు చేసి |
| తత్ అనుజ్ఞాతః చ ఉపరి ఉపరి గత్వా పంచ వైకుంఠాన్ అతీతా | ఆయన అనుజ్ఞతో ఇంకా పైకి పైకి వెళ్లి పంచ వైకుంఠములు అతీతముగా |
| అష్ట విరాట్ కైవల్యం ప్రాప్య తం | అష్ట విరాట్ కైవల్యం పొంది ఆ విరాట్టుని బాగుగా ఆరాధించి |

| | |
|---|---|
| సమారాధ్య ఉపాసకః పరమానందం ప్రాప్య, ఇతి ఉపనిషత్ | ఉపాసకుడు పరమానందం పొందును - అని ఉపనిషత్ చెప్పుచున్నది |
| ఇతి అథర్వణ త్రిపాద్విభూతి మహానారాయణ ఉపనిషది సంసార తరుణ ఉపాయ కథన ద్వారా పరమ మోక్ష మార్గ స్వరూప నిరూపణం నామ పంచమ అధ్యాయః | ఇది అథర్వణ త్రిపాద్విభూతి మహానారాయణ ఉపనిషత్తులో సంసార తరుణ ఉపాయ కథనం ద్వారా పరమ మోక్ష మార్గ స్వరూప నిరూపణం అను పేరుతో ఐదవ అధ్యాయము |

## ఆరవ అధ్యాయము (ఉత్తర కాండ)

# పరమ మోక్ష మార్గ స్వరూప నిరూపణం

**6.1 బ్రహ్మాండ అనుభూతి**

| | |
|---|---|
| ఓం. తత ఉపాసకః పరమానందం ప్రాప్య | ఓం. అంతట ఉపాసకుడు పరమానందమును పొంది<br><br>[NOTE: బ్రహ్మాండములో నేను ఒక చిన్న విభాగము అను భావన నుండి నాలోనే అండ పిండ బ్రహ్మాండములు ఉన్నాయి అనే బ్రహ్మ భావములో ఉపాసకుడు రమిస్తున్నాడు] |
| సావరణం బ్రహ్మాండం చ భిత్వా పరితః సమవలోక్య | సావరణమైన (తన బుద్ధి ఇరుక్కుని ఉన్న) బ్రహ్మాండమును భేదించి (ప్రజ్ఞతో దాటి) అంతటా పరికించి |
| బ్రహ్మాండ స్వరూపం నిరీక్ష్య పరమార్థతః తత్ స్వరూపం బ్రహ్మజ్ఞానేనావ బుధ్య | బ్రహ్మాండ స్వరూపమును నిరీక్షించి పరమార్థమున దాని స్వరూపమును బ్రహ్మజ్ఞానముచే తెలుసుకొనును. |
| సమస్త వేద శాస్త్ర ఇతిహాస పురాణాని సమస్త విద్యాజాలాని బ్రహ్మ ఆదయః సురాః సర్వే సమస్తాః పరమర్షయః చ | సమస్త వేద, శాస్త్ర, ఇతిహాస, పురాణాలు, సమస్త విద్యా జాలాలు, బ్రహ్మ మొదలు దేవతలు అందరూ మఱియు సమస్త పరమ ఋషులు |
| అండ అభ్యంతర ప్రపంచ ఏక దేశం ఏవ వర్ణయంతి అండ స్వరూపం న జానంతి | అండములో ఇమిడి ఉన్న ప్రపంచము యొక్క ఒక ప్రదేశము మాత్రమే వర్ణించగలరు, వారికి అండ స్వరూపము అంతా తెలియదు |
| బ్రహ్మాండాత్ బహిః ప్రపంచ జ్ఞానం న జానంతి ఏవ | బ్రహ్మాండము కంటే బయట ఉన్న ప్రపంచ జ్ఞానము అసలు తెలియరు |
| కుతో అండ అంతరాంతః బహిః ప్రపంచ జ్ఞానం | ఇక వేరే అండముల లోపలి బయటి జ్ఞానము ఏమి తెలియగలరు? |

| | |
|---|---|
| దూరతో మోక్ష ప్రపంచ జ్ఞానం అవిద్యా ప్రపంచ జ్ఞానం చ ఇతి | మోక్ష ప్రపంచ జ్ఞానము మఱియు అవిద్యా ప్రపంచ జ్ఞానము అసలు తెలియదు |
| కథం బ్రహ్మాండ స్వరూపం ఇతి | ఇక బ్రహ్మాండ స్వరూపము ఎట్లు తెలియును? |

**6.2 బ్రహ్మాండ వర్ణన**

| | |
|---|---|
| కుక్కుట అండ ఆకారం మహదాది సమష్ట్య ఆకారం (ఆకారణం) | (బ్రహ్మాండము) కోడి గ్రుడ్డు ఆకారమున మహత్తర సమష్టి ఆకారమున ఉండును |
| అండం తపనీయమయం తుప్త జాంబూనద ప్రభం | అండము బంగారమయము, మేలిమి బంగారు నదీ ప్రవాహము వంటి కాంతి కలది<br><br>[స్వప్రకాశము, అఖండము అయిన మహా చైతన్యమునందు అండ పిండ బ్రహ్మాండములు లీలా మాత్రముగా ప్రకటితమై లయిస్తూ మరలా ప్రకటితమవుతున్నాయి] |
| ఉద్యత్ కోటి దివాకరాభం చతుర్విధ సృష్టి ఉపలక్షితం | ఉదయించు కోటి సూర్యుల ప్రభావము కలది, నాలుగు విధముల ఉపలక్షితముల సృష్టి కలది |
| మహాభూతైః పంచభిః ఆవృతం | పంచ మహాభూతములచే ఆవృతమైనది |
| మహత్ అహంకృతి తమోభిః చ మూల ప్రకృత్యా పరివేష్టితం | మహత్తర అహంకృతి (అహంకారము) మఱియు తమస్సు అనే మూల ప్రకృతి చేత పరివేష్టింపబడినది |
| అండభిత్తి విశాలం సపాదకోటియోజన ప్రమాణం | అండములోని కొంచెము భాగమే కోటి పైన పావు యోజనముల ప్రమాణము కలది |
| ఏక ఏక ఆవరణం తథా ఏవ | ప్రతీ ఒక్క ఆవరణము అట్లే ఉండును |
| అండ ప్రమాణం పరితో అయుత ద్వయకోటి యోజన ప్రమాణం | అండ ప్రమాణము చుట్టూ అఖండముగా రెండు కోట్ల యోజనముల ప్రమాణము కలిగి |
| మహామండూకాది అనంత శక్తిభిః అధిష్ఠితం | మహా మండూకాది అనంత శక్తులచే అధిష్ఠితమైనది |
| నారాయణ క్రీడాకందుకం | (ఈ బ్రహ్మాండము) నారాయణునికి ఆడుకునే బంతి వంటిది |

**6.3 మహానారాయణునిలో బ్రహ్మాండములు**

| | |
|---|---|
| పరమాణువత్ విష్ణు లోమసు సులగ్నం | పరమాణువు అంత చిన్నదిగా విష్ణువు రోమము (వెంట్రుక) యందు బ్రహ్మాండము బాగుగా లగ్నమై ఉన్నది |

| | |
|---|---|
| అదృష్ట అశృత వివిధ విచిత్ర అనంత విశేషైః ఉపలక్షితం | దృష్టము కాని, అశృత (పక్వము కాని) వివిధ విచిత్ర అనంత విశేషములచే కూడియున్నది |
| అస్య బ్రహ్మాండస్య సమంతతః స్థితాని అన్య ఏతాదృశాని అనంతకోటి బ్రహ్మాండాని సావరణాని జ్వలంతి | ఈ బ్రహ్మాండము పైన మఱియు చుట్టూ ఇటువంటి అనంత కోటి బ్రహ్మాండములు ఇమిడి ఉండి ప్రకాశించుచున్నవి |
| చతుర్ముఖ పంచముఖ షణ్ముఖ సప్తముఖ అష్టముఖాది సంఖ్యా క్రమేణ సహస్ర అవధి ముఖాంతైః | నాలుగు ముఖములు, ఐదు ముఖములు, ఆరు ముఖములు, ఏడు ముఖములు, ఎనిమిది ముఖములు మొదలు (అనేక) సహస్ర ముఖములు కలిగిన |
| నారాయణాంశైః రజోగుణ ప్రధానైః ఏక ఏక సృష్టి కర్తృభిః అధిష్ఠితాని | నారాయణ అంశ ఉన్న రజో గుణ ప్రధానులగు ఒక్కొక్క సృష్టికర్తలచే అధిష్ఠితమై బ్రహ్మాండములు ఉన్నవి |
| విష్ణు మహేశ్వర ఆఖ్యైః నారాయణ అంశైః రజోగుణ ప్రధానైః | విష్ణు మహేశ్వరులని చెప్పబడు నారాయణ అంశ కలిగి రజోగుణ ప్రధానులు |
| ఏక ఏక స్థితి సంహార కర్తృభిః అధిష్ఠితాని | ఒక్కొక్క స్థితి సంహార కర్తలు అధిష్ఠితమై బ్రహ్మాండములు ఉన్నాయి |
| మహా జలౌఘ మత్స్య బుద్బుద అనంత సంఘవత్ భ్రమంతి | మహా జలాశయములో ఉండే చేపలు, బుడగల అనంత సంఘముల వలె బ్రహ్మాండములు మహానారాయణునిలో భ్రమించుచున్నవి |
| క్రీడ ఆసక్త జాలక కరతల ఆమలక బృందవత్ | క్రీడాసక్తి కలవాని అరచేతిలో ఉసరిక పండ్ల గుత్తి వలె |
| మహావిష్ణోః కరతలే విలసత్ అనంతకోటి బ్రహ్మాండాని | మహావిష్ణుని అరచేతిలో విలాసముగా అనంత కోటి బ్రహ్మాండాలు కలవు |
| జలయంత్రస్థ ఘట మాలికా జాలవత్ | జలయంత్రమునకు కట్టియున్న మట్టి కుండల మాల వలె |
| మహావిష్ణోః ఏక ఏక రోమ కూపాంతరేషు | మహావిష్ణుని ఒక్కొక్క రోమ కూపము లోపలి యందు |
| అనంతకోటి బ్రహ్మాండాని సావరణాని భ్రమంతి | అనంత కోటి బ్రహ్మాండాలు నిక్షిప్తమై భ్రమణము చెందుచున్నవి |

### 6.4 బ్రహ్మాండ జాలమును దాటి మహావిరాట్ పదము పొందుట

| | |
|---|---|
| సమస్త బ్రహ్మాండ అంతః బహిః ప్రపంచ రహస్యం బ్రహ్మజ్ఞానేనావ బుధ్వా | సమస్త బ్రహ్మాండ అంతర బాహ్య ప్రపంచ రహస్యము బ్రహ్మజ్ఞానముచే తెలుసుకొని |

| | |
|---|---|
| వివిధ విచిత్ర అనంత పరమ విభూతి సమష్టి విశేషాన్ సమవలోక | వివిధ విచిత్ర అనంత పరమ విభూతి సమష్టి విశేషములు చక్కగా అవలోకించి |
| ఆశ్చర్య అమృత సాగరే నిమజ్జః | ఆశ్చర్య అమృత సాగరమునందు మునక వేసినవాడగును |
| నిరతిశయ ఆనంద పారావారో భూత్వా సమస్త బ్రహ్మాండజాలాని సముల్లంఘ్య | నిరతిశయ ఆనంద సముద్రము అయి సమస్త బ్రహ్మాండ జాలమును ఉల్లంఘించి |
| అమిత అపరిచ్ఛిన్న అనంత తమః సాగరం ఉత్తీర్య మూల అవిద్యా పురం దృష్ట్వా | అమిత అపరిచ్ఛిన్న అనంత తమో సాగరమును దాటి అవిద్యా పురమును చూసి |
| వివిధ విచిత్ర అనంత మహామాయా విశేషైః పరివేష్టితాం | వివిధ విచిత్ర అనంత మహామాయా విశేషములుచే పరివేష్టితుడై |
| అనంత మహామాయా శక్తి సమష్టి ఆకారాం అనంత దివ్య తేజోజ్వాలాజాలైః అలంకృతాం | అనంత మహామాయా శక్తి సమష్టి ఆకారుడై, అనంత దివ్య తేజో జ్వాలా జాలముచే అలంకృతుడై |
| అనంత మహామయా విలాసానాం పరమ అధిష్ఠాన విశేష ఆకారం శశ్వత్ అమిత ఆనంద అచల ఉపరి | అనంత మహామాయా విలాసములకు పరమ అధిష్ఠాన విశేష ఆకారమైన శాశ్వత అమిత ఆనందమను అచలము మీద |
| విహారిణీం మూల ప్రకృతి జననీం అవిద్యాలక్ష్మీం ఏవం ధ్యాత్వా వివిధ ఉపచారైః ఆరాధ్య | విహరించుచున్న మూల ప్రకృతికి జననియైన అవిద్యా లక్ష్మిని ఆ విధంగా ధ్యానించి, వివిధ ఉపచారములచే ఆరాధించి |
| సమస్త బ్రహ్మాండ సమష్టి జననీం వైష్ణవీం మహామాయాం నమః కృత్య | సమస్త బ్రహ్మాండ సమష్టికి జననీయైన వైష్ణవీ మహామాయకు (హృదయములోనే) నమస్కారము చేసి |
| తయా చ అనుజ్ఞాతః చ ఉపరి ఉపరి గత్వా మహా విరాట్ పదం ప్రాప | ఆమె అనుజ్ఞ తీసుకొని పైకి పైకి వెళ్లి మహావిరాట్ పదము పొందును |

### 6.5 మహావిరాట్ స్వరూప వర్ణన

| | |
|---|---|
| మహా విరాట్ స్వరూపం కథం ఇతి | మహావిరాట్ స్వరూపము ఎటువంటిది అనగా |
| సమస్త అవిద్యా పాదకో విరాట్ | సమస్త అవిద్యా పాద స్వరూపము విరాట్టు |
| విశ్వతః చక్షురత విశ్వతోముఖో విష్వతోహస్త ఉత విశ్వతః పాత్ | విశ్వమంత కన్నులు కలిగినది, విశ్వమంతా నోరు కలిగినది, విశ్వమంత హస్తము కలిగినది, విశ్వమంత పాదము కలిగినది |

| | |
|---|---|
| సంబాహుభ్యాం నమతి సమ్పతత్రైః ద్యావా పృథివీ జనయన్ దేవ ఏకః | చక్కగా రెండు బాహువులతో వంచి భూమి ఆకాశములను ఏకము చేయు ఏక దేవుడు |
| న సందృశే తిష్ఠతి రూపం అస్య, న చక్షుషా పశ్యతి కశ్చన ఏనం | ఆ మహావిరాట్ రూపమును (మనస్సుతో) దర్శించుటకు వీలు కాదు, ఆ విరాట్టును కన్నులతో చూచుటకు వీలు కాదు |
| హృదా మనీషా మనసాభి (న) కల్పతో య ఏవం విదుః అమృతాః తే భవంతి | హృదయముతో, బుద్ధితో, మనస్సుతో కూడా కల్పన చేయలేని ఆ విరాట్టును ఎవరు తెలుసుకొనెదరో వారు అమృతులు అగుదురు |
| మనో వాచాం అగోచరం ఆదివిరాట్ స్వరూపం ధ్యాత్వా వివిధ ఉపచారైః ఆరాధ్య | మనస్సు వాక్కులకు అగోచరమైన ఆదివిరాట్ స్వరూపమును ధ్యానించి వివిధ ఉపచారములుచే ఆరాధించి |
| తత్ అనుజ్ఞాతః చ ఉపరి ఉపరి గత్వా వివిధ విచిత్ర అనంత మూల అవిద్యా విలాసాన్ అవలోక్య | ఆ విరాట్టుని అనుగ్రహము పొంది మఱియు ఇంకా పైకి పైకి వెళ్లి వివిధ విచిత్ర అనంత మూల అవిద్యా విలాసములను అవలోకించి |
| ఉపాసకః పరమ కౌతుకం ప్రాప | ఉపాసకుడు పరమ ఉత్సాహము పొందును |

### 6.6 వైష్ణవీ మహా యోగమాయ వర్ణన

| | |
|---|---|
| అఖండ పరిపూర్ణ పరమానంద లక్షణ పరబ్రహ్మణః | అఖండ పరిపూర్ణ పరమానంద లక్షణ పరబ్రహ్మము |
| సమస్త స్వరూప విరోధ కారిణీ అపరిచ్ఛిన్న తిరస్కరిణి ఆకారా వైష్ణవీ మహా యోగమాయా | (ఆ పరబ్రహ్మమునకు) సమస్త స్వరూప విరోధ కారిణియైన, అపరిచ్ఛిన్న తిరస్కరణి ఆకారమైన (ఏకత్వమునకు వ్యతిరిక్తమైన లక్షణములు ప్రకటించు) వైష్ణవీ మహా యోగమాయ రూపమున |
| మూర్తిమద్భిః అంతః మహా మాయాజాల విశేషైః పరిసేవితా | మూర్తిమయమై (అమూర్తియైన బ్రహ్మమునందే) స్వాంతర మహా మాయాజాల విశేషములచే (పరబ్రహ్మము) సేవించబడుచున్నది. |
| తస్యాః పురం అతి కౌతుకం అతి ఆశ్చర్య సాగర ఆనంద లక్షణం అమృతం భవతి | ఆ మహామాయా పురము అతి సంతోషకర, అతి ఆశ్చర్య సాగర ఆనంద లక్షణముతో అమృతమై ఉన్నది |
| అవిద్యా సాగర ప్రతిబింబిత నిత్య వైకుంఠ ప్రతివైకుంఠం ఇవ విభాతి | అవిద్యా సాగర ప్రతిబింబిత ప్రతివైకుంఠము నిత్య వైకుంఠ వలె ప్రకాశించును |
| ఉపాసకః తత్ పురం ప్రాప్య యోగమాయా లక్ష్మీం ధ్యాత్వా వివిధ ఉపచారైః ఆరాధ్య | ఉపాసకుడు ఆ పురమును పొంది యోగమాయా లక్ష్మిని ధ్యానించి వివిధ ఉపచారములచే ఆరాధించి |
| తయా సంపూజితః చ అనుజ్ఞాతః చ ఉపరి ఉపరి గత్వా | ఆమెచే బాగుగా పూజించబడి, అమె అనుజ్ఞ పొందినవాడై మఱియు ఇంకా పైపైకి వెళ్లి |

| | |
|---|---|
| అనంత యోగమాయా విలాసాన్ అవలోకే ఉపాసకః పరమ కౌతుకం ప్రాప | అనంత యోగమాయా విలాసాములు అవలోకించి ఉపాసకుడు పరమ సంతోషము పొందును |
| తత ఉపరి పాద విభూతి వైకుంఠ పురం ఆభాతి | ఆ పైన (పరబ్రహ్మ చతుష్పాదములలో ఒక) పాద విభూతియై వైకుంఠ పురము ప్రకాశించుచున్నది |

### 6.7 అవిద్యా పాద వైకుంఠ వర్ణన

| | |
|---|---|
| అతి ఆశ్చర్య అనంత విభూతి సమష్టి ఆకారం | అతి ఆశ్చర్య అనంత విభూతి సమష్టి ఆకారము |
| ఆనంద రస ప్రవాహైః అలంకృతం | ఆనంద రస ప్రవాహముచే అలంకృతము |
| అమిత తరంగిణ్యాః ప్రవాహైః అతి మంగళం | అమితమైన తరంగముల ప్రవాహముచే అతి మంగళము |
| బ్రహ్మతేజో విశేష ఆకారైః అనంత బ్రహ్మవనైః అభితః తతం | బ్రహ్మతేజో విశేష ఆకారములు గల అనంత బ్రహ్మ వనములచే అన్ని ప్రక్కలా ఉన్నది |
| అనంత నిత్య ముక్తైః అభివ్యాప్తం | అనంత నిత్య ముక్తులచే వ్యాపించి ఉన్నది |
| అనంత చిన్మయ ప్రాసాదజాల సంకులం | అనంత చిన్మయ ప్రాసాద జాలముచే ఉన్నది |
| అనాది పాద వైకుంఠం ఏవ భాతి | (అటువంటి) అనాది పాద వైకుంఠమే భాసించుచున్నది |
| తత్ మధ్యే చ చిదానంద అచలో విభాతి | మఱియు దాని మధ్యలో చిదానంద అచలము ప్రకాశించుచున్నది |
| తత్ ఉపరి జ్వలతి విభూతి నిరతిశయ ఆనంద దివ్య తేజోరాశిః | దాని మీద జ్వలనము యొక్క విభూతి నిరతిశయ ఆనంద దివ్య తేజోరాశియై ఉన్నది |
| తత్ అభ్యంతరే పరమానంద విమానం విభాతి | దాని మధ్యలో పరమానంద విమానము భాసించుచున్నది |
| తత్ అభ్యంతర సంస్థానే చిన్మయ ఆసనం విరాజతే | దాని మధ్య సంస్థానమున చిన్మయ ఆసనము విరాజిల్లుచున్నది |
| తత్ పద్మకర్ణికాయాం నిరతిశయ దివ్య తేజోరాశి అంతర సమాసీనం ఆదినారాయణం ధ్యాత్వా ఉపచారైః | ఆ ఆసన పద్మకర్ణిక యందు నిరతిశయ దివ్య తేజోరాశిలో చక్కగా ఆసీనుడై ఉన్న ఆదినారాయణుని ధ్యానించి ఉపచారము చేసినవాడై |
| తం సమారాధ్య తేన అభిపూజితః తత్ అనుజ్ఞాతః చ ఉపరి ఉపరి గత్వా | (ఉపాసకుడు) ఆయనను బాగుగా ఆరాధించి, ఆయనచే పూజితుడై, ఆయనచే అనుజ్ఞ పొందినవాడై మఱియు పైపైకి వెళ్లి |

| | |
|---|---|
| సావరణం అవిద్యాండం చ భిత్త్వ అవిద్యా పాదం ఉల్లంఘ్య విద్య అవిద్యయోః సంధౌ విష్వక్సేన వైకుంఠపురం ఆభాతి | సావరణమైన (hidden) అవిద్యాండమును భేదించి, అవిద్యా పాదము ఉల్లంఘించి, విద్య అవిద్యల సంధిలో భాసించుచున్న విష్వక్సేన వైకుంఠపురమును పొందును |
| అనంత దివ్య తేజో జ్వాలా జాలైః అభితో అనిశం ప్రజ్వలంతం అనంత బోధ ఆనంద వ్యూహైః అభితః తతం | అనంత దివ్య తేజో జ్వాలా జాలముచే నిండి ఎల్లప్పుడూ ప్రజ్వలించు అనంత బోధ ఆనంద వ్యూహములచే అంతటా వ్యాప్తమైనది |
| శుద్ధ బోధ విమాన ఆవలిభిః విరాజితం అనంత ఆనంద పర్వతైః పరమ కౌతుకం ఆభాతి | శుద్ధ బుద్ధ విమాన ఆవలులచే (by rows of flights) విరాజితమైన అనంత ఆనంద పర్వతములచే (ఉపాసకుడు) పరమ ఉత్సాహము పొందును |
| తత్ మధ్యే చ కళ్యాణ అచల ఉపరి శుద్ధ ఆనంద విమానం విభాతి | మఱియు దాని మధ్యనే కళ్యాణ అచలము మీద శుద్ధ ఆనంద విమానము ప్రకాశించుచుండును |

### 6.8 విష్వక్సేనుని వర్ణన

| | |
|---|---|
| తత్ అభ్యంతరే దివ్య మంగళ ఆసనం విరాజతే | ఆ విమానము మధ్యలో దివ్యమంగళ ఆసనము విరాజిల్లును |
| తత్ పద్మకర్ణికాయాం బ్రహ్మతేజోరాశి అంతర సమాసీనం | దాని పద్మకర్ణిక యందు బ్రహ్మ తేజోరాశిలో చక్కగా ఆసీనుడై ఉన్న |
| భగవత్ అనంత విభూతి విధి నిషేధ పరిపాలకం | భగవత్ అనంత విభూతి విధి నిషేధ పరిపాలకుడు |
| సర్వ ప్రవృత్తి సర్వ హేతు నిమిత్తకం నిరతిశయ లక్షణ మహా విష్ణు స్వరూపం | సర్వ ప్రవృత్తి సర్వ హేతు నిమిత్తకుడు, నిరతిశయ లక్షణ మహావిష్ణు స్వరూపుడు |
| అఖిల అపవర్గ పరిపాలకం అమిత విక్రమం ఏవం విధం విష్వక్సేనం ధ్యాత్వా | అఖిల అపవర్గ (దేహాత్మ భావన నుండి విడుదల చేయు) పరిపాలకుడు, అమిత విక్రముడు, ఇటువంటి విష్వక్సేనుని ధ్యానించి |
| ప్రదక్షిణ నమస్కారాత్ విధాయ వివిధ ఉపచారైః ఆరాధ్య | ప్రదక్షిణ నమస్కారము చేసి, వివిధ ఉపచారములచే ఆరాధించి |
| తత్ అనుజ్ఞాతః చ ఉపరి ఉపరి గత్వా | ఆయన అనుజ్ఞ పొందినవాడై (ఉపాసకుడు) మఱియు ఇంకా పైపైకి వెళ్లి |
| విద్యా విభూతిం ప్రాప్య విద్యామయ అనంత వైకుంఠాన్ పరితో అవస్థితాన్ | విద్యా విభూతిని పొంది అంతటా ఉన్న విద్యామయ అనంత వైకుంఠములను |

| | |
|---|---|
| బ్రహ్మతేజోమయాన్ అవలోక్య ఉపాసకః పరమానందం ప్రాప | బ్రహ్మతేజోమయులను అవలోకించి ఉపాసకుడు పరమానందం పొందును |

**6.9 నారాయణ సారూప్యమును పొందుట**

| | |
|---|---|
| విద్యామయ అనంత సముద్రాత్ అతిక్రమ్య బ్రహ్మవిద్యా తరంగిణీం ఆసాద్య | విద్యామయ అనంత సముద్రములను అతిక్రమించి బ్రహ్మవిద్యా తరంగిణిని చేరుకొని |
| తత్ర స్నాత్వా భగవతో ధ్యానపూర్వకం పునః నిమజ్య | అక్కడ స్నానము చేసి, భగవంతుని ధ్యానపూర్వకముగా మరలా మునిగి |
| మంత్రమయ శరీరం ఉత్సృజ్య | మంత్రమయ శరీరమును వదలిపెట్టి |
| విద్యానందమయ అమృత దివ్య శరీరం పరిగృహ్య నారాయణ సారూప్యం ప్రాప్య | విద్యానందమయ అమృత దివ్య శరీరమును పరిగ్రహించి, నారాయణ సారూప్యమును పొంది |
| ఆత్మపూజాం విధాయ బ్రహ్మమయ వైకుంఠవాసిభిః సర్వైః నిత్యముక్తైః సుపూజితః | ఆత్మపూజను చేసి, నిత్యముక్తులైన బ్రహ్మమయ వైకుంఠవాసులందరిచేత చక్కగా పూజింపబడి |
| తతో బ్రహ్మవిద్యా ప్రవాహైః ఆనంద రస నిర్భరైః | అక్కడ అనంద రస నిర్భరులైన బ్రహ్మవిద్యా ప్రవాహములచే |
| క్రీడ అనంత పర్వతైః అనంతైః అభివ్యాప్తం | అనంతములైన క్రీడా పర్వతములచే వ్యాప్తి చెందినట్టి |

**6.10 మోక్ష సామ్రాజ్య లక్ష్మిని సేవించుట**

| | |
|---|---|
| బ్రహ్మవిద్యామయైః సహస్రప్రాకారైః ఆనందామృతమయైః | బ్రహ్మవిద్యామయులు, ఆనందామృతమయులు, సహస్ర ప్రాకారములచే |
| దివ్యగంధైః స్వభావైః చిన్మయైః అనంత బ్రహ్మవనైః అతిశోభితం | దివ్య గంధములు, చిన్మయములు అయిన అనంత బ్రహ్మవనములచే అతి శోభితమైన |
| ఉపాసకస్త్వ ఏవం విధం బ్రహ్మవిద్యా వైకుంఠం ఆవిశ్య | బ్రహ్మవిద్యా వైకుంఠమును ఈ విధముగా ఉపాసకుడు ప్రవేశించి |
| తత్ అభ్యంతర స్థితి అత్యంత ఉన్నత బోధానంద ప్రాసాద అగ్ర స్థిత | దాని మధ్యమున ఉన్న అత్యంత ఉన్నత బోధానంద ప్రాసాదము ముందు ఉన్న |

| | |
|---|---|
| ప్రణవ విమాన ఉపరి స్థితాం అపార బ్రహ్మవిద్యా సామ్రాజ్య అధిదేవతాం | ప్రణవ విమానము పైన స్థితి కలిగియున్న అపార బ్రహ్మవిద్యా సామ్రాజ్య అధిదేవతను |
| అమోఘ నిజ మంద కటాక్షేణ అనాది మూల అవిద్యా ప్రలయకరీం | అమోఘమైన తన మంద కటాక్షముచే మూల అవిద్యను ప్రలయము చేయునది అగు |
| అద్వితీయాం ఏకాం అనంత మోక్ష సామ్రాజ్యలక్ష్మీం ఏవం ధ్యాత్వా | అద్వితీయము, ఏకము, అనంత మోక్ష సామ్రాజ్య లక్ష్మిని ఈ విధముగా ధ్యానించి |
| ప్రదక్షిణ నమస్కారాత్ విధాయ వివిధ ఉపచారైః ఆరాధ్య పుష్పాంజలిం సమర్ప్య | ప్రదక్షిణ నమస్కారమును చేసి, వివిధ ఉపచారములచే ఆరాధించి, పుష్పాంజలి సమర్పించి |
| స్తుత్వా స్తోత్ర విశేషైః తయా అభిపూజితః తత్ అనుజ్ఞాతః చ ఉపరి ఉపరి గత్వా | స్తోత్ర విశేషములచే స్తుతించి, ఆమెచే పూజించబడి, ఆమె అనుజ్ఞ పొందినవాడై మఱియు ఇంకా పైపైకి వెళ్లి |
| బ్రహ్మవిద్యా తీరే గత్వా బోధానందమయ అనంత సముద్రాత్ అతిక్రమ్య గత్వా గత్వా | బ్రహ్మవిద్యా తీరమునకు వెళ్లి బోధానందమయ అనంత సముద్రమును దాటి వెళ్లి వెళ్లి |
| బ్రహ్మ వనేషు పరమ మంగళ అచల శ్రేణిషు తతో బోధ ఆనంద విమాన పరంపరాసు | బ్రహ్మ వనమునందు, పరమ మంగళ అచల శ్రేణియందు వెళ్లి అంతట బోధానంద విమాన పరంపరల యందు<br><br>[బోధ = తనయందు తాను నిలిచియున్న స్థితి] |
| ఉపాసకః పరమానందం ప్రాప | ఉపాసకుడు పరమానందము పొందును |
| తతః శ్రీ తులసీ వైకుంఠ పురాం ఆభాతి | అక్కడ శ్రీ తులసీ వైకుంఠ పురము ప్రకాశించుచున్నది |

### 6.11 శ్రీ తులసీ వైకుంఠ వర్ణన

| | |
|---|---|
| పరమ కల్యాణం అనంత విభవం అమిత తేజోరాశి ఆకారం | పరమ కళ్యాణము, అనంత విభవము, అమిత తేజోరాశి ఆకారము |
| అనంత బ్రహ్మ తేజోరాశి సమష్ట ఆకారం చిత్ ఆనందమయ | అనంత బ్రహ్మ తేజోరాశి సమష్ట ఆకరాము, చిత్ ఆనందమయ |
| అనేక ప్రాకార విశేషైః పరివేష్టితం అమిత బోధ ఆనంద అచల ఉపరి స్థితం | అనేక ప్రాకార విశేషములచే పరివేష్టితము, అమిత బోధానంద అచలము పైన ఉన్న |
| బోధ ఆనంద తరంగిణ్యాః ప్రవాహైః అతి మంగలం | బోధ ఆనంద తరంగిణుల ప్రవాహముచే అతి మంగళము |

| | |
|---|---|
| నిరతిశయ ఆనందైః అనంత బృందావనైః అభిశోభితం | నిరతిశయ ఆనందమయము, అనంత బృందావనములచే శోభితమైనది |
| అఖిల పవిత్రాణాం పరమ పవిత్రం చిత్ రూపైః అనంత నిత్య ముక్తైః అతి అభివ్యాప్తం | అఖిల పవిత్రములలోను పరమ పవిత్రము, చిత్ రూపులచేత, అనంత నిత్య ముక్తుల చేత వ్యాప్తమైనది |
| ఆనందమయ అనంత విమాన జాలైః అలంకృతం | ఆనందమయ అనంత విమాన జాలములచే అలంకృతమైనది |
| అమిత తేజోరాశి అంతర్గత దివ్యతేజోరాశి విశేషం | అమిత తేజోరాశి యొక్క అంతర్గత దివ్య తేజోరాశి విశేషములుచే |
| ఉపాసకస్త్వ ఏవం ఆకారం తులసీ వైకుంఠం ప్రవిశ్య | అట్టి ఆకారము కలిగిన తులసీ వైకుంఠమును ఆ విధముగా ఉపాసకుడు ప్రవేశించి |
| తత్ అంతర్గత దివ్య విమాన ఉపరి స్థితాం | దాని లోపల దివ్య విమానము పైన స్థితి కలిగియున్న |
| సర్వ పరిపూర్ణస్య మహావిష్ణోః సర్వాంగేషు విహారిణీం | సర్వ పరిపూర్ణుడైన మహావిష్ణువు యొక్క సర్వాంగములయందు విహరించు |
| నిరతిశయ సౌందర్య లావణ్య అధిదేవతాం | నిరతిశయ సౌందర్య లావణ్య అధిదేవతను |
| బోధ ఆనందమయైః అనంత నిత్య పరిజనైః పరిసేవితాం | బోధానందమయులైనవారు అనంత నిత్య పరిజనులచే చక్కగా సేవించబడు |
| శ్రీసఖీం తులసీం ఏవం లక్ష్మీం ధ్యాత్వా | శ్రీసఖి తులసి లక్ష్మిని ఆ విధముగా ధ్యానించి |
| ప్రదక్షిణ నమస్కారాత్ విధాయ వివిధ ఉపచారైః ఆరాధ్య స్తుత్వా స్తోత్ర విశేషైః | ప్రదక్షిణ నమస్కారములు చేసి వివిధ ఉపచారములచే ఆరాధించి, స్తోత్ర విశేషములచే స్తుతించి |
| తయా అభిపూజితః తత్రత్యైః చ అభిపూజితః తత్ అనుజ్ఞాతః | ఆమెచే పూజించబడి మఱియు అక్కడి వారిచే పూజించబడి వారిచే అనుజ్ఞ పొందబడి |

### 6.12 బోధానంద వనము చేరుట

| | |
|---|---|
| ఉపరి ఉపరి గత్వా పరమానంద తరంగిణ్యాః తీరే గత్వా | పైకి పైకి వెళ్లి పరమానంద తరంగిణుల తీరమునకు వెళ్లి |
| తత్ర పరితో అవస్థితాన్ శుద్ధ బోధ ఆనందమయా అనంత వైకుంఠాన్ | అక్కడ అంతటా అవస్థితమైన శుద్ధ బోధానందమయములైన అనంత వైకుంఠములను అవలోకించి |

| అవలోక్య | |
|---|---|
| నిరతిశయ ఆనందం ప్రాప్య తత్రత్రైః చిత్ రూపైః పురాణ పురుషైః చ అభిపూజితః | నిరతిశయ ఆనందమును పొంది, అక్కడ ఉన్న చిత్ రూపులు మఱియు పురాణ పురుషులచే అభిపూజితులై |
| తతో గత్వా గత్వా బ్రహ్మ వనేషు దివ్య గంధ ఆనంద పుష్ప వృష్టిభిః సమన్వితేషు | అక్కడ నుండి వెళ్లి వెళ్లి బ్రహ్మ వనములందు దివ్య గంధ ఆనంద పుష్ప వృష్టులతో కూడిన |
| దివ్యమంగలాలయేషు నిరతిశయ ఆనంద అమృత సాగరేషు అమిత తేజోరాశి ఆకారేషు | దివ్య మంగళములతో కూడిన నిరతిశయ ఆనంద అమృత సాగరమునందు, అమిత తేజోరాశి ఆకారమునందు |
| కల్లోల వన సంకులేషు తతో అనంత శుద్ధ బోధ విమాన జాల సంకుల ఆనంద అచల శ్రేణిషు | ఆనంద వన సమూహమునందు, అటు నుండి అనంత శుద్ధ బోధ విమాన జాల సమూహ ఆనంద అచల శ్రేణులందు వెళ్లి |
| ఉపాసకః తత ఉపరి ఉపరి గత్వా విమాన పరంపరాసు | ఉపాసకుడు అక్కడి నుండి పైకి పైకి వెళ్లి విమాన పరంపరలందు |
| అనంత తేజః పర్వత రాజిషు ఏవం క్రమేణ ప్రాప్య విద్య ఆనందమయయోః సంధిం | అనంత తేజో పర్వత శ్రేణులందు ఆ విధముగా క్రమేణ విద్య ఆనందమయముల సంధిని పొంది |
| తత్ర ఆనంద తరంగిణ్యాః ప్రవాహేషు స్నాత్వా బోధ ఆనంద వనం ప్రాప్య | అక్కడ ఆనంద తరంగిణుల ప్రవాహములందు స్నానము చేసి బోధానంద వనము చేరును |
| శుద్ధ బోధ పరమానంద ఆకార వనం సంతత అమృత పుష్ప వృష్టిభిః పరివేష్టితం | శుద్ధ బోధ పరమానంద ఆకార వనము ఎల్లప్పుడూ అమృత పుష్ప వృష్టులచే పరివేష్టితమై |
| పరమానంద ప్రవాహైః అభివ్యాప్తం మూర్తిమద్భిః పరమమంగలైః పరమ కౌతుకం | పరమానంద ప్రవాహములచే అభివ్యాప్తమై, మూర్తిమంతులైన పరమ మంగళములచే పరమ సంతోషము |
| అపరిచ్ఛిన్న ఆనంద సాగర ఆకారం క్రీడ ఆనంద పర్వతైః అభిశోభితం | అపరిచ్ఛిన్న ఆనంద సాగర ఆకారమును, క్రీడ ఆనంద పర్వతములచే అభిశోభితమై ఉండును |

**6.13 బ్రహ్మవిద్యా పాద వైకుంఠ వర్ణన**

| | |
|---|---|
| తత్ మధ్యే చ శుద్ధ బోధ ఆనంద వైకుంఠం | దాని (బోధానంద వనము) మధ్యలో శుద్ధ బోధ ఆనంద వైకుంఠము కలదు |

| | |
|---|---|
| యత్ ఏవ బ్రహ్మవిద్యా పాద వైకుంఠం సహస్ర ఆనంద ప్రాకారైః సముజ్జ్వలతి | అదే బ్రహ్మవిద్యా పాద వైకుంఠము, సహస్ర ఆనంద ప్రాకారములచే చక్కగా జ్వలించును |
| అనంత ఆనంద విమాన జాల సంకులం | (అదే) అనంత ఆనంద విమాన జాల సమూహము |
| అనంత బోధ సౌధ అభితో అనిశం ప్రజ్వలంతం | అనంత బోధ సౌధము నిరంతర ప్రజ్వలంతము |
| క్రీడా అనంత మండప విశేషైః విశేషితం | క్రీడా అనంత మండప విశేషములచే విశేషితము |
| బోధ ఆనందమయ అనంత పరమ ఛత్ర ధ్వజ చామర వితాన తోరణైః అలంకృతం | బోధానందమయ అనంత పరమ ఛత్రము, ధ్వజము, చామరములచే విశాల తోరణములచే అలంకృతమైనది |
| పరమానంద వ్యూహైః నిత్యముక్తైః అభితః తతం | పరమానంద వ్యూహులైన (క్రమములలో ఉన్న) నిత్యముక్తులచే వ్యాప్తమైనది |
| అనంత దివ్యతేజః పర్వత సమష్టి ఆకారం | అనంత దివ్య తేజో రూప పర్వత సమష్టి ఆకారము కలది |
| అపరిచ్ఛిన్న అనంత శుద్ధ బోధ ఆనంద మండలం | అపరిచ్ఛిన్న అనంత శుద్ధ బోధ ఆనంద మండలము |
| వాచాం అగోచరం ఆనంద బ్రహ్మ తేజోరాశి మండలం | వాక్కునకు అగోచరము (వర్ణింపశక్యము కానిది), ఆనంద బ్రహ్మ తేజోరాశి మండలము |
| అఖండ తేజో మండల విశేషం | అఖండ తేజో మండల విశేషము |
| శుద్ధ ఆనంద సమష్టి మండల విశేషం | శుద్ధ ఆనంద సమష్టి మండల విశేషము |
| అఖండ చిత్ ఘన ఆనంద విశేషం | అఖండ చిత్ ఘన ఆనంద విశేషము |
| ఏవం విధం బోధ ఆనంద వైకుంఠం ఉపాసకః ప్రవిశ్య | ఈ విధమైన బోధానంద వైకుంఠమును ఉపాసకుడు ప్రవేశించి |
| తత్రత్యైః సర్వైః అభిపూజితః | అక్కడ ఉన్న వారందరిచే బాగుగా పూజింపబడినవాడగును |

### 6.14 ఆదినారాయణునితో ఏకత్వము

| | |
|---|---|
| పరమానంద అచల ఉపరి అఖండ బోధ విమానం ప్రజ్వలతి | పరమానంద అచలము పైన అఖండ బోధ విమానము ప్రజ్వలించును |
| తత్ అభ్యంతరే చిన్మయ ఆసనం విరాజతే | దాని మధ్యలో చిన్మయ ఆసనము విరాజిల్లుచున్నది |

| | |
|---|---|
| తత్ ఉపరి విభాతి అఖండ ఆనంద తేజో మండలం | దాని మీద అఖండ ఆనంద తేజో మండలం ప్రకాశించుచున్నది |
| తత్ అభ్యంతర సమాసీనం ఆదినారాయణం ధ్యాత్వా ప్రదక్షిణ నమస్కారాత్ విధాయ | దాని మధ్యలో చక్కగా ఆసీనుడై ఉన్న ఆదినారాయణుని ధ్యానించి ప్రదక్షిణ నమస్కారమును చేసి |
| వివిధ ఉపచారైః సుసంపూజ్య పుష్పాంజలిం సమర్ప్య స్తుత్వా స్తోత్ర విశేషైః | వివిధ ఉపచారములచే బాగుగా పూజించి, పుష్పాంజలి సమర్పించి, స్తోత్ర విశేషములతో స్తుతించి |
| స్వరూపేణ అవస్థితం ఉపాసకం అవలోక్య తం ఉపాసకం ఆదినారాయణః స్వ సింహాసనేషు సంస్థాప్య | తన స్వరూపముతో అవస్థితుడైన ఉపాసకుని అవలోకించి ఆదినారాయణుడు తన సింహాసనమునందు ఉపాసకుని సంస్థాపించి |
| తత్ వైకుంఠ వాసిభిః సర్వైః సమన్వితః సమస్త మోక్ష సామ్రాజ్య పట్టాభిషేకం ఉద్దిశ్య | ఆ వైకుంఠ వాసులు అందరితో కలసి సమస్త మోక్ష సామ్రాజ్య పట్టాభిషేకమును ఉద్దేశించి |
| మంత్రపూతైః ఉపాసకం ఆనంద కలశైః అభిషిచ్య | మంత్రపూర్వకముగా పవిత్రమైన ఆనంద కలశముతో ఉపాసకుని అభిషేకించి |
| దివ్యమంగల మహావాద్య పురస్సరం వివిధ ఉపచారైః అభ్యర్చ్య | దివ్యమంగళ మహావాద్య పురస్సరముగా వివిధ ఉపచారములచే అర్చించి |
| మూర్తిమద్భిః సర్వైః స్వచిహ్నైః అలంకృత్య ప్రదక్షిణ నమస్కారాత్ విధాయ | మూర్తిమంతమైన సమస్త చిహ్నములతో అలంకరించి ప్రదక్షిణ నమస్కారములు చేసి |
| త్వం బ్రహ్మ అసి, అహం బ్రహ్మ అస్మి, ఆవయోః అంతరం న విద్యతే | నీవు బ్రహ్మము, నేను బ్రహ్మము, ఇరువురికి భేదము లేదు |
| త్వం ఏవ అహం, అహం ఏవ త్వం, ఇతి అభిధాయేత్ ఉక్త్వ ఆదినారాయణః తిరోదధే | నీవే నేను, నేనే నీవు - అని చెప్పి ఆదినారాయణుడు అంతర్ధానమయ్యెను |
| తత్ ఇతి ఉపనిషత్ | ఇది ఈ ఉపనిషత్తు |
| ఇతి అథర్వణ త్రిపాద్విభూతి మహానారాయణ ఉపనిషది పరమ మోక్ష మార్గ స్వరూప నిరూపణం నామ షష్టి అధ్యాయః | ఇది అథర్వణ త్రిపాద్విభూతి మహానారాయణ ఉపనిషత్తులో పరమ మోక్ష మార్గ స్వరూప నిరూపణం పేరుతో ఉన్న ఆరవ అధ్యాయము |

# ఏడవ అధ్యాయము (ఉత్తర కాండ)

# పరమ మోక్ష స్వరూప నిరూపణ ద్వారా త్రిపాద్విభూతి పరమ వైకుంఠ మహానారాయణ యంత్ర స్వరూప నిరూపణం

### 7.1 బ్రహ్మానంద విభూతులు దర్శించుట

| | |
|---|---|
| అథ ఉపాసకః తదా ఆజ్ఞయా నిత్య గరుడం ఆరుహ్య వైకుంఠవాసిభిః సర్వైః పరివేష్ఠితో | అప్పుడు ఉపాసకుడు ఆయన (ఆదినారాయణుని) ఆజ్ఞచే నిత్య గరుడుని ఆరోహించి వైకుంఠవాసులు అందరితో పరివేష్ఠితుడై<br><br>[గరుడుడు యోగమునకు చిహ్నము, అనగా ఇక్కడ ఉపాసకుడు యోగారూఢుడై సిద్ధిని పొందుచున్నాడు] |
| మహా సుదర్శనం పురస్కృత్య విష్వక్సేన పరిపాలితః చ ఉపరి ఉపరి గత్వా బ్రహ్మానంద విభూతిం ప్రాప్య | మహా సుదర్శనం పురస్కరించుకొని విష్వక్సేన పరిపాలితుడు అగును మఱియు ఇంకా పైపైకి వెళ్లి బ్రహ్మానంద విభూతిని పొంది |
| సర్వత్ర అవస్థితాన్ బ్రహ్మానందమయాన్ అనంత వైకుంఠాన్ అవలోక్య నిరతిశయ ఆనంద సాగరో భూత్వా | సర్వత్రా అవస్థితులైన బ్రహ్మానందమయములగు అనంత వైకుంఠములను అవలోకించి నిరతిశయ ఆనంద సాగరుడై |
| ఆత్మారామ ఆనంద విభూతి పురుషాన్ అనంతాన్ అవలోక్య తాన్ సర్వ అనుపచారైః సమభ్యర్చ్య | ఆత్మారామ ఆనంద విభూతి పురుషులను అనంతమైనవారిని అవలోకించి వారికి సర్వ ఉపచారములతో అర్చన చేసి |
| తైః సర్వైః అభిపూజితః చ ఉపాసకః తత ఉపరి ఉపరి గత్వా బ్రహ్మానంద విభూతిం ప్రాప్య | వారందరిచేత అభిపూజితుడై ఉపాసకుడు మఱి పైకి పైకి వెళ్లి బ్రహ్మానంద విభూతిని పొంది |
| అనంత దివ్య తేజః పర్వతైః అలంకృతాన్ పరమానంద లహరీ వన శోభితాన్ | అనంత దివ్య తేజో పర్వతములచే అలంకరింపబడిన పరమానంద లహరితో ఉన్న వనములచే శోభితమై |
| అసంఖ్యాక ఆనంద సముద్రాన్ అతిక్రమ్య | అసంఖ్యాక ఆనంద సముద్రములను అతిక్రమించి |
| వివిధ విచిత్ర అనంత పరమతత్త్వ విభూతి సమష్టి విశేషాన్ పరమకౌతుకాన్ | వివిధ విచిత్ర అనంత పరమతత్త్వ విభూతి సమష్టి విశేషములను పరమ కౌతుకములను |

| | |
|---|---|
| బ్రహ్మానంద విభూతి విశేషాన్ అతిక్రమ్య ఉపాసకః పరమకౌతుకం ప్రాప | బ్రహ్మానంద విభూతి విశేషములను అతిక్రమించి ఉపాసకుడు పరమ ఉత్సాహమును పొందును |

### 7.2 సుదర్శన వైకుంఠపురం

| | |
|---|---|
| తతః సుదర్శన వైకుంఠపురం ఆభాతి | ఆ తరువాత అక్కడ సుదర్శన వైకుంఠపురం ప్రకాశించును |
| నిత్యమంగలం అనంత విభవం సహస్ర ఆనంద ప్రాకార పరివేష్టితం | నిత్య మంగళము, అనంత ఐశ్వర్యము, సహస్ర ఆనంద ప్రాకార పరివేష్టితము |
| అయుత కుక్షి ఉపలక్షితం అనంత ఉత్కట జ్వల దర మండలం | అవధిలేని కుక్షి వంటి లక్షణము కలది, అనంతమైన లోయ వలె ఉన్న అత్యధికమైన జ్వాలా చక్రము |
| నిరతిశయ దివ్య తేజో మండలం బృందారక పరమానందం | నిరతిశయ దివ్య తేజో మండలము , బృందారక (శ్రేష్ఠమైన) పరమానందము |
| శుద్ధ బుద్ధ స్వరూపం అనంత అనంద సౌదామనీ పరమవిలాసం | శుద్ధ బుద్ధ స్వరూపము, అనంత ఆనంద సౌదామనీ (మెఱుపు) వంటి పరమ విలాసము |
| నిరతిశయ పరమానంద పారావారాం | నిరతిశయ పరమానంద సముద్రము |
| అనంతైః ఆనంద పురుషైః చిద్రూపైః అధిష్ఠితం | అనంతులు, చిద్రూపులైన ఆనంద పురుషులచే అధిష్ఠితము అయి ఉన్నది |

### 7.3 సుదర్శన మహాచక్రం

| | |
|---|---|
| తత్ మధ్యేచ సుదర్శనం మహాచక్రం | దాని (సుదర్శన వైకుంఠపురం) మధ్యలో సుదర్శన మహాచక్రం ఉన్నది |
| చరణం పవిత్రం వితతం పురాణం | చరణం (చక్రము) పవిత్రమైనది, పురాణమై వ్యాపించినది |
| యేన పూతః తరతి దుష్కృతాని | దేనిచే పునీతమయి, చేసిన దుష్ట కర్మల నుండి తరించునో |
| తేన పవిత్రేణ శుద్ధేన పూతా అతి పాప్మానం అరాతిం తరేష | దాని పవిత్రతచే శుద్ధము పునీతము చేసి, పాపము అను శతృవును దాటింపజేయును |
| లోకస్య ద్వారం అర్చిమత్ పవిత్రం జ్యోతిష్మత్ భ్రాజమానం మహస్వత్ | లోకమునకు ద్వారము వంటిది, బాగా వెలుగొందునది, పవిత్రమైనది, జ్యోతిమయమైనది, తేజోవంతమైనది, పులకింపజేయునది |
| అమృతస్య ధార బహుధా దోహమానం చరణం | అమృతము యొక్క ధార బహు విధములుగా పితుకునదియగు చక్రము |

| | |
|---|---|
| నో లోకే సుధితాం దధాతు | మాకు లోకమునందు సుస్థిరము కలుగజేయు గాక! [మా చిత్తచాంచల్యములను వదిలింపజేయు గాక!] |
| అయుతారం జ్వలంతం, అయుతార సమష్టి ఆకారం | ప్రకాశ యుక్తము, సమష్టి ఆకార యుక్తము |
| నిరతిశయ విక్రమ విలాసం, అనంత దివ్య ఆయుధ దివ్యశక్తి సమష్టి రూపం | నిరతిశయ విక్రమ విలాసము, అనంత దివ్య ఆయుధ దివ్యశక్తి సమష్టి రూపము |
| మహావిష్ణోః అనర్గళ ప్రతాప విగ్రహం అయుతాయుత కోటి యోజన విశాలం | మహావిష్ణువు అనర్గళ ప్రతాప విగ్రహము, కోటి యోజన విశాలము కలిగినది |
| అనంత జ్వాలా జాలైః అలంకృతం సమస్త దివ్య మంగళ నిదానం | అనంత జ్వాలా జాలములచే అలంకృతమైనది, సమస్త దివ్య మంగళ మూలము |
| అనంత దివ్య తీర్థానాం నిజమందిరం | అనంత దివ్య తీర్థములకు సనాతన మందిరము |
| ఏవం సుదర్శనం మహాచక్రం ప్రజ్వలతి | ఈ విధముగా సుదర్శన మహాచక్రము ప్రజ్వలించుచున్నది |
| తస్య నాభి మండల సంస్థానే ఉపలక్ష్యతే నిరతిశయ ఆనంద దివ్యతేజోరాశిః | దాని యొక్క నాభి మండల సంస్థానమున ఉపలక్ష్యముగా (to be understood by inference) నిరతిశయ ఆనంద దివ్యతేజోరాశి ఉన్నది |

**7.4 సుదర్శన పురుషుడి దర్శనము**

| | |
|---|---|
| తత్ మధ్యేచ సహస్రార చక్రం ప్రజ్వలతి | దాని (ఆ సుదర్శన మహాచక్రము) మధ్యలో సహస్రార చక్రం (wheel of thousand petals) ప్రజ్వలిస్తోంది |
| తత్ అఖండ దివ్యతేజో మండల ఆకారం | అది అఖండ దివ్య తేజో మండల ఆకారము |
| పరమానంద సౌదామనీ నిచయోః జ్వలం | పరమానంద సౌదామనీ (మెఱుపుల) సముదాయము వంటి జ్వలనము |
| తత్ అభ్యంతర సంస్థానే షట్ శతార చక్రం ప్రజ్వలతి | దాని మధ్య సంస్థానమున ఆరు వందల (600) ఆకులు గల చక్రము ప్రజ్వలించును<br><br>[ఇక్కడ శుద్ధ జ్ఞానమునకు జ్వలనముతో పోలిక చూపబడుతోంది] |
| తస్య అమిత పరమ తేజః పరమ విహార సంస్థాన విశేషం విజ్ఞాన ఘన స్వరూపం | దాని యొక్క అమిత పరమ తేజస్సు పరమ విహార సంస్థాన విశేషము, విజ్ఞాన ఘన స్వరూపము |
| తత్ అంతరాళే త్రిశతార చక్రం విభాతి | ఆ చక్రము మధ్యలో మూడు వందల (300) ఆకులు గల చక్రము ప్రకాశించును |

| | |
|---|---|
| తత్ చ పరమ కల్యాణ విలాస విశేషణం | మఱియు అది పరమ కళ్యాణ విలాస విశేషణము |
| అనంత చిత్ ఆదిత్య సమష్టి ఆకారం | అనంత చిత్ ఆదిత్య సమష్టి ఆకారము |
| తత్ అభ్యంతరే శతార చక్రం ఆభాతి | దాని మధ్యలో వంద (100) ఆకులు గల చక్రము భాసించుచున్నది |
| తత్ చ పరమ తేజో మండల విశేషం | మఱియు అది పరమ తేజో మండల విశేషము |
| తత్ మధ్యేచ షష్టి అర చక్రం ఆభాతి | దాని మధ్యన అరవై (60) ఆకుల చక్రము ప్రకాశించుచున్నది |
| తత్ చ బ్రహ్మతేజః పరమ విలాస విశేషం | మఱియు అది బ్రహ్మ తేజో పరమ విలాస విశేషము |
| తత్ అభ్యంతరం స్థానే షట్కోణ చక్రం ప్రజ్వలతి | దాని మధ్య స్థానమున ఆరు (6) కోణముల చక్రము ప్రజ్వలించును |
| తత్ చ అపరిచ్ఛిన్న అనంత దివ్యతేజోరాశి ఆకారం | మఱియు అది అపరిచ్ఛిన్న అనంత దివ్యతేజోరాశి ఆకారము |
| తత్ అభ్యంతరే మహ ఆనంద పదం విభాతి | దాని మధ్యమున మహా ఆనంద పదము భాసించుచున్నది |
| తత్ కర్ణికాయాం సూర్య ఇందు వహ్నిమండలాని చిన్మయాని జ్వలంతి | దాని కర్ణికయందు సూర్య చంద్ర ఇంద్ర మండలాలు చిన్మయములు జ్వలించుచున్నవి |
| తత్ర ఉపలక్ష్యతే నిరతిశయ దివ్యతేజోరాశిః | అక్కడ ఉపలక్ష్యముగా (to be understood by inference) నిరతిశయ దివ్య తేజోరాశి ఉన్నది<br><br>[ఉపలక్ష్యముగా అనగా అది ప్రత్యక్షముగా చర్మచక్షువులతోను, మనస్సుతోను దర్శించునది కాదు, కేవలము యోగ ఉపాసనా పరాకాష్ఠగా జ్ఞాననేత్రముతో అవలోకించి దర్శించవలసిన పదము] |
| తత్ అభ్యంతర సంస్థానే యుగపద్ ఉదిత అనంత కోటి రవి ప్రకాశః సుదర్శన పురుషో విరాజతే | దాని మధ్య సంస్థానమున ఒకేసారి ఉదయించిన అనంత కోటి రవి ప్రకాశము గల సుదర్శన పురుషుడు విరాజిల్లును |
| సుదర్శన పురుషో మహావిష్ణుః ఏవ | ఆ సుదర్శన పురుషుడు మహావిష్ణువే! |

**7.5 అద్వైత స్థానమును పొందుట**

| | |
|---|---|
| మహావిష్ణోః సమస్త అసాధారణ చిహ్న చిహ్నితః | మహావిష్ణువు సమస్త అసాధారణ చిహ్న చిహ్నితుడు (చిహ్నములచే సూచించుబడువాడు) |

| | |
|---|---|
| ఏవం ఉపాసకః సుదర్శన పురుషం ధ్యాత్వా వివిధ ఉపచారైః ఆరాధ్య ప్రదక్షిణ నమస్కారాత్ విధాయ | ఈ విధముగా ఉపాసకుడు సుదర్శన పురుషుని ధ్యానించి వివిధ ఉపచారములచే ఆరాధించి ప్రదక్షిణ నమస్కారములు చేసి |
| ఉపాసకః తేన అభిపూజితః తత్ అనుజ్ఞాతః ఉపరి ఉపరి గత్వా | ఉపాసకుడు ఆయనచే ప్రతిపూజితుడై, ఆయనచే అనుజ్ఞ పొందబడినవాడై, ఇంకా పైకి పైకి వెళ్లి |
| పరమ ఆనందమయాత్ అనంత వైకుంఠాత్ అవలోక్య ఉపాసకః పరమానందం ప్రాప | పరమ ఆనందమయులైన అనంత వైకుంఠములను అవలోకించి ఉపాసకుడు పరమానందమును పొందును |
| తత ఉపరి వివిధ విచిత్ర అనంత చిత్ విలాస విభూతి విశేషాన్ అతిక్రమ్య | అటు పైన వివిధ విచిత్ర అనంత చిత్ విలాస విభూతి విశేషములను అతిక్రమించి |
| అనంత పరమానంద విభూతి సమష్టి విశేషాన్ | అనంత పరమానంద విభూతి సమష్టి విశేషములను |
| అనంత నిరతిశయ ఆనంద సముద్రాత్ అతీత్య ఉపాసకః క్రమేణ అద్వైత సంస్థానం ప్రాప | అనంత నిరతిశయ ఆనంద సముద్రములను దాటి ఉపాసకుడు క్రమేణా అద్వైత సంస్థానమును పొందును |

### 7.6 అద్వైత స్థాన వర్ణన

| | |
|---|---|
| కథం అద్వైతం స్థానం | అద్వైత స్థానము ఎట్లున్నది అనగా |
| అఖండ ఆనంద స్వరూపం అనిర్వాచ్యం అమిత బోధ సాగరం అమిత ఆనంద సముద్రం | అఖండ ఆనంద స్వరూపము, అనిర్వాచ్యము, అమిత బోధ సాగరము, అమిత ఆనంద సముద్రము |
| విజాతీయ విశేష వివర్జితం సజాతీయ విశేష విశేషితం | విజాతీయ విశేష వివర్జితము, సజాతీయ విశేష విశేషితము<br>[అనగా వేఱు వేఱుగా కనిపిస్తున్న వస్తు విషయముల భేద విశేషములన్నీ ఏకరూపము చెందు స్థానము, ఒకే తీరుగనున్న వాటి విశేషముల మూల తత్త్వమైన స్థానము] |
| నిరవయవం నిరాధారం నిర్వికారం నిరంజనం | నిరవయవము, నిరాధారము, నిర్వికారము, నిరంజనము |
| అనంత బ్రహ్మానంద సమష్టి కందం | అనంత బ్రహ్మానంద సమష్టి కందము (the root of entirety) |
| పరమ చిత్ విలాస సమష్టి ఆకారం | పరమ చిత్ విలాస సమష్టి ఆకారము |
| నిర్మలం నిరవద్యం నిరాశ్రయం | నిర్మలము, నిరవద్యము (unobjectionable), నిరాశ్రయము |

| | |
|---|---|
| అతి నిర్మల అనంత కోటి విప్రకాశ ఏక స్ఫుట లింగం | అతి నిర్మల అనంత కోటి విశేష ప్రకాశ ఏక స్ఫుట (వికసించి విస్తరించిన) లింగము (చిహ్నము) |
| అనంత ఉపనిషత్ అర్థ స్వరూపం అఖిల ప్రమాణ అతీతం | అనంత ఉపనిషత్ అర్థ స్వరూపము, అఖిల ప్రమాణ అతీతము |
| మనో వాచాం అగోచరం, నిత్య ముక్త స్వరూపం, అనాధారం, ఆది మధ్య అంత శూన్యం | మనో వాక్కులకు అగోచరము, నిత్య ముక్త స్వరూపము, అనాధారము, ఆది మధ్య అంతము లేనిది |
| కైవల్యం, పరమం, శాంతం, సూక్ష్మాత్ సూక్ష్మ తరం, మహతో మహత్తరం | కైవల్యము, పరమం, శాంతము, సూక్ష్మములలో అత్యంత సూక్ష్మము, మహత్తు కంటే మహత్తరం |
| అపరిమిత ఆనంద విశేషం, శుద్ధ బోధ ఆనంద విభూతి విశేషం | అపరిమిత ఆనంద విశేషము, శుద్ధ బోధ ఆనంద విభూతి విశేషము |
| అనంత ఆనంద విభూతి విశేష సమష్టి రూపం | అనంత ఆనంద విభూతి విశేష సమష్టి రూపము |
| అక్షరం, అనిర్దేశ్యం, కూటస్థం, అచలం, ధ్రువం, అదిగ్దేశకాలం | అక్షరము, అనిర్దేశ్యము, కూటస్థము, అచలము, ధ్రువము, దిక్కులు దేశము కాలము లేనిది |
| అంతర బహిః చ తత్ సర్వం వ్యాప్య పరిపూర్ణం | అంతరమున మఱియు బాహ్యమున తోచుచున్నదంతా వ్యాపించి పరిపూర్ణమై ఉన్నది |
| పరమ యోగిభిః విమృగ్యం | పరమ యోగులచే అన్వేషింపబడునది |
| దేశతః కాలతో వస్తుతః పరిచ్ఛేద రహితం | దేశము (space) చేత, కాలము (time) చేత, వస్తువు (object) చేత పరిచ్ఛేద రహితము |
| నిరంతర అభినవం, నిత్య పరిపూర్ణం, అఖండ అనంద అమృత విశేషం | నిరంతరము క్రొత్తగా ఉండునది, నిత్య పరిపూర్ణము, అఖండ ఆనంద అమృత విశేషము |
| శాశ్వతం, పరమపదం, నిరతిశయ ఆనంద అనంత తటిత్పర్వత ఆకారం | శాశ్వతము, పరమపదము, నిరతిశయ ఆనంద అనంత నదీ పర్వత ఆకారము |
| అద్వితీయం, స్వయంప్రకాశం, అనిశం జ్వలతి | అద్వితీయము, స్వయంప్రకాశము, ఎల్లప్పుడూ ప్రకాశవంతమైనది |
| పరమానంద లక్షణ అపరిచ్ఛిన్న అనంత పరంజ్యోతిః | పరమానంద లక్షణ అపరిచ్ఛిన్న అనంత పరంజ్యోతి స్వరూపము |
| శాశ్వతం, శశ్వత్ విభాతి | శాశ్వతము, శాశ్వతముగా ప్రకాశించునది |
| తత్ అభ్యంతర సంస్థానే అమిత ఆనంద | దాని మధ్యలో అమిత ఆనంద చిత్ రూప అచలముగా |

| చిత్ రూప అచలం | సంస్థాపితమై ఉన్నది |
|---|---|
| అఖండ పరమానంద విశేషం, బోధ ఆనంద మహోజ్జ్వలం, నిత్య మంగళ మందిరం | అఖండ పరమానంద విశేషము, బోధ ఆనంద మహోజ్జ్వలము, నిత్య మంగళ మందిరము |
| చిన్మథన ఆవిర్భూత చిత్సారం, అనంత ఆశ్చర్య సాగరం, అమిత తేజోరాశి అంతర్గత తేజో విశేషం | చిన్మథన ఆవిర్భూత చిత్సారము, అనంత ఆశ్చర్య సాగరము, అమిత తేజోరాశి అంతర్గత తేజో విశేషము |
| అనంత ఆనంద ప్రవాహైః అలంకృతం నిరతిశయ ఆనంద పారావార ఆకారం | అనంత ఆనంద ప్రవాహములచే అలంకృతమైన నిరతిశయ ఆనంద సముద్ర ఆకారము వంటిది |

### 7.7 త్రిపాద్విభూతి వైకుంఠ స్థానం వర్ణన

| | |
|---|---|
| నిరుపమ నిత్య నిరవద్య నిరతిశయ నిరవధిక తేజోరాశి విశేషం | నిరుపమ (unequallable), నిత్య (permanent), నిరవద్య (unblamable), నిరతిశయ (unsurpassed), నిరవధిక (unlimited) తేజోరాశి విశేషము |
| నిరతిశయ ఆనంద సహస్ర ప్రాకారైః అలంకృతం | నిరతిశయ ఆనంద సహస్ర ప్రాకారములచే అలంకృతమైనది |
| శుద్ధ బోధ సౌధావళి విశేషైః అలంకృతం | శుద్ధ బోధ సౌధావళి విశేషములచే అలంకృతమైనది |
| చిదానందమయ అనంత దివ్య ఆరామైః సుశోభితం | చిదానందమయ అనంత దివ్య ఆరామములుచే (రమించు ప్రదేశములుచే) సుశోభితము |
| శశ్వత్ అమిత పుష్ప వృష్టిభిః సమంతతః సంతతం | శాశ్వత అమిత పుష్ప వృష్టులచే అన్నివైపులా నిండినది |
| తత్ ఏవ త్రిపాద్విభూతి వైకుంఠ స్థానం | అదే త్రిపాద్విభూతి వైకుంఠ స్థానము |
| తత్ ఏవ పరమ కైవల్యం, తత్ ఏవ అబాధిత పరమ తత్త్వం | అదే పరమ కైవల్యము, అదే అబాధిత పరమ తత్త్వము |
| తత్ ఏవ అనంత ఉపనిషద్ విమృగ్యం | అదే అనంత ఉపనిషత్తులచే శోధింపబడుచున్నది |
| తత్ ఏవ పరమ యోగిభిః ముముక్షుభిః సర్వైః ఆశాస్యమానం | అదే సర్వ పరమ యోగులుచే ముముక్షువులచే ఆశించబడేది |
| తత్ ఏవ సత్ ఘనం, తత్ ఏవ చిత్ ఘనం, తత్ ఏవ ఆనంద ఘనం | అదే సత్ ఘనం, అదే చిత్ ఘనం, అదే ఆనంద ఘనం |
| తత్ ఏవ శుద్ధ బోధ ఘన విశేషం | అదే శుద్ధ బోధ ఘన విశేషం |

| | |
|---|---|
| అఖండ ఆనంద బ్రహ్మ చైతన్య అధిదేవతా స్వరూపం | అఖండ ఆనంద బ్రహ్మ చైతన్య అధిదేవతా స్వరూపము |
| సర్వాధిష్ఠానం అద్వయ పరబ్రహ్మ విహార మండలం | సర్వాధిష్ఠానము, అద్వయ పరబ్రహ్మ విహార మండలము |
| నిరతిశయ ఆనంద తేజోమండలం | నిరతిశయ ఆనంద తేజోమండలము |
| అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మణః పరమ అధిష్ఠాన మండలం | అద్వైత పరమానంద లక్షణమైన పరబ్రహ్మ యొక్క పరమ అధిష్ఠాన మండలము |
| నిరతిశయ పరమానంద పరమమూర్తి విశేష మండలం | నిరతిశయ పరమానంద పరమమూర్తి విశేష మండలము |
| అనంత పరమమూర్తి సమష్టి మండలం | అనంత పరమమూర్తి సమష్టి మండలము |
| నిరతిశయ పరమానంద లక్షణ పరబ్రహ్మణః పరమమూర్తి పరమతత్త్వ విలాస విశేష మండలం | నిరతిశయ పరమానంద లక్షణ పరబ్రహ్మ యొక్క పరమమూర్తి పరమతత్త్వ విలాస విశేష మండలము |
| బోధ ఆనందమయ అనంత పరమ విలాస విభూతి విశేష సమష్టి మండలం | బోధ ఆనందమయ, అనంత పరమ విలాస విభూతి విశేష సమష్టి మండలము |
| అనంత చిత్ విలాస విభూతి విశేష సమష్టి మండలం | అనంత చిత్ విలాస విభూతి విశేష సమష్టి మండలము |
| అఖండ శుద్ధ చైతన్య నిజమూర్తి విశేష విగ్రహం | అఖండ, శుద్ధ చైతన్య నిజమూర్తి విశేష విగ్రహము |
| వాచాం అగోచరం అనంత శుద్ధ బోధ విశేష విగ్రహం | వాక్కునకు అగోచరము, అనంత శుద్ధ బోధ విశేష విగ్రహము |
| అనంత ఆనంద సుముద్ర సమష్టి ఆకారం | అనంత ఆనంద సుముద్ర సమష్టి ఆకారము |
| అఖండ అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మణః | అఖండ అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మము |
| పరమమూర్తి పరమతేజః పుంజ పిండ విశేషం | పరమమూర్తి, పరమతేజో పుంజ పిండ విశేషము |
| చిత్ రూప ఆదిత్య మండలం | చిత్ రూప ఆదిత్య మండలము |
| ద్వాత్రింశత్ వ్యూహ భేదైః అధిష్ఠితం | ముప్పది రెండు (32) వ్యూహ భేదములచే అధిష్ఠితమైనది |
| వ్యూహ భేదాః చ కేశవాది చతుర్వింశతిః | మఱియు ఆ వ్యూహ భేదములు అనగా కేశవ మొదలగు |

| | |
|---|---|
| సుదర్శనాది న్యాస మంత్రాః సదర్శనాది యంత్ర ఉద్ధారః అనంత గరుడ విష్వక్సేనాః చ నిరతిశయ ఆనందాః చ | ఇరువది నాలుగు (24) నామములు, సుదర్శన మొదలగు న్యాస మంత్రములు, సుదర్శన మొదలగు యంత్ర ఉద్ధారము, అనంతుడు, గరుడుడు మఱియు విష్వక్సేనుడు |
| ఆనంద వ్యూహ మధ్యే సహస్ర కోటి యోజనాయత ఉన్నత చిన్మయ ప్రసాదం | ఆనంద వ్యూహ మధ్యమున సహస్ర యోజన ప్రమాణము గల ఉన్నత చిన్మయ ప్రసాదము |
| బ్రహ్మానందమయ విమానకోటిభిః అతి మంగలం | కోట్లాది బ్రహ్మానందమయ విమానములచే అతి మంగళము |
| అనంత ఉపనిషత్ అర్థ ఆరామ జాల సంకులం | అనంత ఉపనిషత్ అర్థ రమ్య జాల సమూహము |
| సామహంస కూజితైః అతి శోభితం | సామ హంస కూతలచే (వేద గానముచే) అతి శోభితము |
| ఆనందమయ అనంత శిఖరైః అలంకృతం | ఆనందమయ అనంత శిఖరములచే అలంకృతము |
| చిదానంద రస నిర్భరైః అభివ్యాప్తం | చిదానంద రసాధికములచే అభివ్యాప్తము |
| అమిత ఆనంద తేజోరాశి అంతర స్థితం | అమిత ఆనంద తేజోరాశి అంతరమున స్థితము |

**7.8 పరమ వైకుంఠ నారాయణ యంత్రం**

| | |
|---|---|
| అనంత ఆనంద ఆశ్చర్య సాగరం తత్ అభ్యంతర సంస్థానే | అనంత ఆనంద ఆశ్చర్య సాగరము, దాని మధ్య సంస్థానమున |
| అనంత కోటి రవి ప్రకాశ అతిశయ ప్రాకారం, నిరతిశయ ఆనంద లక్షణం | అనంత కోటి రవి ప్రకాశ అతిశయ ప్రాకారము, నిరతిశయ ఆనంద లక్షణము |
| ప్రణవ ఆఖ్యం విమానం విరాజతే | ప్రణవము అను విమానము విరాజిల్లును |
| శతకోటి శిఖరైః ఆనందమయైః సముజ్జ్వలతి | శతకోటి శిఖరములతో ఆనందమయమై గొప్ప ఉజ్జ్వలమైనది |
| తత్ అంతరాళే బోధ ఆనంద అచల ఉపరి అష్టాక్షరీ మంటపో విభాతి | ఆ విమాన అంతరమునందు బోధ ఆనంద అచలము పైన అష్టాక్షరి మంటపము భాసించుచున్నది |
| తత్ మధ్యే చ చిదానందమయ వేదిక ఆనంద వన భూషితా | మఱియు దాని మధ్యన చిదానందమయ వేదిక ఆనంద భూషితమై ఉన్నది |
| తత్ ఉపరి జ్వలతి నిరతిశయ ఆనంద తేజోరాశిః | దాని మీద నిరతిశయ ఆనంద తేజోరాశి జ్వలించుచున్నది |

| | |
|---|---|
| తత్ అభ్యంతర సంస్థానే అష్టాక్షరీ పద్మ విభూషితం చిన్మయ ఆసనం విరాజతే | ఆ వేదిక మధ్య సంస్థానమున అష్టాక్షరీ పద్మ విభూషితమగు చిన్మయ ఆసనం విరాజిల్లుచున్నది |
| ప్రణవ కర్ణికాయాం సూర్య ఇందు వహ్ని మండలాని చిన్మయాని జ్వలంతి | ప్రణవ కర్ణిక యందు సూర్య చంద్ర అగ్ని మండలాలు చిన్మయములు జ్వలించుచున్నవి |
| తత్ర అఖండ ఆనంద తేజోరాశి అంతర్గతం పరమ మంగల ఆకారం అనంత ఆసన విరాజతే | అక్కడ అఖండ ఆనంద తేజోరాశి అంతర్గతమున పరమ మంగళ ఆకారమున అనంత ఆసనము విరాజిల్లును |
| తస్య ఉపరి చ మహా యంత్రం ప్రజ్వలతి | దాని మీద మహా యంత్రము ప్రజ్వలించుచున్నది |
| నిరతిశయ బ్రహ్మానంద పరమమూర్తి మహాయంత్రం | అది నిరతిశయ బ్రహ్మానంద పరమమూర్తి మహాయంత్రం |
| సమస్త బ్రహ్మ తేజోరాశి సమష్టిరూపం చిత్ స్వరూపం నిరంజనం | సమస్త బ్రహ్మ తేజోరాశి సమష్టిరూపము, చిత్ స్వరూపము, నిరంజనము |
| పరబ్రహ్మ స్వరూపం పరబ్రహ్మణః పరమరహస్య కైవల్యం | పరబ్రహ్మ స్వరూపము, పరబ్రహ్మము యొక్క పరమరహస్య కైవల్యము |
| మహాయంత్రమయ పరమ వైకుంఠ నారాయణ యంత్రం విజయతే | మహాయంత్రమయ పరమ వైకుంఠ నారాయణ యంత్రం విజయముగా ఉన్నది |
| తత్ స్వరూపం కథం ఇతి, దేశికః తథా ఇతి హ ఉవాచ | దాని స్వరూపము ఎట్టిది అనగా గురువు ఈ విధముగా చెప్పుచున్నాడు |

**7.9 యంత్ర నిర్మాణము**

| | |
|---|---|
| ఆదౌ షట్కోణ చక్రం, తత్ మధ్యే షట్ దల పద్మం | మొదట ఆరు కోణముల (angles) చక్రము, దాని మధ్యమున ఆరు దళముల పద్మము |
| తత్ కర్ణికాయాం ప్రణవః ఓం ఇతి | దాని కర్ణికల (vertices) యందు ప్రణవము "ఓం" అని |
| ప్రణవ మధ్యే నారయణ బీజం ఇతి | ప్రణవ మధ్యమున నారాయణ బీజము ("రా") అని వ్రాసి |
| తత్ సాధ్య గర్భితం మమ సర్వ అభీష్ట సిద్ధిం కురు కురు స్వాహా ఇతి | దాని సాధ్య గర్భితమున - "మమ సర్వ అభీష్ట సిద్ధిం కురు కురు స్వాహా" అని |
| తత్ పద్మ దలేషు విష్ణు నృసింహ షడక్షర మంత్రౌ, ఓం నమో విష్ణవే, ఐం క్లీం శ్రీం హ్రీం క్ష్మ్రౌం ఫట్ | ఆ పద్మ దళముల యందు విష్ణు నృసింహ షట్ అక్షర మత్రములు - "ఓం నమో విష్ణవే", "ఐం క్లీం శ్రీం హ్రీం క్ష్మ్రౌం ఫట్" |
| తత్ దల కపోలేషు రామ కృష్ణ షడక్షర | దాని దళ కపోలములందు రామ కృష్ణ షట్ అక్షర మంత్రములు - |

| | |
|---|---|
| మంత్రౌ, రాం రామాయనమః, క్లీం కృష్ణాయ నమః | "రాం రామాయనమః", "క్లీం కృష్ణాయ నమః" |
| షట్కోణేషు సుదర్శన షడక్షర మంత్రః సహస్రార హుం ఫట్ ఇతి | షట్ కోణములందు సదర్శన షట్ అక్షర మంత్రము - "సహస్రార హుం ఫట్ " అని |
| షట్కోణ కపోలేషు ప్రణవ యుక్త శివ పంచాక్షర మంత్రః, ఓం నమః శివాయ ఇతి | షట్ కోణ కపోలములందు ప్రణవ సహితముగా శివ పంచాక్షర మంత్రము - "ఓం నమః శివాయ" అని |
| తత్ బహిః ప్రణవ మాలా యుక్తం వృత్తం | దాని బాహ్యమున ప్రణవ మాలా యుక్తముగా వృత్తము |
| వృత్తాత్ బహిః అష్టదల పద్మం | వృత్తము బయట అష్ట దళ పద్మము |
| తేషు దలేషు నారాయణ నృసింహ అష్టాక్షర మంత్రౌ, ఓం నమో నారాయణాయ, జయ జయ నరసింహ | వాటి దళములందు నారాయణ, నృసింహ అష్ట అక్షర మంత్రములు - "ఓం నమో నారాయణాయ", "జయ జయ నరసింహ" |
| తత్ దల సంధిషు రామ కృష్ణ శ్రీకర అష్టాక్షర మంత్రాః, ఓం రామాయ హుం ఫట్ స్వాహా, క్లీం దామోదరాయ నమః, ఉత్తిష్ఠ శ్రీకర స్వాహా | ఆ దళముల సంధుల యందు రామ, కృష్ణ, శ్రీకర అష్ట అక్షర మంత్రములు - "ఓం రామాయ హుం ఫట్ స్వాహా", "క్లీం దామోదరాయ నమః", "ఉత్తిష్ఠ శ్రీకర స్వాహా" |
| తత్ బహిః ప్రణవ మాలా యుక్తం వృత్తం | దాని బయట ప్రణవ మాలా యుక్తముగా వృత్తము |
| వృత్తాత్ బహిః నవ దల పద్మం | వృత్తము బయట తొమ్మిది దళముల పద్మము |
| తేషు దలేషు రామ కృష్ణ హయగ్రీవ నవాక్షర మంత్రాః, ఓం రామచంద్రాయ నమః ఓం, క్లీం కృష్ణాయ గోవిందాయ క్లీం, హ్లౌం హయగ్రీవాయ నమో హ్లౌం | వాటి దళముల యందు రామ, కృష్ణ, హయగ్రీవ తొమ్మిది అక్షరముల మంత్రములు - "ఓం రామచంద్రాయ నమః ఓం", "క్లీం కృష్ణాయ గోవిందాయ క్లీం", "హ్లౌం హయగ్రీవాయ నమో హ్లౌం" |
| తత్ దల కపోలేషు దక్షిణామూర్తి నవాక్షర మంత్రః, ఓం దక్షిణామూర్తిః ఈశ్వరం | ఆయా దళ కపోలముల యందు దక్షిణామూర్తి తొమ్మిది అక్షరముల మంత్రము - "ఓం దక్షిణామూర్తిః ఈశ్వరం" |
| తత్ బహిః నారాయణ బీజ యుక్తం వృత్తం వృత్తాత్ బహిః దశ దల పద్మం | దాని బాహ్యమున నారాయణ బీజ యుక్తముగా వృత్తము, వృత్తము వెలుపల పది దళములతో పద్మము |
| తేషు దలేషు రామ కృష్ణ దశాక్షర మంత్రౌ, హుం జానకీ వల్లభాయ స్వాహా, గోపీజన వల్లభాయ స్వాహా | ఆ దళముల యందు రామ, కృష్ణ దశ అక్షర మంత్రములు - "హుం జానకీ వల్లభాయ స్వాహా", "గోపీజన వల్లభాయ స్వాహా" |
| తత్ దల సంధిషు నృసింహ మాలా మంత్రః, ఓం నమో భగవతే శ్రీ | ఆ దళముల సంధుల యందు నృసింహ మాలా మంత్రము - "ఓం నమో భగవతే శ్రీ మహానృసింహాయ కరాళ దంష్ట్రి |

| | |
|---|---|
| మహానృసింహాయ కరాళ దంష్ట్ర వదనాయ మమ విఘ్నాన్ పచ పచ స్వాహా | వదనాయ మమ విఘ్నాన్ పచ పచ స్వాహా " |
| తత్ బహిః నృసింహ ఏకాక్షర యుక్తం వాసుదేవ ద్వాదశాక్షర మంత్రౌ, ఓం నమో భగవతే నారాయణాయ, ఓం నమో భగవతే వాసుదేవాయ | దాని బయట నృసింహ ఏకాక్షర ("క్ష్రౌం") యుక్తము వాసుదేవ ద్వాదశాక్షర మంత్రములు - "ఓం నమో భగవతే నారాయణాయ", "ఓం నమో భగవతే వాసుదేవాయ" |
| తత్ దల కపోలేషు మహావిష్ణు రామ కృష్ణ ద్వాదశ మంత్రాః చ, ఓం నమో భగవతే మహావిష్ణవే, ఓం హ్రీం భరతాగ్రజ రామ క్లీం స్వాహా, శ్రీం హ్రీం క్లీం కృష్ణాయ గోవిందాయ నమః | ఆ దళ కపోలముల యందు మహావిష్ణు, రామ, కృష్ణ ద్వాదశ మంత్రములు - "ఓం నమో భగవతే మహావిష్ణవే", "ఓం హ్రీం భరతాగ్రజ రామ క్లీం స్వాహా", "శ్రీం హ్రీం క్లీం కృష్ణాయ గోవిందాయ నమః" |
| తత్ బహిః జగన్మోహన బీజ యుక్తం వృత్తం, క్లీం ఇతి, వృత్తాత్ బహిః చతుర్దశ దల పద్మం | దాని బాహ్యమున జగన్మోహన బీజ యుక్త వృత్తము = "క్లీం" అని, వృత్తము బయట పద్నాలుగు దళములతో పద్మము |
| తేషు దలేషు లక్ష్మీ నారాయణ హయగ్రీవ గోపాల దధి వామన మంత్రాః చ, ఓం హ్రీం హ్రీం శ్రీం శ్రీం లక్ష్మీ వాసుదేవాయ నమః, ఓం నమః సర్వ కోటీ సర్వవిద్యారాజాయ, క్లీం కృష్ణాయ గోపాల చూడామణయే స్వాహా, ఓం నమో భగవతే దధి వామనాయ ఓం | దాని దళముల యందు లక్ష్మీ నారాయణ, హయగ్రీవ, గోపాల, దధి వామన మంత్రములు - "ఓం హ్రీం హ్రీం శ్రీం శ్రీం లక్ష్మీ వాసుదేవాయ నమః", "ఓం నమః సర్వ కోటీ సర్వవిద్యారాజాయ", "క్లీం కృష్ణాయ గోపాల చూడామణయే స్వాహా", "ఓం నమో భగవతే దధి వామనాయ ఓం" |
| తత్ దల సంధిషు అన్నపూర్ణేశ్వరీ మంత్రః, హ్రీం పద్మావతీ అన్నపూర్ణే మహేశ్వరి స్వాహా | దాని దళముల యందు అన్నపూర్ణేశ్వరీ మంత్రము - " హ్రీం పద్మావతీ అన్నపూర్ణే మహేశ్వరి స్వాహా " |
| తత్ బహిః ప్రణవ మాలా యుక్తం వృత్తం వృత్తాత్ బహిః షోడశ దల పద్మం | దాని బాహ్యమున ప్రణవ మాలా యుక్తముగా వృత్తము, వృత్తము వెలుపల పదహారు దళములతో పద్మము |
| తేషు దలేషు శ్రీ కృష్ణ సుదర్శన షోడశాక్షర మంత్రౌ చ, ఓం నమో భగవతే రుక్మిణీ వల్లభాయ స్వాహా, ఓం నమో భగవతే మహా సుదర్శనాయ హుం ఫట్ | దాని దళముల యందు శ్రీ కృష్ణ, సుదర్శన పదహారు అక్షరముల మంత్రములు - "ఓం నమో భగవతే రుక్మిణీ వల్లభాయ స్వాహా", "ఓం నమో భగవతే మహా సుదర్శనాయ హుం ఫట్" [హుం ఫట్ చేయువాడు అనగా అజ్ఞానముచే కలుగు భయము, దుఃఖములను తొలగించువాడు] |

| | |
|---|---|
| తత్ దల సంధిషు స్వరాత్ సుదర్శన మాలా మంత్రాః చ,<br>అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అః [16]<br>సుదర్శన మహాచక్రాయ దీప్త రూపాయ సర్వతో మాం రక్ష రక్ష సహస్రార హుం ఫట్ స్వాహ్ | ఆ దళముల సంధుల యందు స్వరములతో సుదర్శన మాలా మంత్రములు -<br>" అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అః సుదర్శన మహాచక్రాయ దీప్త రూపాయ సర్వతో మాం రక్ష రక్ష సహస్రార హుం ఫట్ స్వాహ్ " |
| తత్ బహిః వరాహ బీజ యుక్తం వృత్తం హుం ఇతి, వృత్తాత్ బహిః అష్టాదశ దల పద్మం | దాని బాహ్యమున వరాహ బీజ "హుం" యుక్తముగా వృత్తము, వృత్తము బయట పద్దెనిమిది దళములతో పద్మము |
| తేషు దలేషు శ్రీ కృష్ణ వామనా అష్టాదశ అక్షర మంత్రౌ, క్లీం కృష్ణాయ గోవిందాయ గోపీజన వల్లభాయ స్వాహ్, ఓం నమో విష్ణవే సురపతయే మహా బలాయ స్వాహ్ | దాని దళముల యందు శ్రీ కృష్ణ, వామనా అష్టాదశ అక్షర మంత్రములు -<br>"క్లీం కృష్ణాయ గోవిందాయ గోపీజన వల్లభాయ స్వాహ్",<br>"ఓం నమో విష్ణవే సురపతయే మహా బలాయ స్వాహ్" |
| తత్ దల కపోలేషు గరుడ పంచాక్షర మంత్రో గరుడ మాలా మంత్రః చ క్షిప ఓం స్వాహ్, ఓం నమః పక్షిరాజాయ సర్వ విష భూత రక్షః కృతి ఆది భేదనాయ సర్వ ఇష్ట సాధకాయ స్వాహ్ | ఆయా దళ కపోలముల యందు గరుడ పంచాక్షర మంత్రము మఱియు గరుడ మాలా మంత్రము -<br>"క్షిప ఓం స్వాహ్",<br>"ఓం నమః పక్షిరాజాయ సర్వ విష భూత రక్షః కృతి ఆది భేదనాయ సర్వ ఇష్ట సాధకాయ స్వాహ్ " |
| తత్ బహిః మాయా బీజ యుక్తం వృత్తం వృత్తాత్ బహిః పునః అష్ట దల పద్మం | దాని బాహ్యమున మాయా బీజ యుక్తముగా వృత్తము, వృత్తము బయట మరలా అష్ట దళ పద్మము |
| తేషు దలేషు శ్రీ కృష్ణ వామన అష్టాక్షర మంత్రౌ, ఓం నమో దామోదరాయ, ఓం వామనాయ నమ ఓం | దాని దళముల యందు శ్రీ కృష్ణ , వామన అష్టాక్షర మంత్రములు -<br>"ఓం నమో దామోదరాయ",<br>"ఓం వామనాయ నమ ఓం" |
| తత్ దల కపోలేషు నీలకంఠ త్ర్యక్షరీ గరుడ పంచాక్షరీ మంత్రౌ చ, ప్రేం రీం ఠః, నమో అండజాయ | దాని దళ కపోలముల యందు నీలకంఠ మూడు అక్షరముల మఱియు గరుడ పంచాక్షరీ మంత్రములు -<br>"ప్రేం రీం ఠః",<br>"నమో అండజాయ" |
| తత్ బహిః మన్మథ బీజ యుక్తం వృత్తం వృత్తాత్ బహిః చతుర్వింశతి దల పద్మం | దాని బాహ్యమున మన్మథ బీజ (క్లీం) యుక్తముగా వృత్తము, వృత్తము బయట ఇరువది నాలుగు దళములతో పద్మము |

| | |
|---|---|
| తేషు దలేషు శరణాగత నారాయణ మంత్రో నారాయణ హయగ్రీవ గాయత్రీ మంత్రౌ చ, | ఆ దళముల యందు శరణాగత నారాయణ మంత్రము మఱియు నారాయణ హయగ్రీవ గాయత్రీ మంత్రములు - |
| శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే, | "శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే", |
| శ్రీమతే నారాయణాయ నమః ద్వయం ద్వయం, | "శ్రీమతే నారాయణాయ నమః ద్వయం ద్వయం", |
| నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి తన్నో విష్ణుః ప్రచోదయాత్, | "నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి తన్నో విష్ణుః ప్రచోదయాత్", |
| వాగేశ్వరాయ విద్మహే హయగ్రీవాయ ధీమహి తన్నో హంసః ప్రచోదయాత్ | "వాగేశ్వరాయ విద్మహే హయగ్రీవాయ ధీమహి తన్నో హంసః ప్రచోదయాత్" |
| తత్ దల కపోలేషు నృసింహ సుదర్శన బ్రహ్మ గాయత్రీ మంత్రాః చ, | దాని దళ కపోలముల యందు నృసింహ, సుదర్శన, బ్రహ్మ గాయత్రీ మంత్రములు - |
| వజ్రనఖాయ విద్మహే తీక్ష్ణ దంష్ట్రాయ ధీమహి తన్నో నృసింహః ప్రచోదయాత్, | "వజ్రనఖాయ విద్మహే తీక్ష్ణ దంష్ట్రాయ ధీమహి తన్నో నృసింహః ప్రచోదయాత్", |
| సుదర్శనాయ విద్మహే హేతిరాజాయ ధీమహి తం నః చక్రః ప్రచోదయాత్ | "సుదర్శనాయ విద్మహే హేతిరాజాయ ధీమహి తం నః చక్రః ప్రచోదయాత్" |
| తత్ సవితుః వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ | "తత్ సవితుః వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్" |
| తత్ బహిః హయగ్రీవ ఏకాక్షర యుక్తం వృత్తం, హ్లౌః సౌం ఇతి, వృత్తాత్ బహిః ద్వాత్రింశత్ దల పద్మం | దాని బాహ్యమున హయగ్రీవ ఏకాక్షర బీజ యుక్తముగా వృత్తము, "హ్లౌః ", "సౌం" అని, వృత్తము బయట ముప్పది రెండు దళములతో పద్మము |
| తేషు దలేషు నృసింహ హయగ్రీవ అనుష్టుభ మంత్రౌ, | ఆ పద్మ దళముల యందు అనుష్టుభ ఛందస్సులో నృసింహ, హయగ్రీవ మంత్రములు - |
| "ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతో ముఖం, నృసింహ భీషణం భద్రం మృత్యు మృత్యుం నమామి అహం", | "ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతో ముఖం, నృసింహ భీషణం భద్రం మృత్యు మృత్యుం నమామి అహం", |

| | |
|---|---|
| "ఋుక్ యజుః సామ రూపాయ వేద అహరణ కర్మణే, ప్రణవ ఉద్గీథ వపుషే మహా అశ్వ శిరసే నమః" | "ఋుక్ యజుః సామ రూపాయ వేద అహరణ కర్మణే, ప్రణవ ఉద్గీథ వపుషే మహా అశ్వ శిరసే నమః" |
| తత్ దల కపోలేషు రామ కృష్ణ అనుష్టుభ మంత్రౌ, "రామభద్ర మహేష్వాస రఘువీర నృపసత్తమ, భో! దశాస్య అంతక! అస్మాకం రక్షాం దేహి శ్రియం చ తే", "దేవకీసుతా! గోవిందా! వాసుదేవా! జగత్పతే!, దేహి మే తనయం కృష్ణా! త్వాం అహం శరణం గతః" | ఆ దళ కపోలముల యందు అనుష్టుభ ఛందస్సులో రామ, కృష్ణ మంత్రములు - "రామభద్ర మహేష్వాస రఘువీర నృపసత్తమ, భో! దశాస్య అంతక! అస్మాకం రక్షాం దేహి శ్రియం చ తే", "దేవకీసుతా! గోవిందా! వాసుదేవా! జగత్పతే!, దేహి మే తనయం కృష్ణా! త్వాం అహం శరణం గతః" |
| తత్ బహిః ప్రణవ సంపుటిత అగ్ని బీజ యుక్తం వృత్తం, ఓం రం ఓం ఇతి, వృత్తాత్ బహిః షట్ త్రింశత్ దల పద్మం | దాని బాహ్యమున ప్రణవముతో కూడి అగ్ని బీజ యుక్తముగా వృత్తము, "ఓం రం ఓం" అని, వృత్తము బయట ముప్పై ఆరు (36) దళములతో పద్మము |
| తేషు దలేషు హయగ్రీవ షట్ త్రింశత్ అక్షర మంత్రః | ఆ దళముల యందు ముప్పై ఆరు (36) అక్షరములతో హయగ్రీవ మంత్రము |
| పునః అష్ట త్రింశత్ అక్షర మంత్రః చ | మరలా ముప్పై ఎనిమిది (38) అక్షరములతో (ఈ క్రింది) మంత్రము - |
| హంసః విశ్వ ఉత్తీర్ణ రూపాయ చిన్మయానంద రూపిణే, తుభ్యం నమో హయగ్రీవ విద్యా రాజాయ విష్ణవే, సో అహం, ప్లౌం సౌం ఓం నమో భగవతే హయగ్రీవాయ సర్వ వాగీశ్వర ఈశ్వరాయ సర్వవేదమయాయ సర్వవిద్యాం మే దేహి స్వాహా | హంసః విశ్వ ఉత్తీర్ణ రూపాయ చిన్మయానంద రూపిణే, తుభ్యం నమో హయగ్రీవ విద్యా రాజాయ విష్ణవే, సో అహం, ప్లౌం సౌం ఓం నమో భగవతే హయగ్రీవాయ సర్వ వాగీశ్వర ఈశ్వరాయ సర్వవేదమయాయ సర్వవిద్యాం మే దేహి స్వాహా |
| తత్ దల కపోలేషు ప్రణవాది నమో అంతాః చతుర్థి అంతాః కేశవాది చతుర్వింశతి మంత్రాః చ | ఆ దళ కపోలముల యందు ప్రణవము ("ఓం") ప్రారంభముగా "నమో" అంత్యముగా చతుర్థి విభక్తితో ("ఆయ" రూపముగా) , కేశవ మొదలగు ఇరువది నాలుగు (24) మంత్రములు |
| అవశిష్ట ద్వాదశ స్థానేషు రామ కృష్ణ గాయత్రీ ద్వయ వర్ణ చతుష్టయం ఏక ఏక | మిగిలిన పన్నెండు (12) స్థానములందు రామ, కృష్ణ, గాయత్రీ ద్వయ వర్ణ (pair of letters) చతుష్టయముగా (as set of four) |

| స్థలే | ఒక్కొక్క స్థలమున ఉంచవలెను - |
|---|---|
| 1. ఓం కేశవాయ నమః<br>2. ఓం నారాయణాయ నమః<br>3. ఓం మాధవాయ నమః<br>4. ఓం గోవిందాయ నమః<br>5. ఓం విష్ణవే నమః<br>6. ఓం మధుసూదనాయ నమః<br>7. ఓం త్రివిక్రమాయ నమః<br>8. ఓం వామనాయ నమః<br>9. ఓం శ్రీధరాయ నమః<br>10. ఓం హృషీకేశాయ నమః<br>11. ఓం పద్మనాభాయ నమః<br>12. ఓం దామోదరాయ నమః<br>13. ఓం సంకర్షణాయ నమః<br>14. ఓం వాసుదేవాయ నమః<br>15. ఓం ప్రద్యుమ్నాయ నమః<br>16. ఓం అనిరుద్ధాయ నమః<br>17. ఓం పురుషోత్తమాయ నమః<br>18. ఓం అధోక్షజాయ నమః<br>19. ఓం నారసింహాయ నమః<br>20. ఓం అచ్యుతాయ నమః<br>21. ఓం జనార్ధనాయ నమః<br>22. ఓం ఉపేంద్రాయ నమః<br>23. ఓం హరయే నమః<br>24. ఓం శ్రీకృష్ణాయ నమః | 1. ఓం కేశవాయ నమః<br>2. ఓం నారాయణాయ నమః<br>3. ఓం మాధవాయ నమః<br>4. ఓం గోవిందాయ నమః<br>5. ఓం విష్ణవే నమః<br>6. ఓం మధుసూదనాయ నమః<br>7. ఓం త్రివిక్రమాయ నమః<br>8. ఓం వామనాయ నమః<br>9. ఓం శ్రీధరాయ నమః<br>10. ఓం హృషీకేశాయ నమః<br>11. ఓం పద్మనాభాయ నమః<br>12. ఓం దామోదరాయ నమః<br>13. ఓం సంకర్షణాయ నమః<br>14. ఓం వాసుదేవాయ నమః<br>15. ఓం ప్రద్యుమ్నాయ నమః<br>16. ఓం అనిరుద్ధాయ నమః<br>17. ఓం పురుషోత్తమాయ నమః<br>18. ఓం అధోక్షజాయ నమః<br>19. ఓం నారసింహాయ నమః<br>20. ఓం అచ్యుతాయ నమః<br>21. ఓం జనార్ధనాయ నమః<br>22. ఓం ఉపేంద్రాయ నమః<br>23. ఓం హరయే నమః<br>24. ఓం శ్రీకృష్ణాయ నమః |
| దాశరథాయ విద్మహే సీతావల్లభాయ ధీమహి తన్నో రామః ప్రచోదయాత్ | దాశరథాయ విద్మహే సీతావల్లభాయ ధీమహి తన్నో రామః ప్రచోదయాత్ |
| దామోదరాయ విద్మహే వాసుదేవాయ ధీమహి తం నః కృష్ణః ప్రచోదయాత్ | దామోదరాయ విద్మహే వాసుదేవాయ ధీమహి తం నః కృష్ణః ప్రచోదయాత్ |
| తత్ బహిః ప్రణవ సంపుటిత అంకుశ బీజయుక్తం వృత్తం, ఓం క్రోం ఓం ఇతి | ఆ పద్మము బయట ప్రణవముతో కూడి అంకుశ బీజయుక్తముగా, “ఓం క్రోం ఓం” అని |
| తత్ బహిః పునః వృత్తం | దాని బయట మరలా వృత్తము |
| తత్ మధ్యే ద్వాదశ కుక్షి స్థానాని స | దాని మధ్యన అంతరాళములతో కూడి పన్నెండు కుక్షి స్థానములు |

అంతరాళాని

| | |
|---|---|
| తేషు కౌస్తుభ వనమాలా శ్రీవత్స సుదర్శన గరుడ పద్మ ధ్వజ అనంత శార్ఙ్గ గదా శంఖ నందక మంత్రాః | వాటి యందు కౌస్తుభ, వనమాలా, శ్రీవత్స, సుదర్శన, గరుడ, పద్మ, ధ్వజ, అనంత, శార్ఙ్గ, గదా, శంఖ, నందక మంత్రములు |
| ప్రణవాది నమో అంతాః చతుర్థి అంతాః క్రమేణ | ప్రణవము ("ఓం") ప్రారంభముగా "నమో" అంత్యముగా "ఆయ" చివరగా క్రమేణా |
| ఓం కౌస్తుభాయ నమః | ఓం కౌస్తుభాయ నమః |
| ఓం వనమాలాయై నమః | ఓం వనమాలాయై నమః |
| ఓం శ్రీవత్సాయ నమః | ఓం శ్రీవత్సాయ నమః |
| ఓం సుదర్శనాయ నమః | ఓం సుదర్శనాయ నమః |
| ఓం గరుడాయ నమః | ఓం గరుడాయ నమః |
| ఓం పద్మాయ నమః | ఓం పద్మాయ నమః |
| ఓం ధ్వజాయ నమః | ఓం ధ్వజాయ నమః |
| ఓం అనంతాయ నమః | ఓం అనంతాయ నమః |
| ఓం శార్ఙ్గాయ నమః | ఓం శార్ఙ్గాయ నమః |
| ఓం గదాయై నమః | ఓం గదాయై నమః |
| ఓం శంఖాయ నమః | ఓం శంఖాయ నమః |
| ఓం నందకాయ నమః | ఓం నందకాయ నమః |

| | |
|---|---|
| తత్ అంతరాలేషు | దాని అంతరాళముల యందు |
| ఓం విష్వక్సేనాయ నమః | ఓం విష్వక్సేనాయ నమః |
| ఓం అచక్రాయ స్వాహా | ఓం అచక్రాయ స్వాహా |
| ఓం విచక్రాయ స్వాహా | ఓం విచక్రాయ స్వాహా |
| ఓం సుచక్రాయ స్వాహా | ఓం సుచక్రాయ స్వాహా |
| ఓం ధీచక్రాయ స్వాహా | ఓం ధీచక్రాయ స్వాహా |
| ఓం సంచక్రాయ స్వాహా | ఓం సంచక్రాయ స్వాహా |
| ఓం జ్వాలాచక్రాయ స్వాహా | ఓం జ్వాలాచక్రాయ స్వాహా |
| ఓం క్రుద్ధోల్కాయ స్వాహా | ఓం క్రుద్ధోల్కాయ స్వాహా |
| ఓం మహోల్కాయ స్వాహా | ఓం మహోల్కాయ స్వాహా |
| ఓం వీర్యోల్కాయ స్వాహా | ఓం వీర్యోల్కాయ స్వాహా |
| ఓం వ్యుల్కాయ స్వాహా | ఓం వ్యుల్కాయ స్వాహా |
| ఓం సహస్రోల్కాయ స్వాహా | ఓం సహస్రోల్కాయ స్వాహా |
| ఇతి ప్రణవాది మంత్రాః | ఇవి ప్రణవాది ("ఓం" ప్రారంభముతో కూడిన) మంత్రములు |

| | |
|---|---|
| తత్ బహిః ప్రణవ సంపుటిత గరుడ పంచాక్షర యుక్తం వృత్తం, ఓం క్షిప ఓం స్వాహా ఓం | దాని (వృత్తము) బయట ప్రణవముతో కూడి గరుడ పంచాక్షర బీజయుక్తముగా, “ఓం క్షిప ఓం స్వాహా ఓం” అని |
| తత్ చ ద్వాదశ వజ్రైః స అంతరాలైః అలంకృతం, తేషు వజ్రేషు | అది పన్నెండు వజ్రములతో అంతరాళములతో కూడి అలంకృతమైనది, ఆ వజ్రముల యందు |
| ఓం పద్మ నిధయే నమః<br>ఓం మహాపద్మ నిధయే నమః<br>ఓం గరుడ నిధయే నమః<br>ఓం శంఖ నిధయే నమః<br>ఓం మకర నిధయే నమః<br>ఓం కచ్ఛప నిధయే నమః<br>ఓం విద్యా నిధయే నమః<br>ఓం పరమానంద నిధయే నమః<br>ఓం మోక్ష నిధయే నమః<br>ఓం లక్ష్మీ నిధయే నమః<br>ఓం బ్రహ్మ నిధయే నమః<br>ఓం వైకుంఠ నిధయే నమః | ఓం పద్మ నిధయే నమః<br>ఓం మహాపద్మ నిధయే నమః<br>ఓం గరుడ నిధయే నమః<br>ఓం శంఖ నిధయే నమః<br>ఓం మకర నిధయే నమః<br>ఓం కచ్ఛప నిధయే నమః<br>ఓం విద్యా నిధయే నమః<br>ఓం పరమానంద నిధయే నమః<br>ఓం మోక్ష నిధయే నమః<br>ఓం లక్ష్మీ నిధయే నమః<br>ఓం బ్రహ్మ నిధయే నమః<br>ఓం వైకుంఠ నిధయే నమః |
| తత్ సంధి స్థానేషు | వాటి (అంతరాళముల) సంధి స్థానముల యందు |
| ఓం విద్యా కల్పకతరవే నమః<br>ఓం ఆనంద కల్పకతరవే నమః<br>ఓం బ్రహ్మ కల్పకతరవే నమః<br>ఓం ముక్తి కల్పకతరవే నమః<br>ఓం అమృత కల్పకతరవే నమః<br>ఓం బోధ కల్పకతరవే నమః<br>ఓం విభూతి కల్పకతరవే నమః<br>ఓం వైకుంఠ కల్పకతరవే నమః<br>ఓం వేద కల్పకతరవే నమః<br>ఓం యోగ కల్పకతరవే నమః<br>ఓం యజ్ఞ కల్పకతరవే నమః<br>ఓం పద్మ కల్పకతరవే నమః | ఓం విద్యా కల్పకతరవే నమః<br>ఓం ఆనంద కల్పకతరవే నమః<br>ఓం బ్రహ్మ కల్పకతరవే నమః<br>ఓం ముక్తి కల్పకతరవే నమః<br>ఓం అమృత కల్పకతరవే నమః<br>ఓం బోధ కల్పకతరవే నమః<br>ఓం విభూతి కల్పకతరవే నమః<br>ఓం వైకుంఠ కల్పకతరవే నమః<br>ఓం వేద కల్పకతరవే నమః<br>ఓం యోగ కల్పకతరవే నమః<br>ఓం యజ్ఞ కల్పకతరవే నమః<br>ఓం పద్మ కల్పకతరవే నమః |
| తత్ చ శివగాయత్రీ పరబ్రహ్మ మంత్రాణాం వర్ణైః వృత్తికారేణ సంవేష్ట్య | శివగాయత్రీ, పరబ్రహ్మ మంత్రముల వర్ణములతో వృత్తాకారముగా చుట్టవలెను - |

| | |
|---|---|
| తత్ పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్<br><br>శ్రీమన్నారాయణో జ్యోతిః ఆత్మా నారాయణః పరః, నారాయణ పరంబ్రహ్మ నారాయణ నమోః స్తుతే | "తత్ పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్"<br><br>"శ్రీమన్నారాయణో జ్యోతిః ఆత్మా నారాయణః పరః, నారాయణ పరంబ్రహ్మ నారాయణ నమోః స్తుతే" |
| తత్ బహిః ప్రణవ సంపుటిత శ్రీ బీజ యుక్తం వృత్తం, ఓం శ్రీం ఓం ఇతి వృత్తాత్ బహిః చత్వారింశత్ దల పద్మం | ఆ వృత్తము బయట ప్రణవముతో కూడి శ్రీ బీజ యుక్తముగా వృత్తము, "ఓం శ్రీం ఓం" అని, వృత్తమునకు బయట నలుబది దళముల పద్మము |
| తేషు దలేషు వ్యాహృతి శిరసః సంపుటిత వేదగాయత్రీ పాద చతుష్టయ సూర్య అష్టాక్షరీ మంత్రౌ | ఆ పద్మ దళముల యందు వ్యాహృతులు (భూః, భువః, సువః, మహః, జనః, తపః, సత్యం) శిరస్సు, దానితో కూడి వేదగాయత్రీ పాద చతుష్టయ సూర్య అష్టాక్షరీ మంత్రము |
| ఓం భూః, ఓం భువః, ఓగ్ం సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓగ్ం సత్యం, ఓం సవితుః వరేణ్యం, ఓం భర్గో దేవస్య ధీమహి, ఓం ధియో యో నః ప్రచోదయాత్, ఓం పరోరజసే సావద ఓం, ఓం ఆపో జ్యోతీ రసో అమృతం బ్రహ్మ భూః భువః సువః ఓం, ఓం ఘృణిః సూర్య ఆదిత్యః | ఓం భూః, ఓం భువః, ఓగ్ం సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓగ్ం సత్యం, ఓం సవితుః వరేణ్యం, ఓం భర్గో దేవస్య ధీమహి, ఓం ధియో యో నః ప్రచోదయాత్, ఓం పరోరజసే సావద ఓం, ఓం ఆపో జ్యోతీ రసో అమృతం బ్రహ్మ భూః భువః సువః ఓం, ఓం ఘృణిః సూర్య ఆదిత్యః |
| తత్ దల సంధిషు ప్రణవ శ్రీ బీజ సంపుటిత నారాయణ బీజం సర్వత్ర, ఓం శ్రీం అం శ్రీం ఓం | ఆ దళముల సంధుల యందు సర్వత్రా ప్రణవ శ్రీ బీజముతో కూడి నారాయణ బీజములు, ఓం శ్రీం అం శ్రీం ఓం |
| తత్ బహిః అష్టశూల అంకిత భూచక్రం చక్రాంతః చతుః దిక్షు హంసః సో అహం మంత్రౌ, ప్రణవ సంపుటితౌ, నారాయణాస్త్ర మంత్రః చ | ఆ పద్మము బాహ్యమున అష్ట శూలములతో భూచక్రమును, చక్రము లోపల నాలుగు దిక్కులందు "హంసః" (అనగా అహం సః), "సోऽహం" మంత్రములను మఱియు ప్రణవముతో కూడి నారాయణాస్త్ర మంత్రము |
| ఓం హంసః సోऽహం ఓం, ఓం నారాయణాయ హుం ఫట్ | ఓం హంసః సోऽహం ఓం, ఓం నారాయణాయ హుం ఫట్ |
| తత్ బహిః ప్రణవ మాలా సంయుక్తం వృత్తం వృత్తాత్ బహిః పంచాశత్ దల పద్మం | ఆ భూచక్రము బాహ్యమున ప్రణవ మాలా సంయుక్తముగా వృత్తము, వృత్తము బాహ్యమున యాభై (50) దళములతో పద్మము |
| తేషు దలేషు మాతృకా పంచాశత్ | ఆ పద్మ దళముల యందు యాభై మాతృకలతో అక్షరమాలను |

| | |
|---|---|
| అక్షరమాలా లకార వర్జ్యా | "ల"కారము లేకుండా |
| తత్ దల సంధిషు ప్రణవ శ్రీ బీజ సంపుటిత రామ కృష్ణ మాలా మంత్రౌ | ఆ దళముల సంధుల యందు ప్రణవ శ్రీ బీజముతో కూడి రామ, కృష్ణ మాలా మంత్రములు |
| ఓం శ్రీం ఓం నమో భగవతే రఘునందనాయ రక్షోఘ్న విశదాయ మధుర ప్రసన్న వదనాయ అమిత తేజసే బలాయ రామాయ విష్ణవే నమః | ఓం శ్రీం ఓం నమో భగవతే రఘునందనాయ రక్షోఘ్న విశదాయ మధుర ప్రసన్న వదనాయామిత తేజసే బలాయ రామాయ విష్ణవే నమః |
| శ్రీం ఓం, ఓం శ్రీం ఓం నమః, కృష్ణాయ దేవకీపుత్రాయ వాసుదేవాయ నిర్గలః ఛేదనాయ సర్వలోక అధిపతయే సర్వ జగన్మోహనాయ విష్ణవే కామితార్థదాయ స్వాహా శ్రీం ఓం | శ్రీం ఓం, ఓం శ్రీం ఓం నమః, కృష్ణాయ దేవకీపుత్రాయ వాసుదేవాయ నిర్గలః ఛేదనాయ సర్వలోక అధిపతయే సర్వ జగన్మోహనాయ విష్ణవే కామితార్థదాయ స్వాహా శ్రీం ఓం |
| తత్ బహిః అష్ట శూల అంకిత భూచక్రం | ఆ పద్మము బాహ్యమున అష్ట శూలములతో భూచక్రమును |
| తేషు ప్రణవ సంపుటిత మహానీలకంఠ మంత్ర వర్ణాని, ఓం ఓం నమో నీలకంఠాయ ఓం, | వాటిలో ప్రణవముతో కూడి మహానీలకంఠ మంత్ర వర్ణములు, ఓం ఓం నమో నీలకంఠాయ ఓం |
| శూల అగ్రేషు లోకపాల మంత్రాః | శూలముల మొదలు యందు లోకపాల మంత్రములు |
| ప్రణవ ఆది నమో అంతః చతుర్థి అంతాః క్రమేణ | ప్రణవము ("ఓం") ప్రారంభముగా "నమో" అంత్యముగా చతుర్థి విభక్తితో ("ఆయ" రూపముగా), క్రమేణా |
| ఓం ఇంద్రాయ నమః<br>ఓం అగ్నయే నమః<br>ఓం యమాయ నమః<br>ఓం నిర్రృతయే నమః<br>ఓం వరుణాయ నమః<br>ఓం వాయవే నమః<br>ఓం సోమాయ నమః<br>ఓం ఈశానాయ నమః | ఓం ఇంద్రాయ నమః<br>ఓం అగ్నయే నమః<br>ఓం యమాయ నమః<br>ఓం నిర్రృతయే నమః<br>ఓం వరుణాయ నమః<br>ఓం వాయవే నమః<br>ఓం సోమాయ నమః<br>ఓం ఈశానాయ నమః |
| తత్ బహిః ప్రణవ మాలా యుక్తం వృత్తత్రయం | దాని (పద్మము) బయట ప్రణవ మాలా యుక్తముగా మూడు వృత్తములు |
| తత్ బహిః భూపుర చతుష్టయం చతుః ద్వారయుతం | దాని బయట భూపుర (part of a diagaram) చతుష్టయము (set of four) నాలుగు ద్వారములు ఉండునది |
| చక్రకోణ చతుష్టయం మహావజ్ర | చక్రకోణ చతుష్టయము, మహావజ్ర విభూషితం |

| | |
|---|---|
| విభూషితం | |
| తేషు వజ్రేషు ప్రణవ శ్రీ బీజ సంపుటిత అమృత బీజ ద్వయం, ఓం శ్రీం ఠం వం శ్రీం ఓం, ఇతి | ఆ వజ్రములందు ప్రణవ శ్రీ బీజముతో కూడి అమృత బీజ ద్వయము, ఓం శ్రీం ఠం వం శ్రీం ఓం, అని |
| బహిః భూపుర వీథ్యాం -<br><br>ఓం ఆధార శక్తయే నమః<br>ఓం మూల ప్రకృత్యై నమః<br>ఓం ఆదికూర్మాయ నమః<br>ఓం అనంతాయ నమః<br>ఓం పృథివ్యై నమః | (నాలుగింటిలో) బాహ్యమున భూపుర వీథి యందు -<br><br>ఓం ఆధార శక్తయే నమః<br>ఓం మూల ప్రకృత్యై నమః<br>ఓం ఆదికూర్మాయ నమః<br>ఓం అనంతాయ నమః<br>ఓం పృథివ్యై నమః |
| మధ్య భూపుర వీథ్యాం -<br><br>ఓం క్షీర సముద్రాయ నమః<br>ఓం రత్న ద్వీపాయ నమః<br>ఓం రత్న మంటపాయ నమః<br>ఓం శ్వేతః ఛత్రాయ నమః<br>ఓం కల్పకవృక్షాయ నమః<br>ఓం రత్న సింహాసనాయ నమః | (నాలుగింటిలో) మధ్య భూపుర వీథి యందు -<br><br>ఓం క్షీర సముద్రాయ నమః<br>ఓం రత్న ద్వీపాయ నమః<br>ఓం రత్న మంటపాయ నమః<br>ఓం శ్వేతః ఛత్రాయ నమః<br>ఓం కల్పకవృక్షాయ నమః<br>ఓం రత్న సింహాసనాయ నమః |
| ప్రథమ భూపుర వీథ్యాం -<br><br>ఓం ధర్మ జ్ఞాన వైరాగ్య ఐశ్వర్య అధర్మ అజ్ఞాన అవైరాగ్య అనైశ్వర్య సత్త్వ రజః తమో మాయా విద్య అనంత పద్మాః | ప్రథమ భూపుర వీథి యందు -<br><br>ఓం, ధర్మ, జ్ఞాన, వైరాగ్య, ఐశ్వర్య, అధర్మ, అజ్ఞాన, అవైరాగ్య, అనైశ్వర్య, సత్త్వ, రజః, తమో, మాయా, విద్య, అనంత, పద్మములు |
| ప్రణవ ఆది నమో అంతాః చతుర్థి అంతాః క్రమేణ | ప్రణవము ("ఓం") ప్రారంభముగా "నమో" అంత్యముగా చతుర్థి విభక్తితో ("ఆయ" రూపముగా) క్రమేణా |
| బాహ్య వృత్త వీథ్యాం విమల ఉత్కర్షిణీ జ్ఞాన క్రియా యోగాః | బాహ్య వృత్త వీథి యందు విమల, ఉత్కర్షిణీ, జ్ఞాన, క్రియా యోగములు |
| ప్రహ్వీః సత్య ఈశానాః ప్రణవ ఆది నమో అంతాః చతుర్థి క్రమేణ | ప్రహ్వీ శక్తి, సత్య, ఈశానులు ప్రణవము ("ఓం") ప్రారంభముగా "నమో" అంత్యముగా చతుర్థి విభక్తితో ("ఆయ" రూపముగా), క్రమేణా |
| అంతర్వృత్త వీథ్యాం | అంతర్వృత్త వీథి యందు - |

| | |
|---|---|
| ఓం అనుగ్రహాయై నమః<br>ఓం నమో భగవతే విష్ణవే సర్వ భూతాత్మనే వాసుదేవాయ సర్వాత్మ సంయోగ పీఠాత్మనే నమః | ఓం అనుగ్రహాయై నమః<br>ఓం నమో భగవతే విష్ణవే సర్వ భూతాత్మనే వాసుదేవాయ సర్వాత్మ సంయోగ పీఠాత్మనే నమః |
| వృత్త అవకాశేషు బీజం ప్రాణం చ శక్తిం చ దృష్టిం వశ్య ఆదికం తథా మంత్ర యంత్ర ఆఖ్య గాయత్రీ ప్రాణస్థాపనం ఏవ చ భూత దిక్పాల బీజాని యంత్రస్య అంగాని వై దశ, మూల మంత్ర, మాలా మంత్ర, కవచ, దిక్ బంధన మంత్రాః చ | వృత్తములో అవకాశమున్నచోట బీజము, ప్రాణము, శక్తిని, దృష్టిని, వశ్యము మొదలైనవి, అదే విధముగా మంత్ర గాయత్రీ, యంత్ర గాయత్రీ ప్రాణస్థాపన చేసి, భూత దిక్పాల బీజములను, యంత్రం యొక్క పది అంగములను, మూల మంత్రము, మాలా మంత్రము, కవచము, మఱియు దిక్ బంధన మంత్రములు |
| ఏవం విధం ఏతత్ యంత్రం మహామంత్రమయం | ఈ విధముగా ఈ యంత్రము మహామంత్రమయము |
| యోగ ధీర అంతైః పరమంత్రైః అలంకృతం | యోగ ధీర అంతములతో పరమంత్రముల అలంకృతమై |
| షోడశ ఉపచారైః అభ్యర్చితం జపహోమాదినా సాధితం | పదహారు ఉపచారములచే అర్చితమై, జపము హోమము మొదలైనవాటిచే సాధించబడినది |

**7.10 యంత్ర మహిమ**

| | |
|---|---|
| ఏతత్ యంత్రం శుద్ధబ్రహ్మ తేజోమయం, సర్వ అభయంకరం, సమస్త దురిత క్షయకరం, సర్వ అభీష్ట సంపాదకం, సాయుజ్య ముక్తి ప్రదం | ఇటువంటి యంత్రము శుద్ధబ్రహ్మ తేజోమయం, సర్వ అభయంకరం, సమస్త దురిత క్షయకరం, సర్వ అభీష్ట సంపాదకం, సాయుజ్య ముక్తి ప్రదం |
| ఏతత్ పరమ వైకుంఠ మహానారాయణ యంత్రం ప్రజ్వలతి | ఈ విధముగా పరమ వైకుంఠ మహానారాయణ యంత్రం ప్రజ్వలించుచున్నది |
| తస్య ఉపరి చ నిరతిశయ ఆనంద తేజోరాశి అభ్యంతరం ఆసీనం వాచాం అగోచరం ఆనంద తేజోరాశి ఆకారం | దాని మీద నిరతిశయ ఆనంద తేజోరాశి అభ్యంతరమున ఆసీనమై, వాక్కునకు అగోచరమై, ఆనంద తేజోరాశి ఆకారము |
| చిత్ సార ఆవిర్భూత ఆనంద విగ్రహం | చిత్ సార ఆవిర్భూత ఆనంద విగ్రహము |
| బోధానంద స్వరూపం నిరతిశయ సౌందర్య పారావారం | బోధానంద స్వరూపం, నిరతిశయ సౌందర్య సముద్రము |

| | |
|---|---|
| తురీయ స్వరూపం తురీయాతీతం చ అద్వైత పరమానందం | తురీయ స్వరూపం, తురీయాతీతం, మఱియు అద్వైత పరమానందం |
| నిరంతర అతి తురీయ నిరతిశయ సౌందర్య ఆనంద పారావారం | నిరంతర అతి తురీయ, నిరతిశయ సౌందర్య ఆనంద సముద్రము |
| లావణ్య వాహినీ కల్లోల తటిః భాసురం | లావణ్య వాహినీ కల్లోల మహాసాగరము భాసించునది |
| దివ్యమంగల విగ్రహం మూర్తిమద్భిః పరమమంగలైః ఉపసేవ్యమానం | దివ్యమంగళ విగ్రహము, మూర్తిమంతము, పరమ మంగళములచే సేవింపబడునది |
| చిదానందమయైః అనంత కోటి రవి ప్రకాశైః అనంత భూషణైః అలంకృతం | చిదానందమయము, అనంత కోటి రవి ప్రకాశము, అనంత భూషణములచే అలంకృతము |
| సుదర్శన పాంచజన్య పద్మ గదా అసి శార్ఙ్గ ముసల పరిఘాద్యైః | సుదర్శన, పాంచజన్య, పద్మ, గద, కత్తి, విల్లు, ముసలము, పరిఘ మొదలగు |
| చిన్మయైః అనేక ఆయుధ గణైః మూర్తిమద్భిః సుసేవితం | చిన్మయములైన అనేక ఆయుధ గణములుచే మూర్తిమయమై సుసేవితము |
| శ్రీవత్స కౌస్తుభ వనమాల అంకిత వక్షసం | శ్రీవత్స, కౌస్తుభ, వనమాలతో కూడిన వక్షస్థలము |
| బ్రహ్మకల్ప వన అమృత పుష్ప వృష్టిభిః సంతతం ఆనందం | బ్రహ్మకల్ప వన అమృత పుష్ప వృష్టి కలిగినది, సతతం ఆనందం |
| బ్రహ్మానంద రస నిర్భరైః అసంఖ్యైః అతి మంగలం | బ్రహ్మానంద రస నిర్భరము, అసంఖ్యాక అతి మంగళకరము |
| శేష ఆయుత ఫణ జాల విపులః ఛత్ర శోభితం | విపులమైన (విశాలమైన) ఆదిశేషుని పడగ అనే ఛత్రముచే (గొడుగుచే) కప్పబడినది |
| తత్ ఫణా మండల ఉదర్చిః మణిద్య ఉదిత విగ్రహం | అది పడగ మండల ఊర్ధ్వతేజో మణులచే ప్రకాశిత విగ్రహము |
| తత్ అంగ కాంతి నిర్ఝరైః తతం | అది అంగముల కాంతి ప్రవాహముచే సర్వవ్యాప్తమైనది |
| నిరతిశయ బ్రహ్మ గంధ స్వరూపం | నిరతిశయ బ్రహ్మ గంధ (లక్షణ) స్వరూపము |
| నిరతిశయ ఆనంద బ్రహ్మ గంధ విశేష ఆకారం | నిరతిశయ ఆనంద బ్రహ్మ గంధ విశేష ఆకారము |
| అనంత బ్రహ్మ గంధ ఆకార సమష్టి విశేషం | అనంత బ్రహ్మ గంధ ఆకార సమష్టి విశేషము |
| అనంత ఆనంద తులసీమాల్యైః అభినవం | అనంత ఆనంద తులసీమాలలచే అభినవము (always young and fresh) |

| | |
|---|---|
| చిదానందమయ అనంత పుష్ప మాల్యైః విరాజమానం తేజః | చిదానందమయ అనంత పుష్ప మాలలచే విరాజమాన తేజోమయము |
| ప్రవాహ తరంగ తర్పరంపరాభిః జ్వలనతం | ప్రవాహ తరంగ తత్ పరంపరాభియై జ్వలించును |
| నిరతిశయ అనంత కాంతి విశేష అవర్తైః అభితో అనిశం ప్రజ్వలంతం | నిరతిశయ అనంత కాంతి విశేష ఆవర్తములచే అంతటా ఎల్లప్పుడూ ప్రజ్వలించును |
| బోధ ఆనందమయ అనంత ధూప దీపావలిభిః అతిశోభితం | బోధ ఆనందమయ అనంత ధూప దీపముల వరసలుతో అత్యంత శోభితము |
| నిరతిశయ ఆనంద చామర విశేషైః పరిసేవితం | నిరతిశయ ఆనంద చామర (వింజామర) విశేషములచే పరిశోభితము |
| నిరంతర నిరుపమ నిరతిశయ ఉత్కట జ్ఞాన ఆనంద అనంత గుచ్ఛ ఫలైః అలంకృతం | నిరంతర నిరుపమ నిరతిశయ ఉత్కట (అధికమైన) జ్ఞాన ఆనంద అనంత ఫల గుచ్ఛములచే అలంకృతము |
| చిన్మయానంద దివ్య విమానః ఛత్ర ధ్వజ రాజిభిః విరాజమానం | చిన్మయానంద దివ్య విమాన, ఛత్ర, ధ్వజ రాజములచే విరాజమానము |
| పరమ మంగల అనంత దివ్య తేజోభిః జ్వలంతం అనిశం | పరమ మంగళ, అనంత దివ్య తేజస్సులచే నిరంతరము జ్వలించును |
| వాచాం అగోచరం అనంత తేజోరాశి అంతర్గతం | వాక్కునకు అగోచరము, అనంత తేజోరాశి, అంతర్గతము |
| అర్థమాత్రాత్మకం తుర్యం ధన్యాత్మకం తుర్యాతీతం అవాచ్యం | అర్థమాత్రాత్మకం, తురీయము, ధన్యాత్మకము, తురీయాతీతము, అవాచ్యము |
| నాదబిందు కలాది ఆత్మస్వరూపం చ ఇతి | నాదబిందు కళాది ఆత్మస్వరూపము |
| ఇత్యాది అనంత ఆకారేణ అవస్థితం | ఇత్యాది అనంత ఆకారములచే అవస్థితము |
| నిర్గుణం నిష్క్రియం నిర్మలం నిరవద్యం నిరంజనం నిరాకారం నిరాశ్రయం | నిర్గుణం, నిష్క్రియం, నిర్మలం, నిరవద్యం, నిరంజనం, నిరాకారం, నిరాశ్రయం |
| నిరతిశయ అద్వైత పరమానంద లక్షణం ఆదినారాయణం ధ్యాయేత్ | నిరతిశయ అద్వైత పరమానంద లక్షణమైన ఆదినారాయణుని ధ్యానించవలెను |
| ఇతి ఉపనిషత్ | ఇది ఉపనిషత్తు |

| | |
|---|---|
| ఇతి అథర్వణ త్రిపాద్విభూతి | ఇది అథర్వణ త్రిపాద్విభూతి మహానారాయణ ఉపనిషత్తులో |

| | |
|---|---|
| మహానారాయణ ఉపనిషది పరమ మోక్ష స్వరూప నిరూపణ ద్వారా త్రిపాద్విభూతి పరమ వైకుంఠ మహానారాయణ యంత్ర స్వరూప నిరూపణం నామ సప్తమి అధ్యాయః | పరమ మోక్ష స్వరూప నిరూపణ ద్వారా త్రిపాద్విభూతి పరమ వైకుంఠ మహానారాయణ యంత్ర స్వరూప నిరూపణం నామముతో ఉన్న ఏడవ అధ్యాయము |

## ఎనిమిదవ అధ్యాయ (ఉత్తర కాండ)

# పరమ సాయుజ్య ముక్తి స్వరూప నిరూపణం

### 8.1 అభేదములో వస్తు భేదము

| | |
|---|---|
| ఓం తతః పితామహః పరిపృచ్ఛతి భగవంతం మహావిష్ణుం | ఓం. అంతట పితామహుడు (బ్రహ్మదేవుడు) భగవంతుడైన మహావిష్ణుని పరిప్రశ్నించెను - |
| భగవన్ శుద్ధ అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మణః తవ కథం | భగవాన్! శుద్ధ అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మవైన నీకు ఏ విధముగా |
| విరుద్ధ వైకుంఠ ప్రాసాద ప్రాకార విమానాది అనంత వస్తుభేదః | విరుద్ధమైన (సాకారమైన) వైకుంఠ ప్రాసాద ప్రాకార విమానాది అనంత వస్తు భేదములు కలుగుచున్నవి? |
| సత్యం ఏవ ఉక్తం ఇతి భగవాన్ మహావిష్ణుః పరిహరతి | సత్యమే అని చెప్పి భగవాన్ మహావిష్ణువు పరిహరించుచున్నాడు |
| యథా శుద్ధ సువర్ణస్య కటక మకుట అంగదాది భేదః | ఏ విధముగా శుద్ధ సువర్ణమునకు కటకము (కంకణం), మకుటము (కిరీటము), అంగద (భుజకీర్తులు) మొదలగు వాటితో భేదమున్నదో |
| యథా సముద్ర సలిలస్య స్థూల సూక్ష్మ తరంగ ఫేన బుద్బుద కరక లవణ పాషాణాది అనంత వస్తు భేదః | ఏ విధముగా సముద్ర జలమునకు స్థూల సూక్ష్మ తరంగములు, నురుగు, బుడగలు, నీటి గడ్డలు, ఉప్పు రాళ్ళు మొదలగు అనంత వస్తు భేదమున్నదో |
| యథా భూమేః పర్వత వృక్ష తృణ గుల్మ లతాది అనంత వస్తు భేదః | ఏ విధముగా భూమికి పర్వతములు, వృక్షములు, గడ్డి, పొదలు, లతలు మొదలగు అనంత వస్తు భేదమున్నదో |
| తథా ఏవ అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మణో మమ సర్వ ద్వైతం ఉపపన్నం భవతి ఏవ | అదే విధముగా అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మమైన నాకు సర్వ ద్వైతము అభివ్యక్తమే (manifestation by virtue of attribution for value addition) అగుచున్నది |
| మత్ స్వరూపం ఏవ సర్వం, మత్ వ్యతిరిక్తం అణుమాత్రం న విద్యతే | సర్వము నా స్వరూపమే నాకు వ్యతిరిక్తము అణుమాత్రమూ లేదు |

### 8.2 అవిద్యా పాదము మఱియు ఇతర పాద త్రయముల కర్తవ్యము

| | |
|---|---|
| పునః పితామహః పరిపృచ్ఛతి | మరలా పితామహుడు పరిప్రశ్నించెను - |
| భగవన్ పరమ వైకుంఠ ఏవ పరమ మోక్షస్త్వ ఏక ఏవ శ్రూయతే సర్వత్ర | భగవాన్! పరమ వైకుంఠమే పరమ మోక్షము, ఏకము అని సర్వత్రా వినబడుచున్నది |
| కథం అనంత వైకుంఠాః చ అనంత ఆనంద సముద్ర ఆదయః చ అనంత మూర్తయః సంతి ఇతి | ఏ విధముగా అనంత వైకుంఠములు, మఱియు అనంత ఆనంద సముద్రములు మొదలగునవి, మఱియు అనంత మూర్తులు (ఏకమై) ఉన్నవి? |
| తథా ఇతి హ ఉవాచ భగవాన్ మహావిష్ణుః | అట్లే అని భగవాన్ మహావిష్ణువు ఇట్లు చెప్పెను |
| ఏకస్మిన్ అవిద్యా పాదే అనంతకోటి బ్రహ్మాండాని సావరణాని శ్రూయంతే | ఒక్క అవిద్యా పాదమందే అనంత కోటి బ్రహ్మాండములు ఇమిడి ఉన్నవని వినబడుచున్నది |
| తస్మిన్ ఏకస్మిన్ అండే బహవో లోకాః చ బహవో వైకుంఠాః చ అనంత విభూతయః చ సంతి ఏవ | అటువంటి ఒక్క అండములోనే అనేక లోకములు, అనేక వైకుంఠాలు, మఱియు అనంత విభూతులు లీనమై (ఏకతత్త్వమై) ఉన్నవి |
| సర్వ అండేషు అనంత లోకాః చ అనంత వైకుంఠాః సంతి ఇతి సర్వేషాం ఖలు అభిమతం | సర్వ అండముల యందు సర్వ లోకములు మఱియు అనంత వైకుంఠములు ఉన్నవని అందరి నిశ్చయ అభిమతము |
| పాద త్రయే అపి కిం కర్తవ్యం | మరి (బ్రహ్మము నందు చెప్పబడిన మిగిలిన) పాద త్రయమునకు ఏమి కర్తవ్యము అనగా |
| నిరతిశయ ఆనంద ఆవిర్భావో మోక్ష ఇతి మోక్ష లక్షణం పాదత్రయే వర్తతే | నిరతిశయ ఆనంద ఆవిర్భావము మోక్షము అని, మోక్ష లక్షణము పాద త్రయమునందు ఉన్నది |
| తస్మాత్ పాద త్రయం పరమ మోక్షః, పాద త్రయం పరమ వైకుంఠః, పాద త్రయం పరమ కైవల్యం ఇతి | కావున పాద త్రయము పరమ మోక్షము, పాద త్రయము పరమ వైకుంఠము, పాద త్రయము పరమ కైవల్యము అని |
| తతః శుద్ధ చిదానంద బ్రహ్మ విలాస ఆనందాః చ | అవి శుద్ధ చిదానంద బ్రహ్మ విలాస ఆనందములు, మఱియు |
| అనంత పరమానంద విభూతయః చ అనంత వైకుంఠాః చ | అనంత పరమానంద విభూతములు, మఱియు అనంత వైకుంఠములు |
| అనంత పరమానంద సముద్ర ఆదయః సంతి ఏవ | అనంత పరమానంద సముద్రములు మొదలగునవి ఉన్నవి |

### 8.3 బ్రహ్మ ఉపాసన

| | |
|---|---|
| ఉపాసకః తతో అభ్యేత్య ఏవం విధం నారాయణం ధ్యాత్వా ప్రదక్షిణ నమస్కారాన్ విధాయ వివిధ ఉపచారైః అభ్యర్చ్య | అంతతట ఉపాసకుడు దగ్గరగా చేరి ఆ విధమైన నారాయణుని ధ్యానించి, ప్రదక్షిణ నమస్కారములు చేసి, వివిధ ఉపచారములచే అర్చించి |
| నిరతిశయ అద్వైత పరమానంద లక్షణో భూత్వా | నిరతిశయ అద్వైత పరమానంద లక్షణుడయి |
| తత్ అగ్రే సావధానేన ఉపవిశ్య అద్వైత యోగం ఆస్థాయ | ఆయన ఎదుట సావధానముగా కూర్చుండి అద్వైత యోగము పొంది |
| సర్వ అద్వైత పరమానంద లక్షణ అఖండ అమితతేజోరాశి ఆకారం విభావ | సర్వ అద్వైత పరమానంద లక్షణ అఖండ అమితతేజోరాశి ఆకారము భావించి |
| ఉపాసకః స్వయం శుద్ధ బోధ ఆనందమయ అమృత | ఉపాసకుడు స్వయముగా శుద్ధ బోధ ఆనందమయ అమృత |
| నిరతిశయ ఆనంద తేజోరాశి ఆకారో భూత్వా మహావాక్య అర్థం అనుస్మరన్ | నిరతిశయ ఆనంద తేజోరాశి ఆకారుడయి మహావాక్యముల అర్థము స్మరించుచూ |
| బ్రహ్మ అహం అస్మి, అహం అస్మి బ్రహ్మ - బ్రహ్మ అహం అస్మి, యో అహం అస్మి బ్రహ్మ అహం అస్మి, అహం ఏవ అహం మాం జుహోమి స్వాహా | బ్రహ్మ అహం అస్మి (నేను బ్రహ్మము), అహం అస్మి బ్రహ్మ - బ్రహ్మ అహం అస్మి (నేనే బ్రహ్మము, బ్రహ్మమే నేను), యో అహం అస్మి బ్రహ్మ అహం అస్మి (ఏది నేను? బ్రహ్మమే నేను), అహం ఏవ అహం మాం జుహోమి స్వాహా (నేనే నన్ను నేనైన బ్రహ్మాగ్నిలో తర్పణము చేయుచున్నాను) |

### 8.4 బ్రహ్మ ఐక్యము

| | |
|---|---|
| అహం బ్రహ్మ ఇతి భావనయా యథా పరమ తేజో మహానదీ ప్రవాహా పరమతేజః పారావారే ప్రవిశంతి | "అహం బ్రహ్మ" అనే భావనతో ఏ విధముగా పరమ తేజో మహానది పరమ తేజో సముద్రమును ప్రవేశించునో |
| యథా పరమతేజః పారావార తరంగాః పరమతేజః పారావారే ప్రవిశంతి | ఏ విధముగా పరమతేజో సముద్ర తరంగములు పరమతేజో సముద్రమునందు ప్రవేశించునో |
| తథా ఏవ సత్ చిత్ ఆనంద ఆత్మ ఉపాసకః సర్వ పరిపూర్ణ అద్వైత | అ విధముగా సత్ చిత్ ఆనంద ఆత్మ ఉపాసకుడు సర్వ పరిపూర్ణ అద్వైత |

| | |
|---|---|
| పరమానంద లక్షణ పరబ్రహ్మాణి నారాయణే మయి | పరమానంద పరబ్రహ్మమైన నారాయణుడైన నా యందు |
| సత్ చిత్ ఆనంద ఆత్మకో అహం అజో అహం పరిపూర్ణో అహం అస్మి ఇతి ప్రవివేశ | సత్ చిత్ ఆనంద ఆత్మకుడను నేను, జన్మలేనివాడను నేను, పరిపూర్ణుడను నేను అని ప్రవేశించును |
| తత ఉపాసకో నిస్తరంగ అద్వైత అపార నిరతిశయ సత్ చిత్ ఆనంద సముద్రో బభూవ | పిమ్మట ఉపాసకుడు నిస్తరంగ, అద్వైత, అపార, నిరతిశయ, సత్ చిత్ ఆనంద సముద్రుడు అగును |
| యస్తు అనేన మార్గేణ సమ్యక్ ఆచరతి స నారాయణో భవతి అసంశయం ఏవ | ఎవడు ఈ మార్గమును బాగుగా ఆచరించునో అతడు నారాయణుడు అగును, సంశయమే లేదు! |
| అనేన మార్గేణ సర్వే మునయః సిద్ధిం గతాః | ఆ మార్గముననే సర్వ మునులు సిద్ధిని పొందినారు |
| అసంఖ్యాకాః పరమయోగినః చ సిద్ధిం గతాః | అసంఖ్యాకులైన పరమ యోగులు కూడా సిద్ధిని పొందిరి |

**8.5 సాలంబ, నిరాలంబ యోగములు**

| | |
|---|---|
| తతః శిష్యో గురుం పరిపృచ్ఛతి | తరువాత శిష్యుడు గురువును పరిప్రశ్నించెను - |
| భగవన్ సాలంబ నిరాలంబ యోగౌ కథం ఇతి | భగవాన్! "సాలంబ" (స ఆలంబ) మఱియు "నిరాలంబ" యోగములు ఏ విధమైనవి? |
| సాలంబస్తు కరచరణాది మూర్తి విశిష్టం మండలాది ఆలంబనం సాలంబ యోగః | సాలంబము అనగా కరచరణములు (కాళ్లు చేతులు) మొదలగునవి కలిగిన మూర్తి, విశిష్ట మండలములు మొదలగునవి (ఉపాసన కొఱకు) ఆలంబనము (support) చేయుట సాలంబ యోగము |
| సర్వకామాది అంతఃకరణ వృత్తి సాక్షితయా తత్ ఆలంబన శూన్యతయా చ భావనం నిరాలంబ యోగః | (నిరాలంబము అనగా) సర్వకామాది అంతఃకరణ వృత్తులకు సాక్షిగా ఆలంబన శూన్యముగా (without support) "తత్" భావనము చేయుట నిరాలంబ యోగము |
| అథ చ నిరాలంబ యోగ అధికారి కీదృశో భవతి | ఇక మరి నిరాలంబ యోగమునకు అర్హత ఏ విధముగా ఉండును? అనగా |
| అమానిత్వాది లక్షణ ఉపలక్షితో యః పురుషః సః ఏవ నిరాలంబ యోగ అధికారీ | అమానత్వము (గర్వము లేకుండుట) మొదలగు లక్షణ ఉపలక్షణములు ఏ పురుషునకు ఉన్నవో అతడే నిరాలంబ యోగమునకు అధికారి |

### 8.6 భక్తి యోగ ప్రాశస్త్యము

| | |
|---|---|
| కార్యః కశ్చిత్ అస్తి, తస్మాత్ సర్వేషాం అధికారిణాం అనధికారిణాం భక్తియోగ ఏవ ప్రశస్యతే | ఒకానొక కార్యము ఉన్నది, కావున అందరు అధికారులకు అనధికారులకు భక్తి యోగమే ప్రశస్త్యము<br><br>[ఆ కార్యమే భక్తి అని ఇక్కడ చెప్పబడుచున్నది] |
| భక్తియోగో నిరుపద్రవః, భక్తి యోగాత్ ముక్తిః | భక్తి యోగము ఉపద్రవము (adversity) లేనిది, భక్తి యోగము వలన ముక్తి కలుగును |
| బుద్ధిమతాం అనాయాసేన అచిరాదేవ తత్త్వజ్ఞానం భవతి | బుద్ధిమంతులకు అనాయాసముగా అచిరకాలముననే తత్త్వజ్ఞానము కలుగును |
| తత్ కథం ఇతి భక్త వత్సలః స్వయం ఏవ సర్వేభ్యో మోక్ష విఘ్నేభ్యో భక్తి నిష్ఠాన్ సర్వాన్ పరిపాలయతి | అది ఏట్లు అనగా భక్త వత్సలుడు స్వయముగానే సర్వ మోక్ష విఘ్నముల నుండి భక్తి నిష్ఠులు అందరినీ పరిపాలించును |
| సర్వ అభీష్టాన్ ప్రయచ్ఛతి, మోక్షం దాపయతి | సర్వ అభీష్టములు ప్రసాదించును, మోక్షము ఇప్పించును |
| చతుర్ముఖ ఆదీనాం సర్వేషాం అపి వినా విష్ణుభక్త్యా కల్పకోటిభిః మోక్షో న విద్యతే | చతుర్ముఖుడైన బ్రహ్మదేవుడు మొదలైన వారెవరికైనా విష్ణుభక్తి లేకుండా కోటి కల్పములకైనా మోక్షము లభించదు |
| కారణేన వినా కార్యం నోద ఇతి భక్త్యా వినా బ్రహ్మజ్ఞానం కదాపి న జాయతే | కారణము లేనిదే కార్యము కలుగదు అనునట్లు భక్తి లేనిదే బ్రహ్మజ్ఞానము కూడా ఎన్నటికీ కలుగదు |
| తస్మాత్ త్వం అపి సర్వ ఉపాయాన్ పరిత్యజ్య భక్తిం ఆశ్రయ! | కాబట్టి నీవు కూడా అన్ని ఉపాయములను పరిత్యజించి భక్తినే ఆశ్రయించు! |
| భక్తి నిష్ఠో భవ! భక్తి నిష్ఠో భవ! | భక్తి నిష్ఠుడవు అగుము! భక్తి నిష్ఠుడవు అగుము! |
| భక్త్యా సర్వ సిద్ధయః సిద్ధ్యంతి, భక్తేః న సాధ్యం న కించిత్ అస్తి | భక్తిచే సర్వ సిద్ధులు సిద్ధించును, భక్తికి సాధ్యము కానిది కించిత్ కూడా లేదు |

### 8.7 ఉపాసకుడు సాక్షాత్ నారాయణుడు అగుట

| | |
|---|---|
| ఏవం విధం గురు ఉపదేశం ఆకర్ణ్య సర్వం పరమతత్త్వ రహస్యం అవబుధ్య | ఈ విధమైన గురు ఉపదేశం శ్రద్ధగా విని సమస్త పరమతత్త్వ రహస్యమును బాగుగా అర్థము చేసుకొని |
| సర్వసంశయాత్ విధూయ క్షిప్రం ఏవ మోక్షం సాధయామి ఇతి నిశ్చిత్య | సర్వ సంశయములను తొలగించుకొని, త్వరగా మోక్షము సాధించుకొనెదను అని నిశ్చయించుకొని |
| తతః శిష్యః సముత్థాయ ప్రదక్షిణ | తరువాత శిష్యుడు లేచి, ప్రదక్షిణ నమస్కారము చేసి, |

| | |
|---|---|
| నమస్కారం కృత్వా గురుభ్యో గురుపూజాం విధాయ | గురువులకు గురుపూజను చేసి |
| గురు అనుజ్ఞయా క్రమేణ భక్తి నిష్ఠో భూత్వా భక్తి అతిశయేన పక్వ విజ్ఞానం ప్రాప్య | గురు అనుజ్ఞచేత క్రమేణా భక్తి నిష్ఠుడై, భక్తి అతిశయముచే పూర్ణ జ్ఞానము పొంది |
| తస్మాత్ అనాయాసేన శిష్యః క్షిప్రం ఏవ సాక్షాత్ నారాయణో బభూవ | దాని వలన అనాయాసముగా శిష్యుడు వెంటనే సాక్షాత్ నారాయణుడు అయ్యెను |
| ఇతి ఉపనిషత్ | ఇది ఉపనిషత్తు |

**8.8 మహావిష్ణువు అంతిమ బోధ**

| | |
|---|---|
| తతః ప్రోవాచ భగవాన్ మహావిష్ణుః చతుర్ముఖం అవలోక్య | అట్లు ప్రవచించిన భగవాన్ మహావిష్ణువు చతుర్ముఖుని అవలోకగా చూచి - |
| బ్రహ్మన్ పరమతత్త్వ రహస్యం తే సర్వం కథితం | బ్రహ్మ! పరమతత్త్వ రహస్యం నీకు సర్వము చెప్పబడినది |
| తత్ స్మరణ మాత్రేణ మోక్షో భవతి | దాని స్మరించినంత మాత్రమున మోక్షము కలుగును |
| తత్ అనుష్ఠానేన సర్వం అవిదితం విదితం భవతి | దాని అనుష్ఠానముచేత తెలియనిదంతా తెలియును |
| యత్ స్వరూపజ్ఞానినః సర్వం అవిదితం విదితం భవతి | దేని స్వరూప జ్ఞానికి తెలియనిదంతా తెలియునో |
| తత్ సర్వం పరమ రహస్యం కథితం | దాని పరమ రహస్య సర్వము చెప్పబడినది |
| గురుః క ఇతి గురుః సాక్షాత్ ఆదినారాయణ పురుషః, స ఆదినారాయణో అహం ఏవ | గురువు ఎవరు అనగా గురువు సాక్షాత్ ఆదినారాయణ పురుషుడు, ఆ ఆదినారాయణుడు నేనే! |
| తస్మాత్ మాం ఏకం శరణం వ్రజ, మత్ భక్తి నిష్ఠో భవ | కావున నన్ను ఒక్కడినే శరణు పొందుము, నాయందు భక్తి నిష్ఠుడవు అగుము |
| మదీయ ఉపాసనాం కురు, మాం ఏవ ప్రాప్స్యసి | నన్ను ఉపాసన చేయుము, నన్నే పొందెదవు |
| మత్ వ్యతిరిక్తం సర్వం బాధితం, మత్ వ్యతిరిక్తం అబాధితం న కించిత్ అస్తి | నాకు వ్యతిరిక్తమైనదంతా బాధితమే, నాకు వ్యతిరిక్తమై అబాధితమైనది కొంచెము కూడా లేదు |
| నిరతిశయ ఆనంద అద్వితీయో అహం | నిరతిశయ ఆనంద అద్వితీయుడను నేనే, సర్వ పరిపూర్ణుడను |

| | |
|---|---|
| ఏవ, సర్వ పరిపూర్ణో అహం ఏవ | నేనే |
| సర్వ ఆశ్రయో అహం ఏవ, వాచాం అగోచర నిరాకార పరబ్రహ్మ స్వరూపో అహం ఏవ | సర్వ ఆశ్రయుడను నేనే, వాక్కునకు అగోచరమైన నిరాకార పరబ్రహ్మ స్వరూపము నేనే |
| మత్ వ్యతిరిక్తం అణుమాత్రం న విద్యతే | నాకు వ్యతిరిక్తము అణుమాత్రము లేదు |
| ఇతి ఏవం మహావిష్ణోః పరం ఇదం ఉపదేశం లబ్ధ్వా పితామహః పరమానందం ప్రాప | ఈ విధముగా మహావిష్ణువు యొక్క పరం అయిన ఈ (this Ultimate) ఉపదేశము పొందినవాడై పితామహుడు పరమానందం పొందెను |

**8.9 ఫలశ్రుతి**

| | |
|---|---|
| విష్ణోః కరా అభిమర్శనేన దివ్యజ్ఞానం ప్రాప్య పితామహః | విష్ణువు యొక్క చేతి స్పర్శ చేత దివ్యజ్ఞానం పొందిన పితామహుడు |
| తత సముత్థాయ ప్రదక్షిణ నమస్కారాన్ విధాయ వివిధ ఉపచారైః | పిమ్మట పైకి లేచి ప్రదక్షిణ నమస్కారములు చేసి వివిధ ఉపచారములచే |
| మహావిష్ణుం ప్రపూజ్య ప్రాంజలిః భూత్వా వినయేన ఉపసంగమ్య | మహావిష్ణువుని బాగుగా పూజించి ప్రాంజలి ఘటించి వినయముగా దగ్గరకు వచ్చి |
| భగవన్ భక్తి నిష్ఠాం మే ప్రయచ్ఛ, త్వత్ అభిన్నం మాం పరిపాలయ కృపాలయ | భగవాన్! భక్తి నిష్ఠను నాకు ప్రసాదించుము, ఓ కృపాలయా! నీకు అభిన్నమైన నన్ను పరిపాలించు |
| తథా ఏవ సాధు సాధు ఇతి సాధు ప్రశంసాపూర్వకం మహావిష్ణుః ప్రోవాచ | అటులనే అగు గాక! సాధు! సాధు! అని సాధు ప్రశంసాపూర్వకముగా మహావిష్ణువు ఇట్లు చెప్పెను - |
| మత్ ఉపాసకః సర్వ ఉత్కృష్టః సః భవతి | నా ఉపాసకుడు సర్వ ఉత్కృష్టుడు అగును |
| మత్ ఉపాసనయా సర్వమంగళాని భవంతి | నా ఉపాసనచే సర్వ శుభములు కలుగును |
| మత్ ఉపాసనయా సర్వం జయతి | నా ఉపాసనచే సర్వము జయించును |
| మత్ ఉపాసకః సర్వ వంద్యో భవతి | నా ఉపాసకుడు సర్వ ప్రశంసలు పొందును |
| మదీయ ఉపాసకస్య అసాధ్యం న కించిత్ అస్తి | నా యొక్క ఉపాసకునికి అసాధ్యము అనునది కొంచెమైనా లేదు |
| సర్వ బంధాః ప్రవినశ్యంతి | సర్వ బంధములు బాగుగా వినాశమగును |
| సత్ వృత్తం ఇవ సర్వే దేవాః తం సేవంతే | సత్ వృత్తము వలె సర్వ దేవతలు అతని (చుట్టూ చేరి) సేవింతురు |

| | |
|---|---|
| మహా శ్రేయాంసి చ సేవంతే | మహా శ్రేయస్సులు సేవించును |
| మత్ ఉపాసకః తస్మాత్ నిరతిశయ అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మా భవతి | కావున నా ఉపాసకుడు నిరతిశయ అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మా అగును |
| యో వై ముముక్షుః అనేన మార్గేణ సమ్యక్ ఆచరతి | ఎవరైతే ముముక్షువు ఈ మార్గమును బాగుగా ఆచరించునో |
| స పరమానంద లక్షణ పరంబ్రహ్మా భవతి | అతడు (ఆమె) పరమానంద లక్షణ పరబ్రహ్మా అగును |
| యః తు పరమతత్త్వ రహస్య అథర్వణ మహానారాయణ ఉపనిషదం అధీతే | ఎవడైతే పరమతత్త్వ రహస్య అథర్వణ మహానారాయణ ఉపనిషత్తును అధ్యయనం చేయునో |
| స సర్వేభ్యః పాపేభ్యో ముక్తో భవతి | అతడు అన్ని విధములైన పాపముల నుండి ముక్తుడు అగును |
| జ్ఞాన అజ్ఞాన కృతేభ్యః పాతకేభ్యో ముక్తో భవతి | తెలిసి తెలియక చేసిన పాపముల నుండి ముక్తుడు అగును |
| మహాపాతకేభ్యః పూతో భవతి | మహాపాతకముల నుండి పవిత్రుడు అగును |
| రహస్యకృత ప్రకాశకృత చిరకాల అత్యంత కృతేభ్యః తేః సర్వేభ్యః పాపేభ్యో ముక్తో భవతి | రహస్యముగా చేసిన, ప్రకాశముగా చేసిన చిరకాల అత్యంత కృతములైన సర్వ విధములైన పాపముల నుండి ముక్తుడు అగును |
| స సకల లోకాన్ జయతి, స సకల మంత్ర జప నిష్ఠో భవతి | అతడు సకల లోకములను జయించును, అతడు సకల మంత్ర జప నిష్ఠుడు అగును |
| స సకల వేదాంత రహస్య అధిగత పరమార్థజ్ఞో భవతి | అతడు సకల వేదాంత రహస్యము తెలుసుకున్న పరమార్థజ్ఞుడు అగును |
| స సకల భోగ భుక్ భవతి, స సకల యోగ విత్ భవతి | అతడు సకల భోగ భోక్త అగును, అతడు సకల యోగ వేత్త అగును |
| స సకల జగత్ పరిపాలకో భవతి | అతడు సకల జగత్ పరిపాలకుడు అగును |
| సో అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మా భవతి | అతడు అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మా అగును |
| ఇదం పరమ తత్త్వ రహస్యం న వాచ్యం గురుభక్తి విహీనాయ | ఇటువంటి పరమ తత్త్వ రహస్యము గురుభక్తి విహీనునకు చెప్పరాదు |
| న చ అశుశ్రూషవే వాచ్యం, న తపో విహీనాయ నాస్తికాయ | శుశ్రూష చేయనివానికి చెప్పరాదు, తపో విహీనునకు మఱియు నాస్తికునికి చెప్పరాదు |

| | |
|---|---|
| న డాంభికాయ మత్ భక్తి విహీనాయ మాత్సర్య అంకిత తనవే న వాచ్యం | డాంభికునికి, నా యందు భక్తి లేనివానికి, మాత్సర్యము (అసూయ) కలవానికి చెప్పకూడదు |
| న వాచ్యం మత్ అసూయ అపరాయ కృతఘ్నాయ | నా యందు అసూయ కలవానికి, పర దృష్టి లేనివానికి, కృతఘ్నునికి చెప్పరాదు |
| ఇదం పరమ రహస్యం యో మత్ భక్తేషు అభిధా అస్యతి | నా భక్తులందు ఎవరు ఈ పరమ రహస్యమును బోధించుదురో |
| మత్ భక్తి నిష్ఠో భూత్వా మాం ఏవ ప్రాప్స్యతి | నా భక్తి నిష్ఠుడై నన్నే పొందును |
| ఆవయోర్య ఇమం సంవాద మధ్యేష్యతి స నరో బ్రహ్మనిష్ఠో భవతి | మన ఈ సంవాదమును ఎవడు పఠించునో ఆ నరుడు బ్రహ్మనిష్ఠుడు అగును |
| శ్రద్ధావాన్ అనసూయః శృణుయాత్ పఠతి వా య ఇమం సంవాదం ఆవయోః సః పురుషో మత్ సాయుజ్యం ఇతి | శ్రద్ధగలవాడు, అసూయ లేనివాడు ఎవడు మన ఈ సంవాదమును వినునో లేదా పఠించునో ఆ పురుషుడు నా సాయుజ్యము పొందును |
| తతో మహావిష్ణుః తిరోదధే తతో బ్రహ్మ స్వస్థానం జగాం | పిమ్మట మహావిష్ణువు అంతర్ధానమయ్యెను, తరువాత బ్రహ్మ తన స్వస్థానమునకు వెళ్లెను |
| ఇతి ఉపనిషత్ | ఇది ఉపనిషత్తు |
| ఇతి అథర్వణ త్రిపాద్విభూతి మహానారాయణ ఉపనిషది పరమ సాయుజ్య ముక్తి స్వరూప నిరూపణం నామ అష్టమ అధ్యాయః | ఇది అథర్వణ త్రిపాద్విభూతి మహానారాయణ ఉపనిషత్తులో పరమ సాయుజ్య ముక్తి స్వరూప నిరూపణం పేరుతో ఉన్న ఎనిమిదవ అధ్యాయము |
| ఉత్తరకాండః సమాప్తః, త్రిపాద్విభూతి మహానారాయణ ఉపనిషత్ సమాప్తా | ఉత్తరకాండ సమాప్తము, త్రిపాద్విభూతి మహానారాయణ ఉపనిషత్ సమాప్తము |

అథర్వణ వేదాంతర్గత

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

# 28 త్రిపాద్విభూతి మహానారాయణ ఉపనిషత్

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

## సారాంశ పుష్పమ్

**ఈ ఉపనిషత్ ధ్యేయము (లక్ష్యము)**

- ఈ ఉపనిషత్తులో పరమ తత్త్వ రహస్యమును అర్థం చేసుకొనుటకు అపరిమిత, అఖండ పరబ్రహ్మమును కొలత బద్ధతలేని నాలుగు పాదములుగా కల్పించబడినది.

- మొదటిది, క్రిందదియైన అవిద్యా పాదమందు అండ పిండ బ్రహ్మాండములన్నీ ప్రకటితమైనవి.

- ఇతరములైన విద్య, ఆనంద, తురీయ పాద త్రయము సర్వాతీత మోక్ష స్థానము. మూడు పాదములు విభూతిగా కలిగిన పరమ పురుషుడు త్రిపాద్విభూతి మహానారాయణుడు.

- వస్తు జాలమంతా ఆకాశము (Space) యందే ఉన్నా, ఆకాశము వాటిచే స్పృశించబడదు. అట్లే త్రిపాద్విభూతి మహానారాయణుడు తానే దృశ్య కోటి అగుచూ దానికి అతీతముగా ఉన్నాడు. అదే ప్రతీ జీవుని, ప్రతీ వస్తువు యొక్క వాస్తవ పరమ తత్త్వ స్వరూపము అని ఈ ఉపనిషత్తుచే నిరూపించబడినది.

- ఈ ఉపనిషత్ అధ్యయనము చేత అధ్యాయికి అవిద్యా స్థితులలో భ్రమణము చేయుచున్న తన మతిని మహానారాయణ పదమునకు చేర్చి లయింపచేయును.

**ఒకటవ అధ్యాయము - బ్రహ్మమునందు నాలుగు పాదముల స్వరూప నిరూపణము**

- చతుర్ముఖుడైన బ్రహ్మదేవుడు బహుకాలము తీవ్ర తపస్సు చేయగా మహావిష్ణువు ప్రత్యక్షమయ్యెను. అప్పుడు బ్రహ్మ పరిప్రశ్నించెను - భగవాన్! **పరమ తత్త్వ రహస్యమును నాకు వివరించుము** - అని. [Fundamentally, what is the essence of everything at core?]

- బ్రహ్మదేవుడు సర్వజ్ఞుడైన మహావిష్ణువును ప్రార్థన చేయును.

- ప్రసన్నుడైన మహావిష్ణువు దేవదర్శి అని చెప్పబడు అథర్వ (వేద) శాఖలోని పరమ తత్త్వ రహస్యము అని చెప్పబడు అథర్వణ మహానారాయణ ఉపనిషత్తులో గురు శిష్య సంవాదము చెప్పనారంభించెను.

- పూర్వము పరమ తత్త్వ రహస్యమైన స్వస్వరూప జ్ఞానముచే మహాత్ములు అందరూ బ్రహ్మభావము పొందినారు. దానిని శ్రవణము చేయుటచే సర్వ బంధములు సమూలముగా నశించును.

- **బ్రహ్మము ఎట్టిది?** అనగా
  - (భూత, భవిష్యత్, వర్తమానము అను) మూడు కాలములచే బాధించబడనిది బ్రహ్మము, సర్వ కాలముచే స్పృశించబడనిది బ్రహ్మము
  - సగుణ నిర్గుణ స్వరూపము బ్రహ్మము
  - ఆదిమధ్యాంత రహితము బ్రహ్మము

- సర్వమూ కూడా నిక్కముగా బ్రహ్మమే
- మాయాతీతము, గుణాతీతము బ్రహ్మము
- అనంతము, అప్రమేయము, అఖండము, పరిపూర్ణము బ్రహ్మము
- అద్వితీయము, పరమానందము, శుద్ధ బుద్ధము (Absolute Consciousness), ముక్తము, సత్య స్వరూపము, సర్వ వ్యాపకము, అభిన్నము, అపరిచ్ఛిన్నము బ్రహ్మము
- సత్ చిత్ ఆనంద స్వప్రకాశము బ్రహ్మము
- మనస్సుకు వాక్కునకు గోచరము కానిది బ్రహ్మము
- అన్ని ప్రమాణాలకు అగోచరము బ్రహ్మము
- అమిత వేదాంత వేద్యము బ్రహ్మము
- దేశము (space) చేత, కాలము (time) చేత, వస్తువు (object) చేత పరిచ్ఛేద రహితము బ్రహ్మము
- సర్వము పరిపూర్ణముగా బ్రహ్మమే అయి ఉన్నది
- జాగృత్, స్వప్న, సుషుప్తి అను మూడు స్థితులకు సాక్షియైన నాలుగవది తురీయము, నిరాకారము, ఏకము బ్రహ్మము
- అద్వైతము, నిర్వచింపలేనిది బ్రహ్మము
- ప్రణవాత్మకము బ్రహ్మము, ప్రణవాత్మకత్వముతో చెప్పబడునది బ్రహ్మము, ప్రణవము మొదలైన అఖిల మంత్రాత్మకము బ్రహ్మము

- పాద చతుష్టయాత్మకము బ్రహ్మము. **బ్రహ్మమునకు ఆ నాలుగు పాదములు** ఏవి అనగా **అవిద్యా పాదము** , **సువిద్యా పాదము** , **ఆనంద పాదము**, **తురీయ పాదము** అనునవి

- NOTE: పాదము అనునది ఒక కల్పిత విభాగము - అనిర్వచనీయము, అనిర్దేశ్యము అయిన బ్రహ్మము యొక్క పూర్ణత్వమును అర్థం చేసుకొనుటకు గురువు ముందుగా ఒక విధమైన విభజన కల్పించుచున్నాడు.

- అవిద్యా పాదము ప్రథమ పాదము, విద్యా పాదము రెండవది, ఆనంద పాదము మూడవది, తురీయ పాదము నాలుగవది

- మూల అవిద్య ప్రథమ పాదమందు ఉండును, మరే పాదమునందు ఉండదు.

- [నేను పరిమితుడను అను దృఢభావమునకు కారణము మూల అవిద్య].

- విద్య, ఆనంద, తురీయ అంశలు అన్ని (మిగిలిన మూడు) పాదములందు వ్యాపించి ఉండును

- ఆయా ప్రాధాన్యములచే ఆయా (మిగిలిన మూడు) పాదములు నిర్దేశింపబడినవి, నిజానికి ఏ భేదము లేదు.

- క్రింద ఒక పాదము (అనగా అవిద్యా పాదము) అవిద్యచేత వేరుగా ఉన్నది. పైన మూడు పాదములు శుద్ధ బోధ ఆనంద లక్షణము, అమృతము అగును.

- అందు మధ్యమ పాదము (ఆనంద పాదము) మధ్య ప్రదేశమున అమిత తేజో ప్రవాహ ఆకారమున నిత్య వైకుంఠమై ప్రకాశించును.

- అది (తత్ = బ్రహ్మము) నిర్వచింపలేనిది, నిర్దేశింపలేనిది, అఖండ ఆనంద ఏక రసాత్మకము అయినది.

- ఏ విధముగా ఐతే సూర్య మండల అంతర్గతుడై ఆ సూర్యనారాయణుడు ఉన్నాడో అమిత అపరిచ్ఛిన్న అద్వైత పరమానంద లక్షణ తేజో రాశి అంతర్గత ఆదినారాయణుడు ఆ విధముగా ప్రకాశించుచుండును.

- **అతడే తురీయ బ్రహ్మము, అతడే విష్ణువు, అతడే పరమేశ్వరుడు, అతడే మాయా అతీతుడు.**

- **అటువంటివానిని ఎవరు తెలుసుకొనెదరో ఆ ప్రయత్నశీలుడు ఈ ఉపాసనచే ఆ మహా నారాయణుడి సాయుజ్యము పొందును అని చెప్పబడెను.**

- **ఇది నిస్సంశయము అని ఈ ఉపనిషత్తుచే ప్రకటించబడెను.**

**<u>రెండవ అధ్యాయము</u> - బ్రహ్మమునందు సాకార నిరాకార స్వరూప నిరూపణం**

- శిష్యుడు గురువుని పరిప్రశ్నించెను - వైకుంఠమునకు, నారాయణునకు నిత్యత్వము చెప్పబడినది. అతడే తురీయము అని చెప్పబడెను కదా! వైకుంఠము సాకారము మఱియు నారాయణుడు సాకారుడు. కాని తురీయము నిరాకారము. అట్లే సాకారము అనిత్యము, నిరాకారము నిత్యము అని శృతులచే చెప్పబడుచున్నది. మరి **ఎందుచేత సాకారమైన వైకుంఠమునకు, నారాయణునకు నిత్యత్వము చెప్పబడినది?**

- వైకుంఠమునకు మఱియు నారాయణునకు కూడా నిత్యత్వమే ఉచితము అనునది సత్యమే అని గురువు (అనిత్యత్వమును) పరిహరించుచున్నాడు.

- సాకారుడు రెండు విధములు -
  1) ఉపాధి సహితుడు
  2) ఉపాధి రహితుడు

- **నారాయణుని ఉపాధి సహిత సాకారము** - కారణ కార్య జాలము (cause and effect system) నారాయణుని సాకార అవిద్యా ఉపాధి. అది బ్రహ్మము యొక్క ఒక్క అవిద్యా పాదమునందే కలదు, ఇతర మూడు పాదములందు లేదు. కనుక సమస్త అవిద్యయు ఉపాధి సహిత సాకారుడు, అతడు అవయవ సహితుడే. అవయవ సహితము వలన అవశ్యం అనిత్యమే అగును.

- **నారాయణుని ఉపాధి రహిత సాకారము** - ఉపాధి రహిత సాకారమునకు అవయవ రహితము వలన స్వాధికం (తనకంటే మించినది, వేరైనది) కూడా లేనిదిగానే నిరూపించబడినది. బ్రహ్మవిద్య సాకారము, ఆనంద సాకారము, ఉభయాత్మక సాకారము ఉపాధి రహిత సాకార విధములు. విద్యా ప్రాధాన్యముచే మహానారాయణుడు విద్యా సాకారుడు. ఆనంద ప్రాధాన్యముచే మహానారాయణుడు ఆనంద సాకారుడు. ఉభయ ప్రాధాన్యములచే మహానారాయణుడు ఉభయాత్మక సాకారుడు. ప్రాధాన్యముచే మాత్రమే ఇక్కడ భేదము, వస్తు తత్త్వము పరంగా ఏ భేదము లేదు అని చెప్పబడెను.

- శిష్యుడు గురువుని పరిప్రశ్నించెను - అఖండ, అద్వైత, పరమానంద లక్షణుడైన పరబ్రహ్మకు సాకారనిరాకారములు అనునవి విరుద్ధ ధర్మములు కదా! విరుద్ధ ఉభయాత్మకత్వము ఎట్లు పొసగును?

- **నారాయణుని సాకార నిరాకర ఉభయాత్మకము** - ఏ విధముగా సర్వగతుడైన నిరాకారుడైన మహావాయువు మఱియు ఆ మహావాయుదేవునకు ప్రాకృతికమైన విడదీయలేని స్పర్శ కలిగించుట అను ప్రసిద్ధమైన సాకార గుణమునకు అభేదము వలె, అదే విధముగా పరబ్రహ్మ సర్వాత్మకమునకు సాకార నిరాకార భేద విరోధము లేదు.

- వివిధ విచిత్ర అనంత శక్తులు కలిగిన పరబ్రహ్మ యందు స్వరూపజ్ఞానముచే విరోధము లేదు. దాని అభావమునందు (అనగా అజ్ఞానము చేతనే) అంత అనంత విరోధము కలుగును.

- సర్వ పరిపూర్ణుడైన పరబ్రహ్మ యొక్క పరమార్థమునకు సాకారము కాకుండా కేవల నిరాకారత్వం మాత్రమే అభిమతమైనచో అప్పుడు కేవల నిరాకారమైన భౌతికమైన ఆకాశమునకు వలె పరబ్రహ్మకు కూడా జడత్వము ఆపాదించబడును.

- కావున పరబ్రహ్మ పరమార్థతకు సాకారనిరాకారములు స్వభావసిద్ధములు.

- అద్వైత పరమానంద లక్షణుడైన ఆదినారాయణునకు స్వేచ్ఛానుసారముగా ఉన్మేష నిమేషములుచే (కనురెప్పలు తెఱుచుట మూయుటచే) **మూల అవిద్య** ఉదయ స్థితి లయములు కలుగుచున్నవి.

- **అవిద్యా ఆవిర్భావ క్రమము** -
    - అప్పుడప్పుడు ఆత్మారాముడైన అఖిల పరిపూర్ణుడైన ఆదినారాయణునకు **స్వేచ్ఛానుసారముగా** ఉన్మేషము (కనురెప్పలు తెఱుచుట) కలుగును
    - దాని నుండి పరబ్రహ్మ యొక్క క్రింది (అవిద్యా) పాదమునందు సర్వ కారణములందు మూల కారణమైన అవ్యక్త ఆవిర్భావము (మూల ప్రకృతి) కలుగును
    - మూల ఆవిర్భావ అవ్యక్తము నుండి మూల అవిద్య ఆవిర్భావమగును. [అవిద్య అంతే అజ్ఞానము కాదు. సృష్టి క్రమ నియమ జ్ఞానము అవిద్య!]
    - దాని (మూల అవిద్య) నుండి సః (తత్ = అది) అను (పరబ్రహ్మ సూచిక) శబ్ద వాచిక చిత్రమైన వర్ణములు (గుణములు) గల బ్రహ్మవిద్య ఆవిర్భవించును
    - దాని నుండి మహత్తు, మహత్తులో అహంకారము, అహంకారము నుండి పంచ తన్మాత్రలు
    - పంచ తన్మాత్రల నుండి పంచ మహాభూతములు
    - పంచ మహాభూతముల నుండి బ్రహ్మము యొక్క ఒక పాదము వ్యాప్తమై ఒక అవిద్యా అండము జనించును
    - అక్కడ (అండము రూపమున) సత్యముగా గుణాతీతుడు, శుద్ధసత్త్వమయుడు, లీల అనే గృహము కలిగిన, నిరతిశయ (సాటి లేని) ఆనంద లక్షణ, మాయ అనే ఉపాధి కలిగిన నారాయణుడు ఉన్నాడు
    - అతడు **అనంతకోటి బ్రహ్మాండములు ఉత్పత్తి స్థితి లయములు చేయువాడు, అఖిల కార్య కారణ జాలమునకు మూల కారణ భూతుడు**, మహా మాయకు అతీతుడు, తురీయుడు, పరమేశ్వరుడు
    - అతని (నారాయణుడు) నుండి స్థూల విరాట్ స్వరూపుడు జనించును. అతడు సర్వ కారణ మూల విరాట్ స్వరూపుడు అగును.
    - ఆ విరాట్టు అనంతమైన శిరములు, కన్నులు, చేతులు, పాదములు, చెవులు కలిగిన (పరమ) పురుషుడు. అతడు సర్వమూ ఆవరించి ఉండును.
    - ఆ విరాట్టు జ్ఞాన బల ఐశ్వర్య శక్తి తేజ స్వరూపుడు అయిఉన్నాడు. వివిధ విచిత్ర అనంత జగత్ ఆకార రూపుడై ఉన్నాడు.
    - అతడు సమస్త అవిద్య అండ వ్యాపకుడై ఉన్నాడు. ఇతని ఒక్కొక్క రోమకూపము నుండి అనంత కోటి బ్రహ్మాండముల స్థావరాలు జనించును.
    - ఆయా అన్ని బ్రహ్మాండముల యందు ఒక్కొక్క అండమందు ఒక్కొక్క నారాయణుడు జనించును.
    - ఒక్కొక్క అండ నారాయణుని నుండి హిరణ్యగర్భుడు, బ్రహ్మాండ విరాట్ స్వరూపము జనించును.
    - నారాయణుని నుండి అఖిల లోక సృష్టి చేయగల ప్రజాపతులు, ఏకాదశ రుద్రులు, అఖిల లోకాలు, ఇంద్రుడు, సర్వ దేవతలు, ద్వాదశ ఆదిత్యులు, సర్వ (అష్ట) వసువులు, సర్వ (సప్త) ఋషులు, అన్ని (పంచ) భూతములు, అన్ని ఛందస్సులు జనించును
    - కాలము, అఖిల కర్మ, మూర్తము మఱియు అమూర్తము కూడా నారాయణుడే
    - సర్వ కారణములకు మూలము, సకల కార్యములకు మూలము నారాయణుడు
    - ఆయా ద్వంద్వ విలక్షణములు (ధర్మ-అధర్మాలు, సుఖ-దుఃఖాలు, వేడి-చలి మొదలగు ద్వంద్వములు) నారాయణుడు.

- ఎవడు ఈ విధముగా తెలుసుకొనుచూ, సదా ఆ నారాయణుని ఉపాసించే ప్రయత్నశీలుడు, అతడే (ఆమే) నారాయణుడు అగును అని చెప్పుచున్నది ఈ ఉపనిషత్.

**<u>మూడవ అధ్యాయము</u> - బ్రహ్మమునందు మూల అవిద్యా ప్రలయ స్వరూప నిరూపణం**

- శిష్యుడు ఈ విధముగా అడిగెను - **ప్రపంచము యొక్క ఉత్పత్తి క్రమము ఏ విధంగా జరిగినది?** విశేషించి వివరించుము. దాని యొక్క తత్త్వమును తెలుసుకొనవలెనని కోరిక కలిగియున్నాను.

- ఈ విధంగా అనాదిగా కనబడుచున్న సర్వ ప్రపంచము నిత్యమా? అనిత్యమా? అనే సంశయము కలుగుచున్నది

- ప్రపంచము కూడా రెండు విధములు - 1) విద్యా ప్రపంచము 2) అవిద్యా ప్రపంచము - అని.

- విద్యా ప్రపంచమునకు నిత్యత్వము సిద్ధమే, (ఎట్లనగా) నిత్య ఆనంద చిత్ విలాసాత్మకత్వము చేత! మఱియు శుద్ధ బుద్ధ ముక్త సత్య ఆనంద స్వరూపము చేత!

- అవిద్యా ప్రపంచమునకు నిత్యత్వమా అనిత్యత్వమా అనునది ఎట్లనగా
    - ప్రవాహము (continuity) చేత నిత్యత్వము లక్షణమని కొందరు చెప్పుదురు
    - ఆది, ప్రలయములు వినబడుటచేత అనిత్యత్యము లక్షణమని ఇంకొందరు చెప్పుదురు
    - ఈ రెండు లక్షణములు కుదరవు, మరి అది ఎట్లనగా - అవిద్యా విలాసముచేత సర్వమూ కూడా సంకోచము (contraction) మఱియు వికాసము (expansion) కలిగిన మహామాయా విలాసాత్మకమే. In the current context, the Universe is explained as playful projection within the Absolute Consciousness by virtue of the concept of Maya.
    - అది ఎట్లు అనగా - బ్రహ్మము ఏకమే, అది అద్వితీయము. ఇక్కడ ఏదీ కొంచెమైనను నానా రకములుగా లేదు.
    - బ్రహ్మమునకు వ్యతిరిక్తమైనది సర్వమూ బాధితమే. అనగా ప్రపంచము బ్రహ్మమునకు వేరుగా ఉన్నది అని అనినచో బ్రహ్మము యొక్క ఏకత్వ అద్వితీయ లక్షణమునకు పొసగదు.
    - బ్రహ్మము సత్యం, జ్ఞానం, అనంతం.
    - సత్యమే (ఏది ఉన్నదో అదే) పర బ్రహ్మము.

- ఆ బ్రహ్మము నందు (చిత్) విలాస మూల అవిద్య ఉపసంహార (the act of withdrawing) క్రమము ఎట్టిదనగా
    - నాలుగు వేల యుగములు బ్రహ్మకు (హిరణ్యగర్భునకు) ఒక పగలు అగును. అదే కాల ప్రమాణము మరలా ఒక రాత్రి అగును
    - బ్రహ్మ మానము ప్రకారము ఒక్క (పగలు + రాత్రి) దినములో సత్య లోకము వరకు అన్ని లోకములకు ఉదయ స్థితి లయములు జరుగును
    - బ్రహ్మమానము ప్రకారము వంద సంవత్సరములు బ్రహ్మ యొక్క స్థితి కాలము. మరల వంద సంవత్సరములు అతనికి ప్రలయము.
    - స్థితి అంత్యమునందు అండ విరాట్ పురుషుని స్వ అంశమైన హిరణ్యగర్భుని యందు (ప్రపంచము) ప్రవేశించును
    - హిరణ్యగర్భునకు కారణమైన పరమాత్ముని, అనగా అండ పరిపాలకుడైన నారాయణుని చేరుకొనును
    - అప్పుడు జీవులు అందరూ ప్రకృతిలో లీనమగుదురు
    - ప్రలయమందు సర్వ శూన్యము అగును
    - అవిద్యా ప్రపంచము అండ పరిపాలకుడైన నారాయణుని రూపముగా విరాట్ పురుషునిలో ప్రలయము

అగును
    - విరాట్ పురుషుడు తను మాయ ఉపాధిచే ఎవరి అంశయో ఆ అవిద్యాండ ఆదినారాయణునిలో లీనమగును
    - అప్పుడు తన విలాసమైన (క్రీడవంటి) మూల అవిద్య మహా మాయా విశేషణ విశేషితమైన, పరమ సూక్ష్మ మూల కారణమైన **అవ్యక్తమును** చేరును
    - అవ్యక్తము బ్రహ్మమందు చేరును

- ఆ విధముగా మాయా ఉపాధికుడైన ఆదినారాయణుడు స్వస్వరూపమును పొందును

- సర్వ జీవులు స్వస్వరూపమును పొందుదురు

- స్ఫటికము జపా పుష్పము సన్నిధానములో ఎఱ్ఱగా కనిపించును, అది లేనప్పుడు శుద్ధ స్ఫటికముగా ఉండును. అట్లే (నిర్గుణమైన) బ్రహ్మమునకు కూడా (స్వకీయ) మాయా ఉపాధి వశముచే గుణములు, భేదములు కలిగినట్లు ప్రతీతి కలుగును. మాయా ఉపాధి విలీనమైనచో నిర్గుణ, అవయవ రహితముగా ప్రతీతి కలుగును అనునది ఉపనిషత్ వచనము.

**<u>నాలుగవ అధ్యాయము</u> - మహా మాయా అతీత, అఖండ, అద్వైత, పరమానంద లక్షణ, పరబ్రహ్మణ పరమతత్త్వ స్వరూప నిరూపణం**

- మాయా ఉపాధి విలీనమైన అవిద్యా పాదము నిర్విశేషం, నిర్మలం, శుద్ధ బోధ ఆనంద లక్షణ కైవల్యము అగును.

- బ్రహ్మమునందు కల్పించిన నాలుగు పాదములు నిర్విశేషం అగును. అనగా ఆ నాలుగు పాదములు కూడా సమము అగును.

- కల్పిత నాలుగు పాదముల అభేదముచేత బ్రహ్మము అఖండ లక్షణ, అనంత, పరిపూర్ణ, సత్ చిత్ ఆనంద స్వప్రకాశము అగును (అని సిద్ధాంతము).

- పాదచతుష్టయాత్మకం బ్రహ్మ. అందు ఒకటి అవిద్యా పాదము, మూడు పాదములు అమృతం అగును.

- (మరొక దృక్పథములో) బ్రహ్మము మూడు పాదములు (విలక్షణములు) కలది - **కైవల్యము, శాశ్వతము, పరము** - అనునవి.

- ఋషివాక్యం - ఆ మహత్తరమైన పురుషుని నేను తెలుసుకున్నాను. ఆదిత్య వర్ణముతో తమస్సుకు పరమై ఉన్నాడు. అతనిని తెలుకున్నవాడే విద్వాంసుడు, ఇక్కడ అమృతుడు (మృత్యువు దాటినవాడు) అగును. మోక్షమార్గముకు వేరొక దారి లేదు.

- తమస్సు శబ్దముచే అవిద్య చెప్పబడినది. (బ్రహ్మము యొక్క క్రింది) అవిద్యా పాదమే విశ్వ భూతములన్నీ! దానితో విశ్వమంతయూ ఆక్రమించి ఉండును. అతడు అశనము (రయము) మఱియు అనశనము (ప్రాణము) రూపమున ప్రకటితమై ఉండును.

- (బ్రహ్మము యొక్క పైన) మూడు పాదములు దివ్యాకాశమునందు అమృతమై ఉన్నవి. **విద్య, ఆనంద, తురీయ** అని చెప్పబడు మూడు పాదములు అమృతమై ఉన్నవి. ఆ మూడు పాదముల పైన ఊర్ధ్వముగా పురుషుడు ఉండును.

- ఆత్మా రాముడైన ఆది నారాయణుని యొక్క ఉన్మేష నిమేషముల స్వరూపము
    - పరాక్ (బాహ్య) దృష్టిచే స్వస్వరూప చింతనమే ఉన్మేషము (కనురెప్ప తెరవటం వంటిది).
    - ప్రత్యక్ (అంతర) దృష్టిచే స్వస్వరూప చింతనమే నిమేషము (కనురెప్ప మూయటం వంటిది).
    - అవిద్యా స్థితి ఉన్మేష కాలమందు ఉండును. నిమేష కాలమందు దానికి ప్రలయము జరుగును.
    - ఉన్మేష కాలమందు కార్య, కారణ, ఉపాధి భేదములచేత జీవ ఈశ్వర భేదము కూడా కనిపించును.
    - కార్య ఉపాధి కలిగినవాడు ఈ జీవుడు, కారణ ఉపాధి కలిగినవాడు ఈశ్వరుడు.
    - కారణము (Cause) ఈశ్వరుడు, కార్యము (Effect) జీవుడు (మఱియు జగత్).
    - NOTE: కనుక అన్ని కారణములకు మూల కారణము ఈశ్వరుడే! మనం పొందే మంచి చెడు అనుభవాలకు ఇతర జీవులు కారణము అనుకున్నచో బంధము కలుగును, అట్లు కాక ఈశ్వరుడే కారణము అనే భావ జాలము ముక్తికి సోపానమగును.
    - NOTE: జీవుడు & ఈశ్వరుడు రెండూ నేనే. కాలము (Time), దేశము (Space), కర్మ (Causation) చేత నేను పరిమితుడను అని అనుకున్నప్పుడు నన్ను జీవుడు అంటారు; వాటి చేత నేను పరిమితుడను కాను అని convince అయినప్పుడు నన్ను ఈశ్వరుడు అంటారు.

- మహామాయా విలాసము
    - ఈశ్వరుని మహామాయ ఆయన అజ్ఞానుసారము వర్తించును, ఆయన సంకల్పమును అనుసరించును
    - (ఆ మహామాయ) మహావిష్ణువుకు క్రీడా (లీలా) శరీర రూపిణి
    - బ్రహ్మాదులకు కూడా అగోచరము
    - ఎవరు విష్ణువునే భజించుదురో వారే ఆ మహామాయను తరింతురు, ఇతరులు ఏ విధమైన వివిధ ఉపాయముల చేత కూడా దాటలేరు
    - అవిద్యా కార్యములు అంతఃకరణములకు అతీతముగా (by transcending) కాలమును అనుసరించి జనించును
    - బ్రహ్మ చైతన్యము వాటియందు (అవిద్యా కార్యములందు) ప్రతిబింబితం అగును. ప్రతిబింబములే జీవులు అని చెప్పబడును.
    - బుద్ధి, ఉపాధి చేత నానాత్వమే కాని వేరు భేదము లేదు
    - అవిద్యమాన నిస్సారమైన (worthless and insignificant) విషయ సుఖములే ఆశయముగా ఈ అసార సంసార చక్రములో సర్వ జీవులు తిరుగుచుందురు
- సర్వ పరిపూర్ణుడైన నారాయణుడే స్వకీయ హేలతో స్వేచ్ఛగా ఉన్మేష నిమేషములచే ఎల్లప్పుడూ క్రీడించును

**<u>ఐదవ అధ్యాయము</u> - సంసార తరుణ ఉపాయ కథన ద్వారా పరమ మోక్ష మార్గ స్వరూప నిరూపణం**

- వర్షా కాల ప్రారంభమునందు ఏ విధముగా కప్పలు మొదలైనవి ఉద్భవించునో ఆ విధముగా పూర్తిగా నశించిన అవిద్య ఆదినారాయణుని ఉన్మేష (కనురెప్పలు తెఱచుట) కాలములో మరలా ఉదయించుట జరుగును.

- జన్మ జన్మ దుష్కర్మ వాసనా బలము చేత దృఢతరమైన దేహాత్మ (దేహమే నేను) భ్రమ కలుగును, దేహ ఆత్మ వివేకము కలుగదు.

- వాసనా బలము చేత సంసారమునందే ప్రవృత్తి కలుగుచున్నది, దాని నివృత్తికి ఉపాయము తోచుటలేదు.

- తత్ (బ్రహ్మము) యొక్క స్వరూప జ్ఞాన అభావము వలన, బంధము ఎట్టిది? మోక్షము ఎట్టిది? అను విచార అభావము వలన, అజ్ఞాన ప్రాబల్యము వలన, భక్తి జ్ఞాన వైరాగ్య అభావము వలన బ్రహ్మసుఖము పొందవలెనను ప్రవృత్తి కలుగదు.

- **అసత్ సంసారము నుండి తరించు ఉపాయము ఎట్లు అనగా -**
    - సత్కర్మ వలన సత్పురుషుల సాంగత్యము కలుగును
    - దాని వలన విధి నిషేధముల వివేకము కలుగును
    - దానితో సదాచార ప్రవృత్తి కలుగును
    - సదాచారము వలన అఖిల పాప క్షయము కలుగును
    - దాని వలన అంతఃకరణము అతి విమలము అగును
    - అందుచే సద్గురు కటాక్షమును అంతఃకరణము కోరుకొనును
    - అప్పుడు భగవంతుని కథాశ్రవణ ధ్యానాదుల యందు శ్రద్ధ కలుగును
    - దానిచేత హృదయ స్థితమై అనాదిగా ఉన్న దుర్వాసనా గ్రంథి (psychological block) వినాశము అగును
    - సద్గురు కటాక్ష లేశ విశేషముచే అచిర కాలములోనే తత్త్వ జ్ఞానము కలుగును
    - గురువు ఉపదేశము లేకుండా శతకోటి కల్పములకు కూడా తత్త్వజ్ఞానము కలుగదు
    - సర్వ సిద్ధులు సిద్ధించును, సర్వ బంధములు బాగుగా నశించును
    - శ్రేయస్సులు మఱియు విఘ్నములు సర్వము (వాటి పట్ల ఆసక్తి) ప్రలయము చెందును
    - అప్పుడు హృదయ స్థితములైన సర్వ కామములు వినాశమగును
    - పరమాత్మ దర్శన భావము ప్రకటితమగును
    - అప్పుడు దృఢతరమైన వైష్ణవీ భక్తి జనించును
    - అంతట వైరాగ్యము కలిగి బుద్ధిలో విజ్ఞాన ఆవిర్భావమగును
    - అభ్యాసము వలన ఆ జ్ఞానము క్రమేణా పరిపక్వమగును
    - పక్వమైన విజ్ఞానము వలన జీవన్ముక్తి కలుగును
    - అప్పుడు శుభ అశుభ కర్మలు అన్నీ వాసనలతో సహా నశించును
    - సర్వ జగములు నారాయణమయములుగా భాసించును
    - నారాయణునికి వ్యతిరిక్తము కొంచెమైనా లేదు అని గ్రహించి ఉపాసకుడు సర్వత్రా విహరించును
- ఈ మహాపురుషునకు ఎప్పుడు దేహత్యాగ ఇచ్ఛ కలుగునో అప్పుడు వైకుంఠ వాసులు అందరూ వచ్చెదరు

- భగవంతుని ధ్యాన పూర్వకముగా హృదయ కమలము యందు వ్యవస్థితమైన ఆత్మను తన అంతరాత్మను బాగుగా చింతించుచూ హంస మంత్రమును (సోzహం) ఉచ్చరించుచూ, బాగుగా మనస్సును నిరోధించి, మఱియు దేహములో పైకి చరించు వాయువుతో సహా ఓంకారముతో ప్రణవార్థమును అనుసంధానము చేయుచూ, నెమ్మది నెమ్మదిగా బ్రహ్మ రంధ్రము నుండి (ప్రాణశక్తి) బయటకు వెడలి ప్రాకృతమైన పూర్వ దేహమును త్యజించి మంత్రమయ, శుద్ధబ్రహ్మ తేజోమయ, నిరతిశయ, ఆనందమయ మహావిష్ణు సారూప్య విగ్రహం పరిగ్రహించును

- సూర్యమండల అంతర్గతముగా నిరతిశయ ఆనందమయ అమర (కాంతి) నదీ ప్రవాహమును ఆకర్షించి, భావనచే అక్కడ స్నానము చేసి, ఆత్మపూజను చేయవలెను

- తాను సాక్షాత్తు నారాయణుడే అయి తరువాత గురు నమస్కార పూర్వకముగా ప్రణవ గరుడుని ధ్యానించి విష్వక్సేన పరిపాలితుడై వైకుంఠ సమూహముతో పరివేష్టితుడై, ఆకాశ మార్గమున ప్రవేశించి, సత్య లోకము ప్రవేశించి, బ్రహ్మను పూజించును

- ఉపాసకుడు శైవుని ఈశాన కైవల్యము పొంది, మహర్షి మండలములను అతిక్రమించి, సూర్య చంద్ర మండలములను భేదించి, ధృవ మండలము దాటి, శింశుమార (ప్రజాపతి) చక్రమును భేదించి వైకుంఠమును చేరును

- ఇంకా పైకి వెళ్ళి విరాజ నదిలో మునిగి అక్కడ సూక్ష్మ శరీరమును వదిలివేసి, కేవల మంత్రమయ దివ్య తేజోమయ నిరతిశయ ఆనందమయ మహావిష్ణు స్వరూపము వంటి విగ్రహము (ఆకారము) పరిగ్రహించును

- ఇంకా పైకి పైకి వెళ్ళి తేజోమయ చిన్మయ ఆనంద పరిపాలకుడైన ఆదినారాయణుని ధ్యానించి, ఆయన అనుజ్ఞతో ఇంకా పైకి పైకి వెళ్ళి పంచ వైకుంఠములు అతీతముగా అష్ట విరాట్ కైవల్యం పొంది, ఆ విరాట్టుని బాగుగా ఆరాధించి ఉపాసకుడు పరమానందం పొందును.

**<u>ఆరవ అధ్యాయము</u> - పరమ మోక్ష మార్గ స్వరూప నిరూపణం**

- బ్రహ్మాండములో నేను ఒక చిన్న విభాగము అను భావన నుండి నాలోనే అండ పిండ బ్రహ్మాండములు ఉన్నాయి అనే బ్రహ్మ భావములో ఉపాసకుడు రమిస్తున్నాడు
- సావరణమైన (తన బుద్ధి ఇరుక్కుని ఉన్న) బ్రహ్మాండమును భేదించి (ప్రజ్ఞతో దాటి), అంతటా పరికించి బ్రహ్మాండ స్వరూపమును నిరీక్షించి, పరమార్థమున దాని స్వరూపమును బ్రహ్మజ్ఞానముచే తెలుసుకొనును
- బ్రహ్మాండము కోడి గ్రుడ్డు ఆకారమున మహత్తర సమష్టి ఆకారమున ఉండును
- బ్రహ్మాండము పంచ మహాభూతములచే ఆవృతమైనది, మహత్తర అహంకృతి (అహంకారము) మఱియు తమస్సు అనే మూల ప్రకృతి చేత పరివేష్టింపబడినది
- ఈ బ్రహ్మాండము నారాయణునికి ఆడుకునే బంతి వంటిది
- ఈ బ్రహ్మాండము పైన మఱియు చుట్టూ ఇటువంటి అనంత కోటి బ్రహ్మాండములు ప్రకాశించుచున్నవి
- మహా జలాశయములో ఉండే చేపలు, బుడగల అనంత సంఘముల వలె బ్రహ్మాండములు మహానారాయణునిలో భ్రమించుచున్నవి
- సమస్త బ్రహ్మాండ అంతర బాహ్య ప్రపంచ రహస్యము బ్రహ్మజ్ఞానముచే తెలుసుకొని, సమస్త బ్రహ్మాండ జాలమును ఉల్లంఘించి, అనంత మహామాయా శక్తి సమష్టి ఆకారుడై, మూల ప్రకృతికి జననియైన అవిద్యా లక్ష్మిని ధ్యానించి, సమస్త బ్రహ్మాండ సమష్టికి జననియైన వైష్ణవి మహామాయకు (హృదయములోనే) నమస్కారము చేసి, ఆమె అనుజ్ఞ తీసుకొని, పైకి పైకి వెళ్ళి, మహావిరాట్ పదము పొందును
- మహావిరాట్ స్వరూపము ఎటువంటిది అనగా సమస్త అవిద్యా పాద స్వరూపము విరాట్టు, విశ్వమంత కన్నులు కలిగినది, విశ్వమంత చెవులు కలిగినది, విశ్వమంత హస్తములు కలిగినది, విశ్వమంత పాదములు కలిగినది, మనస్సు వాక్కులకు అగోచరము
- ఆ విరాట్టుని అనుగ్రహము పొంది మఱియు ఇంకా పైకి పైకి వెళ్ళి, వైష్ణవి మహా యోగమాయ పదమును పొందును. (ఆ పరబ్రహ్మమునకు) సమస్త స్వరూప విరోధ కారిణియైన, అపరిచ్ఛిన్న తిరస్కరణి ఆకారమైన (ఏకత్వమునకు వ్యతిరిక్తమైన లక్షణములు ప్రకటించు) వైష్ణవి మహా యోగమాయ రూపము దాటి, ఇంకా పైకి వెళ్ళి, అవిద్యా పాద వైకుంఠము ఉపాసకుడు చేరును
- సావరణమైన (hidden) అవిద్యాండమును భేదించి, అవిద్యా పాదము ఉల్లంఘించి, విద్య అవిద్యల సంధిలో భాసించుచున్న విష్వక్సేన వైకుంఠపురమును పొందును
- భగవత్ అనంత విభూతి విధి నిషేధ పరిపాలకుడు, సర్వ ప్రవృత్తి సర్వ హేతు నిమిత్తకుడు, అఖిల అపవర్గ (దేహాత్మ భావన నుండి విడుదల చేయు) పరిపాలకుడు, అమిత విక్రముడు, ఇటువంటి విష్వక్సేనుని ధ్యానించి విద్యామయ అనంత సముద్రములను పొందును

- అవి దాటి మంత్రమయ శరీరమును వదలిపెట్టి, విద్యానందమయ అమృత దివ్య శరీరమును పరిగ్రహించి నారాయణ సారూప్యమును పొందును

- అమోఘమైన తన మంద కటాక్షముచే మూల అవిద్యా ప్రలయము చేయు అద్వితీయము, ఏకము, అనంత మోక్ష సామ్రాజ్య లక్ష్మిని ధ్యానించి శ్రీ తులసీ వైకుంఠ పురము పొందును

- సర్వ పరిపూర్ణుడైన మహావిష్ణువు యొక్క సర్వాంగములయందు విహరించు నిరతిశయ సౌందర్య లావణ్యా అధిదేవతను శ్రీసఖి తులసి లక్ష్మిని ధ్యానించి బోధానంద వనము చేరును. బోధానంద వనము మధ్యలో శుద్ధ బోధ ఆనంద వైకుంఠము కలదు

- తన స్వరూపముతో అవస్థితుడైన ఉపాసకుని అవలోకించి ఆదినారాయణుడు తన సింహాసనమునందు ఉపాసకుని సంస్థాపించి - నీవు బ్రహ్మము, నేను బ్రహ్మము, ఇరువురికి భేదము లేదు, నీవే నేను, నేనే నీవు - అని చెప్పి ఆదినారాయణుడు అంతర్ధానమయ్యెను.

**<u>ఏడవ అధ్యాయము</u> - పరమ మోక్ష స్వరూప నిరూపణ ద్వారా త్రిపాద్విభూతి పరమ వైకుంఠ మహానారాయణ యంత్ర స్వరూప నిరూపణం**

- అప్పుడు ఉపాసకుడు సర్వత్రా అవస్థితులైన బ్రహ్మానందమయములగు అనంత వైకుంఠములను అవలోకించి నిరతిశయ ఆనంద సాగరుడు అగును.

- అక్కడ సుదర్శన వైకుంఠపురం ప్రకాశించును, దాని మధ్యలో సుదర్శన మహాచక్రం ఉన్నది. ఆ సుదర్శన మహాచక్రం - చేసిన దుష్ట కర్మల నుండి తరింపజేసి, పాపము అను శత్రువును దాటింపజేయును.

- దాని యొక్క నాభి మండల సంస్థానమున ఉపలక్ష్యముగా (to be understood by inference) నిరతిశయ ఆనంద దివ్యతేజోరాశి ఉన్నది. దాని మధ్య సంస్థానమున ఒకేసారి ఉదయించిన అనంత కోటి రవి ప్రకాశము గల సుదర్శన పురుషుడు విరాజిల్లును, సుదర్శన పురుషుడే మహావిష్ణువు.

- అనంత నిరతిశయ ఆనంద సముద్రములను దాటి ఉపాసకుడు క్రమేణా అద్వైత సంస్థానమును పొందును.

- అద్వైత స్థానము పరమ చిత్ విలాస సమష్టి ఆకారము, అక్షరము, అనిర్దేశ్యము, కూటస్థము, అచలము, ధ్రువము, దిక్కులు దేశము కాలము లేనిది, అంతరమున మఱియు బాహ్యమున తోచుచున్నదంతా వ్యాపించి పరిపూర్ణమై ఉన్నది.

- దాని మధ్యలో అమిత ఆనంద చిత్ రూప అచలముగా సంస్థాపితమై ఉన్నది త్రిపాద్విభూతి వైకుంఠ స్థానం. అదే పరమ కైవల్యము, అదే అనంత ఉపనిషత్తులచే శోధింపబడుచున్నది.

- పరమ వైకుంఠ నారాయణ యంత్రం, దాని నిర్మాణము ఈ ఉపనిషత్తులో వర్ణించబడినది. యంత్రము చిన్మయానందము, వాక్కునకు అగోచరము, అనంత తేజోరాశి అంతర్గతము, తురీయము, తురీయాతీతము, నాదబిందు కళాది ఆత్మస్వరూపము. భౌతికంగా నిర్మించుకున్న యంత్ర సూచకముగా అనిర్దేశితమైన, అద్వైత పరమానంద లక్షణ ఆదినారాయణుని ధ్యానించవలెను.

## <u>ఎనిమిదవ అధ్యాయము</u> - పరమ సాయుజ్య ముక్తి స్వరూప నిరూపణం

- బ్రహ్మదేవుని ప్రశ్న - భగవాన్! మహానారాయణా! శుద్ధ అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మవైన నీకు ఏ విధముగా విరుద్ధమైన (సాకారమైన) వైకుంఠ ప్రాసాద ప్రాకార విమానాది అనంత వస్తు భేదములు కలుగుచున్నవి?

- విష్ణువు - ఏ విధముగా శుద్ధ సువర్ణమునకు కటకము (కంకణం), మకుటము (కిరీటము), అంగద (భుజకీర్తులు) మొదలగు వాటితో భేదమున్నదో, అదే విధముగా అద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మమైన నాకు సర్వ ద్వైతము అభివ్యక్తమే (manifestation by virtue of attribution for value addition) అగుచున్నది. సర్వము నా స్వరూపమే. నాకు వ్యతిరిక్తము అణుమాత్రమూ లేదు.

- ఒక్క అవిద్యా పాదమందే అనంత కోటి బ్రహ్మాండములు ఇమిడి ఉన్నవి. (బ్రహ్మము నందు చెప్పబడిన మిగిలిన) పాద త్రయము (విద్య, ఆనంద, తురీయ పాదములు) పరమ మోక్షము, పరమ వైకుంఠము, పరమ కైవల్యము.

- "అహం బ్రహ్మ" అనే భావనతో సత్ చిత్ ఆనంద ఆత్మ ఉపాసకుడు సర్వ పరిపూర్ణ అద్వైత పరమానంద పరబ్రహ్మమైన నారాయణుని యందు సత్ చిత్ ఆనంద ఆత్మకుడను నేను, జన్మలేనివాడను నేను, పరిపూర్ణుడను నేను అని ప్రవేశించును. పిమ్మట ఉపాసకుడు నిస్తరంగ, అద్వైత, అపార, నిరతిశయ, సత్ చిత్ ఆనంద సముద్రుడు అగును.

- కరచరణములు (కాళ్లు చేతులు) మొదలగునవి కలిగిన మూర్తి, విశిష్ట మండలములు మొదలగునవి (ఉపాసన కొఱకు) ఆలంబనము (support) చేసినచో అది సాలంబ యోగము.

- సర్వకామాది అంతఃకరణ వృత్తులకు సాక్షిగా ఆలంబన శూన్యముగా (without support) "తత్" భావనము చేయుట నిరాలంబ యోగమ. అమానత్వము (గర్వము లేకుండుట) మొదలగు లక్షణ ఉపలక్షణములు ఏ పురుషునకు ఉన్నవో అతడే నిరాలంబ యోగమునకు అధికారి.

- చతుర్ముఖుడైన బ్రహ్మదేవుడు మొదలైన వారెవరికైనా కూడా విష్ణుభక్తి లేకుండా కోటి కల్పములకైనా మోక్షము లభించదు. కారణము లేనిదే కార్యము కలుగదు అనునట్లు భక్తి లేనిదే బ్రహ్మజ్ఞానము కూడా ఎన్నటికీ కలుగదు.

- దేవదర్శి అని చెప్పబడు అథర్వ (వేద) శాఖలో గురు ఉపదేశం ద్వారా ఈ ఉపనిషత్ వ్యాఖ్యానము శ్రద్ధగా విని, సమస్త పరమతత్త్వ రహస్యమును బాగుగా అర్థము చేసుకొని, గురు అనుజ్ఞచేత క్రమేణా భక్తి నిష్ఠుడై, భక్తి అతిశయముచే పూర్ణ జ్ఞానము పొంది, దాని వలన అనాయాసముగా శిష్యుడు సాక్షాత్ నారాయణుడు అయ్యెను.

---

**త్రిపాద్విభూతి మహానారాయణ ఉపనిషత్ సమాప్తము**

అథర్వణ వేదాంతర్గత

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

# 29 రామ రహస్య ఉపనిషత్

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

## శ్లోక తాత్పర్య పుష్పమ్

**విషయ సూచిక :**


ఉపనిషత్ పరిచయ శ్లోకము
రామ తత్వమును ఉపదేశించిన ఉపనిషత్తులు
ఒకటవ అధ్యాయము - రామ తత్త్వము

- 1.1 ఋషులు హనుమంతుని దర్శించుట
- 1.2 సర్వమునకు మూల తత్త్వము ఏది?
- 1.3 రాముడే సర్వమునకు మూల తత్త్వము
- 1.4 రామ తత్త్వమునకు అంగములు
- 1.5 ప్రణవమునకు, రామమంత్రమునకు అధికారము (అర్హత)
- 1.6 రామ నామ మహిమ

రెండవ అధ్యాయము - రాముని మంత్ర సముదాయము

- 2.1 రాముని మంత్రములు ఏవి? అను ప్రశ్న
- 2.2 ఏకాక్షర రామ మంత్రము
- 2.3 ఏకాక్షర రామ మంత్రమునకు అంగములు
- 2.4 ఏకాక్షర రామ మంత్రమునకు ధ్యానము
- 2.5 రెండు అక్షరముల రామ మంత్రము
- 2.6 మూడు అక్షరముల రామ మంత్రములు
- 2.7 నాలుగు అక్షరముల రామ మంత్రములు
- 2.8 ఐదు అక్షరముల రామ మంత్రము
- 2.9 రెండు, మూడు, నాలుగు, ఐదు అక్షరముల రామ మంత్రములతో చేయవలసిన ధ్యానము
- 2.10 ఆరు అక్షరముల రామ మంత్రములు
- 2.11 స్వాహా, హుంఫట్, నమః అంత్యాక్షరముల రామ మంత్రములు
- 2.12 షడక్షర మఱియు స్వాహా, హుంఫట్, నమః అంత్యాక్షర రామ మంత్రములకు ధ్యానము
- 2.13 ఏడు అక్షరముల రామ మంత్రములు
- 2.14 ఎనిమిది అక్షరముల రామ మంత్రములు
- 2.15 శివో మా రామ ధ్యానము
- 2.16 అష్టాక్షర రామ మంత్ర మహత్యము

- 2.17 తొమ్మిది అక్షరముల రామ మంత్రములు
- 2.18 పది అక్షరముల రామ మంత్రము
- 2.19 రామ ధ్యానము
- 2.20 పది అక్షరముల మరో రామ మంత్రము
- 2.21 పదకొండు అక్షరముల రామ మంత్రములు
- 2.22 పన్నెండు అక్షరముల రామ మంత్రములు
- 2.23 పదమూడు అక్షరముల రామ మంత్రము
- 2.24 పద్నాలుగు అక్షరాల రామ మంత్రములు
- 2.25 పదిహేను అక్షరాల రామ మంత్రము
- 2.26 పదహారు అక్షరాల రామ మంత్రము
- 2.27 పదిహేడు అక్షరాల రామ మంత్రములు
- 2.28 పద్దెనిమిది అక్షరాల రామ మంత్రము
- 2.29 పంతొమ్మిది అక్షరాల రామ మంత్రములు
- 2.30 ఇరవై అక్షరాల రామ మంత్రము
- 2.31 ఇరవై ఒకటి అక్షరాల రామ మంత్రము
- 2.32 ఇరవై రెండు అక్షరాల రామ మంత్రము
- 2.33 ఇరవై మూడు అక్షరాల రామ మంత్రము
- 2.34 వీర రాముని ధ్యానము
- 2.35 ఇరవై నాలుగు అక్షరాల రామ మంత్రము
- 2.36 ఇరవై ఐదు అక్షరాల రామ మంత్రము
- 2.37 ఇరవై ఆరు అక్షరాల రామ మంత్రము
- 2.38 ఇరవై ఏడు అక్షరాల రామ మంత్రము
- 2.39 ఇరవై ఎనిమిది అక్షరాల రామ మంత్రము
- 2.40 ఇరవై తొమ్మిది అక్షరాల రామ మంత్రము
- 2.41 ముప్పది అక్షరాల రామ మంత్రము
- 2.42 ముప్పది ఒకటి అక్షరాల రామ మంత్రము
- 2.43 ముప్పది రెండు అక్షరాల రామ మంత్రము
- 2.44 రామ ధ్యానము
- 2.45 రామ గాయత్రీ మంత్రము
- 2.46 బీజాద్య రామ గాయత్రీ మంత్రము
- 2.47 నలుబది ఏడు అక్షరాల రామ మంత్రము
- 2.48 సీతా షడక్షర మంత్రము
- 2.49 లక్ష్మణ సప్తాక్షర మంత్రము
- 2.50 భరత సప్తాక్షర మంత్రము
- 2.51 శత్రుఘ్న సప్తాక్షర మంత్రము
- 2.52 హనుమ సప్తాక్షర మంత్రము

మూడవ అధ్యాయము - రామ యంత్రము, పూజాపీఠము
- 3.1 పూజాపీఠము గురించి హనుమంతుని పరిప్రశ్నించుట
- 3.2 యంత్రములోని షట్కోణము

- 3.3 యంత్రములోని అష్టదళ పద్మము
- 3.4 యంత్రములోని ద్వాదశదళ పద్మము
- 3.5 యంత్రములోని షోడశదళ పద్మము
- 3.6 యంత్రములోని ద్వాత్రింశత్ దళ పద్మము
- 3.7 యంత్రములోని ప్రతిష్ఠలు
- 3.8 ఇతర రామ మంత్ర పూజాపీఠములు

నాలుగవ అధ్యాయము - రామ మంత్ర జపముకు ఏర్పాటు విధి

- 4.1 శ్రీరామ మంత్రముల పురశ్చరణ, అనగా ఏర్పాటు విధి విధానములు

ఐదవ అధ్యాయము - రామ మంత్రార్థము, ఫలశృతి

- 5.1 శ్రీరామ మంత్రార్థము
- 5.2 వేదాంత మహావాక్య సమానము
- 5.3 ఫలశృతి


# ఉపనిషత్ పరిచయ శ్లోకము

| | |
|---|---|
| కైవల్య శ్రీ స్వరూపేణ రాజమానం మహః అవ్యయం | మోక్ష సంపద స్వరూపముచే ప్రకాశవంతమైనది, మహత్తరమైనది, అవ్యయమైనది, |
| ప్రతియోగి వినిర్ముక్తం శ్రీరామపదం ఆశ్రయే | ఆధారభూతమైనది, బంధవిముక్తముచేయు శ్రీరామపదమును ఆశ్రయించెదను. |

# రామ తత్వమును ఉపదేశించిన ఉపనిషత్తులు

| | |
|---|---|
| రహస్యం రామతపనం వాసుదేవం చ ముద్గలం \|<br>శాండిల్యం పైంగలం భిక్షు మహః శారీరకం శిఖా ‖ | రామ రహస్య ఉపనిషత్, రామ తాపిని ఉపనిషత్, వాసుదేవ ఉపనిషత్, ముద్గల ఉపనిషత్, శాండిల్య ఉపనిషత్, పైంగల ఉపనిషత్, భిక్షుక ఉపనిషత్, మహోపనిషత్, శారీరక ఉపనిషత్, యోగశిఖ ఉపనిషత్.<br>ఇవి రామ తత్వమును ఉపదేశించిన ఉపనిషత్తులు. |

# ఒకటవ అధ్యాయము - రామ తత్త్వము

### 1.1 ఋషులు హనుమంతుని దర్శించుట

| | |
|---|---|
| ఓం సనక ఆద్యా యోగివర్యా అన్యే చ ఋషయః తథా | సనకుడు మొదలైన యోగివర్యులు మఱియు ఇతర ఋషులు<br>[సనకుడు, సనందుడు, సనాతనుడు, సనత్కుమారుడు - వీరు బ్రహ్మమానస పుత్రులు అని ప్రతీతి] |
| ప్రహ్లాద ఆద్యా విష్ణుభక్తా హనూమంతం అథా బ్రువన్ | ప్రహ్లాదుడు మొదలైన విష్ణుభక్తులు హనుమంతునితో ఈ విధముగా చెప్పిరి. |

### 1.2 సర్వమునకు మూల తత్త్వము ఏది?

| | |
|---|---|
| వాయుపుత్ర మహాబాహో కిం తత్త్వం బ్రహ్మవాదినాం, | ఓ వాయుపుత్రుడా, మహాబాహూ! బ్రహ్మవాదులకు ఏది తత్త్వము (the Ultimate Essence)? |
| పురాణేషు అష్టాదశసు, స్మృతిషు అష్టాదశసు అపి, చతుర్వేదేషు, శాస్త్రేషు, విద్యాసు ఆధ్యాత్మికే అపి చ | పద్దెనిమిది పురాణములందు మఱియు పద్దెనిమిది స్మృతులందు, నాలుగు వేదములందు, శాస్త్రములందు మఱియు ఆధ్యాత్మిక విద్యలందు కూడా, |
| సర్వేషు విద్యాదానేషు, విఘ్న సూర్య ఈశ శక్తిషు, | అన్ని విద్యాదానములందు, విఘ్న సూర్య ఈశ శక్తులందు (అయా వైదిక మతముల యందు), |
| ఏతేషు మధ్యే కిం తత్త్వం, కథయ త్వం మహాబల | వీటి అన్నిటియందు మూలతత్త్వము ఏది? ఓ మహాబలా! మాకు వివరించి చెప్పుము. |

### 1.3 రాముడే సర్వమునకు మూల తత్త్వము

| | |
|---|---|
| హనుమాన్ హ ఉవాచ - | హనుమంతుడు అప్పుడు ఈ విధంగా చెప్పెను - |
| భో యోగీంద్రాః చ ఋషయో విష్ణుభక్తాః తథా ఏవ చ, | ఓ యోగీంద్రులారా, మఱియు ఋషులారా, మఱియు అటులనే విష్ణుభక్తులారా! |
| శృణుధ్వం మామకీం వాచం భవబంధవినాశినీం, | భవబంధవినాశము చేయగల నా ఈ వచనములు శ్రద్ధతో వినండి, |
| ఏతేషు చ ఏవ సర్వేషు తత్త్వం చ బ్రహ్మతారకం, | (మీరు పేరుకొన్న) అన్నిటియందు తత్త్వం మఱియు బ్రహ్మతారకము (ఏదనగా) |

| | |
|---|---|
| రామ ఏవ పరం బ్రహ్మ, రామ ఏవ పరం తపః, రామ ఏవ పరం తత్త్వగ్ం, | రాముడే పరబ్రహ్మ, రాముడే పరంతపము, రాముడే పరతత్త్వము, |
| శ్రీరామో బ్రహ్మ తారకం. | శ్రీరాముడే తారకబ్రహ్మము. |

**1.4 రామ తత్త్వమునకు అంగములు**

| | |
|---|---|
| వాయుపుత్రేణ ఉక్తాః తే యోగీంద్రా ఋషయో విష్ణుభక్తాః | వాయుపుత్రునిచే చెప్పగా ఆ యోగీంద్రులు, ఋషులు, విష్ణుభక్తులు |
| హనుమంతం పప్రచ్ఛుః, రామస్య అంగాని నో బ్రూహి - ఇతి. | హనుమంతుని ఈ విధంగా పరిప్రశ్నించిరి - రాముని యొక్క (తత్త్వ) అంగములు మాకు తెలుపుము. |
| హనుమాన్ హ ఉవాచ - | హనుమంతుడు అప్పుడు ఈ విధంగా చెప్పెను - |
| వాయుపుత్రం, విఘ్నేశం, వాణీం, దుర్గాం, క్షేత్రపాలకం, సూర్యం, చంద్రం, నారాయణం, నరసింహం, వాయుదేవం, వారాహం తత్ సర్వాన్ సమాత్రాన్ | వాయుపుత్రుడు (హనుమంతుడు), విఘ్నేశ్వరుడు, సరస్వతి, దుర్గ, క్షేత్రపాలకుడు (శివుడు), సూర్యుడు, చంద్రుడు, నారాయణుడు, నరసింహుడు, వాయుదేవుడు, వరాహమూర్తి - వీరందరని మాత్రా సహితముగా<br><br>[ మాత్రా సహిత దేవతా మంత్రములకు కొన్ని ఉదాహరణములు -<br>ఓం హూం హనుమంతే రుద్రాత్మకాయే హూం ఫట్ స్వాహా<br>ఓం గం గం గ్లౌం గణపతయే నమః<br>ఓం ఐం క్లీం సౌం సరస్వత్యై నమః<br>ఓం దుం దుర్గాయై నమః<br>ఓం హం, హ్రౌం, హ్రీం శివాయ నమః<br>ఓం హ్రాం హ్రీం హ్రౌం సః సూర్యాయ నమః<br>ఓం సోం చంద్రాయ నమః<br>ఓం నమో నారాయణాయ నమః<br>ఓం క్ష్రౌం నారసింహాయ నమః<br>ఓం యం వాయుదేవాయ నమః<br>ఓం శ్రీ వరాహాయ ధరణీ ఉద్ధరణాయ నమః ] |
| సీతాం, లక్ష్మణగ్ం, శత్రుఘ్నం, భరతం, విభీషణగ్ం, సుగ్రీవం, అంగదం, జాంబవంతం, ప్రణవం | (మఱియు) సీత, లక్ష్మణుడు, శత్రుఘ్నుడు, భరతుడు, విభీషణుడు, సుగ్రీవుడు, అంగదుడు, జాంబవంతుడు, ఓంకార ప్రణవ మంత్రము - |
| ఏతాని రామస్య అంగాని జానీథాః, | వీరందరినీ రాముని యొక్క (తత్త్వ) అంగములుగా మీరు తెలుసుకొనవలెను, |

| | |
|---|---|
| తాని అంగాని వినా రామో విఘ్నకరో భవతి. | ఆయా అంగములు లేకుండా రాముని వాచకము విఘ్నములు కలుగచేయును.<br><br>[అనగా రాముడు అను మాట కేవలము ఒక నామవాచకము కాదు. రామ శబ్దము ఆయా అంగములతో సహా అర్థము చేసుకున్నప్పుడు అది పరబ్రహ్మ ఉపాసన అగును.] |

**1.5 ప్రణవమునకు, రామమంత్రమునకు అధికారము (అర్హత)**

| | |
|---|---|
| పునః వాయుపుత్రేణ ఉక్తాః తే హనుమంతం పప్రచ్ఛుః - | వాయుపుత్రునిచే చెప్పబడినవారై మరల వారందరూ హనుమంతుని వినయముగా ఇట్లు ప్రశ్నించిరి - |
| ఆంజనేయ మహాబల విప్రాణాం గృహస్థానాం ప్రణవాధికారః కథం స్యాత్ ఇతి. | ఓ ఆంజనేయా! మహాబలా! బ్రాహ్మణులకు, గృహస్థులకు ఓంకార ప్రణవ మంత్రము జపించుటకు అధికారము ఏ విధముగా వచ్చును? |
| స హ ఉవాచ - శ్రీరామ ఏవ ఉవాచ ఇతి, | అతడు (హనుమంతుడు) చెప్పెను - శ్రీరాముడే ఈ విధంగా చెప్పెను అని, |
| యేషాం ఏవ షడక్షర అధికారో వర్తతే తేషాం ప్రణవ అధికారః స్యాత్ న అన్యేషాం, | ఎవరికైతే షడక్షర (ఓం-న-మః-శి-వా-య) మంత్రమునకు (గురూపదేశముచే) అధికారము కలదో వారే ఓంకార ప్రణవమునకు అధికారం కలవారు, అంతే కాని ఇతరులు కారు. |
| కేవలం అకార ఉకార మకార అర్థం మాత్రాసహితం ప్రణవం ఊహ్య | కేవలము అకార, ఉకార, మకార అర్ధమాత్రాసహితమైన (అ + ఉ + మ్ = ఓం) ప్రణవమును భావించి |
| యో రామ మంత్రం జపతి తస్య శుభకరో అహం స్యాం, తస్య ప్రణవస్య అకారస్య ఉకారస్య మకారస్య అర్ధ మాత్రాయాః చ ఋషిః చ ఛందో దేవతా | ఎవరు రామ మంత్రము జపించుదురో వారికి నేను (హనుమంతుడు) శుభకరుడను అగుచున్నాను. ఆ ప్రణవముయొక్క అకార ఉకార మకార అర్ధమాత్రలు (అ, ఉ, మ్ శబ్దాక్షరాలు) యొక్క ఋషి, ఛందస్సు మఱియు దేవతలను |
| తత్ తత్ వర్ణ వర్ణావస్థానగం స్వరవేదాగ్ని గుణాను ఉచ్చార్యాత్ అన్వహం | ఆయా వర్ణముల వర్ణావస్థానముల స్వర వేదాగ్ని గుణములను (అనగా వేదములో చెప్పినట్లు అర్థసహితముగా స్వరసహితముగా) ఉచ్చారణ చేస్తూ ప్రతిదినము |
| ప్రణవమంత్రాత్ ద్విగుణం జప్త్వా పశ్చాత్ రామమంత్రం యో జపేత్ | ప్రణవమంత్రముకంటే రెండింతలు జపించిన (అనగా ప్రణవార్థమును బాగుగా మననము చేసిన) తరువాత రామ మంత్రమును ఎవరు జపిస్తారో |
| స రామో భవతి ఇతి రామేణ ఉక్తాః తస్మాత్ రామ అంగం ప్రణవః కథిత ఇతి. | అతడు రాముడే అగును అని రామునిచే చెప్పబడెను, కావున ప్రణవము రామునికి అంగము అని చెప్పబడెను. |

### 1.6 రామ నామ మహిమ

| | |
|---|---|
| విభీషణ ఉవాచ - | విభీషణుడు చెప్పెను - |
| సింహాసనే సమ ఆసీనం రామం పౌలస్త్యసూదనం ప్రణమ్య దండవత్ భూమౌ పౌలస్త్యో వాక్యం అబ్రవీత్, | సింహాసనమునందు చక్కగా ఆసీనుడై ఉన్న రాముడుని, పౌలస్త్యుని (రావణుని) సంహరించినవానిని, సాష్టాంగ దండ ప్రణామము చేసి పౌలస్త్యుడు (విభీషణుడు) ఇట్లు అడిగెను - |
| రఘునాథ మహాబాహో కేవలం కథితం త్వయా, | ఓ రఘునాథా! మహాబాహూ! కేవలం నీవే చెప్పగలవాడవు, |
| అంగానాం సులభం చ ఏవ కథనీయం చ సౌలభం. | (రామ తత్త్వ) అంగములలో సులభమైనది మఱియు సౌలభ్యమైనది ఏది? |

| | |
|---|---|
| శ్రీరామ ఉవాచ - | శ్రీరాముడు ఇట్లు చెప్పెను - |
| అథ పంచదండకాని పితృఘ్నో మాతృఘ్నో బ్రహ్మఘ్నో గురుహననః కోటియతిఘ్నో | ఈ ఐదు విధములైన పాపములు - పితృహంతకుడు, మాతృహంతకుడు, బ్రహ్మహత్యా పాతకుడు, గురుహంతకుడు, కోటి మంది యతులను హత్య చేసినవాడు, |
| అనేక కృత పాపో యో మమ షట్ నవతి కోటి నామాని జపతి | అనేకములైన పాపములు చేసినవాడైనా ఎవరు 96 కోట్లు సార్లు నా (రామ) నామములు జపించునో |
| (స) తేభ్యః పాపేభ్యః ప్రముచ్యతే, | వారు సర్వ పాపములనుండి విముక్తులగుదురు, |
| స్వయం ఏవ సత్ చిత్ ఆనంద స్వరూపో భవేత్, న కిం? | వారు స్వయముగా సత్ చిత్ ఆనంద స్వరూపులే అగుదురు (అనగా వారు తమ యొక్క స్వస్వరూపానుభవము పొందెదరు), కాక మరేమి? |

| | |
|---|---|
| పునః ఉవాచ విభీషణః - తత్ర అపి అశక్తః అయం కిం కరోతి? | మరల విభీషణుడు అడిగెను - ఆ విధముగా (అన్నిసార్లు రామ నామ జపము) చేయుటకు శక్తి లేనివారు ఏమి చేయవలెను? |

| | |
|---|---|
| స హ ఉవాచ ఇమం - | రాముడు ఈ విధంగా చెప్పెను - |
| కైకసేయ పునశ్చరణవిధి అవశక్తోయో మమ మహోపనిషదం, మమ గీతాం, | కైకపుత్రుడు (రామ) నామ పునశ్చరణవిధి (జపము) చేయుటకు శక్తిలేనివాడు నా మహోపనిషత్తును, నా గీతను, |
| మత్ నామసహస్రం, మత్ విశ్వరూపం, మమ అష్టోత్తరశతగ్ం, | నా సహస్ర (1000) నామములను, నా విశ్వరూపమును, నా అష్టోత్తరశత (108) నామములను, |
| రామ శతాభిధానం, నారదోక్తస్తవరాజం, హనుమాత్ ప్రోక్తం మంత్రరాజాత్మకస్తవం, | రామ శతాభిధానమును, నారదోక్తస్తవరాజమును, హనుమంతునిచే చెప్పబడిన మంత్రరాజాత్మకస్తవమును, |
| సీతాస్తవం చ రామషడక్షర ఇతి ఆదిభిః | సీతాస్తవమును మఱియు రామషడక్షర (శ్రీరామరామేతి) |

| | |
|---|---|
| మంత్రైః యో మాం నిత్యం స్తౌతి | మంత్రమును ఎవరు నన్ను గూర్చి నిత్యము స్తుతిస్తారో |
| తత్ సదృశో భవేత్, న కిం భవేత్, న కిం భవేత్ | వారు నా సామ్యరూపము (సత్ చిత్ ఆనంద స్వరూపము) పొందెదరు, కాక మరేమి అగుదురు? కాక మరేమి అగుదురు? |

# రెండవ అధ్యాయము - రాముని మంత్ర సముదాయము

### 2.1 రాముని మంత్రములు ఏవి? అను ప్రశ్న

| | |
|---|---|
| సనక ఆద్యా మునయో హనూమంతం పప్రచ్ఛుః | సనకుని ప్రముఖముగా చేసుకొని మునులు హనుమంతుని వినయముగా ప్రశ్నించిరి - |
| ఆంజనేయ మహాబల తారక బ్రహ్మణో రామచంద్రస్య మంత్రగ్రామం నో బ్రూహీతి | ఆంజనేయా! మహాబలా! తారక బ్రహ్మమగు రామచంద్రుని యొక్క మంత్ర సముదాయమును మాకు వివరించుము. |

### 2.2 ఏకాక్షర రామ మంత్రము

| | |
|---|---|
| హనూమాన్ హ ఉవాచ - | హనుమంతుడు ఈ విధంగా చెప్పెను - |
| వహ్నిస్థం శయనం విష్ణోః అర్ధచంద్ర విభూషితం | వహ్ని (అగ్ని) బీజాక్షరమును (ర్), విష్ణు శయన (ఆది)శేష బీజమును (ఆ), అర్ధచంద్ర బీజమును (ం) బాగుగా అలంకరించినట్లు సంధింపబడిన (ర్ + ఆ + ం = రాం శబ్దము) |
| ఏకాక్షరో మనుః ప్రోక్తో మంత్రరాజః సురద్రుమః | (రాం అనబడు) ఏకాక్షరము మంత్రరాజము, కల్పవృక్షము అని విజ్ఞులు చెప్పిరి. |

### 2.3 ఏకాక్షర రామ మంత్రమునకు అంగములు

| | |
|---|---|
| బ్రహ్మ మునిః స్యాత్ గాయత్రం ఛందో రామో అస్య దేవతా | (ఈ రాం ఏకాక్షర మంత్రమునకు) బ్రహ్మ ఋషి, గాయత్రి ఛందస్సు, రాముడు దేవత అయిఉన్నవి. |
| దీర్ఘ అర్ధేందు యుజ అంగాని కుర్యాత్ వహ్ని ఆత్మనో | అగ్నికి ఆత్మయైన "ర్" బీజాక్షరమునకు, "ఆ"కార దీర్ఘాక్షర బీజమును, అర్ధచంద్ర బీజమును (ం) సంధించి ఆయా కరాంగ న్యాసము చేయుచూ |
| మనోః బీజ శక్తి ఆదిబీజేన ఇష్టార్థే వినియోజయేత్ | మనస్సును మూల శక్తి యందు ఆదిబీజాక్షరముతో (రాం అనుచూ) శ్రద్ధతో వినియోగించవలెను (తద్వారా మనస్సును స్వాత్మయందు లయం చేయవలెను). |

### 2.4 ఏకాక్షర రామ మంత్రమునకు ధ్యానము

| | |
|---|---|
| సరయూ తీరేన మందార వేదికా పంకజ ఆసనే | సరయూ నది తీరమునందు, మందార వృక్ష వేదిక మీద, కమలాసనము నందు, |
| శ్యామం వీరాసన ఆసీనం జ్ఞాన ముద్రోప శోభితం | (నీల మేఘ) శ్యామ వర్ణముతో, వీరాసనము వేసుకొని, జ్ఞాన ముద్రతో శోభించుచున్నవాడు, |
| వామ ఊరున్యః తత్ హస్తం సీతాలక్ష్మణ సంయుతం | ఎడమ తొడపై ఎడమ హస్తము పెట్టుకున్నవాడు, సీతాలక్ష్మణులతో కూడియున్నవాడు, |
| అవేక్ష్యమాణం ఆత్మానం ఆత్మన్యం ఇత తేజసం | అంతర్ముఖుడై తన ఆత్మయందే తన మనస్సు స్థితి పొంది స్వరూప తేజస్సును వీక్షిస్తూ తేజస్సుతో వెలుగొందుచున్నవాడు, |
| శుద్ధః స్ఫటిక సంకాశం కేవలం మోక్షకాంక్షయా చింతయన్ | శుద్ధ స్ఫటికము వలె ప్రకాశిస్తున్నవాడైన శ్రీరాముని కేవలము మోక్ష కాంక్షతో చింతించుచూ, |
| పరమాత్మానం భానులక్షం జపేత్ మనుం | పరమాత్మను సాధకుడు 12 లక్షలు (రాం అనుచూ) జపం చేయవలెను. |

### 2.5 రెండు అక్షరముల రామ మంత్రము

| | |
|---|---|
| వహ్నిః నారాయణో నాడ్యో జాఠరః కేవలః అపి చ, | వహ్ని (ర్) , నారాయణ (ఆ), నాడ్య (మ్), జఠరాగ్ని (అ), కేవల (విసర్గ) బీజాక్షరములు కూడగా ( ర్ + ఆ + మ్ + అ + ః = రామః)<br><br>[నాడ్యః = నాడీ వ్యవస్థ] |
| ద్వ్యక్షరో మంత్రరాజః అయం సర్వాభీష్టప్రదః, | రెండు అక్షరాల ఈ మంత్రరాజము (రామః) సర్వాభీష్టములను ప్రసాదించును, |
| తతః ఏకాక్షర ఉక్తం ఋష్యాది స్యాత్ ఆద్యేన షడంగకం | ఏకాక్షర (రాం) మంత్రమునకు వలెనే (ద్వి అక్షర రామః మంత్రమునకు కూడా) ఋషి మొదలగునవి మఱియు షడంగములు అవే చెప్పబడినవి.<br><br>అనగా రామః మంత్రమునకు బ్రహ్మ ఋషి, గాయత్రి ఛందస్సు, రాముడు దేవత.<br><br>**NOTE:** షడంగన్యాసము అనగా మంత్రమును (లేదా మంత్ర బీజాక్షరములను) ఆరు భాగములుగా చేసి అంగుష్ఠాది |

| | |
|---|---|
| | కరన్యాసములతో (అంగుష్ఠాయ నమః, తర్జనీభ్యో నమః, మధ్యమాభ్యో నమః, అనామికాభ్యో నమః, కనిష్ఠికాభ్యో నమః, కరతల పృష్ఠాభ్యో నమః) మఱియు హృదయాది న్యాసములుతో (హృదయాయ నమః, శిరసే నమః, శిఖాయై నమః, కవచాయ నమః, నేత్రత్రయాయ నమః, అస్త్రాయ నమః) చెప్పుదురు. |

**2.6 మూడు అక్షరముల రామ మంత్రములు**

| | |
|---|---|
| తార మాయా రమా అనంగ వాక్ స్వబీజః చ షట్ విధః త్ర్యక్షరో మంత్రరాజః స్యాత్ సర్వాభీష్ట ఫలప్రదః, | తారకము (ఓం), మాయా (హ్రీం), రమా (శ్రీం), అనంగ (క్లీం), వాక్ (ఐం), స్వబీజ (రాం) బీజాక్షరములు ఆరు విధములుగా "రామః" మంత్రమునకు ముందున చేర్చి మూడు అక్షరాల మంత్రముగా జపించినచో ఆ త్రయ అక్షర మంత్రరాజము సర్వాభీష్టముల ఫలములు ప్రసాదించును.<br><br>అనగా, 1) ఓం రామః 2) హ్రీం రామః 3) శ్రీం రామః 4) క్లీం రామః 5) ఐం రామః 6) రాం రామః |

**2.7 నాలుగు అక్షరముల రామ మంత్రములు**

| | |
|---|---|
| ద్వ్యక్షరః చంద్రభద్రాంతో ద్వివిధః చతురక్షరః, | రెండు అక్షరముల రామః మంత్రమునకు చివర చంద్ర మఱియు భద్ర చేర్చినచో రెండు విధములుగా నాలుగక్షరాల మంత్రములగును.<br><br>అనగా, 1) రామచంద్రః 2) రామభద్రః. |
| ఋష్యాది పూర్వవత్ జ్ఞేయం ఏతయోః చ విచక్షణైః | ఋషి మొదలైన అంగములను పూర్వపు మంత్రములకు చెప్పినవాటివలె ఈ రెండు మంత్రములకు కూడా అదే విధంగా విచక్షణులైనవారు తెలుసుకొనవలెను. |

**2.8 ఐదు అక్షరముల రామ మంత్రము**

| | |
|---|---|
| సప్రతిష్ఠౌ రమౌ వ ఆయౌ హృత్ పంచార్ణో మనుర్మతః, | (ర్) బీజమునకు (అ) ప్రతిష్ఠ బీజము కలిపి దానికి చివర "ఆయ" మఱియు హృదయమును (నమః ) కలిపి పంచ వర్ణముల "రామాయ నమః" అను మంత్రమును మానవులకు నిర్దేశింపబడినది, |
| విశ్వామిత్ర ఋషిః ప్రోక్తః పంక్తిః ఛందో | రామాయ నమః మంత్రమునకు విశ్వామిత్రుడు ఋషి, పంక్తి |

| | |
|---|---|
| అస్య దేవతా రాంభద్రో బీజశక్తిః ప్రథమార్ణం ఇతి క్రమాత్, | ఛందస్సు, రామభద్రుడు దేవత, రాం అను ప్రథమార్ణము బీజశక్తి అని ఈ క్రమముగా చెప్పబడినవి, |
| భ్రూమధ్యే హృది నాభి ఊర్వోః పాదయోః విన్యసేన్మనుం | భ్రూమధ్యమునందు, హృదయమునందు, నాభియందు, తొడలయందు, పాదములయందు న్యాసము చేయవలసినదిగా చెప్పబడినది. |
| షడంగం పూర్వవత్ విద్యాత్ మంత్రార్ణైః మనునా అస్త్రకం. | షడంగములు, మంత్రార్ణములు, మంత్రముతో న్యాసము పూర్వమువలె తెలుసుకొనవలెను.<br><br>[రాం హృదయాయ నమః, మాం శిరసే స్వాహా, యం శిఖాయై ఫట్, నం కవచాయ హుం, మః నేత్రత్రయాయ వౌషట్] |

**2.9 రెండు, మూడు, నాలుగు, ఐదు అక్షరముల రామ మంత్రములతో చేయవలసిన ధ్యానము**

| | |
|---|---|
| మధ్యే వనం కల్పతరోః మూలే పుష్పలత ఆసనే, | వన మధ్యమునందు, కల్పవృక్షము మూలమున, పుష్పలత ఆసనముపై కూర్చున్నవాడు, |
| లక్ష్మణేన ప్రగుణితం అక్షః కోణేన సాయకం, | లక్ష్మణునిచే చక్కబెట్టిన నారి గల ధనస్సును చూచుచున్నవాడు, |
| అవేక్ష్యమాణం, జానక్యా కృతవ్యజనం, ఈశ్వరం, | అంతర్ముఖుడైనవాడు, జానకిచే విసనకర్రతో సేవించుబడువాడు, ఈశ్వరుడు, |
| జటాభార లసత్ శీర్షం, శ్యామం, మునిగణావృతం | శిరస్సుపై జటలతో వెలుగొందువాడు, (నీల మేఘ) శ్యాముడు, మునులచే పరివేష్టించబడినవాడు, |
| లక్ష్మణేన ధృతః ఛత్రం అథవా పుష్పక ఉపరి | లక్ష్మణుడు ఛత్రము పట్టుకొనగా, పుష్పక విమానముపై కూర్చున్నవాడు, |
| దశాస్యమథనం శాంతం స సుగ్రీవ విభీషణం | దశకంఠుని సంహరించినవాడు, ప్రశాంతుడు, సుగ్రీవ విభీషణాదులచే కూడినవాడు అయిన |
| ఏవం లబ్ధ్వా జయార్థీతు వర్ణ లక్షం జపేత్ మనుం | ఈ రూపముగా లభించిన ఆ శ్రీరాముని మంత్రము జయము కోరువాడు లక్ష సార్లు జపించవలెను. |

**2.10 ఆరు అక్షరముల రామ మంత్రములు**

| | |
|---|---|
| స్వకామశక్తి వాక్ లక్ష్మీ స్తవాద్యాః పంచవర్ణకాః షట్ అక్షరః | స్వ (రాం), కామ (క్లీం), శక్తి (హ్రీం), వాక్ (ఐం), లక్ష్మీ (శ్రీం), స్తవ (ఓం) ఆదిబీజములను పంచవర్ణ మంత్రముతో (అనగా రామాయనమః) జతకలిపి ఆరు వర్ణముల మంత్రములు |

| | |
|---|---|
| షట్ విధః స్యాత్ చతుర్వర్గ ఫలప్రదః | ఆరు విధములగా జపించినచో చతుర్వర్గ పురుషార్థములు (ధర్మ - అర్థ - కామ - మోక్షములు) లభించును.<br><br>[షట్ అక్షర మంత్రములు = 1. రాం రామాయ నమః, 2. క్లీం రామాయ నమః, 3. హ్రీం రామాయ నమః, 4. ఐం రామాయ నమః, 5. శ్రీం రామాయ నమః, 6. ఓం రామాయ నమః] |
| పంచశత్ మాతృకా మంత్రవర్ణ ప్రత్యేక పూర్వకం | [అ నుండి క్ష వరకు] 50 వర్ణములలో అక్షరములను ప్రత్యేకముగా ముందు వైపు జత చేయగా |
| లక్ష్మీ వాక్ మన్మథాదిః చ తారాది స్యాత్ అనేకథా | లక్ష్మీ (శ్రీం), వాక్ (ఐం), మన్మథ (క్లీం), తార (ఓం) బీజాక్షరములతో కూడా కలిపినచో అనేక విధములుగా రామ మంత్రములు ఏర్పడును. |
| శ్రీరామ మన్మథ ఏకైకం బీజాది అంతర్గతో మనుః చతుర్వర్ణః స ఏవ స్యాత్ షడ్వర్ణో వాంఛిత ప్రదః | మన్మథ బీజము (క్లీం) మొదలైన చతుర్వర్ణ ఆదిబీజములను (శ్రీం, ఐం, క్లీం, ఓం) శ్రీరామ మంత్రముతో కూర్చి షట్వర్ణ మంత్రములుగా చేసి జపించినచో సర్వ శుభ వాంఛలు సిద్ధించును.<br><br>అనగా - ఓం రాం రామచంద్రః, ఓం రాం రామభద్రః, శ్రీం రాం రామచంద్రః, శ్రీం రాం రామభద్రః, మొదలగు మంత్రములు. |

**2.11 స్వాహా, హుంఫట్, నమః అంత్యాక్షరముల రామ మంత్రములు**

| | |
|---|---|
| స్వాహా అంతో హుంఫట్ అంతో వా నతి అంతో వా భవేత్ | ఈ రామ మంత్రములకు చివరలో స్వాహా లేదా హుంఫట్ లేదా నమః చేర్చవచ్చును,<br><br>[ఓం రాం రామచంద్రాయ స్వాహా, ఓం రాం రామచంద్రాయ హుంఫట్, ఓం రాం రామచంద్రాయ నమః, మొదలగు రూపములలో మంత్రములు ఉచ్చరించవచ్చును]<br><br>[స్వాహా అనగా హవిస్సు దేవతలకు బాగుగా అందును గాక! అని]<br><br>[హుం ఫట్ చేయువాడు అనగా అజ్ఞానముచే కలుగు భయము, దుఃఖములను తొలగించువాడు] |
| అయం అష్టావింశత్ ఉత్తర శత భేదః షట్ వర్ణ ఈరితః | ఈ విధముగా షడక్షర మంత్రములకు నూట ఇరవై ఎనిమిది (128) భేదరూపములు ఉన్నవి |

| | |
|---|---|
| బ్రహ్మ సంమోహనః శక్తిః దక్షిణామూర్తిః ఏవ చ అగస్త్యః చ శివః ప్రోక్తా మునయో అనుక్రమాత్ ఇమే, | బ్రహ్మ, సమ్మోహనుడు, శక్తి, దక్షిణామూర్తి, అగస్త్యుడు, శివుడు - వీరు వరుసగా ఆరు అక్షరములకు ఋషులు, |
| ఛందో గాయత్ర సంజ్ఞం చ శ్రీరామః చ ఏవ దేవతా | గాయత్రి ఛందస్సుగా సూచించబడునది , శ్రీరాముడే దేవత |
| అథవా కామబీజాదేః విశ్వామిత్రో మునిః మనోః | లేదా కామ బీజము (క్లీం) మొదలగునవి (అనగా ఓం, శ్రీం, క్లీం, ఐం, హ్రీం, రాం) ఈ మంత్రమునకు బీజాక్షరములు, విశ్వామిత్రుడు ఋషి అని చెప్పవచ్చును, |
| ఛందో దేవ్యాది గాయత్రీ రామభద్రో అస్య దేవతా | గాయత్రీ దేవతాదులు ఛందస్సు, రామభద్రుడు దేవత, |
| బీజశక్తీ యథాపూర్వం షట్ వర్ణ అను విన్యసేత్ క్రమాత్ | శక్తిబీజములు ఇంతకు పూర్వము చెప్పిన విధముగానే ఆరు అక్షరములకు క్రమముగా అన్వయించుకొనవలెను |
| బ్రహ్మరంధ్ర భ్రువోర్మధ్యే హృత్ నాభి ఊరుషు పాదయోః | బ్రహ్మరంధ్రమునందు, భ్రూమధ్యమునందు, హృదయము, నాభి, తొడలు, పాదములయందు |
| బీజైః షట్ దీర్ఘయుక్తైః వా మంత్రార్ణైః వా షడంగకం | ఆరు బీజాక్షరముల దీర్ఘవర్ణములతో కాని, మంత్రములతో కాని షడంగములను కరన్యాసము మఱియు హృదయన్యాసము చెప్పుకొనవలెను |

**2.12 షడక్షర మఱియు స్వాహా, హుంఫట్, నమః అంత్యాక్షర రామ మంత్రములకు ధ్యానము**

| | |
|---|---|
| కాల అంభోధర కాంతి కాంతం అనిశం వీరాసనాత్ ఆసితం | నీలమేఘకాంతి వంటి శరీర ఛాయ నిరంతరము గలవాడు, వీరాసనం వేసుకొని కూర్చున్నవాడు, |
| ముద్రాం జ్ఞానమయీం దధానం అపరం హస్తాంబుజం జానుని | జ్ఞానముద్రలో (జ్ఞానమయుడై) ఉన్నవాడు, ఆపైన హస్తముతో పద్మము ధరించిన భంగిమలో ఉన్నవాడు, |
| సీతాం పార్శ్వగతాం సరోరుహకరాం విద్యుత్ నిభాం రాఘవం పశ్యంతం | పద్మము పట్టుకొని విద్యుల్లత వలె ఉన్న సీతచే చూడబడుచున్నవాడు, |
| మకుటాంగాది వివిధా కల్పోః జ్వలాంగం భజే | కిరీటం మొదలైన వివిధ ఆభరణములుతో శోభించుచున్నవాడైన రాముని భజించుచున్నాను |

**2.13 ఏడు అక్షరముల రామ మంత్రములు**

| | |
|---|---|
| రామః చ చంద్ర భద్ర అంతో జ్ఞే అంతో నతియుతో ద్విధా | రామచంద్ర మఱియు రామభద్ర చివరన ఆయ అని (చతుర్థి విభక్తితో), దానికి అంతములో నమః (హృదయము) జతచేయగా |

| | |
|---|---|
| | రెండు విధములుగా<br><br>[ 1) రామచంద్రాయ నమః 2) రామభద్రాయ నమః ] |
| సప్త అక్షరో మంత్రరాజః సర్వ కామ ఫలప్రదః | ఏడు అక్షరాల మంత్రరాజములు అయి సర్వ శుభేచ్ఛలను ఫలింపజేయును |

## 2.14 ఎనిమిది అక్షరముల రామ మంత్రములు

| | |
|---|---|
| తారాది సహితః సః అపి ద్వివిధో అష్టాక్షరో మతః | తారకము (ఓం), మాయా (హ్రీం), రమా (శ్రీం), అనంగ (క్లీం), వాక్ (ఐం), స్వబీజ (రాం) బీజాక్షరముల సహితముగా ఆ సప్తాక్షర మంత్రములు రెండు విధములుగా అష్టాక్షర మంత్రములుగా కూడా తెలియవచ్చును<br><br>[ ఓం రామచంద్రాయ నమః, ఓం రామభద్రాయ నమః ]<br>[ హ్రీం రామచంద్రాయ నమః, హ్రీం రామభద్రాయ నమః ]<br>[ శ్రీం రామచంద్రాయ నమః, శ్రీం రామభద్రాయ నమః ]<br>[ క్లీం రామచంద్రాయ నమః, క్లీం రామభద్రాయ నమః ]<br>[ ఐం రామచంద్రాయ నమః, ఐం రామభద్రాయ నమః ]<br>[ రాం రామచంద్రాయ నమః, రాం రామభద్రాయ నమః ] |
| తారం రామ చతుర్థ అంతః క్రోడ అస్త్రం వహ్నితల్పగా | తరింపచేయు రామ శబ్దముతో చివరన (చతుర్థి విభక్తితో) ఆయ రూపము కలిపి అంతములో హృదయ (నమః) అస్త్రముతో "రామాయనమః" అగ్నిసంయోగమగును<br><br>[Note: "ఆయ" అనుదానికి "చతుర్థ" నానార్థము. రామ శబ్ద రూపము చతుర్థి విభక్తిలో రామాయ <అనగా రాముని కొఱకు> అగును. ] |
| అష్టార్ణో అయం పరో మంత్ర ఋష్యాదిః స్యాత్ షడర్ణవత్ | ఈ అష్టాక్షర పరమ మంత్రములకు ఋష్యాదులు షడక్షర మంత్రము వలె తెలుసుకొనవలెను |
| పునః అష్టాక్షరస్య అథ రామ ఏవ ఋషిః స్మృతః | మఱల అష్టాక్షర మంత్రమునకు కూడా రాముడే ఋషి అని గుర్తించుకొనవలెను |
| గాయత్రం ఛంద ఇతి అస్య దేవతా రామ ఏవ చ | గాయత్రి ఛందస్సు అని, ఈ మంత్రమునకు రాముడే దేవత అని, మఱియు |

| | |
|---|---|
| తారం శ్రీబీజయుగ్మం చ బీజశక్త్యాదయో మతాః | శ్రీ బీజముతో కూడి శక్తిబీజములు జతపఱచిన రామ మంత్రములు తరింపచేయునదిగా తెలుసుకొనవలెను<br><br>[ ఓం శ్రీరామచంద్రాయ నమః, ఓం శ్రీరామభద్రాయ నమః ]<br>[ హ్రీం శ్రీరామచంద్రాయ నమః, హ్రీం శ్రీరామభద్రాయ నమః ]<br>[ శ్రీం శ్రీరామచంద్రాయ నమః, శ్రీం శ్రీరామభద్రాయ నమః ]<br>[ క్లీం శ్రీరామచంద్రాయ నమః, క్లీం శ్రీరామభద్రాయ నమః ]<br>[ ఐం శ్రీరామచంద్రాయ నమః, ఐం శ్రీరామభద్రాయ నమః ]<br>[ రాం శ్రీరామచంద్రాయ నమః, రాం శ్రీరామభద్రాయ నమః ] |
| షడంగం చ తతః కుర్యాత్ మంత్రార్ణః ఏవ బుద్ధిమాన్ | ఆ మంత్రాక్షరములను విడిగా షడంగ న్యాసమునకు (కరన్యాసము, హృదయన్యాసము) బుద్ధిమంతులు పొందుపఱచుకొనవలెను |
| తారం శ్రీబీజయుగ్మం చ రామాయ నమ ఉచ్చరేత్ | శ్రీ బీజముతో కలిపి రామాయ నమః ("శ్రీరామాయనమః") అని ఉచ్చరించినచో తరింపచేయును |
| గ్లౌం ఓం బీజం వదేత్ మాయాం హృత్ రామాయ పునః చ తాం | గ్లౌం, ఓం, మాయా (హ్రీం) బీజములుతో రామాయ మఱియు హృదయము (నమః) జతపఱచి పునశ్చీకరణము (repeated combinations) చేసినచో అవి<br><br>[ 1) ఓం శ్రీం రామాయ నమః, 2) ఓం హ్రీం రామాయ నమః, 3) గ్లౌం శ్రీం రామాయ నమః, 4) గ్లౌం హ్రీం రామాయ నమః ] |
| శివో మా రామ మంత్రో అయం వస్వర్ణస్తు వసుప్రదః | శివో మా రామ మంత్రములు అనబడునవి, ఇవి స్వర్ణమయ ఐశ్వర్యములు ప్రసాదించునవి |
| ఋషిః సదాశివః ప్రోక్తో గాయత్రం ఛంద ఉచ్యతే | వీటికి సదాశివుడు ఋషి అని, గాయత్రి ఛందస్సు అని చెప్పబడెను |
| శివో మా రామచంద్రో అత్ర దేవతా పరికీర్తితః | శివో మా రామచంద్రుడు వీటికి దేవత అని వర్ణింపబడెను |
| దీర్ఘయా మాయయా అంగాని తార పంచార్ణ యుక్తయా | మాయా బీజముల దీర్ఘస్వరములతో (హ్రాం, హ్రీం, హ్రూం, హ్రైం, హ్రౌం, హ్రః) షడంగములు రామ పంచార్ణము (నమోరామాయ) యుక్తముగా న్యాసములు చెప్పుకొనవలెను.<br><br>[హ్రాం ఓం నమో రామాయ హృదయాయ నమః, హ్రీం ఓం నమో రాయాయ శిరసే స్వాహ, హ్రూం ఓం నమో రామాయ శిఖాయై వౌషట్, హ్రైం ఓం నమో రామాయ కవచాయ హుం, హ్రూం ఓం |

నమో రామాయ నేత్రత్రయాయ వౌషట్, హ్రః ఓం నమో రామయ అస్త్రాయ ఫట్]

### 2.15 శివో మా రామ ధ్యానము

| | |
|---|---|
| రామం త్రినేత్రం సోమార్ధధారిణం శూలినం పరం | (సర్వజీవరాసులలో) రమించువాడు, త్రినేత్రుడు, అర్ధచంద్రధారుడు, శూలధారి, (త్రిగుణాత్మక ప్రకృతికి) పరమైనవాడు, |
| భస్మోః ధూళిత సర్వాంగం కపర్దినం ఉపాస్మహే | సర్వాంగములందు భస్మము ధరించినవాడు అయిన కపర్దిని (జటాజూటధారిని) ఉపాసించుచున్నాను<br><br>[ఇక్కడ రాముని శివరూపములో ధ్యానిస్తున్నాము. అనగా రామ శివ అభేదము ప్రకటించబడుచున్నది.] |
| రామ అభిరామం సౌందర్య సీమాం సోమావతంసికాం | రాముని ప్రియురాలు, అమితమైన సౌందర్యం కలది, చంద్రాకార కర్ణభూషణములు కలది, |
| పాశాంకుశ ధనుర్బాణధరాం ధ్యాయేత్ త్రిలోచనాం | (దండించుటకు) పాశాంకుశమును, ధనస్సు బాణములను ధరించునది |
| ధ్యాయతి ఏవం వర్ణలక్షం జపతర్పణ తత్పరః | అటువంటి పార్వతీ స్వరూపియైన సీతను అక్షరలక్ష జపము శ్రద్ధతో చేసి |
| బిల్వపత్రైః ఫలైః పుష్పైః తిల-ఆజ్యైః పంకజైః హునేత్ | బిల్వపత్రములతో, ఫలములతో, పుష్పములతో, నువ్వులు నెయ్యితో, తామర పుష్పములతో హోమము చేయవలెను |
| స్వయం ఆయాంతి నిధయః సిద్ధయః చ సుర ఈప్సితాః | స్వయముగా వచ్చు నిధివంటివాడు, సిద్ధి కలిగించువాడు మఱియు దేవతలకు కూడా కోరినది ఇచ్చువాడు |
| పునః అష్టాక్షరస్య అథ బ్రహ్మ గాయాత్ర రాఘవాః | అష్టాక్షర మంత్రముతో పరబ్రహ్మమైన రాఘవుని మఱల కీర్తించెదను |
| ఋష్యాదయస్తు విజ్ఞేయాః శ్రీబీజం మమ శక్తికం | ఋష్యాదులను తెలుసుకొని శ్రీం బీజముతో నేను శక్తిస్వరూపుడైన |
| తత్ ప్రీత్యైవినియోగః చ మంత్రార్ణైః అంగ కల్పనా | రాముని ప్రీతికొఱకు మంత్రార్ణములు విభజించి వాటితో అంగన్యాసము కల్పించెదను |
| కేయూర అఙ్గద కంకణైః మణిగణైః విద్యోతమానం సదా | కేయూర కంకణములు మణిగణములు శరీరాంగములందు ధరించి ఎల్లప్పుడూ ప్రకాశిస్తున్న |

| | |
|---|---|
| రామం పార్వణ చంద్రకోటి సదృశః ఛత్రేణ వై రాజితం | కోటి పూర్ణచంద్రులతో సమానమైన గొడుగుతో విరాజిల్లుచున్న రాముని |
| హేమ స్తంభ సహస్ర షోడశయుతే మధ్యే మహా మణ్డపే | పదహారు వేల స్తంభములు గల తెల్లని మహా మండపము మధ్యమున |
| దేవేశం భరతాదిభిః పరివృతం రామ భజే శ్యామలం | దేవేంద్రుడు, భరతుడు మొదలైనవారు చుట్టూ ఉన్న నీలమేఘశ్యాముడైన శ్రీరాముని భజించుచున్నాను |

**2.16 అష్టాక్షర రామ మంత్ర మహత్యము**

| | |
|---|---|
| కిం మంత్రైః బహుభిః వినశ్వరఫలైః ఆయాస సాధ్యైః వృథా | (రామ మంత్రము కాకుండా ఇతరములైన) అనేక విధములైన మంత్రములు ఎందులకు? అవన్నీ నశించిపోయే ఫలములే ఇవ్వగలిగినవి. పైగా అవి సాధించుటకు ఎంతో ఆయాస ప్రయాసలు పడవలెను. ఆ ఫలములన్నీ వృథాయే. |
| కించిత్ లోభ వితాన మాత్ర విఫలైః సంసార దుఃఖ ఆవహైః | కొంత ప్రలోభపఱచి వికటితమై చివరకు నిష్ఫలము అయి సంసార దుఃఖమును తెచ్చిపెట్టేవి. |
| ఏకః సన్నపి సర్వమంత్రఫలదో లోభాది దోషోః జితః | ఒకేఒక్క మంత్రముతో సర్వమంత్రముల ఫలములు ఇచ్చునది, లోభము (ఆశ) మొదలైన దోషములు జయింపచేయునది, |
| శ్రీరామః శరణం మమ ఇతి సతతం మంత్రో అయం అష్టాక్షరః | "శ్రీరామః శరణం మమ" అనే ఈ అష్టాక్షరమంత్రమునే సర్వదా జపించదగినది. |
| ఏవం అష్టాక్షరః సమ్యక్ సప్తధా పరికీర్తితః | ఈ అష్టాక్షర మంత్రము చక్కగా ఏడు విధములుగా చెప్పబడినది<br><br>1. ఓం రామచంద్రాయనమః, ఓం రామభద్రాయనమః<br>2. హ్రీం రామచంద్రాయనమః, హ్రీం రామభద్రాయనమః<br>3. శ్రీం రామచంద్రాయనమః, శ్రీం రామభద్రాయనమః<br>4. క్లీం రామచంద్రాయనమః, క్లీం రామభద్రాయనమః<br>5. ఐం రామచంద్రాయనమః, ఐం రామభద్రాయనమః<br>6. రాం రామచంద్రాయనమః, రాం రామభద్రాయనమః<br>7. శ్రీరామః శరణం మమ |

**2.17 తొమ్మిది అక్షరముల రామ మంత్రములు**

| | |
|---|---|
| రామ సప్తాక్షరో మంత్ర ఆద్యంతే తార సంయుతః | రామ సప్తాక్షర మంత్రములకు మొదలు చివర "ఓం" జతపఱచినచో |

| | |
|---|---|
| నవ అర్ణో మంత్రరాజః స్యాత్ శేషం షడ్వర్ణవత్ న్యసేత్ | నవాక్షర మంత్రములు అగును, చివరకి వీటికి కూడా షట్ వర్ణ మంత్రములకు వలె న్యాసము చెప్పుకొనవలెను.<br><br>ఇవి నవాక్షర మంత్రములు -<br>1. ఓం రామచంద్రాయనమః ఓం<br>2. ఓం రామభద్రాయనమః ఓం |

**2.18 పది అక్షరముల రామ మంత్రము**

| | |
|---|---|
| జానకీ వల్లభం ఙ్ఞంతం వహ్నేః జాయా హుం ఆదికం | జానకీ వల్లభం అంతమున ఆయ (ఙ్ఞే) మఱియు అగ్నికి భార్య (అనగా స్వాహా దేవత) ఆ ముందు హుం చేర్చినచో "జానకీ వల్లభాయ హుం స్వాహా" |
| దశ అక్షరో అయం మంత్రః స్యాత్ సర్వ అభీష్ట ఫలప్రదః | ఈ దశాక్షర మంత్రము సర్వ శుభేచ్ఛలు ఫలప్రదము చేయును |
| దశ అక్షరస్య మంత్రస్య వసిష్ఠో అస్య ఋషిః | ఈ పది అక్షరముల మంత్రములకు వసిష్ఠుడు ఋషి |
| విరాట్ ఛందో అస్య దేవతా రామః సీతాపాణిపరిగ్రహః | విరాట్ ఛందస్సు మఱియు సీతను పాణిగ్రహణము చేసిన రాముడే దేవత |
| ఆద్యే బీజం ద్విఠః శక్తిః కామేన అంగం క్రియా మతా | దీనికి ఆది బీజములలో మొదటిదైన రాం బీజము, ద్విఠ (స్వాహా) శక్తి, కామబీజముచే (క్లాం, క్లీం, క్లూం, క్లైం, క్లౌం, క్లః) అంగన్యాస క్రియకు తెలుసుకొనవలెను<br><br>[ఆదిబీజములు = స్వ (రాం) , కామ (క్లీం), శక్తి (హ్రీం), వాక్ (ఐం), లక్ష్మీ (శ్రీం), స్తవ (ఓం) ] |
| శిరో లలాట భ్రూమధ్యే తాలు కర్ణేషు హృది అపి | శిరస్సు, నుదురు, భ్రూమధ్యము, తాలు (అనగా నోరు మఱియు ముక్కు మధ్యమున), చెవులు, హృదయము మఱియు |
| నాభి ఊరు జాను పాదేషు దశార్ణాత్ విన్యసేత్ మనోః | నాభి, తొడలు, మోకాళ్ళు, పాదములు - ఈ పది స్థానాలలో (దశాక్షర మంత్రములోని) పది అక్షరములతో (కర మఱియు హృదయ) న్యాసము చెప్పుకొనవలెను |

**2.19 రామ ధ్యానము**

| | |
|---|---|
| అయోధ్యానగరే రత్నచిత్రే సౌవర్ణ మణ్డపే | అయోధ్యానగరమందు రత్నములతో చిత్రములతో కూడిన సువర్ణ మండపమునందు |

| | |
|---|---|
| మందారపుష్పైః ఆబద్ధ వితానే తోరణాంచితే సింహాసనే సమాసీనం పుష్పక ఉపరి రాఘవం | మందారపుష్పములతో కట్టిన తోరణములు అంచులు కలిగిన పుష్పక సింహాసనము మీద చక్కగా కూర్చుని ఉన్న రాఘవుని |
| రక్షోభిః హరిభిః దేవైః దివ్యయానగతైః శుభైః | రాక్షసులచేత, వానరులచేత, దేవతలచేత, దివ్య విమానములయందు ఉన్నవారిచే, శుభకరులచే |
| సంస్తూయమానం మునిభిః ప్రహ్వైః చ పరిసేవితం | మునులుచే చక్కగా స్తుతింపబడినవాడు, దోసిళ్ళతో నమస్కరించబడినవాడు, మఱియు భక్తితో సేవింపబడినవాడు, |
| సీత అలంకృత వామ అంగం లక్ష్మణేన సమన్వితం | ఎడమ ప్రక్కన సీతా సహిత అలంకృతుడు, లక్ష్మణునితో కూడియున్నవాడు, |
| శ్యామం ప్రసన్న వదనం సర్వ ఆభరణ భూషితం | శ్యామవర్ణుడు, ప్రసన్నమైన ముఖము కలవాడు, అన్ని ఆభరణములు ధరించిన రాముని |
| ధ్యాయాత్ ఏవం జపేత్ మంత్రం వర్ణ లక్షం అనన్య ధీ | ధ్యానిస్తూ దశాక్షర మంత్రమును అనన్య బుద్ధితో అక్షర లక్ష జపించవలెను |

### 2.20 పది అక్షరముల మరో రామ మంత్రము

| | |
|---|---|
| రామం ఙ్ఞేంతం ధనుష్పాణయే అంతః స్యాత్ వహ్ని సుందరీ | రామం చివర ఆయ(ఙ్ఞే) తరువాత ధనుష్పాణయే ఆ చివర అగ్ని యొక్క భార్యయైన స్వాహా (అనగా “రామాయ ధనుష్పాణయే స్వాహా”) |
| దశ అక్షరో అయం మంత్రః స్యాత్ మునిః బ్రహ్మా విరాట్ స్మృతః ఛందస్తు, దేవతా ప్రోక్తో రామో రాక్షసమర్దనః | ఈ దశాక్షర మంత్రమునకు బ్రహ్మా ఋషి, విరాట్ ఛందస్సు, రాక్షససంహారియైన రాముడే దేవత అని చెప్పబడెను |
| శేషం తు పూర్వవత్ కుర్యాత్ చాపబాణధరం స్మరేత్ | మిగిలినవన్నీ (అంగన్యాసం) ఇదివరకు చెప్పబడినట్లుగా తెలుసుకొని ధనుర్బాణములు ధరించిన రాముని స్మరించవలెను. |

### 2.21 పదకొండు అక్షరముల రామ మంత్రములు

| | |
|---|---|
| తార మాయా రమా అనంగ వాక్ స్వబీజైః చ షడ్విధః | తారకము (ఓం), మాయా (హ్రీం), రమా (శ్రీం), అనంగ (క్లీం), వాక్ (ఐం), స్వబీజ (రాం) బీజాక్షరములతో ఆరు విధములుగా |
| దశ అర్ణో మంత్ర రాజస్యాత్ రుద్రవర్ణాత్మకో మనుః | పది అక్షరాల మంత్రముల సహితముగా ఏకాదశ మంత్రములు అగును<br><br>1. ఓం రామాయ ధనుష్పాణయే స్వాహా |

| | |
|---|---|
| | 2. హ్రీం రామాయ ధనుష్ప్రాణయే స్వాహా<br>3. శ్రీం రామాయ ధనుష్ప్రాణయే స్వాహా<br>4. క్లీం రామాయ ధనుష్ప్రాణయే స్వాహా<br>5. ఐం రామాయ ధనుష్ప్రాణయే స్వాహా<br>6. రాం రామాయ ధనుష్ప్రాణయే స్వాహా |
| శేషం షట్ వర్ణవత్ జ్ఞేయం న్యాస ధ్యానాదికం బుధైః | మిగిలినవి (ఋష్యాదులు), న్యాస ధ్యానాదులు ఆరు అక్షరముల మంత్రములకు (ఓం రామాయ నమః మొదలగునవి) వలె బుధులు తెలుసుకొనవలెను |

**2.22 పన్నెండు అక్షరముల రామ మంత్రములు**

| | |
|---|---|
| ద్వాదశ అక్షర మంత్రస్య శ్రీరామో ఋషిః ఉచ్యతే, జగతీ ఛంద ఇతి ఉక్తం శ్రీరామో దేవతా మతః | ద్వాదశ అక్షర మంత్రములకు శ్రీరాముడే ఋషి అని చెప్పబడెను, జగతీ ఛందస్సు అని, శ్రీరాముడే దేవత అని తెలుసుకొనవలెను |
| ప్రణవో బీజం ఇతి ఉక్తః క్లీం శక్తిః హ్రీం చ కీలకం | ప్రణవమే (ఓం) బీజము అని, క్లీం శక్తి అని, మఱియు హ్రీం కీలకం అని చెప్పబడెను |
| మంత్రేణ అంగాని విన్యస్య శిష్టం పూర్వవత్ ఆచరేత్ | మంత్రముతో అంగములు (కర, హృదయ) న్యాసములయొక్క విధి విధానము పూర్వము చెప్పబడిన మంత్రములకు వలె ఆచరించవలెను |
| తారం మాయాం సముచ్చ ఆర్య భరతాగ్రజ ఇతి అపి | తారకము (ఓం), మాయా (హ్రీం) వేదోక్తస్వర బీజములతో కూడి ఆర్యుడైన భరతాగ్రజ అని |
| రాం క్లీం వహ్నిజాయ అంతం మంత్రో అయం ద్వాదశ అక్షరః | రాం (స్వబీజము), క్లీం (అనంగ) బీజములతో కూడి మఱియు అగ్నియొక్క భార్యయైన స్వాహాదేవి (అనగా స్వాహా అను శబ్దము) అంత్యమున చేర్చినవి ఈ ద్వాదశాక్షర మంత్రములు<br><br>1) ఓం హ్రీం భరతాగ్రజ రామ క్లీం స్వాహా |
| ఓం హృత్ భగవతే రామచంద్రభద్రౌ చ జ్ఞేయుతౌ | 2) ఓం నమో భగవతే రామచంద్రాయ (మరియు) ఓం నమో భగవతే రామభద్రాయ |
| అర్క అర్ణో ద్వివిధో అపి అస్య ఋషి ధ్యానాది పూర్వవత్, ఛందస్తు జగతీ చ ఏవ మంత్రార్ణైః అంగ కల్పనా | అగ్నిబీజాక్షరములతో రెండు విధములైన ఈ పన్నెండు అక్షరముల మంత్రములకు కూడా ఋషి, ధ్యానాదులు పూర్వము వలె చెప్పవలెను, జగతీ ఛందస్సు అని, మఱియు ఆయా మంత్రాక్షరములుతో అంగన్యాసములు కల్పించుకొనవలెను |

### 2.23 పదమూడు అక్షరముల రామ మంత్రము

| | |
|---|---|
| శ్రీరామ ఇతి పదం చ ఉక్త్వా జయరామ తతః పరం | శ్రీరామ అనే పదమును, దాని తరువాత జయరామ అని చెప్పి |
| జయద్వయం వదేత్ ప్రాజ్ఞో రామ ఇతి మనురాజకః | ఆపైన జయ అనునది రెండుసార్లు చెప్పి ప్రాజ్ఞులైనవారు మనుషులలో ఉత్తముడైన రామ అని చివర చేర్చుకొనినచో<br><br>"శ్రీరామ జయరామ జయ జయ రామ" అను మంత్రము అగును. |
| త్రయో దశ అర్ణ ఋష్యాది పూర్వవత్ సర్వకామదః | ఈ పదమూడు అక్షరముల మంత్రమునకు ఋష్యాదులు పూర్వపు మంత్రము వలె చెప్పుకొని సర్వశుభేచ్ఛలను పొందవచ్చును |
| పదద్వయ ద్విర ఆవృత్తేః అంగం ధ్యానం దశ అర్ణవత్ | పదద్వయములను చెప్పుకొనుచూ దశాక్షర మంత్రము వలె అంగ న్యాస ధ్యానములు చెప్పుకొనవలెను.<br><br>[శ్రీరామ రామ హృదయాయ నమః, శ్రీరామ జయరామ శిరసే స్వాహా, మొదలగునవి ఈ విధముగా ఏర్పాటు చేసుకొనవచ్చును.] |

### 2.24 పద్నాలుగు అక్షరాల రామ మంత్రములు

| | |
|---|---|
| తారాది సహితః సః అపి స చతుర్దశ వర్ణకః | తారకము (ఓం), మాయా (హ్రీం), రమా (శ్రీం), అనంగ (క్లీం), వాక్ (ఐం), స్వబీజ (రాం) బీజాక్షరములతో పదమూడు అక్షరాల మంత్రము పద్నాలుగు అక్షరాల మంత్రములు అగును<br><br>ఓం శ్రీరామ జయరామ జయ జయ రామ<br>హ్రీం శ్రీరామ జయరామ జయ జయ రామ<br>శ్రీం శ్రీరామ జయరామ జయ జయ రామ<br>క్లీం శ్రీరామ జయరామ జయ జయ రామ<br>ఐం శ్రీరామ జయరామ జయ జయ రామ<br>రాం శ్రీరామ జయరామ జయ జయ రామ |

### 2.25 పదిహేను అక్షరాల రామ మంత్రము

| | |
|---|---|
| త్రయోదశ అర్ణం ఉచ్చ ఆర్య పశ్చాత్ రామ ఇతి యోజయేత్ | పదమూడు అక్షరాల మంత్రముకు చివర రామ చేర్చినచో |

| | |
|---|---|
| స వై పంచదశ అర్ణస్తు జపతాం కల్ప భూరుహః | అది పదిహేను అక్షరాల మంత్రము అగును, అది జపించువారికి కల్పవృక్షమగును<br><br>"శ్రీరామ జయరామ జయ జయ రామ రామ" |

### 2.26 పదహారు అక్షరాల రామ మంత్రము

| | |
|---|---|
| నమః చ సీతాపతయే రామాయ ఇతి హనద్వయం | నమః మఱియు సీతాపతయే రామాయ అని హన రెండుసార్లు చెప్పి |
| తతస్తు కవచ అస్త్ర అంతః షోడశ అక్షర ఈరితః | దాని చివర కవచము (హుం ఫట్) చేర్చిన పదహారు అక్షరముల మంత్రము అగును<br><br>"నమః సీతాపతయే రామాయ హన హన హుం ఫట్" |
| తస్య అగస్త్య ఋషిః ఛందో బృహతీ దేవతా చ సః | ఆ మంత్రమునకు అగస్త్యుడు ఋషి అని, బృహతీ ఛందస్సు, శ్రీరాముడు దేవత, |
| రాం బీజం శక్తిః అస్త్రం చ కీలకం హుం ఇతి ఈరితం | రాం బీజము, ఫట్ శక్తి మఱియు హుం కీలకం అని చెప్పబడెను |
| ద్వి పంచత్రి చతుః వర్ణైః సర్వైః అంగం న్యసేత్ క్రమాత్ | ఈ మంత్రములోని రెండు, మూడు, నాలుగు, ఐదు అక్షరములు జతచేసుకొని క్రమముగా అంగములు చెప్పుకొనవలెను |

### 2.27 పదిహేడు అక్షరాల రామ మంత్రములు

| | |
|---|---|
| తారాది సహితః సః అపి మంత్రః సప్త దశ అక్షరః | తారకము (ఓం), మాయా (హ్రీం), రమా (శ్రీం), అనంగ (క్లీం), వాక్ (ఐం), స్వబీజ (రాం) బీజాక్షరములతో పదహారు అక్షరాల మంత్రము పదిహేడు అక్షరాల మంత్రములు అగును<br><br>ఓం నమః సీతాపతయే రామాయ హన హన హుం ఫట్<br>హ్రీం నమః సీతాపతయే రామాయ హన హన హుం ఫట్<br>శ్రీం నమః సీతాపతయే రామాయ హన హన హుం ఫట్<br>క్లీం నమః సీతాపతయే రామాయ హన హన హుం ఫట్<br>ఐం నమః సీతాపతయే రామాయ హన హన హుం ఫట్<br>రాం నమః సీతాపతయే రామాయ హన హన హుం ఫట్<br>[హుం ఫట్ చేయువాడు అనగా అజ్ఞానముచే కలుగు భయము, దుఃఖములను తొలగించువాడు] |

### 2.28 పద్దెనిమిది అక్షరాల రామ మంత్రము

| | |
|---|---|
| తారం నమో భగవతే రాం ఙ్ఞంతం మహా తతః | ఓం నమో భగవతే రామాయ మహా తరువాత |
| పురుషాయ పదం పశ్చాత్ హృత్ అంతో అష్టాదశాక్షరః | పురుషాయ పదము తరువాత హృదయము (నమః) చివర చేర్చిన అష్టాక్షర మంత్రము అగును<br><br>"ఓం నమో భగవతే రామాయ మహా పురుషాయ నమః" |
| విశ్వామిత్రో మునిః ఛందో గాయత్రం దేవతా చ సః | ఆ మంత్రములకు విశ్వామిత్రుడు ఋషి, గాయత్రి ఛందస్సు, రాముడు దేవత |

### 2.29 పంతొమ్మిది అక్షరాల రామ మంత్రములు

| | |
|---|---|
| కామాది సహితః సః అపి మంత్ర ఏకోనవింశకః | కామ (శ్రీం) మొదలగు బీజాక్షరములు చేర్చినచో పంతొమ్మిది అక్షరముల మంత్రములు అగును<br><br>"ఓం శ్రీం నమో భగవతే రామాయ మహా పురుషాయ నమః"<br>"ఓం హ్రీం నమో భగవతే రామాయ మహా పురుషాయ నమః"<br>"ఓం క్లీం నమో భగవతే రామాయ మహా పురుషాయ నమః"<br>"ఓం ఐం నమో భగవతే రామాయ మహా పురుషాయ నమః" |

### 2.30 ఇరవై అక్షరాల రామ మంత్రము

| | |
|---|---|
| తారం నమో భగవతే రామాయ ఇతి పదం వదేత్ | ఓం (తారకము) నమో భగవతే రామాయ అని పదము పలికి |
| సర్వ శబ్దం సముచ్చ ఆర్య సౌభాగ్యం దేహి మే వదేత్ | సర్వ అనే శబ్దం కలిపి బాగుగా సౌభాగ్యం దేహి మే అని చెప్పి |
| వహ్నిజాయాం తథా ఉచ్చార్య మంత్రో వింశ అర్ణకో మతః | (అగ్నిదేవుని భార్యయైన స్వాహాదేవిని సూచిస్తూ) స్వాహా అని చేర్చి ఇరవై అక్షరాల మంత్రము తెలుసుకొనవలెను<br><br>"ఓం నమో భగవతే రామాయ సర్వ సౌభాగ్యం దేహి మే స్వాహా" |

### 2.31 ఇరవై ఒకటి అక్షరాల రామ మంత్రము

| | |
|---|---|
| తారం నమో భగవతే రామాయ సకలం వదేత్ | ఓం (తారకము) నమో భగవతే రామాయ సకలం అని పలికి |
| ఆపన్నివారణాయ ఇతి వహ్నిజాయాం తతో వదేత్ | ఆపన్నివారణాయ అని స్వాహా అని చెప్పి |
| ఏకవింశ అర్ణకో మంత్రః సర్వాభీష్టఫలప్రదః | ఇరవై ఒకటి అక్షరాల మంత్రము అనుకొనినచో సర్వశుభేచ్ఛలు సిద్ధించును<br><br>"ఓం నమో భగవతే రామాయ సకలాపన్నివారణాయ స్వాహా" |

### 2.32 ఇరవై రెండు అక్షరాల రామ మంత్రము

| | |
|---|---|
| తారం రమా స్వబీజం చ తతో దాశరథాయ చ | ఓం (తారకము) శ్రీం (రమా) రాం (స్వబీజం) మఱియు దాశరథాయ అని మఱియు |
| తతః సీతావల్లభాయ సర్వాభీష్టపదం వదేత్ | దానికి సీతావల్లభాయ సర్వాభీష్ట అనే పదము చెప్పి |
| తతో దాయ హృదంతో అయం మంత్రో ద్వావింశత్ అక్షరః | దానికి దాయ కూడి నమః (హృదయము) అని చేర్చి ఇరవై రెండు అక్షరాల మంత్రము చేసుకొనవలెను<br><br>"ఓం శ్రీం రాం దాశరథాయ సీతావల్లభాయ సర్వాభీష్టదాయ నమః" |

### 2.33 ఇరవై మూడు అక్షరాల రామ మంత్రము

| | |
|---|---|
| తారం నమో భగవతే వీర రామాయ సంవదేత్ | ఓం (తారకము) నమో భగవతే వీర రామాయ అని చక్కగా చెప్పుకొని |
| సకల శత్రూన్ హన ద్వంద్వం వహ్ని జాయాం తతో వదేత్ | సకల శత్రూన్ తరువాత హన శబ్దము రెండు సార్లు చెప్పి స్వాహా అని చెప్పినచో |
| త్రయోవింశత్ అక్షరో మంత్రః సర్వశత్రునిబర్హణః | ఈ ఇరవై మూడు అక్షరముల మంత్రము సర్వ (అంతః) శత్రువులను నశింపచేయును<br><br>"ఓం నమో భగవతే వీర రామాయ సకల శత్రూన్ హన హన స్వాహా" |

| | |
|---|---|
| విశ్వామిత్రో మునిః ప్రోక్తో గాయత్రీ ఛంద ఉచ్యతే | ఈ మంత్రమునకు విశ్వామిత్రుడు ఋషి అని, గాయత్రీ ఛందస్సు అని చెప్పబడెను |
| దేవతా వీరరామో అసౌ బీజాద్యాః పూర్వవత్ మతాః | దీనికి వీరరాముడే దేవత అని, బీజాదులు (బీజము, శక్తి, కీలకం) పూర్వ మంత్రములకు వలె తెలుసుకొనవలెను |
| మూలమంత్ర విభాగేన న్యాసాన్ కృత్వా విచక్షణః | విచారణపరులు మూలమంత్రమును (ఆరు పదములుగా) విభజించి (కర, హృదయ) న్యాసములు చేయవలెను |

### 2.34 వీర రాముని ధ్యానము

| | |
|---|---|
| శరం ధనుషి సంధాయ తిష్ఠంతం రావణ ఉన్ముఖం | బాణమును ధనుస్సుకు సంధించి రావణుని వైపు చూచుచున్నట్లు ఉన్న, |
| వజ్రపాణిం రథ ఆరూఢం రామం ధ్యాత్వా జపేత్ మనుం | హస్తమునందు వజ్ర (ఆయుధమును) ధరించి, రథమును అధిరోహించిన రాముని ధ్యానము చేయవలెను. |

### 2.35 ఇరవై నాలుగు అక్షరాల రామ మంత్రము

| | |
|---|---|
| తారం నమో భగవతే శ్రీరామాయ పదం వదేత్ | ఓం (తారకము) నమో భగవతే శ్రీరామాయ అని చెప్పి |
| తారక బ్రహ్మణే చ ఉక్త్వా మాం తారాయ పదం వదేత్ | తారక బ్రహ్మణే అని చెప్పి మఱియు మాం తారాయ (నన్ను తరింపచేయి) అని చెప్పి |
| నమః తారాత్మకో మంత్రః చతుర్వింశతి మంత్రకః | నమః ఓం అని చేర్చిన మంత్రము ఇరవై నాలుగు అక్షరాల మంత్రమగును<br><br>"ఓం నమో భగవతే శ్రీరామాయ తారక బ్రహ్మణే మాం తారాయ నమః ఓం" |
| బీజాదికం యథా పూర్వం సర్వం కుర్యాత్ షట్ అర్ణవత్ | బీజము మొదలగునవి ఏ విధముగా పూర్వము ఆరు అక్షరాల రామ మంత్రమునకు చెప్పబడెనో అన్నీ ఆ విధముగా తెలుసుకొనవలెను |

### 2.36 ఇరవై ఐదు అక్షరాల రామ మంత్రము

| | |
|---|---|
| కామః తారో నతిః చ ఏవ తతో భగవతే పదం | క్లీం (కామ బీజము) ఓం (తారక బీజము) నమః కూడి భగవతే అను పదము |

| | |
|---|---|
| రామచంద్రాయ చ ఉచ్చ ఆర్య సకల ఇతి పదం వదేత్ | రామచంద్రాయ కూర్చి సకల అనే పదముతో చెప్పుకొని |
| జన వశ్యకరాయ ఇతి స్వాహా కామాత్మకో మనుః | జన వశ్యకరాయ స్వాహా అని చేర్చగా ఇది కామాత్మక మంత్రము |
| సర్వవశ్యకో మంత్రః పంచవింశతి వర్ణకః | సర్వ వశీకరణ మంత్రము ఇరవై ఐదు అక్షరములు కలది<br><br>"క్లీం ఓం నమో భగవతే రామచంద్రాయ సకల జన వశ్యకరాయ స్వాహా" |

**2.37 ఇరవై ఆరు అక్షరాల రామ మంత్రము**

| | |
|---|---|
| ఆదౌ తారేణ సంయుక్తౌ మంత్రః షట్ వింశత్ అక్షరః | (ఈ ఇరవై ఐదు అక్షరాల రామ మంత్రమునకు) మొదలున ఓం యుక్తముగా చేర్చినచో ఇది ఇరవై ఆరు అక్షరాల మంత్రము అగును.<br><br>"ఓం క్లీం ఓం నమో భగవతే రామచంద్రాయ సకల జన వశ్యకరాయ స్వాహా" |

**2.38 ఇరవై ఏడు అక్షరాల రామ మంత్రము**

| | |
|---|---|
| అంతే అపి తార సంయుక్తః సప్త వింశతి వర్ణకః | చివర కూడా ఓం (తారకము) యుక్తముగా చేర్చినచో ఇది ఇరవై ఏడు అక్షరాల మంత్రము అగును.<br><br>"ఓం క్లీం ఓం నమో భగవతే రామచంద్రాయ సకల జన వశ్యకరాయ స్వాహా ఓం" |

**2.39 ఇరవై ఎనిమిది అక్షరాల రామ మంత్రము**

| | |
|---|---|
| తారం నమో భగవతే రక్షోఘ్న విశదాయ చ | ఓం (తారకము) నమో భగవతే రక్షోఘ్న (నశింపచేయు) విశదాయ (స్పష్టముగా) మఱియు |
| సర్వవిఘ్నాన్ అంతః సమ ఉచ్చ ఆర్య నివారాయ పదద్వయం | సర్వ విఘ్నాన్ చివరన కూర్చి నివారాయ అను పదము రెండు సార్లు చేర్చిన |
| స్వాహా అంతో మంత్రరాజో అయం అష్టావింశతి వర్ణకః | స్వాహా అనే అంత్యముతో ఈ మంత్రరాజము ఇరవై ఎనిమిది అక్షరాలు కలది. |

| | |
|---|---|
| | "ఓం నమో భగవతే రక్షోఘ్న విశదాయ సర్వవిఘ్నాన్ నివారాయ నివారాయ స్వాహా" |

### 2.40 ఇరవై తొమ్మిది అక్షరాల రామ మంత్రము

| | |
|---|---|
| అంతే తారేణ సంయుక్త ఏకోన త్రింశత్ అక్షరః | (ఈ ఇరవై ఎనిమిది అక్షరాల మంత్రమునకు) చివర ఓం (తారకము) యుక్తముగా చేర్చినచో ఇది ఇరవై తొమ్మిది అక్షరాల మంత్రమగును.<br><br>"ఓం నమో భగవతే రక్షోఘ్న విశదాయ సర్వవిఘ్నాన్ నివారాయ నివారాయ స్వాహా ఓం" |

### 2.41 ముప్పది అక్షరాల రామ మంత్రము

| | |
|---|---|
| ఆదౌ స్వబీజ సంయుక్తః త్రింశత్ వర్ణాత్మకో మనుః | (ఈ ఇరవై తొమ్మిది అక్షరాల మంత్రమునకు) ముందు రాం (స్వబీజము) యుక్తముగా చేర్చినచో ఇది ముప్పది అక్షరాల మంత్రమగును.<br><br>"రాం ఓం నమో భగవతే రక్షోఘ్న విశదాయ సర్వవిఘ్నాన్ నివారాయ నివారాయ స్వాహా ఓం" |

### 2.42 ముప్పది ఒకటి అక్షరాల రామ మంత్రము

| | |
|---|---|
| అంతే అపి తేన సంయుక్త ఏక త్రింశతాత్మకః స్మృతః | (ఈ ముప్పది అక్షరాల మంత్రమునకు) చివర కూడా రాం (స్వబీజము) యుక్తముగా చేర్చినచో ఇది ముప్పది ఒక్క అక్షరాల మంత్రముగా చెప్పబడును.<br><br>"రాం ఓం నమో భగవతే రక్షోఘ్న విశదాయ సర్వవిఘ్నాన్ నివారాయ నివారాయ స్వాహా ఓం రాం" |

### 2.43 ముప్పది రెండు అక్షరాల రామ మంత్రము

| | |
|---|---|
| రామభద్ర మహేష్వాస రఘువీర నృపోత్తమ | మహత్తర ధనుర్ధారుడవైన రామభద్రా! రాజులలో ఉత్తముడవైన రఘువీరా! |
| భో దశాస్యాంతకాస్మాకం శ్రియం దాపయ | దశముఖుడిని అంతము చేసినవాడా! మాకు దేహమునందు |

| | |
|---|---|
| దేహి మే | శ్రేయస్సు ప్రసాదించుము.<br><br>NOTE: ఈ రెండు పాదములు కలిపి ముప్పది రెండు అక్షరాల మంత్రము -<br><br>రామభద్ర మహేష్వాస రఘువీర నృపోత్తమ<br>భో దశాస్యాంతకాస్మాకం శ్రియం దాపయ దేహి మే |

| | |
|---|---|
| అనుష్టుభ ఋషీ అనుష్టుప్ప ఛందో రామః దేవతా | ఈ మంత్రమునకు అనుష్టుభ ఋషి అని, అనుష్టుప్ప ఛందస్సు అని, రాముడు దేవత అని, |
| రాం బీజం అస్య యం శక్తిః ఇష్టార్థే వినియోజయేత్ | రాం బీజము అని, యం శక్తి అని, ఇష్టార్థము సిద్ధించుట కొఱకు ఈ మంత్రమును వినియోగించవలెను. |

| | |
|---|---|
| పాదం హృది చ విన్యస్య పాదం శిరసి విన్యసేత్ | ఈ మంత్రములోని మొదటి పాదముతో హృదయాయ నమః అని, రెండవ పాదముతో శిరసే స్వాహా అని, |
| శిఖాయాం పంచభిః యస్య త్రివర్ణైః కవచం న్యసేత్ | అందు ఐదు అక్షరములుతో శిఖాయై వౌషట్, మూడు అక్షరములతో కవచాయ హుం అని, |
| నేత్రయోః పంచవర్ణైః చ దాపయేత్ అస్త్రం ఉచ్యతే | ఐదు అక్షరములతో నేత్రత్రయాయ వౌషట్ మఱియు "దాపయ" అంటూ అస్త్రాయ ఫట్ అని న్యాసము చెప్పుకొనవలెను. |

**2.44 రామ ధ్యానము**

| | |
|---|---|
| చాపబాణధరం శ్యామం స సుగ్రీవ విభీషణం | ధనుర్బాణములు ధరించినవాడు, నీల వర్ణము కలిగినవాడు, సుగ్రీవ విభీషణ సహితుడు, |
| హత్వా రావణమాయాంతం కృతః త్రైలోక్య రక్షణం | రావణుని మాయను అంతము చేసి వానిని (అనగా కామము అనే అంతఃశత్రువును) సంహరించి ముల్లోకములను రక్షించినవాడు |
| రాంచంద్రం హృది ధ్యాత్వా దశలక్షం జపేత్ మనుం | (అటువంటి) రామచంద్రుని హృదయమునందు ధ్యానిస్తూ పదిలక్షలు రాముని జపించవలెను |

**2.45 రామ గాయత్రీ మంత్రము**

| | |
|---|---|
| వదేత్ దాశరథాయ ఇతి విద్మహే ఇతి పదం తతః | దాశరథాయ అని విద్మహే అని పదములు చెప్పి వాటితో |

| | |
|---|---|
| సీతాపదం సముత్ ధృత్య వల్లభాయ తతో వదేత్ | సీతా అనే పదమును వల్లభాయ అనే పదమును బాగుగా సంధించి (అనగా మనస్సులో సీతారాముల రూపమును ధ్యానిస్తూ) చెప్పవలెను మఱియు |
| ధీమహి ఇతి వదేత్ తన్నో రామః చ అపి ప్రచోదయాత్ | ధీమహి అని చెప్పుచూ తన్నో రామః ప్రచోదయాత్ అని కూడా జతచేసుకొనవలెను<br><br>"దాశరథాయ విద్మహే సీతావల్లభాయ ధీమహి, తన్నో రామః ప్రచోదయాత్" |

**2.46 బీజాద్య రామ గాయత్రీ మంత్రము**

| | |
|---|---|
| తారాదిః ఏషా గాయత్రీ ముక్తిం ఏవ ప్రయచ్ఛతి | ఆద్యమున ఓంకారము చేర్చినచో ఈ (రామ) గాయత్రీ మంత్రము ముక్తినే ప్రసాదించును |
| మాయాదిః అపి వైదుష్యం రామాదిః చ శ్రియం పదం | మాయా (హ్రీం) ఆద్యమున చేర్చినచో గొప్ప విద్వత్తు ఇచ్చును, రాం (స్వబీజము) ఆద్యమున చేర్చినచో సంపద కలుగచేయును |
| మదనేన అపి సంయుక్తా సమ్మోహయతి మేదినం | క్లీం (మదన / కామ) బీజము కూడా చక్కగా కూర్చి జపించినచో ఈ మంత్రముచే సమ్మోహనా శక్తి లభించును<br><br>"ఓం హ్రీం రాం క్లీం దాశరథాయ విద్మహే సీతావల్లభాయ ధీమహి, తన్నో రామః ప్రచోదయాత్"<br>**NOTE:** ఇది ఇరవై తొమ్మిది (29) అక్షరాల మంత్రము. |

| | |
|---|---|
| పంచ త్రీణి షట్ అర్ణైః చ త్రీణి చత్వారి వర్ణకైః చత్వారి చ చతుః వర్ణైః అంగన్యాసం ప్రకల్పయేత్ | ఐదు, మూడు, ఆరు అక్షరములతో మరియు మూడు, నాలుగు అక్షరములతో క్రమముగా నాలుగు మఱియు మిగిలిన నాలుగు అక్షరములతో అంగన్యాసము కల్పించుకొనవలెను<br><br>అనగా,<br>దాశరథాయ హృదయాయ నమః, విద్మహే శిరసే స్వాహా,<br>సీతావల్లభాయ శిఖయాయ వౌషట్, ధీమహి కవచాయ హుం,<br>తన్నో రామః నేత్రత్రయాయ వౌషట్, ప్రచోదయాత్ అస్త్రాయ ఫట్,<br>ఓం హ్రీం రాం క్లీం - ఇతి దిగ్బంధః / ఇతి దిగ్విమోకః |
| బీజధ్యానాదికం సర్వం కుర్యాత్ షట్ వర్ణవత్ క్రమాత్ | బీజము, ధ్యానము మొదలగునవి ఆరు అక్షరాల రామ మంత్రమునకు వలె క్రమముగా చేసుకొనవలెను |

### 2.47 నలుబది ఏడు అక్షరాల రామ మంత్రము

| | |
|---|---|
| తారం నమో భగవతే చతుర్థ్యాం రఘునందనం | ఓం నమో భగవతే రఘునందనాయ |
| రక్షోఘ్నవిశదం తద్వత్ మధుర ఇతి వదేత్ తతః | రక్షోఘ్నవిశదాయ మధుర |
| ప్రసన్న వదనం జ్ఞ అంతం వదేత్ అమిత తేజసే | ప్రసన్న వదనాయ అమిత తేజసే |
| బలరామౌ చతుర్థ్య అంతౌ విష్ణు జ్ఞ అంతం నతిః తతః | బలరామాయ విష్ణవే నమః ఓం |
| ప్రోక్తో మాలా మనుః సప్త చత్వారింశద్భిః అక్షరైః | అని చెప్పబడిన మాలాధారణ చేయదగు ఈ మంత్రమునకు నలుబది ఏడు (47) అక్షరములు.<br><br>“ఓం నమో భగవతే రఘునందనాయ రక్షోఘ్నవిశదాయ మధుర ప్రసన్న వదనాయ అమిత తేజసే బలరామాయ విష్ణవే నమః ఓం” |

| | |
|---|---|
| ఋషిః ఛందో దేవతా ఆది బ్రహ్మానుష్టుభ రాఘవాః | ఈ మంత్రమునకు బ్రహ్మ ఋషి, అనుష్టుభ ఛందస్సు, రాముడు దేవత |
| సప్త ఋతు సప్త దశ షట్ రుద్ర సంఖ్యైః షడంగం | ఏడు, ఆరు, ఏడు, పది, ఆరు, పదకొండు సంఖ్యలలో ఈ మంత్రములోని ఆయా అక్షరములతో క్రమముగా షడంగ న్యాసము చెప్పుకొని |
| ధ్యానం దశాక్షరం ప్రోక్తం లక్షం ఏకం జపేత్ మనుం | ధ్యానము పది అక్షరముల రామ మంత్రమునకు వలె చెప్పుకొని ఈ మంత్రమును ఒక లక్షసార్లు జపము చేయవలెను |

### 2.48 సీతా షడక్షర మంత్రము

| | |
|---|---|
| శ్రియం సీతాం చతుర్థి అంతాం స్వాహా అంతో అయం షట్ అక్షరః | “శ్రీం సీతాయై స్వాహా” అనునది సీతా షడక్షర మంత్రము |

| | |
|---|---|
| జనకో అస్య ఋషిః ఛందో గాయత్రీ దేవతా మనోః | ఈ మంత్రమునకు జనకుడు ఋషి, గాయత్రీ ఛందస్సు, |
| సీతా భగవతీ ప్రోక్తా శ్రీం బీజం నతిశక్తికం | సీతా భగవతీయే దేవత, శ్రీం బీజము, నమః శక్తి అని చెప్పబడెను |

| | |
|---|---|
| కీలం సీతా చతుర్థ్య అంతం ఇష్టార్థే వినియోజయేత్ | 'సీతాయై' అనునది కీలకం, ఈ మంత్రమును శుభేచ్ఛ పూరించుకొనుటకు వినియోగించుకొనవలెను |
| దీర్ఘ స్వరయుతాది ఏన షట్ అంగాని ప్రకల్పయేత్ | (శ్రీం బీజముతో) దీర్ఘ స్వరయుక్తముగా (అనగా శ్రాం, శ్రీం, శ్రూం, శ్రైం, శ్రౌం, శ్రః వీటితో) షడంగములు బాగుగా కల్పించుకొనవలెను |
| స్వర్ణాభాం అంబుజకరాం రామ ఆలోకన తత్ పరాం | [ధ్యానము] స్వర్ణకాంతితో వెలుగుచూ, చేతిలో పద్మము ధరించి, రాముడినే తదేకముగా ఆలోకనముగా చూచుచూ, |
| ధ్యాయేత్ షట్ కోణ మధ్యస్థ రామ అంక ఉపరి సంస్థితాం | రాముని తొడపై కూర్చుని ఉన్న సీతాదేవిని షట్కోణ (చక్ర యంత్రము) మధ్యలో భావరూపముగా సంస్థాపించి ధ్యానము చేయవలెను |

### 2.49 లక్ష్మణ సప్తాక్షర మంత్రము

| | |
|---|---|
| లకారం తు సముద్ ధృత్య లక్ష్మణాయ నమో అంతకః | "లం లక్ష్మణాయ నమః" అనునది 'ల'కార బీజమును చక్కగా ధరించిన (లక్ష్మణ సప్తాక్షర) మంత్రము ఇది. |
| అగస్త్య ఋషిరస్య అథ గాయత్రం ఛంద ఉచ్యతే | ఈ మంత్రమునకు అగస్త్యుడు ఋషి, గాయత్రీ ఛందస్సు అని చెప్పబడెను |
| లక్ష్మణో దేవతా ప్రోక్తో లం బీజం శక్తిరస్య హి నమస్తు | లక్ష్మణుడే దేవత, లం బీజము, మరియు శక్తి నమః అని, |
| వినియోగో హి పురుషార్థ చతుష్టయే | చతుర్విధ పురుషార్థములు (ధర్మార్థకామమోక్షములు) సాధించుకొనుటకు వినియోగించుకొనవలెను |
| దీర్ఘభాజా స్వబీజేన షట్ అంగాని ప్రకల్పయేత్ | లం బీజమును దీర్ఘస్వరయుక్తముగా (అనగా లాం, లీం, లూం, లైం, లౌం, లః వీటితో) షడంగములు బాగుగా కల్పించుకొనవలెను. |
| ద్విభుజం స్వర్ణ రుచిర తనుం పద్మ నిభ ఈక్షణం | [ధ్యానము] రెండు (స్థిరమైన) భుజములు కలవాడు, స్వర్ణకాంతిమయమైన అందమైన దేహము కలవాడు, పద్మపత్రములవంటి నేత్రములు కలవాడు, |
| ధనుర్బాణధరం వందే రామ ఆరాధన తత్ పరం | ధనుస్సు బాణములు ధరించినవాడు, ఎల్లప్పుడూ రామసేవాతత్పరుడైన లక్ష్మణుని నమస్కరించుచున్నాను. |

### 2.50 భరత సప్తాక్షర మంత్రము

| | |
|---|---|
| భకారం తు సముద్ ధృత్య భరతాయ నమో అంతకః | “భం భరతాయ నమః” అనునది ’భ’కార బీజమును చక్కగా ధరించిన (భరత సప్తాక్షర) మంత్రము ఇది, |
| అగస్త్య ఋషిః అస్య అథ శేషం పూర్వవత్ ఆచరేత్ | ఈ మంత్రమునకు అగస్త్యుడు ఋషి మఱియు మిగిలిన అంగములు పూర్వము (లక్ష్మణ మంత్రమునకు వలె) ఆచరించవలెను. |
| భరతం శ్యామలం శాంతం రామసేవా పరాయణం ధనుర్బాణధరం వీరం కైకేయీ తనయం భజే | [ధ్యానము] శ్యామవర్ణము కలవాడు, శాంతుడు, రామసేవా పరాయణుడైన భరతుని, ధనుస్సు బాణములు ధరించినవాడు, వీరుడైన కైకేయీ తనయుడిని భజించుచున్నాను |

### 2.51 శత్రుఘ్న సప్తాక్షర మంత్రము

| | |
|---|---|
| శం బీజంతు సముద్ ధృత్య శత్రుఘ్నాయ నమో అంతకః | “శం శత్రుఘ్నాయ నమః” అనునది ’శ’కార బీజమును భకారముతో చక్కగా ధరించిన (శత్రుఘ్న సప్తాక్షర) మంత్రము ఇది, |
| ఋషి ఆదయో యథాపూర్వం వినియోగో అరి నిగ్రహే | ఋషి మొదలైన అంగములు ఇంతకు ముందు (లక్ష్మణ భరతులకు వలె) చెప్పుకొని శత్రువులను జయించుకొనుటకు ఈ మంత్రము చెప్పుకొనవలెను, |
| ద్విభుజం స్వర్ణ వర్ణాభం రామ సేవా పరాయాణం లవణాసుర హంతారం సుమిత్రాతనయం భజే | [ధ్యానము] రెండు (స్థిరమైన) భుజములు కలవాడు, స్వర్ణకాంతిమయమైన అందమైన దేహము కలవాడు, రామసేవా పరాయణుడైన, లవణాసురుడుని సంహరించిన సుమిత్రా తనయుని భజించుచున్నాను. |

### 2.52 హనుమ సప్తాక్షర మంత్రము

| | |
|---|---|
| హ్రూం హనుమాన్ చతుర్థ్యంత హృదంతో మంత్రరాజకః | “హ్రూం హనుమతే నమః” అనునది హృదాకారముతో హనుమంతుని మంత్రరాజము |
| రామచంద్ర ఋషిః ప్రోక్తో యోజయేత్ పూర్వవత్ క్రమాత్ | రామచంద్రుడు ఋషి మఱియు ఇతర అంగములు పూర్వపు మంత్రములకు వలె చెప్పుకొనవలెను, |
| ద్విభుజం స్వర్ణ వర్ణాభం రామ సేవా పరాయణం మౌంజీ కౌపీన సహితం మాం ధ్యాయేత్ రామ సేవకం - ఇతి. | [ధ్యానము] రెండు (స్థిరమైన) భుజములు కలవాడు, స్వర్ణకాంతిమయమైన అందమైన దేహము కలవాడు, రామసేవా పరాయణుడైన, (ధృఢముగా నడుము చుట్టూ చుట్టుకున్న) మౌంజీ కౌపీనము సహితుడైన రామ సేవకుడగు హనుమంతుని నేను ధ్యానించుచున్నాను. |

# మూడవ అధ్యాయము - రామ యంత్రము, పూజాపీఠము

### 3.1 పూజాపీఠము గురించి హనుమంతుని పరిప్రశ్నించుట

| | |
|---|---|
| సనకాద్యా మునయో హనూమంతం పప్రచ్ఛుః - | సనకుని ప్రముఖముగా చేసుకొని మునులు హనుమంతుని వినయముగా ప్రశ్నించిరి - |
| ఆంజనేయ మహాబల పూర్వోక్త మంత్రాణాం పూజాపీఠం అనుబ్రూహీతి, | ఆంజనేయా! మహాబలా! పూర్వము చెప్పిన మంత్రములకు పూజాపీఠము మాకు వివరించుము. |
| హనూమాన్ హ ఉవాచ - | హనుమంతుడు ఈ విధంగా చెప్పెను - |

### 3.2 యంత్రములోని షట్కోణము

| | |
|---|---|
| ఆదౌ షట్కోణం తన్మధ్యే రామబీజం సశ్రీకం, | ముందుగా షట్కోణం (hexagon) లిఖించి, దాని మధ్యలో రాం మఱియు శ్రీం బీజాక్షరములు వ్రాసి, |
| తత్ అధోభాగే ద్వితీయాంతం సాధ్యం, | దాని క్రింద భాగంలో ద్వితీయ విభక్తి అంత్యముతో ("రామం") సాధ్యమును వ్రాసి, |
| బీజ ఊర్ధ్వభాగే షష్ట్యంతం సాధకం, | బీజముల పైభాగములో షష్ఠి విభక్తి అంత్యముతో ("రామస్య") సాధకమును వ్రాసి, |
| పార్శ్వే దృష్టిబీజే, | ప్రక్కలందు దృష్టి బీజములను వ్రాసి, |
| తత్ పరితో జీవ ప్రాణశక్తివశ్యబీజాని, | వాటి చుట్టూ జీవ, ప్రాణ, శక్తి, వశ్య బీజములు వ్రాసి, |
| తత్ సర్వం సమ్ముఖ ఉన్ముఖాభ్యాం ప్రణవాభ్యాం వేష్టనం, | వాటన్నీ ముందు వెనుక ముఖభాగములలో రెండు ప్రణవములతో చుట్టూ చుట్టి, |
| అగ్నీ ఈశానుః వాయువః పురః పృష్ఠేషు షట్ కోణేషు దీర్ఘభాంజి హృదయాది మంత్రాః | షట్కోణమునందు ఆగ్నేయ, ఈశాన్య, వాయువ్య, తూర్పు, పడమర భాగములందు దీర్ఘ స్వర హృదయాది (అగ్నిబీజ రకార) మంత్రములతో |
| క్రమేణ రాం రీం రూం రైం రౌం రః ఇతి, | క్రమముగా రాం, రీం, రూం, రైం, రౌం, రః అని వ్రాసి, |
| దీర్ఘ భాంజి తత్ యుక్త హృదయాది అస్త్రాంతం షట్ కోణ పార్శ్వే రమా మాయా బీజే, | దీర్ఘ స్వరములతో యుక్తముగా హృదయాయ నుంచి అస్త్రాయ ఫట్ వరకు (న్యాస్యము కొరకు) షట్కోణముల ప్రక్కలందు రమా (శ్రీం), మాయా (హ్రీం) బీజాక్షరములను వ్రాసి, |
| కోణాగ్రే వారాహం హుం ఇతి, | మొదటి కోణమునందు వారాహ బీజమైన హుం అని, |
| తత్ బీజ అంతరాలే కామబీజం, | ఆ బీజముల మధ్యమునందు కామబీజమును (క్లీం) వ్రాసి, |

| | |
|---|---|
| పరితో వాక్ భవం, | అన్ని ప్రక్కలందు వాక్ బీజమును (ఐం) వ్రాసి, |
| తతో వృత్త త్రయం స అష్ట పత్రం, | అక్కడ మూడు వృత్తములు, వాటి ప్రతిదానికి ఎనిమిది పత్రములు (దళములు) గీసుకొని, |
| తేషు దళేషు స్వరాన్ అష్టవర్గాన్ ప్రతిదళం మాలాం అనువర్ణ షట్కం, అంతే పంచాక్షరం | ఆ దళములయందు అష్టవర్గముల (అ, క, చ, ట, త, ప, య, శ) యొక్క స్వరములు ప్రతి దళమునందు ఆరు అక్షరముల చొప్పున మాల వలె వ్రాసుకొని, చివరలో పంచాక్షరములు వ్రాసుకొనవలెను |

### 3.3 యంత్రములోని అష్టదళ పద్మము

| | |
|---|---|
| తత్ దళ కపోలేషు అష్టవర్ణాన్ పునః అష్టదళపద్మం, | ఆ (చివర) దళ కపోలమునందు అష్ట వర్ణముల కొఱకు మరలా అష్టదళ పద్మమును చేసుకొని, |
| తేషు దళేషు నారాయణ అష్టాక్షరో మంత్రః, | వాటి దళములయందు నారాయణ అష్టాక్షర మంత్రము ("ఓం నమో నారాయణాయ" లోని ఒక్కొక్క అక్షరము ఒక్కొక్క దళమునందు) వ్రాసుకొని, |
| తత్ దళ కపోలేషు శ్రీబీజం | ఆ దళ కపోలములనందు శ్రీం బీజమును వ్రాసుకొనవలెను |

### 3.4 యంత్రములోని ద్వాదశదళ పద్మము

| | |
|---|---|
| తతో వృత్తం, తతో ద్వాదశదళం, తేషు దళేషు వాసుదేవ ద్వాదశ అక్షరో మంత్రః, | అక్కడో వృత్తము, దానికి పన్నెండు దళములు, ఆ దళములయందు వాసుదేవ ద్వాదశ అక్షర మంత్రము ("ఓం నమో భగవతే వాసుదేవాయ" లోని ఒక్కొక్క అక్షరము ఒక్కొక్క దళమునందు) వ్రాసుకొని, |
| తత్ దళ కపోలేషు ఆదిక్షాంతాన్ | ఆ దళ కపోలములయందు అ నుండి క్ష వరకు వ్రాసుకొనవలెను |

### 3.5 యంత్రములోని షోడశదళ పద్మము

| | |
|---|---|
| తతో వృత్తం తతః షోడశ దళం, | అక్కడ వృత్తము, దానికి (చుట్టూ) పదహారు దళములు లిఖించుకొని, |
| తేషు దళేషు హుం ఫట్ నతి సహిత రామ ద్వాదశ అక్షరం, | వాటి దళములమీద ద్వాదశాక్షర రామ మంత్రము హుం ఫట్ నమః సహితముగా ("ఓం నమో భగవతే రామచంద్రాయ హుం ఫట్ నమః") వ్రాసుకొని, |
| తత్ దళ కపోలేషు మాయా బీజం సర్వత్ర | ఆ దళ కపోలములయందు మాయా (హ్రీం) బీజమును అన్నిచోటలా వ్రాసుకొని, |

| | |
|---|---|
| ప్రతికపోలం ద్విరావృత్త్యా హ్రూం స్రం భ్రం వ్రం అం శ్రం జ్రం | కపోలమునకు ఆవల ఒక్కొక్కటీ రెండుసార్లు హ్రూం, స్రం, భ్రం, వ్రం, అం, శ్రం, జ్రం అని వ్రాసుకొనవలెను |

### 3.6 యంత్రములోని ద్వాత్రింశత్ దళ పద్మము

| | |
|---|---|
| తతో వృత్తం, తతో ద్వాత్రింశత్ దళ పద్మం, | అక్కడ వృత్తము, దానికి ముప్పది రెండు (32) దళములతో పద్మము వేసి, |
| తేషు దళేషు నృసింహ మంత్రరాజ అనుష్టుభ మంత్రః | దాని దళములయందు నృసింహ మంత్రరాజమగు అనుష్టుభ ఛందస్సుతో 32 అక్షరాల మంత్రమును (ఒక్కో అక్షరము ఒక్కో దళముపై వ్రాసి)<br><br>“ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతోముఖం నృసింహం భీషణం భద్రం మృత్యుమృత్యుం నమామ్యహం” |
| తత్ దళ కపోలేషు అష్టవస్వ ఏకాదశ రుద్ర ద్వాదశ ఆదిత్య మంత్రాః ప్రణవాది నమో అంతా చతుర్థ్య అంతాః క్రమేణ | దాని దళ కపోలములయందు అష్టవసువుల (8), ఏకాదశ రుద్రుల (11), ద్వాదశ ఆదిత్యుల (12) మంత్రములు ఓం నమో అని మొదలుపెట్టి ఆయ అంత్యముతో వచ్చునట్లు క్రమేణా (31 దళములయందు) వ్రాసుకొని, |
| తత్ బహిః వషట్కారం పరితః | (చివరి 32వ దళముయందు) బయట వషట్ అని చుట్టూ వ్రాసుకొనవలెను |

### 3.7 యంత్రములోని ప్రతిష్ఠలు

| | |
|---|---|
| తతో రేఖా త్రయ యుక్తం భూపురం | అక్కడ మూడు రేఖలతో భూపురములు వేసుకొని, |
| ద్వాదశ దిక్షుః రాశి ఆది భూషితం | పన్నెండు రాశులు అన్ని దిక్కులందు వ్రాసుకొని, |
| అష్ట నాగైః అధిష్ఠితం | ఎనిమిది నాగులను ప్రతిష్ఠించి, |
| చతుః దిక్షు నారసింహబీజం, | నాలుగు దిక్కులయందు నారసింహ బీజమును (క్ష్రౌం) వ్రాసి, |
| విదిక్షు వారాహ బీజం, | మూల దిక్కులయందు (ఈశాన్య, ఆగ్నేయ, వాయువ్య, నైరుతీ) వారాహ బీజమును (హుం) వ్రాసుకొని |
| ఏతత్ సర్వాత్మకం యంత్రం సర్వకామప్రదం మోక్షప్రదం చ | ఈ విధమైన సర్వాత్మకము సూచించు యంత్రము అన్ని శుభేచ్ఛలను మఱియు మోక్షమును ప్రసాదించునది. |
| ఏకాక్షరాది నవాక్షర అంతానాం ఏతత్ యంత్రం భవతి, | ఏకాక్షర మంత్రము నుండి నవాక్షర మంత్రముల వరకు ఈ యంత్రము సూచకము అగును, |

| | |
|---|---|
| తత్ దశ ఆవరణాత్మకం భవతి, | అది దశ ఆవరణాత్మకమై ఉన్నది, |
| షట్కోణ మధ్యే స అంగం రాఘవం యజేత్, | షట్కోణము మధ్యలో అంగములతో సహా రాఘవుని పూజించవలెను, |
| షట్ కోణేషు అంగైః ప్రథమ అవృతిః, | ఆరు కోణములయందు అంగములు ప్రథమ ఆవృతి, |
| అష్టదళమూలే ఆత్మాది ఆవరణం, | అష్టదళమూలమునందు ఆత్మ మొదలగునది ఆవరణము (అనగా వ్యాప్తి చెంది ఉన్నది), |
| తత్ అగ్రే హనుమదాది ఆవరణం, | దాని ముందు ప్రక్క హనుమంతుడు మొదలగువారు ఆవరణము, |
| ద్వాదశ దళేషు వసిష్ఠాది ఆవరణం | పన్నెండు దళములందు వసిష్ఠుడు మొదలగువారు ఆవరణము, |
| షోడశ దళేషు నీలాది ఆవరణం | పదహారు దళములందు (అగ్ని దేవుని అంశయైన) నీలుడు మొదలగువారు ఆవరణము, |
| ద్వాత్రింశత్ దళేషు ధ్రువాది ఆవరణం | ముప్పది రెండు దళములందు ధ్రువుడు మొదలగువారు ఆవరణము, |
| భూపురాంతర ఇంద్రాది ఆవరణం | భూపురములలో ఇంద్రుడు మొదలగువారు ఆవరణము, |
| తత్ బహిః వజ్రాది ఆవరణం | దాని బయట వజ్రము మొదలగునవి ఆవరణము, |
| ఏవం అభ్యర్చ్య మనుం జపేత్ | ఈ విధముగా భావించి పూజాపీఠమును (యంత్రమును) పూజించవలెను |

### 3.8 ఇతర రామ మంత్ర పూజాపీఠములు

| | |
|---|---|
| అథ దశ అక్షరాది ద్వాత్రింశత్ అక్షర అంతానాం మంత్రాణాం పూజా పీఠం ఉచ్యతే | ఇప్పుడు పది అక్షరాల మంత్రముల నుండి ముప్పది రెండు అక్షరాల మంత్రముల వఱకు పూజాపీఠము చెప్పబడును, |
| ఆదౌ షట్ కోణం తత్ మధ్యే స్వబీజం తత్ మధ్యే సాధ్య నామాని | మొట్టమొదట ఒక షట్కోణము లిఖించి, దాని మధ్యలో స్వబీజము (రాం) వ్రాసి, దాని మధ్య సాధ్య నామాలు, |
| ఏవం కామబీజవేష్టనం తతః శిష్టేన నవార్ణేన వేష్టనం | దాని చుట్టూ కామబీజముతో (క్లీం) వ్రాసి, మిగిలిన తొమ్మిది అక్షరములు చుట్టూ వ్రాసి, |
| షట్ కోణేషు షట్ అంగాని అగ్నీ ఈశాసుర వాయువ్య పూర్వ పృష్ఠేషు | షట్కోణములు యందు అనగా ఆగ్నేయము, ఈశాన్యము, నైరుతి, వాయువ్యము, తూర్పు, పశ్చిమల వైపు ఆరు అంగములు వ్రాసి, |
| తత్ కపోలేషు శ్రీమాయే కోణాగ్రే క్రోధం | వాటి కపోలములయందు శ్రీం, మాయా (హ్రీం) బీజములు, ముందు ప్రక్క కోణములందు క్రోధ బీజము (హుం) వ్రాసి, |

| | |
|---|---|
| తతో వృత్తం తతో అష్ట దళం తేషు దళేషు షట్ సంఖ్యయా మాలాం అనువర్ణాన్ | అక్కడ ఒక వృత్తము గీసి, దానికి ఎనిమిది దళములు వేసి, ఆ దళములయందు ఆరు అక్షరముల చొప్పున మూలను క్రమముగా వ్రాసి, |
| తత్ దళ కపోలేషు షోడశ స్వరాః | ఆ దళములయందు పదహారు స్వరములు (అచ్చులు) వ్రాసుకొనవలెను. |
| తతో వృత్తం తత్ అర్పిత ఆదిక్షాంతం ("అ" ఆది "క్ష" అంతం) | అక్కడ మరో వృత్తము, దాని చుట్టూ అ నుండి క్ష వరకు అక్షరములు, |
| తత్ బహిః భూపురం స అష్ట శూలాగ్రం | దాని బయట భూపురములందు (ద్వారములందు) ఎనిమిది శూలాగ్రములందు (శూలము వలె ఏర్పడిన ప్రదేశములందు), |
| దిక్షు విదిక్షు | తూర్పు, దక్షిణము, పడమర, ఉత్తర దిక్కులందు మఱియు ఆగ్నేయము, నైరుతి, వాయువ్యము, ఈశాన్య విదిక్కులందు, |
| నారసింహ వారాహే | నారసింహ బీజము (క్ష్రౌం) మఱియు వారాహ బీజము (హుం) లిఖించవలెను. |
| ఏతత్ మహాయంత్రం ఆధారశక్త్యాది వైష్ణవ పీఠం | ఇదే మహాయంత్రము, ఆధార శక్తి మూలము, వైష్ణవ పీఠము. |
| అంగైః ప్రథమ అవృతిః, మధ్యే రామం, వామభాగే సీతాం | దీనికి అంగములే ప్రథమ ఆవృతి, మధ్యలో రాముడు, ఎడమ భాగమందు సీతయు, |
| తత్ పురతః శార్ఙ్గం శరం చ | వారి ఎదుట ధనుర్బాణములు, |
| అష్టదళ మూలే హనుమదాది ద్వితీయ ఆవరణం | అష్టదళ మూలమునందు హనుమ మొదలగువారు రెండవ ఆవరణం, |
| సృష్ట్యాది తృతీయ ఆవరణం, ఇంద్రాదిభిః చతుర్థీ, వజ్రాదిభిః పంచమీ | సృష్టికి మూలమైనది మూడవ ఆవరణం, ఇంద్రుడు మొదలైన దేవతలు నాలుగవ ఆవరణం, వజ్రము మొదలైనవి ఐదవ ఆవరణం, |
| ఏతత్ యంత్ర ఆరాధన పూర్వకం దశాక్షరాది మంత్రం జపేత్ | అటువంటి ఈ యంత్రమును పది అక్షరముల మంత్రము మొదలగు రామ మంత్రములతో జపము చేస్తూ ఆరాధన చేయవలెను |

# నాలుగవ అధ్యాయము - రామ మంత్ర జపముకు ఏర్పాటు విధి

### 4.1 శ్రీరామ మంత్రముల పురశ్చరణ, అనగా ఏర్పాటు విధి విధానములు

| | |
|---|---|
| సనకాద్యా మునయో హనూమంతం పప్రచ్ఛుః - | సనకుడు మొదలైన మునులు హనుమంతుని పరిప్రశ్నించెను - |
| శ్రీరామ మంత్రాణాం పురశ్చరణ విధిం అనుబ్రూహి ఇతి. | శ్రీరామ మంత్రముల యొక్క జపముకు ఏర్పాటు విధిని చెప్పుము. |
| హనుమాన్ హ ఉవాచ - | హనుమంతుడు ఈ విధముగా చెప్పెను - |
| నిత్యం త్రిషవణస్నాయీ పయో మూలఫలాది భుక్ | నిత్యమూ మూడు వేళలా స్నానము చేసి, పాలు కందమూలములు ఫలములు భుజించవలెను, |
| అథవా పాయస ఆహారో హవిష్య అన్నాద ఏవ వా | లేదా పాయస ఆహారమును, హవిష్యాన్నమును భుజించవలెను, |
| షట్ రసైః చ పరిత్యక్తః, స్వ ఆశ్రమ ఉక్త విధిం చరన్ | ఆరు రుచులను (ఉప్పు, పులుపు, కారము, తీపి, వగరు, చేదు) పరిత్యజించవలెను, ఉన్న ఆశ్రమములో చెప్పబడిన విధిని ఆచరించవలెను, |
| వనితాదిషు వాక్ కర్మ మనోభిః న స్పృహః శుచిః | స్త్రీ మొదలైన భోగములందు మనోవాక్కాయములచే స్పృహ లేనివాడై శుచుడై ఉండవలెను, |
| భూమిశాయీ బ్రహ్మచారీ నిష్కామో గురుభక్తిమాన్ | భూశయనము చేయుచూ, బ్రహ్మచారియై, నిష్కాముడై, గురువుయందు భక్తి కలిగినవాడై, |
| స్నాన పూజా జప ధ్యాన హోమ తర్పణ తత్ పరః | స్నానము, పూజ, జపము, ధ్యానము, హోమము, తర్పణ విషయములందు శ్రద్ధ కలిగినవాడై, |
| గురు ఉపదిష్ట మార్గేణ ధ్యాయన్ రామం అనన్య ధీః | గురువు ఉపదేశించిన మార్గములో శ్రీరాముడిని అనన్య బుద్ధితో ధ్యానిస్తూ ఉండవలెను, |
| సూర్యేందుగురుదీపాది గో బ్రాహ్మణ సమీపతః శ్రీరామ సన్నిధౌ మౌనీ మంత్రార్థం అనుచింతయన్ | సూర్యుడు, చంద్రుడు, గురువు, దీపము, గోవు, బ్రాహ్మణ సమీపమునందు, శ్రీరామ ఆలయమునందు మౌనముగా రామ మంత్రార్థమును బాగుగా చింతించుచుండవలెను, |
| వ్యాఘ్రచర్మ ఆసనే స్థిత్వా స్వస్తికాది ఆసన క్రమాత్ | పులిచర్మముపై సుఖాసీనుడై స్థిరముగా కూర్చుని స్వస్తిక మొదలైన యోగాసనములు క్రమముగా వేయవలెను, |

| | |
|---|---|
| తులసీ పారిజాత శ్రీవృక్షమూలాదిక స్థలే పద్మాక్ష తులసీ కాష్ఠ రుద్రాక్ష వృత మాలయా | తులసి, తామర, ఉసరిక వృక్షముల మొదలున కూర్చుని, పద్మాక్ష తులసీ చెక్కలు రుద్రాక్షలతో చుట్టిన మాలతో |
| మాతృకా మాలయా మంత్రీ మనసైవ మనుం జపేత్ అభ్యర్చ్య వైష్ణవే పీఠే జపేత్ అక్షర లక్షకం | మాతృకామాల (అక్షరమాల) మంత్రములు మనస్సు యందు జపిస్తూ, వైష్ణవ పీఠమును అర్చించి, అక్షర లక్ష జపించవలెను. |
| తర్పయేత్ తత్ దశాంశేన పయసాత్ | (అక్షరమాల అక్షర లక్ష జపములో) పదవ అంశను పాలతో తర్పణము చేస్తూ చేయవలెను, |
| తత్ దశాంశతః జుహుయాత్ గో ఘృతేన ఏవ | దానిలో (అక్షరమాల అక్షర లక్ష జపములో మరొక) పదవ అంశను నెయ్యితో హోమము చేస్తూ చేయవలెను, |
| భోజయేత్ తత్ దశాంశతః | అందులో (అక్షరమాల అక్షర లక్ష జపములో మరొక) పదవ అంశను ప్రసాదము (భోజనము) పెట్టుచూ చేయవలెను, |
| తతః పుష్పాంజలిం మూలమంత్రేణ విధివత్ చరేత్ | రామ మూలమంత్రముతో విధిని అనుసరించి (మిగిలిన జపము చేయుచూ) పుష్పములు సమర్పించవలెను, |
| తతః సిద్ధమనుః భూత్వా జీవన్ముక్తో భవేత్ మునిః | ఆ రీతిగా చేయగా సిద్ధిని పొంది జీవన్ముక్తుడు, ముని అగును. |
| అణిమాదిః భజతి యేనం యూనం వరవధూః ఇవ | అణిమ మొదలైన యోగ అష్ట సిద్ధులు (అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము) వరుని వధువు వరించినట్లుగా లభించును, |
| ఐహికేషు చ కార్యేషు మహాపత్సు చ సర్వదా నైవ యోజ్యో, రామమంత్రః కేవలం మోక్షసాధకః | ఐహిక కార్యములు సిద్ధించుట కొఱకు మఱియు మహా విపత్తులయందు ఉపయోగించకూడదు, ఈ రామమంత్రము కేవలము మోక్షసాధకము! |
| ఐహికే సమనుప్రాప్తే మాం స్మరేత్ రామసేవకం | ఐహిక సాధ్యములు పొందుట కొఱకు రామసేవకుడైన నన్ను (హనుమంతుని) స్మరించవలెను |
| యో రామం సంస్మరేత్ నిత్యం భక్త్యా మనుపరాయణః | ఎవరైతే రాముని నిత్యమూ అనన్య భక్తితో సంస్మరించెదరో |
| తస్య అహం ఇష్ట సంసిద్ధ్యై దీక్షితో అస్మి, | వారికి నేను కోరికలు సిద్ధింపచేయుటకు దీక్షాబద్ధుడనై ఉన్నాను, |
| మునీశ్వరాః! వాంఛితార్థం ప్రదాస్యామి భక్తానాం రాఘవస్య తు | ఓ మునీశ్వరులారా! రాఘవుని భక్తులకు వాంఛితార్థములు ప్రసాదిస్తాను |
| సర్వథా జాగరూకో అస్మి రామకార్య ధురంధరః ఇతి. | ఎల్లప్పుడూ జాగరూకుడనై రామకార్య ధురంధరుడనై నేను (హనుమంతుడను) ఉన్నాను. |

# ఐదవ అధ్యాయము - రామ మంత్రార్థము, ఫలశృతి

### 5.1 శ్రీరామ మంత్రార్థము

| | |
|---|---|
| సనకాద్యా మునయో హనూమంతం పప్రచ్ఛుః - శ్రీరామ మంత్రార్థం అనుబ్రూహి ఇతి. | సనకుడు మొదలైన మునులు హనుమంతుని పరిప్రశ్నించెను - శ్రీరామ మంత్రార్థమును చెప్పుము! |
| హనుమాన్ హ ఉవాచ - | హనుమంతుడు ఈ విధముగా చెప్పెను - |
| సర్వేషు రామ మంత్రేషు మంత్రరాజః షడక్షరః | సర్వ రామమంత్రములలో మంత్రరాజము వంటిది షడక్షర మంత్రము<br><br>[రామ షట్ అక్షర మంత్రములు = 1. రాం రామాయ నమః, 2. క్లీం రామాయ నమః, 3. హ్రీం రామాయ నమః, 4. ఐం రామాయ నమః, 5. శ్రీం రామాయ నమః, 6. ఓం రామాయ నమః] |
| ఏకధా చ ద్విధా త్రేధా చతుర్ధా పంచధా తథా షట్ సప్తధా అష్టధా చ ఏవ బహుధా అయం వ్యవస్థితః | ఈ షడక్షర మంత్రము ఒకటిగను, రెండుగను, మూడుగను, నాలుగుగను, ఐదుగను, ఆరుగను, ఏడుగను, ఏనిమిదిగను మఱియు అనేక విధములుగా ఉన్నది.<br><br>[అనగా అక్షరమాలతో (అ నుండి క్ష వరకు) ఆదిబీజాక్షరములతో (రాం, క్లీం, హ్రీం, ఐం, శ్రీం, ఓం) కలిపి రామాయనమః మంత్రములు అనేక విధములుగా పునశ్చీకరణము (repeated combinations) చేసుకొనవచ్చును.] |
| షడక్షరస్య మాహాత్మ్యం శివో జానాతి తత్త్వతః | రామ షడక్షర మంత్రము యొక్క మహత్యము పరిపూర్ణముగా శివునికే తెలియును. |
| శ్రీరామ మంత్రరాజస్య సమ్యక్ అర్థో అయం ఉచ్యతే. | శ్రీరామ మంత్రరాజము యొక్క సమగ్ర అర్థము ఈ విధముగా చెప్పబడెను. |
| నారాయణ అష్టాక్షరే చ శివ పంచాక్షరే తథా సా అర్థక అర్ణద్వయం రామో రామంతే యత్ర యోగినః | నారాయణ అష్టాక్షరములో ("ఓం నారాయణాయ నమః" యందు "రా") మఱియు శివ పంచాక్షరములో ("ఓం నమః శివాయ" యందు "మ") ప్రాణ బీజ అక్షరములు రెండు కలిసిన "రామ" మంత్రము, ఎక్కడ యోగులు రమించుచున్నారో అదే మంత్రార్థము! |

| | |
|---|---|
| రకారో వహ్నివచనః ప్రకాశః పర్యవస్యతి, సచ్చిదానందరూపో అస్య పరమాత్మార్థ ఉచ్యతే | రకారము (ర్) అగ్నిబీజాక్షరము, జ్ఞానము ఇచ్చునది, (ఈ రామ మంత్రము) సత్ చిత్ ఆనంద రూపమైన పరమాత్మ అర్థమును సూచిస్తున్నది |
| వ్యఞ్జనం నిష్కళం బ్రహ్మ ప్రాణో మాయ ఇతి చ స్వరః, వ్యఞ్జనైః స్వరసంయోగం విద్ధి తత్ ప్రాణయోజనం | నిష్కళ బ్రహ్మము, ప్రాణము, మాయ, స్వరము సూచించుచున్నది, స్వర సంయోగమును సూచించునది, అది ప్రాణశక్తికి జననస్థానముగా తెలుసుకొనుము |
| రేఫే జ్యోతిర్మయే తస్మాత్ కృతం ఆకార యోజనం | రకారము (ర్) జ్యోతిర్మయము (అగ్ని బీజాక్షరము) కావున దానికి "ఆ"-కారము (ప్రాణము) జననస్థానముగా కూర్చబడినది |
| మకారో అభ్యుదయ అర్థత్వాత్ స మాయ ఇతి చ కీర్త్యతే | మకారము (మ్) ఉదయించుట అనే అర్థము వలన అది మాయ అని కూడా కీర్తింపబడుచున్నది<br><br>[అనగా అవ్యక్తమైన చైతన్య ఆత్మయందు (ర్-కారము యందు) ఆకారము (ప్రాణం మఱియు మూర్తము) వ్యక్తమగుట దానికి మాయ అని నిర్దేశింపబడుచున్నది] |
| సో అయం బీజం స్వకం యస్మాత్ స మాయం బ్రహ్మ చ ఉచ్యతే | కావున, ఈ రామ మంత్ర శబ్దబీజము స్వకీయమైన మాయతో కూడుకున్న పరబ్రహ్మము అని చెప్పబడుతున్నది |
| స బిందు సః అపి పురుషః శివః సూర్య ఇందు రూపవాన్ జ్యోతిః, తస్య శిఖా రూపం నాదః, సః ప్రకృతిః మతః | ఆ రామ మంత్రార్థమే బిందువు, అదే పురుషుడు కూడా, అదే శివుడు, సూర్య చంద్ర జ్యోతి రూపుడు. దాని యొక్క శిఖా రూపము నాదము. అదే ప్రకృతి అని అర్థము చేసుకొనవలెను |
| ప్రకృతిః పురుషః చ శోభౌమాయా బ్రహ్మణః స్మృతౌ | ప్రకృతి పురుషులు రెండూ మాయాశోభితములై బ్రహ్మమునందు కల్పించబడినాయి |
| బిందునాదాత్మకం బీజం వహ్ని సోమ కలాత్మకం | బిందు-నాదాత్మకమైన బీజము వహ్నిసోమ కళాత్మకమైనది |
| అగ్నీషోమాత్మకం రూపం రామబీజే ప్రతిష్ఠితం | అగ్నీ సోమాత్మక రూపము రామబీజమునందే ప్రతిష్ఠితమై ఉన్నది. |

### 5.2 వేదాంత మహావాక్య సమానము

| | |
|---|---|
| యథా ఏవ వట బీజస్థః ప్రాకృతః చ మహాద్రుమః | ఏ విధంగా ఐతే వట బీజమునందు ప్రకృతిపరమైన మహా వటవృక్షము అవ్యక్తరూపముగా ఉన్నదో |
| తథా ఏవ రామబీజస్థం జగత్ ఏతత్ చర అచరం | అదే విధంగా రామ బీజమునందు ఈ చరాచరమైన జగత్ అంతా స్థితి కలిగి ఉన్నది |
| బీజ ఉక్తం ఉభయ అర్థత్వం రామనామాని దృశ్యతే | బీజములో చెప్పిన రెండు అర్థములు రామనామములందు కనిపించుచున్నవి |
| బీజం మాయా వినిర్ముక్తం పరబ్రహ్మ ఇతి కీర్త్యతే | (రామ) బీజము మాయాతీతమైన పరబ్రహ్మము అని కీర్తించబడుచున్నది |
| ముక్తిదం సాధకానాం చ మకారో ముక్తిదో మతః | (రామ బీజము) సాధకులకు మోక్షప్రదము, మఱియు మ-కారము ముక్తిదాయకము అని తెలుసుకొనవలెను |
| మారూపత్వాత్ అతో రామో భుక్తి ముక్తి ఫలప్రదః | లక్ష్మీస్వరూపమైన రామ బీజము భుక్తి ముక్తి (ఇహ పర) ఫలములు ఇచ్చునది |
| ఆద్యో రా తత్ పదార్థః స్యాత్ మకారః త్వం పదార్థవాన్, తయోః సంయోజనం అసి ఇతి అర్థే తత్త్వవిదో విదుః | మొట్టమొదట “రా” అను బీజాక్షరము తత్ పద అర్థమునకు సూచకము, తరువాత “మ”కారము త్వం పద అర్థము అగును. ఆ రెండిటి కలయిక అసి అనే అర్థముతో (తత్ త్వం అసి - అనే మహా వాక్యార్థముగా) తత్త్వవిదులు తెలుసుకొనుచున్నారు<br><br>[రా + మ = తత్ త్వం అసి = అదియే (ఆ పరబ్రహ్మమే) నీవు అయిఉన్నావు] |
| నమః త్వం అర్థో విజ్ఞేయో రామః తత్ పదం ఉచ్యతే, అసి ఇతి అర్థే చతుర్థీ స్యాత్ ఏవం మంత్రేషు యోజయేత్ | [రామాయ నమః అను షడక్షర మంత్రములో] నమః అనునది “త్వం” అర్థమును, రామః అనునది “తత్” అను అర్థమును సూచించునట్లుగా గ్రహించవలెను, చతుర్థి విభక్తియైన ఆయ అనునది “అసి” అని మంత్రమునందు అర్థము తెలుసుకొనవలెను |
| తత్త్వమస్యాది వాక్యం తు కేవలం ముక్తిదం యతః | “తత్ త్వం అసి” మొదలైన మహావాక్యములు కేవలము ముక్తిని ఇచ్చునవి, |
| భుక్తి ముక్తి ప్రదం చ ఏతత్ తస్మాత్ అపి అతిరిచ్యతే | భుక్తిని ముక్తిని కూడా ఇచ్చునది కావున ఈ రామ మంత్రము పరమ శ్రేష్ఠము. |

## 5.3 ఫలశృతి

| | |
|---|---|
| మనుషు ఏతేషు సర్వేషాం అధికారో అస్తి, దేహినాం ముముక్షూణాం విరక్తానాం తథా చ ఆశ్రమవాసినాం ప్రణవత్వాత్ సదా ధ్యేయో యతీనాం చ విశేషతః | మనుషులు అందరికీ (రామమంత్రము జపించుటకు, రాముని ఉపాసించుటకు) అధికారము కలదు. దేహధారులకు, ముముక్షువులకు, విరక్తులకు, మఱియు (అన్ని) ఆశ్రమవాసులకు, విశేషించి యతీశ్వరులకు ప్రణవ సమానము అగుట వలన ఎల్లప్పుడూ (రామ మంత్రము) ధ్యానింపతగినది |
| రామమంత్రార్థ విజ్ఞానీ జీవన్ముక్తో న సంశయః | రామమంత్రార్థమును అనుభవపూర్వకముగా తెలుసుకున్న విజ్ఞాని జీవన్ముక్తుడే అగును, ఇందు సంశయము లేదు |
| య ఇమాం ఉపనిషదం అధీతే సో అగ్నిపూతో భవతి, స వాయుపూతో భవతి సురాపానాత్ పూతో భవతి, స్వర్ణ స్తేయాత్ పూతో భవతి బ్రహ్మహత్యాత్ పూతో భవతి | ఎవరైతే ఈ ఉపనిషత్తు అధ్యయనం చేస్తారో వారు అగ్నిపూతులు అగుదురు, వారు వాయుపూతులగుదురు, సురాపానము చేసిన పాపము నుండి విముక్తులగుదురు, స్వర్ణము దొంగతనము చేసిన పాపము నుండి విముక్తులగుదురు, బ్రహ్మహత్యా పాపము నుండి విముక్తులగుదురు |
| స రామమంత్రాణాం కృతపురశ్చరణో రామచంద్రో భవతి, తత్ ఏతత్ ఋచాభి ఉక్తం | (ఈ ఉపనిషత్తులో చెప్పబడిన) రామమంత్రములను పురశ్చరణ చేసినచో వారు రాముడే అగును. ఇదే విషయము ఋక్కులు (వేదములు) చెప్పుచున్నవి. |
| సదా రామో అహం అస్మి ఇతి తత్త్వతః ప్రవదంతి యే, న తే సంసారిణో నూనం రామ ఏవ న సంశయః, | ఎల్లప్పుడూ “నేనే రాముడిని!” అని తాత్వికముగా ఎవరు భావించుచున్నారో వారు ఇక సంసారులు కారు. అప్పుడు, రాముడే అగుదురు. ఇందులో సంశయము లేదు. |
| ఓం సత్యం ఇతి ఉపనిషత్ | ఓం సత్యం - ఇది రామ రహస్య ఉపనిషత్తు. |

అథర్వణ వేదాంతర్గత

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

# 29 రామ రహస్య ఉపనిషత్

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

## సారాంశ పుష్పమ్

- సనకాది ఋషులు, ప్రహ్లాదాది విష్ణుభక్తులు రామతత్త్వము గురించి పరిప్రశ్నించగా హనుమంతుడు ఈ ఉపనిషత్ చెప్పెను.

- బ్రహ్మావాదులచే ఉపాసించబడునది మఱియు సర్వ విద్యలకు, సర్వ శక్తులకు మూల తత్త్వము అయినది ఏది? అనగా - రాముడే పరబ్రహ్మ, రాముడే పరంతపము, రాముడే పరతత్త్వము, శ్రీరాముడే తారకబ్రహ్మము.

- రామ (తత్త్వ) అంగములు వివరించబడినవి.

- ఎవరికైతే షడక్షర (ఓం-న-మః-శి-వా-య) మంత్రమునకు గురూపదేశముచే అధికారము కలదో వారే ఓంకార ప్రణవమునకు అధికారం కలవారు, అంతే కాని ఇతరులు కారు. కనుక (ప్రత్యేకముగా గురువుచే ఉపదేశింపబడనివారికి) బ్రాహ్మణులకు, గృహస్థులకు రామ మంత్రము జపించుట ఓంకార ప్రణవ మంత్రము జపించు ఫలము లభించును.

- రామ నామ మహిమ చెప్పబడినది. ఎవరు నిత్యము ప్రణవ భావముతో రామ నామములు శ్రద్ధగా, ప్రీతితో జపించుదురో వారు రామ పరబ్రహ్మ సామ్యరూప స్వాత్మానుభవము పొందెదరు.

- రాముని మంత్ర సముదాయము వివరించబడినది. ప్రతి మంత్రమునకు ఋషి, ఛందస్సు, దేవత, బీజము, కర హృదయ షడంగ న్యాసములు మఱియు ధ్యానము చెప్పబడినవి.

- రామ మంత్ర సముదాయము :-

    1. ఏకాక్షర మంత్రము = రాం. ఇది ఓం అనుదానికి శబ్దార్థరూప సమానము. రాం అని జపిస్తూ ఉండగా చిత్త వాసనలు త్యజించి, మనస్సు తన మూల శక్తియైన స్వాత్మయందు లయించును.
    2. రెండు అక్షరముల మంత్రము = రామః
    3. మూడు అక్షరముల మంత్రములు = ఓం రామః, హ్రీం రామః, శ్రీం రామః, క్లీం రామః, ఐం రామః, రాం రామః
    4. నాలుగు అక్షరముల మంత్రములు = రామచంద్రః, రామభద్రః
    5. ఐదు అక్షరముల మంత్రము = రామాయ నమః
    6. ఆరు అక్షరముల మంత్రములు = రాం రామాయనమః, క్లీం రామాయనమః, హ్రీం రామాయనమః, ఐం రామాయనమః, శ్రీం రామాయనమః, ఓం రామాయనమః. ఈ రామ మంత్రములకు చివరలో నమః లేదా స్వాహా లేదా హుంఫట్ చేర్చవచ్చును.
    7. ఏడు అక్షరముల మంత్రములు = రామచంద్రాయనమః, రామభద్రాయనమః.
    8. ఎనిమిది అక్షరముల మంత్రములు = ఓం రామచంద్రాయనమః, ఓం రామభద్రాయనమః, హ్రీం

రామచంద్రాయనమః, హ్రీం రామభద్రాయనమః, శ్రీం రామచంద్రాయనమః, శ్రీం రామభద్రాయనమః, క్లీం రామచంద్రాయనమః, క్లీం రామభద్రాయనమః, ఐం రామచంద్రాయనమః, ఐం రామభద్రాయనమః, రాం రామచంద్రాయనమః, రాం రామభద్రాయనమః. శ్రీ బీజముతో కూడి శక్తిబీజములు జతపఱచిన రామ మంత్రములు తరింపచేయునదిగా తెలిసుకొనవలెను - ఓం శ్రీరామచంద్రాయనమః, ఓం శ్రీరామభద్రాయనమః - మొదలగునవి. గ్లౌం, ఓం, మాయా (హ్రీం) బీజములుతో రామాయ మఱియు హృదయము (నమః) జతపఱచి పునశ్చీకరణము (repeated combinations) చేసినచో అవి శివమారామ మంత్రములు అనబడునవి - ఓం శ్రీం శ్రీం రామాయ నమః, ఓం హ్రీం రామాయ నమః, గ్లౌం శ్రీం శ్రీరామాయ నమః, గ్లౌం హ్రీం రామాయ నమః - మొదలగునవి. ఇవి స్వర్ణమయ ఐశ్వర్యములు ప్రసాదించునవి. “శ్రీరామః శరణం మమ” అనే ఈ అష్టాక్షరమంత్రమునే సర్వదా జపించదగినది.

9. తొమ్మిది అక్షరముల మంత్రములు = ఓం రామచంద్రాయనమః ఓం, ఓం రామభద్రాయనమః ఓం
10. పది అక్షరముల మంత్రములు = జానకీ వల్లభాయ హుం స్వాహా, రామాయ ధనుష్పాణయే స్వాహా
11. పదకొండు అక్షరముల మంత్రములు = ఓం రామాయ ధనుష్పాణయే స్వాహా, హ్రీం రామాయ ధనుష్పాణయే స్వాహా, శ్రీం రామాయ ధనుష్పాణయే స్వాహా, క్లీం రామాయ ధనుష్పాణయే స్వాహా, ఐం రామాయ ధనుష్పాణయే స్వాహా, రాం రామాయ ధనుష్పాణయే స్వాహా
12. పన్నెండు అక్షరముల మంత్రములు = ఓం హ్రీం భరతాగ్రజ రామ క్లీం స్వాహా, ఓం నమో భగవతే రామచంద్రాయ, ఓం నమో భగవతే రామభద్రాయ
13. పదమూడు అక్షరముల మంత్రము = శ్రీరామ జయరామ జయ జయ రామ
14. పద్నాలుగు అక్షరాల మంత్రములు = ఓం శ్రీరామ జయరామ జయ జయ రామ, హ్రీం శ్రీరామ జయరామ జయ జయ రామ, శ్రీం శ్రీరామ జయరామ జయ జయ రామ, క్లీం శ్రీరామ జయరామ జయ జయ రామ, ఐం శ్రీరామ జయరామ జయ జయ రామ, రాం శ్రీరామ జయరామ జయ జయ రామ
15. పదిహేను అక్షరాల మంత్రము = శ్రీరామ జయరామ జయ జయ రామ రామ
16. పదహారు అక్షరాల మంత్రము = నమః సీతాపతయే రామాయ హన హన హుం ఫట్
17. పదిహేడు అక్షరాల మంత్రములు = ఓం నమః సీతాపతయే రామాయ హన హన హుం ఫట్, హ్రీం నమః సీతాపతయే రామాయ హన హన హుం ఫట్, శ్రీం నమః సీతాపతయే రామాయ హన హన హుం ఫట్, క్లీం నమః సీతాపతయే రామాయ హన హన హుం ఫట్, ఐం నమః సీతాపతయే రామాయ హన హన హుం ఫట్, రాం నమః సీతాపతయే రామాయ హన హన హుం ఫట్. [**హుం ఫట్ చేయువాడు అనగా** అజ్ఞానముచే కలుగు భయము, దుఃఖములను తొలగించువాడు]
18. పద్దెనిమిది అక్షరాల మంత్రము = ఓం నమో భగవతే రామాయ మహా పురుషాయ నమః
19. పంతొమ్మిది అక్షరాల మంత్రములు = ఓం శ్రీం నమో భగవతే రామాయ మహా పురుషాయ నమః, ఓం హ్రీం నమో భగవతే రామాయ మహా పురుషాయ నమః, ఓం క్లీం నమో భగవతే రామాయ మహా పురుషాయ నమః, ఓం ఐం నమో భగవతే రామాయ మహా పురుషాయ నమః
20. ఇరవై అక్షరాల మంత్రము = ఓం నమో భగవతే రామాయ సర్వ సౌభాగ్యం దేహి మే స్వాహా
21. ఇరవై ఒకటి అక్షరాల మంత్రము = ఓం నమో భగవతే రామాయ సకలాపన్నివారణాయ స్వాహా
22. ఇరవై రెండు అక్షరాల మంత్రము = ఓం శ్రీం రాం దాశరథాయ సీతావల్లభాయ సర్వాభీష్టదాయ నమః
23. ఇరవై మూడు అక్షరాల మంత్రము = ఓం నమో భగవతే వీర రామాయ సకల శత్రూన్ హన హన స్వాహా
24. ఇరవై నాలుగు అక్షరాల మంత్రము = ఓం నమో భగవతే శ్రీరామాయ తారక బ్రహ్మణే మాం తారాయ నమః ఓం
25. ఇరవై ఐదు అక్షరాల మంత్రము = క్లీం ఓం నమో భగవతే రామచంద్రాయ సకల జన వశ్యకరాయ స్వాహా
26. ఇరవై ఆరు అక్షరాల మంత్రము = ఓం క్లీం ఓం నమో భగవతే రామచంద్రాయ సకల జన వశ్యకరాయ స్వాహా
27. ఇరవై ఏడు అక్షరాల మంత్రము = ఓం క్లీం ఓం నమో భగవతే రామచంద్రాయ సకల జన వశ్యకరాయ స్వాహా ఓం
28. ఇరవై ఎనిమిది అక్షరాల మంత్రము = ఓం నమో భగవతే రక్షోఘ్న విశదాయ సర్వవిఘ్నాన్ నివారాయ నివారాయ స్వాహా
29. ఇరవై తొమ్మిది అక్షరాల మంత్రము = ఓం నమో భగవతే రక్షోఘ్న విశదాయ సర్వవిఘ్నాన్ నివారాయ

నివారాయ స్వాహా ఓం

30. ముప్పది అక్షరాల మంత్రము = రాం ఓం నమో భగవతే రక్షోఘ్న విశదాయ సర్వవిఘ్నాన్ నివారాయ నివారాయ స్వాహా ఓం
31. ముప్పది ఒకటి అక్షరాల మంత్రము = రాం ఓం నమో భగవతే రక్షోఘ్న విశదాయ సర్వవిఘ్నాన్ నివారాయ నివారాయ స్వాహా ఓం రాం
32. ముప్పది రెండు అక్షరాల మంత్రము = రామభద్ర మహేష్వాస రఘువీర నృపోత్తమ | భో దశాస్యాంతకాస్మాకం (దశస్య అంతక! అస్మాకం) శ్రియం దాపయ దేహి మే ||
33. రామ గాయత్రీ మంత్రము = దాశరథాయ విద్మహే సీతావల్లభాయ ధీమహి, తన్నో రామః ప్రచోదయాత్
34. బీజాద్య రామ గాయత్రీ మంత్రము = ఓం హ్రీం రాం క్లీం దాశరథాయ విద్మహే సీతావల్లభాయ ధీమహి, తన్నో రామః ప్రచోదయాత్
35. నలుబది ఏడు అక్షరాల మంత్రము = ఓం నమో భగవతే రఘునందనాయ! రక్షోఘ్న విశదాయ మధుర! ప్రసన్న వదనాయ అమిత తేజసే! బలరామాయ విష్ణవే నమః ఓం ||
36. సీతా షడక్షర మంత్రము = శ్రీం సీతాయై స్వాహా
37. లక్ష్మణ సప్తాక్షర మంత్రము = లం లక్ష్మణాయ నమః
38. భరత సప్తాక్షర మంత్రము = భం భరతాయ నమః
39. శత్రుఘ్న సప్తాక్షర మంత్రము = శం శత్రుఘ్నాయ నమః
40. హనుమంతుని సప్తాక్షర మంత్రము = హ్రం హనుమతే నమః

- <u>రామ అష్టాక్షర మంత్రములు</u> :- **"శ్రీరామః శరణం మమ"** అనే ఈ అష్టాక్షరమంత్రమునే సర్వదా జపించదగినది. ఈ అష్టాక్షర మంత్రము బాగుగా ఏడు విధములుగా చెప్పబడినది -

    1. ఓం రామచంద్రాయ నమః, ఓం రామభద్రాయ నమః
    2. హ్రీం రామచంద్రాయ నమః, హ్రీం రామభద్రాయ నమః
    3. శ్రీం రామచంద్రాయ నమః, శ్రీం రామభద్రాయ నమః
    4. క్లీం రామచంద్రాయ నమః, క్లీం రామభద్రాయ నమః
    5. ఐం రామచంద్రాయ నమః, ఐం రామభద్రాయ నమః
    6. రాం రామచంద్రాయ నమః, రాం రామభద్రాయ నమః
    7. శ్రీరామః శరణం మమ

- <u>రామ అష్టాక్షర మంత్ర మహత్యము</u> :- రామ మంత్రము కాకుండా ఇతరములైన అనేక విధములైన మంత్రములు ఎందులకు? అవన్నీ నశించిపోయే ఫలములే ఇవ్వగలిగినవి. పైగా అవి సాధించుటకు ఎంతో ఆయాస ప్రయాసలు పడవలెను. ఆ ఫలములన్నీ వృథాయే. కొంత ప్రలోభపఱచి వికటితమై చివరకు నిష్ఫలము అయి సంసార దుఃఖమును తెచ్చిపెట్టవి. ఒకేఒక్క మంత్రముతో సర్వమంత్రముల ఫలములు ఇచ్చునది, లోభము (ఆశ) మొదలైన దోషములు జయింపచేయునది.

- రామ యంత్రము, పూజాపీఠము తయారు చేసుకొను విధానము చెప్పబడినది.

- శ్రీరామ మంత్రముల యొక్క జపముకు ఏర్పాటు విధి చెప్పబడినది.

- రామ మూలమంత్రము విధిని అనుసరించి జపించినచో అణిమ మొదలైన యోగ అష్ట సిద్ధులు (అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము) వరుని వధువు వరించినట్లుగా లభించును. కానీ ఐహిక కార్యములు సిద్ధించుట కొఱకు మఱియు మహా విపత్తులయందు ఉపయోగించకూడదు. ఈ రామమంత్రము కేవలము మోక్షసాధకము. ఐహిక సాధ్యములు పొందుట కొఱకు రామసేవకుడైన హనుమంతుని స్మరించవలెను - అని హనుమంతుడే చెప్పెను.

- <u>రామ మంత్రార్థము</u> :- శ్రీరామ మంత్రార్థము హనుమంతునిచే ఈ విధముగా వివరించబడినది.
    - నారాయణ అష్టాక్షరములో ("ఓం నారాయణాయ నమః" యందు "రా") మఱియు శివ పంచాక్షరములో ("ఓం నమః శివాయ" యందు "మ") ప్రాణ బీజ అక్షరములు రెండు కలిసి అది "రామ" అయినది.
    - రకారము (ర్) అగ్ని బీజాక్షరము, జ్యోతిర్మయము. "ఆ"-కారము ప్రాణము, జననస్థానముగా కూర్చబడినది. మకారము (మ్) ఉదయించుట అనే అర్థము వలన అది మాయ అని కూడా కీర్తింపబడుచున్నది. అనగా అవ్యక్తమైన చైతన్య ఆత్మయందు (ర్-కారము యందు) ఆకారము (ప్రాణం మఱియు మూర్తము) వ్యక్తమగుట - దానికి మాయ (మకారము) అని నిర్దేశింపబడుచున్నది. కావున. ఈ రామ మంత్ర శబ్ద బీజము స్వకీయమైన మాయతో కూడుకున్న పరబ్రహ్మము అని చెప్పబడుతున్నది.
- ఏ విధంగా ఐతే వట బీజమునందు ప్రకృతిపరమైన మహా వటవృక్షము అవ్యక్తరూపముగా ఉన్నదో అదే విధంగా రామ బీజమునందు ఈ చరాచరమైన జగత్ అంతా స్థితి కలిగి ఉన్నది.
- రామ మూలమంత్రము వేదాంత మహావాక్య సమానము. రా + మ = తత్ త్వం అసి = అదియే (ఆ పరబ్రహ్మమే) నీవు అయిఉన్నావు!
- "తత్ త్వం అసి" మొదలైన మహావాక్యములు కేవలము ముక్తిని ఇచ్చునవి. భుక్తిని ముక్తిని కూడా ఇచ్చునది కావున ఈ రామ మంత్రము పరమ శ్రేష్ఠము.
- మనుషులు అందరికీ రామమంత్రము జపించుటకు, రాముని ఉపాసించుటకు అధికారము కలదు.
- ఎల్లప్పుడూ "నేనే రాముడిని!" అని తాత్త్వికముగా ఎవరు భావించుచున్నారో వారు ఇక సంసారులు కారు, అప్పుడు రాముడే అగుదురు, ఇందులో సంశయము లేదు.

---

**రామ రహస్య ఉపనిషత్ సమాప్తము**

అథర్వణ వేదాంతర్గత

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

# 30A రామ పూర్వ తాపినీ ఉపనిషత్

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

## శ్లోక తాత్పర్య పుష్పమ్

**విషయ సూచిక :**


ఉపనిషత్ పరిచయ శ్లోకము

ఒకటవ అధ్యాయము - రాముని నామరూపముల విశిష్టత

- 1.1 రామ నామ ఖ్యాతి
- 1.2 రామ నామ సార్థకము
- 1.3 దేవతలకు కల్పిత రూపములు
- 1.4 రామ మంత్ర మహిమ

రెండవ అధ్యాయము - రామ బీజము

- 2.1 రామ బీజము యందే జగత్తు స్థితి కలిగియున్నది

మూడవ అధ్యాయము - రామునితో ఐక్యము

- 3.1 రామ ఐక్య సత్సంకల్పం

నాలుగవ అధ్యాయము - రామ మంత్రయంత్రములు

- 4.1 రామ మంత్రము
- 4.2 రామ మంత్ర న్యాసము
- 4.3 రామ స్తుతి
- 4.4 సీతా అపహరణ
- 4.5 వాలి సంహారం
- 4.6 రావణ సంహారం
- 4.7 రామ పట్టాభిషేకము
- 4.8 రామ యంత్రము
- 4.9 బీజాక్షరముల సంయుత రామ మంత్రము
- 4.10 రామ యంత్ర మహిమ

ఐదవ అధ్యాయము - రామ యంత్ర పూజ

- 5.1 రామ యంత్రమునకు పూజా విధి
- 5.2 ఫలశృతి
- 5.3 ఈ ఉపనిషత్తు నిశ్చయ మంత్రము

# ఉపనిషత్ పరిచయ శ్లోకము

| | |
|---|---|
| శ్రీరామ తాపనీయ అర్థం భక్త ధ్యేయ కలేవరం | శ్రీరామ తాపినీ (ఉపనిషత్తు యొక్క) అర్థము, భక్తులకు ధ్యేయ మూర్తి (ధ్యాన లక్ష్యము), |
| వికలేవర కైవల్యం శ్రీరామ బ్రహ్మ మే గతిః | మూర్తి రహితము (నిరవయవము), కైవల్యము అయిన శ్రీరామ బ్రహ్మమే నాకు గతి |

# ఒకటవ అధ్యాయము - రాముని నామరూపముల విశిష్టత

### 1.1 రామ నామ ఖ్యాతి

| | |
|---|---|
| ఓం చిన్మయే అస్మిన్ మహావిష్ణౌ జాతే దాశరథే హరౌ రఘోః కులే అఖిలం రాతి రాజతే యో మహీ స్థితః | ఓం. చిన్మయుడైన మహావిష్ణువగు హరియే దశరథ పుత్రుడుగా రఘుకులము యందు జన్మించి, భూమి మీద ఉన్నవారికి అఖిలము ప్రసాదించి, ప్రకాశించుటచే |
| స రామ ఇతి లోకేషు విద్వద్భిః ప్రకటీకృతః | అతడు రాముడు అని లోకమునందు విద్వాంసులచే ప్రకటించబడినాడు (కీర్తించబడినాడు) |
| రాక్షసా యేన మరణం యాంతి స్వ ఉద్రేకతో అథవా రామ నామ భువి ఖ్యాతం అభిరామేణ వా పునః | మరియొక విధముగా చెప్పినచో, ఎవని స్వీయ పరాక్రమము చేత రాక్షసులు మరణము పొందుదురో అతడు రాముడు. అభిరామము చేత (ప్రతీ జీవుని మనస్సును రంజింప చేయుట చేత) భువి యందు రామ అను నామముతో ఖ్యాతి పొందినవాడు, లేదా మరలా |
| రాక్షసాత్ మర్త్య రూపేణ రాహుః మనసిజం యథా ప్రభావహీనాంశు తథా కృత్వా | మర్త్య రూపమున ఉన్న రాక్షసులను ఏ విధంగా మనో సంజాతుడైన చంద్రుడిని రాహువు ప్రభావ విహీనుడిని చేసినట్లు ఆ విధంగా చేయుట చేత రాముడు అని ప్రసిద్ధి చెందెను |

### 1.2 రామ నామ సార్థకము

| | |
|---|---|
| రాజ్య అర్హాణాం మహీ భృతాం ధర్మ మార్గం చరిత్రేణ జ్ఞానమార్గం చ నామతః, తథా ధ్యానేన వైరాగ్యం ఐశ్వర్యం స్వస్య పూజనాత్ తథా రాతి అస్య రామ ఆఖ్యా భువి స్యాత్ అథ తత్త్వతః | రాజ్య అర్హత కలిగిన మహీపతులను తన చరిత్ర (Purity in Character) చేత ధర్మ మార్గం, మఱియు నామము చేత జ్ఞాన మార్గం చూపినందున, అట్లే తనపై ధ్యానము చేత వైరాగ్యమును, తన యొక్క పూజనము చేత ఐశ్వర్యమును ఆ విధముగా ఇచ్చుటచే రాముడు అని భువి యందు ఖ్యాతి చెందెను - అని తత్త్వవేత్తలు చెప్పుదురు |

| | |
|---|---|
| రమంతే యోగినో అనంతే నిత్య ఆనందే చిత్ ఆత్మని ఇతి రామ పదేనా అసౌ పరం బ్రహ్మ అభిధీయతే | అనంతమైన, నిత్య ఆనందమైన చిత్ ఆత్మ యందు యోగులు రమించుట చేత ఈ రామ అను పదముతోనే పరబ్రహ్మ ప్రకటింపబడుచున్నాడు |

**1.3 దేవతలకు కల్పిత రూపములు**

| | |
|---|---|
| చిన్మయస్య అద్వితీయస్య నిష్కలస్య అశరీరిణః | పరబ్రహ్మ చిన్మయుడు, అద్వితీయుడు, నిష్కలుడు, అశరీరి అయిఉన్నాడు |
| ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూప కల్పనా | ఉపాసకుల కార్యార్థమై బ్రహ్మమునకు రామునిగా రూపము కల్పింపబడెను |
| రూప స్థానం దేవతానాం పుంస్త్రీ అంగ అస్త్రాది కల్పనా | ఆ రూప స్థానమున దేవతలకు పురుష స్త్రీ అంగ అస్త్రాదులు కల్పింపబడెను |
| ద్వి చత్వారి షట్ అష్టానాం దశ ద్వాదశ షోడశ | రెండు, నాలుగు, ఆరు, ఎనిమిది, పది, పన్నెండు, పదహారు మఱియు |
| అష్టాదశామీ కథితా హస్తాః శంఖాదిభిః యుతాః | పద్దెనిమిది చేతులు ఉన్నట్లు, శంఖము, చక్రము మొదలగునవి ధరించినట్లు కల్పించి చెప్పబడెను |
| సహస్ర అంతాః తథా తాసాం వర్ణ వాహన కల్పనా | సహస్రాది విధములుగా ఆ దేవతలకు వర్ణములు, వాహనములు కల్పించబడెను |
| శక్తి సేనా కల్పనా చ బ్రహ్మణ్య ఏవం హి పంచధా | వారికి శక్తులు, సేనలు కల్పించబడెను మఱియు బ్రహ్మమునందు పంచ విధ మూర్తులు (విష్ణు, శివ, దుర్గ, సూర్య, గణపతి) |
| కల్పితస్య శరీరస్య తస్య సేనాది కల్పనా | కల్పితము యొక్క శరీరమునకు తగినట్లు వారి యొక్క సేనలు మొదలగునవి కల్పించబడెను |

**1.4 రామ మంత్ర మహిమ**

| | |
|---|---|
| బ్రహ్మాదీనాం వాచకో అయం మంత్రో అన్వర్థాది సంజ్ఞికః | బ్రహ్మాది దేవతలకు వాచకము ఈ (రామ) మంత్రము, ఇది తగినట్లుగా అర్థమును అన్వయము చేసినచో సంజ్ఞికము (గాయత్రీ మంత్రము) అగును |
| జప్తవ్యో మంత్రిణా న ఏవం వినా దేవః ప్రసీదతి | మంత్ర అర్థములు బాగుగా తెలిసిన గురువు దగ్గర దీక్ష పొంది జపించవలెను, లేనిచో (మంత్ర) దేవత ప్రసన్నము కాదు |
| క్రియా కర్మ ఇజ్య కర్తౄణాం అర్థం మంత్రో వదతి యథ | క్రియ, కర్మ, యజ్ఞ సహితముగా నిర్వహణ చేయు కర్తకు అర్థము (లక్ష్యార్థము) ఈ మంత్రము చెప్పును |

| | |
|---|---|
| మననాత్ త్రాణనాత్ మంత్రః సర్వ వాచ్యస్య వాచకః | మననముచేత తరింపచేయునది మంత్రము, సర్వ వాచ్యమునకు (చెప్పదగిన సర్వమునకు) వాచికము మంత్రము |
| సో అభయస్య అస్య దేవస్య విగ్రహో యంత్ర కల్పనా | అతడు (రాముడు) అభయము నొసగుటకు, ఆ దేవత యొక్క విగ్రహము మరియు యంత్రము కల్పించబడినది |
| వినా యంత్రేణ చేత్ పూజా దేవతా న ప్రసీదతి | యంత్రము లేకుండా పూజించినచో దేవతలు ప్రసన్నత చెందరు |

# రెండవ అధ్యాయము - రామ బీజము

### 2.1 రామ బీజము యందే జగత్తు స్థితి కలిగియున్నది

| | |
|---|---|
| స్వర్భూః జ్యోతిర్మయో అనంత రూపీ స్వ ఏన ఏవ భాసతే | స్వయంభువు, జ్యోతిర్మయుడు, అనంత రూపీ, స్వయముగనే ప్రకాశకుడు, |
| దైవత్వేన సమో యస్య సృష్టి స్థితి లయస్య చ | దైవత్వము చేత సముడు, సృష్టి స్థితి లయములు చేయువాడు, మఱియు |
| కారణత్వేన చిత్ శక్త్యా రజః సత్త్వ తమో గుణైః | కారణత్వము చేత, చిత్ శక్తి చేత సత్త్వ రజో తమో గుణములైనవాడు |
| యథా ఏవ వట బీజ స్థః ప్రాకృతః చ మహాన్ ద్రుమః | ఏ విధముగా వట బీజమునందు ప్రాకృతమైన మహా వృక్షము స్థితి కలిగియున్నదో |
| తథా ఏవ రామ బీజ స్థం జగత్ ఏతత్ చరా అచరం | అదే విధముగా రామ బీజమునందు ఈ చర అచర జగత్తు అంతా స్థితి కలిగియున్నది |
| రేఫ రూపా (ఆరూఢ) మూర్తయః స్యుః శక్తయః త్రిస్ర ఏవ చ ఏతి | రకారము యందు మూడు శక్తి స్వరూపములు మూర్తీభవించి చేరినవి [ఇచ్ఛా శక్తి, క్రియా శక్తి, జ్ఞాన శక్తి] |

# మూడవ అధ్యాయము - రామునితో ఐక్యము

### 3.1 రామ ఐక్య సత్సంకల్పం

| | |
|---|---|
| సీతారామౌ తన్మయ అవత్ర పూజ్యౌ | సీతారాములు తత్ (సత్ చిత్ ఆనంద) స్వరూపులు, రక్షకులు, పూజనీయులు |
| జాతాన్యాభ్యాం భువనాని ద్విసప్త స్థితాని చ ప్రహాణి ఏషు తేషు | ఆయా లోకములన్నీ వారి యందే స్థితి కలిగియుండి మఱియు లయమగుచున్నవి. పదునాలుగు (14) లోకములు వారి నుండియే జనించును |

| | |
|---|---|
| | [ఏడు ఊర్ధ్వ లోకములు - భూ, భువ, సువ (స్వ), మహా, జన, తప, సత్య; ఏడు అధో లోకములు - అతల, వితల, సుతల, రసాతల, మహాతల, పాతాల, నరక] |
| తతో రామో మానవో మాయయా అధాత్ | అటువంటి రాముడు (స్వకీయ) మాయచేత మానవుడై ఉన్నాడు |
| జగత్ ప్రాణాయ ఆత్మనే అస్మై నమః స్యాత్ | జగత్తుకు ప్రాణము మఱియు ఆత్మ స్వరూపుడు అయి ఉన్న రామునకు నమస్కరించి |
| నమస్త్వ ఐక్యం ప్రవదేత్ ప్రాక్ గుణేన ఏతి | నమస్కరింపదగిన, గుణాతీతుడైన రామునితో ఐక్య భావనతో (నేనే రాముడిని అని) సత్సంకల్పం చేయవలెను |

# నాలుగవ అధ్యాయము - రామ మంత్రయంత్రములు

### 4.1 రామ మంత్రము

| | |
|---|---|
| జీవ వాచీ నమో నామ చ ఆత్మా రామ ఇతి గీయతే | “నమో” పదము జీవ వాచకము మఱియు “రామ” ఆత్మ అని (వేదములో) గానము చేయబడుచున్నది |
| తత్ ఆత్మికా యా చతుర్థీ తథా మాయ ఇతి గీయతే | దాని ప్రాకృతికము (స్వాభావికము) చతుర్థీ విభక్తితో (“ఆయ”) కలసి మాయ అని కీర్తింపబడుచున్నది |
| మంత్రో అయం వాచకో రామో వాచ్య స్యాత్ యోగ ఏతయోః | [“నమో రామాయ” అను] ఈ మంత్రము వాచకము, రాముడు వాచ్యము, వీటి (వాచక వాచ్య) సంయోగముచే |
| ఫలదః చ ఏవ సర్వేషాం సాధకానాం న సంశయః | సాధకులకు అన్ని ఫలములు లభించును, సంశయము లేదు! |
| యథా నామీ వాచకేన నామ్నో యో అభిముఖో భవేత్ | ఏ విధముగా నామీ (పేరు కలిగినవాడు) అయిన ఒకడు ఆ నామము పిలవటము చేత అభిముఖుడు అగునో (పిలిచిన వైపుకు తిరుగునో) |
| తథా బీజ ఆత్మకో మంత్రో మంత్రిణో అభిముఖో భవేత్ | అదే విధముగా బీజాత్మక (రామ) మంత్ర ఉచ్చారణతో ఆ మంత్రస్వరూపుడైన దేవత (రాముడు) అభిముఖుడు అగును |

### 4.2 రామ మంత్ర న్యాసము

| | |
|---|---|
| బీజశక్తిం న్యసేత్ దక్షవామయోః స్తనయోః అపి | బీజశక్తులను కుడి ఎడమ స్థనముల యందు (హృదయముకు రెండు ప్రక్కల) న్యాసము చేయవలెను |
| కీలో మధ్యే వినా భావ్యః స్వ వాంఛా వినియోగవాన్ | (హృదయ) మధ్యమున మంత్ర కీలకము వాంఛారహితుడై వినియోగించవలెను |

| | |
|---|---|
| సర్వేషాం ఏవ మంత్రాణాం ఏష సాధారణః క్రమః | అన్ని మంత్రములకు సాధారణముగా ఇదే విధమైన క్రమము ఉండును<br><br>[ప్రతీ మంత్రమునకు బీజము, కీలకము, ఋషి, దేవత, (షట్) అంగ న్యాసములు ఉండును] |
| అత్ర రామో అనంతరూపః తేజసా వహ్నినా సమః | ఇక్కడ రాముడు అనంత రూప తేజసుడు, అగ్నితో సమానుడు |
| సత్వ అనుష్ణగు విశ్వశ్చేత్ అగ్నీషోమాత్మకం జగత్ | సత్త్వ రూపముగా చల్లని కిరణములు కలిగిన చంద్రుని వలె ఉన్న రాముడు సీతతో కలసి అగ్ని సోమాత్మకమయ జగత్తుగా ప్రకటితమైనాడు |
| ఉత్పన్నః సీతయా భాతి చంద్రః చంద్రికయా యథా | చంద్రుడు చంద్రికలతో (వెన్నెలతో) భాసించునట్లు రాముడు సీతతో కలసి ప్రకాశిస్తున్నాడు |

**4.3 రామ స్తుతి**

| | |
|---|---|
| ప్రకృత్యా సహితః శ్యామః పీతవాసా జటాధరః | ప్రకృతితో సహితుడు, శ్యాముడు, పీతవాసుడు (పసుపు రంగు వస్త్రము ధరించినవాడు), జటాధరుడు<br><br>[శ్యాముడు = నీల ఆకాశములో దట్టమైన నల్లని మబ్బులు పట్టినప్పుడు ఆ కలయిక రంగులో ఉండువాడు] |
| ద్విభుజః కుండలీ రత్నమాలీ ధీరో ధనుర్ధరః | స్థిరమైన రెండు భుజములు కలవాడు, కుండలములు రత్నమాలలు ధరించినవాడు, ధీరుడు, ధనుర్ధరుడు |
| ప్రసన్న వదనో జేతా ధృష్టి అష్టక విభూషితః | ప్రసన్న వదనుడు, విజయుడు, ధైర్యవంతుడు, అష్టక విభూషితుడు (అష్ట యోగ సిద్ధి విభూషితుడు)<br><br>[అష్ట యోగ సిద్ధులు = అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము] |
| ప్రకృత్యా పరమేశ్వర్యా జగత్ యోన్య అంకిత భృత్ | ప్రకృతితో కూడిన పరమేశ్వరుడు, జగత్తుకు యోని (మూలము) అయిన సీతను కలిగియున్నవాడు |
| హేమ అభయాత్ విభుజయా సర్వ అలంకృతయా చితా శ్లిష్టః కమల ధారిణ్యా పుష్టః కోసలజాత్మజః | బంగారు ఆభరణములతో అభయము ఇస్తూ (రాముని) ఎడమ భుజము ప్రక్కన సర్వాలంకారముగా (రామునితో) చనువుగా, కమలము ధరించి, అగ్నియందు ఉద్భవించిన, సమృద్ధిగా ఉన్నదియైన సీతకు ఆత్మ అయినవాడు |

| | |
|---|---|
| దక్షిణే లక్ష్మణేన అథ సధనుష్పాణినా పునః | మరలా (రాముని) కుడి ప్రక్కన ధనస్సు చేతిలో ధరించిన లక్ష్మణునితో ఉన్నవాడు |
| హేమా భేన అనుజేన ఏవ తథా కోణ త్రయం భవేత్ | భూమితో, చంద్రునితో ఉన్న సూర్యుడు వలె రాముడు సీతతో, అనుజుడైన లక్ష్మణునితో కలసి త్రికోణముగా (like triangle ▽) ఉన్నాడు |
| తథా ఏవ తస్య మంత్రస్య యస్య అణుః చ స్వజే అంతయా | అదే విధముగా (రెండు పదములున్న) ఆ ("నమో రామాయ") మంత్రమునకు అంతమున "నమః" ఉపాసనచే జత చేర్చినచో ("నమో రామాయ నమః") |
| ఏవం త్రికోణ రూపం స్యాత్ తం దేవా యే సమాయయుః | (అప్పుడు ఏర్పడిన) ఆ విధమైన (మఱొక) త్రికోణ రూపమున దేవతలు వచ్చి<br><br>[NOTE: ఇక్కడ భౌతిక త్రికోణము మఱియు మంత్ర రూప త్రికోణము మధ్య సారూప్యత భావించవలెను<br>నమో ⇒ జీవాత్మ ⇒ సీత<br>రామాయ = రామునకు ⇒ పరబ్రహ్మ అయిన రాముడు<br>నమః = న ఇదం మమ ⇒ ఉపాసన ⇒ లక్ష్మణుడు] |
| స్తుతిం చక్రుః చ జగతః పతిం కల్పతరౌ స్థితం | జగత్తుకు పతియైనవాడు, కల్ప వృక్షము క్రింద కూర్చున్నవాడు అయిన రాముని చుట్టూ చేరి (ఈ విధముగా) స్తుతి చేసిరి - |
| కామరూపాయ రామాయ నమో మాయామయాయ చ | కామరూపుడైన, (పరబ్రహ్మము యొక్క) మాయామయ రూపుడైన రామునికై నమస్కారము |
| నమో వేదాది రూపాయ ఓంకారాయ నమో నమః | వేదములు మొదలైన వాటి (జ్ఞాన) రూపము కలిగినవానికి నమస్కారము, ఓంకారరూపుడికి నమో నమః |
| రమా ధరాయ రామాయ శ్రీరామాయ ఆత్మ మూర్తయే | లక్ష్మీధరుడైన రామునకు, ఆత్మ స్వరూపుడైన శ్రీరామునకు, |
| జానకీ దేహ భూషాయ రక్షోఘ్నాయ శుభాంగినే | జానకి దేహమునకు అలంకారమైనవాడు, రాక్షసులను సంహరించినవాడు, శుభమైన అంగములు కలవాడు, |
| భద్రాయ రఘువీరాయ దశాస్య అంతక రూపిణే! | భద్రునకు, రఘువీరునకు, దశకంఠక అంతక రూపుడకు నమస్కారము |
| రామ భద్ర మహేష్వాస రఘువీర నృపోత్తమ | రామభద్రా! మహేష్వాసా (గొప్ప ధనస్సు కలవాడా)! రఘువీరా! నృపోత్తమా! |
| భో దశాస్య అంతక అస్మాకం రక్షాం దేహి శ్రియం చ తే | ఓ రావణాంతకా! మమ్మలను రక్షించి, మాకు శ్రియమును (భక్తి జ్ఞాన వివేక వైరాగ్య సంపదలను) నీవు అనుగ్రహించుము |

### 4.4 సీతా అపహరణ

| | |
|---|---|
| త్వం ఐశ్వర్యం దాపయ అథ సంప్రతి అశు అరి మారణం | రామ! నీవు ఐశ్వర్యమును ప్రసాదింపుము అని దేవతలు ప్రార్థింపగా అప్పుడు వెనువెంటనే త్వరగా రాముడు శత్రుమర్ధనం చేసెను |
| కుర్వంతి స్తుత్య దేవాది అస్తేన సార్థం సుఖం స్థితాః | రాముని స్తోత్రము చేసి దేవతలు మొదలైనవారు దొంగలు (శత్రువులు) లేనివారై కోరిన అర్థం సంపాదించి సుఖముగా ఉన్నారు |
| స్తువంతి ఏవం హి ఋషయః | అదే విధముగా ఋషులు కూడా రాముని స్తోత్రము చేసిరి |
| తదా రావణాసురః రామపత్నీం వనస్థాం యః స్వనిర్వృత్తి అర్థం ఆదదే | అప్పుడు రావణాసురుడు రామపత్నిని వనస్థలము నుండి తన నాశనము కొఱకే తెచ్చుకొనెను |
| స రావణ ఇతి ఖ్యాతో యద్వా రావాత్ చ | పెద్దగా అరచుట చేత అతడు రావణ అని ఖ్యాతి చెందినవాడు, మఱియు |
| రావణః తదా వ్యాజేన ఈక్షితుం సీతాం రామో లక్ష్మణ ఏవ చ | రావణుడు అలా మోసగించుట చేత సీతను చూచుటకు రామలక్ష్మణులు |
| విచారేతుః తదా భూమౌ దేవీం సందృశ్య చ అసురం | విచారము చేయుచూ అలా భూమి యందు సీతా దేవిని మఱియు అసురుడుని కనిపెట్టుటకు వెళ్లి |
| హత్వా కబంధం శబరీం గత్వా తస్య ఆజ్ఞయా తయా పూజితో వాయుపుత్రేణ భక్తేన చ కపీశ్వరం ఆహూయ | కబంధుని సంహరించి, శబరి వద్దకు వెళ్లి, ఆమె చేత పూజించబడి, ఆమె ఆజ్ఞ తీసుకొని, భక్తితో వాయుపుత్రుడైన హనుమంతుని చేత మరియు కపీశ్వరుని (సుగ్రీవుని) చేత ఆహ్వానించబడగా |
| శంసతాం సర్వం ఆద్యంతం రామలక్ష్మణౌ | మైత్రీ ప్రతిజ్ఞ చేసి ఆద్యంతము సర్వము రామలక్ష్మణులు వివరించిరి |

### 4.5 వాలి సంహారం

| | |
|---|---|
| స తు రామే శంకితః సన్ ప్రత్యయార్థం చ దుంధుభేః | రాముని (సామర్థ్యము) యందు శంక కలిగిన సుగ్రీవుడు తన అనుమానము తొలగించుకొనుటకు దుంధుభి యొక్క |
| విగ్రహం దర్శయామాస యో రామస్తమచిక్షిపత్ | (పెద్ద) కళేబరమును చూపించగా రాముడు దానిని తేలికగా తన్ని విసిరివేసెను |
| సప్త సాల అన్వి భిద్య ఆశు మోదతే రాఘవః తదా | సప్త సాల వృక్షములను ఒకేసారి భేదించి రాముడు సుగ్రీవుని ఆనందింపచేసెను |

| | |
|---|---|
| తేన హృష్టః కపీంద్రో అసౌ సరామస్తస్య పత్తనం జగామా గర్జత్ అనుజో వాలినో వేగతో గృహాత్ | దానిచే సంతోషించిన కపీంద్రుడు ఆ రామునితో (కిష్కింద) పట్టణమునకు వెళ్లి గర్జించగా అనుజనికొఱకు వాలి వేగముతో గృహము నుండి |
| తదా వాలీ నిర్జగామ తం వాలినం అథ ఆహవే నిహత్య రాఘవో | అలా బయటకు వచ్చెను, ఆ వాలిని అప్పుడు యుద్ధరంగములో రాఘవుడు సంహరించి, |
| రాజ్యే సుగ్రీవం స్థాపయేత్ తతః | పిమ్మట(కిష్కింద) రాజ్యమునందు సుగ్రీవుని స్థాపించెను |

**4.6 రావణ సంహారం**

| | |
|---|---|
| హరీన ఆహూయ సుగ్రీవః త్వ ఆహ చ ఆశా విదో అధునా | వానరులను పిలిపించి సుగ్రీవుడు వారిని ఆదేశించెను - మీరు దిక్కులన్నీ తెలిసినవారు, వెంటనే |
| ఆదాయ మైథిలీం అద్య దదత్ అశ్వ ఆశు గచ్ఛత | మైథిలిని తెచ్చి రామునకు ఇచ్చుటకు ఇప్పుడే త్వరితగతి వెళ్లవలెను |
| తతస్తతత అర హనుమాన్ అబ్ధిం లంకాం సమాయయౌ | దాని తరువాత వేగంగా హనుమంతుడు సముద్రమును దాటి లంకలో ప్రవేశించెను |
| సీతాం దృష్ట్వా అసురాన్ హత్వా పురం దగ్ధ్వా తదా స్వయం | సీతను చూసి, అసురులను సంహరించి, పురమును దగ్ధము చేసి, అప్పుడు స్వయముగా |
| ఆగత్య రామేణ సహ న్యవేదయత తత్త్వతః | తిరిగివచ్చి రామునితో తెలిసిందంతయూ నివేదించెను |
| తదా రామః క్రోధరూపీ తాన్ ఆహూయ అథ వానరాన్ | అప్పుడు క్రోధరూపియైన రాముడు ఆ వానరులందరినీ పిలిచి |
| తైః సార్థం ఆదాయ అస్త్రాణి పురీం లంకాం సమాయయౌ | వారిని లక్ష్యార్థము గొనిపోయి అస్త్రధారియై లంకా పురమునకు వెళ్లెను |
| తాం దృష్ట్వా తత్ అధీశేన సార్థం యుద్ధం అకారయత్ | ఆ లంకను చూసి దాని అధిపతితో జయము కొఱకు యుద్ధము చేసెను |
| ఘటశ్రోత్ర, సహస్ర అక్ష జిద్భ్యాం యుక్తం తం ఆహవే హత్వా | కుంభకర్ణుని, ఇంద్రజిత్తుని యుక్తముగా వారిని యుద్ధరంగమున హతమార్చెను |
| విభీషణం తత్ర స్థాప్య అథ | తరువాత విభీషణుని అక్కడ (రాజ్యాధిపతిగా) స్థాపించెను |
| జనకాత్మజాం ఆదాయ అంక స్థితాం కృత్వా స్వపురం తైః జగామ సః | జనకపుత్రిని స్వీకరించి తొడపై కూర్చుండబెట్టుకొని స్వపురమునకు వారందరితో వెళ్లెను |

### 4.7 రామ పట్టాభిషేకము

| | |
|---|---|
| తతః సింహాసనస్థః సన్ ద్విభుజో రఘునందనః | పిమ్మట (అయోధ్యలో) సింహాసనమునందు స్థాపితుడైనాడు శక్తివంతమైన రెండు భుజములు కలిగిన రఘునందనుడు |
| ధనుర్ధరః ప్రసన్నాత్మా సర్వ ఆభరణ భూషితః | ధనుర్ధరుడై, ప్రసన్న ఆత్ముడై, సర్వ ఆభరణ భూషితుడై |
| ముద్రాం జ్ఞానమయీం యామ్యే వామే తేజః ప్రకాశినీం ధృత్వా | కుడి చేతితో జ్ఞానమయీ ముద్రతో, ఎడమ చేతితో తేజో ప్రకాశమగు ధనుస్సును ధరించి |
| వ్యాఖ్యాన నిరతః చిన్మయః పరమేశ్వరః | నిరంతర (మౌన) వ్యాఖ్యానుడు, నిరతుడు (always detached), చిన్మయుడు, పరమేశ్వరుడు అయి ఉన్నాడు రాముడు |

| | |
|---|---|
| ఉత్ దక్షిణయోః స్వస్య శత్రుఘ్న భరతౌ ధృతః | [రాముడు తూర్పు వైపు చూస్తూ మనకు అభిముఖముగా ఉన్నాడని ఊహిస్తే...] తన యొక్క (రాముడికి) ఉత్తర దక్షిణముల (ఎడమ కుడి) వైపు శత్రుఘ్నుడు భరతుడు నిలబడి ఉన్నారు |
| హనూమంతం చ శ్రోతారం అగ్రతః స్యాత్ త్రికోణగం | శ్రోత్రరూపముగా (వినయముగా దోసిలి పట్టి) రామునకు ముందు పక్క త్రికోణముగా హనుమంతుడు నిలబడి ఉన్నాడు |
| భరతాత్ అస్తు సుగ్రీవం శత్రుఘ్న అధో విభీషణం | భరతునకు క్రిందగా సుగ్రీవుడు, శత్రుఘ్నునకు క్రిందగా విభీషణుడు ఉన్నారు |
| పశ్చిమే లక్ష్మణం తస్య ధృతః ఛత్రం సచామరం | పశ్చిమము (వెనుక) వైపు లక్ష్మణుడు (రాముని కోసం) ఛత్రము చామరము పట్టుకుని ఉన్నాడు |
| తత్ అధస్తా తాలవృంత కరౌ త్ర్యశ్రం పునః భవేత్ | లక్ష్మణుడికి (కొంచెము) క్రింద విసనకర్రలు పట్టుకొని (శత్రుఘ్నుడు, లక్ష్మణుడు, భరతుడు) త్రికోణము (triangle) ఏర్పడినట్లు ఉన్నారు |
| ఏవం షట్కోణం ఆదౌ స్వదీర్ఘ అంగైః ఏష సంయుతః | ఆ విధముగా (రాముని చుట్టూ) షట్కోణమునకు (for hexagon) దీర్ఘ అంగములుగా (like the long sides and the vertices) వీరు ఏర్పడినారు |
| ద్వితీయం వాసుదేవ ఆద్యైః ఆగ్నేయాదిషు సంయుతః | రెండవ ఆవరణలో (పైన చెప్పిన మొదటి ఆవరణలోని వారి ప్రక్కగా) వాసుదేవ మొదలైనవారు కూడియున్నారు |
| తృతీయం వాయుసూనుం చ సుగ్రీవం భరతం | రెండవ ఆవరణలో (మరలా) వాయుసుతుడైన హనుమంతుడు మఱియు సుగ్రీవుడు, భరతుడు, |
| తథా విభీషణం లక్ష్మణం చ అంగదం చ | అదే విధముగా విభీషణుడు, లక్ష్మణుడు, అంగదుడు, |

| | |
|---|---|
| అపి అరిమర్ధనం జాంబవంతం చ | శత్రుఘ్నుడు మఱియు జాంబవంతుడు |
| త్రైర్యుక్తః తతో ధృష్టిః జయంతకః విజయః చ సురాష్ట్రః చ రాష్ట్రవర్ధన ఏవ చ అశోక ధర్మపాలః చ సుమంత్రః చ అభిః ఆవృతః | వీరితో పాటు యుక్తముగా (దశరథుని కొలువులోని మంత్రి వర్గమైన) ధృష్టి, జయంతకుడు, విజయుడు, సురాష్ట్రుడు, రాష్ట్రవర్ధనుడు, అశోకుడు, ధర్మపాలుడు మఱియు సుమంత్రుడు చుట్టూ ఆవరించి ఉన్నారు |
| తతః సహస్రదృక్ వహ్నిః ధర్మజ్ఞో వరుణో అనిలః ఇందు ఈశ ధాత్ర అనంతాః చ దశభిః చ అభిః ఆవృతః | అక్కడ వేలాది కన్నులు కలిగిన ఇంద్రుడు, అగ్ని, యమధర్మరాజ, వరుణుడు, అనిలుడు, చంద్రుడు, ఈశుడు, బ్రహ్మ, అనంతుడు మఱియు పది దిక్కులలోని దేవతలు పరివేష్టించి ఉన్నారు |
| బహిః తత్ ఆయుధైః పూజ్యైః నీలాదిభిః అలంకృతః | బాహ్యమున వారి పూజనీయమైన ఆయుధములు ఉన్నవి, నీలుడు మొదలైన వానరులు అలంకృతమై ఉన్నారు |
| వసిష్ఠ వామదేవాది మునిభిః సముపాసితః | వసిష్ఠుడు, వామదేవుడు మొదలైన మునులు రాముని ఉపాసించుచున్నారు |

**4.8 రామ యంత్రము**

| | |
|---|---|
| ఏవం ఉద్దేశతః ప్రోక్తం నిర్దేశః తస్య చ అధునా | ఆ విధంగా (రామ పట్టాభిషేకమును పోలినట్లు) సంక్షిప్తంగా ఇప్పుడు దానికి (రామ పూజా యంత్రముకు) నిర్దేశము చెప్పబడుచున్నది |
| త్రిరేఖా పుటం ఆలిఖ్య మధ్యే తార ద్వయం లిఖేత్ | మూడు రేఖలతో త్రికోణమును పుటముపై లిఖించుకొనవలెను, దాని మధ్యలో రెండు సార్లు తారకము (ఓం) లిఖించవలెను |
| తత్ మధ్యే బీజం ఆలిఖ్య తత్ అధః సాధ్యం ఆలిఖేత్ | వాటి మధ్యమునే బీజము ("రాం" అని) లిఖించి దాని క్రింద సాధ్యము లిఖించుకొనవలెను |
| ద్వితీయ అంతం చ తస్య ఊర్ధ్వం షష్టి అంతం సాధకం తథా | సాధ్యము ద్వితీయ విభక్తితో ("రామం" అని) ఉంచి, దాని పైన షష్ఠి విభక్తితో ("రామస్య" అని) సాధకము లిఖించుకొనవలెను |
| కురు ద్వయం చ తత్ పార్శ్వే లిఖేత్ బీజాంతరే రమాం | రెండు సార్లు "కురు కురు" అని మఱియు దాని రెండు ప్రక్కల రమా బీజము (శ్రీం) లిఖించుకొనవలెను |
| తత్ సర్వం ప్రణవాభ్యాం చ వేష్టయేత్ చ శుద్ధ బుద్ధిమాన్ | మఱియు బుద్ధిమంతులు తత్ సర్వం సూచికముగా రెండు శుద్ధ ప్రణవములతో (ఓం) ఇటు అటు చివరలలో చుట్టవలెను |
| దీర్ఘ భాజి షడస్రే తు లిఖేత్ బీజం హృత్ ఆదిభిః | దీర్ఘ స్వరముతో ఆరు కోణములయందు హృదయాయ మొదలగునవి బీజముతో లిఖించవలెను (రాం హృదయాయ నమః, రీం శిరసే స్వాహా, రూం శిఖాయై వౌషట్, రైం కవచాయహుం, రౌం నేత్రత్రయాయ వౌషట్, రః అస్త్రాయ ఫట్) |

| | |
|---|---|
| కోణ పార్శ్వే రమా మాయే తత్ అగ్రే అనంగం ఆలిఖేత్ | కోణము ప్రక్కలందు రమా (శ్రీం), మాయా (హ్రీం) బీజములను, కోణాగ్రములందు అనంగ (కామ) బీజము (క్లీం) లిఖించవలెను |
| క్రోధం కోణాగ్ర అంతరేషు లిఖ్య మంత్ర అభితో గిరం | కోణము పైన మఱియు అంతర భాగములలో క్రోధ బీజమును (హుం) లిఖించి మంత్రముతో వాక్ (సరస్వతీ) బీజమును (ఐం) లిఖించుకొనవలెను |
| వృత్తత్రయం స అష్టపత్రం సరోజే విలిఖేత్ స్వరాన్ | మూడు వృత్తములను అష్ట దళములతో సరోజములు (పద్మములు) వేసి వాటి యందు స్వరములు (అక్షరమాలను) లిఖించుకొనవలెను |
| కేసరే చ అష్టపత్రే చ వర్గ అష్టకం అథా లిఖేత్ | కేసర (పువ్వు మధ్యలో ఉండే సన్నని దారము) యందు మఱియు అష్ట దళములలో అష్ట వర్గములు (క వర్గము, చ వర్గము, ట వర్గము మొదలైనవి) లిఖించవలెను |
| తేషు మాలా మనోః వర్ణాత్ విలిఖేత్ ఊర్మి సంఖ్యయా | ఆ వర్ణమాల భావముతో అల (wave) రూపమున (క్రింద) చెప్పబోవు సంఖ్యలలో లిఖించుకొనవలెను |
| అంతే పంచాక్షరాణి ఏవం పునః అష్టదలం లిఖేత్ | చివర పంచ అక్షరాలు (ఓం, శ్రీం, హ్రీం, క్లీం, ఐం) అదే విధముగా అష్టదళములలో లిఖించవలెను |
| తేషు నారాయణ అష్ట అర్ణాం లిఖ్య తత్ కేసరే రమాం | వాటి (పద్మ దళముల) యందు నారాయణ అష్టాక్షరాలు (ఓం, న, మో, నా, రా, య, ణా, య) లిఖించి, అ పద్మ కేసరముల యందు రమా (శ్రీం) బీజం వ్రాసుకొనవలెను |
| తత్ బహిః ద్వాదశదలం విలిఖేత్ ద్వాదశ అక్షరం | దాని బాహ్యమున పన్నెండు దళములు లిఖించి ద్వాదశ అక్షర మంత్రము |
| అథోం నమో భగవతే వాసుదేవాయ ఇతి అయం | “ఓం నమో భగవతే వాసుదేవాయ” అని క్రింద లిఖించుకొనవలెను |
| ఆది క్ష అంతాన్ కేసరేషు వృత్త ఆకారేణ సంలిఖేత్ | అ నుండి క్ష వరకు అక్షరమాలను కేసరములు (పువ్వు మధ్యలో ఉండే సన్నని దారములు) యందు వృత్తము ఆకారముతో లిఖించవలెను |
| తత్ బహిః షోడశ దలం లిఖ్య తత్ కేసరే హ్రియం | బాహ్యమున పదహారు దళములు లిఖించుకొని వాటి కేసరముల యందు |
| వర్మ అస్త్ర నతి సంయుక్తం దలేషు ద్వాదశ అక్షరం | కవచము, అస్త్రం, “నమో” సంయుక్తముగా దళముల యందు పన్నెండు (12) అక్షరములు |
| తత్ సంధిషు విరజాదీనాం మంత్రాన్ మంత్రీ సమాలిఖేత్ | వాటి (కేసరుల) సంధుల యందు విరాజిల్లుచున్నట్లు మంత్రములను మంత్రవేత్త బాగుగా వ్రాయవలెను |

| | |
|---|---|
| హ్రం స్రం భ్రం వ్రం ల్రం అం శ్రం జ్రం లిఖేత్ సమ్యక్తతో | హ్రం స్రం భ్రం వ్రం ల్రం అం శ్రం జ్రం అను బీజాక్షరములను సరిగ్గా వ్రాయవలెను, |
| బహిః ద్వా త్రింశారం మహాపద్మం నాదబిందు సమాయుతం | బాహ్యమునందు ముప్పది రెండు (32) దళముల మహాపద్మం నాదబిందు (ఓం) సహితముగా |
| విలిఖేత్ మంత్రరాజ అర్ణాన్ తేషు పత్రేషు యత్నతః | లిఖించి మంత్రరాజ అక్షరములు ఆ పద్మ దళములందు జాగ్రత్తగా వ్రాయవలెను |
| ధ్యాయేత్ అష్టవసూన్ ఏకాదశ రుద్రాం చ తత్ర వై | ధ్యానించి అష్ట వసువులను, ఏకాదశ రుద్రులను మఱియు అక్కడే |
| ద్వాదశేన అంశ్చ ధాతారం వషట్కారం చ తత్ బహిః | ద్వాదశ ఆదిత్యులను, ధాతారం (బ్రహ్మదేవుని), వషట్కారం (హోమము చేయునప్పుడు చెప్పు పదము) వ్రాయవలెను, మఱియు దాని బయట |
| భూగృహం వజ్రశూలాఢ్యం రేఖా త్రయ సమన్వితం | భూగృహమును వజ్రశూలాఢ్యుని (వజ్రశూల సంపన్నుడైన మహాశివుని సూచించు) మూడు రేఖలతో సమన్వితం చేయవలెను |
| ద్వార ఉపేతం చ రాశ్యాది భూషితం ఫణి సంయుతం | ద్వారముల వద్ద రాశులతో అలంకరించి ఫణులతో సంయుతము చేయవలెను |
| అనంతో వాసుకిః చ ఏవ తక్షః కార్కోట పద్మకః మహా పద్మః చ శంఖః చ గులికో అష్టా ప్రకీర్తితాః | అనంతుడు, వాసుకి, తక్షకుడు, కర్కోటకుడు, పద్మకుడు, మహా పద్మ, శంఖుడు, గులిక అని అష్ట ఫణులు (నాగులు) కీర్తింపబడువారు |

**4.9 బీజాక్షరముల సంయుత రామ మంత్రము**

| | |
|---|---|
| ఏవం మండలం ఆలిఖ్య తస్య దిక్షు విదిక్షు చ | ఈ విధంగా మండలమును లిఖించి దాని నాలుగు దిక్కులందు, నాలుగు విదిక్కులందు<br><br>[తూర్పు, దక్షిణము, పడమర, ఉత్తర దిక్కులందు మఱియు ఆగ్నేయము, నైరుతి, వాయువ్యము, ఈశాన్య విదిక్కులందు] |
| నారసింహం చ వారాహం లిఖేత్ మంత్ర ద్వయం తథా | నారసింహ (క్ష్రౌం), వారాహ (హుం) బీజ మంత్ర ద్వయములను లిఖించవలెను |
| కూటో రేఫ అనుగ్రహ ఇందు నాద శక్తి ఆదిభిః యుతః | (నారసింహ మంత్రములోని) రకార కొమ్ము చేత చంద్రుడు (మఱియు ఇతర గ్రహములు), నాద, శక్తి మొదలగువాని అనుగ్రహయుతముగా |

| | |
|---|---|
| యో నృసింహః సమ ఆఖ్యాతో గ్రహ మారణ కర్మణి | సమముగా లిఖించిన ఆ నృసింహ బీజము కర్మల యందు గ్రహ బాధలు తొలగించునది |
| అంత్య అంఘ్రి ఈశ వియత్ బిందునాదైః బీజం చ సౌకరం | అంత్యమున ఈశ, విష్ణు, బిందు నాదములచే సంయుతము మఱియు సూకరం (వారాహ) సూచకము |
| హుంకారం చ అత్ర రామస్య మాలామంత్రో అధున ఈరితః | ఈ హుంకార బీజము, మఱియు రాముని యొక్క మాలామంత్రము ఇప్పుడు చెప్పబడుచున్నది |
| తారో నతిః చ నిద్రాయాః స్మృతిః మేధః చ కామికా | తారకము (ఓం), నతి (నమో) మఱియు నిద్ర బీజము (భ), స్మృతి బీజము (గ), మేధ బీజము (వ) మఱియు కామికా బీజమునకు (త) |
| రుద్రేణ సంయుతా వహ్నిః మేధ అమర విభూషితా | రుద్రునితో (ఏకారముతో) సంయుతము కాగా (తే), అగ్ని బీజము (ర్), మేధ బీజము (ఘు), అమర బీజము (ఉకారము) వీటితో విభూషితమైనది |
| దీర్ఘ అక్రూరయుతా హ్లాదిని అథో దీర్ఘ సమాయుతా క్షుధా | అక్రూర (సౌమ్యమైన చంద్ర) బీజము (నం) తరువాత హ్లాద బీజము (ద) దానికి దీర్ఘము కూడి (దా) మఱియు క్షుధా బీజము (య) కూడినది<br><br>[ఇంతవరకు ఈ బీజములతో **"ఓం నమో భగవతే రఘునందనాయ"** ఏర్పడును] |
| క్రోధినీ అమోఘా చ విశ్వం అపి అథ మేధయా | విశ్వముతో (ర) కూడిన అమోఘముతో (క్ష) క్రోధినీ బీజము (ఓ), మేధా బీజమునకు (ఘ్న) |
| యుక్తా దీర్ఘ జ్వాలినీ చ సుసూక్ష్మా మృత్యురూపిణీ | దీర్ఘ యుక్తమవగా (నకారము), జ్వాలినీ బీజమునకు (వ) సూక్ష్మ రుద్ర బీజము (ఇకారము) కూడి, మృత్యురూపము (శ) |
| సప్రతిష్ఠా హ్లాదినీ త్వచ్ క్ష్వేల ప్రీతిః చ స అమరా | హ్లాదినీ బీజముతో (ద్) త్వచ్ (కప్పుకొని) ప్రతిష్ఠితమైనది<br><br>[ఇంతవరకు ఈ బీజములతో **"రక్షోఘ్న విశదాయ"** ఏర్పడును]<br><br>క్ష్వేల (మ), ప్రీతి (ధ) మఱియు అది అమరముతో (ఉకారముతో), |
| జ్యోతిః తీక్ష్ణ అగ్ని సంయుక్తా శ్వేత అనుస్వార సంయుతా | జ్యోతి (ర), తీక్ష్ణాగ్నితో (ప్ర) సంయుక్తమైన అనుస్వారముతో శ్వేత (స్+అ = స) బీజముతో సంయుతమైన |
| కామికా పంచమో ల అంతస్త అంతా అంతో థ అంత ఇతి అథ | కామిక బీజమునకు (త) ఐదవ అక్షరము (న) అనుస్వారమైనది (న్న), ల అక్షరము తరువాతది (వ), థ అక్షరమునకు తరవాతది (ద) కూడి పిమ్మట |

| | |
|---|---|
| సన్ అనంతో దీర్ఘాయుతో వాయుః సూక్ష్మయుతో విషః | నకారమునకు అనంత ఆకారముతో (న+ఆ = నా), దీర్ఘముతో కూడిన వాయు బీజము (యా) విష బీజమునకు (మ) సూక్ష్మ ఇకారముతో (మ+ఇ = మి) |
| కామికా కామకా రుద్రయుక్త అథో అథ స్థిర అతపా | కామికా బీజము (త), మరల కామ బీజమునకు (త) రుద్రయుక్తముతో (ఏకారము) కూడినదై (తే) తరువాత స్థిర బీజము (జ), శాంతింపచేయుటకు సకార బీజమునకు ఏకారముతో (సే) కూడెను<br><br>[ఇంతవరకు ఈ బీజములతో **“మధుర ప్రసన్న వదనాయామిత తేజసే”** ఏర్పడును] |
| తాపినీ దీర్ఘ యుక్తా భూః అనలో అనంత గో అనిలః | తాపినీ బీజము (బ), భూ బీజముకు (ల) దీర్ఘాకారముతో (లా), అనల [అగ్ని] బీజము (ర్), అనిల [వాయు] బీజము (య) తరువాత అనంతమైన అనల (అగ్ని) బీజముకు (ర్) |
| నారాయణాత్మకః కాలః ప్రాణ అంభో విద్యయా యుతః | నారాయణాత్మక ఆకార బీజము (ర్+ఆ = రా), కాల బీజము (మా) వీటికి ప్రాణ బీజము (య) సంయుతమై, అంభో బీజ (వి) యుతముగా |
| పీతరాతిః తథా ల అంతో యోనీ యుక్తః తతో నతిః | పీత బీజమునకు (ష్) రతి బీజము (ణ్) ఏకమై, లకారము తరవాత అక్షరమునకు (వ) యోని (ఏకారము) యుక్తమై (వే) దానితో నమస్కారము (నమః)<br><br>[ఇంతవరకు ఈ బీజములతో **“బలాయ రామాయ విష్ణవే నమః ఓం”** ఏర్పడును] |
| సప్త చత్వారింశత్ వర్ణ గుణాంతః స్పృఙ్మనః స్వయం | నలుబది ఏడు (47) బీజ వర్ణములతో ఈ మంత్రము<br><br>**“ఓం నమో భగవతే రఘునందనాయ రక్షోఘ్న విశదాయ మధుర ప్రసన్న వదనాయామిత తేజసే బలాయ రామాయ విష్ణవే నమః ఓం”**<br><br>ఈ మంత్రము త్రిగుణాతీతము గావించి స్వయముగా మనస్సును శుద్ధి చేయునది<br><br>[మంత్రము యొక్క అర్థము -<br>ఓం = అకార (సృష్టి), ఉకార (స్థితి), మకార (లయ) స్వరూపుడైన |

| | |
|---|---|
| | పరమాత్ముడు<br>భగవతే రఘునందనాయ = భగవంతుడైన శ్రీరామునకై<br>నమో = నమస్కారము<br>రక్షోఘ్ను = రాక్షసులను తరిమివేయువానికై<br>విశదాయ = శుద్ధమైనవానికై<br>మధుర ప్రసన్న వదనాయ = తేజోమయ ప్రసన్న వదనం కలవానికై<br>అమిత తేజసే = అమితమైన తేజస్సు కలవానికై<br>బలాయ = బలమైనవానికై<br>రామాయ = రామునికై<br>విష్ణవే = విష్ణు స్వరూపునికై<br>నమః = నమస్కారము] |
| రాజ్యాభిషిక్తస్య తస్య రామస్య ఉక్త క్రమాత్ లిఖేత్ | రాజ్యాభిషిక్తుడైన రాముని యొక్క ఈ మంత్రమును ముందు చెప్పిన క్రమములో యంత్రమునందు లిఖించుకొనవలెను |
| ఇదం సర్వాత్మకం యంత్రం ప్రాక్ ఉక్తం ఋషిసేవితం | సర్వాత్మకమైన ఈ యంత్రమును ప్రాచీన ఋషులు సేవించిరని చెప్పబడెను |

### 4.10 రామ యంత్ర మహిమ

| | |
|---|---|
| సేవకానాం మోక్షకరం ఆయుః ఆరోగ్య వర్ధనం | (ఈ మంత్ర సహిత యంత్రము) సేవించువారికి మోక్షకరము, ఆయురారోగ్యములు వర్ధింపచేయునది |
| అపుత్రాణాం పుత్రదం చ బహునా కిం అనేన వై | పుత్రులు లేనివారికి పుత్రులు ఇచ్చునది, మఱియు బహు విధములు చెప్పనేల? |
| ప్రాప్నువంతి క్షణాత్ సమ్య గత్ర ధర్మాదికాన్ అపి | వెంటనే ధర్మము మొదలైనవి (ధర్మము, జ్ఞానము, వైరాగ్యము అను ఐశ్వర్యములు) కూడా లభించును |
| ఇదం రహస్యం పరమం ఈశ్వరేణ అపి దుర్గమం | ఈ పరమ రహస్యమును (సద్గురు కృప లేనిచో) ఈశ్వరునిచేత కూడా తెలుసుకొనుటకు దుర్గమము |
| ఇదం యంత్రం సమ ఆఖ్యాంతం న దేయం ప్రాకృతే జన ఇతి | ఈ యంత్రమును ప్రాకృతిక బుద్ధులతో (అహంకార, కామ, క్రోధాది గుణములచే బద్ధులై) ఉన్న జనులకు చెప్పరాదు |

# ఐదవ అధ్యాయము - రామ యంత్ర పూజ

### 5.1 రామ యంత్రమునకు పూజా విధి

| | |
|---|---|
| ఓం భూతాదికం శోధయేత్ ద్వారపూజాం చ | ఓం. భూతాదికములను శుద్ధిచేయుచూ (యంత్రమునకు) ద్వారపూజ చేయవలెను మఱియు |
| కృత్వా పద్మాద్య ఆసనస్థః ప్రసన్నః | పద్మ మొదలగు ఏదో ఒక ఆసనములో స్థిరముగా కూర్చొని ప్రసన్న మనస్కుడై చేయవలెను |
| అర్చా విధానస్య పీఠాధరః ఊర్ధ్వ పార్శ్వేషు | పీఠము మీద ప్రతిష్ఠించిన దేవతను పైన ఇరుప్రక్కల యందు విధి విధానముగా అర్చన చేసి |
| తత్ మధ్య పద్మార్చనం చ | మఱియు దాని మధ్య భాగములో పద్మార్చన చేయవలెను |
| కృత్వా మృదు శ్లక్ష్ణ సుతూలికాయాం రత్న ఆసనే దేశికం అర్చయిత్వా | మృదువైన మెత్తటి అందమైన పరుపుపై ఉంచిన రత్న సింహాసనము పైన గురువును అర్చించి |
| శక్తిం చ ఆధార ఆఖ్యకాం కూర్మనాగౌ పృథివి అబ్జ స్వ ఆసన అధః ప్రకల్ప్య | ఆధార శక్తిని, కూర్మ నాగములను పృథివీమయ ఆసనమును పీఠము క్రింద బాగుగా కల్పించి |
| విఘ్నేశం దుర్గాం క్షేత్రపాలం చ వాణీం బీజాదికాం చ అగ్ని దేశాదికాం చ | విఘ్నేశుని, దుర్గను, క్షేత్రపాలకుని (శివుని) మఱియు సరస్వతిని బీజాక్షరములుచే పూజించి ఆగ్నేయ మొదలగు విదిక్కుల యందు |
| పీఠస్య అంఘ్రిషు ఏష ధర్మాదికాం చ | పీఠము యొక్క పాదము యందు ధర్మము మొదలైనవి (ధర్మ, అర్థ, కామ, మోక్షములను) |
| నత్వా పూర్వాది అసు దిక్షు అర్చయేత్ చ | నమస్కరించి తూర్పు మొదలు నాలుగు దిక్కులందు అర్చించవలెను |
| మధ్యే క్రమాత్ అర్క విధి అగ్ని తేజాంసు ఉపరి ఉపర్యాదిమైః అర్చితాని | మధ్యలో క్రమముగా సూర్య, విధి, అగ్ని తేజములను పైన ప్రథమములుగా అర్చించాలి |
| రజః సత్త్వం తమ ఏతాన్ వృత్త త్రయం | మూడు వృత్తముల రూపమున సత్త్వ రజో తమో గుణములను |
| బీజ ఆఢ్యం క్రమాత్ భావయేత్ చ | మఱియు ఐశ్వర్యమయ బీజాక్షరములను క్రమముగా భావించవలెను |
| ఆశా వ్యాశాసు అపి అథ ఆత్మానం | ఆశా (అష్ట వసువులకు చిహ్నముగా అష్ట దిక్కుల) భాగముల యందు కూడా పూజించవలెను, తరువాత ఆత్మను (హృదయమును) |
| అంతరాత్మానం వా పరమాత్మానం | అంతరాత్మను లేదా పరమాత్మను అంతర జ్ఞానాత్మను దాని |

| | |
|---|---|
| అంతః జ్ఞాన ఆత్మానం చ అర్చయేత్ తస్య దిక్షు | (పీఠము) యొక్క (అష్ట) దిక్కుల యందు ప్రతిష్ఠించవలెను |
| మాయ అవిద్యే యే కల అపార తత్త్వే సంపూజయేత్ | (తూర్పు మొదలు నాలుగు దిక్కుల యందు) మాయ, అవిద్య, కళ, అపార తత్త్వములను చక్కగా పూజించవలెను, |
| విమలాదీః చ శక్తీః అభ్యర్చయేత్ దేవం ఆవాహయేత్ చ | విమల మొదలగు శక్తులను బాగుగా అర్చించవలెను, మఱియు (యంత్ర) దేవతను ఆవాహము చేయవలెను |
| అంగ వ్యూహ అనిలజాద్యైః చ పూజ్య | అంగ వ్యూహము (క్రమము) జలము మొదలైనవాటితో పూజ చేయవలెను |
| ఘృష్ట్యాదికైః లోకపాలైః తత్ అస్త్రైః | ఘృష్టి మొదలగు (ఘృష్టి, జయంత, విజయ, సురాష్ట్ర, రాష్ట్ర వర్ధన, అకోప, వాయు, చంద్ర, ఈశాన, బ్రహ్మ, అనంత) వారిని పూజించవలెను,<br><br>లోకపాలకులను వారి అస్త్రములను పూజించవలెను<br><br>[ కుబేరుడు (North) - గద, యముడు (South) - పాశము, ఇంద్రుడు (East) - వజ్రాయుధము, వరుణుడు (West) - పాశము<br>ఈశాన (NorthEast) - త్రిశూలము, అగ్ని (SouthEast) - దండము, నిరృతి (SouthWest) - ఖడ్గము, వాయు (NorthWest) - అంకుశము, బ్రహ్మ - పద్మము, విష్ణు - చక్రము ] |
| వసిష్ఠాద్యైః మునిభిః నీలముఖ్యైః | వసిష్ఠుడు మొదలగు మునులు (వసిష్ఠుడు, వామదేవుడు, జాబాల, గౌతముడు, భరద్వాజుడు, విశ్వామిత్రుడు, వాల్మీకి మొదలగువారిని) పూజించవలెను,<br><br>నీలుడు మొదలగు ముఖ్యులు (నీల, నల, సుషేణ, మైంద ద్వివిదులు మొదలగు వానరులను) పూజించవలెను |
| ఆరాధయేత్ రాఘవం చందనాద్యైః ముఖ్య ఉపహారైః వివిధైః చ పూజ్యైః | చందనాదులతో రాఘవుని ఆరాధించి వివిధములగు ముఖ్య ఉపహారాలతో సహా పూజించవలెను |
| తస్మై జపాదీం చ సమ్యక్ ప్రకల్ప్య | రామునికై జపము మొదలైనవాటిని చేసి బాగుగా సంకల్పించుకొనవలెను |
| ఏవం భూతం జగత్ ఆధారభూతం రామం వందే సత్ చిత్ ఆనంద రూపం | అటువంటి భూతము (రూపము), జగత్తుకు ఆధారభూతము అయిన సత్ చిత్ ఆనంద రూపుడైన రామునికి వందనము |

### 5.2 ఫలశృతి

| | |
|---|---|
| గదా అరి శంఖ అబ్జ ధరం భవ అరిం | గద, చక్రము, శంఖము, కమలము ధరించినవాడిని, భవమునకు శత్రువుని (భవహరుడిని) |
| స యో ధ్యాయేత్ మోక్షం ఆప్నోతి సర్వః | అటువంటి (విష్ణు రూపుడైన) రాముని ఎవరు ధ్యానించెదరో వారందరూ మోక్షము పొందెదరు |
| విశ్వవ్యాపీ రాఘవో యః తదానీం అంతర్దధే శంఖ చక్రే గదా అబ్జే ధృత్వా | విశ్వవ్యాపియైన రాఘవుడు అప్పుడు శంఖ చక్రములను, గద కమలములను (తన స్వాభావిక విష్ణు రూపమును) ధరించి |
| రమా సహితః సానుజః చ సపత్తనః సానుగః సర్వలోకీ | రమా సహితుడై, అనుజలతో సహా మఱియు పురవాసులతో, పరిజనులతో, సమస్త ప్రజానీకముతో పరంధామము చేరెను |
| తత్ భక్తా యే లబ్ధ కామం చ భుక్త్వా తథా పదం పరమం యాంతి తే చ | ఆ రాముని భక్తులు ధర్మయుతమైన అర్థకామములను అనుభవించి అదే విధముగా పరమపదమును వారు పొందెదరు |
| ఇమ ఋచః సర్వ కామార్థదాః చ యే తే పఠంతి అమలా యాంతి మోక్షం | సర్వ అర్థకామములను ఇచ్చునది అయిన ఈ ఋక్కులను ఎవరు పఠించెదరో వారు పరిశుద్ధులై మోక్షమును చేరుదురు |
| ఇతి పంచమ అధ్యాయః | ఇది పంచమ అధ్యాయము |

### 5.3 ఈ ఉపనిషత్తు నిశ్చయ మంత్రము

| | |
|---|---|
| చిన్మయే అస్మిన్ సః త్రయోదశ స్వభూః జ్యోతిః తిస్రః సీతా రామ అవ ఏకా | చిన్మయులు, వీరి యందే త్రయోదశ (13) కరణములు (ఐదు బాహ్యేంద్రియములు, ఐదు అంతరేంద్రియములు, మనస్సు, బుద్ధి, అహంకారము) కలవారు,<br>స్వయంభువులు, త్రయాగ్ని స్వరూపులు [ గార్హపత్యము (పిత), దక్షిణాగ్ని (మాత), ఆహవనీయము (గురువు) ] అయిన రక్షించువారైన సీతారాములు ఏకము (ఒక్కరే), |
| జీవవాచీ షట్ షష్టిః భూతాదికం ఏకాదశ పంచ ఖండేషు త్రినవతిః | వారే అరువది ఆరు (66) జీవవాచక రూపములు వారే పదకొండు (11) భూతాదిక రూపములు, ఐదు (5) ఖండములందు తొంభై మూడు (93) రూపములు కలిగిన జగత్ స్వరూపము<br>[NOTE: సాంఖ్య శాస్త్రములో జగత్ ప్రకృతి తత్త్వమును విచారణ (analysis) కొరకు అనేక సంఖ్యలతో సంగ్రహించబడినది.] |
| ఇతి శ్రీరామ పూర్వ తాపినీ ఉపనిషత్ సమాప్తా | రామ పూర్వ తాపినీ ఉపనిషత్తు సమాప్తము |

అధర్వణ వేదాంతర్గత

# 30A రామ పూర్వ తాపినీ ఉపనిషత్

## సారాంశ పుష్పమ్

- అభిరామము చేత (ప్రతీ జీవుని మనస్సును రంజింప చేయుట చేత) భువి యందు రామ అను నామముతో ఖ్యాతి పొందినవాడు శ్రీరాముడు. తన చరిత్ర (Purity in Character) చేత ధర్మ మార్గం, తన నామము చేత జ్ఞాన మార్గం చూపినందున, అట్లే తనపై ధ్యానము చేత వైరాగ్యమును, తన యొక్క పూజనము చేత ఐశ్వర్యము ఆ విధముగా ఇచ్చుటచే రాముడు అని భువి యందు ఖ్యాతి చెందెను, అని తత్త్వవేత్తలు చెప్పుదురు.

- అనంతమైన, నిత్య ఆనందమైన చిత్ ఆత్మ యందు యోగులు రమించుట చేత ఈ రామ అను పదముతోనే పరబ్రహ్మ ప్రకటింపబడుచున్నాడు. పరబ్రహ్మ చిన్మయుడు, అద్వితీయుడు, నిష్కలుడు, అశరీరి అయిఉన్నాడు. ఉపాసకుల కార్యార్థమై బ్రహ్మమునకు రామునిగా రూపము కల్పింపబడెను. ఆ రూప స్థానమున దేవతలకు పురుష, స్త్రీ, అంగ, అస్త్రాదులు కల్పింపబడెను.

- బ్రహ్మాది దేవతలకు వాచకము ఈ రామ మంత్రము, ఇది తగినట్లుగా అర్థమును అన్వయము చేసినచో సంజ్ఞికము (గాయత్రీ మంత్రము) అగును. మంత్ర అర్థములు బాగుగా తెలిసిన గురువు దగ్గర దీక్ష పొంది జపించవలెను.

- ఏ విధముగా వట బీజమునందు ప్రాకృతమైన మహా వృక్షము స్థితి కలిగియున్నదో, అదే విధముగా రామ బీజమునందు ఈ చర అచర జగత్తు అంతా స్థితి కలిగియున్నది. సత్త్వ రూపముగా, చల్లని కిరణములు కలిగిన చంద్రుని వలె ఉన్న రాముడు సీతతో కలసి అగ్ని సోమాత్మకమయ జగత్తుగా ప్రకటితమైనాడు.

- జగత్తుకు ప్రాణము మరియు ఆత్మ స్వరూపుడు అయి ఉన్న రామునకు నమస్కరించి, గుణాతీతుడైన రామునితో ఐక్య భావనతో (నేనే రాముడిని అని) సత్సంకల్పం చేయవలెను.

- "నమో రామాయ" అను ఈ మంత్రము వాచకము, రాముడు వాచ్యము. వీటి (వాచక వాచ్య) సంయోగముచే సాధకులకు అన్ని ఫలములు లభించును, సంశయము లేదు!

- సీత అపహరణ నుండి సీతారామ పట్టాభిషేకము వఱకు పేర్కొనబడినది. పట్టాభిషేక సమయమున రాముని చుట్టు ప్రక్కల లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు మఱియు హనుమంతుడు, సుగ్రీవుడు మొదలగు వానరులు మఱియు వసిష్ఠుడు, వామదేవుడు మొదలగు ఋషులతో పాటు దేవతలు ఉన్నట్లు భావించి అదే విధముగా రాముని యంత్రము వర్ణించబడినది.

- నలుబది ఏడు (47) బీజ వర్ణములతో సంయుతమైన రామ మంత్రము చెప్పబడినది - **"ఓం నమో భగవతే రఘునందనాయ రక్షోఘ్న విశదాయ మధుర ప్రసన్న వదనాయామిత తేజసే బలాయ రామాయ విష్ణవే నమః ఓం"**

---

**రామ పూర్వ తాపినీ ఉపనిషత్ సమాప్తము**

అథర్వణ వేదాంతర్గత

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

# 30B రామ ఉత్తర తాపినీ ఉపనిషత్

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

## శ్లోక తాత్పర్య పుష్పమ్

**విషయ సూచిక :**

ఉపనిషత్ పరిచయ శ్లోకము
1 అవిముక్తమే కురుక్షేత్రము, సకల దేవతలకు నిలయము, మోక్షస్థానము
2 రామ మంత్రమే తారక మంత్రము
3 సీతా రామ లక్ష్మణ భరత శత్రుఘ్నుల యొక్క తత్త్వము
4 అవస్థాత్రయ అతీతుడు రాముడు
5 ఆ రామ పరబ్రహ్మము నేనే!
6 అవిముక్త స్థానము
7 శ్రీరామ పరబ్రహ్మము శివునికి ఇచ్చిన వరము
8 శ్రీరామ పరబ్రహ్మను ప్రీతి చేసుకొని హృదయంలో దర్శించుకొనుటకు మంత్రములు
9 శ్రీరామచంద్ర షడక్షర మంత్రరాజము
10 శ్రీరామచంద్ర షడక్షర మంత్రరాజము యొక్క మహత్యము
11 రామ మంత్ర అధ్యయన ఫలితము
12 శ్రీరామ షడక్షర మంత్ర ఫలశృతి

**ఉపనిషత్ పరిచయ శ్లోకము**

| | |
|---|---|
| శ్రీరామ తాపనీయ అర్థం భక్త ధ్యేయ కలేవరం | శ్రీరామ తాపనీ (ఉపనిషత్తు యొక్క) అర్థము, భక్తులకు ధ్యేయ మూర్తి (ధ్యాన లక్ష్యము), |
| వికలేవర కైవల్యం శ్రీరామ బ్రహ్మ మే గతిః | మూర్తి రహితము (నిరవయవము), కైవల్యము అయిన శ్రీరామ బ్రహ్మమే నాకు గతి |

### 1 అవిముక్తమే కురుక్షేత్రము, సకల దేవతలకు నిలయము, మోక్షస్థానము

| | |
|---|---|
| ఓం. బృహస్పతిః ఉవాచ యాజ్ఞవల్క్యం | ఓం. బృహస్పతి యాజ్ఞవల్క్య మహర్షిని ఈ విధముగా అడిగెను - |
| యత్ అను కురుక్షేత్రం దేవానాం దేవ యజనం సర్వేషాం భూతానాం బ్రహ్మ సదనం | ఏది కురుక్షేత్రము వంటిది, దేవతలకు దేవయజ్ఞములకు నిలయము, సమస్త ప్రాణులకు బ్రహ్మ సదనము (మోక్ష స్థానము) వంటిది? |
| [యాజ్ఞవల్క్య ఉవాచ -] | [యాజ్ఞవల్క్యుడు ఇట్లు చెప్పెను -] |
| అవిముక్తం వై కురుక్షేత్రం దేవానాం దేవ యజనం సర్వేషాం భూతానాం బ్రహ్మ సదనం | అవిముక్తమే కురుక్షేత్రము, దేవతలకు దేవ యజ్ఞములకు నిలయము, సర్వ భూతములకు బ్రహ్మ సదనము<br><br>[Note: అవిముక్తము అనగా “వదలబడినది”. కాశీ క్షేత్రమును కూడా అవిముక్త స్థానము అందురు. అయితే ఇక్కడ అవిముక్తము అనునది ఒక భౌతికమైన ప్రదేశమును ఉద్దేశించుట లేదు. అవిముక్త స్థాన వర్ణన ముందు ముందు తెలుపబడినది.] |
| తస్మాత్ యత్ర క్వ చ స గచ్ఛతి తత్ ఏవ మన్యేత ఇతి | కనుక ఎవరు ఎక్కడికి వెళ్లినా అదే (అవిముక్తమునే) గణనీయముగా తలచెదరు |
| ఇదం వై కురుక్షేత్రం దేవానాం దేవ యజనం సర్వేషాం భూతానాం బ్రహ్మ సదనం | దేవతలకు, దైవయజ్ఞములకు, సర్వ భూతములకు బ్రహ్మ స్థానం ఇదే కురుక్షేత్రము |
| అత్ర హి జంతోః ప్రాణేషు ఉత్క్రమమాణేషు రుద్రః తారకం బ్రహ్మావ్యాచష్టే | అక్కడే జీవులకు ప్రాణముల ఊర్ధ్వ ప్రయాణమునందు రుద్రుడు తారక బ్రహ్మ మంత్రము చెప్పును |
| యేన అసావ అమృతీ భూత్వా మోక్షీ భవతి | దాని సోమరస ఆస్వాదనచే అమృతులు అయి మోక్షము పొందుదురు |
| తస్మాత్ అవిముక్తం ఏవ నిషేవ ఏత | కావున అవిముక్తమునే నిరంతరము సేవించవలెను |
| అవిముక్తం న విముంచేత్ | అవిముక్తమును ఎప్పుడూ త్యజించకూడదు |
| ఏవం ఏవ ఏతత్ యాజ్ఞవల్క్యః | ఆ విధముగా యాజ్ఞవల్క్యుడు చెప్పెను |

### 2 రామ మంత్రమే తారక మంత్రము

| | |
|---|---|
| అథ హ ఏనం భారద్వాజః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యం - | పిమ్మట భారద్వాజుడు యాజ్ఞవల్క్యుని పరిప్రశ్నించెను - |

| | |
|---|---|
| కిం తారకం కిం తారయతి ఇతి | ఏది తారకము? ఏది తరింపచేయునది? |
| స హ ఉవాచ యాజ్ఞవల్క్యః - | అతనితో యాజ్ఞవల్క్యుడు ఈ విధముగా చెప్పెను - |
| తారకం దీర్ఘ అనలం బిందుపూర్వకం | తారకము (అనునది ఏది అనగా) దీర్ఘముతో కూడిన అగ్ని బీజాక్షరము మఱియు బిందువుతో సంయోగమై (అనగా "రాం") |
| దీర్ఘ అనలం పునః మాయ నమః చంద్రాయ నమో భద్రాయ నమ ఇతి | దీర్ఘముతో (ఆకారముతో) అగ్ని బీజాక్షరము, మరియు పునః మాయ రూపమైన "నమః" సహితమైనది (అనగా "రాం రామాయ నమః" అనునది షడక్షర తారక మంత్రము), దానితో పాటు "రామచంద్రాయ నమః", "రామభద్రాయ నమః" (అనునవి సప్తాక్షర తారక మంత్రములు) |
| ఏతత్ బ్రహ్మాత్మికాః సత్ చిత్ ఆనంద ఆఖ్యా ఇతి ఉపాసితవ్యం | ఇవి బ్రహ్మాత్మికములు, సత్ చిత్ ఆనంద స్వరూపముగా చెప్పబడినవి అని ఉపాసించవలెను<br><br>[అహం బ్రహ్మాఽస్మి, ఓం తత్ సత్, త్వం ఏవ అహం మంత్రములతో సమానము] |
| అకారః ప్రథమ అక్షరో భవతి | అకారము మొదటి అక్షరము అయినది |
| ఉకారో ద్వితీయ అక్షరో భవతి | ఉకారము రెండవ అక్షరము అయినది |
| మకారః తృతీయ అక్షరో భవతి | మకారము మూడవ అక్షరము అయినది |
| అర్ధమాత్రం చతుర్ధ అక్షరో భవతి | అర్ధమాత్ర నాలుగవ అక్షరము అయినది |
| బిందుః పంచమ అక్షరో భవతి | బిందువు పంచమ అక్షరము అయినది |
| నాదః షష్ఠ అక్షరో భవతి | నాదము ఆరవ అక్షరము అయినది |
| తారకత్వాత్ తారకో భవతి తత్ ఏవ తారకం బ్రహ్మత్వం విద్ధి | తరింపచేయునది అగుటచే తారకము అయినది, ఆ తారకమే బ్రహ్మత్వము అనుభవింపచేయును |
| తత్ ఏవ ఉపాసితవ్యం ఇతి జ్ఞేయం | అదే ఉపాసించదగినది, తెలియతగినది అని |
| గర్భ జన్మ జరా మరణ సంసార మహత్ భయాత్ సంతారయతి ఇతి | తల్లి గర్భములో పడుట వలన, జన్మించుట వలన, ముసలితనము వలన, మృత్యువు వలన, సంసారము వలన కలుగు మహత్తరమైన భయముల నుండి బాగుగా తరింపచేయును అని |
| తస్మాత్ ఉచ్యతే షడక్షరం తారకం ఇతి | దాని వలన ఇది ("రాం రామాయ నమః") షడక్షర తారక మంత్రము అని చెప్పబడెను |
| య ఏతత్ తారకం బ్రహ్మ బ్రాహ్మణో | అటువంటి ఈ తారక బ్రహ్మ మంత్రమును ఏ బ్రాహ్మణుడు |

| | |
|---|---|
| నిత్యం అధీతే | (అనగా బ్రహ్మము తెలియగోఋవాడు) నిత్యమూ ధారణ చేయునో |
| స పాప్మానం తరతి స మృత్యుం తరతి స బ్రహ్మహత్యాం తరతి | అతడు పాపముల నుండి తరించును, అతడు మృత్యువు నుండి తరించును, అతడు బ్రహ్మహత్యా దోషము నుండి తరించును |
| స భ్రూణహత్యాం తరతి స వీరహత్యాం తరతి స సర్వహత్యాం తరతి | అతడు విద్వాంసుడైన బ్రాహ్మణుని హత్య చేసిన పాపము నుండి తరించును, శిశు (మఱియు పిండ) హత్యా దోషము నుండి తరించును, సర్వ హత్యా పాపము నుండి తరింపచేయును |
| స సంసారం తరతి స సర్వం తరతి | అతడు సంసారమును దాటవేయును, అతడు సర్వమును తరించును |
| సో అవిముక్తం ఆశ్రితో భవతి స మహాన్ భవతి | అతడు అవిముక్తమును (కాశీ క్షేత్రమును) ఆశ్రయించువాడగును, అతడు మహాత్ముడు అగును |
| సో అమృతత్వం చ గచ్ఛతి | అతడు అమృతత్వము పొందును |
| అత్ర ఏతే శ్లోకా భవంతి | ఇక్కడ దానికి సంబంధించిన శ్లోకములు ఉన్నవి |

## 3 సీతా రామ లక్ష్మణ భరత శతృఘ్నుల యొక్క తత్త్వము

| | |
|---|---|
| అకార అక్షర సంభూతః సౌమిత్రిః విశ్వభావనః | అకార అక్షర సంభూతుడు సౌమిత్రి (లక్ష్మణుడు), అతడే జాగృత్ అవస్థ అభిమానియైన విశ్వభావనుడు<br><br>[విశ్వుడు = జాగృత్ అవస్థలో నేను, అనుభవమగు జగత్తు, భేద అభిమానము కలిగిన చైతన్యాత్మకు విశ్వుడు అని నామము] |
| ఉకార అక్షర సంభూతః శత్రుఘ్నః తైజసాత్మకః | ఉకార అక్షర సంభూతుడు శత్రుఘ్నుడు, అతడే స్వప్న అవస్థ అభిమానియైన తైజసాత్మకుడు<br><br>[తైజసుడు = స్వప్న అవస్థలో నేను, అనుభవమగు స్వప్నము, భేద అభిమానము కలిగిన చైతన్యాత్మకు తైజసుడు అని అంటారు] |
| ప్రాజ్ఞాత్మకస్తు భరతో మకార అక్షర సంభవః | మకార అక్షర సంభవుడు భరతుడు, అతడే సుషుప్త అవస్థ అభిమానియైన ప్రాజ్ఞాత్మకుడు<br><br>[ప్రాజ్ఞుడు = సుషుప్త అవస్థలో అభిమానము కలిగిన చైతన్యాత్మకు ప్రాజ్ఞుడు అని అంటారు] |

| | |
|---|---|
| అర్థమాత్రాత్మకో రామో బ్రహ్మానంద ఏక విగ్రహః | అర్థమాత్రాత్మకుడైన రాముడు బ్రహ్మానంద ఏక విగ్రహుడు [అనగా మూడు అవస్థలలో ఏకమై ఉన్న తురీయ చైతన్యాత్మయే రాముడు] |
| శ్రీరామ సాన్నిధ్య వశాత్ జగత్ ఆధార కారిణీ | సాక్షియైన శ్రీరామ సాన్నిధ్య వశములో జగత్తుకు ఆధార కారిణీ |
| ఉత్పత్తి స్థితి సంహార కారిణీ సర్వ దేహినాం | సర్వ దేహధారుల ఉత్పత్తి, స్థితి, సంహార కారిణీ అయిన |
| సా సీతా భవతి జ్ఞేయా మూలప్రకృతి సంజ్ఞికా | ఆ సీత జ్ఞేయ (తెలియబడునదంతా) రూపముగా, మూల ప్రకృతికి సంజ్ఞగా (రాముని సమక్షములో) ఉన్నది |
| ప్రణవత్వాత్ ప్రకృతిః ఇతి వదంతి బ్రహ్మవాదినః ఇతి | (అప్రకటితమగు) ప్రణవత్త్వమునకు (ప్రకటితమగు) ప్రకృతి సీత అని బ్రహ్మవాదులు చెప్పెదరు |

**4 అవస్థాత్రయ అతీతుడు రాముడు**

| | |
|---|---|
| ఓం ఇతి ఏతత్ అక్షరం ఇదం సర్వం తస్య ఉపవ్యాఖ్యానం | ఓం అనునది అక్షరము (నాశరహితము, అవ్యయము), సర్వము కూడా దానికి ఉపవ్యాఖ్యానము |
| భూతం భవ్యం భవిష్యత్ ఇతి సర్వం ఓంకార ఏవ | భూతము, వర్తమానము, భవిష్యత్తు సర్వము ఓంకారమే |
| యత్ చ అన్యత్ త్రికాల అతీతం తత్ అపి ఓంకార ఏవ | ఏది త్రికాలములకు అన్యము అతీతమో అది కూడా ఓంకారమే |
| సర్వం హి ఏతత్ బ్రహ్మ, అయం ఆత్మా, బ్రహ్మ సో (సః) అయం ఆత్మా | సర్వమూ ఈ ఓంకార సూచిక బ్రహ్మమే, ఇదే ఆత్మ, ఆ బ్రహ్మమే ఈ (జీవుని) ఆత్మ |
| చతుష్పాద్ జాగరిత స్థానో బహిః ప్రజ్ఞః | నాలుగు పాదములు కలిగి, జాగ్రత్ స్థానము కలిగి బహిర్ముఖ ప్రజ్ఞ కలవాడు (ప్రజ్ఞావాన్ బ్రహ్మ) |
| సప్తాంగ ఏకోనవింశతి ముఖః స్థూల భుక్ వైశ్వానరః ప్రథమః పాదః | ఏడు (7) అంగములు, పంతొమ్మిది (19) ముఖములు కలిగి స్థూల విషయములు అనుభవించు వైశ్వానరుడు ప్రథమ పాదము<br><br>[<u>సప్త (7) అంగాః</u> = 1) ద్యులోకము - శిరస్సు 2) సూర్యుడు - నేత్రములు 3) వాయువు - ప్రాణము 4) ఆకాశము - దేహ మధ్య భాగము 5) జలము - మూత్ర స్థానము 6) భూమి - పాదములు 7) అగ్ని - నోరు] |

| | |
|---|---|
| | [ఏకోనవింశతి (19) ముఖాః = ఐదు జ్ఞానేంద్రియములు 1) చెవులు - వినికిడి 2) కన్నులు - చూపు 3) చర్మము - స్పర్శ 4) ముక్కు - వాసన 5) నోరు - రసము; ఐదు కర్మేంద్రియములు 6) వాక్కు 7) చేతులు 8) పాదములు 9) పాయువు - మల విసర్జనం 10) ఉపస్థ - మూత్ర విసర్జనం; పంచ ప్రాణములు - 11) ప్రాణ 12) అపాన 13) వ్యాన 14) ఉదాన 15) సమాన; అంతరంగ చతుష్టయము 16) మనస్సు 17) బుద్ధి 18) చిత్తము 19) అహంకారము] |
| స్వప్న అవస్థానో అంతః ప్రజ్ఞః సప్తాంగ ఏకోనవింశతి ముఖః | స్వప్న అవస్థలో అంతర ప్రజ్ఞ కలిగి ఏడు (7) అంగములు పంతొమ్మిది (19) ముఖములు కలవాడు |
| ప్రవివిక్త భుక్ తైజసో ద్వితీయః పాదః | (స్వప్నములో బాహ్య కర్మ ఇంద్రియములు లేకుండా కేవలము అంతర ఇంద్రియమైన మనస్సుతో) ఏకాంతములో విషయములు అనుభవించు తైజసుడు ద్వితీయ పాదము |
| యత్ర సుప్తో న కంచన కామం కామయతే న కంచన స్వప్నం పశ్యతి తత్ సుషుప్తం | ఎక్కడ సుప్త స్థితిలో ఏ కొంచెమైనా కామము కోరుకొనడో, ఏ కొంచెము స్వప్నము చూడడో అది సుషుప్తి (గాఢ నిద్రతో పోల్చదగినది) |
| సుషుప్త స్థాన ఏకీభూతః ప్రజ్ఞాన ఘన ఏవ ఆనందమయో హి ఆనంద భుక్ చేతోముఖః ప్రాజ్ఞః తృతీయః పాదః | సుషుప్త స్థానము ఏకీభూతుడై (ఒక్కడై) ఉన్నవాడు, ప్రజ్ఞాన ఘనుడే అయి, ఆనందమయుడు అయి స్వానందము అనుభవించువాడు, చేతోముఖుడు (తెలివి రూపమున ఉన్నవాడు) ప్రాజ్ఞుడు అని పిలువబడువాడు తృతీయ పాదము |

**5 ఆ రామ పరబ్రహ్మము నేనే!**

| | |
|---|---|
| ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషో అంతర్యామి ఏష యోనిః సర్వస్య ప్రభవ అపి అయౌ హి భూతానాం | [జాగ్రత్ స్వప్న సుషుప్తి అవస్థలలో ఏకముగా ప్రకటితమైన] అతడే సర్వేశ్వరుడు, అతడే సర్వజ్ఞుడు, అతడే అంతర్యామి, అతడే సర్వమునకు యోని, అతడే అన్ని భూతములకు ఉత్పత్తి మఱియు లయ కారణము |
| న అంతః ప్రజ్ఞం, న బహిః ప్రజ్ఞం, న ఉభయతః ప్రజ్ఞం, న ప్రజ్ఞం న అప్రజ్ఞం, న ప్రజ్ఞాన ఘనం | అతడు (ఆ బ్రహ్మము) అంతర ప్రజ్ఞ కాదు, బాహ్య ప్రజ్ఞ కాదు, రెండూ కలిసిన ప్రజ్ఞ కాదు, ప్రజ్ఞ అప్రజ్ఞ కూడా కాదు, ప్రజ్ఞాన ఘనము కాదు |
| అదృశ్యం అవ్యవహార్యం అగ్రాహ్యం అలక్షణం అచింత్యం అవ్యపదేశ్యం ఏకాత్మ ప్రత్యయసారం | అదృశ్యము, అవ్యవహార్యము (వ్యవహార అతీతము), అగ్రాహ్యము, అలక్షణము, అచింత్యము, అవ్యపదేశ్యము (undefinable), ఏకాత్మ ప్రత్యయ సారము (basis for oneness) |

| | |
|---|---|
| ప్రపంచ ఉపశమం శాంతం శివం అద్వైతం చతుర్థం మన్యంతే | ప్రపంచ ఉపశమ స్థానము, శాంతము, శివము, అద్వైతము, చతుర్థము (తురీయము) అని (బ్రహ్మవేత్తలచే) భావించబడునది |
| స ఆత్మా స విజ్ఞేయః సదా ఉజ్జ్వలో అవిద్యా తత్ కార్య హీనః | అదే ఆత్మ, అదే విజ్ఞేయము (బాగుగా తెలుసుకోదగినది), సదా ఉజ్జ్వలము, అది అవిద్యా కార్యము లేనిది (జగత్ కార్యమునకు కారణమైన అవిద్యకు కూడా మునుముందే అకారణమై ఉన్నది) |
| స్వాత్మ బంధహరః సర్వదా ద్వైతరహిత ఆనందరూపః సర్వాధిష్ఠాన సన్మాత్రో నిరస్త అవిద్యా తమో మోహో | (సర్వులకు) స్వాత్మ, (దానిని తెలుసుకొని తలచుకొనుటచే) బంధమును హరింపచేయునది, సర్వదా ద్వైతరహిత ఆనందరూపము, సర్వాధిష్ఠానము, సన్మాత్రము (కేవల సత్తా స్వరూపము), (ఆత్మ యొక్క జ్ఞానము) అవిద్యను తమస్సును మోహమును నశింపచేయునది |
| అహం ఏవ ఇతి సంభావ్య అహం అంతః | అది (ఆ రామ పరబ్రహ్మము) నేనే అని సంభావించవలెను, నేనే (సర్వులకు) అంతరమును |
| సత్ యత్ పరం బ్రహ్మ రామచంద్రః చిదాత్మకః సో అహం | ఏది సత్, పరబ్రహ్మ, రామచంద్రుడు, చిదాత్మకమో అదే నేను |
| అంతః రామభద్ర పరంజ్యోతీ రసో అహం | అంతరాత్మ, రామభద్రుడు, పరంజ్యోతి, రసస్వరూపము నేనే |
| ఓం ఇతి ఆత్మానం ఆదాయ మనసా బ్రహ్మణ ఏకీ కుర్యాత్ | **ఓం అని చిత్తములో స్మరిస్తూ మనస్సును (మననమును) బ్రహ్మమునందు ఏకము చేయవలెను** |
| సదా రామో అహం అస్మి ఇతి తత్త్వతః ప్రవదంతియే | **సదా రాముడను (సర్వులలో రమించువాడను) నేనే అను సత్యమును చక్కగా ప్రకటించును** |
| న తే సంసారిణో నూనం రామ ఏవ న సంశయ ఇతి ఉపనిషత్ | అప్పుడు అతడు సంసారి కాడు, అతడు నిస్సంశయముగా రాముడే అని ఉపనిషత్ నిర్ధారిస్తున్నది |
| య యేవం వేద స ముక్తో భవతి ఇతి యాజ్ఞవల్క్యః | ఇది ఎవడు తెలుసుకొనునో వాడు ముక్తుడు అగును అని యాజ్ఞవల్క్యుడు బోధించెను |

**6 అవిముక్త స్థానము**

| | |
|---|---|
| అథ హ ఏనం అత్రిః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యం - | తరువాత అత్రి ముని యాజ్ఞవల్క్య మహర్షిని ఈ విధముగా అడిగెను - |
| య ఏషో అనంతో అవ్యక్త పరిపూర్ణ ఆనంద ఏక చిదాత్మా తం కథం అహం విజానీయం ఇతి | అటువంటి అనంత, అవ్యక్త, పరిపూర్ణ, ఆనంద, ఏక, చిదాత్మను నేను ఏ విధముగా తెలుసుకొనవలయును? |

| | |
|---|---|
| స హ ఉవాచ యాజ్ఞవల్క్యః - | అతనితో యాజ్ఞవల్క్యుడు ఈ విధముగా చెప్పెను - |
| సో అవిముక్త ఉపాస్యో అయం | అతడు (అది తెలుసుకొనగోఋవాడు) ఈ అవిముక్తమును ఉపాసించవలెను |
| య ఏషో అనంతో అవ్యక్త ఆత్మా సో అవిముక్తే ప్రతిష్ఠిత ఇతి | **ఏది అనంత, అవ్యక్త, ఆత్మయో అది అవిముక్తమునందే ప్రతిష్ఠితమై ఉన్నది** |
| సో అవిముక్తః కస్మిన్ ప్రతిష్ఠిత ఇతి | ఆ అవిముక్త స్థానము ఎక్కడ ప్రతిష్ఠితమై ఉన్నది? |
| వరణాయం నాస్యాం చ మధ్యే ప్రతిష్ఠిత ఇతి | [యాజ్ఞవల్క్యుడు -] అవిముక్తము వరణ మఱియు నాసి మధ్యన ప్రతిష్ఠితమై ఉన్నది |
| కా వై వరణా కా చ నాసీ ఇతి | [అత్రి -] ఏది వరణా? ఏది నాసీ? |
| జన్మాంతర కృతాన్ సర్వాన్ దోషాన్ వారయతి ఇతి తేన వరణా భవతి ఇతి | [యాజ్ఞవల్క్యుడు -] జన్మ జన్మలలో చేసిన సర్వ దోషములను వారింపచేయునది కావున అది వరణా అయినది |
| సర్వాన్ ఇంద్రియ కృతాన్ పాపాన్ నాశయతి ఇతి తేన నాసీ భవతి ఇతి | ఇంద్రియములచేత చేసిన సర్వ పాపములను నశింపచేయునది కావున అది నాసీ అయినది |
| కతమః చ అస్య స్థానం భవతి ఇతి | [అత్రి -] వానిలో దీని (అవిముక్తము) యొక్క స్థానము ఎక్కడ ఉన్నది? |
| భ్రువోః ఘ్రాణస్య చ యః సంధిః సః ఏష ద్యోః లోకస్య పరస్య చ సంధిః భవతి ఇతి | [యాజ్ఞవల్యుడు -] భ్రూమధ్యము నాసికము యొక్క సంధి దాని (అవిముక్త) స్థానము, అది ద్యులోకము మఱియు పరలోకమునకు సంధి స్థానమై ఉన్నది |
| ఏతత్ ద్వై సంధిం సంధ్యాం బ్రహ్మవిద ఉపాసిత ఇతి | ఈ రెండిటి సంధిని సంధ్యా దేవతగా బ్రహ్మవిదులు ఉపాసించెదరు |
| సో అవిముక్త ఉపాస్య ఇతి | అతడు ఆ అవిముక్తమును ఉపాసించవలెను |
| సో అవిముక్తం జ్ఞానం ఆచష్టే | అతడు ఆ అవిముక్త ఉపాసనచే బ్రహ్మజ్ఞానము పొందును |
| యో వా ఏతత్ ఏవం వేద | ఈ విధముగా తెలుసుకొనవలెను (అట్లు తెలుసుకొనుటయే ఆత్మ జ్ఞానము) |

**7 శ్రీరామ పరబ్రహ్మము శివునికి ఇచ్చిన వరము**

| | |
|---|---|
| అథ తం ప్రతి ఉవాచ - | అప్పుడు యాజ్ఞవల్క్యుడు తిరిగి చెప్పెను - |
| శ్రీరామస్య మనుం కాశ్యాం జజాప | కాశీలో వృషభధ్వజుడు (శంకరుడు) శ్రీరాముని జపించెను |

| | |
|---|---|
| వృషభధ్వజః | [Note: ఇక్కడ అవిముక్తము అనునది భౌతికమైన కాశీ / వారణాసి క్షేత్రమును సూచించబడినది] |
| మన్వంతర సహస్రైస్తు జప హోమ అర్చనాదిభిః | వేలాది మన్వంతరములు జప హోమ అర్చనాదులు చేసెను |
| తతః ప్రసన్నో భగవాన్ శ్రీరామః ప్రాహ శంకరం | అందుకు ప్రసన్నుడైన శ్రీరామ భగవానుడు శంకరునితో ఇట్లు చెప్పెను - |
| వృణీష్వ యత్ అభీష్టం తత్ దాస్యామి పరమేశ్వర - ఇతి | నీ అభీష్టమును కోరుకొనుము, దానిని ఇచ్చెదను పరమేశ్వరా! |
| అథ సత్ చిత్ ఆనంద ఆత్మానం శ్రీరామం ఈశ్వరః పప్రచ్ఛ - | అప్పుడు సత్ చిత్ ఆనంద ఆత్మకుడైన శ్రీరాముని ఈశ్వరుడు ఇట్లు వినయముగా అడిగెను - |
| మణికర్ణ్యాం మమ క్షేత్రే గంగాయాం వా తటే పునః | మణికర్ణిక యందు కాని, నా క్షేత్రమందు కాని, గంగా తటాక ఒడ్డున యందు కాని |
| మ్రియతే దేహిం తత్ జంతోః ముక్తిం న అతో వరాంతరం ఇతి | దేహ త్యాగము చేసిన జీవులకు నీవు ముక్తిని ఇమ్ము, మరే ఇతర వరము వద్దు |
| అథ సహ ఉవాచ శ్రీరామః - | అప్పుడు ఈశ్వరునితో శ్రీరాముడు ఇట్లు చెప్పెను - |
| క్షేత్రే అస్మిన్ తవ దేవ ఈశ! యత్ర కుత్ర అపి వా మృతాః క్రిమి కీటాదయో అపి అశు ముక్తాః సంతు న చ అన్యథా | దేవతలకు ఈశుడా! నీ ఈ క్షేత్రమునందు ఎక్కడైనా క్రిమి కీటకాదులు సైతం మరణించినచో వెంటనే మోక్షము పొందును, దీనికి తిరుగులేదు |
| అవిముక్తే తవ క్షేత్రే సర్వేషాం ముక్తి సిద్ధయే అహం సన్నిహితః తత్ర పాషాణ ప్రతిమాదిషు | నీ అవిముక్త క్షేత్రమునందు సర్వులకు ముక్తిని సిద్ధింపచేయుటకు నేను అక్కడ పాషాణ ప్రతిమాదులందు సన్నిహితుడనై ఉండెదను |
| క్షేత్రే అస్మిన్ యో అర్చయేత్ భక్త్యా మంత్రేణ అనేన మాం శివ! | శివా! ఈ క్షేత్రమునందు ఎవరు (రామ షడక్షర / సప్తాక్షర) మంత్రముతో భక్తితో నన్ను ధ్యానించెదరో |
| బ్రహ్మహత్యాది పాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః | బ్రహ్మహత్య మొదలగు పాపముల నుండి మోక్షము కలిగించెదను, శోకించరు! |
| త్వత్తో వా బ్రహ్మణో వా అపి యే లభంతే షడక్షరం | నీ నుండి కాని, బ్రహ్మ నుండి కాని కూడా ఎవరికి షడక్షర మంత్రము లభించునో |
| జీవంతో మంత్ర సిద్ధాః స్యుః ముక్తా మాం ప్రాప్నువంతి తే | వారు జీవించి ఉండగా మంత్ర సిద్ధిని పొందుదురు, మరణము తరువాత నన్ను పొందుదురు |
| ముమూర్షోః దక్షిణే కర్ణే యస్య కస్య అపి వా స్వయం | చనిపోవుచున్నవారి కుడి చెవిలో ఎవరికైనా నీవు స్వయంగా |

| | |
|---|---|
| ఉపదేక్ష్యసి మత్ మంత్రం స ముక్తో భవితా శివ | నా (రామ) మంత్రమును ఉపదేశించినచో వారు ముక్తులు అగును, ఓ శివా! |
| ఇతి శ్రీరామచంద్రేణ ఉక్తం | అని ఈ విధముగా శ్రీరామచంద్రునిచే చెప్పబడెను |

**8 శ్రీరామ పరబ్రహ్మను ప్రీతి చేసుకొని హృదయంలో దర్శించుకొనుటకు మంత్రములు**

| | |
|---|---|
| అథ హ ఏనం భారద్వాజో యాజ్ఞవల్క్యం ఉవాచ | అప్పుడు భారద్వాజుడు (భరద్వాజ ఋషి వంశస్థుడు) ఆ యాజ్ఞవల్క్యునితో ఈ విధముగా చెప్పెను - |
| అథ కైః మంత్రైః స్తుతః శ్రీరామచంద్రః ప్రీతో భవతి స్వాత్మానం దర్శయతి తాన్నో బ్రూహి భగవన్ ఇతి | భగవాన్! ఇప్పుడు ఏ మంత్రములచే స్తుతించినచో శ్రీరామచంద్రుడు ప్రీతి చెంది స్వస్వరూప ఆత్మ దర్శనం చేయునో దానిని చెప్పుము? |
| స హ ఉవాచ యాజ్ఞవల్క్యః | అతనితో యాజ్ఞవల్క్యుడు ఇట్లు చెప్పెను - |
| పూర్వం సత్యలోకే శ్రీరామచంద్రేణ ఏవం శిక్షితో బ్రహ్మ పునః ఏతయా గాథయా నమః కరోతి | పూర్వము సత్యలోకమునందు శ్రీరామచంద్రునిచే ఏ విధముగా శిక్షితుడయ్యనో (బోధించబడిన) ప్రజాపతి మరలా దాని చేతనే, ఈ గాథతో (ఇప్పుడు చెప్పబోవు ప్రార్థనతో) నమస్కారము చేసెను |
| విశ్వరూపధరం మహావిష్ణుం నారాయణం అనామయం | విశ్వరూపధరుని (విశ్వమే తన రూపముగా ఉన్నవాడిని), మహావిష్ణువుని, నారాయణుని, అనామయుని (వికారము లేనివాడుని) |
| పూర్ణ ఆనంద ఏక విజ్ఞానం పరబ్రహ్మ స్వరూపిణం | పూర్ణ ఆనంద విజ్ఞానమైన పరబ్రహ్మ స్వరూపుడిని |
| మనసా సంస్మరన్ బ్రహ్మ తుష్ట ఆవ పరమేశ్వరం | మనసా పరమేశ్వరుడిని (శ్రీరాముని) సంస్మరించి సంతుష్టి పొందెను |
| ఓం యో హ వై శ్రీరామచంద్రః సః భగవాన్ అద్వైత పరమానంద ఆత్మా యత్ పరంబ్రహ్మ భూర్భువస్సువః తస్మై వై నమో నమః | ఓం, ఎవడు శ్రీరాముడో అతడు భగవంతుడు, అద్వైత పరమానంద ఆత్మ స్వరూపుడు, ఏ పరబ్రహ్మ భూః, భూః, భువః మొదలగు లోకములు తానే అయి ఉన్నాడో అతనికి (ఆ రామునికి) నమస్కారము |
| [యథా ప్రథమ మంత్రో ఉక్తా వాది అంతౌ తథా సర్వ మంత్రేషు జ్ఞాతవ్యౌ] | [క్రింద చెప్పిన ప్రతి మంత్రమునకు ప్రథమమున "ఓం యో హ వై శ్రీరామచంద్రః సః భగవాన్" అనునది, మఱియు "తస్మై వై నమో నమః" అని చివరన చేర్చి చెప్పుకొనవలెను] |
| యః చ అఖండ ఏకరసాత్మా | మఱియు ఎవడు అఖండ ఏకరసాత్మకుడో (సర్వములోని మూల తత్త్వసారము అయినవాడో ) |
| యః చ బ్రహ్మానంద అమృతం | మఱియు ఎవడు బ్రహ్మానంద అమృత స్వరూపుడో |

| | |
|---|---|
| యత్ తారకం బ్రహ్మ | ఏది తారక బ్రహ్మమో |
| యో బ్రహ్మ విష్ణుః మహేశ్వరో | ఎవడు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు అయిఉన్నాడో |
| యః సర్వ దేవాత్మా | ఎవడు సర్వ దేవతలకు ఆత్మయో<br><br>[NOTE: దేవతలు అంటే ధర్మములు (Functions or Properties). సృష్టిలోని అన్ని ధర్మములకు ఎవడు ఆత్మయో..] |
| యే సర్వే వేద స అంగాః శాఖాః స ఇతిహాస పురాణాః | ఎవడు సర్వ వేదములు వాటి అంగములు, శాఖలు మఱియు ఎవడు ఇతిహాసములు, పురాణములు అయిఉన్నాడో |
| యో జీవ అంతరాత్మా యః సర్వ భూత అంతరాత్మా | ఎవడు జీవుని అంతరాత్మయో, ఎవడు సర్వ భూతముల అంతరాత్మయో |
| యే దేవ అసుర మనుష్యాది భావాః | ఎవడు దేవతలు, అసురులు, మనుష్యులు మొదలైన వారి భావములు అయినవాడో |
| యే మత్స్య కూర్మాది అవతారాః | ఎవడు మత్స్య, కూర్మ మొదలైన అవతారములైనవాడో |
| యో అంతఃకరణ చతుష్టయ ఆత్మా | ఎవడు అంతఃకరణ చతుష్టయ (తురీయ) ఆత్మయో |
| యః చ ప్రాణః యః చ యమః యః చ అంతకః యః చ మృత్యుః యః చ అమృతం | మఱియు ఎవడు ప్రాణమో, ఎవడు యముడో, ఎవడు అంతకుడో, ఎవడు మృత్యువో, మఱియు ఎవడు అమృతమో |
| యాని పంచమహాభూతాని యః స్థావర జంగమ ఆత్మా | ఎవడు పంచమహాభూతములు అయినాడో, ఎవడు స్థావర జంగమములకు ఆత్మయో |
| యే పంచాగ్నయః యాః సప్త మహావ్యాహృతయః | ఎవడు పంచాగ్నులైనవాడో, ఎవడు సప్త మహావ్యాహృతులైనవాడో |
| యా విద్యా యా సరస్వతీ యా లక్ష్మీః యా గౌరీ యా జానకీ | ఏది విద్యయో, ఏది సరస్వతియో, ఏది లక్ష్మియో, ఏది గౌరియో, ఏది జానకియో |
| యః చ త్రైలోక్యం యః సూర్యః యః సోమః | ఎవడు త్రిలోకములో, ఎవడు సూర్యుడో, ఎవడు సోముడో |
| యాని చ నక్షత్రాణి యే చ నవ గ్రహాః | ఏవి నక్షత్రములో, ఏవి నవ గ్రహములో అవి తానే అయినవాడో |
| యే చ అష్టౌ లోకపాలకాః యే చ అష్టౌ వసవః | ఎవరు అష్ట లోకపాలకులో, ఎవరు అష్ట వసువులో |
| యే చ ఏకాదశ రుద్రాః యే చ ద్వాదశ ఆదిత్యాః | ఎవరు ఏకాదశ రుద్రులో, మఱియు ఎవరు ద్వాదశ ఆదిత్యులో |

| | |
|---|---|
| యః చ భూతం భవ్యం భవిష్యత్ | ఏది భూతము, భవ్యము, భవిష్యత్తో |
| యత్ బ్రహ్మాండస్య బహిః వ్యాప్తం | ఏది బ్రహ్మాండమునకు బాహ్యమున వ్యాప్తమో |
| యో హిరణ్యగర్భః యా ప్రకృతిః యః చ ఓంకారః | ఎవడు హిరణ్యగర్భుడో, ఎవడు ప్రకృతియో, మఱియు ఎవడు ఓంకారమో |
| యాః చ తస్రో అర్ధమాత్రాః యః పరమపురుషః | ఎవడు ప్రణవములో అర్ధమాత్రా రూపుడు, ఎవడు పరమపురుషుడో |
| యః చ మహేశ్వరః యః చ మహాదేవః | ఎవడు మహేశ్వరుడో, మహాదేవుడో |
| య ఓం నమో భగవతే వాసుదేవాయ యో మహావిష్ణుః | ఎవడు "ఓం నమో భగవతే వాసుదేవాయ" మంత్రార్థ స్వరూపుడో, ఎవడు మహావిష్ణువో |
| యః పరమాత్మా యో విజ్ఞానాత్మా | ఎవడు పరమాత్మో, ఎవడు విజ్ఞానాత్మో |
| ఓం యో హ వై శ్రీరామచంద్రః స భగవాన్ | అతడే ఓంకారుడు, భగవంతుడు అయిన శ్రీరామచంద్రుడు |
| అద్వైత పరమానంద ఆత్మాయః సత్ చిత్ ఆనంద అద్వైత ఏక చిదాత్మా | అద్వైత పరమానంద ఆత్మయు, సత్ చిత్ ఆనంద అద్వైత ఏక చిదాత్మయు |
| భూః భువః సువః తస్మై వై నమో నమః - ఇతి | భూ, భువ, సువ (మొదలగు లోకములన్నీ) తానే అయి ఉన్నవానికి నమస్కారము |
| తాన్ బ్రహ్మా అబ్రవీత్ అష్ట చత్వారింశత్ మంత్రైః నిత్యం దేవం స్తువం | బ్రహ్మా చెప్పిన ఈ నలుబది ఎనిమిది (48) మంత్రములచే నిత్యము దేవుని స్తుతించినచో |
| తస్య దేవః ప్రీతో భవతి స్వాత్మానం దర్శయతి | దానిచే దైవము (శ్రీరాముడు) ప్రీతి పొంది స్వాత్మ యందు దర్శనమీయును |
| తస్మాత్ ఆద్య ఏతైః మంత్రైః నిత్యం దేవం స్తౌతి | కావున ఆద్యుడైన దైవమును (శ్రీరాముని) ఎవడు నిత్యము ఈ మంత్రములతో స్తుతించునో |
| స దేవం పశ్యతి సో అమృతత్వం చ గచ్ఛతి | అతడు దైవమును (శ్రీరాముని) దర్శించును, మఱియు అతడు అమృతత్వము పొందును |
| ఇతి మహోపనిషత్ | అనునది ఈ మహోపనిషత్ |

### 9 శ్రీరామచంద్ర షడక్షర మంత్రరాజము

| | |
|---|---|
| అథ హ ఏనం భారద్వాజో యాజ్ఞవల్క్యం ఉపసమేతి ఉవాచ - | అప్పుడు ఆ భారద్వాజుడు యాజ్ఞవల్క్యుని సమీపించి ఇట్లు పలికెను - |
| శ్రీరామ మంత్రరాజస్య మాహాత్మ్యం అనుబ్రూహి ఇతి | శ్రీరామ మంత్రరాజము యొక్క మహత్యము దయచేసి చెప్పుము |
| స హ ఉవాచ యాజ్ఞవల్క్యః - | అతనితో యాజ్ఞవల్క్యుడు ఈ విధంగా చెప్పెను - |
| స్వప్రకాశః పరంజ్యోతిః స్వానుభూతి ఏక చిన్మయః | స్వప్రకాశుడు, పరంజ్యోతి స్వరూపుడు, స్వానుభూతి రూపుడు (స్వానుభవముచే మాత్రమే తెలియబడువాడు), ఏక చిన్మయుడు |
| తత్ ఏవ రామచంద్రస్య మనో 'రా' ఆది అక్షరః స్మృతః | తత్ (పరబ్రహ్మము) అయిన శ్రీరామచంద్రుని యొక్క మంత్రమునకు ప్రథమ అక్షరమే (రా) స్మృతి (ధర్మశాస్త్రము) |
| అఖండ ఏకరస ఆనందః తారకబ్రహ్మ వాచకః | (రాం) అఖండ ఏకరస ఆనందము, తారకబ్రహ్మ వాచకము |
| రామాయ ఇతి సువిజ్ఞేయః సత్యానంద చిదాత్మకః | రామాయ అనునది సువిజ్ఞేయము, సత్యానంద చిదాత్మకము |
| నమః పదంతు విజ్ఞేయం పూర్ణ ఆనంద ఏక కారణం | నమః అను పదము విజ్ఞేయము, పూర్ణ ఆనంద ఏక కారణము |
| సదా నమంతి హృదయే సర్వే దేవా ముముక్షవః ఇతి | సర్వ దేవతలు, ముముక్షువులు ఎల్లప్పుడూ వారి హృదయములయందు నమస్కరించుచుందురు |

### 10 శ్రీరామచంద్ర షడక్షర మంత్రరాజము యొక్క మహత్యము

| | |
|---|---|
| య ఏవం మంత్రరాజం శ్రీరామచంద్ర షడక్షరం నిత్యం అధేతే | ఎవడు ఈ శ్రీరామచంద్ర షడక్షర మంత్రరాజమును (రాం రామాయ నమః) నిత్యము అధ్యయనము చేయునో |
| సో అగ్నిపూతో భవతి స వాయుపూతో భవతి స ఆదిత్యపూతో భవతి స సోమపూతో భవతి | అతడు అగ్నిపూతుడు (అగ్నిచే / అగ్ని వలె పవిత్రుడు) అగును, వాయుపూతుడు అగును, ఆదిత్యపూతుడు అగును, సోమపూతుడు అగును |
| స బ్రహ్మపూతో భవతి స విష్ణుపూతో భవతి స రుద్రపూతో భవతి | అతడు బ్రహ్మపూతుడు అగును, విష్ణుపూతుడు అగును, రుద్రపూతుడు అగును |
| స సర్వైః దేవైః జ్ఞాతో భవతి | అతడు సర్వ దేవతలును తెలుసుకొనువాడు అగును |
| స సర్వ క్రతుభిః ఇష్టవాన్ భవతి | అతడు సర్వ క్రతువులు పూర్తి చేసినవాడు అగును |

| | |
|---|---|
| తేన ఇతిహాస పురాణానాం రుద్రాణాం శతసహస్రాణి జప్తాని సఫలాని భవంతి | అతడు ఇతిహాస పురాణములు, రుద్రములు లక్షసార్లు జపించిన సఫలములు పొందినవాడగును |
| శ్రీరామచంద్ర అనుస్మరణేన గాయత్ర్యాః శతసహస్రాణి జప్తాని ఫలాని భవంతి | శ్రీరామచంద్రుని సంస్మరించినవాడు గాయత్రీ మంత్రమును లక్షసార్లు జపించిన ఫలితములు పొందును |
| ప్రణవా నామయుత కోటి జపా భవంతి | ప్రణవము నామయుతముగా కోటిసార్లు జపించిన ఫలితము కలుగును |
| దశ పూర్వాన్ దశోత్తరాన్ పునాతి | అతని పూర్వీకులు పది తరములవారు, అతని తరువాత పది తరములవారు పవిత్రము అగుదురు |
| స పంక్తిపావనో భవతి | అతడు ఉన్న సమాజము పవిత్రమగును |
| స మహాన్ భవతి సో అమృతత్వం చ గచ్ఛతి ఇతి | అతడు మహానుభావుడు అగును, మఱియు అతడు అమృతత్వము పొందును |

**11 రామ మంత్ర అధ్యయన ఫలితము**

| | |
|---|---|
| అత్ర ఏతే శ్లోకా భవంతి | ఇక్కడ ఈ విషయములో శ్లోకములు కలవు |
| గాణపత్యేషు శైవేషు శాక్తసౌరేషు అభీష్టదః | గాణపత్యమునందు, శైవమునందు, శాక్తసౌరములయందు అభీష్టములు ఇచ్చును |
| వైష్ణవేషు అపి సర్వేషు రామమంత్రః ఫల అధికః | వైష్ణవమునందు, సర్వ సంప్రదాయములందు కూడా రామమంత్రము అధికమైన ఫలము కలది |
| గాణపత్యాది మంత్రేషు కోటికోటి గుణ అధికః | గాణపత్యాది మంత్రములందు రామ మంత్రము కోటి కోటి రెట్లు గుణముచే అధికమైనది |
| మంత్రః తేషు అపి అనాయాస ఫలదో అయం షడక్షరః | మంత్రములందు ఈ షడక్షర మంత్రము అనాయాస ఫలమును ఇచ్చునది |
| షడక్షరో అయం మంత్రః స్యాత్ సర్వ అఘౌఘ నివారణః | షడక్షరమైన ఈ మంత్రము సర్వ పాపములను నివారించునది |
| మంత్రరాజ ఇతి ప్రోక్తః సర్వేషాం ఉత్తమోత్తమః | మంత్రరాజము అని చెప్పబడునది, సర్వ మంత్రములలో ఉత్తమోత్తమమైనది |
| కృతం దినే యత్ దురితం పక్ష మాసః తు వర్షజం | ఒక దినము, పక్షము, మాసము, సంవత్సరములో చేసిన దురితములు |
| సర్వం దహతి నిశ్శేషం (నిఃశేషం) తులారాశిం (తులా అచలం) ఇవ అనలః | సర్వమునూ నిశ్శేషముగా (ఆ పాప) తులారాశిని అగ్ని వలె దహించును |

| | |
|---|---|
| బ్రహ్మహత్యా సహస్రాణి జ్ఞాన అజ్ఞాన కృతాని చ | తెలిసి తెలియక చేసిన వేలాది బ్రహ్మహత్యా పాపములనైనా, మఱియు |
| స్వర్ణ స్తేయ సురాపాన గురుతల్ప ఆయుతాని చ | స్వర్ణము దొంగిలించిన పాపము, సురాపానము మఱియు గురుతల్పముపై శయనించిన పాపములు |
| కోటి కోటి సహస్రాణి ఉపపాతకజాని అపి | కోటి కోటి వేలాది ఉపపాతకములు (చిన్న పాపములు) కూడా |
| సర్వాణి అపి ప్రణశ్యంతి రామమంత్ర అనుకీర్తనాత్ | సర్వ దురితములు కూడా రామమంత్రము (భావ యుక్తముగా) స్మరించుటచే నశింపగలవు |
| భూత ప్రేత పిశాచాద్యాః కూశ్మాండ గ్రహ రాక్షసాః దూరాది | భూత ప్రేత పిశాచాదులు, కూశ్మాండ గ్రహ రాక్షసులను దూరముగా |
| ఏవ ప్రధావంతి రామమంత్ర ప్రభావతః | తరిమికొట్టగలది ఈ శ్రీరామ మంత్ర ప్రభావము |

**12 శ్రీరామ షడక్షర మంత్ర ఫలశృతి**

| | |
|---|---|
| ఇహ లౌకికం ఐశ్వర్యం స్వర్గాద్యం పారలౌకికం కైవల్యం భగవత్త్వం చ మంత్రో అయం సాధయిష్యతి | ఇహ లోక ఐశ్వర్యమును, స్వర్గసుఖమును, పారలౌకికమును కైవల్యమును మఱియు భగవత్త్వమును ఈ మంత్రము సాధించుచున్నది |
| గ్రామ్య అరణ్య పశుఘ్నుత్వం సంచితం దురితం చ యత్ మద్యపానేన యత్ పాపం తదపి అశు వినాశయేత్ | గ్రామమునందు, అరణ్యమునందు ఉన్న పశువులను చంపటం హింసించటం వంటి సంచిత దురితములను మద్యపానము చేసిన పాపమును కూడా, ఏ కొంచెము లేకుండా రామ మంత్ర జపము వినాశము చేయును |
| అభక్ష్య భక్షణ ఉత్పన్నం మిథ్యా జ్ఞాన సముద్భవం సర్వం విలీయతే రామ మంత్రస్య అస్య ఏవ కీర్తనాత్ | తినకూడని పదార్థములు తినటము వలన ఉద్భవించిన పాపము, మిథ్యా జ్ఞానముచేత సముద్భవించిన పాపము ఈ రామ మంత్రము యొక్క కీర్తనము చేత సర్వ పాపములు నశింపచేయును |
| శ్రోత్రియ స్వర్ణ హరణాద్యత్ చ పాపం ఉపస్థితం రత్న ఆదేశః చ అపహారేణ తదపి అశు వినాశయేత్ | వేద బ్రాహ్మణుని స్వర్ణమును దొంగిలించుట చేత కలుగు పాపమును రత్నములను దొంగిలించిన పాపమును కూడా రామ మంత్రము నశింపచేయును |
| బ్రాహ్మణం క్షత్రియం వైశ్యం శూద్రం హత్వా చ కిల్బిషం సంచిత ఇతి నరో మోహాది అద్యత్ తదపి నాశయేత్ | బ్రాహ్మణుని, క్షత్రియుని, వైశ్యుని మఱియు శూద్రుని చంపిన పాపమును సంచితమైన పాపమును, మోహముచేత చేసిన పాపమును కూడా నశింపచేయును |
| గత్వా అపి మాతరం మోహాత్ అగమ్యాః చ ఏవ యోషితః ఉపాస్యానేన మంత్రేణ | తల్లి వంటి స్త్రీని మోహించిన పాపమును, అగమ్యస్త్రీలను, పరదారలను కామించిన పాపమును రామ మంత్ర ఉపాసన |

| | |
|---|---|
| రామః తదపి నాశయేత్ | చేత అవి కూడా నశించును |
| మహా పాతక పాపిష్ఠ సంగత్యా సంచితం చ యత్ నాశయేత్ తత్ కథా ఆలాప శయన ఆసన భోజనైః | సంచిత మహా పాతక పాపిష్ఠ సంగత్యములు అట్టి సంగతి కథ ఆలాప, శయన, ఆసన, భోజనముల వలన కలిగిన పాపములను నశింపచేయును |
| పితృ మాతృ వధ ఉత్పన్నం బుద్ధిపూర్వం అఘం చ యత్ తత్ అనుష్ఠాన మాత్రేణ సర్వం ఏతత్ విలేయతే | బుద్ధి పూర్వకముగా చేసిన పితృ మాతృ వధ చేత (లేదా అవమానించుట చేత) ఉత్పన్నమైన పాపమును దాని (శ్రీరామ షడక్షర మంత్ర) అనుష్ఠాన మాత్రము చేత అటువంటి సర్వ పాపములు నశించును |
| యత్ ప్రయాగాది తీర్థే ఉక్త ప్రాయశ్చిత్త శతైః అపి న ఏవ అపనోద్యతే పాపం తదపి అశు వినాశయేత్ | ఏవి ప్రయాగ మొదలైన తీర్థములలో చెప్పు శతాది ప్రాయశ్చిత్తములు (కేవల రామ మంత్రము చెప్పి) ఆ పాపములను తొలగించుకోవచ్చు |
| పుణ్యక్షేత్రేషు సర్వేషు కురుక్షేత్రాదిషు స్వయం బుద్ధిపూర్వం అఘం కృత్వా తదపి అశు వినాశయేత్ | పుణ్యక్షేత్రములందు సర్వ కురుక్షేత్రములందు స్వయముగా బుద్ధిపూర్వకముగా చేసిన పాపములను కూడా నశింపచేయును |
| కృచ్ఛ్రైః తప్త పరాకాద్యైః నానా చాంద్రాయణైః అపి పాపం చ న అపనోద్యం యత్ తదపి అశు వినాశయేత్ | కృచ్ఛ్ర చాంద్రాయణ తపస్సు మొదలైనవాటితో పోని పాపములు కూడా తొలగించి వినాశము చేయును<br><br>[కృచ్ఛ్ర చాంద్రాయణ తపస్సు అనగా ప్రతి రోజ చంద్రుని వృద్ధి హీనతల క్రమము అనుసరించి ఆహారము పెంచుతూ తగ్గిస్తూ భుజించినచో శరీర అరోగ్యము కాపాడబడుచూ మనస్సు సత్త్వరూపము పొందును] |
| ఆత్మ తుల్య సువర్ణాది దానైః బహువిధైః అపి కించిత్ అపి అపరిక్షీణం తత్ అపి అశు వినాశయేత్ | ఆత్మ తుల్యమైన (తన బరువంత తూగే) సువర్ణ దానములు బహువిధములుగా చేసినా కొంచెము కూడా పోని పాపములు సైతం పోగొట్టును |
| అవస్థా త్రితయేషు ఏవం మూలబంధం అఘం చ యత్ | అవస్థా త్రయములలో (జాగృత్, స్వప్న, సుషుప్తులలో) చేసిన మూల బంధముగా (మూల అజ్ఞానముతో సంస్కార రూపముగా) ఉన్న పాపమును |
| తత్ మంత్ర ఉపదేశేన సర్వం ఏతత్ ప్రణశ్యతి | సర్వము కూడా ఆ రామ మంత్ర ఉపదేశము చేత నశింప చేసుకొనవచ్చును |
| ఆబ్రహ్మ బీజ దోషాః చ నియమ అతిక్రమ ఉద్భవాః | నియమ అతిక్రమము చేత కలిగిన బ్రహ్మ (సృష్టి) బీజ దోషములు |
| స్త్రీణాం చ పురుషాణాం చ మంత్రేణ | స్త్రీలను మఱియు పురుషులను ఈ మంత్రము చేత వారి |

| | |
|---|---|
| అనేన నాశితాః | దోషములు నశించును |
| యేషు యేషు అపి దేశేషు రామభద్ర ఉపాస్యతే | ఎక్కడెక్కడ ప్రదేశములలో రామభద్రుని ఉపాసించెదరో |
| దుర్భిక్షాదేః భయం తేషు న భవేత్ తు కదాచన | దుర్భిక్షములు కలుగునన్న భయం వారికి ఉండదు |
| శాంతః పసన్న వదనో న క్రోధో భక్తవత్సలః | శాంతుడు, ప్రసన్న వదనుడు, క్రోధ రహితుడు, భక్తవత్సలుడు |
| అనేన సదృశో మంత్రో జగత్స్వపి న విద్యతే | అయిన రాముని యొక్క మంత్రమునకు సమానము జగత్తు అంతా కూడా మరొకటి లేదు |
| సమ్యక్ ఆరాధితో రామః ప్రసీదత ఏవ సత్వరం | బాగుగా ఆరాధించినచో రాముడు సత్వరమే ప్రసన్నత చెంది |
| దదాతి ఆయుష్యం ఐశ్వర్యం అంతే విష్ణుపదం చ యత్ | ఆయుష్షును, ఐశ్వర్యమును, చివరిలో విష్ణుపదమును ఇచ్చును |
| తత్ ఏతత్ ఋచ అభియుక్తం | ఇది ఈ విధముగా ఋక్కులలో యుక్తముగా చెప్పబడినది |
| ఋచో అక్షరే పరమే వ్యోమన్ | వేద అక్షరములలో ఈ పరమ వాక్యము చెప్పబడెను |
| యస్మిన్ దేవా అధి విశ్వే నిషేదుః | ఇందులో (రామ మంత్రములో) విశ్వే దేవతలు అధిష్ఠానమై ఉందురు |
| యః తత్ న వేద కిం ఋచా కరిష్యతి | ఎవరు దానిని (రామ మంత్ర మహత్యమును) తెలుసుకొనరో వారు ఋక్కులతో ఏమి చేసుకొనెదరు? |
| య ఇత్ తత్ విదుః త ఇమే సమాసతే | ఎవరు దానిని తెలుసుకునెదరో వారు ఇక్కడే వచ్చి ఉండెదరు (రామ పదమును ఆశ్రయించెదరు) |
| తత్ విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సూరయః | ఆ విష్ణువు పరమ పదమును ఆత్మవిదులు సదా చూచుచుందురు |
| దివి ఇవ చక్షుః ఆతతం | ఆకాశము వలె అంతటా కన్నులు విస్తరించుకొని చూచెదరు |
| తత్ విప్రాసో విపన్యవో జాగృవాం సః సమింధతే | దానిని విప్రులు (తెలుసుకున్నవారు) సంతోషముతో జాగరూకులై వారు ప్రకాశించుచున్నారు |
| విష్ణోః యత్ పరమం పదం | ఏది విష్ణువు యొక్క ఆ పరమపదమో (దానిని పొందుచున్నారు)! |
| ఓం సత్యం ఇతి ఉపనిషత్ | ఓంకారమే సత్యము, ఇది ఈ ఉపనిషత్తు |
| రామ ఉత్తర తాపినీ ఉపనిషత్ సమాప్తా | రామ ఉత్తర తాపినీ ఉపనిషత్తు సమాప్తము |

అథర్వణ వేదాంతర్గత

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

# 30B రామ ఉత్తర తాపినీ ఉపనిషత్

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

## సారాంశ పుష్పమ్

- అవిముక్తమే (ఎక్కడ సర్వము వదలబడిన మోక్షస్థానమో అదే) కురుక్షేత్రము, దేవతలకు దేవ యజ్ఞములకు నిలయము, సర్వ భూతములకు బ్రహ్మ సదనము. అక్కడే జీవులకు ప్రాణముల ఊర్ధ్వ ప్రయాణమునందు రుద్రుడు తారక బ్రహ్మ మంత్రము చెప్పును. దాని సోమరస ఆస్వాదనచే అమృతులు అయి మోక్షము పొందుదురు. కావున అవిముక్తమునే నిరంతరము సేవించవలెను.

- "రాం రామాయ నమః" అను శ్రీరామ మంత్రరాజము యొక్క మహత్యము చెప్పబడెను. మంత్రములందు ఈ షడక్షర మంత్రము అనాయాస ఫలమును ఇచ్చునది. ఎవడు ఈ శ్రీరామచంద్ర షడక్షర మంత్రరాజమును (రాం రామాయ నమః) నిత్యము అధ్యయనము చేయునో అతని పూర్వీకులు పది తరములవారు, అతని తరువాత పది తరములవారు పవిత్రము అగుదురు. అతడు ఉన్న సమాజము పవిత్రమగును.

- తరింపచేయునది అగుటచే తారకము అయినది, ఆ రామ తారకమే బ్రహ్మత్వము అనుభవింపచేయును. తల్లి గర్భములో పడుట వలన, జన్మించుట వలన, ముసలితనము వలన, మృత్యువు వలన, సంసారము వలన కలుగు మహత్తరమైన భయముల నుండి బాగుగా తరింపచేయును.

- అకార అక్షర సంభూతుడు సౌమిత్రి (లక్ష్మణుడు), అతడే జాగృత్ అవస్థ అభిమానియైన విశ్వభావనుడు (విశ్వుడు). ఉకార అక్షర సంభూతుడు శత్రుఘ్నుడు, అతడే స్వప్న అవస్థ అభిమానియైన తైజసాత్మకుడు (తైజసుడు). మకార అక్షర సంభవుడు భరతుడు, అతడే సుషుప్త అవస్థ అభిమానియైన ప్రాజ్ఞాత్మకుడు (ప్రాజ్ఞుడు). అర్ధమాత్రాత్మకుడైన రాముడు బ్రహ్మానంద ఏక విగ్రహుడు. అనగా మూడు అవస్థలలో ఏకమై ఉన్న తురీయ చైతన్యాత్మయే రాముడు. అవస్థాత్రయ అతీతుడు రాముడు. ఓంకార స్వరూపుడు. సర్వమూ తానే అయినవాడు.

- సాక్షియైన శ్రీరామ సాన్నిధ్య వశములో జగత్తుకు ఆధార కారిణీ, సర్వ దేహధారుల ఉత్పత్తి, స్థితి, సంహార కారిణీ అయిన ఆ సీత జ్ఞేయ (తెలియబడునదంతా) రూపముగా, మూల ప్రకృతికి సంజ్ఞగా (రాముని సమక్షములో) ఉన్నది. (అప్రకటితమైన) ప్రణవ తత్త్వమునకు (ప్రకటితమైన) ప్రకృతి సీత అని బ్రహ్మావాదులు చెప్పెదరు.

- ఏది అనంత, అవ్యక్త, ఆత్మయో అది అవిముక్తమునందే ప్రతిష్ఠితమై ఉన్నది. అవిముక్తము **వరణ** మఱియు **నాసి** మధ్యన ప్రతిష్ఠితమై ఉన్నది. జన్మ జన్మలలో చేసిన సర్వ దోషములను వారింపచేయునది కావున అది **వరణా** అయినది. ఇంద్రియములచేత చేసిన సర్వ పాపములను నశింపచేయునది కావున అది **నాసీ** అయినది. భ్రూమధ్యము మఱియు నాసికము యొక్క సంధి దాని (అవిముక్త) స్థానము. అది ద్యులోకము మఱియు పరలోకమునకు సంధి స్థానమై ఉన్నది. ఈ రెండిటి సంధిని సంధ్యా దేవతగా బ్రహ్మావిదులు ఉపాసించెదరు. ఆ అవిముక్త ఉపాసనచే బ్రహ్మాజ్ఞానము పొందెదరు. భౌతిక సంజ్ఞగా అవిముక్తమునకు భౌతికమైన కాశీ / వారణాసి క్షేత్రమును సూచించబడినది.

- శ్రీరాముని ప్రీతి చేసుకొనుటకు అనేక మంత్రములు ఈ ఉపనిషత్తులో బ్రహ్మాచే చెప్పబడెను. ఆద్యుడైన దైవమును (శ్రీరాముని) ఎవడు నిత్యము ఈ మంత్రములతో స్తుతించునో, అతడు తన స్వరూపముగానే దైవమును (శ్రీరాముని) దర్శించును. "నేనే సర్వుల అంతర రాముడను!" అని అమృతత్వము పొందును.

---

**రామ ఉత్తర తాపినీ ఉపనిషత్ సమాప్తము**

అథర్వణ వేదాంతర్గత

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

# 31 శాండిల్య ఉపనిషత్

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

## శ్లోక తాత్పర్య పుష్పమ్

**విషయ సూచిక :**


- ఉపనిషత్ పరిచయ శ్లోకము
- ఒకటవ అధ్యాయము
  - అష్టాంగ యోగము
    - 1.1 యోగవిద్య యందు ఎనిమిది అంగములు
  - యమము & నియమము
    - యమ-నియమములకు ఉపశీర్షిక (Note)
    - 1.2 యమము
    - 1.3 నియమము
  - యోగ అభ్యాసమునకు కొన్ని ముఖ్య ఆసనములు
    - 1.4 ఆసనములు
  - కుండలినీ శక్తి, నాడీ వ్యవస్థ, ప్రాణవాయువుల విచారము & నాడీ శుద్ధి
    - అవగాహన చేసుకొనుటకు ముఖ్యమైన వివరణ (Important Comprehension Notes)
    - 1.5 నాడీ శుద్ధి గురించి ప్రశ్న
    - 1.6 ప్రాణ విచారము
    - 1.7 దేహ మధ్యమునందు శిఖి స్థానం
    - 1.8 కుండలినీ శక్తి
    - 1.9 నాడీ వ్యవస్థ
    - 1.10 ప్రాణవాయువుల సంచారము
    - 1.11 నాడీ శుద్ధి
  - ప్రాణాయామము
    - 1.12 ప్రాణాయామము అనగా
    - 1.13 గాయత్రీ, సావిత్రీ, సరస్వతీ దర్శనము
    - 1.14 అకార, ఉకార, మకార ధ్యానములు
    - 1.15 ప్రాణాయామము చేయు విధానములు
    - 1.16 అభ్యాసముచే నాడీ గణ శుద్ధి
    - 1.17 ఆహార నియమము

        - 1.18 ప్రాణాయామ బంధములు, కపాల శోధనము
        - 1.19 ఆరోగ్య లాభం
        - 1.20 కుంభకములు
        - 1.21 ఖేచరీ / వైష్ణవీ ముద్ర
        - 1.22 యోగ నిద్ర
        - 1.23 చిత్తనాశనము, మనోలయమునకు ఉపాసనలు
        - 1.24 అభ్యాస వైరాగ్యములు
        - 1.25 ప్రాణ స్పందన నిరోధము
        - 1.26 కుండలినీ శక్తి ప్రచోదనం
        - 1.27 ప్రాణాయామ అభ్యాసము
        - 1.28 ఖేచరీ ముద్ర పద్ధతులు
        - 1.29 అపరోక్షానుభూతికి సాధనము
        - 1.30 చిత్త సంయమన స్థానములు, ఫలితములు
    - ప్రత్యాహారము, ధారణ, ధ్యాన, సమాధి
        - 1.31 ప్రత్యాహారము
        - 1.32 ధారణ
        - 1.33 ధ్యానము
        - 1.34 సమాధి
- రెండవ అధ్యాయము
    - 2.1 బ్రహ్మవిద్య - ప్రశ్న
    - 2.2 బ్రహ్మవిద్య - సమాధానము
- మూడవ అధ్యాయము
    - 3.1 నిష్క్రియమైన పరబ్రహ్మలో జగత్తు ఎలా జనించినది?
    - 3.2 బ్రహ్మము యొక్క నిష్కల రూపము
    - 3.3 బ్రహ్మము యొక్క సకలనిష్కల రూపము
    - 3.4 సత్యకామము, స్వకీయ మాయ
    - 3.5 బ్రహ్మము యొక్క సకల రూపము
    - 3.6 పరబ్రహ్మకు లక్షణ నామములు
    - 3.7 ఫలశృతి

# ఉపనిషత్ పరిచయ శ్లోకము

| | |
|---|---|
| శాండిల్య ఉపనిషత్ ప్రోక్తం యమాది అష్టాంగ యోగినః | శాండిల్య ఉపనిషత్తు యమ మొదలగు అష్టాంగములు కలిగిన యోగ విద్యను అభ్యసించు యోగులకు చెప్పబడినది |
| యత్ బోధాత్ యాంతి కైవల్యం స రామో మే పరాగతిః | దేని బోధ చేత కైవల్యం (కేవల బ్రాహ్మీ స్థితిని, అనగా రాముని) పొందురో, ఆ రాముడే (సర్వములో రమించు రామబ్రహ్మమే) నాకు పరా గతి! |

## ఒకటవ అధ్యాయము

# అష్టాంగ యోగము

### 1.1 యోగవిద్య యందు ఎనిమిది అంగములు

| | |
|---|---|
| శాండిల్యో హ వా అథర్వాణం పప్రచ్ఛ - | శాండిల్యుడు ఈ విధముగా అథర్వ మహర్షిని పరిప్రశ్నించెను - |
| ఆత్మలాభ ఉపాయ భూతం అష్టాంగ యోగం అనుబ్రూహి ఇతి | ఆత్మ లాభమునకు ఉపాయ రూపమైన ఎనిమిది అంగముల యోగ విద్యను దయచేసి చెప్పుము అని. |
| స హ ఉవాచ అథర్వా - | ఆ అథర్వ మహర్షి ఈ విధముగా చెప్పెను - |
| యమ నియమ ఆసన ప్రాణాయామ ప్రత్యాహార ధారణ ధ్యాన సమాధయో అష్టాంగాని | [యోగవిద్య యందు] ఈ ఎనిమిది అంగములు కలవు -<br>1. యమము<br>2. నియమము<br>3. ఆసనము<br>4. ప్రాణాయామము<br>5. ప్రత్యాహారము<br>6. ధారణ<br>7. ధ్యానము<br>8. సమాధి |
| తత్ర దశ యమాః తథా నియమాః ఆసనాని అష్టౌ | అందున యమము పది విధములు, అలాగే నియమము కూడా పది రకములు, ఆసనములు ఎనిమిది, |
| త్రయః ప్రాణాయామాః పంచ ప్రత్యాహారాః త్రిధా ధారణా | ప్రాణాయామము మూడు, ప్రత్యాహారము ఐదు, ధారణ మూడు విధములు, |
| ద్వి ప్రకారం ధ్యానం సమాధిస్త్వ ఏకరూపః | ధ్యానము రెండు విధములు, మఱియు సమాధి ఏకరూపము. |

# యమము & నియమము

**యమ-నియమములకు ఉపశీర్షిక (Note)**

యమము అనగా పరిస్థితులకు అంతరంగము నిగ్రహము చేసుకొనుట (reactive mode of action, when confronted with respective emotions and situations in either external or internal Nature).

నియమము అనగా ప్రయత్నపూర్వకముగా తనను తాను ప్రేరేపించుకొని సాధనకు నియమించుకొనుట (proactive mode of action).

**1.2 యమము**

| | |
|---|---|
| తత్ర అహింసా సత్య అస్తేయ బ్రహ్మచర్య దయ ఆర్జవ క్షమ ధృతి మితాహార శౌచాని చ ఇతి యమా దశ | యమమునందు పది విధములు ఇవి -<br>1. అహింస<br>2. సత్యము<br>3. అస్తేయము<br>4. బ్రహ్మచర్యము<br>5. దయ<br>6. ఆర్జవము<br>7. క్షమ<br>8. ధృతి<br>9. మితాహారము<br>10. శౌచము |
| తత్ర అహింసా నామ మనో వాక్ కాయ కర్మభిః సర్వభూతేషు సర్వదా క్లేశ అజననం | (1) అహింస అనగా మనస్సు చేత, వాక్కు చేత, శరీరము చేత చేయు కర్మలతో సర్వభూతములయందు సర్వదా బాధ కలుగచేయకుండా ఉండటం |
| సత్యం నామ మనో వాక్ కాయ కర్మభిః భూతహిత యథార్థ అభిభాషణం | (2) సత్యము అనగా మనస్సు చేత, వాక్కు చేత, శరీరము చేత చేయు కర్మలతో జీవహితమైన యథార్థమును మాత్రమే ఉచిత రీతిగా ప్రసంగము చేయుట |
| అస్తేయం నామ మనో వాక్ కాయ కర్మభిః పరద్రవ్యేషు నిఃస్పృహతా | (3) అస్తేయము అనగా మనస్సు చేత, వాక్కు చేత, శరీరము చేత చేయు కర్మలతో ఇతరుల ధన, స్థల, వస్తువుల యందు అపేక్ష లేకుండుట |

| | |
|---|---|
| బ్రహ్మచర్యం నామ సర్వావస్థాసు మనో వాక్ కాయ కర్మభిః సర్వత్ర మైథునత్యాగః | (4) బ్రహ్మచర్యము అనగా సర్వ అవస్థలయందు మనస్సు చేత, వాక్కు చేత, శరీరము చేత చేయు కర్మలతో సర్వత్రా (ధర్మవిరుద్ధమైన) మైథునము (sexual activity) చేయకుండుట |
| దయా నామ సర్వభూతేషు సర్వత్ర అనుగ్రహః | (5) దయ అనగా సర్వభూతములయందు సర్వత్రా అనుగ్రహము కలిగి ఉండుట |
| ఆర్జవం నామ మనో వాక్ కాయ కర్మణాం విహితా అవిహితేషు జనేషు ప్రవృత్తౌ నివృత్తౌ వా ఏకరూపత్వం | (6) ఆర్జవము అనగా సర్వ అవస్థలయందు మనస్సు చేత, వాక్కు చేత, శరీరము చేత చేయు కర్మలతో శాస్త్ర సమ్మతము మఱియు విరుద్ధముల యందు, జనుల యందు, ప్రవృత్తి నివృత్తుల యందు ఏకరూపత్వము కలిగి ఉండుట.<br><br>[అనగా తనకు ఇష్టమైనవారికి ఒక న్యాయము పరులకు మరొక న్యాయము అను భావము లేక, అంతరంగమున బాహ్యమున ఒకే తీరుగా ఉండుట.] |
| క్షమా నామ ప్రియా అప్రియేషు సర్వేషు తాడన పూజనేషు సహనం | (7) క్షమ అనగా ప్రియ అప్రియముల యందు, సర్వుల యందు, తాను బాధింపబడుట మఱియు పూజింపబడుట యందు సహనము కలిగి ఉండుట |
| ధృతిః నామ అర్థహానౌ స్వ ఇష్ట బంధు వియోగే తత్ ప్రాప్తౌ సర్వత్ర చేతః స్థాపనం | (8) ధృతి అనగా ధనహాని యందు, ఇష్టమైన బంధువుల వియోగమునందు, ఆయా ఇష్టమైనవి ప్రాప్తించినప్పుడు, అన్ని సమయములయందు చిత్తమును స్థిరము చేసుకొనుట |
| మితాహారో నామ చతుర్థ అంశ అవశేషక సుస్నిగ్ధ మధుర ఆహారః | (9) మితాహారము అనగా కడుపు నింపుకొనుటయందు (ఆకలిలో) నాలుగవ భాగము వదిలివేసి సాత్వికమైన మధురమైన ఆహారము తీసుకొనుట.<br><br>[అనగా కడుపు బాగా నిండు వరకు తినకుండా కొంత వాయువుకు స్థానము ఇచ్చినచో జీర్ణ వ్యవస్థ సక్రమముగా జరుగును.] |
| శౌచం నామ తత్ ద్వివిధం బాహ్యం అంతరం చ ఇతి, తత్ర మృత్ జలాభ్యాం బాహ్యం, మనః శుద్ధిః అంతరం, తత్ అధ్యాత్మ విద్యయా లభ్యం | (10) శౌచము అనగా అది రెండు విధములు, బాహ్య శౌచము మఱియు అంతర శౌచము అని. జలములచే మట్టి శుద్ధి చేయుట బాహ్య శౌచము. మనఃశుద్ధి అంతర శౌచము, అది అధ్యాత్మ విద్యచే లభ్యమగును. |

### 1.3 నియమము

| | |
|---|---|
| తపః సంతోష ఆస్తిక్య దాన ఈశ్వరపూజన సిద్ధాంతశ్రవణ హ్రీ మతి జప వ్రతాని దశ నియమాః | నియమమునందు పది విధములు ఇవి -<br>1. తపస్సు<br>2. సంతోషము<br>3. ఆస్తిక్యము<br>4. దానము<br>5. ఈశ్వర పూజనము<br>6. సిద్ధాంత శ్రవణము<br>7. హ్రీ<br>8. మతి<br>9. జపము<br>10. వ్రతము |
| తత్ర తపో నామ విధి యుక్త కృచ్ఛ్ర చాంద్రాయణ ఆదిభిః శరీర శోషణం | (1) తపస్సు అనగా శాస్త్ర విధిని అనుసరించి కృచ్ఛ్ర చాంద్రాయణ మొదలగువాటి చేత శరీరమును శుష్కింప చేయుట<br><br>[ కృచ్ఛ్ర చాంద్రాయణ తపస్సు అనగా ప్రతి రోజ చంద్రుని వృద్ధి హీనతల క్రమము అనుసరించి ఆహారము పెంచుతూ తగ్గిస్తూ భుజించినచో శరీర అరోగ్యము కాపాడబడుచూ మనస్సు సత్త్వరూపము పొందును] |
| తత్ర సంతోష నామ యదృచ్ఛా లాభ సంతుష్టిః | (2) సంతోషము అనగా అప్రయత్నముగా (యాదృచ్ఛికముగా) ఏది లభిస్తే దానితో సంతృప్తి చెందుట |
| ఆస్తిక్యం నామ వేదోక్త ధర్మ అధర్మేషు విశ్వాసః | (3) ఆస్తిక్యము అనగా వేదముచే చెప్పబడిన ధర్మ అధర్మముల యందు విశ్వాసము కలిగి ఉండుట |
| దానం నామ న్యాయార్జిత ధన ధాన్యాదేః శ్రద్ధయా అర్థిభ్యః ప్రదానం | (4) దానము అనగా న్యాయముగా సంపాదించిన ధన ధాన్యాదులు శ్రద్ధతో అర్థించినవారికి ఇచ్చుట |
| ఈశ్వర పూజనం నామ ప్రసన్న స్వభావేన యథాశక్తి విష్ణు రుద్రాది పూజనం | (5) ఈశ్వర పూజనము అనగా ప్రసన్న స్వభావముతో యథాశక్తి విష్ణువు, రుద్రుడు మొదలైన దేవతా పూజ చేయుట |
| సిద్ధాంత శ్రవణం నామ వేదాంతార్థ విచారః | (6) సిద్ధాంత శ్రవణము అనగా వేదాంత అర్థమును విచారము (analyse) చేయుట |
| హ్రీః నామ వేద లౌకిక మార్గ కుత్సిత కర్మణి లజ్జా | (7) హ్రీ అనగా లౌకిక మార్గమైన కుత్సిత కర్మల యందు లజ్జ (సిగ్గు బిడియములు) కలిగి ఉండుట |
| మతిః నామ వేద విహిత మార్గేషు శ్రద్ధా | (8) మతి అనగా వేద విహిత కర్మలయందు శ్రద్ధ కలిగి ఉండుట |

| | |
|---|---|
| జపో నామ విధివత్ గురు ఉపదిష్ట వేద అవిరుద్ధ మంత్రాభ్యాసః, | (9) జపము అనగా శాస్త్ర విధిని అనుసరించి గురువుచే ఉపదేశించబడిన, వేదముకు విరుద్ధము కాని మంత్రములను అభ్యసించుట |
| స ద్వివిధః వాచికో మానసః చ ఇతి, | జపము రెండు విధములు - వాచికము, మానసికము అని, |
| మానసస్తు మనసా ధ్యాన యుక్తః, | (9.1) మానసిక జపము మనస్సుచే ధ్యాన యుక్తమైనది |
| వాచికో ద్వివిధః ఉచ్చైః ఉపాంశు భేదేన, | (9.2) వాచిక జపము శబ్ద భేదముచే మఱల రెండు విధములు - పైకి వినిపించునట్లుగా చేయునది, రహస్యముగా శబ్దము రాకుండా చేయునది |
| ఉచ్చైః ఉచ్చారణం యథోక్త ఫలం, ఉపాంశు సహస్ర గుణం | పైకి వినబడునట్లు చేయు జపము ఆ మంత్రమునకు శాస్త్రము చెప్పినట్లు ఫలమును ఇచ్చును, రహస్యముగా అంతరంగములో మంత్రము జపించుట అందుకు వెయ్యి రెట్లు ఫలమునిచ్చును |
| మానసం కోటిగుణం | మానసికముగా మంత్రార్థమును భావము చేయు జపము కోటి రెట్లు ఫలమునిచ్చును |
| వ్రతం నామ వేదోక్త విధి నిషేధ అనుష్ఠాన నైయత్యం ఇతి. | (10) వ్రతము అనగా వేదముచే చెప్పబడిన విధి నిషిద్ధములను యథాప్రకారము తనకు తాను ప్రేరేపించుకొనుచూ అనుష్ఠించుట అని. |

# యోగ అభ్యాసమునకు కొన్ని ముఖ్య ఆసనములు

**1.4 ఆసనములు**

| | |
|---|---|
| స్వస్తిక గోముఖ పద్మ వీర సింహ భద్ర ముక్త మయూర ఆఖ్యాన్య ఆసనాన్య అష్టౌ | ఆసనములు ఎనిమిది, ఈ నామములతో చెప్పబడినవి -<br>1. స్వస్తిక<br>2. గోముఖ<br>3. పద్మ<br>4. వీర<br>5. సింహ<br>6. భద్ర<br>7. ముక్త<br>8. మయూర |
| స్వస్తికం నామ జాను ఊర్వోః అంతరే సమ్యక్ కృత్వా పాద తలే ఉభే | (1) <u>**స్వస్తికాసనము:**</u> స్వస్తికం అనగా మోకాళ్ళు తొడల మధ్య రెండు పాదములను వేసుకొని తల మఱియు వెన్ను తిన్నగా |

ఋజుకాయః సమ ఆసీనః స్వస్తికం తత్ ప్రచక్షతే


స్థిరముగా ఉంచి కూర్చొనుట అని చెప్పుదురు



---

సవ్యే దక్షిణ గుల్ఫంతు పృష్ఠ పార్శ్వే నియోజయేత్ దక్షిణే అపి తథా సవ్యం గోముఖం గోముఖం యథా


(2) **<u>గోముఖాసనము:</u>** ఎడమ గుల్ఫము (ankle bone, కాలి మడమ) కుడి తొడపైనుంచి వెనకకు మడచి ఉంచి, కుడి గుల్ఫము ఎడమ తొడ కింద నుంచి వెనకకు మడచి గోవు ముఖము ఆకారముగా కూర్చొనుట గోముఖ ఆసనము





---



అంగుష్ఠేన నిబధ్నీయాద్ధస్తాభ్యాం వ్యుత్క్రమేణ చ ఊర్వోః ఉపరి శాండిల్య కృత్వా పాదతలే ఉభే పద్మాసనం భవేత్, ఏతత్ సర్వేషాం అపి పూజితం

(3) **<u>పద్మాసనము:</u>** కాలి బొటన వ్రేళ్లను చేతులతో పట్టుకొని వ్యతిరేక దిశలో తొడలపై నుంచి (అనగా కుడి కాలి బొటనవేలును పట్టుకొని ఆ పాదమును ఎడమ తొడపైనుంచి లాగి ఉంచి, ఎడమ కాలి బొటనవేలుని పట్టుకొని ఈ పాదమును కుడి తొడపైనుంచి) లాగి పట్టి రెండు అరికాళ్లు ఊర్ధ్వ దిశగా తొడలపై పెట్టి స్థిరముగా కూర్చొనుట పద్మాసనము అగును. శాండిల్యా! ఇది ఎల్లప్పుడు కూడా పూజితము.



---

| | |
|---|---|
| ఏకం పాదం అథ ఏకస్మిన్ విన్యస్య ఊరుణి సంస్థితః ఇతరస్మిన్ తథా చ ఊరుం వీరాసనం ఉదీరితం | (4) **వీరాసనము:** ఒక పాదమును అదే కాలు తొడ కిందకు మడిచి ఉంచి, అలాగే రెండవ పాదమును అదే కాలు కింద మడిచి ఆ విధముగా తొడలు పాదములపై ఉంచి కూర్చొనుట వీరాసనము అనబడును  |
| దక్షిణం సవ్య గుల్ఫేన దక్షిణేన తథా ఇతరం హస్తౌ చ జాన్వోః సంస్థాప్య స్వ అంగులీః చ ప్రసార్య చ, వ్యాత్తవక్త్రో నిరీక్షేత నాసాగ్రం సుసమా హితః సింహాసనం భవేత్ ఏతత్ పూజితం యోగిభిః సదా | (5) **సింహాసనము:** ఎడమ కాలి గుల్ఫము (ankle bone, కాలి మడమ) ఎడమ తొడ క్రిందకు మడచి, అలాగే కుడి కాలి గుల్ఫము కుడి తొడ క్రిందకు మడిచి (వీరాసనము వలె) కూర్చొని, హస్తములను మోకాళ్ళపై ఉంచి, చేతి వేళ్ళను సాగతీసి (stretched), నోటిని తెఱచి, నాసికాగ్రము చూచుచూ స్థిరముగా ఉండుట సింహాసనము అగును. ఇది యోగులచే సదా పూజించబడునది.  |
| యోనిం వామేన సంపీడ్య మేఢ్రాత్ ఉపరి దక్షిణం భ్రూమధ్యే చ మనో లక్ష్యం సిద్ధ ఆసనం ఇదం భవేత్, | మేఢ్రమునకు (పురుషాంగము / స్త్రీ యోని అంగము) దక్షిణమున (క్రింద ప్రక్క) ఎడమ కాలితో తొక్కి ఉంచి మఱియు భ్రూమధ్యమునందు మనస్సు లక్ష్యము చేయుట సిద్ధాసనము అగును |
| గుల్ఫౌతు వృషణస్య అథః సీవన్యాః పార్శ్వయోః క్షిపేత్ పాద పార్శ్వేతు పాణిభ్యాం దృఢం బధ్వా సునిశ్చలం భద్ర | (6) **భద్రాసనము:** కాలి మడమలను సీవని అనగా వృషణముల క్రింద సూది వలె ఉన్న స్థానము ప్రక్కలయందు ఉంచి పాదముల రెండు ప్రక్కలను చేతులతో గట్టిగా పట్టుకొని నిశ్చలంగా |

| | |
|---|---|
| ఆసనం భవేత్ ఏతత్ సర్వ వ్యాధి విషాపహం | కూర్చున్నది భద్ర ఆసనము అగును. ఇది సర్వ వ్యాధులను, విషమును హరింపచేయును.  |
| సంపీడ్య సీవనీం సూక్ష్మాం గుల్ఫేన ఏవ తు సవ్యతః సవ్యం దక్షిణ గుల్ఫేన ముక్త ఆసనం ఉదీరితం | (7) **<u>ముక్తాసనము:</u>** సీవని అనగా వృషణముల క్రింద సూది వలె ఉన్న స్థానమును, దాని ఎడమ భాగమును కుడి కాలి మడమతో మఱియు కుడి భాగమును ఎడమ కాలి మడమతో నొక్కిపెట్టినచో అది ముక్త ఆసనము.  |
| అవష్టభ్య ధరాం సమ్యక్ తలాభ్యాంతు కరద్వయోః హస్తయోః కూర్పరౌ చ అపి స్థాపయేత్ నాభి పార్శ్వయోః సమున్నత శిరః పాదో దండవత్ వ్యోమ్ని సంస్థితః మయూర ఆసనం, ఏతత్ తు సర్వపాపప్రణాశనం, శరీర అంతర్గతాః సర్వే రోగా వినశ్యంతి విషాణి జీర్యంతే | (8) **<u>మయూరాసనము:</u>** ముందుకు వంగి భూమిని రెండు అరచేతులుతో నొక్కి మోచేతులను పైకి పెట్టి శిరస్సు, పాదములు నేలకు తగలకుండా సమాంతరంగా ఆకాశమున దండము (కర్ర) వలె ఉండిన అది మయూర ఆసనము అగును. ఇది సర్వ పాపములను నాశనము చేయును, శరీరము అంతర్గతములోనున్న సర్వ రోగములను నశింపచేయును, విషములను జీర్ణింపచేయును.  |
| యేన కేన ఆసనేన సుఖధారణం భవతి అశక్తః తత్ సమాచరేత్ | ఏదైనా ఆసనమును సుఖముగా ఉండునది అశక్తుడు ఆచరించవచ్చును. |

| | |
|---|---|
| యేన ఆసనం విజితం జగత్ త్రయం తేన జితం భవతి | ఎవనిచే ఆసనము జయింపబడునో వానిచే జగత్ త్రయము జయింపబడును. |
| యమ నియమ అభ్యాస యుక్త పురుషః ప్రాణాయామం చరేత్ నాడయః శుద్ధా భవంతి | (ఆసనముతో పాటు) యమము, నియమము యుక్తముగా అభ్యాసము చేసిన పురుషుడు ప్రాణాయామము ఆచరించినచో వానికి నాడులు శుద్ధి అగును. |

# కుండలినీ శక్తి, నాడీ వ్యవస్థ, ప్రాణవాయువుల విచారము & నాడి శుద్ధి

**అవగాహన చేసుకొనుటకు ముఖ్యమైన వివరణ (Important Comprehension Notes)**

అద్వైత సిద్ధాంతమును అనుసరించి సూక్ష్మము నుండి స్థూలము ప్రకటితము (manifest) అగును, అయినప్పటికీ స్థూలము దాని సూక్ష్మము నుండి వేరైనది కాదు. ఉదాహరణకు, మట్టి నుండి కుండ ప్రకటితమైనా ఆ కుండ మట్టి కంటే వేరైనది కాదు. కుండ ఆకారము మట్టి యందు ఆపాదన (attribution for value addition) మాత్రమే.

అన్నమయ కోశము (physical plane) స్థూలము. అంతకంటే మనోమయ కోశము (tendencies, thought and mental plane) సూక్ష్మము. దానికంటే ప్రాణమయ (energy plane & vital force) కోశము సూక్ష్మము. అనుభవము / విజ్ఞానమయ కోశము (knowledge and knowing plane) ఇంకా సూక్ష్మము. ఆనందమయ కోశము (absolute bliss plane) మరింకా సూక్ష్మము. దానికన్నా సూక్ష్మము బ్రహ్మ (కోశము), సర్వమునకు మూల తత్త్వము! బ్రహ్మము ఈ పంచకోశాత్మకము. అది (తత్, That is) ప్రతీ జీవుని వాక్ మనో అతీత సత్-చిత్-ఆనందమయ కేవల జ్ఞానమయ స్వస్వరూపము.

కాబట్టి, శుద్ధ జ్ఞాన - సత్ - చిత్ (Absolute Knowledge - Existence - Intelligence) అయిన ఆత్మయే (బ్రహ్మమే) స్వకీయ మాయచే ఆనంద కోశముగా, అందు నుండి అదియే విజ్ఞాన కోశముగా, దాని నుండి అదియే ప్రాణమయ కోశముగా, ఆ ప్రాణశక్తియే చిత్త-మనోమయ కోశముగా మఱియు స్థూల అన్నమయ కోశముగా, అనగా స్థూల దేహ సహిత జగదానుభవముగా ప్రకటితమగుచున్నది (having mainfested).

దృష్టి / అనుభవ భేదముచే మాత్రమే సూక్ష్మత్వము (subtleness) విభేదించబడినది. **స్థూలమైన అన్నమయ (దేహ) దృష్టి నుండి సూక్ష్మాతిసూక్ష్మమైన (subtlest) బ్రాహ్మీ దృష్టి సిద్ధింపచేసుకొనుట వేదాంత లక్ష్యము.** వేదము మఱియు వేదాంతములో ప్రతిపాదింపబడిన ఉపాసనలు ఒక స్థూల దృష్టి నుండి అంతకంటే సూక్ష్మ దృష్టి ఏర్పడుటకు ఉపయోగబడును.

సూక్ష్మములో నుండి స్థూలము ప్రకటితము అగును. అంతే కానీ, స్థూలములో సూక్ష్మము జనించదు. ఉదాహరణకు, వాయువులో ఆకాశము ఉన్నదని వ్యావహారికముగా చెప్పిననూ, నిజమునకు ఆకాశములో (ఆకాశము నుండి) వాయువు ప్రకటితమై ఉండును.

ప్రాణ శక్తి సూక్ష్మము, దేహము స్థూలము. దేహములో ప్రాణము ఉండుట కాదు, ప్రాణములోనే దేహములు ప్రకటితమైనవి! కానీ, మనకు దేహదృష్టి దృఢముగా ఉండుటచేత యోగ శాస్త్రముచే దేహములో (దేహ భావన దృష్ట్యా) ప్రాణ స్పందనలు వర్ణించబడినవి. అప్పుడు, మనము నిర్దేశింపబడిన యోగ అభ్యాసములతో దేహములో (స్థూల దేహ భావములో) ప్రాణ స్పందన ఉపాసన చేసి, స్థూల దేహ దృష్టి నుండి సూక్ష్మ ప్రాణ శక్తి దృష్టి అలవఱచుకొనవచ్చును.

---

సూక్ష్మమైన ప్రాణశక్తి నాడీ వ్యవస్థ ద్వారా మనోమయ, అన్నమయ కోశములలో (దేహములలో) ప్రకటితమై ప్రవర్తిస్తున్నది.

నాడి అనునది శరీరములో భౌతికమైన ఒక భాగము కాదు. రక్త నాళము (blood vessel) కూడా కాదు. **స్థూలముగా వ్యక్తమైన శరీర ధర్మములు (properties and functions) నిలవటానికి కారణమైన సూక్ష్మ ప్రాణ శక్తి యొక్క ప్రకటనను శరీరము దృష్ట్యా స్పందన (చేతన) రూపమైన నాడులుగా దర్శించబడినది.**

Thus, Nadi is a connection center between the physical body and the underlying subtle Cosmic Prana Energy that holds the functioning of the physical body and mind. Nadi centers are not an imaginary fabrication of (someone's) mind. The subtle Prana Energy is expressing itself as gross physical body and mind. This relationship has been visualized as Nadi system by so many ascetics and practitioners of Yoga from ancient times. Their experiences and obeservations were congregated into Yoga Theory, which has had been validated from time to time, again and again scientifically by the serious practioners of Yoga.

---

ప్రతి జీవుడు ప్రతిదినము జాగ్రత్‌లో నుండి స్వప్నములోనికి మరియు సుషుప్తిలోనికి, మరలా జాగ్రత్‌లోనికి వస్తూ ఈ సూక్ష్మ నాడీ వ్యవస్థ ద్వారా ఇహము నుండి పరము (ఆదిత్య లోకము ద్వారా బ్రహ్మలోకము వరకు), పరము నుండి ఇహమునకు ప్రయాణము చేస్తూనే ఉన్నాడు. [ఛాందోగ్య ఉపనిషత్, అధ్యాయము–8]

బ్రహ్మమునందే విశ్వము బ్రహ్మమునకు అనన్యముగా (by not being different) ప్రకటితమైయున్నది. ఆ శక్తి తత్త్వమే ఈ మన భౌతిక శరీరమునందు కూడా ప్రకటితమై ఉన్నది. దేహాత్మ (అనగా దేహమే నేను అను) భావన దృఢముగా కలిగిన జీవుడు (మానవుడు) **తన భౌతిక శరీరమునకు ఆధారమైన శక్తి తత్త్వమును విశ్వముతో ఆపాదన (compare and tally) చేసుకొని నాడీ (connection center) భావనతో ఉపాసన చేయుట** ఇక్కడ నాడీ వ్యవస్థగా చెప్పబడినది. తద్వారా జీవుడు తన విశ్వరూపత్వమును ధారణ చేయవచ్చును.

### 1.5 నాడీ శుద్ధి గురించి ప్రశ్న

| | |
|---|---|
| అథ హ ఏనం అథర్వాణం శాండిల్యః పప్రచ్ఛ - | అటు పిమ్మట అథర్వణుని శాండిల్యుడు ఈ విధంగా పరిప్రశ్నించెను - |
| కేన ఉపాయేన నాడయః శుద్ధాః స్యుః | ఏ ఉపాయముచేత నాడులు శుద్ధములు అగును? |
| నాడయః కతి సంఖ్యాకాః, తాసాం ఉత్పత్తి కీదృశీ | నాడులు ఎంత సంఖ్యలో ఉన్నవి? వాటి ఉత్పత్తి ఎట్టిది? |
| తాసు కతి వాయవః తిష్ఠంతి | వాటియందు ఎన్ని వాయువులు ఉన్నవి? |
| తేషాం కాని స్థానాని, తత్ కర్మాణి కాని | (ఆ వాయువుల) స్థానములు ఏవి? వాటి క్రియలు ఏమి? |
| దేహే యాని యాని విజ్ఞాతవ్యాని తత్ సర్వం మే బ్రూహి ఇతి | దేహమునందు ఏవేవి తెలుసుకోదగినవో ఆ సర్వము నాకు చెప్పుము? |

### 1.6 ప్రాణ విచారము

| | |
|---|---|
| స హ ఉవాచ అథర్వాణ - | ఆ అథర్వ మహర్షి ఇలా చెప్పెను - |
| అథ ఇదం శరీరం షట్ నవతి అంగుల ఆత్మకం భవతి | ఈ శరీరము తొంబది ఆరు (96) అంగులముల ప్రమాణము కలిగి ఉన్నది |
| శరీరాత్ ప్రాణో ద్వాదశ అంగుల అధికో భవతి | శరీరము కంటే ప్రాణము పండ్రెండు (12) అంగులములు అధికమై ఉన్నది<br><br>[అనగా శరీరము కంటే ప్రాణ శక్తి సూక్ష్మమైనది అని చెప్పుటయే ఇక్కడి ఉద్దేశ్యము. సూక్ష్మమైన ప్రాణ శక్తియే స్థూలమైన పంచభూత దేహముగా ప్రకటితమై ఉన్నది.] |
| శరీరస్థం ప్రాణం అగ్నినా సహ యోగ అభ్యాసేన సమం అన్యూనం వా యః కరోతి స యోగిపుంగవో భవతి | శరీరస్థమైన ప్రాణమును శరీరమునందున్న అగ్నితో సహా యోగాభ్యాసముచే సమము లేదా తక్కువ కాకుండా ఎవడు చేయునో, వాడు యోగిపుంగవుడు అగును.<br><br>[శరీరమునందు ప్రకటితమైన అగ్నితో ప్రాణమును సమము చేయవలెను - అనగా వాటి ఏకత్వమును భావించవలెను. ఎందువలన అనగా, ప్రాణాగ్నులే శరీరమును నిలుపుచున్నవి.] |

### 1.7 దేహ మధ్యమునందు శిఖి స్థానం

| | |
|---|---|
| దేహ మధ్యే శిఖిస్థానం త్రికోణం తప్తజాంబూనద ప్రభం మనుష్యాణాం | శిఖి (అగ్ని) స్థానము (ద్విపాదులైన) మనుష్యులకు దేహ మధ్యమున మేలిమి బంగారు త్రికోణ (triangle) రూపముగా ఉండును |
| చతుష్పదాం చతురస్రం, విహంగానాం వృత్తాకారం | శిఖి స్థానం చతుష్పాదులకు చతురస్ర (quadrilateral) ఆకారమున, విహంగములకు వృత్తాకారము (circular) రూపమున ఉండును |
| తత్ మధ్యే శుభా తన్వీ పావకీ శిఖా తిష్ఠతి | దాని మధ్యమున శుభకరమైన సున్నితమైన అగ్ని శిఖ ఉండును. |
| గుదాత్ ద్వ అంగులాత్ ఊర్ధ్వం మేఢ్రాత్ ద్వ అంగుల అదధో దేహమధ్యం మనుష్యాణాం భవతి | గుదము (మలవిసర్జన చేయు శరీరస్థానము) నుండి రెండు అంగులముల పైకి మఱియు మేఢ్రము (పురుషాంగము / స్త్రీ యోని అంగము) నుండి రెండు అంగముల క్రిందకు ఉన్న ప్రదేశము మనుష్యులకు దేహ మధ్య స్థానము అగును, |
| చతుష్పదాం హృత్ మధ్యం భవతి | చతుష్పాదులకు హృదయము దేహమధ్యస్థానము అగును, |
| విహంగానాం తుంగమధ్యం దేహమధ్యం | విహంగములకు పొట్ట మధ్యము దేహమధ్యము అగును |
| నవాంగులం చతురంగులం ఉత్సేధ ఆయతం అండాకృతి | దేహమధ్యస్థానము తొమ్మిది అంగులములు మఱియి నాలుగు అంగులములు ఎత్తు వెడల్పు కలిగి గ్రుడ్డు (elliptic) ఆకృతిలో ఉండి |
| తత్ మధ్యే నాభిః తత్ర ద్వాదశారయుతం చక్రం | దాని మధ్యమున నాభి, అక్కడ పన్నెండు చువ్వలున్న చక్రము, |
| తత్ చక్ర మధ్యే పుణ్య పాప ప్రచోదితో జీవో భ్రమతి | ఆ చక్రం మధ్యమున పుణ్య పాప ప్రచోదితుడైన జీవుడు తిరుగుచుండును |
| తంతు పంజర మధ్యస్థ లూతికా యథా భ్రమతి తథా చ అసౌ ప్రాణః చరతి | గూటిలో చిక్కుకున్న సాలె పురుగు తిరుగుచున్నట్లు అక్కడే ఈ ప్రాణము చరించును |
| దేహే అస్మిన్ జీవః ప్రాణ ఆరూఢో భవేత్ | దేహమునందు ఈ జీవుడు ప్రాణము అధిరోహించినవాడై ఉండును |

### 1.8 కుండలినీ శక్తి

| | |
|---|---|
| నాభే తిర్యక్ అధ ఊర్ధ్వం కుండలీ స్థానం | నాభికి అడ్డముగా (horizontally) క్రిందకి పైకి కుండలీ స్థానము ఉండును |
| అష్ట ప్రకృతి రూపా అష్టధా కుండలి ఆకృతా కుండలినీ శక్తిః భవతి | అష్ట ప్రకృతి రూపమై అష్ట విధములుగా కుండలి ఆకృతిలో (పాము చుట్టుకున్న విధముగా) కుండలినీ శక్తి ఉండును<br><br>[అష్ట ప్రకృతి = భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనే పంచ భూతాలు మాత్రమే గాక, మనస్సు, బుద్ధి, అహంకారం] |
| యథావత్ వాయు సంచారం జల అన్నాదీని పరితః స్కంధ పార్శ్వేషు నిరుధ్య ఏనం | యథాక్రమముగా వాయు సంచారమును, అన్నము, పానీయములు మొదలగువాటిని చుట్టూ నిరోధించి (కుండలిని శక్తి ప్రేరేపించబడినప్పుడు వెన్నెముక దిశగా) వీపు ఇరుప్రక్కలా ఊర్ధ్వముగా (in the form of an inverted triangle) |
| ముఖేన ఏవ సమావిశ్య బ్రహ్మరంధ్రం యోగకాలే అపానేన అగ్నినా చ స్ఫురతి | ముఖము ద్వారా యోగకాలమునందు అపాన వాయువుచే కుండలినీ శక్తి బ్రహ్మరంధ్రము ప్రవేశించి అగ్నిచే ప్రకాశించును, |
| హృదయాకాశే మహోజ్జ్వలా జ్ఞానరూపా భవతి | హృదయాకాశమున మహోజ్జ్వలమై **జ్ఞానరూపాన** ఉండును. [పంచకోశములు, కుండలినీ కూడా జ్ఞానమయమే!] |
| మధ్యస్థ కుండలినీం ఆశ్రిత్య ముఖ్యా నాడ్యః చతుర్దశ భవంతి | మధ్యస్థమైన కుండలిని శక్తిని ఆశ్రయించి ముఖ్యమైన నాడులు పదునాలుగు కలవు. |

### 1.9 నాడీ వ్యవస్థ

| | |
|---|---|
| ఇడా పింగళా సుషుమ్నా సరస్వతీ వారుణీ పూషా హస్తిజిహ్వా యశస్వినీ విశ్వోదరీ కుహూః శంఖినీ పయస్వినీ అలంబుసా గాంధారి ఇతి నాడ్యః చతుర్దశ భవంతి. | నాడీ వ్యవస్థలో ముఖ్యమైనవి పదునాలుగు నాడులు ఈ నామములతో ఉన్నవి -<br><br>1. ఇడా<br>2. పింగళ<br>3. సుషుమ్న<br>4. సరస్వతి<br>5. వారుణి<br>6. పూష<br>7. హస్తిజిహ్వా<br>8. యశస్విని<br>9. విశ్వోదరి |

| | |
|---|---|
| | 10. కుహూవు<br>11. శంఖిని<br>12. పయస్విని<br>13. అలంబుస<br>14. గాంధారి |
| తత్ర సుషుమ్నా విశ్వధారణీ మోక్షమార్గ ఇతి చ ఆచక్షతే | అందు **సుషుమ్నా** నాడి విశ్వధారిణీ అని, మోక్షమార్గమని శ్లాఘించబడినది<br><br>[సుషుమ్నా నాడి విశ్వమును ధరించినది, విశ్వము తానే అయి ఉన్నది] |
| గుదస్య పృష్ఠభాగే వీణాదండ ఆశ్రితాం ఊర్ధ్వపర్యంతం బ్రహ్మరంధ్రే చ విజ్ఞేయా అవ్యక్తా సూక్ష్మా వైష్ణవీ భవతి | (ఈ సుషుమ్నా నాడి) గుదము (మలవిసర్జన చేయు శరీరస్థానము) యొక్క వెనక భాగమున వెన్నెముకను ఆశ్రయించి పైన (శిరస్సు) వరకు బ్రహ్మరంధ్రమున విజ్ఞేయ (విశేషముగా తెలియబడునది) రూపమున అవ్యక్తముగా సూక్ష్మముగా వైష్ణవియై (విష్ణు స్వరూపమై) ఉన్నది |
| సుషుమ్నాయాః సవ్యభాగే ఇడా తిష్ఠతి దక్షిణభాగే పింగళా | సుషుమ్నా నాడి ఎడమ భాగమున **ఇడా** నాడి ఉండును, కుడి వైపున **పింగళా** నాడి ఉండును |
| ఇడాయాం చంద్రః చరతి పింగళాయాం రవిః | ఇడా నాడి యందు చంద్రుడు చరించును, పింగళ నాడి యందు సూర్యుడు చరించును |
| తమో రూపః చ చంద్రః రజో రూపో రవిః | తమో రూపుడు చంద్రుడు మఱియు రజో రూపుడు సూర్యుడు |
| విషభాగో రవిః అమృత భాగః చంద్రమాః | విషభాగుడు సూర్యుడు, అమృత భాగుడు చంద్రుడు |
| తావ ఏవ సర్వ కాలం ధత్తే | వారే (సూర్యచంద్రులే అనగా ఇడా పింగళ నాడులే) కాలమునకు ఆధారము |
| సుషుమ్నా కాలభోక్త్రీ భవతి | సుషుమ్నా నాడి తనయందు కాలమును రమించునది (అనగా కాలఃకాలుడు అని) |
| సుషుమ్నా పృష్ఠ పార్శ్వయోః సరస్వతీ కుహూ భవతః | సుషుమ్నా నాడి వెనక ప్రక్కలందు **సరస్వతీ**, **కుహూ** నాడులు ఉండును |
| యశస్వినీ కుహ్వోః మధ్యే వారుణీ ప్రతిష్ఠితా భవతి | యశస్విని నాడి మఱియు కుహూ నాడి మధ్యన **వారుణీ** నాడి ప్రతిష్ఠితమై ఉన్నది |
| పూషా సరస్వతీ మధ్యే పయస్వినీ భవతి | పూషా నాడి మఱియు సరస్వతీ నాడి మధ్యన **పయస్వినీ** నాడి ఉన్నది |

| | |
|---|---|
| గాంధారీ సరస్వతీ మధ్యే యశస్వినీ భవతి | గాంధారీ నాడి మఱియు సరస్వతీ నాడి మధ్యన **యశస్విని** నాడి ఉన్నది |
| కంద మధ్యే అలంబుసా భవతి | కంద (root) మధ్యమున **అలంబుసా** నాడి ఉన్నది |
| సుషుమ్నా పూర్వభాగే మేఢ్రాంతం కుహూః భవతి | సుషుమ్నా ముందు భాగమున మేఢ్రము (పురుషాంగము / స్త్రీ యోని అంగము) వరకు కుహూ నాడి ఉండును |
| కుండలిన్యా అథః చ ఊర్ధ్వం వారుణీ సర్వగామినీ భవతి | కుండలిని నాడికి క్రింద మఱియు పైన వారుణీ నాడి సర్వగామినియై ఉండును |
| యశస్వినీ సౌమ్యా చ పాదాంగుష్ఠాంతం ఇష్యతే | యశస్విని నాడి సౌమ్యమైనది మఱియు పాదము బొటన వ్రేలు వరకు వ్యాప్తమై ఉన్నది |
| పింగళా చ ఊర్ధ్వగా యామ్య నాసాంతం భవతి | పింగళ నాడి పైకి దక్షిణముగా నాసికము చివర వరకు ఉండును |
| పింగళయాః పృష్ఠతో యామ్య నేత్రాంతం పూషా భవతి | పింగళ నాడి వెనక నేత్రము చివరవరకు **పూషా** నాడి ఉండును |
| యామ్య కర్ణాంతం యశస్వినీ భవతి | కుడి చెవి వరకు **యశస్వినీ** నాడి ఉన్నది |
| జిహ్వాయా ఊర్ధ్వాంతం సరస్వతీ భవతి | నాలుక పైన వరకు **సరస్వతీ** నాడి ఉండును |
| ఆసవ్య కర్ణాంతం ఊర్ధ్వగా శంఖినీ భవతి | ఎడమ చెవి వరకు పైకి వ్యాపించుచూ **శంఖినీ** నాడి ఉండును |
| ఇడా పృష్ఠభాగాత్ సవ్య నేత్రాంతం గాంధారీ చ భవతి | ఇడా నాడి వెనక భాగాన ఎడమ కన్ను వరకు **గాంధారీ** నాడి ఉండును |
| పాయు మూలాత్ అధ ఊర్ధ్వగా అలంబుసా భవతి | పాయు (పురుషాంగము / స్త్రీయోని) మూలము క్రింద నుండి పైకి అలంబుసా నాడి ఉండును |
| ఏతాసు చతుర్దశ నాడీషు అన్యా నాడ్యః సంభవంతి | ఈ పదునాలుగు ముఖ్య నాడులయందు ఇతర నాడులు ఉండును |
| తాసు అన్యాసు తాసు అన్యా భవంతి ఇతి విజ్ఞేయాః | వాటి యందు మరికొన్ని నాడులు, ఆ నాడులయందు కూడా ఇంకా అనేక నాడులు ఉండునని తెలియబడినవి |
| యథా అశ్వత్థాది పత్రం సిరాభిః వ్యాప్తం ఏవం శరీరం నాడీభిః వ్యాప్తం | ఏ విధముగా ఐతే అశ్వత్థ (రావి చెట్టు) ఆకునందు నాళములు వ్యాపించినట్లుగా శరీరమునందు కూడా (అనగా శరీర ధర్మములు నిర్వర్తించు) అనేకానేక నాడులు (అదృశ్యముగా) వ్యాప్తమై ఉన్నవి. |

### 1.10 ప్రాణవాయువుల సంచారము

| | |
|---|---|
| ప్రాణ అపాన సమాన ఉదాన వ్యానాః నాగ కూర్మ కృకర దేవదత్త ధనంజయాః ఏతే దశవాయవః సర్వాసు నాడీషు చరంతి | అన్ని నాడులయందు సంచరించు వాయువు, నిర్వర్తించు ధర్మములను అనుసరించి ఈ పది రకముల వాయువులుగా చెప్పబడుచున్నది -<br><br>1. ప్రాణము<br>2. అపానము<br>3. సమానము<br>4. ఉదానము<br>5. వ్యానము<br>6. నాగము<br>7. కూర్మము<br>8. కృకరము<br>9. దేవదత్తము<br>10. ధనంజయము<br><br>[వాయువునకు స్థూల, సూక్ష్మ అంశలు దర్శించబడినవి. వాయువు యొక్క సూక్ష్మ అంశ అభౌతిక నాడులలో సంచరించును అని తత్త్వదర్శులుచే దర్శింపబడెను.] |
| ఆస్య నాసికా కంఠ నాభి పాదాంగుష్ఠద్వయ కుండల్యాః చ ఊర్ధ్వభాగేషు ప్రాణః సంచరతి | **ప్రాణము** - నోరు, నాసికము, కంఠము, నాభి, రెండు పాదముల బొటన వ్రేళ్ళు, కుండలిని ఊర్ధ్వ భాగమున ప్రాణ వాయువు సంచరించును |
| శ్రోత్ర అక్షి కటి గుల్ఫ ఘ్రాణ గళ స్ఫిగ్ దేశేషు వ్యానః సంచరతి | **వ్యానము** - చెవులు, కన్నులు, గుల్ఫము (పాదము మఱియు కాలు కలుపు ప్రదేశము - ankle bone), నాసికము, కంఠము, పిరుదులు ప్రదేశములందు వ్యాన వాయువు సంచరించును |
| గుద మేఢ్ర ఊరు జానూ ఉదర వృషణ కటి జంఘా నాభి గుదా అగ్నిగారేషు అపానః సంచరతి | **అపానము** - గుదము (మలవిసర్జన చేయు శరీరస్థానము), మేఢ్రము (పురుషాంగము / స్త్రీ యోని అంగము), తొడలు, మోకాళ్ళు, ఉదరము, వృషణములు, పిరుదులు, కాలి పిక్కలు, నాభి, కడుపులో పెద్ద పేగుల నుండి మేఢ్రమునకు ఉన్న ద్వారము నందు ఉన్న అగ్ని గారము నందు అపాన వాయువు సంచరించును |
| సర్వసంధిస్థ ఉదానః | **ఉదానము** - సర్వ సంధులయందు (joints) ఉదాన వాయువు |
| పాదహస్తయోః అపి సర్వగాత్రేషు | **సమానము** - పాద హస్తములందు, అన్ని అవయవములందు |

| సర్వవ్యాపీ సమానః | వ్యాపించునది సమాన వాయువు |
|---|---|
| భుక్త అన్న రసాదికం గాత్రే అగ్నినా సహ వ్యాపయన్ ద్విసప్తతి సహస్రేషు నాడీ మార్గేషు చరన్ సమాన వాయుః అగ్నినా సహ స అంగ ఉపాంగ కళేబరం వ్యాప్నోతి | భుజించిన అన్నము యొక్క రసరూపమును శరీరమునందు అగ్నితో సహ వ్యాపింపచేయుచూ, డెబ్బై రెండు వేల నాడీ మార్గములందు చరించుచూ సమాన వాయువు అగ్నితో కూడి అంగములు ఉపాంగములతో ఉన్న కళేబరమును వ్యాపింపచేయును. |
| నాగాది వాయవః పంచ త్వచ్ (త్వక్) అస్థి ఆది సంభవాః | **నాగము మొదలగు ఐదు వాయువులు** చర్మము, ఎముకలు మొదలగు వాటిని సంభవింపచేయును |
| తుందస్థం జలం అన్నం చ రసాదిషు సమీరితం | కడుపులో ఉన్న జలము, అన్నము మఱియు రసాయనములను బాగా చిలికి |
| తుంద మధ్యగతః ప్రాణః తాని పృథక్ కుర్యాత్ | కడుపు మధ్యలో ఉన్న ప్రాణ వాయువు వాటిని వేరుచేయును |
| అగ్నేః ఉపరి జలం స్థాప్య జల ఉపరి అన్నాదీని సంస్థాప్య స్వయం అపానం సంప్రాప్య తేన ఏవ సహ మారుతః ప్రయాతి | అగ్ని పైన జలమును సంస్థాపించి, జలము పైన అన్నాదులు బాగుగా సంస్థాపించి స్వయంగా అపానమును పొంది దానితోనే (అపాన) వాయువు ద్వారా ప్రయాణించుచూ |
| దేహ మధ్య గతం జ్వలనం వాయునా పాలితో వహ్నిః అపానేన శనైః దేహ మధ్యే జ్వలతి | దేహమధ్యమునకు వెళ్లి, ఆ (జఠరాగ్ని) జ్వలనము వాయువుచే పాలింపబడినదై (రక్షింపబడి నిర్దేశింపబడుచూ) అపానముచే నెమ్మదిగా దేహమధ్యమునే జ్వలించును |
| జ్వలనో జ్వాలాభిః ప్రాణేన కోష్ఠ మధ్య గతం జలం అత్యుష్ణం అకరోత్ | (ఆ) జ్వలన జ్వాలలతో ప్రాణ వాయువుచే ఉదర మధ్యగతమైన జలమును మిక్కిలి వేడిచేయును |
| జల ఉపరి సమర్పిత వ్యంజన సంయుక్తం అన్నం వహ్ని సంయుక్త వారిణా పక్వం అకరోత్ | జలము మీద సమర్పించబడిన (భుజించిన) వ్యంజన (కూరలు మొదలగు) సంయుక్తమైన అన్నము అగ్నితో కూడిన నీటిచే పక్వమగును |
| తేన స్వేద మూత్ర జల రక్త వీర్య రూప రస పురీషాదికం ప్రాణః పృథక్ కుర్యాత్ | దానిచే చమట, మూత్రము, జలము, రక్తము, వీర్యము రూపములుగా రస, ఘన వ్యర్థ పదార్థములగా ప్రాణ వాయువు వేరుచేయును |
| సమాన వాయునా సహ సర్వాసు నాడీషు రసం వ్యాపయన్ శ్వాసరూపేణ దేహే వాయుః చరతి | సమాన వాయువుతో కూడి అన్ని నాడులయందు (అరిగించిన ఆహార) రసమును (essence) వ్యాపింపచేసి శ్వాసరూపమున దేహమునందు వాయువు సంచరించును. |
| నవభిః వ్యోమ రంధ్రైః శరీరస్య వాయవః కుర్వంతి విణ్మూత్రాది విసర్జనం | శరీరము యొక్క తొమ్మిది రంధ్రముల ద్వారా వాయువులు మలము, మూత్రము మొదలగు వ్యర్థ పదార్థములు విసర్జించును |

| | |
|---|---|
| నిశ్వాస ఉచ్ఛ్వాస కాసః చ ప్రాణ కర్మ ఉచ్యతే | నిశ్వాసము (గాలి పీల్చుకొనుట), ఉచ్ఛ్వాసము (గాలిని బయటకు వదులుట) మఱియు కాసము (దగ్గుట) ప్రాణ వాయువు చేయు పనులు అని చెప్పబడును |
| విణ్మూత్రాది విసర్జనం అపాన వాయు కర్మ | మలమూత్రాదులు విసర్జించుట అపాన వాయువు చేయు పనులు |
| హాన ఉపాదాన చేష్టాది వ్యాన కర్మ | (చేతులతో, కాళ్ళతో, నోటితో) వదలుట, పట్టుకొనుట, కదలికలు మొదలగునవి వ్యాన వాయువు పనులు |
| దేహస్య ఉన్నయనాదికం ఉదాన కర్మ | దేహమును పైకి ఎత్తుట (buoyant or levitating force) మొదలగునవి ఉదాన వాయువు పని |
| శరీర పోషణాదికం సమాన కర్మ | శరీర పోషణము మొదలగునవి సమాన వాయు కర్మ |
| ఉద్గారాది నాగ కర్మ | ఉద్గారము (నోటి నుండి ఉమ్ముట) నాగ వాయువు యొక్క పని |
| నిమీలనాది కూర్మ కర్మ | కన్నులు మూసి తెఱచుకొనుట కూర్మ వాయువు యొక్క పని |
| క్షుత్ కరణం కృకర కర్మ | తుమ్ముటము కృకర వాయువు యొక్క పని |
| తంద్రీ దేవదత్త కర్మ | ఆవలించుట దేవదత్త వాయువు యొక్క పని |
| శ్లేష్మాది ధనంజయ కర్మ | (నాసికము, నోరు ద్వారా) శ్లేష్మము విసర్జించుట ధనంజయ వాయువు యొక్క పని |
| ఏవం నాడీస్థానం వాయుస్థానం తత్ కర్మ చ సమ్యక్ జ్ఞాత్వా నాడీ సంశోధనం కుర్యాత్ | ఈ విధముగా నాడీస్థానం, వాయుస్థానం వాటి కర్మలు బాగుగా తెలుసుకొని నాడీ శుద్ధి చేసుకొనవలెను. |

### 1.11 నాడీ శుద్ధి

| | |
|---|---|
| యమ నియమ యుతః పురుషః సర్వసంగ వివర్జితః | యమము నియమము చక్కగా అభ్యాసము చేయుచున్న పురుషుడు, సర్వసంగ (విషయముల పట్ల ఆసక్తులు, వాసనలు) పరిత్యాగము చేసినవాడు, |
| కృతవిద్యః సత్యధర్మరతో జితక్రోధో | (బ్రహ్మ) విద్యను అధ్యయనం చేసినవాడు, సత్యము ధర్మములందు నియుక్తుడైయుండువాడు, క్రోధమును జయించినవాడు, |
| గురుశుశ్రూషా నిరతః పితృ మాతృ విధేయః | గురువును సేవించుటలో ఉత్సాహవంతుడు, తల్లితండ్రులకు విధేయుడు, |

| | |
|---|---|
| స్వ ఆశ్రమ ఉక్త సదాచార విద్వత్ శిక్షితః | తాను ఉన్న ఆశ్రమము ఏదైతే (బ్రహ్మచర్యాశ్రమము కాని, గృహస్థాశ్రమము కాని, వానప్రస్థాశ్రమము కాని, సన్యాసాశ్రమము కాని) అక్కడ చెప్పబడిన సదాచారమునందు విద్వత్తు కలిగినవారిచే శిక్షితుడైనవాడు |
| ఫల మూల ఉదకాన్వితం తపోవనం ప్రాప్య | (జీవన విధానమునకు కావలసిన) ఫలములు, దుంపలు, నీరు సమృద్ధిగా ఉన్న తపోవనమునకు చేరి |
| రమ్యదేశే బ్రహ్మ ఘోష సమన్వితే | బ్రహ్మవిద్యకు సంబంధించిన వేద ఘోష కలిగిన రమ్యమైన ప్రదేశమునందు |
| స్వధర్మ నిరత బ్రహ్మవిత్ సమావృతే | స్వధర్మనిరతులైన బ్రహ్మజ్ఞానులుచే కూడినది |
| ఫల మూల పుష్ప వారిభిః సుసంపూర్ణే | ఫలములు, కంద మూలములు, పుష్పములు, జలములు పుష్కలముగా సుసంపూర్ణముగా ఉన్నది |
| దేవాయతనే నదీతీరే గ్రామే నగరే వా అపి | దేవాలయమున కాని, నదీతీరమున కాని, గ్రామమున కాని, లేదా నగరమునందైనా కాని |
| సుశోభన మఠం న అతి ఉచ్చనీచాయతం అల్పద్వారం | మంచి శోభితమైన మఠమును, మరీ ఎత్తుగా కాక, మరీ క్రిందగా కాక, తక్కువ ద్వారములు కలిగినది |
| గోమయాది లిప్తం సర్వరక్షా సమన్వితం కృత్వా | గోమయము మొదలైన వాటిచే అలుకబడినది, అన్ని విధములుగా (జంతువులు మొదలగు వాటినుండి) రక్షణ కలిగినది ఏర్పాటు చేసుకొని |
| తత్ర వేదాంత శ్రవణం కుర్వన్ యోగం సమ ఆరభేత్ | అక్కడ వేదాంత శ్రవణమును చేయుచూ యోగమును బాగుగా ఆరంభించవలెను. |
| ఆదౌ వినాయకం సంపూజ్య స్వ ఇష్టదేవతాం నత్వా | మొట్టమొదట వినాయకుడిని పూజించి, తన యొక్క ఇష్టదేవతలకు నమస్కరించి, |
| పూర్వోక్త ఆసనే స్థిత్వా ప్రాక్ ముఖో ఉదక్ ముఖో వా అపి మృదు ఆసనేషు జిత ఆసన గతో | పూర్వము చెప్పిన విధముగా ఆసనమునందు స్థిరముగా కూర్చొని తూర్పు దిక్కున కాని, ఉత్తర దిక్కున కాని మెత్తని ఆసనమునందు (పద్మ, గోముఖ మొదలగు) సుఖాసనము వేసుకొనవలెను. |
| విద్వాన్ సమ గ్రీవ శిరో నాసాగ్ర దృక్ భ్రూమధ్యే శశభృత్ దిక్ బింబం పశ్యన్ నేత్రాభ్యాం అమృతం పిబేత్ | విద్వాంసుడైనవాడు కంఠము, శిరస్సు సమముగా ఉంచి, నాసికము చివర దృష్టి పెట్టి, భ్రూమధ్యమున చంద్రబింబమును చూచుచూ, నేత్రములతో అమృతము త్రాగవలెను |
| ద్వాదశ మాత్రయా ఇడయా వాయుం ఆపూర్య ఉదరే స్థితం జ్వాలావలీయుతం | పన్నెండు మాత్రల కాలముపాటు ఇడా నాడి యందు వాయువును పూరించి, ఉదరములో ఉన్న జ్వాలలతో |

| | |
|---|---|
| రేఫబిందుయుక్తం అగ్నిమండలయుతం ధ్యాయేత్ | కూడియున్న రేఫ (ర-కార) బిందుయుక్తం (అనగా, రం శబ్దముతో) అగ్నిమండలమును ధ్యానించవలెను |
| రేచయేత్ పింగళయా | పింగళచే రేచనము చేయవలెను (ఇంతకు ముందు పూరించిన వాయువును విడువవలెను)<br><br>[ఎడమ నాసిక రంధ్రము నుండి గాలి పీల్చి, కొంచెము సేపు ఆ వాయువును స్థంభింపచేసి, కుడి నాసిక రంధ్రము ద్వారా విడువవలెను] |
| పునః పింగళయా ఆపూర్య కుంభిత్వా రేచయేత్ ఇడయా | మరొకసారి పింగళచే వాయువు పూరించి కుంభనము చేసి, ఇడచే రేచనము (నెమ్మదిగా వదులుట) చేయవలెను<br><br>[కుడి నాసిక రంధ్రము నుండి గాలి పీల్చి, కొంచెము సేపు ఆ వాయువును స్థంభింపచేసి, ఎడమ నాసిక రంధ్రము ద్వారా విడువవలెను] |
| త్రి చతుః త్రి చతుః సప్త త్రి చతుః మాస పర్యంతం త్రిసంధిషు తత్ అంతరాళేషు చ షట్ కృత్వ ఏవం ఆచరేత్ నాడీ శుద్ధిః భవతి | 3, 4, 3, 4, 7, 3, 4 మాసముల పర్యంతము త్రిసంధ్యలందు మఱియు వాటి మధ్యలో, అనగా దినమునకు ఆరు సార్లు, చెప్పిన విధముగా (బ్రాహ్మీ భావనా సహితముగా పూరక కుంభక రేచనములు) ఆచరించినచో నాడీ శుద్ధి జరుగును |
| తతః శరీర లఘుత్వ దీప్తి వహ్ని వృద్ధి నాద అభివ్యక్తిః భవతి | అప్పుడు శరీరము తేలికయై ప్రకాశించుచూ (జఠర) అగ్ని వృద్ధి, నాదము (base tone) అభివ్యక్తమగును. |

# ప్రాణాయామము

**1.12 ప్రాణాయామము అనగా**

| | |
|---|---|
| ప్రాణ అపాన సమాన యోగః ప్రాణాయామో భవతి | ప్రాణ అపాన సమాన వాయువుల కలయికయే ప్రాణాయామము అగును. |
| రేచక పూరక కుంభక భేదేన స త్రివిధిః | రేచకము, పూరకము, కుంభకము భేదముచే అది (ప్రాణాయామము) మూడు విధములు. |
| తే వర్ణ ఆత్మకాః, తస్మాత్ ప్రణవ ఏవ ప్రాణాయామః | అవి వర్ణమయములు, కావున ప్రణవమే (అ+ఉ+మ = ఓం) ప్రాణాయామము |

### 1.13 గాయత్రీ, సావిత్రీ, సరస్వతీ దర్శనము

| | |
|---|---|
| పద్మాది ఆసన స్థ పుమాన్ నాస అగ్రే శశభృత్ బింబ జ్యోత్స్నా జాల వితాన ఇత | పద్మ ఆసనమునందు స్థితుడైన పురుషుడు నాసికము చివర దృష్టి పెట్టి చంద్రబింబం చూస్తూ చంద్రకాంతిని పూర్తిగా ఆస్వాదిస్తుండగా |
| అకారమూర్తే రక్తాంగీ హంసవాహినీ దండహస్తా బాలా గాయత్రీ భవతి | అకారమూర్తి, ఎఱుపు రంగులో ఉండునది, హంసవాహిని, దండము హస్తమునందు ధరించినది, చిన్న పిల్ల రూపములో కనపడునది గాయత్రి అగును |
| ఉకారమూర్తిః శ్వేతాంగీ తార్క్ష్యవాహినీ యువతీ చక్రహస్తా సావిత్రీ భవతి | ఉకారమూర్తి, తెలుపు రంగులో ఉండునది, గరుడవాహిని, చక్రము ధరించి, యువతి రూపములో కనపడునది సావిత్రి అగును |
| మకారమూర్తిః కృష్ణాంగీ వృషభవాహినీ వృద్ధా త్రిశూలధారిణీ సరస్వతీ భవతి | మకారమూర్తి, నలుపు రంగులో ఉండునది, వృషభవాహిని, త్రిశూలధారిణి, వృద్ధురాలి రూపములో కనపడునది సరస్వతి అగును |

### 1.14 అకార, ఉకార, మకార ధ్యానములు

| | |
|---|---|
| అకారాది త్రయ అణాం కారణం ఏకాక్షరం పరంజ్యోతిః ప్రణవం భవతి ఇతి ధ్యాయేత్ | అకారము మొదలగు మూడు లోకములకు కారణం ఏకాక్షరము, ప్రణవము పరంజ్యోతి అని భావించి ధ్యానించవలెను<br><br>[అకార, ఉకార, మకారములు అనునవి త్రిపుటి. అవి భూః-భువః-సువః అను మూడు లోకములు, జాగృత్-స్వప్న-సుషుప్తి అను మూడు పురములు లేదా స్థితులు, సృష్టి-స్థితి-లయములు, ద్రష్ట-దృష్టి-దృశ్యము మొదలగునవి. ఆ త్రిపుటీ సంయోగము ఓంకారము. అది పరమాత్మకు సంజ్ఞ.] |
| ఇడయా బాహ్యాత్ వాయుం ఆపూర్య షోడశ మాత్రాభిః అకారం చింతయన్ | ఇడా నాడిచే బాహ్యము నుండి వాయువు పూరించి పదహారు మాత్రల కాలము పాటు అకారమును చింతించవలెను<br><br>[మాత్ర = హ్రస్వోచ్చారణ కాలము] |
| పూరిత వాయుం చతుఃషష్టి మాత్రాభిః కుంభయిత్వా ఉకారం ధ్యాయన్ | పూరించిన వాయువు అరువది నాలుగు (64) మాత్రల కాలము పాటు కుంభనము చేయుచూ ఉకారము ధ్యానించవలెను |
| పూరిత పింగళయా ద్వాత్రింశత్ మాత్రయా మకార మూర్తి ధ్యానేన | అలాగే పింగళ నాడిచే వాయువు పూరించి ముప్పది రెండు (32) మాత్రలచే మకారమూర్తిని ధ్యానించవలెను |
| ఏవం క్రమేణ పునః పునః కుర్యాత్ | ఈ విధముగా క్రమముగా మళ్ళీ మళ్ళీ చేయవలెను. |

### 1.15 ప్రాణాయామము చేయు విధానములు

| | |
|---|---|
| అథ ఆసన దృఢో యోగీ వశీ | పిమ్మట ఆసనమునందు దృఢముగా ఉన్నవాడు, తనను తాను వశపఱచుకున్న యోగి |
| మిత హిత అశనః | మితమైన, హితమైన ఆహారము మాత్రమే భుజించుచున్నవాడై |
| సుషుమ్నా నాడీస్థ మల శోషార్థం | సుషుమ్నా నాడి యందు మలము తొలగించుకొనుటకు |
| యోగీ బద్ధ పద్మాసనో వాయుం చంద్రేణ అపూర్య యథాశక్తి కుంభయిత్వా సూర్యేణ రేచయిత్వా | యోగి పద్మాసన బద్ధుడై చంద్రునిచే (ఇడా నాడిచే, ఎడమ నాసికముచే) వాయువును పూరించి యథాశక్తి కుంభనము చేసి, సూర్యునిచే (పింగళ నాడిచే, కుడి నాసికముచే) రేచనము చేసి |
| పునః సూర్యేణ ఆపూర్య కుంభయిత్వా చంద్రేణ విరేచ్య | మరలా సూర్యునిచే (పింగళ నాడిచే, కుడి నాసికముచే) వాయువును పూరించి చంద్రునిచే (ఇడా నాడిచే, ఎడమ నాసికముచే) వదిలిపెట్టి |
| యయా త్యజేత్ యయా సంపూర్య ధారయేత్ | దేనిని విడుచునో దానిచే పూరించి (ఒక నాసికముతో వాయువును పూరించి మళ్ళీ అదే నాసిక రంధ్రముతో విడుస్తూ) ధారణ చేయవలెను. |
| తత్ ఏతే శ్లోకా భవంతి | ఈ విషయమై శ్లోకములు కలవు. |
| ప్రాణం ప్రాక్ ఇడయా పిబేత్ | ముందుగా ప్రాణ వాయువును ఇడా నాడిచే (ఎడమ నాసికము ద్వారా) పీల్చవలెను |
| నియమితం భూయో అన్యయా రేచయేత్ | నియమితమైన ఆ వాయువును మరలా మరొక (పింగళ) నాడిచే (కుడి నాసికము ద్వారా) రేచనము (నెమ్మదిగా వదులుట) చేయవలెను |
| పీత్వా పింగళయా సమీరణం అథో బద్ధ్వా త్యజేత్ వామయా | తరువాత అదే విధముగా పింగళ నాడితో (కుడి నాసికము ద్వారా) పీల్చిన వాయువును బంధించి ఎడమ నాడిచే (ఎడమ నాసికము ద్వారా) వదలవలెను |

### 1.16 అభ్యాసముచే నాడీ గణ శుద్ధి

| | |
|---|---|
| సూర్యాచంద్రమసోః అనేన విధినా అభ్యాసం సదా తన్వతాం | సూర్య చంద్ర స్థానములైన పింగళ (కుడి) మఱియు ఇడా (ఎడమ) నాడులచే సదా అభ్యాసవశులకు |
| శుద్ధా నాడిగణా భవంతి యమినాం మాసత్రయాత్ ఊర్ధ్వతః | మూడు మాసములు పైగా నియమబద్ధులైనవారికి నాడీగణము శుద్ధము అగును |
| ప్రాతః మధ్యందినే సాయం అర్ధరాత్రేతు | ప్రొద్దున, మధ్యాహ్నమున, సాయంకాలమున, అర్ధరాత్రుల |

| | |
|---|---|
| కుంభకాన్ శనైః అశీతి పర్యంతం చతుఃవారం సమ్ అభ్యసేత్ | యందు కుంభకములను నెమ్మదిగా ఎనభై (80) వరకు నాలుగు పూటలు చక్కగా అభ్యాసము చేయవలెను |
| కనీయసి స్వేదః, కంపో భవతి మధ్యమే | సాధన చేస్తూ పోగా కొంత కాలము నుండి చెమట పట్టును, తరవాత కాలములో మధ్యలో వణుకు పుట్టును |
| ఉత్తిష్ఠతు ఉత్తమే ప్రాణరోధే పద్మాసనం మహత్ | ప్రాణనిరోధము (దీర్ఘ కాల అభ్యాసముచే) ఉత్తమము కాగా పద్మాసనము పైకి లేచును. |
| జలేన శ్రమజాతేన గాత్ర మర్దనం ఆచరేత్ | శ్రమపడుటచేత శరీరమును జలముతో మర్దనం చేయవలెను |
| దృఢతా లఘుతా చ అపి తస్య గాత్రస్య జాయతే | దృఢత్వము (rigidness) మఱియు లఘుత్వము (lightness or agility) ఆ దేహమునకు ఏర్పడును |

**1.17 ఆహార నియమము**

| | |
|---|---|
| అభ్యాసకాలే ప్రథమం శస్తం క్షీర ఆజ్య భోజనం | అభ్యాసకాలములో మొదట్లో పాలు, నేయ్యి ఆహారముగా తీసుకొనుట ప్రశస్తము |
| తతః అభ్యాసే స్థిరీభూతే న తావత్ నియమగ్రహః | తరువాత అభ్యాసము స్థిరమైనచో ఆహారమునందు గట్టి నియమము అవసరము లేదు |
| యథా సింహో గజో వ్యాఘ్రో భవేత్ వశ్యః శనైః శనైః | ఏ విధముగా ఐతే ఒక సింహము, ఒక ఏనుగు, ఒక పులి నెమ్మది నెమ్మదిగా వశ్యమగునో |
| తథా ఏవ సేవితో వాయుః అన్యథా హంతి సాధకం | అదే విధముగా నియంత్రించబడిన వాయువు వశమగును, లేనిచో సాధకుని సంహరించును (బాధించును) |
| యుక్తం యుక్తం త్యజేత్ వాయుం యుక్తం యుక్తం చ పూరయేత్ | వాయువును యుక్తియుక్తముగా వదలవలెను మఱియు యుక్తియుక్తముగా పూరించవలెను |
| యుక్తం యుక్తేన బధ్నీయాత్ ఏవం సిద్ధిం అవాప్నుయాత్ | యుక్తియుక్తముగా బంధించవలెను, అప్పుడు సిద్ధిని పొందగలడు |
| యథా ఇష్ట ధారణాత్ వాయోః అనలస్య ప్రదీపనం | ఈ విధముగా అగ్ని యొక్క దీపము వెలిగించినట్లు (జాగ్రత్తగా శ్రద్ధతో) మక్కువతో వాయువును ధారణ చేసినచో |
| నాద అభివ్యక్తిః ఆరోగ్యం జాయతే నాడి శోధనాత్ | స్వర గాంభీర్యత వృద్ధి చెందును మఱియు ఆరోగ్యము ఈ నాడీ శోధన చేత కలుగును. |

### 1.18 ప్రాణాయామ బంధములు, కపాల శోధనము

| | |
|---|---|
| విధివత్ ప్రాణసంయమైః నాడీచక్రే విశోధితే | యథావిధిగా ప్రాణసంయమములచే నాడీచక్రము చక్కగా శుద్ధి చేయబడగా |
| సుషుమ్నా వదనం భిత్వా సుఖాత్ విశతి మారుతః | సుషుమ్నా నాడి యొక్క వదనము ఛేదించుకొని సుఖముగా వాయువు ప్రవేశించి స్థితి పొందును |
| మారుతే మధ్య సంచారే మనః స్థైర్యం ప్రజాయతే | వాయువు సుషుమ్నా నాడి మధ్య సంచారము చేయుచుండగా మనస్సునకు స్థైర్యం కలుగును |
| యో మనః సుస్థిరోభావః స ఏవ అవస్థా మనోన్మనీ | ఎప్పుడు మనస్సు సుస్థిరభావము చెందినదో అదే మనోన్మనీ (మనో మూలము యందు మనస్సు లయము చెందు) స్థితి |
| పూరక అంతే తు కర్తవ్యో బంధో జాలంధర అభిధః | పూరకము (గాలి పీల్చుకొనుట) చివరన స్థిరముగా జలంధర నామక బంధము చేయవలెను, |
| కుంభక అంతే రేచక ఆదౌ కర్తవ్యః తు ఉడ్డియానకః | కుంభకము (పీల్చిన గాలిని పట్టి ఉంచిన స్థితి) చివర మఱియు రేచకము (గాలిని నెమ్మదిగా వదులుట) ప్రారంభమున ఉడ్డీయాన బంధము చేయవలెను |
| అధస్తాత్ కుంచనేన అశు కంఠ సంకోచనే కృతే మధ్యే పశ్చిమతానేన స్యాత్ ప్రాణో బ్రహ్మనాడిగః | వాయువును క్రిందకు కుంచించగా కంఠము సంకోచింప (act of contracting the throat) చేయగా (కంఠ) మధ్యమున వాయువు చీల్చబడగా పశ్చిమతాన కూర్చున్న ఆసనములోనే ప్రాణ వాయువు బ్రహ్మనాడి చేరును |
| అపానం ఊర్ధ్వం ఉత్థాప్య ప్రాణం కంఠాత్ అధో నయన్ | అపాన వాయువును పైకి లేపి, ప్రాణ వాయువును కంఠము క్రిందకు పంపగా |
| యోగీ జరా వినిర్ముక్తః షోడశో వయసా భవేత్ | యోగి ముసలితనము నుండి విముక్తుడై పదహారు సంవత్సరముల వయస్సున్నవాడి వలె అగును |
| సుఖ ఆసనస్థో దక్షిణ నాడ్యా బహిఃస్థం పవనం సమ్ ఆకృష్య | సుఖమైన ఆసనమునందు స్థితికలిగినవాడై దక్షిణ నాడిచే బయటనున్న గాలిని చక్కగా ఆకర్షించి |
| ఆకేశం ఆనఖాగ్రం కుంభయిత్వా సవ్యనాడ్యా రేచయేత్ | తల కేశముల నుండి కాలి గోళ్ళ వరకు కుంభనము (గాలిని స్థంభింపచేయుట) చేసి ఎడమ నాడిచే రేచనము చేయవలెను |
| తేన కపాల శోధనం వాత నాడీ గత సర్వరోగ వినాశనం భవతి | దానిచే కపాల శోధనము, నాడులలోని వాతము సర్వరోగములు నాశనము అగును |

### 1.19 ఆరోగ్య లాభం

| | |
|---|---|
| హృదయ ఆది కంఠ పర్యంతం సస్వనం నాసాభ్యాం శనైః పవనం ఆకృష్య | హృదయము నుండి కంఠము వఱకు ధ్వనితో కూడినట్లు, నాసికముతో నెమ్మదిగా గాలిని పీల్చి |
| యథాశక్తి కుంభయిత్వా ఇడయా విరేచ్య గచ్ఛన్ తిష్ఠత్ కుర్యాత్ | యథాశక్తి కుంభనము చేసి, ఇడా నాడిచే చక్కగా రేచనమును నిలబడి, నడుచుచూ చేయవలెను |
| ఏన శ్లేష్మ హరం జఠరాగ్ని వివర్ధనం భవతి | దానిచే శ్లేష్మము హరించును, జఠరాగ్ని వృద్ధిచెందును. |
| వక్త్రేణ సీత్కార పూర్వకం వాయుం గృహీత్వా యథాశక్తి కుంభయిత్వా నాసాభ్యాం రేచయేత్ | నోటితో సీత్కారముగా (చలితో పెదవలు వణుకుచున్నట్లుగా) వాయువును పీల్చి యథాశక్తి కుంభకము చేసి, నాసికముతో రేచనము చేయవలెను |
| తేన క్షుత్ తృష్ణ ఆలస్య నిద్రా న జాయంతే | దానిచే ఆకలిదప్పికలు, బద్ధకము, మత్తు కలుగవు. |
| జిహ్వయా వాయుం గృహీత్వా యథాశక్తి కుంభయిత్వా నాసాభ్యాం రేచయత్ | నాలుకచే వాయువును గ్రహించి యథాశక్తి కుంభకము చేసి, నాసికముతో రేచనము చేసినచో |
| తేన గుల్మ ప్లీహ జ్వర పిత్త క్షుధ ఆదీని నశ్యంతి | దాని వలన గుల్మము (పొత్తి కడుపు లోపలనున్న ఒక శరీర భాగము), ప్లీహము (హృదయము ఎడమ ప్రక్కనున్న ఒక భాగము) యందు సమస్యలు మఱియు జ్వరము, పైత్యము, ఆకలి మొదలగునవి నశించును |

### 1.20 కుంభకములు

| | |
|---|---|
| అథ కుంభకః, స ద్వివిధః, సహితః కేవలః చ ఇతి | ఇక కుంభకము (పీల్చిన గాలిని పట్టి ఉంచిన స్థితి). అది రెండు విధములు - సహితము, కేవలము అని. |
| రేచక పూరక యుక్తః సహితః, తత్ వివర్జితః కేవలః. | రేచక, పూరక యుక్తము "సహితము"; అది లేనిది "కేవలము". |
| కేవల సిద్ధి పర్యంతం సహితం అభ్యసేత్, | కేవల కుంభకము సిద్ధించువరకు సహిత కుంభకము అభ్యాసము చేయవలెను |
| కేవల కుంభకే సిద్ధే త్రిషు లోకేషు న తస్య దుర్లభం భవతి | కేవల కుంభకము సిద్ధించినవానికి మూడు లోకముల యందు దుర్లభము అనునది ఉండదు |
| కేవల కుంభకాత్ కుండలినీ బోధో జాయతే | కేవల కుంభకముచేత కుండలినీ బోధ కలుగును (ప్రచోదింపబడును). |

### 1.21 ఖేచరీ / వైష్ణవీ ముద్ర

| | |
|---|---|
| తతః కృశవపుః, ప్రసన్న వదనో, నిర్మల లోచనో, అభివ్యక్త నాదో, నిర్ముక్త రోగజాలో, జితబిందుః, పటు అగ్నిః భవతి | అంతట చిక్కిన శరీరము కలవాడు, ప్రసన్న వదనము కలవాడు, నిర్మలమైన కన్నులు కలవాడు, గంభీరమైన కంఠస్వరము కలవాడు రోగజాలము నుండి విముక్తుడు, బిందువును జయించినవాడు, అగ్ని పటుత్వము కలవాడు (శరీర ఛాయ వృద్ధి పొందినవాడు) అగును |
| అంతఃలక్ష్యం బహిఃదృష్టిః, నిమేష ఉన్మేష వర్జితా, ఏషా సా వైష్ణవీ ముద్రా | అంతర లక్ష్యము, బాహ్యదృష్టి, నిమేషము (కనురెప్పలు మూసికొనుట), ఉన్మేషము (కనురెప్పలు తెఱచి ఉండుట) అనునవి చక్కగా వదిలివేయుట - దానిని వైష్ణవీ ముద్ర అందురు |
| సర్వతంత్రేషు గోపితా అంతర్లక్ష్య విలీన చిత్త పవనో యోగీ | సర్వ తంత్రముల యందు గోప్యమైనది, అంతర లక్ష్యమున విలీనమైన చిత్తము, పవనము కలిగిన యోగి |
| సదా వర్తతే దృష్ట్యా నిశ్చల తారయా బహిః అధః పశ్యత్ న పశ్యన్ అపి | కదలని కనుపాపలతో బాహ్యమున క్రిందకు చూచుచున్ననూ చూడనివాడిగా నిరంతరము ఉండును |
| ముద్రే అయం ఖలు ఖేచరీ భవతి | ఇదే ఖేచరీ ముద్ర అనబడును |
| సా లక్ష్యే ఏకతాన శివా, శూన్య అశూన్య వివర్జితం స్ఫురతి సా తత్త్వం పదం వైష్ణవీ | అది లక్ష్యమందు ఏకాగ్రత, శుభము కలిగిన ముద్ర. అది శూన్యము శూన్యరహితము కూడా కానిది, అదే తత్త్వ పదము, అదే వైష్ణవి. |

### 1.22 యోగ నిద్ర

| | |
|---|---|
| అర్ధ ఉన్మీలిత లోచనం స్థిరమానా నాసాగ్రత్ తత్ ఈక్షణః | సగం మూసిన కన్నులతో స్థిరమైన మనస్సు కలిగి, నాసికాగ్రమునందు దృష్టి కలిగి, |
| చంద్ర అర్క అవ అపి లీనతాం ఉపనయన్ నిష్పంద భావ | చంద్ర సూర్యులను ప్రసన్నముగా తన దృష్టిలో అంతర్లీనము చేసి, నిశ్చల భావముతో ఉండి, |
| ఉత్తరం జ్యోతీ రూపం అశేష బాహ్యరహితం దేదీప్యమానం పరం తత్త్వం | అతీతమైన జ్యోతిరూపము (జ్ఞాన రూపము), అశేషము, బాహ్యరహితము, దేదీప్యమానము, పరతత్త్వము, |
| తత్ పరం అస్తి వస్తువిషయం, శాండిల్య! విద్ధి ఇహ తత్ | సర్వ వస్తువిషయములకు పరమైన వస్తువు అది ఉన్నది అని, ఓ శాండిల్యా! దానిని ఇక్కడే తెలుసుకొనుము. |
| తారం జ్యోతిషి సంయోజ్య కించిత్ ఉన్నమయన్ భ్రువౌ | కనుపాపను జ్యోతిస్సు యందు సంయోజనము చేసి, కనుబొమ్మలను కొంచెము పైకెత్తి ఉంచగా |
| పూర్వ అభ్యాసస్య మార్గః అయం | ఇంతకు పూర్వము చేసిన అభ్యాసము ద్వారా మనో లీనముకు |

| | |
|---|---|
| ఉన్మనీకారకః క్షణాత్ | ఇది మార్గము అగును |
| తస్మాత్ ఖేచరీ ముద్రాం అభ్యసేత్ తత ఉన్మనీ భవతి | అందుచేతనే ఖేచరీ ముద్రను అభ్యాసము చేసినచో మనో లీన స్థితి కలుగును |
| తతో యోగనిద్రా భవతి | అదే యోగ నిద్ర (తురీయ తురీయాతీత స్థితి ప్రత్యక్షానుభవము) కలుగచేయును. |
| లబ్ధ యోగనిద్రస్య యోగినః కాలో నాస్తి | యోగ నిద్ర లభించిన యోగికి కాలము లేదు. |

**1.23 చిత్తనాశనము, మనోలయమునకు ఉపాసనలు**

| | |
|---|---|
| శక్తి మధ్యే మనః కృత్వా శక్తిం మానస మధ్యగాం | శక్తి మధ్యమున మనస్సు చేసి, శక్తిని మానస మధ్యముగా చేసి (అనగా ప్రాణశక్తిని మనస్సును ఒక్కటిగా భావించి) |
| మనసా మన ఆలోక్య, శాండిల్య! త్వం సుఖీ భవ. | మనస్సుతో మనస్సును ఆలోకించి, శాండిల్యా! నీవు (ఆత్మ)సుఖమును పొందెదవు గాక! |
| ఖ మధ్యే కురు చ ఆత్మానం, ఆత్మ మధ్యే చ ఖం కురు | ఆకాశ మధ్యమును మనస్సు చేసి, మనస్సు మధ్యమును ఆకాశము చేసి (అనగా స్థూలాకాశమే చిత్తాకాశముగా మఱియు చిత్తాకాశమే స్థూలాకాశముగా భావించి) |
| సర్వం చ ఖమయం కృత్వా న కించిత్ అపి చింతయ | సర్వమును (చిత్) ఆకాశముగా భావించి, మరి ఇంకేమియూ చింతింపవలదు |
| బాహ్యా చింతా న కర్తవ్యా తథా ఏవ అంతర చింతికా | బాహ్య విషయ చింతనలు కాని, అంతర విషయ చింతనలు కాని చేయవద్దు |
| సర్వ చింతాం పరిత్యజ్య చిత్ మాత్ర పరమో భవ | సర్వ చింతలు పరిత్యజించి, చిత్ (ఎఱుక / Consciousness or Awareness) మాత్రమే పరమం (the Ultimate) అని ఉండుము |
| కర్పూరం అనలే యత్ వత్ సైంధవం సలిలే యథా తథా చ లీయ మానం చ మనః తత్త్వే విలీయతే | ఏ విధముగా ఐతే అగ్నిలో కర్పూరము లీనమగునో, నీటిలో ఉప్పు లయమగునో అదే విధముగా తత్త్వమునందు మనస్సు విలీనమగును |
| జ్ఞేయం సర్వం ప్రతీతం చ తత్ జ్ఞానం మన ఉచ్యతే | జ్ఞేయము (తెలియబడునది) సర్వము ప్రతీకగా (a single reference) చేసి జ్ఞానములో లయము చేయగా (అనగా జ్ఞేయము జ్ఞానము ఒకటిగా చేసిన) అదే మనస్సు అనబడును |
| జ్ఞానం జ్ఞేయం సమం నష్టం న అన్యః పంథా ద్వితీయకః | జ్ఞానము మఱియు జ్ఞేయము సమము చేసి నశింపచేయగా (అప్పుడు కేవలము శుద్ధ తెలివి మాత్రమే మిగులును), అది తప్ప మఱియొక మార్గము లేదు |

| | |
|---|---|
| జ్ఞేయ వస్తు పరిత్యాగాత్ విలయం యాతి మానసం | జ్ఞేయ (తెలియబడు) వస్తువును పరిత్యజించగా మనస్సు (శుద్ధ తెలివి యందు) విలయము చెందును<br><br>[తెలియబడు దృశ్య వ్యవహారమే సత్యముగా భావించునంత వఱకు అందులో భేద దృష్టి కల్పించుకొని ఈ బుద్ధి అహంకార ప్రేరితమైన కామ క్రోధ లోభ మద మోహ మాత్సర్యములలో చిక్కుకొనిపోవును. తెలియబడునదంతా (జ్ఞేయము) తెలివిలో (జ్ఞానములో) సమం చేయగా అన్ని భేదములు నశించి మననము సన్నగిల్లి చివరకు శుద్ధ తెలివి (ఎఱుక) యందు విలీనమగును] |
| మానసే విలయం యాతే కైవల్యం అవశిష్యతే | మనస్సు (మననము) విలయము కాగా కైవల్యము (కేవల బ్రహ్మానుభవము) శేషించును |
| ద్వౌ క్రమౌ చిత్తనాశస్య యోగో జ్ఞానం, మునీశ్వర! | ఓ శాండిల్య మునీశ్వరా! చిత్త నాశనమునకు రెండే పద్ధతులు - 1) యోగము 2) జ్ఞానము (సాంఖ్యము) |
| యోగః తత్ వృత్తి నిరోధో హి జ్ఞానం సమ్యక్ అవేక్షణం | యోగము అనగా చిత్తవృత్తి (విషయాసక్తి) నిరోధకము, జ్ఞానము అనగా (వివేక విచారణములచే) సమ దర్శనము చేయుట<br><br>[జ్ఞాన విచారణ మఱియు యోగ సాధన రెండూ అభ్యాసము చేయుచుండవలెను] |
| తస్మిన్ నిరోధితే నూనం ఉపశాంతం మనో భవేత్ | (యోగ అభ్యాసముచే) దానిని (విషయాసక్తి) నిరోధించగా మనస్సు సన్నగిల్లి (తాపము) శాంతించును |
| మనః స్పంద ఉపశాంతాః అయం సంసారః ప్రవిలీయతే | మనస్సు యొక్క స్పందనము శాంతించగా ఈ సంసారము బాగుగా (శుద్ధ తెలివి యందు) లీనమగును |

**1.24 అభ్యాస వైరాగ్యములు**

| | |
|---|---|
| సూర్య ఆలోక పరిస్పంద శాంతా వ్యవహృతీః యథా | సూర్యకాంతి పోగానే (రాత్రి కాగానే) వ్యవహారములు శాంతించినట్లుగా |
| శాస్త్ర సజ్జన సంపర్క వైరాగ్య అభ్యాస యోగతః | శాస్త్ర అధ్యయనం, సజ్జన సాంగత్యం, వైరాగ్య అభ్యాసములు చక్కగా సమన్వించుకొనగా |
| అనాస్థాయాం కృతాస్థాయాం పూర్వం సంసార వృత్తిషు | పూర్వపు సంసార వృత్తులయందు క్రమేపి ఆసక్తి తగ్గి |
| యథ అభివాంఛిత ధ్యానాత్ చిరం ఏకతయ ఉదితాత్ | కోరుకున్న విధముగా ధ్యానముచేత చిరకాలము ఏకాగ్రత కలిగి |

| | |
|---|---|
| ఏకతత్త్వ దృఢ అభ్యాసాత్ ప్రాణస్పందో నిరుధ్యతే | ఏకతత్త్వమందు దృఢమైన అభ్యాసము వలన ప్రాణ స్పందన నిరోధించబడును |

**1.25 ప్రాణ స్పందన నిరోధము**

| | |
|---|---|
| పూరకాది అనిల యామాత్ దృఢ అభ్యాసాత్ అఖేదజాత్ | పూరకము మొదలైన (పూరకము, కుంభకము, రేచకము) ప్రాణాయామముచే వాయు నియంత్రణల వలన దృఢ అభ్యాసముతో అలజడి పోయి సుఖము కలుగును |
| ఏకాంత ధ్యానయోగాత్ చ మనః స్పందో నిరుధ్యతే | మఱియు ఏకాంత ధ్యానము చేత మనస్సు యొక్క స్పందన నిరోధించబడును |
| ఓంకార ఉచ్చారణ ప్రాంత శబ్ద తత్త్వ అనుభావనాత్ | ఓంకార ఉచ్చారణతో శబ్దముపై ధ్యాస ఉంచి, తత్త్వసారము భావించుచూ |
| సుషుప్తే సంవిదా జ్ఞాతే ప్రాణస్పందో నిరుధ్యతే | సుషుప్తి స్థితిని ఎఱుకచే తెలుసుకొనుచూ (అనగా నిద్రావస్థ కాకుండా మనోలయము చెందగా) ప్రాణ స్పందము నిరోధింపబడును |
| తాలు మూల గతాం యత్నాత్ జిహ్వయా ఆక్రమ్య ఘంటికాం | తాలు (నాసికము మఱియు పెదవుల మధ్యస్థానము) మూలము నందు ప్రయత్నముతో నాలుకచే ఆక్రమించి |
| ఊర్ధ్వ రంధ్రం గతే ప్రాణే ప్రాణస్పందో నిరుధ్యతే | పైన (నాలుక మఱియు పెదవుల మధ్యన ఏర్పడిన) రంధ్రమునందు ప్రాణ వాయువు చలించుచుండగా ప్రాణ స్పందము నిరోధించబడును |
| ప్రాణే గలిత సంవిత్తౌ తాలు ఊర్ధ్వ ద్వాదశాంతగే అభ్యాసాత్ ఊర్ధ్వ రంధ్రేణ ప్రాణ స్పందో నిరుధ్యతే | ప్రాణమునందు సంవిత్తులు (congnitions) లయించగా, తాలు (నాసికము మఱియు పెదవుల మధ్యస్థానము) పైన చివరి పన్నెండవ స్థానమున అభ్యాసము చేత ఊర్ధ్వరంధ్రమున (అనగా బ్రహ్మ రంధ్రమున) ప్రాణ స్పందము నిరోధించబడును |
| ద్వాదశ అంగుల పర్యంతే నాసాగ్రే విమల అంబరే సంవిత్ దృశి ప్రశామి అంత్యాం ప్రాణ స్పందో నిరుధ్యతే | నాసికము చివర పన్నెండు అంగులములు దాటి ఉన్న విమలమైన ఆకాశము (space) యందు (దృష్టి పెట్టగా) జ్ఞాన దృష్టి ప్రశాంతము కాగా ప్రాణ స్పందన నిరోధించబడును |
| భ్రూమధ్యే తారకాలోక శాంతావంతం ఉపాగతే సంకల్పే మానసే బద్ధే ప్రాణ స్పందో నిరుధ్యతే | భ్రూమధ్యమునందు తారకాలోకము శాంతించగా (అంతరదృష్టి కుదిరి ఉండగా) సంకల్పములు మనస్సునందే బద్ధముకాగా ప్రాణ స్పందన నిరోధించబడును |
| ఓం ఇతి ఏవ యత్ ఉద్భూతం, జ్ఞానం జ్ఞేయ ఆత్మకం, శివం, అసంస్పృష్ట వికల్ప అంశం ప్రాణ స్పందో నిరుధ్యతే | ఓంకారము (అ+ఉ+మకారములు అనగా మూడు లోకములు) ఎక్కడ ఉద్భవించుచున్నదో, ఎక్కడ జ్ఞేయము (తెలియబడునది) |

| | |
|---|---|
| | జ్ఞానమే అయిఉన్నదో, ఏది శివమో, ఏ వికల్పములు స్పృశించని అంశమున ప్రాణ స్పందనము నిరోధించబడును |
| చిరకాలం హృదే ఏకాంత వ్యోమ సంవేదనాత్ మునే అవాసన మనో ధ్యానాత్ ప్రాణ స్పందో నిరుధ్యతే | చిరకాలము హృదయమునందు ఏకాంత ఆకాశ సంవేదనచేత (అంతర్ముఖము చేసుకునే ప్రయత్నముచేత), మౌనము అభ్యాసము చేయుటచేత, వాసనా రాహిత్యమైన మనస్సుతో, ధ్యానములో ప్రాణ స్పందనము నిరోధించబడును |
| ఏభిః క్రమైః తథా అన్యైః చ నానా సంకల్ప కల్పితైః నానా దేశిక సూక్తైః చ ప్రాణ స్పందో నిరుధ్యతే | ఈ క్రమములచేత, మరి కొన్ని ఇతర క్రమములచేత, అనేక సంకల్పములచే కల్పించబడిన అనేకమైన గురూపదేశములచేత కూడా ప్రాణ స్పందనము నిరోధించబడగలదు |

### 1.26 కుండలినీ శక్తి ప్రచోదనం

| | |
|---|---|
| ఆకుఞ్చనేన కుండలిన్యాః కవాటం ఉద్ఘాట్య మోక్ష ద్వారం విభేదయేత్ | ప్రయత్నముచేత కుండలిని శక్తి కుంచింపగా యోగికి మోక్ష ద్వారము తెఱుచుకొనును |
| యేన మార్గేణ గంతవ్యం తత్ ద్వారం ముఖేన ఆచ్ఛాద్య ప్రసుప్తా కుండలినీ కుటిల ఆకారా సర్పవత్ వేష్టితా భవతి | ఏ మార్గములో వెళ్లవలెనో ఆ ద్వారము ముఖముచేత కప్పి, ప్రసుప్త (నిద్రా) స్థితిలో కుండలినీ ముడుచుకున్న సర్ప ఆకారము వలె ఉండును |
| సా శక్తిః యేన చలితాస్యాత్ స తు ముక్తో భవతి | ఆ శక్తి ఎవనిచే కదలింపబడునో వాడు ముక్తుడు అగును |
| సా కుండలినీ కంఠ ఊర్ధ్వ భాగే సుప్తాచేత్ యోగినాం ముక్తయే భవతి, బంధనాయ అధో మూఢానాం | ఆ కుండలినీ కంఠము పై భాగమున సుప్తమై (నిదురించినట్లుగా) ఉన్నచో అది యోగులకు ముక్తి కలిగించును, అదే మూఢులకు కంఠము క్రింద ఉన్నదై బంధనము కలిగించును |
| ఇడాది మార్గ ద్వయం విహాయ సుషుమ్నా మార్గేణ గచ్ఛేత్ తత్ విష్ణోః పరమ పదం | ఇడ, పింగళ రెండు మార్గములను వదిలి సుషుమ్నా మార్గమున కుండలినీ శక్తిని ప్రచోదింపచేసినచో అదే విష్ణు పరమపదము |

### 1.27 ప్రాణాయామ అభ్యాసము

| | |
|---|---|
| మరుత్ అభ్యసనం సర్వం మనో యుక్తం సమభ్యసేత్ | వాయువును నియంత్రించు అభ్యాసము సర్వము మనోయుక్తముగా బాగుగా (శాస్త్రోక్తముగా శ్రద్ధతో) అభ్యసించవలెను |
| ఇతరత్ర న కర్తవ్యా మనోవృత్తిః మనీషిణా | ఇతరమైన వ్యావహారిక కర్తవ్యముల వైపు మనోవృత్తులను పోనీయరాదు |

| | |
|---|---|
| దివా న పూజయేత్ విష్ణుం, రాత్రౌ న ఏవ ప్రపూజయేత్ | విష్ణువును పగటి పూటనో లేక రాత్రి పూటనో మాత్రమే పూజించవలెనని అనుకోరాదు |
| సతతం పూజయేత్ విష్ణుం దివా రాత్రం స పూజయేత్ | రాత్రిపగళ్ళతో సహా ఎల్లప్పుడూ విష్ణువును పూజించవలెను |
| సుషిరో జ్ఞాన జనకః పంచస్రోతః సమన్వితః | ఐదు (ఇంద్రియ) ప్రవాహాలకు జనితమైన మనస్సుకు ఆధారమైన జ్ఞాన కోశమందు |
| తిష్ఠతే ఖేచరీ ముద్రా త్వం హి శాండిల్య! తాం భజ | ఖేచరీ ముద్ర నీ స్వస్వరూపమై ఉన్నది, శాండిల్యా! దానిని నీవు భజించుము (యోగ నిద్రలో దర్శించి అనుభవింపుము) |

**1.28 ఖేచరీ ముద్ర పద్ధతులు**

| | |
|---|---|
| సవ్య దక్షిణ నాడీస్థో మధ్యే చరతి మారుతః | ఎడమ (ఇడా) నాడి మఱియు కుడి (పింగళ) నాడి మధ్యలో (సుషుమ్నా నాడిలో) (ప్రాణ) వాయువు సంచరించును |
| తిష్ఠతే ఖేచరీ ముద్రా తస్మిన్ స్థానే న సంశయః | ఆ స్థానమునందే ఖేచరీ ముద్ర ఉండును, సంశయము లేదు! |
| ఇడా పింగళయోః మధ్యే శూన్యం చ ఏవ అనిలం గ్రసేత్ | ఇడా పింగళ నాడుల మధ్యనున్న శూన్యమున (ప్రాణ) వాయువును గ్రహించవలెను |
| తిష్ఠంతీ ఖేచరీ ముద్రా తత్ర సత్యం ప్రతిష్ఠితం | అక్కడ ఖేచరీ ముద్ర సత్యముగా ప్రతిష్ఠితమై ఉన్నది |
| సోమ సూర్య ద్వయోః మధ్యే నిరాలంబతలే | చంద్ర సూర్య నాడుల మధ్య స్వయం ఆధారమై (అన్యాధారము లేని) |
| పునః సంస్థితా వ్యోమచక్రే సా ముద్రా నామ్నా చ ఖేచరీ | పునః సంస్థితమైన వ్యోమ చక్రమునందు ఉన్న ఆ ముద్ర యొక్క నామము ఖేచరీ |
| ఛేదన చాలన దోహైః కలాం పరాం జిహ్వాం కృత్వా | నాలుకను బాగా సాగదీసి పదహారవ భాగముగా (1/16 th part) ఛేదించినట్లుగా లోపలకి మడచి, నాలుక కదలిస్తూ |
| దృష్టిం భ్రూమధ్యే స్థాప్య కపాల కుహరే జిహ్వా విపరీతగా న యదా భవతి తదా ఖేచరి ముద్రా జాయతే | దృష్టిని భ్రూమధ్యమున స్థాపించి, కపాల రంధ్రమున నాలుక వెనక్కి వెళ్లగా అలా ఎక్కువ లోపలికి వెళ్లకుండా ఉన్నప్పుడు ఆ సమయములో ఖేచరీ ముద్ర సిద్ధించును |
| జిహ్వా చిత్తం చ ఖే చరతి తేన ఊర్ధ్వ జిహ్వాః పుమాన్ అమృతో భవతి | జిహ్వా మఱియు చిత్తము శూన్యమునందు (జిహ్వా స్థూలాకాశమునందు మఱియు చిత్తాకాశమునందు) చరించును, లోపలకి ముడిచిన నాలుక కలిగినవాడు అమృతుడు అగును |

| | |
|---|---|
| వామ పాద మూలేన యోనిం సంపీడ్య దక్షిణ పాదం ప్రసార్యతం | ఎడమ పాదమూలముతో యోనిని నొక్కిపెట్టి దక్షిణ పాదమును సాగదీసి |
| కరాభ్యాం ధృత్వా నాసాభ్యాం వాయుం ఆపూర్య కంఠ బంధం సమారోపి ఊర్ధ్వతో వాయుం ధారయేత్ | చేతులతో పట్టుకొని, నాసికములతో వాయువును పూరించి కంఠమునందు బంధించి పెట్టి ఉంచి పైకి గాలిని ధరించవలెను |
| తేన సర్వ క్లేశ హానిః | దానిచే సర్వ క్లేశములు పోవును |
| తతః పీయూషం ఇవ విషం జీర్యతే | అతనికి పాలు వలె విషము కూడా జీర్ణమగును |
| క్షయ గుల్మ గుదావర్త జీర్ణత్వాగాది దోషా నశ్యంతి | క్షయ, కడుపులో వాపు, మలబద్ధకం, జీర్ణత్వము (ముసలితనము) మొదలగు దోషములు నశించును |
| ఏష ప్రాణ జయ ఉపాయః, సర్వ మృత్యు ఉపఘాతకః | ఇది ప్రాణమును జయించు ఉపాయము, సర్వ మృత్యువులను నశింపచేయునది. |

**1.29 అపరోక్షానుభూతికి సాధనము**

| | |
|---|---|
| వామ పాద పార్ష్ణిం యోనిస్థానే నియోజ్య | ఎడమ కాలి మడమను యోని స్థానమున ఉంచి |
| దక్షిణ చరణం వామోః ఊరు ఉపరి సంస్థాప్య | దక్షిణ పాదమును ఎడమ తొడ మీద బాగుగా స్థాపించి |
| వాయుం ఆపూర్య హృదయే చుబుకం నిధాయ | వాయువును బాగా పీల్చుకొని హృదయమునకు గడ్డము ఆనించి |
| యోనిం ఆకుఞ్చ్య మనో మధ్యే యథాశక్తి ధారయిత్వా | యోనిని ముడిచి మనో మధ్యమున యథాశక్తి ధారణ చేస్తూ |
| స్వాత్మానం భావయేత్ ఏన అపరోక్ష సిద్ధిః | స్వాత్మను భావన చేయగా అది అపరోక్షానుభూతి సిద్ధి కలుగచేయును. |
| బాహ్యాత్ ప్రాణం సమ్ ఆకృష్య పూరయిత్వ ఉదరే స్థితం | బాహ్యమునుండి ప్రాణ వాయువును బాగుగా ఆకర్షించి పూరించి (పూరకము చేసి) ఉదరమున స్థితి (కుంభకము) చేసి |
| నాభి మధ్యే చ నాసాగ్రే పాద అంగుష్ఠే చ యత్నతః | నాభి మధ్యమున మఱియు నాసాగ్రమున మఱియు పాదము బొటనవ్రేలున ప్రయత్నముతో |
| ధారయేత్ మనసా ప్రాణం సంధ్యా కాలేషు వా సదా | మనస్సుతో ప్రాణమును సంధ్యా కాలములందు కాని లేదా ఎప్పుడైనా ధారణ చేసినచో |
| సర్వ రోగ వినిర్ముక్తో భవేత్ యోగీ గత క్లమః | సర్వ రోగ వినిర్ముక్తుడు అగును, ఆ యోగికి అలసట పోవును |

| | |
|---|---|
| నాసాగ్రే వాయు విజయం భవతి | నాసాగ్రమునందు (దృష్టి) ఉంచిన వాయు విజయం లభించును |
| నాభి మధ్యే సర్వ రోగ వినాశః | నాభి మధ్యన (దృష్టి ఉంచి ధారణ చేసినచో) సర్వ రోగ వినాశమగును |
| పాద అంగుష్ఠ ధారణాత్ శరీర లఘుతా భవతి | పాద అంగుష్ఠమున ధారణ చేసినచో శరీరము తేలిక అగును |
| రసనాత్ వాయుం ఆకృష్య యః పిబేత్ సతతం నరః శ్రమ దాహౌ తు న స్యాతాం నశ్యంతి వ్యాధయః తథా | నాలుకతో వాయువును ఆకర్షించి ఏ నరుడు ఎల్లప్పుడూ త్రాగునో వానికి శ్రమ దాహములు కలుగవు, వ్యాధులు నశించును |
| సంధ్యయోః బ్రాహ్మణః కాలే వాయుం ఆకృష్య యః పిబేత్ త్రిమాసాత్ తస్య కల్యాణీ జాయతే వాక్ సరస్వతీ | ఏ బ్రాహ్మణుడు మూడు మాసముల పాటు సంధ్యా కాలములందు వాయువును ఆకర్షించి త్రాగునో వానికి శుభకరమగు వాక్కు, సరస్వతీ అనుగ్రహము కలుగును |
| ఏవం షట్ మాస అభ్యాసాత్ సర్వరోగ నివృత్తిః | అదే విధముగా ఆరు మాసములు అభ్యాసము చేసినచో సర్వరోగములు నివృత్తి అగును |

**1.30 చిత్త సంయమన స్థానములు, ఫలితములు**

| | |
|---|---|
| జిహ్వయా వాయుం ఆనీయ జిహ్వ మూలే నిరోధయేత్ | జిహ్వతో వాయువును ఆకర్షించి నాలుక మూలమునందు నిరోధించి |
| యః పిబేత్ అమృతం విద్వాన్ సకలం భద్రం అశ్నుతే | ఎవడు అమృతము త్రాగునో ఆ విద్వాంసునకు సకలము మంగళము అగును |
| ఆత్మని ఆత్మానం ఇడయా ధారయిత్వా | మనస్సుయందు ఆత్మను ఇడా నాడిచే ధారణచేసి |
| భ్రువో అంతరే విభేద్య త్రిదశాహారం వ్యాధిస్థో అపి విముచ్యతే | భ్రూమధ్యమున అంతరములో విభేదించి అమృతము త్రాగినవాడు వ్యాధిగ్రస్తుడైనా విముక్తుడగును |
| నాడీభ్యాం వాయుం ఆరోప్య నాభౌ తుందస్య పార్శ్వయోః ఘటిక ఏకాం వహేత్ అస్తు వ్యాధిభిః స విముచ్యతే | (ఇడా మఱియు పింగళ) రెండు నాడులచే నాభి యందు, ఉదరము యొక్క రెండు ప్రక్కలందు వాయువును (ధ్యాసతో) ఆరోపించి (by attributing upon) ఒక ఘటిక కాలము (అనగా 24 నిమిషములు) వహించినచో అతడు వ్యాధుల నుండి విముక్తుడగును |
| మాసం ఏకం త్రిసంధ్యం తు జిహ్వయా ఆరోప్య మారుతం | ఒక మాసము కాలము మూడు సంధ్యలలో నాలుకయందు వాయువును ఆరోపించి |
| విభేద్య త్రిదశాహారం ధారయేత్ తుంద మధ్యమే | భేదించి అమృతమును ఉదర మధ్యమున ధారణచేసిన |

| | |
|---|---|
| జ్వరాః సర్వే అపి నశ్యంతి విషాణి వివిధాని చ | అన్ని జ్వరములు మఱియు వివిధమైన విషములు కూడా నశించును |
| ముహూర్తం అపి యో నిత్యం నాసాగ్రే మనసా సహ సర్వం తరతి పాప్మానం తస్య జన్మశత ఆర్జితం | ముహూర్త (అనగా 48 నిమిషములు) కాలమైనా ఎవడు మనస్సుతో నాసాగ్రమునందు దృష్టి పెట్టుట నిత్యము అభ్యాసము చేయునో వాడు శతజన్మలనుండి సంక్రమించిన సంచిత కర్మ పాపముల నుండి కూడా తరింపచేయును |
| తార సంయమాత్ సకల విషయ జ్ఞానం భవతి | కనుపాపల యందు అంతర దృష్టి పెట్టినచో సకల విషయ జ్ఞానము కలుగును |
| నాసాగ్రే చిత్త సంయమాత్ ఇంద్ర లోక జ్ఞానం | నాసికము చివర అంతర దృష్టి ఉంచి చిత్తమును సంయమనము చేసిన ఇంద్ర లోక జ్ఞానము కలుగును |
| తత్ అధః చిత్త సంయమాత్ అగ్ని లోక జ్ఞానం | దానికి దిగువున (తాలు స్థానమున అనగా నాసికము క్రింద మఱియు పెదవుల పైన) చిత్త సంయమనము చేసిన అగ్ని లోక జ్ఞానము కలుగును |
| చక్షుషి చిత్త సంయమాత్ సర్వ లోక జ్ఞానం | నేత్రములయందు అంతర దృష్టి ఉంచి చిత్తమును సంయమనము చేసిన సర్వ లోక జ్ఞానము లభించును |
| శ్రోత్రే చిత్తస్య సంయమాత్ యమ లోక జ్ఞానం | చెవులయందు (అంతర దృష్టి ఉంచి) చిత్తమును సంయమనము చేసిన యమ లోక జ్ఞానము లభించును |
| తత్ పార్శ్వే సంయమాత్ నిరృతి లోక జ్ఞానం | చెవుల ప్రక్కలందు చిత్తమును సంయమనము చేసిన నిరృతి లోక జ్ఞానము లభించును |
| పృష్ఠ భాగే సంయమాత్ వరుణ లోక జ్ఞానం | వీపు మీద సంయమనము చేసిన వరుణ లోక జ్ఞానము లభించును |
| వామ కర్ణే సంయమాత్ వాయు లోక జ్ఞానం | ఎడమ చెవిలోపల సంయమనము చేసిన వాయు లోక జ్ఞానము లభించును |
| కంఠే సంయమాత్ సోమ లోక జ్ఞానం | కంఠమునందు సంయమనము చేసిన సోమ లోక జ్ఞానము లభించును |
| వామ చక్షుషి సంయమాత్ శివ లోక జ్ఞానం | ఎడమ కన్ను మీద సంయమనము చేసిన శివ లోక జ్ఞానము లభించును |
| మూర్ధ్ని సంయమాత్ బ్రహ్మ లోక జ్ఞానం | తల మీద సంయమనము చేసిన బ్రహ్మ లోక జ్ఞానము లభించును |
| పాదాత్ అధో భాగే సంయమాత్ అతల లోక జ్ఞానం | పాదముల క్రింది భాగము మీద సంయమనము చేసిన అతల లోక జ్ఞానము లభించును |

| | |
|---|---|
| పాదే సంయమాత్ వితల లోక జ్ఞానం | పాదముల మీద సంయమనము చేసిన వితల లోక జ్ఞానము లభించును |
| పాద సంధౌ సంయమాత్ నితల లోక జ్ఞానం | పాద సంధుల మీద సంయమనము చేసిన నితల లోక జ్ఞానము లభించును |
| జంఘే సంయమాత్ సుతల లోక జ్ఞానం | కాలి పిక్కలు మీద సంయమనము చేసిన సుతల లోక జ్ఞానము లభించును |
| జానౌ సంయమాత్ మహాతల లోక జ్ఞానం | మోకాళ్ళ మీద సంయమనము చేసిన మహాతల లోక జ్ఞానము లభించును |
| ఊరౌ చిత్త సంయమాత్ రసాతల లోక జ్ఞానం | తొడల మీద చిత్త సంయమనము చేసిన రసాతల లోక జ్ఞానము లభించును |
| కటౌ చిత్త సంయమాత్ అతలాతల లోక జ్ఞానం | పిరుదుల మీద చిత్త సంయమనము చేసిన అతలాతల లోక జ్ఞానము కలుగును |
| నాభౌ చిత్త సంయమాత్ భూః లోక జ్ఞానం | నాభి మీద చిత్త సంయమనము చేసిన భూ లోక జ్ఞానము కలుగును |
| కుక్షౌ సంయమాత్ భువః లోక జ్ఞానం | కుక్షి మీద సంయమనము చేసిన భువర్ లోక జ్ఞానము కలుగును |
| హృది చిత్త సంయమాత్ స్వః లోక జ్ఞానం | హృదయము మీద చిత్త సంయమనము చేసిన స్వర్ లోక జ్ఞానము కలుగును |
| హృదయ ఊర్ధ్వ భాగే చిత్త సంయమాత్ మహః లోక జ్ఞానం | హృదయము పైన భాగము మీద చిత్త సంయమనము చేసిన మహర్ లోక జ్ఞానము కలుగును |
| కంఠే చిత్త సంయమాత్ జనో లోక జ్ఞానం | కంఠము మీద చిత్త సంయమనము చేసిన జనో లోక జ్ఞానము కలుగును |
| భ్రూమధ్యే చిత్త సంయమాత్ తపో లోక జ్ఞానం | భ్రూమధ్యమునందు చిత్త సంయమనము చేసిన తపో లోక జ్ఞానము కలుగును |
| మూర్ధ్ని చిత్త సంయమాత్ సత్య లోక జ్ఞానం | తల మీద చిత్త సంయమనము చేసిన సత్య లోక జ్ఞానము కలుగును |
| ధర్మ అధర్మ సంయమాత్ అతీతానాగత జ్ఞానం | ధర్మ అధర్మముల మీద సంయమనము చేసిన అతీతనాగత జ్ఞానము కలుగును |
| తత్ తతః జంతు ధ్వనౌ చిత్త సంయమాత్ సర్వ జంతురుత జ్ఞానం | ఆయా జంతువుల ధ్వనుల మీద చిత్త సంయమనము చేసిన సర్వ జంతు జ్ఞానము కలుగును |

| | |
|---|---|
| సంచిత కర్మణి చిత్త సంయమనాత్ పూర్వ జాతి జ్ఞానం | సంచిత కర్మ మీద చిత్త సంయమనము చేసిన పూర్వ జన్మ జ్ఞానము కలుగును |
| పరచిత్తే చిత్త సంయమాత్ పరచిత్త జ్ఞానం | ఇతరుల చిత్తముల మీద చిత్త సంయమనము చేసిన పర చిత్త జ్ఞానము కలుగును |
| కాయ రూపే చిత్త సంయమాత్ అన్యాదృశ రూపం | శరీర రూపముల మీద చిత్త సంయమనము చేసిన ఇతర రూపములుగా కనిపించు జ్ఞానము కలుగును |
| బలే చిత్త సంయమాత్ హనుమదాది బలం | బలము మీద చిత్త సంయమనము చేసిన హనుమంతుడు వంటివారి బలము కలుగును |
| సూర్యే చిత్త సంయమాత్ భువన జ్ఞానం | సుర్యుని మీద చిత్త సంయమనము చేసిన భువన (outer space) జ్ఞానము కలుగును |
| చంద్రే చిత్త సంయమాత్ తారావ్యూహ జ్ఞానం చ | చంద్రుని మీద చిత్త సంయమనము చేసిన నక్షత్ర మండల జ్ఞానము కలుగును మఱియు |
| ధ్రువే తత్ గతి దర్శనం | ధ్రువుని మీద చిత్త సంయమనము చేసిన ధ్రువ గతి జ్ఞానము కలుగును |
| స్వార్థ సంయమాత్ తత్పురుష జ్ఞానం | స్వార్థ సంయమనము చేసిన తత్పురుష జ్ఞానము కలుగును |
| నాభి చక్రే కాయవ్యూహ జ్ఞానం | నాభి చక్రము మీద చిత్త సంయమనము చేసిన కాయవ్యూహ (కోరిన దేహము ధరించే) జ్ఞానము కలుగును |
| కంఠ కూపే క్షుత్ పిపాసా నివృత్తిః | కంఠములోపలి రంధ్రము మీద చిత్త సంయమనము చేసిన ఆకలి దప్పికలు పోవును |
| కూర్మ నాడ్యాం స్థైర్యం | కూర్మ నాడి మీద చిత్త సంయమనము చేసిన స్థైర్యము కలుగును |
| తారే సిద్ధ దర్శనం | కనుపాపల మీద చిత్త సంయమనము చేసిన సిద్ధుల దర్శనము కలుగును |
| కాయ ఆకాశ సంయమాత్ ఆకాశ గమనం | స్థూల ఆకాశము మీద చిత్త సంయమనము చేసిన ఆకాశ గమన జ్ఞానము కలుగును |
| తత్ తత్ స్థానే సంయమాత్ తత్ తత్ సిద్ధయో భవంతి | ఏ ఏ స్థానముల మీద చిత్త సంయమనము చేసిన ఆయా సిద్ధులు కలుగును |

# ప్రత్యాహారము, ధారణ, ధ్యాన, సమాధి

### 1.31 ప్రత్యాహారము

| | |
|---|---|
| అథ ప్రత్యాహారః స పంచవిధః | ఇప్పుడు ప్రత్యాహారము. అది ఐదు విధములు. |
| విషయేషు విచరతాం ఇంద్రియాణాం బలాత్ ఆహరణం ప్రత్యాహారః | 1) విషయములందు యథేచ్ఛగా సంచరించు ఇంద్రియములను బలవంతముగా వెనకకు మరల్చుట ప్రత్యాహారము |
| యత్ యత్ పశ్యతి తత్ సర్వం ఆత్మ ఇతి ప్రత్యాహారః | 2) ఏది ఏది చూడబడుచున్నదో అది అంతా స్వాత్మయే అనుకొనుట ప్రత్యాహారము |
| నిత్య విహిత కర్మ ఫల త్యాగః ప్రత్యాహారః | 3) (వేదోక్తమైన) నిత్య విహిత కర్మ ఫల త్యాగము ప్రత్యాహారము |
| సర్వ విషయ పరాక్ ముఖత్వం ప్రత్యాహారః | 4) సర్వ విషయములందు విముఖత్వము ప్రత్యాహారము |
| అష్టాదశసు మర్మస్థానేషు క్రమాత్ ధారణం ప్రత్యాహారః<br><br>పాదాంగుష్ట గుల్ఫ జంఘా జాను ఊరు పాయు మేఢ్ర నాభి హృదయ కంఠ కూప తాలు నాస అక్షి భ్రూమధ్య లలాట మూర్ధ్నాం స్థానాని తేషు క్రమాత్ ఆరోహ అవరోహ క్రమేణ ప్రత్యాహారాత్ | 5) పద్దెనిమిది (18) మర్మస్థానములందు క్రమముగా ధారణ చేయుట ప్రత్యాహారము<br><br>పాదము బొటన వేలు, గుల్ఫము (ankle bone, కాలి మడమ), కాలి పిక్క, మోకాలు, తొడ, మేఢ్రము (పురుషాంగము / స్త్రీ యోని అంగము), నాభి, హృదయము, కంఠ రంధ్రము, తాలువు (నాసికము మఱియు పెదవుల మధ్యస్థానము), ముక్కు, కన్నులు, భ్రూమధ్యము, నుదురు, శిరస్సు - ఈ స్థానములందు క్రమముగా ఆరోహ అవరోహ క్రమములుచే ప్రత్యాహారము చేయవలెను<br><br>[క్రింద నుండి పైకి మఱియు పైనుండి క్రిందకు స్థూల దేహములోని భాగములను క్రమముగా ధారణ చేయుట] |

### 1.32 ధారణ

| | |
|---|---|
| అథ ధారణ సా త్రివిధా | ఇప్పుడు ధారణ. అది మూడు విధములు. |
| ఆత్మని మనో ధారణం | 1) ఆత్మయందు మనస్సును ధారణ చేయుట |
| దహర ఆకాశే బాహ్య ఆకాశ ధారణం | 2) దహర (సూక్ష్మ, హృదయ) ఆకాశమందు బాహ్య (స్థూల) ఆకాశమును ధారణ చేయుట |

| | |
|---|---|
| | [చిదాకాశము (చిత్ = తెలివి, ఎఱుక) యందు సూక్ష్మ / చిత్త ఆకాశము ప్రకటితమైనది.<br>సూక్ష్మ / చిత్త (tendencies) ఆకాశము యందు బాహ్య ఆకాశము ప్రకటితమై ఉన్నది.<br>బాహ్య / స్థూల ఆకాశమునందు స్థూల జగత్తు ప్రకటితమై ఉన్నది.] |
| పృథివి ఆప తేజో వాయు ఆకాశేషు పంచమూర్తిధారణం చ ఇతి | 3) పృథివి, నీరు, తేజము / అగ్ని, వాయువు, ఆకాశముల యందు పంచమూర్తి ధారణము<br><br>[పృథివిని నీటిలో, నీటిని అగ్నిలో, అగ్నిని వాయువులో, వాయువును బాహ్య/స్థూల ఆకాశములో ధారణ చేయుట.] |

**1.33 ధ్యానము**

| | |
|---|---|
| అథ ధ్యానం తత్ ద్వివిధం సగుణం నిర్గుణం చ ఇతి | ఇప్పుడు ధ్యానము. అది రెండు విధములు - సగుణము మఱియు నిర్గుణము అని. |
| సగుణం మూర్తిధ్యానం | సగుణము అనగా మూర్తిధ్యానము. |
| నిర్గుణం ఆత్మ యథా ఆత్మ్యం | నిర్గుణము అనగా ఆత్మను ఉన్నది ఉన్నట్లు ధ్యానించుట. |

**1.34 సమాధి**

| | |
|---|---|
| అథ సమాధిః | ఇప్పుడు సమాధి. |
| జీవాత్మ పరమాత్మ ఐక్య అవస్థా త్రిపుటీరహితా పరమానంద స్వరూపా శుద్ధ చైతన్య ఆత్మికా భవతి. | జీవాత్మ పరమాత్మ ఏకత్వము, జాగృత్-స్వప్న-సుషుప్తి అవస్థా రాహిత్యము (వాటికి సాక్షిత్వము), పరమ ఆనంద, స్వస్వరూప, శుద్ధ చైతన్య స్వాత్మను అనుభవించుట (దృశ్య-దృష్టి-ద్రష్ట అభేద దృక్ స్వరూపమునందు నిష్ఠ కలిగి యుండుట)<br><br>[ఇదే రామ తత్త్వము. ఇదే అపరోక్షానుభూతి] |

# రెండవ అధ్యాయము

### 2.1 బ్రహ్మవిద్య - ప్రశ్న

| | |
|---|---|
| అథ హ శాండిల్యో హ వై బ్రహ్మర్షిః చతుర్షు వేదేషు బ్రహ్మవిద్యాం అలభ్యమానః కిం నామ ఇతి అథర్వాణం భగవంతం ఉపసన్నః పప్రచ్ఛ అధీ హి - | అప్పుడు బ్రహ్మర్షి శాండిల్యుడు నాలుగు వేదములయందు బ్రహ్మవిద్యను పొందలేనివాడై, అది ఏమో తెలుసుకొనుటకు, భగవంతుడైన అథర్వణుని వద్దకు వచ్చి పరిప్రశ్నించెను - [శాండిల్యుడు బ్రహ్మర్షి అయిననూ తెలిసినదానితో తృప్తి పొందనివాడై గురుముఖతా వినుటకు ఆసక్తి వ్యక్తపఱచుచుండెను] |
| భగవన్ బ్రహ్మవిద్యాం యేన శ్రేయో అవాప్స్యాం ఇతి | భగవాన్! దేనిచే శ్రేయస్సు పొందుదునో ఆ బ్రహ్మవిద్యను బోధించు. |

### 2.2 బ్రహ్మవిద్య - సమాధానము

| | |
|---|---|
| స హ ఉవాచ అథర్వా - | అప్పుడు ఆ అథర్వ మహర్షి చెప్పెను - |
| శాండిల్య! సత్యం విజ్ఞానం అనంతం బ్రహ్మ | శాండిల్యా! బ్రహ్మము సత్యం, విజ్ఞానం, అనంతం. |
| యస్మిన్ ఇదం ఓతం చ ప్రోతం చ | దేనియందు సర్వము (ఒక వల వలె) తిన్నగా అడ్డముగా (కుట్టబడినట్లుగా) పెనవేసుకొని ఉన్నదో |
| యస్మిన్ ఇదగ్ం సం చ విచయ ఇతి సర్వం | దేనియందు సర్వము ఏర్పడి, కూడి ఉన్నదో |
| యస్మిన్ విజ్ఞాతే సర్వం ఇదం విజ్ఞాతం భవతి | దేనిని తెలుసుకున్నచో ఈ సర్వము తెలియబడినదగునో |
| తత్ అపాణిపాదం అచక్షుఃశ్రోత్రం అజిహ్వం అశరీరం అగ్రాహ్యం అనిర్దేశ్యం | అది చేతులు పాదములు లేనిది, చెవులు కన్నులు లేనిది, నాలుక లేనిది, శరీరము లేనిది, గ్రహించబడలేనిది, నిర్దేశింపబడలేనిది |
| యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా స హ | దేనిని వాక్కు చేరలేక వెనకకి మరలునో, మఱియు ఏది మనస్సుచేత ప్రాప్తించబడలేదో |
| యత్ కేవలం జ్ఞాన గమ్యం | ఏది కేవల జ్ఞానరూపమున పొందబడునో |

| | |
|---|---|
| ప్రజ్ఞా చ యస్మాత్ ప్రసృతా పురాణీ | మఱియు దేనియందు పురాణమైన ప్రజ్ఞ ప్రకటితమైనదో<br><br>[పురాణమైనది అనగా దానికి మొదలు ఇది అని తెలుసుకోలేనిది] |
| యత్ ఏకం అద్వితీయం ఆకాశవత్ సర్వగతం సుసూక్ష్మం | ఏది ఏకము, అద్వితీయము, ఆకాశము వలె సర్వత్రా వ్యాపించియున్నది, సూక్ష్మాతి సూక్ష్మము, |
| నిరంజనం నిష్క్రియం సన్మాత్రం చిదానంద ఏకరసం | నిరంజనము (ఏ ఉద్రిక్తత, దోషము లేనిది), నిష్క్రియము, కేవలము సత్ (ఉనికి) చిత్ (ఎఱుక) ఆనంద రూపమైన ఏకరసము (ఏకత్వ అనుభవము), |
| శివం ప్రశాంతం అమృతం తత్ పరం చ బ్రహ్మ | శివము, ప్రశాంతము, అమృతము అయిన ఆ పరబ్రహ్మము |
| తత్ త్వం అసి | అదియే నీవు అయిఉన్నావు |
| తత్ జ్ఞానేన విజాన ఈహి | దానిని జ్ఞానముచే (కేవల జ్ఞానముగా) తెలుసుకొనుటకు ప్రయత్నించుము.<br><br>[అది వాక్కుతో, మనస్సుతో తెలియబడనిది అని చెబుతూ దానిని తెలుసుకొనే ప్రయత్నమే చేయవలెను అని పరమ గురువు మనలను ప్రేరేపించుచున్నాడు.] |
| య ఏకో దేవ ఆత్మశక్తి ప్రధానః సర్వజ్ఞః సర్వేశ్వరః సర్వభూతాంతరాత్మా సర్వభూతాధివాసః | ఎవడు ఏకైక దేవుడు, స్వశక్తి ప్రధానుడు, సర్వజ్ఞుడు, సర్వేశ్వరుడు, సర్వ భూతములకు అంతరాత్మ, సర్వ భూతములయందు అధిష్ఠానమై నివసించువాడు, |
| సర్వభూత నిగూఢో భూతయోనిః యోగ ఏక గమ్యః | సర్వభూతములకు నిగూఢుడు (పరమ రహస్యముగా ఉన్నవాడు), భూతములకు జననస్థానమైనవాడు, యోగమునకు ఒకేఒక గమ్యమైనవాడు |
| యః చ విశ్వం సృజతి విశ్వం బిభర్తి విశ్వం భుంక్తే | ఎవడు విశ్వమును సృజించినవాడు, విశ్వమును భరించువాడు, విశ్వమును అనుభవించువాడు, |
| స ఆత్మా ఆత్మని తం, తం లోకం విజాన ఈహి | ఆ ఆత్మదేవుడు నీ ఆత్మయై ఉన్నాడు, వాడే లోకమునకు ఆత్మ అని తెలుసుకొనుము. |
| మా శోచీః ఆత్మవిజ్ఞానీ శోకస్య అంతం గమిష్యతి | శోకించ వద్దు, ఆత్మస్వరూపమును అనుభవపూర్వకముగా తెలుసుకున్నవాడు శోకము యొక్క అంతమును చేరుకొనును. |

# మూడవ అధ్యాయము

### 3.1 నిష్క్రియమైన పరబ్రహ్మలో జగత్తు ఎలా జనించినది?

| | |
|---|---|
| అథ హ ఏనగ్ం శాండిల్యో అథర్వాణం పప్రచ్ఛ - | అటు పిమ్మట ఈ విధంగా శాండిల్యుడు అథర్వ మహర్షిని పరిప్రశ్నించెను - |
| యత్ ఏకం అక్షరం నిష్క్రియగ్ం శివగ్ం సన్మాత్రం పరంబ్రహ్మ, తస్మాత్ కథం ఇదం విశ్వం జాయతే, కథం స్థీయతే, కథం అస్మిన్ లీయతే, తత్ మే సంశయం ఛేత్తుం అర్హసి ఇతి. | పరబ్రహ్మము ఏకము, అక్షరము, నిష్క్రియము, శివము, సత్ (ఉనికి) మాత్రము అయిఉండగా అందు ఏ విధముగా (ఏ కారణముచే) ఈ విశ్వము జనించినది? ఏ విధముగా స్థితి కలిగి ఉన్నది? ఏ విధముగా లీనమగుచున్నది? ఆ విషయమునందు నా సంశయమును ఛేదింపగల సమర్థుడవు నీవు. |
| స హ ఉవాచ అథర్వా - | ఆ అథర్వ మహర్షి ఈ విధముగా చెప్పెను - |
| సత్యగ్ం శాండిల్య! పరంబ్రహ్మ నిష్క్రియం అక్షరం ఇతి | శాండిల్యా! పరబ్రహ్మము నిష్క్రియము, అక్షరము అనునది పరమ సత్యము. |
| అథ అపి అస్య అరూపస్య బ్రహ్మణః త్రీణి రూపాణి భవంతి, నిష్కలం సకలం సకలనిష్కలం చ ఇతి | అయినప్పటికీ ఈ రూపరహిత బ్రహ్మమునందు మూడు రూపములు ఆపాదించబడినవి - 1) నిష్కలము [Without Parts] 2) సకలము [With Parts] 3) సకలనిష్కలము [With and Without Parts] - అనునవి. |

### 3.2 బ్రహ్మము యొక్క నిష్కల రూపము

| | |
|---|---|
| యత్ సత్యం విజ్ఞానం ఆనందం నిష్క్రియం నిరంజనం సర్వగతం సుసూక్ష్మం సర్వతోముఖం అనిర్దేశ్యం అమృతం అస్తి తత్ ఇదం నిష్కలం రూపం | ఏదైతే సత్యము, విజ్ఞానము, ఆనందము, నిష్క్రియము, నిరంజనము, సర్వగతము, సుసూక్ష్మము, సర్వతోముఖము, అనిర్దేశ్యము, అమృతము అయిఉన్నదో అది ఈ నిష్కలరూపము. |

### 3.3 బ్రహ్మము యొక్క సకలనిష్కల రూపము

| | |
|---|---|
| అథ అస్య యా సహజ అస్తి అవిద్యా మూలప్రకృతిః మాయా లోహిత శుక్ల కృష్ణ ఆత్మతా అయా సహజయా దేవః కృష్ణ పింగళో మహేశ్వర ఈష్టే తత్ ఇదం అస్య సకలం నిష్కలం రూపం | పిమ్మట **దేని యందు** సహజనితములై అవిద్యా రూప **మూలప్రకృతి** మాయా రూపముగా, లోహిత (రజో గుణ) - శుక్ల (సత్త్వ గుణ) - కృష్ణ (తమో గుణ) త్రిగుణాత్మకమై ప్రకటితమైనదో (మఱియు) దానితోపాటు కృష్ణపింగళ (dark brown) రూపములో ఉన్న దేవుడు సర్వశక్తిమయుడైన **మహేశ్వరుడు** ప్రకటితమైనాడో |

- **<u>అది ఆ బ్రహ్మము</u>** యొక్క సకలనిష్కల రూపము.

[అనగా ప్రకృతి పురుష స్వరూప బ్రహ్మము]

### 3.4 సత్యకామము, స్వకీయ మాయ

| | |
|---|---|
| అథ ఏష జ్ఞానమయేన యజమానో అకామయత బహుస్యాం ప్రజాయేయ ఇతి | పిమ్మట జ్ఞానమయుడైన ఆ దేవుడు యజమానుడై తానే అనేక విధములైన ప్రజారూపముగా ప్రకటితమగునని కోరుకొనెను. |
| అథై తస్మాత్ తప్యమానాత్ సత్యకామాత్ త్రీణి అక్షరాణ్య జాయంత | అప్పుడు దానిచేత (ఆ కోరికచే) తపస్సుచేత సత్యకామముచేత మూడు అక్షరములు (అ-కార, ఉ-కార, మ-కారములు) పుట్టినవి |
| తిస్రో వ్యాహృతయః త్రిపదా గాయత్రీ త్రయో వేదాః త్రయో దేవాః త్రయో వర్ణాః త్రయో అగ్నయః చ జాయంతే | మూడు వ్యాహృతులు (భూః, భువః, సువః లోకములు), త్రిపదా గాయత్రీ (మూడు వేదములకు మూలమంత్రము), మూడు వేదములు (ఋక్, యజుః, సామ) , ముగ్గురు దేవతలు (బ్రహ్మ, విష్ణు, రుద్రుడు), మూడు వర్ణములు (ఎఱుపు, నీలము, ఆకుపచ్చ) మఱియు మూడు అగ్నులు (గార్హపత్యాగ్ని, దక్షిణాగ్ని, ఆహవనీయాగ్ని) పుట్టినవి. |
| యో అసౌ దేవో భూతానాం సర్వ ఐశ్వర్య సంపన్నః సర్వ వ్యాపీ | ఏ ఈ దేవుడు భగవంతుడు, సర్వ ఐశ్వర్య సంపన్నుడు, సర్వ వ్యాపీ, |
| సర్వ భూతానం హృదయే సన్నివిష్టో మాయావీ మాయయా ఆకృతీః | సర్వ భూతముల హృదయములయందు ప్రతిష్ఠితుడైనవాడు, మాయావీ, స్వకీయ మాయచేత ఆకారము కల్పించుకున్నవాడు, |
| స బ్రహ్మ స విష్ణుః స రుద్రః స ఇంద్రః స సర్వే దేవాః సర్వాణి భూతాని | అతడు బ్రహ్మ, అతడు విష్ణువు, అతడు రుద్రుడు, అతడు ఇంద్రుడు, అతడు సర్వ దేవతలునూ, సర్వ భూతములు అయినవాడు, |
| స ఏవ పురస్తాత్ స ఏవ పశ్చాత్ స ఏవ ఉత్తరతః స ఏవ దక్షిణతః స ఏవ అధస్తాత్ స ఏవ పరిష్టాత్ స ఏవ సర్వం | అతడే తూర్పు (ముందు) ఉన్నవాడు, అతడే పశ్చిమాన (వెనక) ఉన్నవాడు, అతడే ఉత్తరాన ఉన్నవాడు, అతడే దక్షిణమున ఉన్నవాడు, అతడే అన్నివైపులా ఉన్నవాడు, అతడే సర్వము. |

### 3.5 బ్రహ్మము యొక్క సకల రూపము

| | |
|---|---|
| అథ అస్య దేవస్య ఆత్మశక్తి క్రీడస్య భక్తా అనుకంపినో, | పిమ్మట ఈ దేవుని యొక్క ఆత్మశక్తి క్రీడ యొక్క భక్తానుగ్రహము చేత |
| దత్తాత్రేయ రూప అనురూపా తనూః | దత్తాత్రేయ రూప అనుగుణమైన తనువు నివాసము, నీల |

| | |
|---|---|
| ఆవాసా, ఇందీవర దళ ప్రఖ్యా, చతుర్బాహుః, | కలువల దళముల వంటి తేజోరూపము, నాలుగు బాహువులు కలవాడు, |
| అఘోరా, అపాపకాశినీ తత్ ఇదం అస్య సకలగ్ం రూపం | అఘోరుడు, వికృతము లేనివాడు - అది ఈ దేవుని (ఆ బ్రహ్మము యొక్క) సకల రూపము |

### 3.6 పరబ్రహ్మకు లక్షణ నామములు

| | |
|---|---|
| అథ ఏనం అథర్వాణగ్ం శాండిల్యః పప్రచ్ఛ - | అప్పుడు ఈ అథర్వణ మహర్షిని శాండిల్యుడు పరిప్రశ్నించెను - |
| భగవన్ సన్మాత్రం చిత్ ఆనంద ఏకరసం కస్మాత్ ఉచ్యతే పరంబ్రహ్మ ఇతి | భగవాన్! సత్ మాత్రము చిత్ ఆనంద ఏకరసము అని ఎందుచేత పరబ్రహ్మ చెప్పబడును? అని. |
| స హ ఉవాచ అథర్వా - | అతనికి (శాండిల్యునికి) అథర్వుడు ఇలా చెప్పెను - |
| యస్మాత్ చ బృహతి బృంహయతి చ సర్వం తస్మాత్ ఉచ్యతే పరంబ్రహ్మ ఇతి | దేనిచేత సర్వము వృద్ధి చెందునో, వృద్ధి చెందింపచేయునో అందుచేత అది పరబ్రహ్మ అని చెప్పబడెను. |
| అథ కస్మాత్ ఉచ్యతే ఆత్మ ఇతి | ఇప్పుడు ఎందుచేత అది ఆత్మ అని చెప్పబడెను అనగా |
| యస్మాత్ సర్వం ఆప్నోతి సర్వం ఆదత్తే సర్వం ఇతి చ తస్మాత్ ఉచ్యతే ఆత్మ ఇతి | దేనిచేత సర్వము వ్యాపించుచున్నది, సర్వము పొందుచున్నది, సర్వము అయిఉన్నది అందుచేత అది ఆత్మ అని చెప్పబడుచున్నది. |
| అథ కస్మాత్ ఉచ్యతే మహేశ్వర ఇతి | ఇప్పుడు ఎందుచేత అది మహేశ్వర అని చెప్పబడుచున్నది అనగా |
| యస్మాత్ మహతా ఈశః శబ్ద ధ్వన్యా చ ఆత్మశక్త్యా సర్వం ఈశతే స మహేశ్వర ఇతి | దేనిచేత ఈశ అను మహత్తర ధ్వనిచే మఱియు ఆత్మశక్తిచే సర్వమును నడిపించుచున్నదో అది మహేశ్వర అని చెప్పబడుచున్నది. |
| అథ కస్మాత్ ఉచ్యతే దత్తాత్రేయ ఇతి | ఇప్పుడు దేనిచేత దత్తాత్రేయ అని చెప్పబడునో అనగా |
| యస్మాత్ సుదుశ్చరం తప స్తవ్యమానాయ అత్రయే పుత్రకామాయ ఇతి తరాం తుష్టేన భగవతా జ్యోతిర్మయేన ఆత్మైవ దత్తో యస్మాత్ చ అనసూయయాం అత్రేః తనయో అభవత్ తస్మాత్ ఉచ్యతే దత్తాత్రేయ ఇతి | దేనిచేత భగవంతుడినే పుత్రునిగా పొందవలెనని అతి కష్టమైన తపస్సు చేసి స్తుతించగా, బాగా సంతుష్టి చెంది జ్యోతిర్మయుడైన భగవంతుడే తనను తానే దత్తత చేసికోనెనో (సమర్పించుకొనెనో), దేనిచేత అనసూయ మఱియు అత్రి మహర్షి దంపతులకు పుత్రునిగా అయినాడో, అందుచేత అది (బ్రహ్మము) దత్తాత్రేయ (దత్త+అత్రి+ఇయం) అని చెప్పబడుచున్నది. |
| అథ యో అస్య నిరుక్తాని వేద సర్వం వేద | అది (అటువంటి బ్రహ్మమును) తెలుసుకున్నవాడు సర్వము తెలుసుకున్నవాడు అగును అని నిర్ణయింపబడినది |

| | |
|---|---|
| అథ యో హ వై విద్య ఏవం పరం ఉపాస్తే సః అహం ఇతి స బ్రహ్మ విత్ భవతి | ఎవరు ఈ పరవిద్యను ఉపాసించి అదియే నేను అని తెలుసుకుంటారో వారు బ్రహ్మము తెలుసుకొని బ్రహ్మమే అగుదురు (బ్రహ్మ విత్ బ్రహ్మ ఏవ భవతి!). |
| అత్ర ఏతే శ్లోకా భవంతి | ఇక్కడ ఈ విషయమై శ్లోకములు ఉన్నవి. |

**3.7 ఫలశృతి**

| | |
|---|---|
| దత్తాత్రేయం శివం శాంతం ఇంద్రనీల నిభ ప్రభం | దత్తాత్రేయుడు, శివుడు, శాంతుడు, ఇంద్రనీల కాంతితో ప్రభవించువాడు, |
| ఆత్మమాయారతం దేవం అవధూతం దిగంబరం | తన యొక్క మాయతో రమించు దేవుడు, అవధూత, దిగంబరుడు, |
| భస్మోః ధూళిత సర్వాంగం జటాజూటధరం విభుం | సర్వాంగములందు భస్మను పూసుకున్నవాడు, జటాజూటధరుడు, విభుడు, |
| చతుర్బాహుం ఉదారాంగం ప్రఫుల్ల కమల ఈక్షణం | నాలుగు బాహువులు కలవాడు, గొప్ప అంగములు కలవాడు, వికసించిన కమలముల వంటి కన్నులు కలవాడు, |
| జ్ఞానయోగనిధిం విశ్వగురుం యోగిజనప్రియం | జ్ఞానయోగ నిధియైనవాడు, విశ్వగురుడు, యోగి జనులకు ప్రియమైనవాడు, |
| భక్తా అనుకంపినం సర్వసాక్షిణం సిద్ధసేవితం | భక్తులను అనుగ్రహించువాడు, సర్వసాక్షి, సిద్ధులచే సేవింపబడువాడు |
| ఏవం యః సతతం ధ్యాయేత్ దేవదేవం సనాతనం | అని ఈ విధముగా ఎవరు నిరంతరము ఆ సనాతనమైన దేవదేవుని ధ్యానించెదరో |
| స ముక్తః సర్వ పాపేభ్యో నిశ్శ్రేయసం అవాప్నుయాత్ | వారు సర్వ పాప వాసనల నుండి ముక్తి పొంది పరమపదము పొందెదరు. |
| ఇతి ఓం సత్యం, ఇతి ఉపనిషత్ | ఇది సత్యము, ఇది ఉపనిషత్తు. |
| ఇతి శాండిల్యోపనిషత్ సమాప్తా. | ఈ శాండిల్య ఉపనిషత్ సమాప్తము. |

అథర్వణ వేదాంతర్గత

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

# (31) శాండిల్య ఉపనిషత్

⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘ ⌘

## సారాంశ పుష్పమ్

- **శాండిల్య ఉపనిషత్తు** యమ మొదలగు అష్టాంగములు కలిగిన యోగ విద్యను అభ్యసించు యోగులకు చెప్పబడినది. దేని బోధ చేత కైవల్యం (కేవల బ్రాహ్మీ స్థితిని, అనగా రాముని) పొందురో, ఆ రాముడే (సర్వములో రమించు రామబ్రహ్మమే) నాకు పరా గతి!

- శాండిల్య మహర్షి అష్టాంగ యోగమునకు సంబంధించి అథర్వ మహర్షిని పరిప్రశ్నించగా చెప్పబడినది ఈ శాండిల్య ఉపనిషత్.

- అష్టాంగ యోగము, కుండలినీ శక్తి, నాడీ వ్యవస్థ, ప్రాణవాయువుల విచారము, నాడీ శుద్ధి గురించి వివరించబడినవి.

- **యోగవిద్య** యందు ఈ ఎనిమిది అంగములు కలవు - 1. యమము 2. నియమము 3. ఆసనము 4. ప్రాణాయామము 5. ప్రత్యాహారము 6. ధారణ 7. ధ్యానము 8. సమాధి

- యమము అనగా నిగ్రహము (reactive mode of action, when confronted with respective emotions and situations with either external or internal Nature).

- నియమము అనగా తనను తాను ప్రేరేపించుకొని నియమించుకొనుట (proactive mode of action).

- **యమము** యందు పది విధములు ఇవి - 1. అహింస 2. సత్యము 3. అస్తేయము (దొంగతనము చేయకుండుట) 4. బ్రహ్మచర్యము 5. దయ 6. ఆర్జవము (ధర్మాధర్మముల యందు స్వ పర భేదము లేకుండుట) 7. క్షమ 8. ధృతి 9. మితాహారము 10. శౌచము

- **నియమము** యందు పది విధములు ఇవి - 1. తపస్సు 2. సంతోషము 3. ఆస్తిక్యము 4. దానము 5. ఈశ్వర పూజనము 6. సిద్ధాంత శ్రవణము 7. హ్రీ (కుత్సిత కర్మల యందు లజ్జ) 8. మతి (వేద విహిత కర్మల యందు శ్రద్ధ) 9. జపము 10. వ్రతము

- **ఆసనములు** ఎనిమిది, ఈ నామములతో చెప్పబడినవి - 1. స్వస్తిక 2. గోముఖ 3. పద్మ 4. వీర 5. సింహ 6. భద్ర 7. ముక్త 8. మయూర

- శరీరస్థమైన ప్రాణమును శరీరమునందు అగ్నితో సహా యోగాభ్యాసముచే సమము లేదా తక్కువ కాకుండా ఎవడు చేయునో వాడు యోగిపుంగవుడు అగును.

- దేహమధ్యమున శిఖి (అగ్ని) స్థానము ఉండును. చక్ర రూపముగా గూటిలో చిక్కుకున్న సాలె పురుగు తిరుగుచున్నట్లు అక్కడే ఈ ప్రాణము చరించును. దేహమునందు ఈ జీవుడు ప్రాణము అధిరోహించినవాడై ఉండును.

- <u>**Comprehension Notes:**</u>
    - సూక్ష్మములో నుండి స్థూలము ప్రకటితము అగును. అంతే కానీ, స్థూలములో సూక్ష్మము జనించదు.
    - ఉదాహరణకు, వాయువులో ఆకాశము ఉన్నదని వ్యావహారికముగా చెప్పిననూ నిజమునకు ఆకాశములో (ఆకాశము నుండి) వాయువు ప్రకటితమై ఉండును.
    - ప్రాణ శక్తి సూక్ష్మము, దేహము స్థూలము. కానీ, మనకు దేహదృష్టి దృఢముగా ఉండుటచేత దేహములో (దేహ భావన దృష్ట్యా) ప్రాణ స్పందనలు వర్ణించబడినవి.
    - అప్పుడు, మనము నిర్దేశింపబడిన యోగ అభ్యాసములతో దేహములో ప్రాణ స్పందన ఉపాసన చేసి స్థూల దేహ దృష్టి నుండి సూక్ష్మ ప్రాణ శక్తి దృష్టి అలవఱచుకొనవచ్చును.
    - స్థూలమైన అన్నమయ (దేహ) దృష్టి నుండి సూక్ష్మాతిసూక్ష్మమైన (subtlest) బ్రాహ్మీ దృష్టి సిద్ధింపచేసుకొనుట వేదాంత లక్ష్యము.

- **కుండలినీ స్థానము** నాభికి అడ్డముగా క్రిందకి పైకి ఉండును. అష్ట ప్రకృతి (భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం, మనస్సు, బుద్ధి, అహంకారం) రూపమై అష్ట విధములుగా కుండలి ఆకృతిలో (పాము చుట్టుకున్న విధముగా) కుండలినీ శక్తి ఉండును.

- యోగకాలమునందు కుండలినీ శక్తి ప్రేరేపించబడినప్పుడు వీపు ఇరుప్రక్కలా ఊర్ధ్వముగా (in the form of an inverted triangle) వెన్నెముక దిశగా అపాన వాయువుచే ముఖము ద్వారా బ్రహ్మరంధ్రము ప్రవేశించి అగ్నిచే ప్రకాశించును. <u>హృదయాకాశమున మహోజ్జ్వలమై జ్ఞానరూపాన ఉండును.</u>

- **కుండలినీ శక్తి**ని ఆశ్రయించి ముఖ్యమైన నాడులు పదునాలుగు కలవు - 1. ఇడా 2. పింగళ 3. సుషుమ్న 4. సరస్వతి 5. వారుణి 6. పూష 7. హస్తిజిహ్వ 8. యశస్విని 9. విశ్వోదరి 10. కుహువు 11. శంఖిని 12. పయస్విని 13. అలంబుస 14. గాంధారి

- <u>**Comprehension Notes:**</u>
    - నాడి అనునది శరీరములో భౌతికమైన ఒక భాగము కాదు. రక్త నాళము (blood vessel) కూడా కాదు. **స్థూలముగా వ్యక్తమైన శరీర ధర్మములు (properties and functions) నిలవటానికి కారణమైన సూక్ష్మ ప్రాణ శక్తి యొక్క ప్రకటనను శరీరము దృష్ట్యా స్పందన (చేతన) రూపమైన నాడులుగా దర్శించబడినది.**
    - Thus, Nadi is a connection center between the physical body and the underlying subtle Cosmic Prana Energy that holds the functioning of the physical body and mind. Nadi centers are not an imaginary fabrication of (someone's) mind. The subtle Prana Energy is expressing itself as gross physical body and mind. This relationship has been visualized as Nadi system by so many ascetics and practitioners of Yoga from ancient times. Their experiences and obeservations were congregated into Yoga Theory, which has had been validated from time to time, again and again scientifically by the serious practioners of Yoga.
    - బ్రహ్మమునందే విశ్వము బ్రహ్మమునకు అనన్యముగా (by not being different) ప్రకటితమైయున్నది. ఆ శక్తి తత్త్వమే ఈ మన భౌతిక శరీరమునందు కూడా ప్రకటితమై ఉన్నది. దేహాత్మ (అనగా దేహమే నేను అను) భావన దృఢముగా కలిగిన జీవుడు (మానవుడు) **తన భౌతిక శరీరమునకు ఆధారమైన శక్తి తత్త్వమును విశ్వముతో ఆపాదన (compare and tally) చేసుకొని నాడీ (connection center) భావనతో ఉపాసన చేయుట** ఇక్కడ నాడీ వ్యవస్థగా చెప్పబడినది. <u>తద్వారా జీవుడు తన విశ్వరూపత్వమును ధారణ చేయవచ్చును</u>.

- **సుషుమ్నా నాడి** విశ్వధారిణీ అని, మోక్షమార్గమని శ్లాఘించబడినది. ఈ సుషుమ్నా నాడి గుదము (మలవిసర్జన చేయు శరీరస్థానము) యొక్క వెనక భాగమున వెన్నెముకను ఆశ్రయించి పైన (శిరస్సు) వరకు బ్రహ్మరంధ్రమున విజ్ఞేయ (విశేషముగా తెలియబడునది) రూపమున అవ్యక్తముగా సూక్ష్మముగా వైష్ణవియై (విష్ణు స్వరూపమై) ఉన్నది.

- సుషుమ్నా నాడి ఎడమ భాగమున **ఇడా నాడి** ఉండును, కుడి వైపున **పింగళా నాడి** ఉండును. ఇడా నాడి యందు చంద్రుడు చరించును, పింగళ నాడి యందు సూర్యుడు చరించును.

- ఏ విధముగా ఐతే అశ్వత్థ (రావి చెట్టు) ఆకునందు నాళములు వ్యాపించినట్లుగా శరీరమునందు కూడా (అనగా శరీర ధర్మములు నిర్వర్తించు) అనేకానేక నాడులు (అదృశ్యముగా) వ్యాప్తమై ఉన్నవి.

- అన్ని నాడులయందు సంచరించు వాయువు నిర్వర్తించు ధర్మములను బట్టి ఈ పది రకములుగా వాయువులు చెప్పబడినవి - 1. ప్రాణము 2. అపానము 3. సమానము 4. ఉదానము 5. వ్యానము 6. నాగము 7. కూర్మము 8. కృకరము 9. దేవదత్తము 10. ధనంజయము

- కడుపులో ఉన్న జలము, అన్నము మఱియు రసాయనములను బాగా చిలికి కడుపు మధ్యలో ఉన్న ప్రాణ వాయువు వాటిని వేరుచేయును

- భుజించిన అన్నము యొక్క రసరూపమును శరీరమునందు అగ్నితో సహా వ్యాపింపచేయుచూ, డెబ్బై రెండు వేల నాడీ మార్గములందు చరించుచూ సమాన వాయువు అగ్నితో కూడి అంగములు ఉపాంగములతో ఉన్న కళేబరమును వ్యాపింపచేయును.

- నాడీ స్థానములు, వాయు స్థానములు మఱియు సంచారములు, వాటి కర్మలు బాగుగా తెలుసుకొని నాడీ శుద్ధి చేసుకొనవలెను.

- **నాడీ శుద్ధికి పూర్వ ప్రయత్నము (Preparation)**
  - యమము, నియమము చక్కగా అభ్యాసము చేయుచున్న పురుషుడు, సర్వసంగ (విషయముల పట్ల ఆసక్తులు, వాసనలు) పరిత్యాగము చేసినవాడు, (బ్రహ్మ) విద్యను అధ్యయనం చేసినవాడు, సత్యము ధర్మములందు నియుక్తుడైయుండువాడు, క్రోధమును జయించినవాడు, గురువును సేవించుటలో ఉత్సాహవంతుడు, తల్లితండ్రులకు విధేయుడు, తాను ఉన్న ఆశ్రమము ఏదైతే (బ్రహ్మచర్యాశ్రమము కాని, గృహస్థాశ్రమము కాని, వానప్రస్థాశ్రమము కాని, సన్యాసాశ్రమము కాని) అక్కడ చెప్పబడిన సదాచారమునందు విద్వత్తు కలిగినవారిచే శిక్షితుడైనవాడు అయి ఉండవలెను.
  - అటువంటివాడు జీవన విధానమునకు కావలసిన ఫలములు, దుంపలు, నీరు సమృద్ధిగా ఉన్న తపోవనమునకు చేరి, బ్రహ్మవిద్యకు సంబంధించిన వేద ఘోష కలిగిన రమ్యమైన ప్రదేశమునందు మంచి శోభితమైన మఠమును ఏర్పాటు చేసుకొని, అక్కడ వేదాంత శ్రవణమును చేయుచూ యోగమును బాగుగా ఆరంభించవలెను.

- **నాడీ శుద్ధికి సాధన**
  - విద్వాంసుడైనవాడు సుఖాసనమున, కంఠము శిరస్సు సమముగా ఉంచి, నాసికము చివర దృష్టి పెట్టి, భ్రూమధ్యమున చంద్రబింబమును చూచుచూ, నేత్రములతో అమృతము త్రాగవలెను.
  - పన్నెండు మాత్రల కాలముపాటు ఇడా నాడి యందు వాయువును పూరించి, ఉదరములో ఉన్న జ్వాలలతో కూడియున్న రేఫ (ర-కార) బిందుయుక్తం (అనగా, రం శబ్దముతో) అగ్నిమండలమును ధ్యానించవలెను.
  - పూరకము, కుంభకము, రేచకము (రేచనము) బాగుగా అభ్యాసము చేయవలెను. అనగా, ఎడమ నాసిక

రంధ్రము నుండి గాలి పీల్చి, కొంచెము సేపు ఆ వాయువును స్థంభింపచేసి, కుడి నాసిక రంధ్రము ద్వారా విడువవలెను. అటులనే, కుడి నాసిక రంధ్రము నుండి గాలి పీల్చి, కొంచెము సేపు ఆ వాయువును స్థంభింపచేసి, ఎడమ నాసిక రంధ్రము ద్వారా విడువవలెను.
- త్రిసంధ్యలందు మఱియు వాటి మధ్యలో, అనగా దినమునకు ఆరు సార్లు, చెప్పిన విధముగా (బ్రాహ్మీ భావనా సహితముగా పూరక కుంభక రేచనములు) అనేక (సుమారు 28) మాసములు ఆచరించినచో నాడీ శుద్ధి జరుగును.
- అప్పుడు శరీరము తేలికయై ప్రకాశించుచూ (జఠర) అగ్ని వృద్ధి, నాదము (base tone) అభివ్యక్తమగును.

- **నాడీ శుద్ధికి పరమ లక్ష్యము** - నాడీ శుద్ధితో ఆరోగ్యకరమైన శరీరము, ప్రశాంతమైన మనస్సు, వాసనా రాహిత్యము, ఏకాగ్రత సిద్ధిస్తూ ఉండగా వేదాంత అధ్యయనము, సమ్యక్ దృష్టి అలవఱచుకొనగా స్వాత్మ అపరోక్షానుభూతికి మార్గము సుగమము అగును.

- **ప్రాణాయామము** అనగా ప్రాణ అపాన సమాన వాయువుల కలయిక.
  - పూరకము (గాలిని మెల్లగా పూరించికొనుట), కుంభకము (పూరించిన గాలిని నియమిత కాలము స్థంభింపచేయుట), రేచకము / రేచనము (గాలిని మెల్లగా వదలుట) భేదముచే అది మూడు విధములు.
  - అవి వర్ణమయములు, కావున ప్రణవమే (అ+ఉ+మ = ఓం) ప్రాణాయామము.
  - పూరక, కుంభక, రేచకములందు నియమిత మాత్రా కాలములపాటు అకార, ఉకార, మకారములను భావయుక్తముగా ధ్యానించవలెను.

- ఆహారము సాత్వికమైనదిగా, శుచియైనదిగా, న్యాయమైనదిగా, మితముగా ఉండవలెను.

- **మనోన్మనీ స్థితి**
  - యథావిధిగా ప్రాణసంయమములచే నాడీచక్రము చక్కగా శుద్ధి చేయబడగా సుషుమ్నా నాడి యొక్క వదనము ఛేదించుకొని సుఖముగా వాయువు ప్రవేశించి స్థితి పొందును.
  - వాయువు సుషుమ్నా నాడి మధ్య సంచారము చేయుచుండగా మనస్సునకు స్థైర్యం కలుగును.
  - ఎప్పుడు మనస్సు సుస్థిరభావము చెందినదో అదే మనోన్మనీ స్థితి (మనో మూలము యందు మనస్సు లయము చెందుట) .

- **ఖేచరీ / వైష్ణవీ ముద్ర**
  - సర్వ తంత్రముల యందు గోప్యమైనది, అంతర లక్ష్యమున విలీనమైన చిత్తము, పవనము కలిగిన యోగి కదలని కనుపాపలతో బాహ్యమున క్రిందకు చూచుచున్ననూ చూడనివాడిగా నిరంతరము ఉండును. ఇదే ఖేచరీ ముద్ర అనబడును.
  - అంతర లక్ష్యము, బాహ్యదృష్టి, నిమేషము (కనురెప్పలు మూసికొనుట), ఉన్మేషము (కనురెప్పలు తెఱచి ఉండుట) అనునవి చక్కగా వదిలివేయుట - దానిని వైష్ణవీ ముద్ర అందురు.

- **యోగ నిద్ర**
  - సగం మూసిన కన్నులతో స్థిరమైన మనస్సు కలిగి, నాసికాగ్రమునందు దృష్టి కలిగి, చంద్ర సూర్యులను ప్రసన్నముగా తన దృష్టిలో అంతర్లీనము చేసి, నిశ్చల భావముతో ఉండి, అతీతమైన జ్యోతిరూపము (జ్ఞాన రూపము), అశేషము, బాహ్యరహితము, దేదీప్యమానము, పరతత్త్వము, సర్వ వస్తువిషయములకు పరమైన వస్తువు అది ఉన్నది అని, దానిని ఇక్కడే తెలుసుకొనవలెను.
  - ఖేచరీ ముద్రను అభ్యాసము చేసినచో మనో లీన స్థితి కలుగును.
  - అదే యోగ నిద్ర (తురీయ తురీయాతీత స్థితి ప్రత్యక్షానుభవము) కలుగచేయును. యోగ నిద్ర లభించిన యోగికి కాలము లేదు.

- **చిత్తనాశనము, మనోలయమునకు ఉపాసనలు**
  - ప్రాణశక్తిని మనస్సును ఒక్కటిగా భావించి మనస్సుతో మనస్సును ఆలోకించి ఆత్మ సుఖమును పొందవలెను.
  - స్థూలాకాశమే చిత్తాకాశముగా మఱియు చిత్తాకాశమే స్థూలాకాశముగా భావించి, సర్వమును (చిత్)ఆకాశముగా భావించి, మరి ఇంకేమియూ చింతింపవలదు.
  - సర్వ చింతలు పరిత్యజించి, చిత్ (ఎఱుక / Consciousness or Awareness) మాత్రమే పరమం (the Ultimate) అని ఉండవలెను.
  - జ్ఞేయ (తెలియబడు) వస్తువును పరిత్యజించగా మనస్సు శుద్ధ తెలివి యందు విలయము చెందును.
  - అది తప్ప మఱియొక మార్గము లేదు.
  - మనస్సు (మననము) విలయము కాగా కైవల్యము (కేవల బ్రాహ్మీ అనుభవము) శేషించును.

- చిత్త నాశనమునకు రెండే పద్ధతులు - 1) యోగము 2) జ్ఞానము (సాంఖ్యము).
  - యోగము అనగా చిత్తవృత్తి (విషయాసక్తి) నిరోధకము
  - జ్ఞానము అనగా (వివేక విచారణములచే) సమ దర్శనము చేయుట
  - ఈ రెండూ అభ్యాసము చేయుచుండవలెను.

- శాస్త్ర అధ్యయనం, సజ్జన సాంగత్యం, వైరాగ్య అభ్యాసం చక్కగా సమన్వించుకొనగా పూర్వపు సంసార వృత్తులయందు క్రమేపి ఆసక్తి తగ్గి ప్రాణాయామము, ఏకాంత ధ్యానము చేత, ఓంకార ఉచ్చారణతో శబ్దముపై ధ్యాస ఉంచి, తత్త్వసారము భావించుచూ, సుషుప్తి స్థితిని ఎఱుకచే తెలుసుకొనుచూ ప్రాణ స్పందన నిరోధించబడును.

- ఎవనిచే కుండలినీ శక్తి ప్రచోదింపబడునో వాడు ముక్తుడు అగును. ఇడ, పింగళ రెండు మార్గములను వదిలి సుషుమ్నా మార్గమున కుండలినీ శక్తిని ప్రచోదింపచేసినచో అదే విష్ణు పరమపదము.

- ప్రాణాయామముతో ఏకాగ్రత పొంది ఏ ఏ స్థానములలో చిత్త సంయమనము చేసిన ఏ ఏ జ్ఞాన ఫలితములు లభించునో వర్ణించబడినవి.

- **ప్రత్యాహారము** - అది ఐదు విధములు
  1. విషయములందు యథేచ్ఛగా సంచరించు ఇంద్రియములను బలవంతముగా వెనకకు మరల్చుట
  2. ఏది ఏది చూడబడుచున్నదో అది అంతా స్వాత్మయే అనుకొనుట
  3. వేదోక్తమైన నిత్య విహిత కర్మ ఫల త్యాగము
  4. సర్వ విషయములందు విముఖత్వము
  5. క్రింద నుండి పైకి మఱియు పైనుండి క్రిందకు స్థూల దేహములోని భాగములను క్రమముగా ధారణ చేయుట.

- **ధారణ** - అది మూడు విధములు
  1. ఆత్మయందు మనస్సును ధారణ చేయుట
  2. దహర (సూక్ష్మ, హృదయ) ఆకాశమందు బాహ్య (స్థూల) ఆకాశమును ధారణ చేయుట
  3. పృథివి, నీరు, తేజము / అగ్ని, వాయువు, ఆకాశముల యందు పంచమూర్తి (ఏకరూప) ధారణము.

- **ధ్యానము** - అది రెండు విధములు
  1. సగుణము అనగా మూర్తిధ్యానము
  2. నిర్గుణము అనగా ఆత్మను ఉన్నది ఉన్నట్లు ధ్యానించుట.

- **సమాధి** - ఇది ఒకటే విధము. సమాధి అనగా జీవాత్మ పరమాత్మ ఏకత్వము, జాగృత్-స్వప్న-సుషుప్తి అవస్థా రాహిత్యము (వాటికి సాక్షిత్వము), పరమ ఆనంద, స్వస్వరూప, శుద్ధ చైతన్య స్వాత్మను అనుభవించుట (దృశ్య-దృష్టి-ద్రష్ట అభేద దృక్ స్వరూపమునందు నిష్ఠ కలిగి యుండుట). ఇదే రామ తత్త్వము. ఇదే అపరోక్షానుభూతి.

- **బ్రహ్మవిద్య** గూర్చి అథర్వుడు చెప్పెను -
    - ఓ శాండిల్యా! బ్రహ్మము సత్యం, విజ్ఞానం, అనంతం.
    - దేనియందు సర్వము ఏర్పడి కూడి ఉన్నదో, దేనిని తెలుసుకున్నచో ఈ సర్వము తెలియబడినదగునో, ఏది గ్రహించబడలేనిదో, నిర్దేశింపబడలేనిదో, దేనిని వాక్కు చేరలేక వెనకకి మరలునో, ఏది మనస్సుచేత ప్రాప్తించబడలేదో, ఏది కేవల జ్ఞానరూపమున పొందబడునో, దేనియందు పురాణమైన ప్రజ్ఞ ప్రకటితమైనదో, ఏది ఏకము, అద్వితీయము, ఆకాశము వలె సర్వత్రా వ్యాపించియున్నది, సూక్ష్మాతి సూక్ష్మము, నిరంజనము (ఏ ఉద్రిక్తత, దోషము లేనిది), నిష్క్రియము, కేవలము సత్ (ఉనికి) చిత్ (ఎఱుక) ఆనంద రూపమైన ఏకరసము (ఏకత్వ అనుభవము), శివము, ప్రశాంతము, అమృతము అయినదో అది ఆ పరబ్రహ్మము.
    - అదియే నీవు అయిఉన్నావు.
    - దానిని జ్ఞానముచే (కేవల జ్ఞానముగా) తెలుసుకొనుటకు ప్రయత్నించుము.
    - సర్వభూతములకు నిగూఢుడు, ఎవడు విశ్వమును సృజించినవాడు, విశ్వమును భరించువాడు, విశ్వమును అనుభవించువాడు, ఆ ఆత్మదేవుడు నీ ఆత్మయై ఉన్నాడు, వాడే లోకమునకు ఆత్మ అని తెలుసుకొనుము.
    - ఆత్మస్వరూపమును అనుభవపూర్వకముగా తెలుసుకున్నవాడు శోకము యొక్క అంతమును చేరుకొనును.

- నిష్క్రియమైన పరబ్రహ్మలో జగత్తు ఎలా జనించినది అనునది విచారించబడినది.

- పరబ్రహ్మము నిష్క్రియము, అక్షరము అనునది పరమ సత్యము. అయినప్పటికీ ఈ రూపరహిత బ్రహ్మమునందు మూడు రూపములు ఆపాదించబడినవి - 1) నిష్కలము [Without Parts] 2) సకలము [With Parts] 3) సకలనిష్కలము [With and Without Parts] - అనునవి.

- సత్యకామము, స్వకీయ మాయ ఈ ఉపనిషత్తులో విచారించబడినవి.

- సత్ మాత్రము చిత్ ఆనంద ఏకరసము అని ఎందుచేత పరబ్రహ్మ చెప్పబడునో విచారించబడినది.

- పరబ్రహ్మకు లక్షణ నామములు (పరబ్రహ్మ, ఆత్మ, మహేశ్వర, దత్తాత్రేయ అనునవి) ఏ కారణముల చేత వచ్చెనో విచారించబడినవి.

- ఎవరు ఈ పరవిద్యను ఉపాసించి అదియే నేను అని తెలుసుకుంటారో వారు బ్రహ్మము తెలుసుకొని బ్రహ్మమే అగుదురు (బ్రహ్మ విత్ బ్రహ్మ ఏవ భవతి!).

---

**శాండిల్య ఉపనిషత్ సమాప్తము**

**"ఉపనిషత్ ఉద్యానవనం" సంపూర్ణం!**



**ఏతత్ కారణ కార్య ఫలం సర్వం శ్రీ రామచంద్ర పరబ్రహ్మార్పణం అస్తు!**

అధ్యయన విద్యార్థి - యేలేశ్వరపు హనుమ రామకృష్ణ

# ఉపనిషత్ ఉద్యానవనం (6 సంపుటములు) - సూచిక పట్టిక (Index)


1 అథర్వశిఖ Volume-4
2 అథర్వశిర Volume-4
3 అద్వయ తారక Volume-1
4 అధ్యాత్మ Volume-1
5 అన్నపూర్ణ (పూర్ణ) Volume-4
6 అమృత నాద Volume-2
7 అమృత బిందు Volume-2
8 అవధూత Volume-2
9 అవ్యక్త Volume-3
10 అక్ష్య Volume-2
11 అక్ష్యమాలిక Volume-1
12 ఆత్మ Volume-4
13 ఆత్మ బోధ Volume-1
14 ఆరుణిక Volume-3
15 ఈశావాస్య Volume-1
16 ఏకాక్షర Volume-2
17 ఐతరేయ Volume-1
18 కఠ Volume-2
19 కఠ రుద్ర (కఠ శృతి) Volume-2
20 కలి సంతరణ Volume-2
21 కాలాగ్ని రుద్ర Volume-2
22 కుండిక Volume-3
23 కృష్ణ Volume-4
24 కేన Volume-3
25 కైవల్య Volume-2
26 కౌషీతకి బ్రాహ్మణ Volume-1
27 గణపతి Volume-4
28 గర్భ Volume-2
29 గరుడ Volume-4
30 గోపాల తాపిని (పూర్వ, ఉత్తర) Volume-4
31 ఛాందోగ్య Volume-6
32 జాబాల Volume-1
33 జాబాల పిప్పలాద Volume-3
34 తారసార Volume-1
35 త్రిపాద్విభూతి మహానారాయణ Volume-6
36 త్రిపుర Volume-1
37 త్రిపురా తాపిని Volume-6
38 త్రిశిఖి బ్రాహ్మణ Volume-1
39 తురీయాతీత Volume-1
40 తేజోబిందు Volume-2
41 తైత్తరీయ Volume-2
42 దత్తాత్రేయ Volume-4
43 దర్శన Volume-3
44 దక్షిణామూర్తి Volume-2
45 దేవి Volume-4
46 ధ్యానబిందు Volume-2
47 నాదబిందు Volume-1
48 నారద పరివ్రాజక Volume-6
49 నారాయణ Volume-2
50 నారాయణీయ యాజ్ఞికి ఖిల Volume-2 (Extra Upanishad)
51 నిరాలంబ Volume-1
52 నిర్వాణ Volume-1
53 నృసింహ తాపిని Volume-6
54 పరబ్రహ్మ Volume-4
55 పరమహంస Volume-1
56 పరమహంస పరివ్రాజక Volume-5
57 ప్రశ్న Volume-4
58 పాశుపత బ్రహ్మ Volume-5
59 ప్రాణాగ్నిహోత్ర Volume-2
60 పైఙ్గల Volume-1
61 పంచ బ్రహ్మ Volume-2
62 బహ్వృచ Volume-1
63 బ్రహ్మ Volume-2
64 బ్రహ్మవిద్య Volume-2
65 బృహత్ జాబాల Volume-6
66 బృహదారణ్యక Volume-5
67 భస్మ జాబాల Volume-6
68 భావన Volume-5
69 భిక్షుక Volume-1
70 మహ Volume-3
71 మహావాక్య Volume-5
72 మంత్రిక Volume-1
73 మండల బ్రాహ్మణ Volume-1
74 మాండూక్య Volume-4
75 ముక్తిక Volume-1
76 ముద్గల Volume-1
77 ముండక Volume-4
78 మైత్రాయణి Volume-4
79 మైత్రేయ Volume-4
80 యాజ్ఞవల్క్య Volume-1
81 యోగకుండలి Volume-2
82 యోగచూడామణి Volume-4
83 యోగతత్వ Volume-2
84 యోగశిఖ Volume-3
85 రామ తాపిని (పూర్వ, ఉత్తర) Volume-6
86 రామ రహస్య Volume-6
87 రుద్ర హృదయ Volume-3
88 రుద్రాక్ష జాబాల Volume-4
89 వరాహ Volume-3
90 వజ్రసూచిక Volume-4
91 వాసుదేవ Volume-3
92 శరభ Volume-5
93 శాట్యాయని Volume-1
94 శారీరక Volume-3
95 శాండిల్య Volume-6
96 శుకరహస్య Volume-3
97 శ్వేతాశ్వతర Volume-3
98 సన్యాస Volume-4
99 సరస్వతీ రహస్య Volume-3
100 సర్వసార Volume-3
101 స్కంద Volume-3
102 సావిత్రి Volume-4
103 సీత Volume-5
104 సుబాల Volume-1
105 సూర్య Volume-5
106 సౌభాగ్య లక్ష్మి Volume-1
107 హయగ్రీవ Volume-5
108 హంస Volume-1
109 క్షురిక Volume-3



<u>గమనిక:</u> ముక్తిక ఉపనిషత్తులో ఉటంకించబడిన 108 ఉపనిషత్తులు మఱియు నారాయణీయ యాజ్ఞికి ఖిల ఉపనిషత్తు





# శ్రీ యేలేశ్వరపు హనుమ రామకృష్ణ గారి రచనలు


**శ్రీ వసిష్ఠ రామ సంవాదము** (4 సంపుటములు)

[ యోగ వాసిష్ఠము - సంపూర్ణ వచనానువాదము ] [ ప్రచురణ - శ్రీ రామకృష్ణ మఠం, హైదరాబాదు ]




















**ఉపనిషత్ ఉద్యానవనం** (6 సంపుటములు)

[ చతుర్వేదాంతర్గత 108 ఉపనిషత్తులకు శ్లోక తాత్పర్య వ్యాఖ్యానములు ]

| 1 | 2 | 3 | 4 | 5 | 6-1 | 6-2 |
|---|---|---|---|---|---|---|
|  |  |  |  |  |  |  |

| **భగవద్గీత** - అధ్యయన వ్యాఖ్యాన పుష్పం | **ఉద్ధవ గీత** - అధ్యయన వ్యాఖ్యాన పుష్పం శ్రీ కృష్ణ ఉద్ధవ సంవాదము | **గొల్లకలాపము** - అధ్యయన వ్యాఖ్యాన పుష్పం కూచిపూడి నాట్య వేద ఆత్మయజ్ఞము | **నారద భక్తి సూత్రములు** - లఘు వ్యాఖ్యానము | భాగవతార్ యేలేశ్వరపు రామకృష్ణయ్య గారి **గానలహరి సౌరభాలు** - తత్త్వ వ్యాఖ్యానము |
|---|---|---|---|---|
|  |  |  |  |  |

www.yhramakrishna.com +91 79956 97330 yhrkworks@gmail.com

# చతుర్వేదాంతర్గత

# ఉపనిషత్ ఉద్యానవనము

6 సంపుటములు

**108 ఉపనిషత్తులకు**
**మంగళ శ్లోక - తాత్పర్య**
**వివరణ సమేతముగా**





తాత్పర్య - వ్యాఖ్యానములు

**యేలేశ్వరపు హనుమ రామకృష్ణ**

"శ్రీ వసిష్ఠ రామ నిలయము"
డోర్ నెం. 2/8, రామలింగేశ్వరస్వామి గుడి వీధి,
కూచిపూడి - 521 136
కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. మొబైల్ : +91 79956 97330
web : www.yhramakrishna.com

hasitha # 97042 75472